


అందాన్ని అందించడం ప్రకృతి సహజం. అందచందాల్ని అందించడం కేమియో లక్షణం.

కొబ్బరి నూనెలోని మృదువైన నవనీతం మీ శరీర శోభను ఇనుమడింప చేస్తుంది.

రోజంతా మీ శరీరాన్ని పూల పరిమళంలో తేలియాడిస్తుంది.

"న్యూ కేమియో బ్యూటీ సోప్" మీ ముందు.

అందాల సంరక్షణలో ఒక కొత్త అనుభవాన్ని అందిస్తుంది.



ACIL/025/86-Tel

కేమియో

మీ శరీర సౌందర్య పరిరక్షణలో ఓ కొత్తమలుపు ఇస్తుంది కేమియో

జయలక్ష్మి వారి ఉత్పాదన

పాకిస్తాన్ బాంబు తయారీలో పాశ్చాత్య దేశాల పాత్ర!

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి


ప్రపంచాన్నంతా మాయ చేస తాము బాంబును అంటే అణు బాంబును ఎట్లా తయారు చేసుకున్నారో వివరిస్తూ పాకిస్తానీ శాస్త్ర వేత్తలు ప్రగల్భాలు పలుకుతున్నారు కాని వాళ్ళు ఎవరినీ మాయ చెయ్యలేరు పాశ్చాత్య దేశాల సహాయం లేకుండా బాంబు తయారయి ఉండేదే కాదు ఆ దేశాలు సాంకేతిక పరిజ్ఞానం అందించడంలో మాత్రమే గాక అందుకవసర మైన నిర్మాణాలు రూపొందించడానికి కావలసిన వస్తువులని అందించడంలో కూడా తమ పరిధిని దాటి ప్రవర్తించాయి

జియాబాంబుకు పితామహుడు అబ్దుల్ ఖాదీర్ ఖాన్ కాదు నిజమైన పితామహులు పశ్చిమ జర్మనీ స్విట్జర్లాండ్ ఫ్రాన్స్‌లు వాటి వరుసక్రమం కూడా ఇదే కావచ్చు గత నాలుగు సంవత్సరాలలో ఈ మూడు దేశాలనూ నేను ఒకసారికన్న ఎక్కువే సందర్శించాను అక్కడ నేను పాక్ బాంబు గురించి ప్రస్తావించిన ప్రతిసారీ సంభాషణ ఆగిపోయేది నేనేదో పట్టుకోగూడని చోట పట్టుకున్నట్లుండేది హేగ్‌లో పార్లమెంటులో ప్రతిపక్ష లేబర్ పార్టీ సభ్యులనూ ప్రభుత్వ ప్రతినిధులనూ కలుసుకున్నప్పుడు ఖాన్ పట్ల వాళ్ళందరూ ఎంతో సాను భూతి చూపించారు– ఆ తర్వాత ఆయన పరోక్షంలో విచారణ జరిగి శిక్ష విధించ బడినప్పటికీ కానీ పాశ్చాత్య శాస్త్ర వేత్తల ఇంజనీర్ల సహాయం లేకుండా ఖాన్ ఆ విజయాన్ని సాధించి ఉండేవారు కాదు మళ్ళీ ఆ శాస్త్ర వేత్తలు ఇంజనీర్లు తమ తమ ప్రభుత్వాల అంగీకారం లేకుండా ఖాన్‌కు సాయపడి ఉండే వాళ్ళు కాదు పాకీ బాంబు పాకిస్తాన్ పశ్చిమ దేశాలు ఉమ్మడిగా చేసిన ప్రయత్నం దానికి అవసరమైన నిధులు మరొక చోటి నుంచి వచ్చి ఉంటాయి వచ్చాయి కూడా

ఆ నిధులు గడ్డాఫీ నుంచి వచ్చాయి పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్ లైన్స్ సంస్థ రోమ్ ప్రతినిధి చెపుతున్న దాని ప్రకారం డాలర్ల కట్టలతో నిండిన సూట్‌కేసులు కరాచీ గమ్య స్థానంగా రోమ్ మీదుగా పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్ లైన్స్ విమానాలలో తరలింప బడ్డాయి కొన్ని విమానాలలో ఒక్కొక్క సారి 100 మిలియన్ డాలర్ల (150 కోట్ల రూపాయల) వరకు ఉండేవి ఈ లూటీని అనుమతించే టందుకు ఎయిర్‌లైన్స్ వాళ్ళు ఇటాలియన్ కస్టమ్స్ అధికారులకు భారీగా లంచాలు ముట్టజెప్పే వాళ్ళు

ఈ వ్యవహారంలో యూరప్ నుంచి ప్రధాన సహాయకుడు జర్మనీకి చెందిన ఆల్ బ్రెక్ట్ మిగ్యూల్ ఆయన ఫ్రీబెర్‌లో ఒక సంస్థకు అధిపతి ఖాన్ మొట్టమొదట యురెంకో అనే జర్మనీ బ్రిటన్ హాలెండ్ (ఖాన్ భార్య డచ్ వనిత)లు సంయుక్తంగా నిర్వహించే సంస్థలో పని చేసేవాడు ఆ తర్వాత యురెంకోకు ప్రధాన కంట్రాక్టర్లయిన ఎఫ్ డి ఒ అనే లోహ పరిశ్రమలో చేరాడు ఎఫ్ డి ఓ లో ఖాన్ మొత్తం మీద నాలుగు సంవత్సరాలు పని చేశారు యురెంకో అనుమతించకుండా ఆయన ఈ ఉద్యోగం చేయగలిగి ఉండేవాడు కాదు ఆయాదేశాల ప్రభుత్వాలు అంగీకరించకుండా యురెంకో ఈ అనుమతి నిచ్చి ఉండేది కాదు యురెంకోకు సంయుక్తంగా బాధ్యులయినటువంటి మూడు యూరోపియన్ దేశాల మధ్య రాజకీయ అవగాహన లేకుండా ఖాన్‌కు ఈ పనులు చేయడం సాధ్యమై ఉండేది కాదు ఖాన్ వెళ్ళిపోయిన తర్వాత ఆయన సహాయకులిద్దరు ఎఫ్ డి ఓ లో మరికొన్ని వారాలపాటు పని చేశారు ఈ సమయంలో యురేనియం శుద్ధికి కీలకమైన గ్యాస్ సెంట్రి ఫ్యూగ్ ప్రాజెక్టును నెలకొల్పడానికి అత్యవసరమైన ఉక్కు గొట్టాలతో సహా అత్యున్నత వర్గీకృత అణ్వాయుధ యంత్ర సామగ్రిని కొన్ని డచ్ కంపెనీలు పాకిస్తాన్‌కు ఎగుమతి చేశాయి

లాహోర్ సమీపంలోని చష్మాలో శుద్ధి చేసే కర్మాగారాన్ని ఒక దానిని నిర్మించడానికి కుదిరిన ఒప్పందం మీద సంతకం చేయడం ద్వారా ఫ్రాన్స్ కూడ రంగం మీదికి వచ్చింది ఇస్లామాబాద్ సమీపంలోని కహుటా కర్మాగారంలో ప్లుటోనియంను శుద్ధి చేయడంలో కూడ ఫ్రాన్స్ సహాయ



మనలో మాట

మా పాఠకులు, రచయితలు, రచయిత్రులు, ఏజంట్లు, ప్రకటనకర్తలందరికీ ఉగాది శుభాకాంక్షలు.

అంతకు ముందు ఆంధ్ర పత్రిక దినపత్రిక అనుబంధంగా వెలువడుతున్న ఉగాది సంచికని ఆంధ్రసచిత్ర వారపత్రిక చదివే వారికి అందుబాటులోకి తీసుకురావాలన్న సంకల్పంతో గత మూడేళ్ళుగా దానిని సచిత్ర వారపత్రిక అనుబంధంగా ప్రచురిస్తున్నాము. వాటికి పాఠకుల ఆదరణ విశేషంగా లభించిన కారణంగా ఈ ప్రభవ ఉగాది ప్రత్యేక సంచికని మరింత ఆకర్షణీయంగా వెలువరించటానికి ప్రయత్నం చేసాము ఈ సంచిక కూడా పాఠకుల ఆదరాభిమానాలని అందుకోగలదని ఆశిస్తున్నాము

ఈ ప్రత్యేక సంచికలో పాఠకులకి ప్రత్యేక ఆకర్షణగా ప్రముఖ రచయిత్రి శ్రీమతి వలివేటి నాగ చంద్రావతి రాసిన 'పెన్‌ఫ్రెండ్' పూర్తి నవలని ప్రచురించాము వైవిధ్యంతో కూడిన ఈ నవల పాఠకులని అలరించగలదని ఆశిస్తున్నాము

సుప్రసిద్ధ కవి ఆరుద్ర కలం నుంచి తాజాగా వెలువడిన 'కబీరు భావాలు/ఆరుద్ర బట్వాడా' శీర్షికని ఈ సంచికలో ప్రారంభిస్తున్నాము

క్రీడాభిమానులకి ప్రత్యేక ఆకర్షణగా "మన క్రికెట్ వీరుల జాతకాలు" ఈ సంచికలో వేసాము

సినిమా బాలట్ 1986 ఫలితాలు, బాలట్ విజేతలతో కొన్ని నిమిషాలు ప్రముఖ హాస్య నటుడు సుత్తి వేలుకి నచ్చిన జోకులు, తదితర శీర్షికలు చలన చిత్రాభిమానులకి చక్కని కాలక్షేపం

ప్రత్యేక వ్యాసాలు, కార్టూన్లు, గేయాలు, ప్రభవనామ సంవత్సర ఫలితాలు మొదలైన వాటన్నిటితో పాటు మిగతా మామూలు శీర్షికలు కూడా ఈ సంచికలో చోటు చేసుకున్నాయి

కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారి విశిష్టాత్మక నవల 'వేయిపడగలు' ఈ వారం నుంచీ మళ్లీ ఆంధ్ర సచిత్ర వారపత్రికలో సీరియల్‌గా వెయ్యబోతున్నామని సగర్వంగా తెలియ చేయటానికి సంతోషిస్తున్నాము తెలుగు సాహితీ రంగంలో అసాధారణమైన కృషికి భారతీయ జ్ఞానపీఠం అవార్డుని అందుకున్న మహా రచయిత ఆధునిక సాహిత్య ప్రక్రియలన్నిటినీ ఆపోశన పట్టిన సుప్రసిద్ధ సాహితీవేత్త అద్భుత సృష్టి అయిన 'వేయి పడగలు' 1934లో విశ్వ కళాపరిషత్తు పోటీకి 29 రోజులలో రాయబడి బహుమతినందుకుని అర్ధ శతాబ్దం కిందట ఆంధ్ర సచిత్రవారపత్రికలో ధారావాహికంగా ప్రచురింపబడి అన్ని వర్గాల పాఠకులనీ విశేషంగా ఆకట్టుకున్నది నేటికీ సమాజంలోని అన్ని తరాల వారినీ అలరించగల వైవిధ్యం కలిగి ఉన్న విశ్లేషణాత్మక నవల 'వేయి పడగలు' పాఠకులని అశేషంగా ఆకట్టుకోగలదని ఆశిస్తున్నాము

గత ఏడాది మేము నిర్వహించిన 'నాకు నచ్చిన వ్యక్తి' వ్యాస రచన పోటీ ఫలితాలని బహుమతులు అందుకున్న వారి వ్యాసాలని త్వరలోనే ప్రచురించగలమని మనవి చేస్తున్నాము

పడింది ఫ్రెంచి అణ్వాయుధ కర్మాగారం కోసమూ నైజీరియాకు చెందిన యురేనియం కంపెనీలలో వాటాలున్నాయి ఆ కంపెనీల నుంచి లిబియన్ గూడచారులు 1979 లో 400 టన్నుల యురేనియంను – దొంగిలించుకు పోయారన్నది సరైన మాటే అయితే – దొంగిలించుకు పోయారు ఈ దొంగతనాలు లిబియా సరిహద్దుకు సమీపంలో జరిగాయి లిబియాకు యురేనియం అవసరం ఏమీ లేదు గనుక ఈ సరుకంతా పాకిస్తాన్‌కే అప్పగించ బడిందనేందుకు ఆధారాలున్నాయి

ఇతర సామగ్రి కోసం పాకిస్తాన్ పశ్చిమ జర్మనీలోని రాయబార కార్యాలయం నుంచి బేరాలు మొదలు పెట్టింది ఈ మొత్తం కార్య క్రమానికి బాధ్యత వహించిన వ్యక్తి కౌన్సిలర్ ఇక్రాముల్లా ఆయన జర్మనీ, ఇంగ్లండ్ ఇటలీ, స్విట్జర్లాండ్‌లలో కావలసిన సామగ్రి కోసం ఆర్డర్లు ఇచ్చి, ఆ పనులు పర్యవేక్షించడానికి పరిశీలకుల బృందాన్ని నియమించాడు బాన్ ప్రభుత్వానికి తెలియకుండా ఇక్రాముల్లా ఈ వ్యవహారం నడిపి ఉండేవారు కాదు బాన్ ప్రభుత్వం మొదటి నుంచీ కూడా పాక్ బాంబు విషయంలో జోక్యం చేసుకుంటూ ఉన్నది అది ఈ పనిని పశ్చిమ దేశాల రాజధానుల లోని తన మిత్రులకు తెలియకుండా చేస్తున్నదనుకోవడానికి వీలు లేదు

ఇక్కడ మిగ్యూల్ రంగంలో ప్రవేశించాడు ఆయన ఒక జర్మన్ ఇంజనీరు గతంలో అయూబ్ ఖాన్ కొడుకు కోసం ఆయన ఒక మార్గరిన్ కర్మాగారాన్ని నిర్మించి పెట్టాడు ఆ తర్వాత ఆయన, ఏవో నిగూఢ కారణాల వల్ల ఫ్లోర్ స్పార్ అనే పదార్థంలో అమితాసక్తి చూపడం మొదలు పెట్టాడు ఈ పదార్థం ఫ్లోరిన్‌కు మూల పదార్థం ఫ్లోరిన్‌ను యురేనియం– 235 ను వియోగం చెందించడంలో ఉపయోగిస్తారు అంతే కాదు పాకిస్తాన్‌కు యురేనియం ఫ్లోరైడ్ సమ్మేళనాలను ఉత్పత్తి చేసి పెట్టే కాంట్రాక్టు కూడా మిగ్యూల్‌నే వరించింది ఈ సమ్మేళనాలు అణ్వాయుధాల తయారీలో ఉపయోగ పడతాయి మిగ్యూల్ ఇంకా చాలా ఒప్పందాల మీద సంతకాలు చేశాడు అందులో ఒకటి 99 శాతం శుద్ధి చేసిన యురేనియంను కడ్డీల రూపంలో ఉత్పత్తి చేయడానికి హామీ ఇస్తున్నది ఇంత ఎక్కువ గాఢత కలిగినటువంటి యురేనియం వాణిజ్య తరహాలో అణు విద్యుత్తును ఉత్పత్తి చేసే కర్మాగారాలకు ఉపయోగ పడదు అది ఒకే ఒక్క లక్ష్యానికి, బాంబు తయారీకి పనికి వస్తుంది

ఈ వ్యాపారంలో స్విస్ వాళ్ళు కూడా చెయ్యి పెట్టారు ఎక్కడ సొమ్ము చేసుకో గలమనుకుంటే అక్కడ ప్రవేశించడం వాళ్ళకలవాటే. కోరా వాట్ అనే రెండు స్విస్ కంపెనీలు కహూటా యురేనియం శుద్ధి కర్మాగారానికి వాల్వులు తదితర పరికరాలు సరఫరా చేశాయి వీటి సాయంతో డాక్టర్ ఖాన్ ఆయన అనుచరులు తమ యురేనియంను 93.5 శాతం వరకు శుద్ధి చేయగలిగారు

పై సమాచారంలో ఎక్కువ భాగం నేను శ్రీధర్ రాసిన పాకిస్తాన్స్ బాంబ్ (ఎ బి సి పబ్లిషింగ్ హౌస్ న్యూఢిల్లీ, 330 పేజీలు) అనే పుస్తకం నుంచి తీసుకున్నాను ఐతే చాలా సమాచారం విదేశీ వార్తా పత్రికలలో కూడా వచ్చింది పాకిస్తాన్ బాంబు వ్యవహారాన్ని ఆ పత్రికలు మన పత్రికల కంటే ఎక్కువ ఆసక్తితో పట్టించుకున్నాయి ఇది సహజమే ఎందువల్ల నంటే జరిగిన పనంతా ఎక్కువగా యూరోప్ లోనే అక్కడి ప్రభుత్వాలకు తెలిసే మనకు అర్థమైనంత వరకు ఆ ప్రభుత్వాలు ఆపకుండానే సాగి పోయింది పాకిస్తానీ అధికారులు యూరోపియన్ ప్రభుత్వాలతో చేతులు కలిపి పని చేశారని తేట తెల్లమవుతున్నది ఆశ్చర్య కరమైన విషయ మేమంటే ఈ వ్యవహారమంతా పదేళ్ళుగానో అంతకంటే ఎక్కువగానో జరుగుతూ వస్తున్నప్పటికీ దాదాపుగా బాంబు తయారు కావడం పూర్తయ్యాకనే వాళ్ళు తమ కంపెనీల మీద విరుచుకు పడడం మొదలు పెట్టారు

ఈ వ్యవహారంలో అమెరికన్ల పాత్ర కూడా ఉందా? ఎవరూ ఖచ్చితంగా చెప్పలేరు గాని, దేశంలోని చట్టాల్ని ధిక్కరించి ఇరాన్ వంటి శత్రువులకు కోట్లాది డాలర్ల ఆయుధాలను అమెరికన్లు సరఫరా చేయగలిగినప్పుడు పాకిస్తాన్ వంటి మిత్రుల కోసం వాళ్ళు ఏమీచెయ్యకుండా ఉండగలరా? అణ్వాయుధ ఉత్పత్తి దారుల బృందం అనేది చాలా ప్రతిష్టాత్మకమైన విషయం అమెరికన్లకు తెలియకుండా పాకిస్తాన్ ఈ విజయం సాధించిందని నేను ఊహించ లేను ముఖ్యంగా యూరప్ లోని అమెరికా మిత్రులెందరో ఈ పనిలో నిమగ్నమై ఉన్నారు తన వంతు కృషి గురించి ఖాన్ గొప్పలు చెప్పుకుంటే ఫర్వాలేదు కాని బాంబు ఎప్పుడూ ఒకే వ్యక్తి కృషి కాదు కాజాలదు మనం దీని గురించి ఏం చేయాలో ఆలోచించ బోయే ముందు ఈ విషయం దృష్టిలో పెట్టుకోవాలని అనుకుంటాను □


మళ్ళీ మళ్ళీ తిరిగి చూస్తారు జనం
సూపర్ రిన్‌తో తళతళలాడే
ఆ తెల్లదనం
SUPER
RIN
సూపర్ రిన్‌తో తళతళలాడే తెలుపు
మరే ఇతర డిటర్జంట్ బిళ్ళ లేదా బార్ కంటే తెలుపు.

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు (1938 1972)
3-9 ఏప్రిల్ 87
శ్రీ ప్రభవ నామ సం చైత్ర శు పంచమి
సంపుటము 79 . సంచిక 31
ముఖ్య సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ
కార్యనిర్వాహక(యాక్టింగ్) సంపాదకుడు
మతుకుమల్లి మాధవరావు
విడి ప్రతి వెల రు 5/-
ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం విజయవాడ 520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం
నటి సుహాసిని
(ఫొటో ఎన్ శివన్నారాయణ)

ఉత్తరాలు

సీరియల్స్

సుమలత ముఖచిత్రం చాలా బాగుంది ఈ వారం ప్రారంభమైన కొత్త సీరియల్ ప్రతిస్పందన ప్రారంభంలోనే ఆకట్టుకుంది సమాజ సత్యం రచయిత పాత్ర ఎంతో బాగుంది

– ఎ సురేష్‌కుమార్ హైదరాబాద్

★ ★ ★

ప్రతిస్పందన అన్నపూర్ణగారి కొత్త సీరియల్ ఆదిలోనే ఆకట్టుకుంది సౌందర్యకు సమాజ సత్యం రాసిన వుత్తరం ద్వారా రచయితకూ, పాఠకులకూ మధ్య వుండవలసిన అభిమానపు హద్దుల్ని సూటిగా తెలియ జేసారు రచయిత సౌందర్య, సాకేతల పేర్లు పాత్రలు చాలా బాగున్నాయి – ఐరేని శ్రీనివాస్‌గౌడ్ రామాయంపేట

★ ★ ★

ప్రతిస్పందన కొత్త సీరియల్ ప్రారంభంలోనే నన్ను ఆకట్టుకుంది సాకేత సౌందర్యల సంభాషణ చాల బాగుంది – కందాళ శేషగిరి, నల్లగొండ

★ ★ ★

సుమలత ముఖపత్రం ముగ్ధమనోహరంగా ఉంది ప్రతిస్పందన కొత్త సీరియల్ ఆసక్తిదాయకంగా ఉంది

– సాయిని రాజు నేలకొండపల్లి

కథలు

నటి సుమలత ముఖచిత్రం గల సంచికలోని పందెం దాహం దాహం కథలు బాగున్నాయి

– ఎం శివాజీ రవికిరణ్ మోదుకూరు

వ్యాసాలు

6–12 మార్చి, 87 సంచికలో 'వీరభద్రుని వివిధ రూపాలు – రచన తెలుసుకో తగ్గది ప్రపంచ బాక్సింగ్ టైటిల్ విజేత మైక్ టైసన్ – ఒక ప్రత్యేకత

– యన్ కనకారావు పర్లాకిమిడి ☐





"వసంతభామిని" — చిత్రం ఎస్ మంగేశ్వరి, విజయవాడ

వసంతాగమనం

జీవిత గమనంలో ఎదురయ్యే కష్ట సుఖాలలో గాని మంచి చెడ్డలలో గాని అందరి హృదయ స్పందనా ఒకటే తెల్లవారి నిద్ర లేచినది మొదలు ప్రతిమనిషికీ అనేక బరువు బాధ్యతలు సమస్యల వలయాలలో నిరంతర సంఘర్షణలో నలిగి పోయె మానవుని మనస్సుకు ఒక చల్లని ఊరట ఒక తియ్యని బావన కల్గించేవి పండుగలు

ఆశ మానవ జీవితానికి మహత్తర కాంతి రేఖ కొత్త ఆశలకు ఊపిరి పోసే తొలిపండుగే ఉగాది సర్వజనావళినీ మధుర బావనతో మైమరపించే వసంత ఋతువు ప్రారంభమే ఉగాది తెలుగు వారి సంవత్సరాది వసంతా గమనంతో ఎండి పోయిన చెట్లన్నీ చిగురిస్తాయి అలసిన మనసులన్నీ నూతనోత్సాహాన్ని పుంజుకుంటాయి

కళకళలాడె మనోహర ప్రకృతిలో వేదాంతి జ్ఞాననేత్రానికి నిత్యమైన ఆనంద స్వరూపం సాక్షాత్కరిస్తుంది వైజ్ఞానికుని అపూర్వ దృష్టికి అద్భుత సత్యాలెన్నో గోచరిస్తాయి కవి హృదయం పరవశంతో మోహనరాగం ఆలపిస్తుంది

అందుకే ఋతూనాం కుసుమాకరః ఋతువు లలో వసంత ఋతువును నేను , అని శెలవిచ్చారు గీతాచార్యుడు కృష్ణ భగవానుడు

నానా మనోజ్ఞ కుసుమద్రుమ భూషితాన్తాన్

హృష్టాన్య పుష్ట నినదాకుల సాను దేశాన్ అంటూ వసంత సోయగాన్ని బహురమ్యంగా అబివర్ణించారు కవికుల గురువు

వసంతోత్సవ సందర్భంగా కైలాసంలోని శాంబవీ శంబు మధుకేళి సంభ్రమములన్న" మనోజ్ఞంగా చిత్రించాడు కవి సార్వ బౌముడు శ్రీనాదుడు ఆంధ్రులకు అత్యంత ప్రీతి పాత్రుడైన శ్రీ కృష్ణ దేవరాయలు ఈ వసంతోత్సవాలను అతి వైభవంగా జరిపే వాడు కవి, కవి ప్రియుడు అయిన ఆ నరేంద్రుడు కమ్మని కవితా గోష్ఠులు నిర్వహించే వాడు కవులందరినీ ఘనంగా సత్కరించే వాడు నాటి విదేశీయ యాత్రికులు తమ గ్రంథాలలో నాటి వసంతోత్సవ సంరంబ వైభవాలను యదాతదంగా వర్ణించి పదిలపరచు కున్నారు రాయల కాలంలో ఒక ఇటలీ చరిత్ర కారుడు కర్పూరం కుంకుమ కస్తూరి మంచి గందం వంటి సుగంద ద్రవ్యాలతో కలిపి తయారు చేసిన ఎరుపు రంగు నీటిని వీదులలో ఉంచేవారు దారిలో ఎదురు పడిన వారి మీద ఈ రంగు నీటిని చల్లేవారు రాజు గాని రాణిగాని ఆదారిలో వస్తున్నప్పుడు ఆ రంగు నీటితో తడిసి పోవలసిందే అని రాసుకున్నాడు పాలకులకు ప్రజలకు మద్య గల ఆ ఆత్మీయతకు ముగ్ధులు కాని వారుంటారా

ఇక ఆదునిక కవులు మదుమాస విలాసాన్ని రమణీయంగా పదబందితం చేసారు

మదన భూపతి జయ బేరి మారుమ్రోగ
లోకమంతయు పూలతో ఏకమయి
చిలిపి చూపుల శృంగార మొలక బోసి
సంత సమ్మున వచ్చె వసంత లక్ష్మి

అంటూ వసంత లక్ష్మిని ప్రస్తుతించారు ఒక కవీంద్రులు

పూలతోరణం కట్టి పుప్పొళ్ళ ముగ్గులు దీరిచి వనలక్ష్మి తెన్ను జూడ అంటూ ఒక కవీశ్వరుడు వసంత శోబను వివరిస్తుండే

సృష్టి సర్వత్ర సౌందర్య దృష్టి విరిసె
దృష్టి సర్వమ్ము శృంగార వృష్టి మునిగె
రాగ మయమైన నవ వసంతాగమమున
లోకమిది యెల్ల నవనవాలోకమయ్యె

స్వాగతమో వసంత సుమ సౌరభ పూరిత దిగ్దిగంత అంటూ వసంత శుభాగమనానికి స్వాగత గీతం పాడారు మరొక కవిశేఖరుడు

సిరిమల్లెల ఘుమ ఘుమలతో చిగురుమావి గలగలతో మలయ మారుతాలు గొల్పుతుండగా కోయిలమ్మ తీయని గానాలు మైమరపిస్తుండగా చైత్ర రదంలో కదలి వచ్చే వసంత ఓహ్ అందరినీ పులకింప జేస్తుంది

సృష్టిలోని ప్రతి జీవికీ ప్రకృతి మాత ప్రేమ వాత్సల్యాలతో అందాన్నీ ఆనందాన్నీ ప్రసాదించింది

తాను సృష్టించుకున్న అతిస్వల్పమైన నోట్ల ప్రపంచంలోనే పరిభ్రమిస్తున్న నేటి మానవుడు వ్యష్టి నుండి సమిష్టిలోకి వచ్చి విశాల దృక్పథంతో సృష్టిని అవలోకిస్తే ప్రకృతి ప్రబందంలో పరమాత్మ చిత్ర పదంలోని అమూల్య సంపదలు అతని అనుబవం లోకి రాగలవు మమతను పంచి సమతను కోరిన సృష్టి సత్యం గ్రాహ్యం కాగలదు

నవ చైతన్య ప్రబలతో వచ్చే ప్రభవ నామ సంవత్సరం సమాజంలోని ఐక్యతా బావాన్ని ప్రభావితం చేసి మాన్య గుణ బావనలను మంగళ తోరణం కట్టగలదని ఆశిద్దాం —పి. ఆదిలక్ష్మి

ఉగాది గ్రీటింగ్స్

ఉత్పల వరదరాజు





"ఏమండీ ఉగాది పండుగ ఎల్లుండి ఏం చేయమంటాయి పిండి వంటలు? వీదిలోకి అనుమానంగా చూస్తున్న వెంకట్రావును అడిగింది హైమావతి

నీ యిష్టం యీ పండుగయినా తృప్తిగా హాయిగా చేసుకుందాం అల్లుడు కూతురు రారులే

ఏదో చిట్కా వేశారు గదా!

అవును నవ్వాడు

యింకా అనుమానం ఎందుకు?

అనుమానం లేదు ఏం లేదు ఎంచక్కా పెరుగు గారెలు పాయసం చెయ్యి సేమియా కూడా తీసుకు వస్తాలే అన్నాడు

* * * *

వెంకట్రావ్‌కి కూతురు కొడుకు వున్నారు యిద్దరికీ లాంచనాలతో ఘనంగా పెళ్ళి జరిపించాడు పెళ్ళి యిద్దరికీ ఒకే ముహూర్తంలో జరిపించాడు ఖర్చు కలసి వచ్చింది

అయితే పెళ్ళి అయ్యాక వరుసగా రెండు ఉగాది పండుగలకు కూతురు, అల్లుడు, కొడుకు కోడలు వచ్చారు రెండు పండుగలకు బట్టలకు ఖర్చులకు పిండి వంటలకు చాలా వరకు ఖర్చయింది గిచి గిచి అది కావాలి యిది కావాలి అని అడగటం లేదు గాని చేతి ఖర్చు చాలా వరకు అయిపోతుంది

ఐదు రోజుల క్రితం మూడో ఉగాదికి కూడా వస్తున్నట్టు ఉత్తరం రాశారు

నెత్తిన కొబ్బరి బోండాం పడ్డట్టయింది వెంకట్రావుకి . అల్లుడు, కోడలు వస్తే ఏమయిందండి?

అంటూ దీర్ఘం తీస్తూ అంది

ఏం కాదు కటువుగా అన్నాడు

యిల్లు కళకళలాడుతుంది

అడకే ఆ తరువాత అప్పులవాళ్ళు కిటకిట లాడుతారు అన్నాడు వెంకట్రావ్

వెంకట్రావ్ ఆలోచనలో పడ్డాడు

వారి ఉత్తరం ఒకటికి మూడు సార్లు చదివాడు మళ్ళీ బట్టలు, వంటలు హడావుడి అంతా గుర్తుకొచ్చింది తలలో నరాలు చిక్కడి పోయాయి

చిక్కడిపోయిన తలలో ఒక చక్కని ఆలోచన ప్రత్యక్షమయింది

తామే కూతురు దగ్గరకు వస్తున్నట్టు కొడుకును చూడటానికి వస్తున్నట్టు రాస్తే భార్యతో అన్నాడు

యిద్దరి యిళ్ళకు ఒకేసారి ఎలా వెళతామండి అంది

నీ ముఖం ఎక్కడికి వెళ్తాం వాళ్ళు మన కోసం ఎదురు చూస్తారు మనం పని బడి రాలేక పోయామని తరువాత రాస్తాం అన్నాడు

మీ యిష్టం అంది ముబావంగా

* * * *

ఉగాది పండుగ రోజు –

పుదయానే అల్లుడు కూతురు కొడుకు కోడలు వచ్చారు వెంకటాఫ్ గుండెలో రాయి పడింది యిదెలా జరిగింది? నేను ఉత్తరాలు రాసి దివ్యంగా పోస్ట్ చేశానే అనుకున్నాడు

లేని నవ్వు ముఖం మీద పులుముకొని ఆనందాన్ని ప్రకటించాడు కొత్త బట్టలు అని వాళ్ళు అనకపోవటం మంచిదయింది

ఆ రోజే రెండు ఉత్తరాలు యిచ్చాడు పోస్ట్‌మన్ హడావుడిలో టూ అని రాయవలసిన చోట తన అడ్రసే రాసుకున్నాడు వెంకట్రావ్

ఏం ఉత్తరాలు మామయ్యా అల్లుడు అడిగాడు

ఉగాది గ్రీటింగ్స్ అంటూ బలవంతంగా జేబులో దోపుకున్నాడు పాపం వెంకట్రావ్ □

ఓరగా వేసిన తలుపులు తోసుకుని హడావిడిగా లోపలికి వచ్చింది వసంత.

హాల్లో ఎవరూ లేరు. గబగబ హాలు దాటి నడవాలోంచి వంటింటివేపు వెడుతూ "రాధీ" అని కేక పెట్టబోయి టక్కున ఆగింది.

పెరట్లోంచి కోకిలాంబ కంఠం తారాస్థాయిలో మోగుతోంది.

'ఔనమ్మా మీరు దొరసాన్లు సింగారించుకుని కాలేజీలకి వెళ్లాలి - చదువులు సతికి మమ్మల్నుద్ధరించాలయ్యో మీకు పనుల్చేసే టైమెక్కడిదీ మేమున్నాంగా నౌకర్లం మీరు వచ్చేసరికి తిండానికి రెడీగా వండి వారుస్తాం - కట్టడానికి తయారుగా బట్టలారేసి మడుస్తాం మా కంతకన్నా ధన్యమయ్యే కార్యమేముందీ! రాజ్యాలేలేవాళ్ళుంటే వాళ్ల కాళ్ళు పట్టేవాళ్ళుండద్దూ! మా ఖర్మ కాలి మా నెత్తినెక్కమని తెచ్చిపెట్టుకున్నాం కోరి మిమ్మల్ని అనుభవించద్దూ!

ఎవరికో ఆ దీవెనలు?

ఇంకెవరికి అర్భకురాలు రాదికకే అయివుంటాయి

ఆవిడలా రంకెలు వేస్తూ అరుస్తూంటే ఆ పురస్కారం రాదికది సాదిస్తూ సతాయిస్తూ దెప్పపొడుస్తూ మాటల్నే ముళ్ళుగా చేసి గుచ్చుతోన్నదంటే ఆ మర్యాద మాణిక్యాంబగారికి ఈ సంగతి వసంతకి బాగానే తెలుసును


అడుగుల వడి దానంతట అదే తగ్గిపోగా ఎల్లిలా పెరటి గడపదాకా వచ్చి ఆగింది వసంత

రాదిక బట్టలు పిండి ఆరవేస్తోంది మాణిక్యాంబగారేమో గోడవారగావున్న రోటి దగ్గర పీట వేసుక్కూచుని పప్పు రుబ్బుతోంది వీరిద్దరికీ అల్లంతదూరాన ఒక చెయ్యి నడ్మి మిదా మరొకచేత్తో అబినయమూ చేస్తూ నోటిపదును చూపెడుతోంది కోకిలాంబ

వసంతనిచూసి మ్లానవదనానికి మందహాసం అద్దుకున్నది రాదిక అయిపోయింది ఒక్క పది నిమిషాలు వచ్చేస్తాను అన్నది

ఎవరా అని వెనక్కి తిరిగి చూసింది మాణిక్యాంబ వసంత కనిపించింది

నా పని అయిపోయిందమ్మలూ' నువ్వు వెళ్ళు మిగతావి నేనారేస్తాన్లే



పెన్షన్

అన్నది

అవిడ మాట పూర్తవ్వనేలేదు దుమధుమలాడుతూ ముందుకొచ్చేసింది కోకిలాంబ

ఒక్క విసురున రాదిక చేతిలోంచి పిండుతున్న తువ్వాలు లాగి దండెంమీద వేస్తూ

వెళ్ళు తల్లీ వెళ్ళు పది నిమిషాలు ఆలస్యమయితే మళ్ళీ నీ కొచ్చే గోల్డు మెడల్లో బంగారం తగ్గిపోతుందేమో పాపం అన్నది వెటకారంగా

బిక్కచచ్చిపోయింది రాదిక

అవిడ తీసేసిన తువ్వాలుపైన చేయి వేస్తూ లేదులే పిన్నీ ఆరేసే వెడతాలే అని ఆ అమ్మాయి ఎంత మొత్తుకుంటున్నా విన్లేదు కోకిలాంబ మళ్ళీ తడి గుడ్డలమీద చెయ్యి వెయ్యనీయలేదు చేతులు తోసేస్తూ వెళ్ళమ్మా వెళ్ళు నా పాట్లు నే పడతాలే అంటూ ఇబ్బందిగా నుంచున్న వసంతకేసి ఓ చూపు విసిరి నా ప్రాంబ్దంలే ఒంట్లో బాగులేకపోయినా ఒక్కరోజు పడుకుని ఏడ్చే అదృష్టం లేదు మళ్ళీ వున్నారు ఇంటిడు జనం ఎందుకూ? మేసేందుకే అయినా ఒకళ్ళననే పనేముంది నా బంగారం మంచిదయితే ఈ గొడవంతా వుండేదా? అంటూ కంఠంలోకి నీరసం తెచ్చిపెట్టుకుని సన్నగా సణగ సాగింది

నిస్సహాయంగా నిలబడిన రాదికకేసి కన్ను గిలిపి వచ్చెయ్ అన్నట్టు సైగ చేసింది వసంత

పిండి రుబ్బటం అయిపోయిందమ్మా కోకిలా' అందుకే నేనారేస్తా తెమ్మన్నాను ఇవి ఆరేసేలోగా ఎండోస్తే వడియాలు పెట్టేస్తా నువ్వెళ్ళి పడుకోమ్మా నా మాట విను నే చేస్తాగా రోటి దగ్గర్నించి లేచొచ్చి తోటికోడలి చేతులు పుచ్చుకుని బ్రతిమలాడుతోన్న తల్లి వంక జాలిగా చూసి అక్కణ్నించి కదిలింది రాదిక

మరో పది నిమిషాల్లో వాళ్ళు కాలేజీకి వెళ్ళే త్రోవలో వున్నారు

ఏమిటివాళ మీ కాళికాంబ వారికి ప్రొద్దున్నే పూనక మొచ్చింది? కోకిలాంబని వసంత అలానే అంటుంది



షష్టి పూర్తి

కాలపురుషుని షష్టిపూర్తికి కదలి రండోయ్ నిఖిల ప్రజలు
ఘనముగా ఈ సంబరాన్ని గర్వపడుతూ జరుపుకొందాం
జరిగిపోయిన షష్టిపూర్తి స్మృతులు వృద్ధులకే పరిమితం
మరల వచ్చే షష్టిపూర్తికి మన చిన్నారులె పెద్దమనుషులు
నేటి పండుగ మరల వచ్చే నాటి కెందరు నిలువగలరో
ఘనముగా ఈ సంబరాన్ని గర్వపడుతూ జరుపుకొందాం
షష్టిపూర్తికి షష్టిపూర్తికి చాల తేడా కలదు చూచిన
కాలపురుషుని గంభీరముఖ కవళికల కనిపెట్టలేమది
ఈ మహోత్సవ మతని కెన్నవదో మనము మది గణింపలేము
ఏ మహోత్సవ రీతులెట్టివో ఎరుగగా మన శక్తి చాలదు
ఎట్టి కైంకర్యములొనర్చి ఏమి పొందిరో పూర్వులార్యులు
తుష్టిగా నొనరించి మనమును ఇష్టకామ్యము పొందవచ్చును
కులముపోరులు మతవిద్వేషము ఘోరమారణహోమములు సం
కుచిత బుద్ధులు స్వార్థచింతన కోరివిడిచిన కులుకునాతడు
త్యాగగంధము శాంతి కుసుమము ధర్మహారము సమతాక్షతలు
కూర్చియాతని సేవ చేసిన కోరినది మన కొసంగ గలడు
కనుక రండోయ్ కదలి రండోయ్ కాల పురుషుని వేడుకొందాం
షష్టిపూర్తికి మనకు బహుమతి సంతసమ్మున నొసగు నాతడు
ఈతి బాధలు అవినీతి కథ లింక భరతావనిని వీడగ
నేటి భారత ప్రజా మానస పేటి కల గల కలుష పంకము
చెచ్చెరన్ దొలగించి నిర్మల శ్రీలనింపగ ప్రేమ పంచగ
ఉన్న కొంపకు నిప్పు పెట్టే ఊహ లన్నిటి తగుల బెట్టగ
తప్పిపోయిన అహింసాశిశు తల్లజాని మన కప్పగించగ
కాలపురుషుని వేడుకొందాం కదలి రండోయ్ కదలి రండి

—సూర్యదేవర రవికుమార్

పెన్ ఫ్రెండ్

విరక్తిగా నవ్వింది రాధిక

రోజూ వుండే భాగోతానికి ఏ వేళ అయితేనేంలే!

మనిషినిచూస్తే ఎడిరాయిలాగ వుంది గొంతు వింటే ఖణేల్‌మంటోంది ఏం రోగమోయ్ బాగా లేదంటుందీ?

మాట్లాడలేదు రాధిక

మళ్ళీ వసంతే అదికాదోయ్ ఏ రోజూ వేలు కదపకుండా కూర్చుని తల వెంట్రుక కొణ్ణించీ కాలి గోరు దాకా మీ చేతే చేయించుకుంటుందికదా తిని కూర్చుంటారంటుంది మీ ఎన్నికి నోరెలా వచ్చిందోయ్ అన్నది నిరసనగా

ఈమాటూ మాట్లాడలేదు రాధిక ప్చ్ అని పెదవుల్తో చప్పుడు మాత్రం చేసి వూరుకున్నది

విసుగొచ్చేసింది వసంతకి ఇంత మూగ మొద్దువేమే ఆ గయ్యాళి నోటికి నోరివ్వలేవు సరే ఏదో కాస్త ఓదార్చుదామనుకుంటేనూ నాలిక మెదపవేమే చనువుగా విసుక్కుంది

రాధిక కళ్ళెత్తి చూసింది ఆమె మనసులో క్షణం దీనమ్మైన మాణిక్యాంబ రూపం కదలాడింది తనా మూగ మొద్దు ఊహు అసలయిన మూగతనం తన తల్లిది

నాలుగు రోజులయి నడుము బెణికి నానా యాతనా పడుతూ చాకిరీ అంతా పళ్ళ బిగువున నెట్టుకొస్తున్నదేగానీ నాకు ఇలాగా అని నోరు విప్పి చెప్పుకోలేదు తన తల్లి

ఎంత వెన్నుపూస లాగేస్తున్నా వుండీ వుండీ గోడకి జార్లబడుతూ అలాగే రాత్రి కడవంత గుమ్మడికాయా తను ఒక్కతే తరిగింది గానీ మరొకర్ని ఎలవలేదు

నడుం నెప్పితో నిన్ను చెయ్యమంటానా నేను లేనూ కాస్త సాయం జేస్తే చాల్లే నువ్వు అని రెండు శేర్ల పప్పు నానబోసిన తొటికోడలు తెల్లారేవేళకు గుండెల్లో నెప్పొచ్చిందని వంక పెట్టి పక్క దిగకపోతే మాట్లాడకుండా రోటి ముందర కూర్చున్నదే కానీ ఇదేమనలేదు

అన్ని పనులూ చక్కబెట్టి ఈ గుడ్డలు మాత్రం పిండి ఆరేయ్ పిన్నీ కాలేజీకి టయిమయిపోయింది అని అభ్యర్థించిన కూతుర్ని పట్టుకుని చెడామడా దులిపేస్తుంటే గుండె గొంతుకలో కొట్టాడుతోన్నా కిమ్మనలేదు

ఈనాటి మూగతనం కాదు ఆవిడది ఎన్నాళ్ళదో ఎన్నేళ్ళదో

కష్టాలు కృంగదీస్తున్నా అన్యాయాలు అణచేస్తున్నా బాధలు దాడి చేస్తున్నా మౌనంగా ఓర్చుకోవటమే నేర్చుకున్నది గానీ ఎదురు తిరిగి ఒక్కమాట ఒక్కమాట ఐనా అని ఎరుగదు తన తల్లి ఆవిడ మూగతనం ఎవరికి అర్థమవుతుంది

భారంగానిట్టూర్చింది రాధిక

ఏం మాట్లాడమంటావు అన్నది నిర్లిప్తంగా

ఏం జరిగిందో ఏమిటో చెప్పరాదూ!

ఏం చెప్పుకున్నా ఏం ప్రయోజనం వసూ? అడిగింది రాధిక విరక్తిగా

ఆ మాటతో వసంత మొహం చిన్నబోయింది

అంతలో రోషం తెచ్చుకుని అరుస్తాననీ తీరుస్తాననీ చెప్పమనటంలేదే అలా లోలోపల స్వయంపాకం చేసుకుని ఇంత భారున నిట్టూర్పులు విడిచేకన్నా నాకు చెప్పుకుంటే నేను అయ్యో అంటే కొంతన్నా బరువు తగ్గి తేలికవుతావని నా తాపత్రయం అయినా నా ఎచ్చిగానీ స్నేహితురాలివని నేను పాకులాడ్డమేగానీ నువ్వు నన్ను పరాయిగ చూస్తున్నావు ఇదివరకులా మనసు విప్పి మాట్లాడ్డమే మానేశావు నీకీమధ్య ముక్కూ మొహం తెలీనివాళ్ళే దగ్గర బంధువులయి పోయారు అన్నది కినుకగా మూతి ముడిచి

వసంత అలకకి చిన్నగా నవ్వింది రాధిక అప్యాయంగా ఆమె చేయి తన చేతిలోకి తీసుకుని వత్తి వదులుతూ ఎంత మాటన్నావు నిన్ను మించిన ఆప్తులు ఎవరున్నారు వసూ నాకు అన్నది

ఉందిగా నీ పెన్ ఫ్రెండ్ కీర్తి ఆమెగారికయితే పేజీలకొద్దీ కష్ట సుఖాలు వెళ్ళబోస్తావు నా దగ్గర నోరు విప్పమంటే మాత్రం ఏం ప్రయోజనం అంటూ లాభనష్టాల ఎంచుతావు తెలిసిపోటంలా నీకు ఎవరు ఎక్కువో! అన్నది నిష్ఠూరంగా

మరోసారి నవ్వింది రాధిక సలువగ్గ తళుక్‌మనేలా

ఎచ్చి వసూ! ఎందుకనుకుంటున్నావ్ అలాగ? ఎప్పటి స్నేహం మనది? నువ్వన్నట్టుగా నిన్నగాక మొన్న పరిచయమైన ఆ కీర్తి నీ కంటె ఎక్కువా! నా సొదతో నిన్ను కూడా కలత పెట్టడ మెందుకనిగానీ నీ దగ్గర దాచే రహస్య మేముంటుంది నాకు నాయీ కడగండ్ల జీవితం నీ చల్లని చెలిమి ప్రేమాదరాలు లేకపోతే మరింత బాధావహంగా వుండేదనే విషయం నేను మరువగలనా? నిన్ను నేనెప్పుడూ నా ప్రియబాంధవిగానే ఎంచుకుంటాను వసూ ఈ మాట నిజంగా నిజం నన్ను నమ్మవా

ఆర్ద్రస్వరంతో చెబుతున్న రాధిక మాటలకి కరిగి పోయింది వసంత

పో ఉత్త మాయలాడివి నువ్వు మాటలతో మురిడీ కొట్టించటంలో నీకు నువ్వేసాటి అని నవ్వేసింది

మాటల్లోనే కాలేజీ ఆవరణలోకి ప్రవేశించారు ఇద్దరూ

సరే! నేను పోతున్నాను లీజర్లో కలవటం మర్చిపోవుగా అంటూ తన క్లాస్ రూం వైపుగా నడిచింది వసంత

వసంత బియస్సి రాధిక బికాం అంచేత కాలేజీ ఒకటే అయినా క్లాసులు వేర్వేరు రోజూ కాలేజీదాకా కలిసి వచ్చినా ఇక్కడ విడిపోక తప్పదు వాళ్ళు

ఆలోచిస్తూ తన క్లాస్ రూమ్ వైపు నడక సాగించింది రాధిక

తను అన్నదాంట్లో అతిశయోక్తులు లేవు వసంత స్నేహ శీలి తనంటే ప్రాణం పెడుతుంది కపటం లేకుండా తన్నభిమానించే ఆ అమ్మాయి దగ్గర కూడా మనసు విప్పుకోటానికి లేదు ప్చ్

కోకిలాంబకీ నాలుగిళ్ళవతల వుండే వసంత తల్లికీ దోస్తీ రాధిక ఏమాటో జారితే కావాలని కాదు గానీ రాధిక మీది అభిమానంకొద్దీ మీ స్నేహితురాలు

అలాగ కాల్చుకు తింటుందెం వాళ్ళని! అని ఆ మాట వసంత తల్లి దగ్గర బయట పెట్టడం, ఆవిడ వెళ్ళి కోకిలాంబకి అంటించడం దాంతో తల్లీ కూతుళ్ళకు కొన్నాళ్ళపాటు ఇల్లు నరక మవడం ఇట్లాంటి అనుభవాలు రెండు మూడయ్యాయి

ఇదీ ప్రమాదం మీ అమ్మతో అనకు అని వసంతకు చెప్పడం ఏం బావుంటుంది?

అప్పట్నించి ఇంటి విషయాలు మాట్లాడాల్సివస్తే జాగ్రత్తగా వుంటుంది మౌనంగావుంటం లేకపోతే మాట తప్పించి దాట వెయ్యటం చేస్తోంది రాదిక

* * * * * * * * * * * * *

కాలేజీ వదిలారు

అరవిచ్చిన పువ్వుల్లాంటి అమ్మాయిలు గుంపులు గుంపులుగా జట్లు జట్లుగా నవ్వుకుంటూ తుళ్ళుకుంటూ కబుర్లు చెప్పుకుంటూ వెళ్ళిపోతున్నారు రాదిక కాలేజీ ముందున్న గార్డెన్లో కూర్చుని వసంత కోసం నిరీక్షిస్తోంది

వసంత కారోజు లాస్టవర్లో ప్రాక్టికల్స్ వున్నాయి లీజర్లో కలిసినప్పుడే చెప్పింది

కాస్త ఆలస్యమయినా వెళ్ళిపోకు నేను వచ్చేదాకా గార్డెన్లో కూర్చోనుండు అని

రాధిక వాచీ చూసుకుంది ఇంకో పావు గంటలో వసంత వచ్చేస్తే ఫరవాలేదు ఇంకా ఆలస్యమయితే ఇంటి దగ్గర మళ్ళీ పిన్నితో రభస అసలే కోపంమీదుంది ఎన్నంటుందో ప్రొద్దున్న చెప్పింది కూడాను సాయంత్రం కాలేజీనించి ఒచ్చేక మిల్లు కెళ్ళాలి నువ్వు అని

పరధ్యానంగా ఆలోచనలో పడిన రాధిక వేళ్ళు యదాలాపంగా చేతిలో వున్న పుస్తకాలని కదిపాయి

ఎకనమిక్సు నోట్సు లోంచి గులాబి రంగు కవరొకటి జారి పడింది

అది కీర్తి రాసిన ఉత్తరం

పైకి తీసి చేతిలో వుంచుకుని ఆప్యాయంగా తడిమింది రాధిక

కీర్తి!ఆ పేరు తలుచుకుంటేనే తన మనసూ, శరీరమూ పులకించిపోతా యెందుకని?

దప్పిగొన్న పాంథుడికి కనబడిన చలివేంద్రంలా కడలి నడుమ మునకవేసే దీనుడి చేతి కందిన తెప్ప అంచులా ఆమె ఉత్తరం చదువుకుంటున్నప్పుడు తనక్కలిగే స్వాంతన ఎంత హాయిగా వుంటుందని

స్నేహానికి అంత శక్తి వుందా!

ఆమెనించి ఉత్తరం అందిన రోజున ఎంతో ఆనందం పిచ్చిగా ఎగిరి గెంతులు వేయాలన్నంత ఉత్సాహం, కొన్ని క్షణాలు ఇహలోకాన్ని మరువగలిగే పారవశ్యం మరో ప్రపంచంలో వున్నట్టు తన్మయత్వం , దేన్నయినా గెలువగలనన్న ధీమా, ధైర్యం తనక్కలుగుతా యెందుకని?

స్వచ్ఛమైన మైత్రిలో అంత మాధుర్యమున్నదా?

రాధిక చిన్నగా నవ్వుకున్నది

ఆశ్చర్యం కాకపోతే ఒకరి మొహం ఒకరు చూసుకుని ఎరగరు కేవలం కొన్ని నెలల ఉత్తరాల పరిచయంలో తమ ఇద్దరిమధ్య అనుబంధం ఎంతగా బలపడిందని!

అసలు తమ పరిచయమే ఎంత గమ్మత్తుగా జరిగిందని!

రాధిక జ్ఞాపకాల పుటలు తిరగేసింది

ఆరోజు ఎకనమిక్సు క్లాసు జరుగుతోంది

లెక్చరర్ వసంతరావుగారు మన ఆర్థిక వ్యవస్థ ఏ పరిస్థితుల్లో తల్లక్రిందులవుతుందో అన్న విషయంమీద ఉదాహరణలతో అనర్గళంగా ఉపన్యసిస్తున్నారు

రాధిక దానిలో పూర్తిగా లీనమై వింటోంది

ఆ సమయంలో ఎవరో అంతగా స్నేహంలేని తన క్లాసుపిల్లో వచ్చి ఇచ్చిందొక కవరు నీకు ఉత్తరం వచ్చింది ఇదిగో అని

తనకు ఉత్తరం రాసేవాళ్ళు ఎవరున్నారు అందునా కాలేజీ ఎడ్రసుకి? రాధిక భృకుటి ముడి పడింది

ఇక పాఠంమీద మనసు నిలవలేదు

మేనమామ తప్ప తమకు ఉత్తరం రాసే ఓపిక వున్న బంధువులు స్నేహితులూ ఎవరూ లేరే

ఆ మేనమామ అయినా ఏ ఆర్నెల్లకోసారో పినతండ్రి కేరాఫ్‌న తల్లి క్లుప్తంగా క్షేమ సమాచారా లడుగుతూ ఓ కార్డు ముక్క రాసి పడేస్తాడే తప ప్రత్యేకించి తన కెప్పుడూ రాయలేదే

అయినా ఆ కవరుమీది ఎడ్రసు మేనమామ దస్తూరీ కాదు

మరెవరు రాసారు?

కొంపదీసి ప్రేమలేఖ అనుకుందామన్నా ఇది కో ఎడ్యుకేషన్ కాలే కాదే రాదిక కవరు తిప్పి ఫ్రమ్ ఎడ్రసు చూసింది

కీర్తి బొంబాయి, ఏదో స్ట్రీట్ పేరు, పిన్‌కోడ్ వ్రాసి వున్నది

కీర్తి! ఆడపేరే అంతవరకూ నయమే

తలబద్దలు కొట్టుకున్నా తను ఎరుగున్న వారిలో ఆ పేరు గల వాళ్ళెవర ఉన్నట్టు గుర్తు రాలేదు

లీజర్ వరకూ ఎలాగో ఉగ్గబెట్టుకుంది

లీజర్లో అంతా బయటకు వెళ్ళాక జాగ్రత్తగా కవరు విప్పింది

నీలి రంగు కాగితంమీద ఆకుపచ్చ సిరాతో రాసిన పొందికయిన అక్షరాలు

మిస్ రాదిక–

వందనాలు తెలుగులో రాసిన మీ ఉత్తరం అందుకొని నేనెం సంబరపడ్డానో మీకు తెలుసా!

దూరంగావున్న అత్యంత ఆత్మీయు లెవరో హటాత్తుగా దరిచేరి వాత్సల్యంగ వెన్ను నిమిరి బావున్నావా అని పరామర్శించినట్టనిపించి అప్రయత్నంగా కళ్ళు తడి అయ్యాయంటే నమ్ముతారా మీరు?


నిజం ఆంధ్రదేశాన్ని వదిలి ఇన్ని ఏళ్ళయినా పుట్టిన గడ్డమీద మమకారం నన్నొదలలేదు నేను మనిషిగా నిలబడిందక్కడే అన్న సంగతి మరువలేదు తెలుగు మొహం చూడ్డం కోసం, తెలుగు మాట వింటం కోసం ప్రాణం తహతహలాడిపోతుందిప్పటికీ

న్యూస్ టైమ్ పెన్ ఫ్రెండ్స్ కాలమ్‌లో మీ ఎడ్రస్ ఎన్నుకొన్న కారణం మీరు తెలుగమ్మాయనే మిమ్మల్ని తెలుగులోనే ఉత్తరాలు వ్రాయమని అభ్యర్థించిన కారణమూ అదే

మీరు నా కోరిక మన్నించారు చాలా సంతోషం

ముఖ్యంగా నాకు రాధిక అన్న పేరు చాలా ఇష్టం రాదికా ముందూ వెనకా తోకలు లేకుండా వుంటే ఇంకా ఇష్టం ఏమనుకోకండేం అంచేత మిమ్మల్ని మొదటిసారే అయినా విజయ రాదికా అనకుండా రాదిక అనే సంబోదించాను అభ్యంతరం చెప్పరుకదూ!

రాధికా! వంటరితనం గురించి మీకు తెలుసా అనాథగా జన్మించి అనాథగా పెరిగిన నన్నడగండి చెబుతాను అది ఎంత భయంకరమైనదో నేను స్వయంగా



పెన్ ఫ్రెండ్

అనుబవించాను

ఇంకొకరి స్నేహం కోసం? అబిమానం కోసం వాచిపోతూ బ్రతికాను బ్రతుకుతున్నాను

మీ ఉత్తరం తెలుగులో రాసిన మీ ఉత్తరం నా మొదటి లేఖను స్నేహ హస్తంగా అందుకున్నానని వ్రాసిన మీ ఉత్తరం స్నేహార్తితో తపించిపోతున్న నా ఎదలో పన్నీటి జల్లులు కురిపించిందనటంలో అతిశయోక్తి లేదు

యాంత్రికమైపోయిన నా జీవితాన మీ మైత్రి నవ జీవాన్ని నింపుతుందని ఆశ మన చెలిమి అవిచ్ఛిన్నంగా సాగాలని బగవంతుడే దిక్కుగా పెరిగిన నేను ఆ బగవంతుణ్ణే వేడుకుంటున్నాను

తిరిగి మీ ఉత్తరం కోసం వేయి కన్నులతో ఎదురు చూస్తూంటానని మరిచిపోవద్దు - కీర్తి

కదిలిపోయింది రాధిక ఎంత హృద్యంగా రాసిందో '

ఒక్కటిమాత్రం స్పష్టమయింది ఆ వుత్తరం తనదికాదు కె విజయ రాదికది తను కె వి రాదిక ఈ ఇంగ్లీషు పొడి అక్షరాలవల్ల ఈ తిప్పలు వచ్చి పడ్డాయి.

కాలేజీలో ఆ అమ్మాయిని కె విజయ అనీ తనని కె వి. రాదిక అనీ పిలవటం అలవాటు ఎడ్రసు కె వి రాదిక అని వుంటంతో తనది కాదనే అనుమానం ముందుగా తనకీ రాలేదు

విజయ పదిహేను రోజులయి కాలేజీకి రావటంలేదు వారం రోజుల్లో ఆ అమ్మాయి వివాహమట

ఇప్పుడేమిటి చెయ్యటం!

ఏముంది మార్కెట్‌కి దగ్గరలోనే వాళ్ళిల్లు సాయంత్రమో రేపో కూరలకి వెళ్ళినప్పుడు వాళ్ళింటికి ఓసారి వెళ్ళొస్తే సరి కవరు పొరపాటున తెరిచినందుకు సారీ చెప్పేసి ఆ అమ్మాయి ఉత్తరం ఆ అమ్మాయి కిచ్చేస్తే తన బాద్యత తీరిపోతుంది

స్థిమితపడింది రాదిక


కానీ అనుకున్నది అనుకున్నట్టుగా కాలేదు

విజయ ఆ ఉత్తరాన్ని చూస్తూనే పాముని చూసినట్టు ఉలిక్కిపడింది

రాదిక చెయ్యి పట్టుకుని దాదాపు లాక్కుపోతున్నట్టే డాబామీదికి తీసుకు పోయింది

నీ పుణ్యం ఎవరన్నా వుండగా ఇచ్చేవుకాదు - సమాదానాలు చెప్పలేక చచ్చుండేదాన్ని అన్నది

ఆ వుత్తరాన్ని చదవనైనా చదవకుండానే కవరుతో సహా చిన్న చిన్న ముక్కలుగా తుంపి గాలి కెగరేస్తూ, ఏదో సరదాకి మొదలెట్టానీ పెన్ ఫ్రెండ్‌షిప్



ఇకనించీ ఇలాటివన్నీ బంద్' అంది తేలిగ్గా

ఒక్కమాటుగా గాలి కెగిరి నెమ్మదిగా నేల రాలిపోతున్న ఆ కాగితం ముక్కలు చూస్తుంటే విలవిల్లాడింది రాదిక మనసు

పాపం నీ దగ్గరనించి సమాదానం రాకపోతే దానికోసం ఎదురు తెన్నులు చూసే తనకి డిజప్పాయింట్‌గా వుండదూ?

ఆ పోనిద్దూ అయినా అంత బాద పడిపోటానికి మా మద్య గల పరిచయ మెంతని? తన గురించి చెప్పుకుంటూ తానొకటి రాస్తే నన్ను నేను పరిచయం చేసుకుంటూ నేను జవాబు రాసేను అంతే

నువ్వు ఇలా అంటున్నావు గానీ ఆ అమ్మాయెంత జాలి పుట్టేలా రాసిందో తెలుసా? తెలుగులో రాసిన నీ ఉత్తరంతో ప్రాణం లేచొచ్చినట్టే రాసింది

వింతగా చూసింది విజయ ఆ తరవాత మెల్లగా వూ ఉంటూ నవ్వింది

పోనీ ఇప్పుడు మాత్రం మీ స్నేహాన్ని కొనసాగిస్తే ఏమోయ్? ఉత్తరాల వరకేగదా ఎక్కడో బొంబాయిలో వున్న మిత్రురాలికి నెలకో ఉత్తరమన్నా రాయలేవా? అనడిగింది రాదిక ఎలా అయినా ఒప్పించాలని

అమ్మో కుదరదు మా అత్తారివైపువాళ్ళు అసలే పాతకాలం వాళ్ళట వాళ్ళకి ఇలాంటివి తెలిస్తే లేనిపోని అనుమానాలు ఎవరూ ఏమిటీ మనవాళ్ళేనా? ముక్కూ మొహం తెలీని వాళ్ళతో స్నేహా లేవిటీ? ఇలా ఎన్నో ప్రశ్నలు సందేహాలు ఎందుకొచ్చిన గొడవ చెప్పు అదీగాక పెళ్ళయి సంసారంలో పడ్డాక ఇలాంటి వాటికి సమయ మెక్కడుంటుంది? నవ్వుతూ అన్నది విజయ

ఇవన్నీ ఆపేపర్‌కి ఎడ్రసు ఇచ్చేముందు ఎందుకు ఆలోచించలేదు? రాదిక అసహనంగా అడిగింది

అప్పటికి నాకు పెళ్ళి కుదరలేదు అమ్మా నాన్న ఇంత చిన్న విషయాలు పట్టించుకునేవాళ్ళు కాదు ఏదో ఇలాటి ఎడ్వంచర్స్ లేకపోతే కాలేజీ లైఫ్‌లో థ్రిల్లింగ్ ఏముంటుంది? ఇదో తమాషాగా వుంటుందని మొదలు పెట్టాను అంతే పెళ్ళితో కాలేజీ జీవితానికి ఫుల్‌స్టాప్ పడిపోతోంది దాంతోపాటే ఇదీను ఈమాత్రానికి పెద్దగా ఆలోచించాల్సిందేం వుంది తేల్చేసింది విజయ

హతాశురాలయింది రాదిక

ఆమె మళ్ళీ రాస్తేనో? అన్న దాన్కి నాకు మాత్రం తెచ్చివ్వద్దు చటుక్కున చెప్పింది విజయ నీది కాదని చెప్పి తిప్పి పంపెయ్ నేనిక ఎటూ కాలేజీకి గుడ్‌బై చెప్పేస్తున్నాను కాలేజీ ఎడ్రసుతప్ప ఇంటి ఎడ్రసు తనకి ఇవ్వలేదు గనక ఇంటికి వస్తాయేమోఅన్న బయం లేదు రెండుత్తరాలకీ జవాబులు రాకపోతే తనకే అర్థమవుతుంది

మరిక ఆ టాపిక్ ఎత్తనివ్వలేదు విజయ

తిరిగి వచ్చేసింది రాదిక

ఆ రాత్రి రాదికకి ఎంతకూ నిద్ర పట్టలేదు

గుండెల్లో ఏదో సన్నగా గుబులు

ఎవరిదో దూరంగా అస్పష్టంగా బేలగా వున్న రూపం

ఆర్ద్రస్వరంతో నన్ను మరిచిపోతావా రాధికా? ఉత్తరం రాయవూ? అంటున్నట్టు బావన

నావాళ్ళనేవాళ్ళు లేని ఏకాకిని నీ ఉత్తరమే నా సమస్త బందుకోటీ, స్నేహజనమూ అనుకున్నానే, నన్నింత నమ్మించి అన్యాయం చెయ్యటం న్యాయమా? అని నిష్ఠూరమాడుతున్నట్టు ఊహ

'పాపం వంటరిని అని రాసింది అయినవాళ్ళకు ఎడంగా ఒక ఆడపిల్ల ఆ మహా పట్నానికి ఎందుకు చేరుకుందో? ఉత్తరం ముక్క బాగ్యానికి అంత దీనంగా దేవుళ్ళాడాల్సిన పరిస్థితులేమిటో? అనే ఆలోచనలు రాదిక మనసును కలచి వేశాయి

మర్నాడు వెనక ముందాడుతూనే ఎవరికీ తెలీకుండా కీర్తికి గుర్తున్న అడ్రస్‌కి ఉత్తరం రాసి పడేసింది

విజయ రాదిక వివాహమన్న సంగతీ ఇకపైన ఆమె కీర్తితో ఉత్తర ప్రత్యుత్తరాలు విరమించుకుంటున్న వైనమూ, పొరపాటున ఆమె ఉత్తరం తా నందుకుని చదివినందుకుగానూ ఆమె కా విషయం తెలుపటం నైతిక బాద్యతగా అనిపించి జవాబు రాస్తున్న వివరమూ వ్రాసి పోస్టు చేసింది

స్వంత గృహాలు

నివాస గృహాలకు చాలా కొరతగా వుంది. స్వంత ఇళ్ళు నిర్మించుకోవాలన్న ఆరాటం ఎక్కువవుతోంది.

1987 అంతర్జాతీయ గృహవసతి సంవత్సరంగా నిర్ణయించారు

తక్కువ, మధ్య తరగతి ఆదాయాల వారికి గృహ వసతి, ఆర్థిక సహాయం వాటాదారులకు ప్రత్యేక సౌకర్యములు అన్ని వివరాలకు మాకు వ్రాయవచ్చు.

చెరుబిక్ హౌస్ లీజింగ్ & ఫైనాన్స్ కం. లిమిటెడ్.

(కంపెనీల చట్టం 1956 క్రింద నమోదైనది)

18/267, న్యూ పోస్టల్ కాలనీ రోడ్.


పటమట, విజయవాడ-520 006



M/s. Man Pharma Agencies

ELURU ROAD, VIJAYAWADA-520 002

Phone 75696



పెన్ ఫ్రెండ్

తిరుగు టపాలో కీర్తి దగ్గర్నించి మళ్ళీ ఉత్తరం వచ్చింది

విజయ రాధిక గృహిణి అవుతున్నందుకు ఆనందం వ్యక్తం చేసి ఆమె తనకు ఉత్తరాలు వ్రాసేందుకు వీలుపడని పక్షంలో నిర్బంధంచేసే ప్రసక్తి లేదని వ్రాస్తూ -

మీరు కూడా రాధిక

నే నెవరో ఎరుగకపోయినా స్నేహ పూర్వకమైన పలకరింపు కోసం నా హృదయం పడే ఆరాటాన్ని అర్థం చేసుకున్న సహృదయులు కూడా

నాదొక విన్నపం

దయవుంచి నన్ను మీ నేస్తంగా స్వీకరించితే అది నా అదృష్టంగా భావిస్తాను

ఎప్పుడైనా గుర్తు వచ్చినప్పుడు నాలుగు ముక్కలు వ్రాసి పడేయండి అంతే నేను మిమ్మల్ని కోరేది

నా ఆశ నిరాశ చేయరనే నమ్మకంతో

కీర్తి

ఏదో ఆకర్షణ ఆ అభ్యర్థనని తోసిపుచ్చనివ్వలేదు రాధికని

అలా మొదలయింది వారి స్నేహం

కీర్తి వ్రాసే ఉత్తరాలు ఉత్తరాలు కావు ఎవరో కవి అన్నట్టు రసరమ్యాలోకాల వాకిళ్ళు


చదువుతోంటే ఎదురుగా మనిషితో సంభాషిస్తున్నట్లేవుంటుంది

ఒక జాబులో తను చేసే ఉద్యోగం నైట్ కాలేజీలో చదువుతోన్న ఉన్నతస్థాయి విద్య ఈ రెంటి నడుమా యంత్రంలా సాగిపోయే దిన చర్యా' అయిదు నిమిషాల తీరిక గూడా చిక్కనివ్వని బిజీ జీవితమూ గురించి వ్రాసింది

ఒకదాన్లో ప్రకృతి సౌందర్యాల్ని ఆస్వాదిస్తూ ఆరాధించటమే తన పని అన్నట్టుగా ఎట్టల కలకలలలో గల సంగీత గమకాలూ, విచ్చుతోన్న గులాబిబాల రేకుల్లో కారుణ్యపు లావణ్యశోభా రేరాజు కురిపించే వెన్నెల్లోని మెరుపూ పసిపాప బుగ్గల నునుపూ గురించి మహా సొగసుగా భావుకురాలిలా వర్ణించి చెబుతుంది

మరో ఉత్తరంలో మొదలు పెట్టడమే దీనాతిదీనంగా 'నా అన్న వాళ్ళు లేని ఏకాకిని నా ఉన్నతికి ఉప్పొంగేవాళ్ళుగానీ నా గురించి విచారించి కన్నీటిబొట్టు రాల్చేవాళ్ళుగానీ లేని నిర్భాగ్యజీవిని అంటూ దయనీయంగా వాపోయేది

ఆ వెంటనే మరోదాన్లో ఎవరూ లేకపోవట మేమిటి? నన్ను చూడంగానే హోరున సంతోషం వ్యక్తం చేస్తూ పరిగెత్తుకువచ్చి అలల హస్తాలతో నా పాదాలు ప్రేమగా నిమిరి వచ్చావా అని పరామర్శించిపోయే సముద్రుడు



తెల్లవారుఝామున తలుపు తీయటం ఆలస్యం ఝుమ్మంటూ లోనికి దూసుకొచ్చి ముఖాన్ని తాకి ముద్దు పెట్టి గుడ్మార్నింగ్ చెప్పే ప్రభాత వాయువుల్లూ,

రోజూ ఒకే వేళకు వరండాలో వాలి నే వేసే గింజలు బ్రేక్ఫాస్టు చేసి కువకువలాడుతూ కృతజ్ఞతలు చెప్పే పావురాళ్ళూ,

సాయంత్రం ఆఫీసునించి వచ్చి తాళం తీయంగానే నా కాళ్ళకడ్డంపడి కుతుకుతుమంటూ మారాం చేస్తూ ఎంత సేపయ్యింది మమ్మల్ని వదిలి? ఎత్తుకోమని గారాలుపోయే నా పెంపుడు కుందేళ్ళూ

వాటి లాలన తరవాత చేదువులో నే నొచ్చాను చూడు అంటూ కిటికీలో రెపరెపలాడుతూ తన వునికిని తెలియజేసే నీనించొచ్చిన ఉత్తరమ్మూ

ఇవన్నీ నావాళ్ళు

నేనంటూ లేని రోజున ఎక్కడికి వెళ్ళేవు మిత్రమా అని నన్ను తప్పకుండా తలుచుకుంటారు అని తృప్తి పడేది

ఇంకోసారి వాళ్ళ ఆఫీస్ గొడవలూ తను చూసిన సినిమాల్లో వున్న చెత్తా తను దర్శించలేకపోయిన స్థలాల ప్రాశస్త్యమూ ఆవేళ వండుకున్న కూరా, నెల్లాళ్ళ క్రిందట ప్రపంచ సమస్యా ఈ రోజు పేపర్లో రాజకీయాలూ ఎకిలి ఎట్టతోక పొడవెంత? అన్న ముఖ్య సందేహమూ అర్థరాత్రి నిద్రలేచినప్పుడు ప్రకృతి వినిపించే నిశ్శబ్ద సంగీతమూ ఇలా కలగూర గంపలా నాలుగు రావుల ఉత్తరం వెంట్రుకవాసి సందులేకుండా నింపేసేది

ఒక్కొక్కసారి, నేను మైళ్ళ పొడుగు ఉత్తరాలు రాస్తుంటే నువ్వు అరపేజీతో సరిపెడతావా? నేను కూడా ఇంతే సంగతులు - చిత్తగించవలెను అని సంతకం పెట్టేసేది

పండగ పండక్కి స్వయంగా ఎంతో చక్కగా గోటితో చిత్రాలువేసి గ్రీటింగ్స్ వ్రాసి పంపుతూ ఆ బొమ్మల్లో నీ పోలికలేమన్నా పట్టుకో గలిగేనేమో చెప్పవూ? అని చిన్న పిల్లలా అడిగేది

నవరసాలు మేళవించినట్టుండే కీర్తి లేఖలు తనలో నూతనోత్తేజాన్ని కలిగిస్తాయి కొండంత భరోసా అనిపిస్తాయి ఇద్దరి మధ్యా విడదీయలేని బాంధవ్యమేదో ఏర్పడుందనిపిస్తుంది

తనెవరో ఆమెవరో ఇదంతా పూర్వజన్మ సుకృత బంధం కాకపోతే మరేమిటి?

* * * * * * * * * *

బావుంది, ఏమిటా ఒళ్ళు తెలియని మైకం ఇకనైనా ఈ లోకంలోకి దిగి ఆ కవరు దాచివేస్తావా? లేక ఇంకా ఇట్టాగే మురిసిపోతూ కూర్చుండి పోతావా?

ఉలిక్కి పడి చూస్తే ఎదురుగా వసంత

నవ్వుకుంటూ లేచింది రాధిక

కాలేజీకి వచ్చే ఈ ఉత్తరాల వ్యవహారం వసంతకి తెలుసు ఇంకే అమ్మాయి వీటి గురించి ప్రశ్నించినా మా కజిన్ రాస్తుంటుంది నా ఈడుదే అని చెబుతుంది రాధిక

అవునని సమర్థిస్తుంది వసంత

కోపమొచ్చినప్పుడు నీకా కీర్తే యెక్కువ అని దెప్పి పొడుస్తుంది కూడా

వసంత భుజం మీద చేయివేస్తూ చాలా ఆలస్యం చేసావు ఎన్నితో చీవాట్లు తప్పవు అన్నది రాధిక అడుగులు చక చక వేస్తూ

రాధిక అదృష్టమే అనాలి వెళ్ళేసరికి ఇల్లు ప్రశాంతంగావుంది

ముందు హాల్లో ఎన తండ్రి రామశర్మ ఆఫీసు కాగితాలు చూసుకుంటూ తలెత్తి చూసి ఏమ్మా ఇంత ఆలస్యమయిందేం? ప్రైవేటు క్లాసుందా? అని అడిగి సమాధానానికి ఆశించకుండా మళ్ళీ కాగితాల్లోకి తలదూర్చాడు

ఆయనంతే ఏమీ పట్టించుకున్నట్టుగా వుండడు అది సహజ ప్రవృత్తో లేక తప్పించుకు తిరిగే చతురతో ఎప్పుడూ తేలని రహస్యం

వంటింట్లో తల్లి రాత్రి వంటకి ప్రయత్నం చేస్తోంది

రామశర్మ రాత్రిపూట భోజనం చేయడు ఆయనకి పలహారం కోకిలాంబ ఆయుర్వేదం మందు తింటోంది ఆవిడకు పత్యం వంట సాయంత్రం కూడా రొంప్పటంత ప్రయత్నమూ చేయాల్సిందే రోజూ

అరటికాయ ముక్కలు తర్గిగి నీళ్ళలో వేస్తోంది కోకిలాంబ రాధికని చూసి తల తిప్పుకున్నది

బిందెలో నీళ్ళు ముంచుకుని తాగుతున్న కూతురితో మొహం కడుక్కునిరా అమ్మలూ కాఫీ వెచ్చపెడతాను అన్నది మాణిక్యాంబ

నాక్కూడా ఓ చుక్క ఇవ్వక్కయ్యా తలపగిలిపోతున్నట్టుగా వుందెందుకనో అంది కోకిలాంబ– స్టౌ మీదికి కాఫీ గిన్నె ఎక్కిస్తున్న మాణిక్యాంబతో

పంతం కాకపోతే అరగంట కాలేదు ఆవిడ భర్తతో కలిసి కాఫీతాగి కొంచెం పాలు ఉంచింది కూతురికని దాన్లో ఇద్దరికి కాఫీ చెయ్యాలంటే పని దానిమీద ఎందుకో ఆ కక్ష

నిర్వికారంగా గ్లాసుడు నీళ్ళు అందులో ఒంపింది మాణిక్యాంబ

ఆగ్రహమొచ్చినప్పుడు కోకిలాంబ వాళ్ళిద్దరికీ ఆమాదిరి చిన్న చిన్న శిక్షలు విదించడం పరిపాటే

ఆవిణ్ని ప్రసన్నం చేసుకోపోతే అలాటి చిట్టి పొట్టి మొట్టికాయలు ఇంకెన్ని తినాలో

ఏవో నీళ్ళు వెచ్చగా గొంతులో జార్చేసి పినతల్లిని మంచి చేసుకునే కార్యక్రమంలో పడింది రాదిక

బలవంతాన ఆవిణ్ని కత్తిపీట దగ్గర్నించి లేపి మాడుకు నూనె పెట్టి నుదుటికి అమృతాంజనం రుద్ది, పాదాలు మర్దనా చేసి ఆమెగారిచేత ఊ అనిపించుకునే సరికి ఏడుగంటలయింది

ఇక పుస్తకాలు తెరుద్దామా అనుకుందిగానీ తల్లి వంటింటి పనిలో కొట్టుకుంటుంటే చూడలేక ఒద్దంటున్నా ఆ పనీ ఈ పనీ అందుకుని వంట అయిందనిపించేసరికి ఎనిమిదిన్నర భోజనాల టైమది అందరి భోజనాలూ అయి వంటిల్లు సర్దటంలో కూడా సాయపడి ఇవతలకొచ్చి పుస్తకాలు ముందేసుకునేసరికి తొమ్మిదిన్నర అరగంట చదివేసరికి ఆవలింపులు పక్కమీద వాలేప్పుడు చూస్తే పదిన్నర

ఓ రాత్రివేళ ఎందుకో మెలుకువ వచ్చింది రాదికకి

పక్క మంచం మీద తల్లి మసుల్తోంది, సన్నగా మూలుగుతూ

దిగ్గున లేచి కూర్చుంది రాదిక

కూతురు లేవటం చూసి నొచ్చుకుంది మాణిక్యాంబ

అయ్యో లేచిపోయావా అమ్మలూ– కొద్దిగా నడుంనెప్పి అంతే పడుకో అమ్మా, అని పక్కకి తిరగటానికి అవస్థపడుతూ అంది

నా దగ్గర కూడా ఏమిటమ్మా మొహమాటం?

రాదిక లేచి తల్లి నడుం రాస్తూ కూర్చుంది కానీ ఎంత రాసినా నడుం స్వాదీనంలోకి రావటంలేదు మాణిక్యాంబకి నెప్పి ఏమాత్రం సర్దుకోవటంలేదు పక్కకి తిరగాలంటే ప్రాణం తడబడుతున్నట్టుగా వుంది

పదిహేను రోజులయింది నడుం బెణికి అప్పట్నించీ మరిదికి మొరపెట్టుకుంది అయొడెక్స్ తెచ్చిపెట్టు నాయనా అని మహానుబావుడు– ఎప్పుడూ మరిచి పోయానమ్మా అనటమే

ఉండమ్మా కాస్త కొబ్బరి నూనన్నా వేసుకొస్తాను లేస్తూ అన్నది రాదిక

ఒద్దులేమ్మా, ఆ నూనెసీసా వాళ్ల గదిలో వుంది ఈ అర్థరాత్రి ఎందుకు, లేపటం అదే తగ్గుతుందిలే అని మాణిక్యాంబ వారిస్తున్నా వినలేదు రాదిక

తలుపు కొడితే తొందరగానే తీసిందిగానీ కోకిలాంబ మొహంలో చిరాకు కొట్టవస్తోంది

అమ్మకి నడుంనొప్పి మరీ ఎక్కువగా వుంది పిన్నీ కొద్దిగా కొబ్బరినూనె తీసుకుందామనీ వినయంగా అన్నది రాదిక

ఊ అని మూలిగి ఇస్తావుండు అంది కోకిలాంబ లోపలికి వెళ్తూ

సీసా ఇస్తుందనుకుంటే చేతిలో కాస్త వేసి మాయదారి కొబ్బరినూనెకే ఎక్కడలేని దరా వచ్చి పడ్డది మనకేమో నెత్తికీ అదేనయ్యె– ఒంటికీ అదేనయ్యె-రోగానికీ అదేనయ్యె అన్నది

నిశ్శబ్దంగా వచ్చేసింది రాదిక

చేతిలో చూసుకుంటే నాలుగు బొట్లు నూనెలేదు కళ్ల నీళ్లొచ్చాయి

'ఇంత నికృష్టులమయిపోయాం ఎందుకని' అని మౌనంగా ఆక్రోశించింది

ఆ కాస్త నూనెలోనే నాల్గు నీళ్ల చుక్కలు వేసి రంగరించి రాస్తూ అన్నది రాదిక-



"పంచాంగ శ్రవణం"
(చిత్రం డి వి ప్రసాద్, గుంటూరు)

మనం మావయ్య గారింట్లోనే వుండి పోయుండాల్సిందమ్మా

మాణిక్యాంబ ఆశ్చర్యంగా చూసింది కూతురి మొహంలోకి వ్యదని దిగమింగిన జాడలు తెలిసినయ్ నిట్టూర్చి కనురెప్పలు మూసుకుంది

వెర్రి తల్లీ! నాదుడులేని ఆడదాన్ని కన్న తండ్రి కూడా ద్రోహం తలపెట్టే రోజులమ్మా ఇవి– మావయ్య అయితే ఏమిటి బాబయ్య అయితే ఏమిటి అంతా ఒకటే– అసలు మనకి అన్యాయం చేసినవాడు దేవుడమ్మా అన్నది విరక్తిగా ఆమె కనురెప్పల క్రిందనించి రెండు నీటి బొట్లు జారి తలగడలో ఇంకాయి

రాదిక తల్లి దుఃఖం గమనించలేదు ఏమయినా నాన్న లేకపోయాక ఆయన తమ్ముడికి మనల్ని ఆదరంగా చూసే అగత్య మేముంటుందమ్మా మావయ్య అంటావా– నీ తోబుట్టువు మన్ని ఇంత హీనంగా చూసేవాడు కాదేమో అసలు అక్కణ్నించి మనం వీరి పంచకు చేరుకోడానికి కారణమేమిటమ్మా? అన్నది

మాణిక్యాంబ కొన్ని క్షణాలు మాట్లాడలేదు

భర్త పోయాక ఇక్కడకు చేరటంలో పొరపాటు చేసిందా తను?

నెత్తి మీద గూడు పోయిన స్థితిలో తానేడుస్తుంటే తోడబుట్టినవాళ్ళే అయినా తన అన్నదమ్ముల ప్రవర్తన ఎత్తుగడలు అవన్నీ గ్రహించికాదూ ఎంత యోచించి, ఎంత మదనపడి తనక్కణ్ణుంచి తప్పుకుని ఇక్కడికి వచ్చెయ్యాలనే నిర్ణయానికొచ్చిందో ఈ పసి బిడ్డకేం తెలుసు?

మాణిక్యాంబ భర్త పోయినప్పటి సంఘటనలు కళ్ల ముందు తిరిగాయి

* * * * *

పన్నెండేళ్ల క్రితం–

విది హటాత్తుగా తన కటాక్ష వీక్షణాలు చాలించి కలకల్లాడుతోన్న మాణిక్యాంబకేసి వక్రంగా చూసిందావేళ

కడుపునిండా భోంచేసి, సుఖంగా ఆఫీసుకు వెళ్లిన భర్త నిరంజనం గంటకల్లా కడుపునొప్పంటూ మూలుగుతూ ఇంటికి వచ్చాడు ఏ అజీర్తో అనుకుని తనకు తోచిన గచ్చాకు పుచ్చాకు వైద్యాలేవో చేసింది తగ్గలేదు సరికదా హెచ్చాయి గిలగిల్లాడి పోయాడు

అప్పటిగ్గానీ తోచిందికాదు, డాక్టరు దగ్గరకెళ్లాలని

పెన్ ఫ్రెండ్

వెడితే ఏముంది? అదేదో మాయదారి జబ్బు ఆపరేషన్‌గ్గానీ తగ్గదట అదీ ఇరవైనాలుగంటలలో పున చెయ్యకపోతే చెయ్యి దాటిపోయినట్టేనట

గంపెడు బంధు బలగముంది ఏం లాభం? సమయానికి ఆదుకున్నది మనోధైర్యమే అయింది మాణిక్యాంబకి భర్తని ఆపరేషను థియేటరుకు పంపి ముక్కోటి దేవతలకీ మొక్కుకుంటూ కూర్చున్నది

కానీ ఏ మూల దైవానికీ మృత్యుదేవతని అడ్డుకునే శక్తిలేకనేమో ఆమె ప్రార్థనలు ఫలించలేదు ఆపరేషన్ పూర్తి కాకముందే కన్ను మూశాడు నిరంజనం

చావుకు పెడితే తద్దినానికి సాంక్షన్ అయ్యే ప్రభుత్వపు శెలవుల్లా అంతా ముగిశాక బిలబిల్లాడుతూ అప్పుడు వాలేరు బంధుజనాలు

నైరాశ్యంలో మునిగిపోయి, కంటనీరుకూడా ఇగిరిపోయి శూన్యమే మిగిలిపోయి, పెనిమిటిని అనుసరించేందుకు సిద్ధంగా వున్న మాణిక్యాంబని మళ్ళీ మనుషుల్లో పడేశారు

మేములేమూ అని ధైర్యం చెప్పేరు, లేక లేక కలిగిన బిడ్డను అనాథను చేస్తారా? అని నిష్ఠూరా లాడేరు, తండ్రి ఎలాగూ దాటుకున్నాడు కన్న తల్లివి నువ్వయినా ఆ పిల్లని పెంచి పెద్ద చేసి అచ్చటా ముచ్చటా చూసుకోవద్దా, అంటూ బాధ్యతలు గుర్తు చేశారు

ఆవిడ తెప్పరిల్లేలోగానే పదిరోజులు గడిచిపోయాయి ఉత్తరక్రియలు సయితం యథావిధిగా జరిగిపోయాయి బీరకాయపీచు చుట్టపక్కాలందరూ వెళ్తూ వెళ్తూ మళ్ళీ ఒకసారి పోయిన నిరంజనాన్ని స్ఫురణకు తెచ్చుకు విచారించారు తలకొకసారీ మాణిక్యాంబని ఏడ్పించారు వేదాంతం చెప్పి ఓదార్చి ఎవరి దారిన వాళ్ళు చక్కాపోయారు

మిగిలినవాళ్ళు– రామశర్మ మాణిక్యాంబ అన్నగారూ, తమ్ముడూను

అప్పుడు వచ్చింది ప్రశ్న– మాణిక్యాంబ ముందు జీవితం ఎక్కడ ఎలా వెళ్ళదీస్తుందీ అని–

అసలా విషయాన్ని లేవనెత్తినవాడు రామశర్మే కళ్ళు తెరవని ఈ పసిదాన్ని పెట్టుకుని నువ్వొక్కర్తివీ ఇక్కడేం వుంటావు వదినా మాతో వచ్చెయ్యి అన్నాడతను

అన్న పోయిన్నాటినించీ రాత్రనీ పగలనీ తేడా లేకుండా తినేదానికీ తాగేదానికీ బేదం తెలుసుకోకుండా, పందిరి లాగేసిన పాదులా కుప్పగా ఓ మూల పడివుంటున్న వదినగార్ని చూస్తుంటే బాధ తెముల్చుకు వచ్చిందతనికి

అది విన్న కోకిలాంబకి మాత్రం చేదు మింగినట్టయింది ఇదెక్కడి తగలాటం అన్నలేడా– తమ్ముడులేడా? వాళ్ళకి లేని ఆరాటం ఈయనకెందుకు? మతిలేకపోతేసరి అని లోపలే గింజుకున్నది ఎక్కడ మాణిక్యాంబ ఊ కొట్టి బుర్ర వూపేస్తుందో అని కంగారుపడింది

ఆ ఆపద రాకుండానే అడ్డుపడ్డాడు మాణిక్యాంబ అన్న

అదేమిటి శర్మా! ఒక్క తల్లి పేగు తెంచుకు పుట్టినవాళ్ళం– వెనక మేమిద్దర ముందీ దిక్కులేని దానిలాగ దాన్నిక్కడ ఎలా వదిలి వెడతామను కున్నావ్ ? అని నిట్టూర్చి దాని బతుకు పూచి పండాలని మీ అన్న నీడకు పంపాం దాని దురదృష్టం ఆ అండ కాస్తా పోగొట్టాడా బగవంతుడు ఏం చేస్తాం మా కుదుట్లోకే మళ్ళీ వస్తుందది కలోగంజో మాతోపాటే తాగుతుంది అన్నాడాయన

ఇక రామశర్మ తర్కించలేదు ఎక్కడయితేనేమి ఆవిడ కాస్త ఈ దుఃఖం మరిచిపోయి స్థిమితపడ్డమే కావలసింది అని వూరుకున్నాడు

గండం గడిచిందని సంతోషించింది కోకిలాంబ

ఎక్కడ జిడ్డల్లే అంటుకు పోతుందో అన్నట్టున్న తోడికోడలి కలవరపు ముఖ కవళికలూ–

ఎక్కడ చేజారి పోతుందో అన్న ఆరాటంలో అన్నగారి మెచ్చుకోలు ఆప్యాయతలూ- ఇంకో సమయంలో అయితే మాణిక్యాంబ చిటికెలో పసిగట్టేదే

కానీ ప్రస్తుతం ఆమె మనస్సు వల్లమాలిన విషాదంలో మునిగిపోయి, ఇవన్నీ పట్టించుకునే స్థితిలో లేదు

అన్నట్టుగా నెల్లోపల మాణిక్యాంబని తన ఇంటికి తీసుకుపోయాడు అన్నగారు

మాణిక్యాంబ అన్న దమ్ములిద్దరూ కలిసే వుంటున్నారు అన్నగారు సీతాపతి ప్లీడరు గుమాస్తా అయిదుగురు పిల్లలతనికి తమ్ముడు తారకమయినా పెద్ద సంపాదన కలవాడుకాదు సెకండరీగ్రేడు టీచరు ప్రస్తుతం అతనికి పిల్లలు ముగ్గురే అయినా ఇంకా కనీ పెంచే వయసు దాటని వాడవటంవల్లా, కుటుంబ నియంత్రణానికి అతగాడు విముఖుడు కావటంవల్లా ముందు ముందు అతని సంసారం పెరగదన్న బరోసాలేదు

వారిద్దరి ఆర్జన ఆ కుటుంబానికి బారీ మనిషికి కప్పిన చిన్న దుప్పటిలా చాలీ చాలనిది

అటువంటి సంసారంలోకి వారు మాణిక్యాంబని కోరి ఆహ్వానించా రంటే అందుక్కారణం పైకి ప్రదర్శించినది అబిమానమే అయినా లోన పని చేసినది స్వప్రయోజనమేనని మొహమాటం లేకుండా చెప్పుకోవచ్చు

స్వార్థమన్నది పుట్టిన వాళ్ళకి అక్కేమిటి చెల్లేమిటి అంతా నా' నాది అన్న అహం తర్వాతనే

వాడకపోతే పాడయి పోతాయనే సాకుతో తమపాను అన్నగారు గదిలో బిగించుకొన్నప్పుడూ రేడియో తమ్ముడి గది నలంకరించినప్పుడూ పాత్రలూ మిగతా సామాన్లూ గట్రా ఇంట్లో వాటిల్లో కలగలిసి పోతున్నప్పుడూ ముసుగు కప్పుకుని వ్యవహరిస్తున్న వారి స్వార్థాన్ని మాణిక్యాంబ గుర్తించింది

అప్పుడప్పుడే కొద్ది కొద్దిగా దుఃఖం వెనక పడుతోంటే దానిస్థానే అన్నింటా ఉదాసీనతా వైరాగ్యమూ పేర్చుకుంటున్న మాణిక్యాంబ మనసు అంతగా వారి చర్యలను పట్టించుకోలేదు బ్రతుకుని వెలిగించే దేవుడే మాయమయి పోయాడు– ఇక ఈ వస్తువులు నన్నుద్ధరిస్తాయా పోనిమ్మని నిర్లక్ష్యం చేయబోయింది

కానీ– ఊహూ– ఇవి మావి మీవికాదు మీ గదిలో పెట్టుకుంటారేం అమ్మా అవి మనవికదూ మనం వెళ్ళి పోయేపుడు తీసుకుపోతాం కదూ ? అంటూ తమ్ముడి పిల్లలతో పేచీకి దిగి పసితనపు అమాయకత్వంతో ఆరాటపడే కూతుర్ని చూశాక తన పొరపాటు తెలిసి వచ్చింది

తన బ్రతుకు బుగ్గి అయిందన్న చింతనుపడి వున్న మాణిక్యాంబ కూతురి జీవితాన్ని కూడా అన్యాయం చెయ్యబోతున్నానన్న ఆలోచనతో, ఆమె వివేకం మేలుకుంది

దానితో ఆమె ఆలోచనల్లో మార్పుకూడా దానంతట అదే వచ్చేసింది

వీళ్ళు ఈ వస్తువులు దిగమింగడంతో సరిపెడతారనేమిటి నమ్మకం? రేపో మాపో ప్రావిడెంట్ ఫండ్ వస్తుంది, ఇన్సూరెన్సు వస్తుంది, ఆ కబంధ హస్తాలు వాటిదాకా ప్రాకవనేంటి రూడి' అని అనుమానపడింది

అంత దూరం యోచన చెయ్యలేదుగానీ మొన్ననోసారి బోజనాల దగ్గర పెద్దదాని పెళ్ళి చెయ్యాలి ఈ ఏడాదన్నా ఎలాగో? ఏమిటో? అన్నాడు అన్నగారు

తను వినేట్టుగా రెండుసార్లు రైలు కట్టకవతల చవగ్గా స్థలా లమ్ముతున్నారట రెండొందల గజాలుకొని ఓ చిన్న పాక వేసుకున్నా ఈ అద్దెలు పొయ్యటం తప్పుతుంది అన్నాడు తమ్ముడు

ఏ ఉద్దేశ్యం కడుపులో దాచుకుని వాళ్ళలా అంటున్నారో ఇప్పుడు ఊహించ గలుగుతోంది

తీరా సొమ్ము చేతికందాక అవసరానికి వాడుకుంటామంటే వాళ్ళింటను పడితింటూ వుంది మొహమాటం లేకుండా కాదని ఎలా అనగలదు?

ముందు ముందు తనకు, తన బిడ్డకూ ఆదార మవుతుందనుకున్న ఆ కాస్త చేజిక్కించుకున్నాక వారి మనస్సు మారదనేమిటి? ఆ తరువాత తమను మామూలుగా ఆదరిస్తారనీ బరోసా ఏమిటి? అని బయపడింది

'ఇప్పుడేమిటి చెయ్యటం? వీళ్ళు కాక మాకు ఇంకో దారేముంది?' అని అలజడి పడింది

అట్లా మనస్సు పరిపరి విధాల పరుగు పెడుతున్న సమయంలో నే అన్నగారి తిరుపక్షం పెట్టడానికని రామశర్మ రావటం జరిగింది

అతను వెడ్తూ వెడ్తూ రాధిని తీసుకు వెళ్లనా వదినా? ఈ సారి వచ్చేప్పుడు తీసుకొస్తాను మళ్లీ అని అడిగాడు

రామశర్మకి పిల్లలులేరు రక్త స్పర్శమూలాన్నేమో రాధిక అంటే మమకారప్పేగు కదులుతుందతనికి

నన్ను విడిచి పెట్టి ఎప్పుడూ వుండలేదయ్యా అది బెంగ పెట్టుకుంటుందేమో అన్నది మాణిక్యాంబ సంకోచంగా

ఆ మాటా నిజమే అనిపించి పోనీ నువ్వు రాకూడదా వదినా? కొంచెం మార్పుగా కూడా వుంటుందిగా ప్రాధేయ పూర్వకంగా అడిగాడు రామశర్మ వస్తుందో రాదో అన్న సందేహంతో

అతని అభ్యర్థనతో మాణిక్యాంబని సతమతం చేస్తున్న సమస్యకో పరిష్కార మార్గం దొరికినట్టయింది

మరిది తమ ఎడల అపేక్ష కలవాడు తమ బాధ్యత స్వీకరించటానిగ్గూడా అతగాడు సుముఖుడేనన్న విషయం ముందొకసారి తమను తన ఇంటికొచ్చి వుండమని కోరినప్పుడే వెల్లడయింది

పోతే ఆర్థికంగా లోటు లేదతనికి పిల్లా పాపాలేని అతని ప్రాపకంలో తన డబ్బుకీ తనబిడ్డ బవిష్యత్తుకీ గూడా నిశ్చింత

కాకపోతే తోడికోడలి స్వబావమే ఒక్క రవ్వ పెళుసు తమరాక నావిడ ఇష్టపడుతుందో లేదో మరి

సరి ఆ శంకలన్నీ తరవాత తీర్చుకోవచ్చు ముందు అనాలోచితంగా తొక్కిన ఈ అడుసు కడుక్కోవాలి ఇక్కణ్నించి తప్పుకోటానికింత కంటే అనుకూల సమయం రాదు

వెంటనే మరిది వెంట బయలుదేరింది మాణిక్యాంబ

మధ్య దారిలో మెల్లగా బయట పెట్టింది- తాను శాశ్వతంగానే అతని పంచను చేరుతున్నట్టు

నేను వద్దన్నానా వదినా అన్నాడు రామశర్మ సమ్మతంగా

వారిరాకకి కోకిలాంబ కూడా విముఖత వ్యక్తం చేయలేదు

దానికి కారణం వుంది

మాణిక్యాంబకి భర్త తాలూకు ప్రావిడెంట్ పండూ, గ్రాట్యుటీ ఇన్సూరెన్సు వగయిరాలు కొంచెం చెప్పుకోదగ్గ మొత్తంలో నే చేతికందుతాయి

ఆ మొత్తం బ్యాంకిలో వేస్తే వడ్డీ వస్తుంది అదిగాక కొద్దో గొప్పో పించను కూడా వస్తుంది

దానాదీనా వాళ్ల పొట్టలకి తాము తినేదాన్లో తీసేమీ పెట్టక్కరలేదు

ఇకపోతే కోకిలాంబ రవంత బద్ధకస్తురాలు పనిదొంగ మాణిక్యాంబ ఇంట్లో వున్నదంటే ఈ చెంబు తీసి అవతల పెట్టే పనుండదు

ఇంకోటి- వాళ్లకి ఎల్లలులేరు కోకిలాంబకి మొన్న మొన్నటిదాకా తన తమ్ముడి పిల్లల్లో ఒకళ్ళని దగ్గరకి తీయాలనే ఉబలాటం వుండేది

ఈ మధ్యన ఆ మరదలు ఆ గొడ్డుమోతు దృష్టి నా బిడ్డలమీద పడిందమ్మా తనకి పెంపకమివ్వాలట నాకంత ఎక్కువ అయినప్పుడు చూస్తాను అని వాళ్ల దగ్గరా వాళ్ల దగ్గరా వాగినట్టుగా బోగట్టా అంది ఆ వైపు మనసు విరిగింది

ఇప్పుడు చిన్నారి రాధిక రాకకి ఇల్లు కలకల లాడ్డమేకాదు మరదలి మొహం మీద కొట్టినట్టు వుంటుంది ఉయ్యాల ఎరగని తమ ఇల్లు పసిపాప కేరింతలతో సందడి నింపుకుంటుంది

దేవుడు మేల్చేస్తే ఆ పిల్ల పెద్దదయాక వాళ్ల సొమ్ముతో నే అవుగాక- వరుణ్ణి తెచ్చి కాళ్లు కడిగి కన్యాదాన పలంతోపాటు అన్న కుటుంబాన్ని ఆదుకున్నాడన్న కీర్తి కూడా దక్కించుకోవచ్చును

ఇవన్నీ రామశర్మ కోకిలాంబకి వివరంగా బోధించాడు

కాదనటానికి కారణం కనిపించలేదు కోకిలాంబకి

అలాగ ఆ తల్లీ కూతుళ్లు కరువు తప్పించుకుని అడివికొచ్చిపడ్డట్టు అక్కణ్నించి వచ్చి ఇక్కడ స్థిరపడ్డారు

* * * * *

ఒకనాడు ఈ స్థితికి మనని తెస్తారేమోననే బయపడి రక్తం పంచుకు



పెన్ ఫ్రెండ్

పుట్టిన వాళ్ళని నమ్మకుండా ఇక్కడకు పరిగెత్తుకొచ్చాను నా తెలివితక్కువ కాకపోతే వాళ్ళని తప్పించగలిగేనే కానీ మన ఖర్మని తప్పించ గలిగేనా అమ్మా కరుడు కట్టిన నిర్లిప్తత కరిగిపోతూంటె రుద్ధంగా అన్నది మాణిక్యాంబ

వాడిన తల్లి కపోలాలపై చేయివేసి మృదువుగా నిమిరింది రాదిక

అమ్మా నువ్వెంత ముందాలోచన చేసేవో తెలీక ఏదో వాగాను మనసులో వుంచుకోకమ్మా! అన్నది పశ్చాత్తాప పడుతూ

మబ్బు వెనుక వేకువలా నవ్వింది మాణిక్యాంబ

నీ మనసెంతగా నొచ్చితే అలా అన్నావో నే నెరగనా తల్లీ

కొంత సేపటికి మాణిక్యాంబకి మగతగా నిద్ర పట్టింది

మెల్లగా తన మంచం మీదికి వచ్చింది రాధిక

కానీ ఎంత దొర్లినా నిద్రమాత్రం కనికరించి దగ్గరకు రాలేదు

మంచందిగి లైట్ వేసి వ్యాపార శాస్త్రం పట్టుకుని పేజీలు తిరగేయసాగింది

చూపులు అక్షరాల బారుల వెంట పరుగులెత్తుతున్నాయి కానీ పాఠం బుర్రకి కించిత్తూ ఎక్కడంలేదు

మనసు మొన్న కీర్తి రాసిన ఉత్తరంలో సంగతుల్ని మననం చేస్తోంది

చప్పుడు కాకుండా అలమారు తెరిచి ఆ వుత్తరం తెచ్చుకు కూర్చుంది రాధిక

రాదికా- మనమింకా మామూలు స్నేహితులమేనా- అంటే- ఎదో కనబడ్డప్పుడు నాలుగు కబుర్లు పుస్తకాల గురించో సినిమాల గురించో ఎరుగున్న వారి గురించో - చెప్పుకుని గుడ్‌బై అనుకుని విడిపోయే వాళ్ళవంటి వాళ్ళమేనా అని

అంతకంటే సన్నిహితమవలేదూ మనం?

నీ మాటేమోకానీ నువ్విప్పుడు నా బహిఃప్రాణానివి రాధీ!

నీ మధుర స్నేహ స్మృతి అనుక్షణం నేనే పనిలో లీనమైవున్నా నా తలపుల్లో మెదిలి సన్నజాజి పరిమళంలా చుట్టుముట్టి నన్నలరిస్తూనే వుంటుంది

నువ్వు నమ్మవేమోగానీ నీ స్నేహం నన్ను ముసురుకున్న వంటరితనాన్ని చెదరగొట్టింది నువ్వెప్పుడూ నాకు తోడుగా నీడగా నన్నంటుకు తిరుగు తున్నట్టే అనిపిస్తుంది క్షణం తీరిక చిక్కితే లోలోపలె నీతో సంభాషిస్తూ ఆనందిస్తాను ఒక సుఖం అనుభవించినా ఒక కష్టం మనసును నొప్పించినా మౌనంగా నీతో చెప్పుకుంటాను నీవు ఇస్తున్నట్టుగా జవాబులు కూడా ఊహించుకుంటాను ఇదేమి వెర్రని అనిపించొచ్చుకానీ నా వరకూ ఈ బావన ఎంత హాయిగా ఎంత వూరటగా వుంటుందనీ!

ఏ జన్మాంతర సంబందమో లేకుంటే మన మధ్యన ఇంతటి అనుబందం ఎలా సాధ్యం?

రాధీ! స్వచ్ఛమయిన స్నేహంలో అరమరికలుండరాదు ఒకరిని గురించి ఇంకొకరికి క్షుణ్ణంగా తెలియాలి

మనం ఒకరి మనసు లొకరం అర్థం చేసుకున్నాం బావాలూ అభిరుచులూ కలబోసుకున్నాం కానీ ఒకరి వ్యక్తిగత విషయాల జోలికి ఇంకొకరం పోలేదు

ఇక నుండీ ఆ హద్దులకీ నియమాలకీ కూడా స్వస్తి చెప్పేయాలనుకుంటు న్నాను

నాకు మీ కుటుంబం గురించి తెలుసుకోవాలనీ మీ ఇంటి సభ్యుల పరిచయం రాతలో నే అనుకో చేసుకోవాలనీ ఎంతో కుతూహలంగా వుంది

ముఖ్యంగా నీ జాబుల్లో లీలగా విరక్తి విషాదమూ తొంగి చూస్తు యెందుకని! చక్కగా నవ్వుకోవాల్సిన వయసుకదా నీది- నీ మాటల్లో నిరాశా నిస్పృహ ధ్వనిస్తాయి ఎందుకని?

రాధీ నువ్వు సుఖంగా లేవా? నువ్వే దుస్థితిలో వున్నావు? ఆ పరిస్థితులెలా వచ్చాయి? వీటన్నిటికీ జవాబులు కావాలి నాకు

నా గత చరిత్ర నీకు చెప్పకుండా నీ పర్సనల్ విషయాలు అడగడం ధర్మం కాదు కదా- అందుకని ముందు నా గురించే చెబుతాను నీకు

నా వంటరితనం గురించి నీకు అప్పుడప్పుడూ రాస్తూనే వున్నాను కదూ!

అయిన వాళ్ళకి దూరమవడంవల్లకానీ వాళ్ళు మరణించటం వల్లగానీ వచ్చిన వంటరితనం కాదది

నేను అనాథని రాదీ పుట్టుకతో నే వంటరిని

బొడ్డూడకుండానే అనాద శరణాలయం మెట్లమీద విడువబడ్డ నిర్భాగ్యపు శిశువుని

ఒక్కో పసబిడ్డ జననం ఒక్కో ఇంట వెన్నెలలు పండిస్తుంది

పొత్తిళ్ళలోని తనపాపను అపురూపంగా చూసుకుంటూ మురిసపోతారు తల్లీ తండ్రీ కళ్ళయినా విప్పని ఆ బిడ్డ బవిష్యత్తుని ఘనంగా వూహించు కొంటూ కలల్లో తేలుతారు ఆ పాప పుట్టుకతో తమ జన్మలు సార్థక మయినా యనుకుంటారు

నా కంతటి బాగ్యంలేదు

నన్ను చూస ఆ శరణాలయం పనివారు ముఖం చిట్లించుకుని వుంటారు ఇంకో దిక్కుమాలిన జీవివచ్చి చేరి వారి పని పెంచినందుకు నన్ను విసుక్కుని వుంటారు

అక్రమంగా కనిపడేస పోయి వుంటుందని నన్ను కన్న స్త్రీని అసబ్యంగా నీచంగా నిందించి వుంటారు

ఛీత్కరించుకుంటూనే తప్పనిసరిగా నన్ను లోపలికి చేర్చివుంటారు

అలా మొదలయింది నా జీవితం

పాలుపోస పెంచారో గంజిపోస పెంచారోగానీ నా ఊపిరి ఆగకుండా మాత్రం కాపాడారు

నాకు ఊహ తెలుస్తోంది

లాలనగానీ బుజ్జగింపుగానీ ఆవంతైనా లేని స్పర్శ తెలుస్తోంది నిరసనగా నిర్లక్ష్యంగా చూసే చూపు తెలుస్తోంది

ఎవడికి పుట్టిన బాపతో నీ జన్మకి ఇదొక్కటే ఒక్కువ లాంటి అవమానకరపు మాటలవాడి తెలుస్తోంది

అదలింపులూ విదిలింపులూ భరించటం ఆంక్షలు హద్దులు పాటించటం బయంగా బెదురుగా మెలగడం– బ్రతుకంటే ఇదే కాబో లనుకున్నాను

గాలి పీల్చటం కూడా తప్పునేమోనన్న జంకుతో తిరిగేను

కానీ అంత చిన్న తనాన కూడా ఏదో వెలితిగా మరేదో పోగొట్టుకున్నట్టుగా ఫీలింగు నన్ను వేధిస్తూనే వుంది

బడిలో చేరేను

అప్పట్నించే తెలీటం మొదలు పెట్టింది– నాకు లేనిదేమిటో– నేను పోగొట్టుకున్నదేమిటో

ఇదీ అని చెప్పుకునేందుకు నాకో కులమూ మతమూలేదు

నా ముద్దు ముచ్చటా చదువు చూస మురిసేందుకు అమ్మా నాన్నా లేరు

నా శ్రేయస్సు కోరే బంధు జనమూ ఆత్మీయగణమూ లేరు

ఆస్తీ అంతస్తూ సంఘంలో ఫలానా అనే గుర్తింపూ ఏమీలేవు

నేను అనాథను

ఇది అర్థమయ్యాక ఇదివరకటి కంటే కుంచించుకు పోయాను

ఎంత మందిలో వున్నా ఏకాకిననే బావం నన్నొదిలేది కాదు

ఇట్లా కొన్ని సంవత్సరాలు ఆ శరణాలయంలో ప్రతి దాత ఎదుటా మాది ఎంత నికృష్టమైన జన్మో నగ్గ విడిచి చెప్పుకొంటూ వారి మోచేతి నీళ్ల కోసం దేవుళ్లాడుతూ గడిపేను

ఏ దర్మాత్ముడో దయదల్చి దానం చేసన చవకబారు దుస్తులే మహాప్రసాదం

ఏ పుణ్యవతో తన బిడ్డ పుట్టిన రోజనో జ్ఞాపకార్థమనో ఇన్ని స్వీట్సు పంచి పెడితే ఆ రోజే ఒక పండగ

కానీ కానీ ఒకరి దయాదర్మ భిక్షం స్వీకరించటానికి ఎంతో నిర్లజ్జ అవసరం

మిగతా ఎల్లలా బట్టలు కట్టుకు మురిస పోతూంటే ఆ స్వీట్సు ఆబగా తింటూంటే నాకు మాత్రం ఆ బట్టల్లో ముళ్ళున్నట్టు గుచ్చుకునేవి ఆ మిఠాయి గొంతు దిగేది కాదు నన్నెవరో పని గట్టుకుని అవమానపరుస్తున్నట్టుగా నేనంటే నాకే జాలిగా అనిపించేది అప్రయత్నంగానే కళ్ళు చెమ్మగిల్లేవి

ఇంత దురదృష్ట జాతకంలో వున్న ఒకే ఒక అదృష్ట మేమిటంటే సరస్వతీదేవి తన కటాక్ష వీక్షణం నామీద ప్రసరించటం

నేను టెన్తు క్లాసు రాష్ట్రంలో మొదటి రాంకులో పాసయ్యాను


అక్కడితో నా చదువుకు ఫుల్‌స్టాప్ పడింది

ఎంత చదువులకు అధిదేవత అయినా అత్తగారి ముందు తల వాల్చవలసిందే కదా!

నాకు ఆసక్తి ఉన్నా ఇక నన్ను చదివించే శక్తిగానీ నన్ను పోషించే స్తోమతుగానీ శరణాలయానికి లేవిక నీ దారి నువ్వు చూసుకో నీ తిప్పలు నీవి అని వీధి తలుపు చూపించేసింది

చేతిలో అతి చిన్నదయిన నా చదువు సర్టిఫికెట్ ఆ శరణాలయం అధికారి నా మీది అబిమానంతో ఒక కంపెనీలో చిన్న ఉద్యోగానికని దయతో రాసిచ్చిన రికమండేషన్ లెటర్ ఇవి పుచ్చుకుని ఆ అనాధాశ్రమం గేటు దాటి శాశ్వతంగా బయట ప్రపంచంలోకి వచ్చాను

ఆ క్షణాన ఇప్పటిదాకా వున్న రక్షణ ఇక వుండదే అన్న వెరపు గానీ ఏ అండాలేని నేను ఉన్న ఈ ఒక్క ఆదారమూ పోయి ఏమయిపోతానో అన్న దిగులుకానీ ఎక్కడకు పోవాలా అన్న అయోమయంగా కానీ నా కనిపించ లేదెందుకనో



ఇకపై ఈ జీవితం నాది అనే సంతోషంతో హాయిగా స్వేచ్ఛగా గుండెల నిండుగా గాలి పీల్చుకున్నాను

–ఓహ్ రాదీ! చాలా పెద్ద వుత్తరమయి పోయింది కదూ

నీకు విసుగెత్తకుండా ఈ సారికి ఇక్కడితో ఆపుతాను

చివరిగా ఒక్కమాట– కాదు అనుమానం

నా నీచమైన పుట్టుక నా అల్ప జీవితం గురించి తెలిశాక నా ఎడల నీ స్పందన ఎటువంటి దవుతుందా అని'

ఏమయినా నా గత చరిత్రను మరుగుపరిచి నిన్ను వంచించటం నా అబిమతం కాదు గనక అంతా నీ ముందుంచు తున్నాను

అనామికతో చెలిమి ఏమిటని తిరస్కరిస్తావో ఈ అనాథపక్షి మీద కనికరంతో నీ స్నేహం కొనసాగిస్తావో నిర్ణయం నీకే ఒదిలేశాను

నీ తీర్పు కోసం ఎదురు చూస్తూ– కీర్తి

ఉత్తరం మడిచింది రాధిక

కనుకొలుకుల నుండి ఒక బాష్పబిందువు కపోలాల మీదుగా కిందికి జారింది

ఎంత అదృష్టహీనురాలివి కీర్తీ! గుండె మెలి తిరిగిన బాధతో మరోసారి ఆక్రోశించింది రాదిక హృదయం

పెద్ద గీత ముందు చిన్నగీతలా కీర్తి అనుబవించిన క్లేశం ముందర తను

పెన్ ఫ్రెండ్

పడ్డ బాధలు ఏపాటివి?

స్వల్ప కాలమే అయినా తండ్రి యొక్క ప్రేమాభిమానాలు చవి చూసింది తను మాతృదేవి అనురాగామృతంలో అనుక్షణం తానింకా తేలియాడుతూనే వుంది

కష్టంగానో నిష్ఠూరంగానో లోకులకి వెరచో తమని వీదిపాలు కానీకుండా తలదాచుకోను ఇంత నెలవూ నీడా ఇస్తున్న బంధువులు వున్నారు గుప్పెడు మెతుకులు వేస బాధ్యతా వహిస్తున్నారు

కానీ కానీ కీర్తికీమాత్రపు భాగ్యమన్నా లేదన్నమాట

మమతల మూట కావాల్సిన కన్నతల్లి కసాయితనంతో కడుపు ఫలాన్నే గిరవాటేసింది కీర్తి తలపుల్లో అమ్మ అంటే అపరిచితమే కాకుండా తల్లి అనన్నా చెప్పుకోవాలని ఎంచని కఠకు రక్కసిగా మిగిలి పోయింది

పాపం రెక్కలొచ్చేవరకూ ఆ పసిప్రాణం పరాయి చేతుల్లో ఎన్నిపాట్లు పడిందో ఊహ తెలిసాక తన పరిస్థితికి సిగ్గని ఎంతగా కృంగిపోయిందో నా అన్నవారి ప్రేమ పొందలేని ఆ అభాగ్యురాలు అంతర్లీనంగా ఎంత వేదన పడిందో

నిన్ను అసహ్యించుకోవటమా కీర్తి– ఎందుకు–? నీ పుట్టుక అంటావా– అందులో నీ తప్పేమున్నదని? పంకంలో పుట్టిన పద్మం నిర్మలమూ నిష్కళంకమూ కాదా– ఎలా జన్మించినా నీ తనువూ మనసూ ఎంత పవిత్రమో ఉన్నతమో నాకు తెలుసు

కరకుగా మొరటుగా వున్న పరిస్థితిల్లో పెరిగినా సున్నితాన్ని పోగొట్టుకోని మనస్సు నీది

ఎవరి ప్రేమనూ చూరగొనక లేకపోయినా అన్ని ప్రాణులనూ ప్రేమించగలిగే దయార్ద్ర హృదయం నీది

నీ నేస్తాన్ని నేను ఒదులుకోను కీర్తి

నాకీ క్షణాన ఏమనిపిస్తోందో తెలుసునా కీర్తి? ఇప్పటికిప్పుడు నీ ముందు వాలి నిన్ను నా పరిష్వంగంలో ఇముడ్చుకోవాలనీ! నీ కెవ్వరూ లేరనుకోవద్దు నీకు నేనున్నాను కీర్తి అని చెప్పాలనీ అనిపిస్తోంది

మన మధ్యన కొన్ని యోజనాల దూరం కానీ మన మనస్సులు ఒకదాన్నొకటి అంటిపెట్టుకుని ఉన్నాయనిపిస్తోంది

నిజం కీర్తి

స్వచ్ఛమైన చెలిమికి ఉదాహరణ ఒకరి గురించి ఒకరికి పూర్తిగా తెలియటం అని కదూ చెప్పావ్ నిజమే నేనూ నా కథ నీకు వినిపిస్తాను కీర్తి

రాధిక చేతిలో కలం తెల్ల కాగితం మీద అక్షరాలు సృష్టిస్తూ చకచక కదులుతోంది

* * * * * * * * * * * *

రాధీ!

అనాథనని నన్నులక్ష్యం చేయక ఎప్పటిలాగే నన్నభిమానించిన నా రాధీ నీ విశాల హృదయానికి ఏమని కృతజ్ఞతలు తెలుపుకోను?

నీకు ఉత్తరం రాసిన మొదలుకొని మన చెలిమికిక స్వస్తి వాక్యం పలికేస్తావేమోనన్న ఆందోళనతో నేననుభవించిన క్షోభ నీ జవాబు అందగానే తుడిచిపెట్టినట్టు మాయమయింది మళ్లీ కొత్తగా నీ స్నేహాన్ని సంపాదించుకున్నట్టుగా నూతనోత్తేజం కలిగింది నాకు

రాధీ అనురాగమనే వర్షపుచినుకు లేక నెరదవిచ్చిన నా హృదయ క్షేత్రం మీద కురిసిన సుధ నీ స్నేహం చేతులారా ఆ అమృతాన్ని అపుకున్నానేమోనని ఎంతో వ్యధ చెందాను

మిత్రమా నీకు నేనున్నాను అంటూ నువ్విచ్చిన భరోసా నా చింతలన్నీ తొలగించి నాకెంతో బలాన్నిచ్చింది

నిజం రాధీ– శరణాలయం పేరున ముష్టి ఎత్తుకు తినే బ్రతుకు చాలించి నా కాళ్లమీద నేను నిలబడ గలిగిన రోజున కూడా కలగని ఆనందం ఈ రోజు నీ జవాబు చూశాక నాక్కలిగింది

ఆ రోజు మా శరణాలయం అధికారి రాసిచ్చిన రికమెండేషన్ లెటర్‌తో చిన్నపాటిది అటు ఫైళ్ళు ఇటు ఇటు ఫైళ్ళు అటు అందించేటంత చిన్న ఉద్యోగం దొరికింది నాకు

ఆ ఆఫీసరు కూడా సహృదయుడే నన్ను తన ఇంటి సర్వెంట్ క్వార్టర్సులో ఓ గదిలో వుండమని ఆశ్రయం కూడా చూపించారు

దిక్కూ మొక్కూలేక గాలి కెగిరి పోవాలిసిన చిత్తు కాగితం ముక్కలాంటి నేను స్థిరపడ్డాను దేహీ అని నిన్నటిదాకా చెయ్యి జాపితేగానీ దినం గడవని నేను స్వంతంగా ఆర్జించ గలిగే ప్రయోజకత్వం సాధించాను

నిజానికది ఘనంగా సంతోషించాలిసిన మలుపే కానీ నాకు ఆ రోజు కూడా కలగవలసినంత ఆనందం కలగలేదు

పోరాటం ముగిశాక ఏర్పడే నిరామయ స్థితి నిర్విరామంగా శ్రమించి అలిసిన అనంతరం దొరికిన విశ్రాంతి కాస్త రిలీఫ్ అంతే

ఆ తరవాత కూడా ఎన్నో విజయాలు– లోకం దృష్టిలో ఎంతో ఎత్తుకె ఎదిగాను కానీ అప్పుడూ అంతే

మా ఆఫీసరు ప్రోత్సాహంతో ప్రైవేటుగా పై చదువులు చదివాను టిస్టులు పాసయ్యాను అటెండరు నుండి క్లర్కు నయ్యాను మరో రెండు ప్రమోషన్లు కూడా పొందాను

నా సమర్థతను గుర్తించి మా కంపెనీ యాజమాన్యం నన్నీ నగరానికి ట్రైనింగుకి పంపింది ఈ ట్రైనింగు తరవాత నేను ఆఫీసరు నవుతాను

ఇదిగాక ఇక్కడ నైట్ కాలేజీలో కొన్ని కోర్సులకి అటెండ్ అవుతున్నాను వాటివల్ల త్వరలో విదేశాలకి వెళ్లే అవకాశాలు కూడా రావచ్చును

కానీ కానీ ఎన్ని ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్నా నన్నావహించిన నైరాశ్యం నా బ్రతుకులోని అపశృతి విషాదం వీటిని మాత్రం ఒదులుకోలేక పోతున్నాను

దానికి కారణ మేమిటో నాకు తెలుసు

ఎడారి బ్రతుకు నాది ఈ పయనంలో నాకు మణులు రత్నాలు అంతులేని సంపదలు లభిస్తున్నాయి ఏం చేసుకోను అవి? నేను వెతుకులాడేది ఆప్యాయత ఆత్మీయత అనే గుక్కెడు నీళ్ళు అవే నాకు కరువయ్యాయి

నా అభివృద్ధికి ఆనందించే వాళ్ళెవరు? నా భాగ్యాన్ని పంచుకునే వాళ్ళెవరు? నా హోదాకి గర్వపడే వాళ్ళెవరు? ఈ లోటు దేనితో పూడుతుంది?

ఇన్నాళ్ళకి ఓ ప్రేమైక హృదయం నేనున్నాను అంటోంది

ఇదే అన్నిటికన్న నా జీవితంలో అసలైన అదృష్టంగా నే సాధించిన విజయంగా భావిస్తున్నాను

రాధీ బాధాతప్త హృదయమే ఎదుటివారు పడే కష్టాన్ని గుర్తించ గలదు ఇది సత్యమని నువ్వు నిరూపిస్తున్నావు సుమా!

నా అన్నవారు లేక నేనొక రకంగా అన్నీ వుండి పరాయి పంచన చేరవలసి



ఉగాది వచ్చింది

మేషరాశియందు మిహిర ప్రవేశముకాగ
ఉగాది వచ్చింది ఉజ్వల తేజియై
వ్యధితజీవులను ఊరడించునా
ఉడికిల్లు ఎదపై శీతలోదకం ప్రోక్షించునా
ఉర్వి ఉల్లము నూత్నస్ఫూర్తితో నుత్సహింప
ఉగాది వచ్చింది హితోపదేశియై
కర్కశులను కారుణ్యులుగ మార్చునా
కుటుంబీకులను కష్టముల నుండి కడతేర్చునా
వృక్షజాలము దివ్యవర్చసుతో విలసిల్ల
ఉగాది వచ్చింది అందచందాల రాణియై
అచలపై ఆకలిని అంత మొందించునా
అంతరంగముల అంధ తమ సమడగించునా
చిత్త వీధులు అలంకరింపబడు ఆశా కుసుమములతో
జీవుల నొసలు వ్రాతలతొ భావతరంగాలతో
కాలపురుషుడు అపహాస్య కేళిసల్పు
ప్రభవకాలమా పరహింస మాన్పుమా
మా అలతలు మాపి ఆశీస్సులొసగుమా
క్షోణిపై శాంతి కలశము స్థాపించి అరుగుమా

–జనస్వామి కోదండరామశాస్త్రి

పెన్ ఫ్రెండ్

వచ్చిన నువ్వొక విధంగా ఇద్దరమూ దైవోపహతులమే ఇందులో హెచ్చు తగ్గులేమున్నాయ్!

కానీ రాధీ నాదో సందేహం

అకాలంలో మీ నాన్నగారు మరణించేరు చిన్న పిల్లవి నీవు కొత్తగా ప్రాప్తించిన వైధవ్యం కృంగదిస్తుంటే మీ అమ్మ దిక్కూ దరీ తోచని ఆ పరిస్థితుల్లో మీ చిన్నాన్న గారింటికి చేరటం సబబుగానే వుంది

కానీ ఆ తరవాత్తరవాత వారి ఆదరణ లోపించిందని చెప్పావు అలాంటప్పుడు అంతో ఇంతో ఆర్థిక స్తోమతు వుంది కాబట్టి మీ రక్కడ నుండి తప్పుకునుంటే బాగుండేది కదా?

మీ వ్యవహారల్లో మీ చిన్నాన్నగారి సలహా సహకారాలు కావాల్సివస్తే వేరేగా వుంటూనే పొందవచ్చు నే

ఎందుకన్ని తిప్పలు పడుతూ వారి ఇంట్లోనే బిగుసుకుపోయారు?

మీ కష్టాలు తొలగించలేనేమో కానీ సలహా ఇవ్వగలనేమో

వెంటనే జవాబు రాస్తావుకదూ కీర్తి

* * * * * * * * * *

రెండు రోజులనించీ తెగ హడావిడిగా వుంది ఇంట్లో

అరిసలు వత్తి కొత్త కుండలో పేర్చి వాసిన గట్టి పెట్టారు జంతికలు వండి డబ్బాలకు ఎత్తారు గోడల వెల్లకి సున్నం రాసేశారు గడపలకి రంగులు తెప్పించారు

ఇక్కడ గమ్మత్తెక్కడంటే నువ్వు దంపు నేను దొక్క లిగరేస్తానన్నట్టు పనులు చేసేవాళ్ళు మాణిక్యాంబా రాధికాను అయ్యో ఎక్కడి పనులక్కడే వున్నాయే ఇంకా సున్నాలు వెయ్యాలి గడపలకి పసుపు కుంకాలు పెట్టాలి అటకమీది బొమ్మలు దించాలి ఇవన్నీ ఎప్పుడవుతాయో ఏమో అంటూ ఆయాసపడేవంతు కోకిలాంబది

ఇంతకీ పది రోజుల్లో రాబోయే సంక్రాంతికని కాదు రెండు రోజుల్లో దిగబోతున్న కోకిలాంబ మరదలి కోసం ఈ హడావిడంతాన

కోకిలాంబ ఇంకా చేయాలిసిన వంటూ అవీ ఇవీ లిస్టుకు చేరుస్తూనే వుంది ఈ లోపల మరదలు మీనాక్షి నలుగురు పిల్లల్నేసుకుని బండి దిగనే దిగింది

ఇక ఇల్లంతా సందడే సందడి

మాణిక్యాంబకీ రాధికకీ రెండు చేతులూ సరిపోవటంలేదు చాకిరీకి ఒక్క క్షణం తెరిపి వుండటం లేదు ఎంతసేపూ ఆ పిల్లలకు పాలూ నీళ్ళూ చూట్టం వాళ్ళు కిందా మీదా చేసినవన్నీ సరిచెయ్యటం ఆ పిల్లల తల్లి అవసరాలు తీర్చటం వీటితో ఇరవైనాలుగంటల పొద్దూ చాలటం లేదు

ఈ పని వత్తిడి గంద్రగోళం చాల లేదు కోకిలాంబకి పెద్ద పిల్ల లిద్దర్నీ కూడా తీసుకురావల్సిందే మీనూ అంటూ ఒకటే ఇదవటం

నువ్విలా నొచ్చుకుంటావని అనుకుంటూనే వున్నా నొదినా వాళ్ళూ కోకిలత్త ఇంటికి మేమూ వస్తాం అని ఎగబడ్డారు కూడాను కానీ నాకే ప్రాణం ఒప్పలేదు సుమీ ఎలిచిందే చాలని ఇంటిల్లిపాదిమీ ఇంకో ఇంటిమీద కొచ్చి ఎం పడమంటావ్ ఒంటిరెక్కేనా! అతనయినా ఎంత మందినని భరించగలడూ పాపం మీనాక్షమ్మ ఇచ్చకాలు బాగా మాట్లాడగలదు

సరేలే! నువ్వో ఎచ్చిదానివి హక్కు భుక్తంగా మేసేవాళ్ళు అయ్యో అనుకోటమే లేదు అత్తా అని అరుచుకు పడే వాళ్ళిద్దరూ మాకు బరువయి పోతారా కోకిలాంబ మూతి తిప్పింది

ఆ ఇద్దరూ మూకుమ్మడిగా వదిలే బాణాల లక్ష్యం ఆ తల్లీ కూతుళ్ళేనని వాళ్ళకీ వీళ్ళకీ కూడా తెలుసు

అసలు ఈ వదినా మరదళ్ళకి పొత్తు కుదరట మొక విచిత్రం

అయిదేళ్ళ క్రితందాకా ఆ ఇద్దరూ ఒకరు నిప్పయితే ఒకరు ఉప్పు

మా బిడ లే మా భాగ్యమమ్మా ఆ గొడ్రాలి చేతికి నా బిడ్డల నందిస్తానా – ఆవిడ ఆస్తి వరికి కావాలి అని మరదలు గారు తిరస్కరిస్తే

అది ఎంత – దాని బిడ్డ లెంత కో అంటే కోటి మంది నా కాళ్ళ దగ్గరికే వస్తారు అని ఒదినగారు బింకం చూపించేది

అట్లాంటిది రోజులు మారాయి

ఇద్దరే పిల్లలప్పుడు నాకేమని విర్రవీగి పొగరు మాటలు మాట్లాడింది మీనాక్షమ్మ ఆ తరవాత రెండు కానుపుల్లోనూ కవలలు పుట్టి సంతానం సంఖ్య ఆరుకు పెరిగేసరికి ఆలోచనలో పడింది ప్లేటు మార్చింది

అసలేం జరగనట్టు అతి నేర్పుగా తన పిల్లాణ్ణి తీసుకొచ్చి అత్తా అత్తా అంటూ ఒకటే కలవరింపమ్మా వీళ్ళు ఏం మంత్రం వేశావో ఏమిటో అంటూ కోకిలాంబ ఒడిలో వేసి ఏమన్నా అనాలంటే నన్నను పిల్లవాణ్ణి మాత్రం కాదనకు అని లయలుగా నాలుగు కబుర్లు చెప్పేసరికి ఐసయిపోయింది కోకిలాంబ

ఒళ్ళో పచ్చగా దుబ్బుగా పిల్లవాడూ తెల్ల జెండా ఎగరేస్తూ సఖ్యత చూపుతున్న మరదలి వైఖరీ చూసేసరికి మునుపు తిట్టుకున్న శాపనార్థాలన్నీ ఏమయి పోయాయో–

మాట కరుకేగానీ మనసు మెత్తనమ్మా మా మీనూది అని కోకిలాంబ

పిల్లలు లేకపోతేనేం మా వదినది తల్లి హృదయమమ్మా ఏ తల్లి చూస్తుంది నా పిల్లల్నావిడ చూసినట్టు అని మీనాక్షి

అప్పట్నించే మీనాక్షి రాకాపోకా సాగుతున్నాయి ఈ ఇంటికి పిల్లల్ని నింపాదిగా కోకిలాంబకి మాలిమి చేస్తోంది ఉచితార్థంగా ఇంట్లో తింటున్న ఈ తల్లీ కూతుళ్ళ మీద కోకిలాంబతో చేరి దిమాకీ చేస్తూంటుంది ఎత్తి పొడుస్తూ వుంటుంది

ఇదీ పరిస్థితి

ఈ రోజు ఉదయాన్నే బట్టలు కొనాలంటూ బజారుకి బయలు దేరారు వదినా మరదళ్ళు మళ్ళీ మళ్ళీ కుదరదు అటునించి అటు మధ్యాహ్నం షో కూడా చూసుకుని వచ్చేస్తాం అని చెప్పి మరీ వెళ్ళారు– నాలుగేళ్ళ వయసున్న చంటి పిల్లతో సహా నలుగురు పిల్లల్నీ వాళ్ళమీద వదిలేసి

పిల్లలు వెంట వుంటే పని తెమలనివ్వరట– సినిమా చూడనివ్వరట– మీరు ఇంట్లోనే వుంటారుగా అంటూ అక్కడికి వీళ్ళిద్దరూ పనీ పాటా లేకుండా తీరిగ్గా ఖాళీగా కూర్చున్నట్టు

అటు వంట చెయ్యాలి చుట్టా లున్నారు గాబట్టి స్పెషల్స్‌తో సహా అదీ రామశర్మ ఆఫీసు వేళకి ఇటీ పిల్లలు కాళ్ళ కడ్డం పడుతూ ఒక్కపనీ సాగనివ్వటం

లేదు ఒక పనికి పది పనులు చేసి పెడుతున్నారు

పచ్చడికని తురిమి పెట్టిన కొబ్బరికోరు గిన్నె ఎత్తుకుపోయా దొకడు పోపు సామాన్ల డబ్బా దున్నేసి పారిపోయా దొకడు వాళ్ళని పట్టుకోలేక ఒలికినవి ఎత్తుకోలేక అవసోపాలు పడుతున్న తల్లిని చూస్తే జాలనిపించింది రాధికకి

మహావుంటే రెండు మూడేళ్ళు తేడా వుంటుందేమో ఎనతల్లికీ తన తల్లికీను ఆ ఈడుదే మీనాక్షీ వాళ్ళకి తిరుగుళ్ళు షికార్లు - అకాల వృద్ధాప్యం పైన వేసుకుని తనదికాని ఇంట్లో సేవ ఈవిడకి

నిట్టూర్చింది రాధిక

బొమ్మలకి రంగులు వేసే పని రాధికకి ఒప్పగించి వెళ్ళింది కోకిలాంబ

ఆ పని ఒదిలేసి లేచింది రాధిక వీళ్ళని నేను దొడ్లో ఆడిస్తుంటాను అమ్మా! నువ్వు పని చూసుకో అని చెప్పి ఎల్లల్ని పెరట్లోకి తీసుకు పోయింది

బంతి ఎగరేసుకుంటూ వాళ్ళు ఆటల్లోకి దిగిపోయాక నిద్రకొచ్చిన ఆఖరి పిల్లను మాత్రం తను ఒడిలో వేసుకుని చిచ్చికొడుతూ కూర్చుంది

కేరింతలు కొడుతూ ఆడుతోన్న ఆ పిల్లల్ని చూస్తే ఈర్ష్యగా అనిపించింది రాధికకి వీళ్ళని చూసుకునే కదా ఎన్నికి మేము వెళ్ళసమయినామ్ అనే భావం కదలాడింది

క్షణంలో తెలివి తెచ్చుకుని ఛ ఈ పసివాళ్ళేం చేశారు తమ అదృష్టాన్ని నిందించాలి గాని ఆ అదృష్టమే తిన్నగా వుంటే ఇంకొకరు తమని సరిగా ఆదరించటం లేదని బాధపడాల్సిన అవసరమే వుండేది కాదు అరణపు దాసిలా అమ్మా అదనపు బరువుగా తనూ ఈ ఇంట్లో పడివుండే అగత్యమూ వుండేది కాదు

ఒడిలో పాప నిద్రపోయింది దాన్ని తీసి పక్కమీద పండ బెట్టాలన్న సంగతే విస్మరించి పరధ్యానంలో పడింది రాధిక

* * * *

వచ్చిన క్రొత్తల్లో కోకిలాంబ మాణిక్యాంబ నేమిటి రాధిక నేమిటి బాగానే చూసేది

పని ఒప్పజెప్పినా పెత్తనం కూడా నీదేనన్నట్లు ఏది చెయ్యాబోయి చెప్పినా నీ యిష్టమక్కా నాతో చెప్పాలా? అనేది ఇంతో అంతో పనిలోనూ సాయపడేది

ఉండీ ఉండీ భర్త జ్ఞాపకాలతో కళ్ళ నీళ్ళు నింపుకుని మౌనంగా కుమిలిపోయే మాణిక్యాంబని చూసి కదిలిపోయినట్టుగా అయి చిన్న వయసులో నీ ఖర్మ మిట్లా కాలిందా అక్కా అంటూ తానూ కంట తడిపెట్టేది

ఆ విచారం మరిపించటానికి అదిగో ఆ గుళ్ళో జనార్ధనస్వామి కళ్యాణమట చూసిరా అనో గీతా మందిరంలో దేవీ భాగవతం పురాణం చెబుతున్నారట వినిరా అనో ప్రోత్సహించేది తోడికోడల్ని

ఇక రాధికనయితే చాలా ముద్దుగా చూసేవాళ్ళు భార్యా భర్తా కూడా

ఆ ఎల్లల సంరక్షణంతా ఇష్టపూర్వకంగా కోకిలాంబే స్వయంగా చేసేది

సినిమాకి వెళ్ళినా షికారు కెళ్ళినా పెళ్ళయినా పేరంటమయినా రాధిక వాళ్ళ వెంట వుండాలిసిందే

రోజూ ఆ ఎల్లల మాటలూ చేష్టలూ అడిగిన వాళ్ళకీ అడగని వాళ్ళకీ సయితం వైన వైనాలుగా వర్ణించి ఆనందించ వలిసిందే

రామశర్మ అన్నగారి తాలూకూ వదినగారికి రావాలిసిన డబ్బుకోసం తెగ తిరిగాడు సొంత పనిలా కష్టపడ్డాడు ఒచ్చింది ఒచ్చినట్టు తీసుకొచ్చి వదినగారి చేతిలో పోశాడు కూడా ఇదిగో వదినా నీ సొమ్ము అంటూ

దాంతో మాణిక్యాంబకి మిగిలివున్న అనుమానాలన్నీ పటాపంచలయి నిశ్చింతపడింది కాకపోతే పెన్షన్ కూడా తెచ్చి ఇవ్వబోతే మాణిక్యాంబ తీసుకోలేదు

ఉండనీయి శర్మా ఇద్దరం తింటున్నాము అన్నది

ఎందుకమ్మా అన్నాడు గానీ జేబులో వేసుకున్నాడు రామశర్మ

ఇలా రెండు మూడు నెలలు గడిచాక ఇక పెన్షన్ మాత్రం ఆవిడ చేతికి ఇవ్వడం మానేసి తీసుకొచ్చానమ్మా అని చెప్పి వూరుకునేవాడు

ఎల్లల్ని బంగారంలా చూసుకుంటున్నారు తననీ అభిమానంగానే చూస్తున్నారు ఈ మాత్రంగా మా రోజులు వెళ్ళమారితే చాలురా భగవంతుడా అని లోలోపలే వేయిదేవుళ్ళకి మొక్కుకునేది మాణిక్యాంబ

మొత్తంగా డబ్బంతా కూడుకున్న తర్వాత మనకు ఇప్పుడేమీ అవసరం లేదుకదా– ఆ డబ్బు పదేళ్ళపాటు అమ్మాయి పేర బ్యాంకిలో వేసేద్దాం అన్నది మాణిక్యాంబ

అలాకాదు నాకు తెలిసిన మిల్లుల వాళ్ళు వున్నారు వాళ్ళ కిద్దాం బాంకు వాళ్ళ కంటే రెట్టింపు వడ్డీ వస్తుంది అని సూచించాడు రామశర్మ

నిముష నిముషమూ రూపాయి విలువ పడిపోతున్న ఈ రోజుల్లో పదేళ్ళ పాటు బ్యాంకిలో డబ్బు వుంచటం మనకెంతో నష్టమవుతుందమ్మా అని హెచ్చరించాడు

మరి ఆ మిల్లుల వాళ్ళు నమ్మకమేనా? అన్నది మాణిక్యాంబ

నమ్మకం లేకపోతే చెబుతానా వదినా! మా డబ్బంతా అక్కడే వుంది నెల ముందు మన అవసరం చెబితే చాలు మన డబ్బు పువ్వుల్లో పెట్టి ఇచ్చేస్తారు అన్నాడు రామశర్మ

ఏడాదికోసారి వడ్డీ ఇచ్చేస్తారక్కా నా బంగారమంతా అలా కొన్నదే బంపరిచింది కోకిలాంబ

అలాగ ఆ డబ్బు మిల్లులో దాచడానికి నిర్ణయమయింది

అయిదారు ఏళ్ళు గడిచాయి రాధిక వ్యక్తురాలయింది చదువులో కూడా ముందుకు వస్తోంది

మాణిక్యాంబకి ప్రశాంతత చిక్కినట్టుగా వుంది భర్త స్మృతులు వెనకన బడుతున్నాయి పెన్షన్ మీద వచ్చే స్వల్ప ఆదాయం తప్పితే తననించి మరిదిగానీ తోటికోడలు గానీ ఆశపడ్డం లేదు తన నిర్ణయం సరైనదే అన్న అభిప్రాయం ఆమెకు తృప్తి ఇస్తోంది

ఆ సమయంలో విధి మరోసారి ఆమెతో పరాచిక మాడింది

ఆ రోజు రామశర్మ ఆఫీసుకు వెళ్ళిన కాస్సేపటిలో నే తిరిగి వచ్చాడు

విపరీతమైన కలవరంతో అతని మొహం పాలిపోయి వుంది

ఎంత తుడుచుకుంటున్నా మళ్ళీ మళ్ళీ దిగజారుతున్న ముచ్చెమటలు కండువాతో ఒత్తుకుంటూ రాగానే పడక్కుర్చీలో వాలాడతను

అలావున్నా రేమిటండీ– ఏమయిందీ– అప్పుడే వచ్చేశారేం? కళవళపడుతూ ప్రశ్నమీద ప్రశ్న వేసింది కోకిలాంబ


వదినని పిలు అన్నాడు రామశర్మ రెండు చేతుల మధ్యనా తల ఇరికించి ఓపికలేనట్టు ముందుకు వంగి

అసలు సంగతి చెప్పకుండా కంగారు పెట్టేస్తా రేమండీ అంటూనే వుంది వంటింట్లోంచి ఎవరో? అనుకుంటూ మాణిక్యాంబ రానే వచ్చింది

మరిదిని చూసి ఆశ్చర్య పడింది అతని వాలకం చూసి ఆందోళనా పడింది

వదిన గార్ని చూస్తూనే కొంప నిలువునా కూలిపోయింది వదినా అన్నాడు రామశర్మ అతని కంఠం వణుకుతోంది

కూతురు స్కూలుకి వెళ్ళే త్రోవలో మూడు సెంటర్లు బ్రహ్మాండమైన



పెన్ ఫ్రెండ్

ాఫిక్ ఎల్లు ఇంటికి చేరేదాకా ఏ రోజూ గండమే అనిపిస్తుంది

భగవాన్ ఇంకా కక్ష తీరలేదా నీకు?

ఏమయిందయ్యా? అన్నది మాణిక్యాంబ గుండెల మీద చెయ్యేసు ంటూ

వదినగారి మొహంలోకే చూస్తూ మాట్లాడక వుండిపోయాడు రామశర్మ

ఒక్క క్షణం నిదానించి వదినా మనం డబ్బుదాచిన మిల్లువాళ్ళు అయిపీ ట్టారట అన్నాడు చల్లగా

రాధికకే ప్రమాదం లేదు

కాస్త స్థిమిత మనిపించినా అండబలం దేవుడు లాక్కుంటే అర్థ బలం మానవులు లాక్కుని తమని మరింత దీనుల్ని చేశారని గ్రహింపుకు వచ్చి దేవుడా అంటూ చతికిల పడిపోయింది మాణిక్యాంబ

పెరుగుతుందనే ఆశ కొద్దీ ఈ అయిదారేళ్ళ బట్టీ వడ్డీకూడా తీసుకోలేదు

అంతా నీట వదిలిన లవణమే

ఆశతో చాలాళ్ళు వాళ్ళ చుట్టూ తిరుగుతూనే వున్నాడు రామశర్మ

తిరగ్గా తిరగ్గా చివరికి వీళ్ళకి దక్కింది రూపాయికి అయిదు పైసలు మాత్రమే

ఈ దెబ్బతో మాణిక్యాంబ తిరిగి కోలుకోని విధంగా కృంగి పోయింది

కానీ పైసా దండగ అయితే లబలబ లాడిపోయే కోకిలాంబ ఎందుకనో ఈసారి క్కుయ మనటం లేదు

పైనించి మాణిక్యాంబని ఓదార్చుతోంది మనది కాని సొమ్మనుకో అక్కా అని

అంత నిబ్బరం ఎలా వచ్చింది?

మీ మరిదిది ఏమీ పోలేదటమ్మా అంతా ఇచ్చేశారట అని రహస్యం చెప్పింది పక్కింటావిడ

అదెలాగ?

ఎలాగూ తెలీకపోదను కున్నాడో ఏమో నేను వేసింది ఆ మిల్లులో కాదొదినా వాళ్ళ తమ్ముడి ధాన్యం వాళ్ళ మిల్లు లాబాల్లోనే వుంది అయినా నేనే ఎటుపోయి ఎటు వస్తుందో రోజులు బాగా లేవని మొత్తం తీసుకొచ్చేశాను అని ఎయట పెట్టాడు రామశర్మ

ఏమనగలదు? ఎప్పటిలాగే తమ ఖర్మని నిందించుకోవటం తప్ప

ఈ సంఘటన తర్వాత కొన్నాళ్ళు సౌమ్యంగానే ప్రవర్తించినా రానురాను కోకిలాంబలో ఆ సౌమ్యత లోపించటం మొదలు పెట్టింది

నిరసనగా చూట్టం విసుక్కోవటం ఎక్కువయింది

ఏదో వంక పెట్టి ఎవరిమీదో పెట్టి నిందించటం సాధించటం అలవాటయింది

మాయదారిసంత ఇంటిమీద కొచ్చి పడింది ఎప్పటికి విరగడవుతుందో అని సణగటం మామూలయింది

ఏమీ అనదు మాణిక్యాంబ హృదయంలో పగిలే అగ్ని పర్వతాల సెగలు మనిషిని ఆర్చేస్తున్నా మూగదానిలా యంత్రంలా తన పని తాను చేసుకు పోతుంది

అంతకన్నా ఏం చేస్తుంది పుట్టింటి ఆశ తనే చేతులారా చెడగొట్టుకుంది ప్రమాదం లేదని భ్రమిసి వచ్చిన ఈ చోట అంతవరకూ దేన్ని చూసుకుని ధైర్యం వహించిందో దాన్నే కోల్పోయింది

మరిక పౌరుషం చూపించి మిగిలిన ఈ కాస్త నీడనీ ఎలా పోగొట్టు కుంటుంది? కాదని బయటికి వెళ్ళినా ఏమి తింటుంది? ఎలా బ్రతుకు తుంది?

ఆ వచ్చే పెన్షన్ తన పొట్టకే సరిపోదు పైన తన ప్రాణంలో ప్రాణం రాధిక వున్నది దానికి పొట్ట నింపట మొక్కటే చాలదు చదువూ సామూ చూడాలి పెళ్ళి పేరంటం చెయ్యాలి తను బ్రతికేదే అందుకోసం తనేమయి పోయినా ఫరవాలేదు దానికోదారి చూపించాలి

ఈ బాధ్యత తీరేవరకూ ఎన్ని కడగండ్లయినా భరించక తప్పదు తనకు

కష్టమో నిష్ఠూరమో ఓర్చుకుంటే వాళ్ళతో పాటు ఒక ముద్ద తమకీ పడెయ్యకపోరు అలాగే- ఎల్ల పెళ్ళీడు కొస్తే తప్పనిసరనుకుని నాలుగక్షింతలు వాళ్ళే వేయిస్తారు

ఆ నమ్మకంతోనే తోటికోడలు మూతి ముడిచినా ముక్కు విరిచినా తన్ను కాదనుకుని రోజులు నెట్టుకొస్తూంది మాణిక్యాంబ

కాళ్ళకి చుట్టుకున్న పాము కరవక మానదని రాధికకి పెళ్ళి చేస్తే తప్ప తనెంత విసుక్కున్నా సణుక్కున్నా తగులుకున్న ఈ బంధం వదలదని కోకిలాంబ గ్రహించింది

ఈ కాలి కంటిన బురదని ఎంత త్వరగా వీలయితే అంత తొందరగా కడుక్కోవటం భద్రం

కోకిలాంబ ఇలా తొందర పడ్డానికి కారణం వుంది

మరదలు మీనాక్షికి వరసగా కవలలు అధిక సంతానంతో సతమత మవుతూ ఇప్పుడు కోకిలాంబ అంటే వెనకటి విముఖత్వం తగ్గిందని వార్తలు

ఒకానొక శుభకార్య సందర్భంలో మీనాక్షి స్వయంగా తెల్లజెండా ఎగరేస్తూ కోకిలాంబని పలకరించింది

నీ తమ్ముడి ఎల్లలు నీ సొత్తు కాదా? దబాయించి తీసికెళ్ళే అధికారం నీకుంది కాదంటానికి నేనెవర్ని? వీళ్ళకీ నువ్వంటే ప్రాణం ఎవర్ని తీసుకున్నా సరే అన్నది సంధి షరతులంటూ కూడా ఏమీ పెట్టకుండా

అప్పట్నించీ మరీ వెక్కసమయి పోయారావిడకి తోడికోడలూ ఆవిడబిడ్డా పొమ్మన లేక పొగబెట్టినట్టు విసుగులు చిరాకులు ధిమాకీలు

చప్పున వీళ్ళని బయటికి సాగనంపి తమ్ముడి కొడుకుని తెచ్చుకోవాలని ఆత్రం

రాధిక టెన్త్‌లో వుండగానే కోకిలాంబ రెండు సంబంధాలు తెచ్చింది వరులు ఇద్దరూ ఆవిడ పుట్టింటి తరఫున దూరపు బంధువులు

ఇందులో ఒకతనిది పెద్దకుటుంబం అయిదుగురు అన్నదమ్ముల్లో నాలుగవవాడు వరుడు పల్లెటూరు సొంత వ్యవసాయం

పెళ్ళి చూపులకే ఎల్లా మేకా కలిసి బిలబిల్లాడుతూ ఓ పాతిక ముప్పయి మంది తరలి వచ్చారు

అడవి మూకలావున్న ఆ కుటుంబ సభ్యుల మాట అటుంచినా పెళ్ళికొడుకు గూడా పంచకట్టూ గుబురు మీసాలతో బహుమొరటుగా వున్నాడు వాళ్ళు వయసు పాతికేళ్ళే అనిచెబుతున్నా నలభైకి తక్కువ లేనట్టు ముదరగా మందకొడిగా వున్నాడు

ఎల్లవాడు బుద్ధిమంతుడు అర్థబలం అంగబలం గల కుటుంబం కష్టానికైనా సుఖానికైనా పది మంది వున్న ఇంట్లో పడ్డం ఎంత అదృష్టం వాళ్ళ గురించి కోకిలాంబ చెప్పిన విషయాలు ఇవయితే –

ఆ పెళ్ళి కొడుకు ఉబ్బసపురోగి అట్టే మాట్లాడితే నత్తి బయట పడుతుందని ఎప్పుడో గానీ నోరెత్తడు ఈ కారణాల మూలంగా ముదిరిపోయిన అతగాడికి ఎల్ల దొరికితే చాలని ఉభయ ఖర్చులూ భరించటానికి సిద్ధంగా వున్నారు వాళ్ళు

ఇంకో రహస్యం – సత్రంలాంటి వాళ్ళ ఇంట్లో ఏదో ఒక పని చేస్తూ ఓ పక్కన పడివుంటుందని మాణిక్యాంబని కూడా కూతురుతో పాటు తీసి కెళ్ళటానికి ఒప్పుకున్నారు వాళ్ళు -- ఇవి కోకిలాంబ చెప్పని సంగతులు

ఈ సంబంధం లక్షణం ఇలావుంటే మరో సంబందం వరుడు తల్లీ తండ్రీ అక్కా చెల్లీ లాంటి బాదర బందీ లేని ఏకో నారాయణ అలాగే స్థిరాస్తీ చరాస్తీ లాంటివేమీ లేని నిరాడంబరుడు

చిన్న టీ స్టాల్ నడుపుకుంటూ స్వతంత్ర జీవనం సాగిస్తున్న వాడు

ఇతనికి సివిల్ మారేజీ చేసిచ్చినా చాలట! గుళ్ళో దండలు మార్చుకొమ్మన్నా సరేనట

ఇక లోపాయికారీ ఒప్పంద మేమిటంటే హోటల్ పనికి పనికొస్తుందని మాణిక్యాంబని కూడా తీసి కెళ్ళి పోషించటానికి సంతోషంగా ఒప్పుకున్నాడు

ఎల్లవాడు చిన్నవాడే కాకపోతే చప్పదవడలూ గిడస బారిన వాలకమున్నూ చిన్నతనంలోనే పోలియో వచ్చి చచ్చుపడిన కాలుకూడా

ఇంత ఘనమైన సంబంధాలు చూసినందుకు – ఇంత ఉపకారం

చేస్తున్నందుకు తన్నభినందించి కృతజ్ఞతలు చెప్పక పోగా మొహం ముడుచుకున్న తోడికోడల్ని చూస్తే మండుకొచ్చింది కోకిలాంబకి

మనకున్న ఐశ్వర్యానికి ఇంతకన్నా గొప్ప సంబంధా లొస్తాయా? తిండీ తికానా లేకపోయినా అందరికీ రాకుమారుళ్ళే కావాలి ఎత్తులకి పోయే ముందర మన తాహతుకూడా చూసుకోవాలి ఉన్న సంగతి చెపుతున్నా కాళ్ళ దగ్గర కొచ్చిన వాటిని కాలదన్నుకుంటే చివరికి ముష్టి వాడికివ్వాలిసొస్తుంది అంటూ చెరిగేసి ఏపమ్మోయ్ అక్కయ్యా! నువ్వేమనుకున్నా సరే నాకు మొహమాటం లేదు నువ్వు లక్షాధికారులతో వియ్యమందాలని వువ్విళ్ళూరుతున్నావ్‌లా వుంది వాళ్ళ కట్నాలకి లక్షలు కావాలి మాకున్నదంతా వూడ్చి ఇచ్చి ఆనక మేము అడుక్కుతినలేం ఆ ఉద్దేశం మాకు లేదు ఇంతకన్న గొప్ప సంబంధం మేము తేలేం ఇష్టం ఆలోచించుకో అని వార్నింగిచ్చేసింది

గుక్క తిరుక్కోటం మినహా నోరెత్తలేదు మాణిక్యాంబ

అలాగని అక్కడితో కూతురు భవిష్యత్తు ఏడవుతే అడవుతుందని వదిలెయ్యనూలేదు మదన పడుతూనే వుంది

నాలుగు రోజులు గడిచాయి ఇంట్లో వేడి కాస్త కాస్త పలచపడుతోంది

కోకిలాంబ ఇంట్లో లేని సమయం చూసి రామశర్మ దగ్గరకు వచ్చి తలవాల్చి నుంచుంది మాణిక్యాంబ

ఏం వదినా? అన్నాడు

కళ్ళెత్తి చూసి రాధికకి నువ్వు పెళ్ళి చెయ్యొద్దయ్యా డిగ్రీదాకా చదువు చెప్పించు చాలు దాని పొట్ట అది పోషించుకుంటుంది పెళ్ళి మాట అంటావా— అది కాలానికే వదిలేద్దాం

చుట్టమై వచ్చి నీకు గుదిబండలమైన మాట నిజమే శర్మా ఎలాగానో ఉన్న మీ అన్నను తలుచుకుని ఆయన బిడ్డకి ఈ ఉపకారం చెయ్యి అన్నది గాద్గదికంగా

ఏమనుకున్నాడో ఏమో అలాగే వేద్దాంలే వదినా అని భరోసా ఇచ్చాడు రామశర్మ

ఆతరవాత భార్య ఎగిరిపడినా రామశర్మ తన మాట నిలబెట్టుకున్నాడు

మధ్య మధ్య కోకిలాంబ ఏవేవో ఉత్పాతాలు లేవదీస్తున్నా రాధిక చదువు మాత్రం ఆగలేదు

* * * * * * * * * *

ఎల్లలాడుతున్న బంతి వచ్చి తగిలేసరికి ఈ లోకంలో కొచ్చి పడింది రాధిక

నింపాదిగా విసరండిరా ఆ మొక్కలు తొక్కకండి అంటూ ఆ ఎల్లలికి జాగ్రత్తలు చెప్పింది ఒడిలో పాపని నింపాదిగా భుజాన వేసుకుని లోపల పక్క మీద పండ వేసింది కాగితమూ కలమూ తీసి కీర్తికి ఉత్తరం రాయటాని కుపక్రమించింది

ఏది ఎంత గత్యంతరం లేని పరిస్థితుల్ని సృష్టించి మమ్మల్నిక్కడ బంధించి వేసిందో చూశావా కీర్తి

ఇప్పుడు నాధ్యేయం దీక్ష నాగమ్యం ఒకటే కీర్తి నా కాళ్ళ మీద నేను నిలబడే శక్తి సంపాదించాలి అమ్మకి ఈ చివరి రోజుల్లో అయినా ప్రశాంతతనివ్వాలి అని

ఇప్పుడు చెప్పు కీర్తి! అందరి ఆడపిల్లల్లా నిష్పూచీగా నిర్లక్ష్యంగా నేనెలా వుండగలను?

ఒకరిని ఆశ్రయించుకుని బ్రతికే బ్రతుకు ముళ్ళ మీద నడుస్తున్నట్టు ఎంత బాధావహంగా ఎంత దయనీయంగా వుంటుందో నీకూ తెలుసు

మరి తల్లితండ్రుల నీడన స్వేచ్ఛగా పెరిగిన అందరు ఆడపిల్లల్లా ఉత్సాహం చలాకీతనం నాకెక్కడ నుండి వస్తాయి?

ఇదీ నా చరిత్ర కీర్తి

* * * * * * * * * *

మూడు నెలలు గతంలోకి నడిచాయి

ఆరోజు కాలేజీలో కీర్తి నించొచ్చిన జాబుని అందుకున్నది రాధిక

సరిగ్గా రెండేళ్ళ క్రితం ఇదే రోజు — కీర్తి నించి తొలి జాబు అందుకున్నది పరిచయ మయితే రెండేళ్ళ నాటిదే కానీ పెరిగిన అనుబంధం మటుకు ఎన్ని తరాల ముందు నాటిదో కసరు జాగ్రత్తగా విప్పుతూ అనుకున్నది రాధిక



పెన్ ఫ్రెండ్

నారాదీ

నీకు తెలుసా నాకీ రోజెంతో ప్రియమైనదని

రెండేళ్ళ నాడు ఇదే రోజున శ్వాశ్వత శిశిరం లాంటి నా బ్రతుకు కొక వసంతాన్నిమ్మని ఓ దేవతకి అర్జీ పెట్టుకున్నాను

అదేవత కటాక్షించింది స్నేహామృతాన్ని వర్షించింది

మరుభూమిలాంటి జీవితాన చిన్ని మొలకై మొలిచి నీకూ పుష్పించి ఫలించే అర్హత వున్నదన్నది న్యూన తా భావంతో ముకుళించు కున్న నన్ను తలెత్తి నలుగుర్లోనూ కదల గలిగే ఆత్మ స్థైర్యాన్ని ప్రసాదించింది

ఆదేవతవి నీవే రాధీ

అందుకో నా కృతజ్ఞతాభినందనలు

రాధీ నీకో సర్‌ప్రైజ్ నేను నీదగ్గరకు వస్తున్నాను నిన్ను చూడాలనే నా కోరిక నెరవేరబోతున్నది

నమ్మటం లేదుకదూ?

నిజమే మన మధ్య వున్న దూరం తలుచుకుంటే నమ్మ శక్యం కాదు

కానీ మనసుంటే మార్గముంటుంది

మా కంపెనీ బిజినెస్ పని మీద ఒకరిని వైజాగ్ పంపాలిస వుంది కానీ ఆ పని మా సెక్షన్‌కి సంబంధించినది కాదు నేను మా బాస్‌ని రిక్వెస్టు చేసి ఆ సెక్షన్ హెడ్‌కి రికమెండ్ చేయించి అవర్క్ నాకు మార్పించుకున్నాను

నాకు నిర్ణయించిన ప్రోగ్రాం ఏమిటంటే ఫ్లైట్లో సికిందరాబాదు వచ్చి అక్కడ కొంత పని వుంది అది చూసుకుని మళ్ళీ ఫ్లైట్లోనే వైజాగ్ వెళ్ళి పోవాలి

నేను దాన్లో కొద్దిగా మార్పు చేసుకున్నాను సికిందరాబాదు నించి ప్లేన్‌లో కాక ట్రైన్‌లో ప్రయాణం చేసి విజయవాడలో ఆగుతాను సరిగ్గా ఆరో తారీఖున నీ సమక్షంలో వుంటాను మళ్ళీ తొమ్మిది రాత్రికి రిజర్వేషన్ చేయించుకున్నాను వైజాగ్‌కి


రాధీ యుగాల తరబడి కలిసి వున్నా తనివి తీరని అర్తినాది నాలుగు రోజులంటే చాలా తక్కువ వ్యవధే కానీ ఇంతకంటే ఎక్కువ రోజులు వుండేందుకు అవకాశం లేదు

నీతో గడిపే ఈ నాలుగు రోజుల్నీ నాజ్ఞాపకాల్లో నిక్షిప్తం చేసుకుని నాజీవిత కాలం నెమరు వేసుకుంటాను

ఒక మాట చెప్పనా!

ఈ ఉత్తరం చూసిన మొదలు కొని నాకోసం ఎదురు చూస్తుంటా వేమో కదూ!

నారాక కోసం కూడా ఎదురు చూసే వారొకరున్నారనే భావన ఆ అనుభూతి ఎంత తృప్తిగా వున్నదని!



రాధీ! స్టేషన్‌కి వస్తావు కదూ! మరినన్నెలా గుర్తు పడతావు?

మానసికంగా మన మింత సన్నిహితులం కానీ ఒకరి కొకరం ఎదురు బడితే తెలుసుకోలేం గమ్మత్తుని పించటం లేదూ!

నేను నీ కోసం లిల్లీ పూల బుకే పట్టుకొస్తున్నాను నేస్తం అది నాచేతిలో వుంటుంది అదే గుర్తు సరేనా

రాధీ నిన్ను కలుసుకుంటానన్న ఆనందం నన్ను నిలవనీటం లేదు

కానీ కానీ అతి దురదృష్ట జాతకం నాది ఈ ఆనందం నాకు దక్కుతుందా అని అసలుకే మోసంగా ఇన్నినాళ్ళ ఈ స్నేహానిగ్గూడా తెర పడిపోతుందేమోనన్న బయం నల్ల మబ్బులా కమ్ముకొస్తుంది

ఎందుకు నీకా సందేహం అంటావేమో

ఏం చెప్పను ఏమీ చెప్పలేను

ఏమయినా కానీ ఒక్కసారి నాకళ్ళతో నిన్ను చూసుకోవాలి ఈ కోరికను అధిగమించే శక్తి నాకు లేదు

రాధీ! నీతో గడిపే ఆ నాలుగు రోజులే నాజన్మకి మరుపురాని మధుర స్వప్నాలు ఆ కలల మాధుర్యాన్ని నా జీవితం పొడవునా పరుచుకుని ఆస్వాదించాలనే నా ఆశని వమ్ము చేయకు ఆ తరువాత నన్ను తిరస్కరించినా ఏవిధంగా తలచినా పర్వాలేదు ఆ నాలుగు రోజులూ నీ సాహచర్య భాగ్యాన్ని నాకు మిగుల్చు

మన చెలిమి చిరకాలం కొనసాగాలనే ఆశతో – కీర్తి

కీర్తి వస్తోంది

ఉన్మత్త కెరటంలా ఒక్కసారి రాధిక హృదయం ఉత్సాహంతో ఎగిసి పడింది

పక్కనే ఉన్న వసంత చెయ్యి నొక్కేస్తూ వసూ కీర్తి వస్తోంది అన్నది ఉద్విగ్నతతో కేకపెడుతున్నట్టుగా

అయోమయంగా చూస్తున్న వసంత చేతిలో ఉత్తరం కుక్కి తెరిచి చూడు అన్నది గుసగుసగా–

నోట్సు మధ్యలో ఉత్తరం పెట్టి సీరియస్‌గా చదివేసి తిరిగి ఇచ్చేస్తూ

మంచిదే అన్నది వసంత ఉదాసీనంగా

చిత్రంగా చూసి వూరుకున్నది రాధిక

ఏమ్మా అంత కూల్‌గా మంచిదే అనేసి వూరుకున్నావు? అడిగింది రాధిక

లీజర్లో ఇద్దరూ కాలేజీ గ్రౌండ్‌లో నిద్రగన్నేరు చెట్టుకింద మెంటు బెంచీ మీద కూర్చున్నారు

ఇంకేమనమంటావ్ నీకులా ఎగిరిగంతెయ్య మంటావా? పుల్ల విరుపుగా అని రాధిక మొహం చిన్న బోవటం చూసి నొచ్చుకున్నది వసంత

ఆదరపూర్వకంగా రాధిక చెయ్యి నొక్కి తిరిగి మళ్ళీ తనే మాట్లాడింది

రాధీ! నిజం చెప్పనా ఆ ఉత్తరం చదువుతూ ఎంత జలసీ ఫీలయ్యానో తెలుసా! ఏమి అపూర్వ ఆరాధననీ వంటే ఆ ఉత్తరం నాదికానందుకు నిజంగా కాస్సేపు వుక్రోష మనిపించిం దనుకో ఏమి పుణ్యం చేశావో ఈ అదృష్టానికి మాత్రం నిన్నభినందించి తీరాల్సిందే సుమా అన్నది

రాధిక తేలిగ్గా నవ్వింది

ఓస్ ఇదా నీ మూతి ముడుపు నాపిచ్చి వసూ కాగితాల మీద కనబడుతోంది కాబట్టి కీర్తి స్నేహానికి ఆరాధన అని పేరు పెట్టి గొప్ప చేస్తున్నావ్ గానీ అంతకన్న ఎక్కువగానే నిన్నభిమానిస్తున్న నన్ను మాత్రం గుర్తించట్లేదు నువ్వు ప్చ్ అన్నది విచారంగా ఫోజు పెట్టి

కొయ్ ప్రసన్నంగా చూస్తూ కొంటిగా నవ్వింది వసంత

పోనీ ఎలా నిరూపించుకోను చెప్పు పిన్నితో తిట్లు తినైనా సరే నీతో ఫస్టు షో సినిమాకి రానా మొన్న నువ్వు పోగొట్టుకున్న కెమిస్ట్రీ రికార్డు తిరిగి రాసి పెట్టనా? పోనీ నీ ఫర్ శకుంతల దగ్గరకెళ్ళి పొగరుబోతువీ వదరుబోతువీ అని తిట్టి రానా? ఏం చెయ్యను చెప్పు అన్నిటికీ సిద్ధం అన్నట్టు కొంగు నడుంచుట్టూరా బిగించి దోపుతూ అన్నది రాదిక

పక్కున నవ్వింది వసంత

అబ్బో ఫ్రెండ్ వస్తోందనగానే అమ్మాయి గారిలో ఎరికి తనం పారిపోతోందే సరేలే అంతంత సాహసాలు వద్దులే గానీ ఇప్పుడు జరగాలిసిందేమిటో చూడు ఆరవ తేదీ అంటే రెండు రోజులే వుంది కీర్తి వస్తే మీ ఇంటికి తీసెకెళ్ళ గలవా?

ఆ నాలు రోజులూ తనతో కొంత టైమన్నా స్పెండ్ చేయగలవా? ఇవన్నీ ఆలోచించు మొదట ఆ తర్వాత తను వస్తోందని సంబర పడొచ్చు గాని అన్నది రాదికని ప్రస్తుతం లోకి లాక్కొస్తూ

రాదిక మాట్లాడలేదు

ఆలోచించ లేదూ తను? ఉత్తరం వచ్చిన దగ్గర్నించి తన్ను కుంటోంది లోపల్లోపల ఎప్పుడూ చూఎంచనిది కీర్తి ఉత్తరం వసంతకి చూఎంచిన కారణం కూడా అదే తనే దయినా దారి చూఎస్తుందని ఆలోచించు అని తనని హెచ్చరించినా ఆఖరికి ఆ మార్గం తనే చూఎస్తుందని కూడా తనకు తెలుసు

బెల్ మ్రోగటం వినిఎంచింది లేచారిద్దరూ

రాదిక క్లాస్ రూమ్ నాల్గు అడుగులుందనగా ఆమె బుజం పట్టి ఆఎంది వసంత

మొద్దూ వస్తుందీ అని తెలియగానే నీ మెదడు మొద్దుబారి పోయుంటుంది ఇక నువ్వే మాలోచిస్తావ్ గానీ నే చెప్పేది విను కీర్తిని మీ ఇంటికి తీస కెళ్ళావంటే మీ ఎన్ని నీ పీక తెగ్గోస కోటగుమ్మానికి వేలాడ దీసనట్టు సంహద్వారానికి వేలాడేస్తుంది దెబ్బకి ఆ కీర్తి రైలు పట్టాల వెంటన్నా పరిగెట్టి తిరిగెళ్ళిపోతుంది అంత రిస్కెందుగానీ ఆ రోజు మనిద్దరం వెళ్ళి స్టేషన్నించి సరాసరి మా ఇంటికి తీసుకొచ్చేద్దాం మన చిన్నప్పటి ఫ్రెండు అని మా అమ్మకి టోకరా ఇచ్చేద్దాంలే నమ్మేస్తుంది పరవాలేదు మా అన్నయ్య అమెరికా వెళ్ళాక వాడి గది ఖాళీగానే వుంచేశాం అది తన కిచ్చేస్తాను

ఇక ఆ నాలుగు రోజులూ ఆవిడని ఎంటర్టైన్ చేసే పని నీది కాలేజీకి డుమ్మా కొట్టెయ్ నీ అటెండెన్సు సంగతి నే చూసుకుంటాలే నీ క్లాసులో ఎవరో ఒకరికి అప్పజెప్పేస్తాను మీ ఇంట్లో వాళ్ళకి తెలిసేపనే లేదు ఎమంటావ్ అని తన ప్లాను టకటక వివరించేస రాదిక తలవూపేలోగానే సరేలే ఇక క్లాసుకి వెళ్ళు మీ కామర్సు ఉపాధ్యాయులుం వారు ఎదో వూక దంచుతున్నట్టుంది దాన్నయినా ఒంట బట్టించు కోగలవేమో ప్రయత్నించు అంటూ రాదికని ఆమె క్లాసు వైపు ఓ నెట్టు నెట్టి తను ముందుకు కదిలి పోయింది వసంత

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

ఆ రోజు ఆరవతేదీ

ఇద్దరూ కలిసే స్టేషన్కి వెడదామనుకున్నది అనుకున్నట్టుగా కాలేదు

బాత్రూమ్లో నానిన సబ్బు ముక్క మీద కాలు వేసి జారి పడ్డది వసంత క్షణాల్లో కాలు బురబురమని ఈ లావున వాచి పోయింది

పక్క మీద చేర్చటమూ డాక్టరూ ఇంజక్షనూ కంగారూ వసంతంటే ఆ ఇంట్లో ఎంతో అపురూపం

హడావిడిగా వచ్చి మంచం మీద వసంతని చూస ఖిన్నురాలయి నించుండి పోయింది రాదిక

నొప్పని పంటితో నొక్కిపట్టి నవ్వింది వసంత

సారీ రాదీ అనివార్య కారణాల వల్ల మన పథకంలో కొంత మార్పు తేవడమైనది నువ్వొక్కదానివే సూటిగా దర్జాగా వెళ్ళి కీర్తిని రిసీవ్ చేసుకుంటావ్ మా ఇంట్లో విడిది దింపుతావ్ మిగతా అంతా మామూలే అన్నది

రాదిక మొహం దిగాలుగా అవటం చూస ఎమిటా షేక్స్పియర్ మొహం! ఒక ఆడపిల్లని రిసీవ్ చేసుకోడానిగూడా బాడీ గార్డులు కావాలా సిగ్గు లేదూ అని చురుకు పుట్టిస్తూ కసరింది

వసంత తల్లి కూడా పాపం ఆ అమ్మాయెవరో రాక రాక వస్తోంటే ఇప్పుడే ఇది మూలపడింది నువ్వన్నా వెళ్ళక పోతే ఆ అమ్మాయి బాద పడదూ వెళ్ళమ్మా వెళ్ళు వెళ్ళి తీసుకురా రేపు దీనికి కాస్త తేలిగ్గా వుంటే మీరు సరదాగా కాలక్షేపం చెయ్యొచ్చును అన్నది

వసంత తల్లి చూడకుండా కొంటిగా కన్నుకొట్టి మనిద్దరికీ చిన్నప్పటి ఫ్రెండని చెప్పాలే అని రహస్యంగా చెప్పి సరే వెళ్ళు వెళ్ళు టైమయినట్టుంది బెస్టాప్ లక్ అంటూ తరిమింది

రిక్షామీద స్టేషన్కి చేరుకున్నది రాదిక బుకింగ్లో ప్లాటుపారం టికెట్ తీసుకున్నది ఎంక్వయిరీలో సికిందరాబాదు నించి వచ్చే ట్రైను ఏ ప్లాటుపారానికి వస్తుందో కనుక్కుని లోపలికి వెళ్ళింది

పెన్ ఫ్రెండ్

ఇంత దాకా ఇట్లా చెయ్యి అని వసంత ఇచ్చిన సలహా ప్రకారం నడుచుకొచ్చింది

ప్లాటు ఫారం మీద ఆ జనసందోహాన్ని చూస్తుంటే డిగ్రీ చదువు తున్నదన్న మాటే గానీ ఒంటరిగా ఎక్కడికీ వెళ్ళి ఎరగదేమో కాళ్ళు తడబడ్డాయి

మెల్లగా వెయిటింగ్ రూమ్ వెతుక్కుని అప్పుడే ఖాళీ అయిన కుర్చీ ఆక్రమించు కున్నది రాధిక

వెయిటింగ్ రూమ్ నాలుగిళ్ళ చావిడిలా కోలాహలంగా వుంది

కొత్తగా పెళ్ళయిన ఓ జంట లగేజీ మాత్రం లోపల పెట్టి గుమ్మం దగ్గరే నిలబడి వచ్చే పోయే వాళ్ళని గూడా గమనించ కుండా కబుర్లాడేసు కుంటున్నారు నవ్వులు రువ్వేసుకుంటూ

గుమ్మానికి పక్కనే పచ్చరంగు తెల్ల చీర కట్టుకున్న ఒకావిడ వాలుకుర్చీలా వున్నదాన్లో పడుకుని నిద్ర పోతున్నది

ఒకమధ్యవయస్కురాలైన మధ్య తరగతి గృహిణి స్టీలు టిఫిన్ కారియర్లో వున్న పులిహోరని చక చక ఆకుల్లో సద్ది చుట్టూరా కూర్చున్న పిల్లలకి అందిస్తూ గబగబ తినెయ్యండి అని హెచ్చరిస్తోంది

అద్దం ముందు నిలబడి ముంగురుల్ని వేలికి చుట్టుకుంటూ పౌడరు సరిచేసుకుంటూ బొట్టు దిద్దుకుంటూ తాపీగా ముస్తాబవుతోందో పడుచు ఆవిడ కొడుకేమో గాబోలు క్రింద తువ్వాలు మీద కాళ్ళూ చేతులూ కొట్టుకుంటూ గుక్క పట్టి ఏడుస్తున్నాడు

అప్పుడే దిగిన ఓ పంజాబీ బిగ్ ఫామిలీలో పెద్ద పిల్లలు కూలీల్నించి సామాన్లు అందుకుని అక్కడక్కడే సర్దేస్తుంటే చిన్న పిల్లలు ఖాళీ కుర్చీలని ఆక్రమించేశారు ఇక ఆ పిల్లల తల్లి గావున్ను మొగుడిని నిలబెట్టి టకటక వాయించేస్తోంది హిందీలో ఆ మానవుడు దులుపుకుని బయటకు పోబోతూంటే ఒక్క ఉరుమురిమి ఒక పండిమ్మనీ నాలుగు వాటర్ బాటిల్స్‌నీ ఇచ్చి మరీ పంపింది

ఇక బాత్ రూమ్‌కో ఇతర అవసరాలు తీర్చుకోటం కోసమో వచ్చి పోయే వాళ్ళకు కొదవలేదు

రాధిక మనసు వీళ్ళందరినీ దాటి రాబోయే స్నేహితురాలి గురించిన ఆలోచనల్లో పడింది

పావు గంట ఎలా గడిచిందో తెలీలేదు సికిందరాబాదు నించి వచ్చే రైలు కొద్ది నిముషములలో ఫలానా ప్లాటుఫారం మీదకు వస్తుందన్న ఎనౌన్స్‌మెంటుతో ఈలోకాని కొచ్చింది రాధిక

తన ప్రియ బాంధవిని కలుసుకోబోయే సుఖ సమయ మాసన్న మయింది గుండెల్లో చిత్రమైన స్పందన ఇన్నాళ్ళు అక్షరాల్లో చూసిన నేస్తాన్ని కొద్ది క్షణాల్లో కలుస్తున్నాననే ఎక్స్‌యిట్ మెంట్

రాధిక లేచి ఇవతలకు వచ్చింది

దూరాన్నుంచి రైలు కూత పెట్టుకుంటూ వస్తోంది ప్లాటు ఫారం మీద హడావిడి తారాస్థాయి నందుకున్నది

బండి వచ్చి ఆగింది రద్దీ తోపులాట

రాధిక తల విదిలించి మెదడుకి పని చెప్పింది

తను బండి మొత్తం ఒక్కొక్క కంపార్టు మెంటూ వెతికే బదులు ఎంట్రెన్సుకు చేర్చే మెట్ల దగ్గర నిలబడితే మంచిదేమో! ఎవరూ తన కళ్ళబడ కుండా పోయే ఆస్కారముండదు

మెట్ల పక్కగా వెళ్ళేవాళ్ళకి కాస్త ఎడంగా నుంచున్న రాధిక ఒంటి నిండా కళ్ళే

ఆమెలో టెన్షన్ పెరిగి ఆ తరవాత తిరిగి తిరిగి యధాస్థితికి వచ్చింది

మెట్ల మీద వెళ్ళే వాళ్ళ సంఖ్య రాను రాను మందగించి ఆగిపోయింది ప్లాటు ఫారం దాదాపు ఖాళీ అయింది

కీర్తి రాలేదు రాధికకి నిలబడ లేనంత నీరసం లంఖణాలు చేసినట్టు చెప్ప లేనంత నిస్సత్తువ ఆవరించినయ్

ప్లీజ్ ఎక్స్క్యూజ్‌మీ మీరు రాదికా ?

గిరుక్కున వెనక్కి తిరిగింది రాధిక

ఆరడుగుల విగ్రహం చేతిలో లిల్లీ బుకే

అయాం కీర్తి

మీరు మీరు బిత్తర పోయింది రాదిక ఆ మాట అర్థం కానట్టు వెర్రిదానిలా చూసింది

మీరు షాక్ అవుతారని తెలుసు ఇబ్బందిగా నవ్వుతూ అన్నాడతను

ముందు అయోమయంగా అనిపించినా తరవాత నెమ్మది నెమ్మదిగా అర్థమయి రాదిక మొహం జేవురించింది

ఎంత మోసం ఎంత దగా ఆమెకు తెలియకుండానే పెదవులు విడి వడి పలికాయా మాటల్ని

అతని మొహం చిన్నబోయింది

రాదిక గిరుక్కున వెనుదిరగ బోయింది

రాదికా మీతో కాస్సేపు మాట్లాడే అవకాశమివ్వండి వెనకనించి అతని మాటలు వినిపించాయి

ఇంకా ఏమిమ టలు ఈ నయవంచకుడితో సభ్యత మరిచి నేను వెళ్ళాలి అన్నది రాదిక ఆమె మొహం చిట్లింపులో నిరసన ప్రస్ఫుటంగా కానవస్తోంది

రాదికా కనీసం నేను దోషిగా మీముందు ఇలా ఎందుకు నిలబడవలసి వచ్చిందో సంజాయిషీ అయినా చెప్పనీయండి దయచేసి ప్రాదేయతగా అని మరి మాట్లాడేందుకు అవకాశ మివ్వకుండా ప్లాటు ఫారం చివర్న వున్న బెంచీకేసి దారితీశాడతను

అయిష్టంగానే ఉన్నా మూర్ఖంగా వెళ్ళిపోలేక పోయింది రాధిక

కూర్చోండి రాదికా బెంచీ మీద తను కూర్చుంటూ అన్నాడు కీర్తి

తటపటాయిస్తూనే ఓ అంచున కూర్చుంది రాధిక

నన్నపార్థం చేసుకున్నారు రాధికా మీరు ఉద్దేశ్య పూర్వకంగా నేను మిమ్మల్ని మోసం చేసిందేమీ లేదు ప్రారంభించాడతను

చివ్వున తలెత్తింది రాదిక

లేదూ లేదూ మరి ఆడపిల్ల పేరుతో జాలికలిగేలా ఉత్తరాలు రాసి స్నేహం పెంచి ఏమంటారు దీన్ని ఉక్రోషంతో మాటలు పెగలటం లేదు ముక్కుపుటాలు అదిరి పోతున్నాయి ఆమెకి

ఆవేశపడకండి రాదికా నాపేరు నిజంగానే కీర్తి ఆ పేరు మీద మిమ్మల్ని నేను మభ్య పెట్టిందేమీ లేదు అదీగాక మొదట్లో నేను మగవాడినన్న సంగతి మీకు తెలుసుననే అనుకున్నాను తెలిసే నాప్రార్థన అలకించి నాతో స్నేహం పొడిగించారనుకున్నాను

ఎలా అనుకున్నారలా? కోపాన్ని దిగమింగుతూ అన్నది రాధిక

మీ ఫ్రెండు విజయ రాధికకి తెలుసు నేను మగవాడినని

నిర్ఘాంత పోయింది రాధిక

నిజమా? విజయకి తెలుసునా? తెలిసీ తనకు చెప్పలేదా? అందుకేనా ఉత్తరం మాట ఎత్తేసరికి అంత గాభరా పడిందావేళ తను ఉత్తరం రాసిన వ్యక్తిని అమ్మాయిగా సంబోధించినప్పుడు కళ్ళెగరేసి అదోలా నవ్విందందుకేనా? రాధిక ఆ రోజు విజయరాధిక మాటల్ని చేతల్ని గుర్తు చేసుకుంటూ అనుకున్నది

కొన్ని ఉత్తరాలు నడిచిం తరవాతగానీ నాకు బోధ పళ్ళేదు మీరు నన్ను ఆడపిల్లగా భావిస్తున్నట్టు చెప్తున్నాడు కీర్తి

మరి అప్పుడయినా తెలుపవచ్చునుగా పైగా ఆడపిల్లను కాను అని చెప్పటం మాట అటుంచి పొరపాటున గూడా ఆడో మగో తెలీని విధంగా వున్నాను చేశాను అనే రాసేవారు కదా ఆ చమత్కారం నేర్పరితనం ఇలాగ ఎప్పుడైనా బయటపడినప్పుడు నిన్నేం మోసం చేశాను ఆడపిల్లనని మాత్రం రాసానా అని దబాయించవచ్చుననే కదా!'

మొహం పైకెత్తి ప్రశ్నించిన ఆమె కళ్ళల్లోకి సూటిగా చూసి తల తిప్పుకున్నాడు కీర్తి

అది అది నా తప్పిద మదే రాధికా అక్కడే నా మనసు నా మాట వినడం మానేసింది అతని స్వరం మంద్రంగా అయింది ఒక మాట చెప్పండి రాధికా

నేను మగవాణ్ణని తెలిసుంటె నాతో ఫ్రెండ్‌షిప్ సాగించేవారేనా మీరు?

ఆ సూటి ప్రశ్నకు తడబడిపోయింది రాధిక మగవాళ్ళతో స్నేహమే అమ్మో

ఉహూ కుండ బద్దలుకొట్టినట్టు చెప్పడానికి మొహమాటంగానే వున్నా నిజాన్ని ఒప్పుకున్నది రాధిక

నాకు తెలుసు రాధికా విజయ రాదికలాటి ఏ ధైర్యస్తురాలో తప్ప మన ఆంధ్ర దేశంలో ఏ మధ్య తరగతి ఆడపిల్లా మగవాడిని పెన్‌ఫ్రెండ్‌గా అయినా సరే అంగీకరించదని

అం దుకేనా మనసు నన్ను హెచ్చరించింది

కళ్ళు విప్పార్చి వింటోంది రాధిక

ఒక స్నేహమయిని నీ చీకటి జీవితాన్ని వెలిగించ వచ్చిన చిరు దీపాన్ని పోగొట్టుకుంటావ్ సుమా అని బెదిరించింది నీకు ఆత్మీయత పంచేవాళ్ళున్నారని కాలరెత్తుకు తిరిగావ్ ఇంకా ఇంకా అభిమానాలు బంధాలు పెంచుకుంటామని కలలు కన్నావ్ అవన్నీ కల్లలవుతాయి నీవు వెనుకటి అనాథ కీర్తిగానే మిగులుతావ్ అని భయపెట్టింది

నేను లొంగిపోయాను రాధికా నా నేరమదే ఈ చిన్న అపరాధాన్ని మన్నించలేరా? అతని గొంతులోని దీనత ఆమెలోని ఆగ్రహాన్ని చల్లబరుస్తోంది మనసు ప్రఫుల్లమవుతోంది

రాధికా అన్నార్తునికి ఆహారం వాసన చూపించనంత కాలం దాని కోసం ఆరాటపడతాడు అలమటించిపోతాడు అంతే అంతకంటే ప్రమాదం లేదు కానీ అన్నాన్ని రుచి చూపించి ఆకు లాక్కుంటే మాత్రం తట్టుకోలేడు రెచ్చిపోతాడు అది దక్కించుకుందుకు ఏం చెయ్యటానికైనా తెగిస్తాడు

ఆ సమయంలో నా పరిస్థితి అదే ఆరంభంలోనే నీవు మన పరిచయాన్ని తుంచి వుంటే ఆ పరిస్థితి మరోలా వుండేది

కానీ అనాథనని తెలిసీ చులకన చెయ్యక నన్ను నన్నుగా ఆదరించి పలకరించి నీ ఔదార్యంతో నన్ను సంపన్నుణ్ణి చేశావు

స్వచ్ఛంగా బ్రతికే నా చెదిరిన గుండెల్లో కొత్త పూపొదరులూదావు ఆప్యాయతకూ ఆత్మీయతకూ వాచిపోయి ఎవరున్నారు నాకు అని వెతుకులాడే ఈ దౌర్భాగ్యుడికి నేనున్నాను నీకు అంటూ అభయమిచ్చి ఓదార్చావు

అపురూప వరంలా లభించిన నిన్ను పోగొట్టుకోగలిగే మనోబలం నాకు లేకపోయింది ఈనా చిన్న బలహీనతని మన్నించలేవా రాధికా

రాధిక మనసు ఆమెకు తెలియకుండానే అతని పట్ల మృదువుగా అయిపోతోంది

కానయితే ఆ భావం వ్యక్తం కానీకుండా ముఖం దించుకు కూర్చున్న ఆమె వాలకం అతన్ని నిస్పృహ పరిచింది

'ఇంత చెప్పుకున్నా మీరు నన్ను అర్థం చేసుకోకపోవటం నా దురదృష్టం పోనీండి రాదికా మిమ్మల్నిక విసిగించను ఇంకో గంటలో నా కు బండి వుంది దాన్లో వెళ్ళిపోతాను మీరిక వెళ్ళి రండి రాధికా నిట్టూర్చి లేచాడు కీర్తి

ఏమని చెప్పాలి అతనికి మిమ్మల్ని క్షమించాను అనా? ఏం తప్పు చేశాడని? కానీ ఏదో ఒకటి చెప్పాలి అతన్నాపాలి తొందర పడుతూ తానూ లేచింది రాధిక

దానితో ఆమె వెళ్ళటానికే నిశ్చయించుకున్నట్టు భావించాడు కీర్తి ఇక్కడితో తమ స్నేహం ఆఖరవుతుంది ఉత్తరాల వారధి కూలిపోతుంది గుండె కోత పడి మొహం మ్లానమయిందతనికి

ఒక్కడుగు ముందుకు వేస వెళ్ళే ముందు ఒక్క మాట వినండి రాధికా మగవాడి నన్న సంగతి మినహా మీనుంచి నేను దాచిందేమీ లేదు మీకు నేను రాసినవి ఉత్తరాలు కావు విప్పిన నా గుండెల్నే మీ ముందు పరిచేను నిష్కల్మషంగా మీ చెలిమిని వాంఛించేను ఈ లోకంలో నాకున్న ఒకే ఒక ఆత్మీయురాలు మీరేననుకున్నాను

ఏ స్వల్ప అంశమైనా ఏ చిన్న ఆలోచనైనా మీతో చెప్పాలనీ మీతో పంచుకోవాలనీ ఆరాటపడేవాణ్ణి రాధికా ఇది నిజంగా నిజం కనీసం ఇదైనా నమ్ముతారా?

అతడు వ్రాసిన ప్రతి ఉత్తరంలోనూ అతని హృదయాన్ని చదువుకొని భావోద్వేగంతో కదలి కన్నీరు పెట్టుకొన్న తాను అది నిజం కాదని ఎలా



పెన్‌ఫ్రెండ్

అనగలదు?

రాధిక కళ్లెత్తి అతన్ని చూసింది

బుకేను బెంచి మీదనే వదలి సూట్‌కేస్ చేతికి తీసుకుంటున్నాడతను

తన ముఖభావం అతన్నెంత బాధించిందో సామ్రాజ్యాన్ని కోల్పోయినట్టు మలినమయిన అతని మొహం చూస్తూనే అర్థమయి ఆర్ద్రమయిందామె అంతరంగం

అవును అదో మగో ఆ సంగతి తరవాత కీర్తి అనే వ్యక్తి నా ఫ్రెండ్ నా ఆరో ప్రాణంగా ప్రేమించిన మనిషి ప్రియాతి ప్రియంగా భావించిన చెలిమి తమది అతడే కాదు ఆ చెలిమిని తానూ ఒదులుకోలేదు

కీర్తీ!

వెను తిరగబోతున్న కీర్తి కళ్లలో వేల మెర్క్యూరీ లైట్ల కాంతి ఆశ ఆనందం

నిజమేనా నేను విన్నది

రాధిక వంగి చిన్నగా నవ్వుతూ బల్ల మీది బుకేను చేతిలోకి తీసుకున్నది

ఊహించనిది తటస్థించటంతో కొంత హర్ట్ అయిన మాట నిజం కానీ మీ నిజాయితీని శంకించటం లేదు కీర్తీ నేను మీ స్నేహాన్ని కాదనటం లేదు కూడా మీరిప్పుడు వెళ్లటానికి వీల్లేదు అన్నది

అనుమానాలు సంకోచాలు తొలగాయి చాలా సేపు వారిద్దరూ ఆ బెంచి మీదే కూర్చుని మాట్లాడుకుంటూండిపోయారు

వచ్చే పోయే రైళ్ళుగానీ కోలాహలమై తిరిగి ప్రశాంతమవుతున్న పరిసరాలుగానీ వారి మాటలకు అవరోధంగానీ ఆటంకంగానీ కలిగించటం లేదు

మీరూ నాబోటి అమ్మాయేగదా అని ఒకస్నేహితురాలి ఇంట్లో బస ఏర్పాటు చేశాను కానీ ఇప్పుడు ఎలాగ మిమ్మల్ని అక్కడకి వెంటబెట్టుకు వెళ్లేది? ఎక్కడ వుంచను మిమ్మల్ని? తెలీటం లేదు నాకు రాధిక దిగులుగా అన్నది

ఓస్ ఇదో సమస్యా? నేను ఏదైనా హోటల్లో వుంటాను ఆ విషయమై వర్రీ కాకు అన్నాడు కీర్తి తేలిగ్గా

స్టేషన్ దాటి ఇవతలికి వచ్చారు

ఆటోలో హోటల్ నారాయణస్వామి దగ్గర దిగారు

కీర్తి రూమ్ బుక్ చేసుకున్నాడు

మరీ నేను వెళ్లి రానా? వాచ్ చూసుకుంటూ అన్నది రాధిక

ఒంటి గంటకి స్టేషన్‌కి వచ్చింది ఇప్పుడు టైము నాలుగు

ఇంకా వుండమని అనలేను రాధికా నీ ఇబ్బంది గ్రహించుకోగలను కానీ రేపు ఉదయాన్నే మాత్రం నీ దర్శనం ఇవ్వాలి నాకు నేనిక్కడ నీ కొరకు తపస్సు చేస్తూంటానన్న సంగతి మరచిపోవద్దు

రాధిక నవ్వి ఎంత మాట అన్నది

అతన్నుంచి శెలవు తీసుకుని రిక్షా ఎక్కి కూర్చున్నాక ఈ లోకంలోకి వచ్చింది రాధిక

నేను నేనేనా? ఎవ్వరైనా గట్టిగా కేక పెడితే అదరుకుని వణికిపోయే నేను తండ్రి లేని బిడ్డవు అణిగి మణిగి వుండాలమ్మా అనే తల్లి మాట మీరకుండా అందరి దగ్గరా గులాములా అణకువగా ఒద్దికగా మసులుకొనే నేను ఒక బాయ్ ఫ్రెండుని కలుసుకుని అతన్ని హోటల్ దాక దిగబెట్టి వస్తోందా? తన సాహసానికి తానే ఆశ్చర్యపోవసాగింది రాధిక

రిక్షా దిగి సావకాశంగా వస్తోన్న రాధికని చూస్తూనే మండి పడిపోయింది వసంత

వచ్చావా? ఈ నాలుగు రోజులూ ఆ ప్లాటు ఫారం మీదే మకాం పెట్టేస్తారేమో ననుకుంటున్నాన్లే అని మొదలు పెట్టి నీకేమన్నా బుద్ధుందా? ఎప్పుడనగా వెళ్లేవ్ ఎప్పుడొస్తున్నావ్ అని చివాట్లు పెట్టి ఇంతకీ ఏదీ నిన్ను మిన్ను మన్నూ కాననీకుండా చేస్తున్న ఆ నెరజాణ? అని నొసలు చిట్లించి రాధిక వెనక గుమ్మంలోకి తొంగి తొంగి చూడసాగింది

రాధిక నవ్వుతూ రాలేదు ఒక వేళ వచ్చుంటే నీ ధాటికి వచ్చింతో వంటే పారిపోయుండేది అన్నది

అసలు సంగతి చెప్పనీకుండా ఏమిటే అమ్మడూ నీ గొడవ అని కూతుర్ని కోప్పడి ఏమ్మా రాధికా ఆ అమ్మాయేది ఇంతకీ అని అడిగింది వసంత తల్లి

తను వాళ్ల అమ్మా నాన్నతో కలిసి ఒరిస్సా వైపు వెడుతోందండి ఇక్కడ ఆగటానికి వీల్లేదన్నది వాళ్లిక్కడ బండి మారాలి అది రావటం లేటయింది అది వచ్చి కదిలిందాకా వుండేసరికి ఇంతాలస్యమయింది వసు రానందుకు అది ఎంతో బాధపడింది మొత్తానికి ఏదో అల్లి బిల్లి కథ అల్లి చెప్పింది రాధిక

ఆ తరవాత ఆవిడ వసంత కాలికి తైలం వేసి పామటం వసంత పెదబొబ్బలు మళ్లీ ఆహారం దగ్గరో యుద్ధం ఒక పావు గంట తరవాత గానీ రాధికకి వసంతతో ఏకాంతం కుదరలేదు

వసూ కీర్తి ఆడపిల్ల కాదు ఎవరూ దగ్గర లేకుండా చూసి మెల్లిగా చెప్పింది రాధిక

వాట్ వాట్ వాట్ ఆడపిల్ల కాదూ మరి కళ్ళు ఎంత వెడల్పు చెయ్యగలదో అంతా చేసి అరిచింది వసంత

ఉష్ నెమ్మది తల్లీ నెమ్మది ఎవరైనా వినగలరు కంగారుగా మందలించి అవును ఆడపిల్ల కాదు మగవాడే అన్నది రాధిక

వసంత తగ్గింది ఆ తరవాత కొద్దిగా అనుమానంగా మొహం పెట్టి రెండేళ్లనించీ ఉత్తరాయణం సాగిస్తున్నావ్ నీకు నిజంగా తెలీదూ ఆ రోసేది మగవాడనీ అంటూ రాధిక కళ్లలోకి ఆరాగా వెతికింది

ప్రామిస్ నిజంగా నాకు తెలీదు కావాలంటే ఆ ఉత్తరాలన్నీ చూపిస్తాను చూడు ఆడో మగో ఏమన్నా అంతు పడుతుందేమో కీర్తి అంటే ఆడపిల్ల పేరులా వుంది అలాగే అనుకున్నాను నేను తనూ ఎప్పుడూ తెలుపలేదు అన్నది బిక్క మొహం వేసి

సర్లె సర్లే నమ్మేన్లే ఏడుపు మొహం పెట్టకు ఇంతకీ చీర జాకెట్టిచ్చి పలకరించుదామని వెడితే సూటూ బూటూ ఎదురయి అదరగొట్టిందన్న మాట బలే బలే గొప్ప ప్రహసనం! అని విరగబడి నవ్వి అప్పుడేం చేశావ్ నువ్వు? నాలుగు జాడించి మళ్లీ రైలెక్కించేశావా? లేకపోతే డియర్ రాధీ అని భుజం మీద చెయ్యెయ్యబోతే హడలిపోయి బావురుమన్నావా? ఏం చేశావ్ చెప్పు చెప్పు వసంత ఉత్సాహంతో ఊదర గొట్టింది

రాధిక టూకీగా జరిగినదంతా చెప్పింది

గుడ్ ధైర్యంగా మరో నిర్ణయం తీసుకున్నావ్ ఇన్నాళ్లకు నేను మెచ్చే పని చేశావ్ నిన్నంత అభిమానించిన మనిషి నిన్ను చూడాలని అంత దూరం నించి పరుగెత్తుకొస్తే నువ్వు ఆడపిల్లవి కావు అని మొహం తప్పించటం ఏం సబబు! మంచి పని చేసావ్ అన్నది వసంత మనస్పూర్తిగా సంతోషిస్తూ

ఏమో నాకు మాత్రం కాళ్ళు గడగడలాడిపోతున్నాయ్

అదిగో ఆ ఎరికితనమే ఒద్దంటాను ఏం ఫరవాలేదు హాయిగా ఈ నాలుగు రోజులూ మన వూర్లో చూడదగ్గ ప్రదేశాలన్నీ చూపిస్తావు అతన్నించి కృతజ్ఞతలందుకుని రైలెక్కించేస్తావు బస్ దీన్లో భయపడాల్సింది ఏవుందని? ఓ సలహా మాత్రం గుర్తుంచుకో తెలిసిన వాళ్ళు ఎదురు పడకుండా చూసుకో తెలివి తప్పి మైకంలో పడకుండా మనసుని కాచుకో చివరి మాటంటూ చిలిపిగా నవ్వింది వసంత

థాంక్స్ చిరు నవ్వుతో లేస్తూ అన్నది రాధిక

* * *

గాంధీ హాల్ మీద ఫౌంటెన్ దగ్గర మెట్ల మీద కూర్చున్నారు కీర్తి రాధికలు

రాధికకి జరిగేదంతా కలగా అనిపిస్తోంది కళ్ల ముందు కదిలేదంతా నిజమేనా అన్న దిగ్భ్రమ

ఉదయం సరిగ్గా కాలేజీ వేళకి ఇంటి నించి ఇవతలికొచ్చింది తల్లితో సాయంత్రం ప్రయివేటు క్లాసుంది ఆలస్యంగా వస్తానని చెప్పింది తల్లి దగ్గర దాపరికం చెయ్యటం ఇదే మొదటిసారి అలవాటు లేక మనసూ మాటా కూడదీసుకోవాలన వచ్చింది

అదృష్టం కోకిలాంబ వూళ్లో లేదు మరదలి తమ్ముడి పెళ్లికి వెళ్లింది వుంటే సవా లక్ష ప్రశ్నలేసి తనని తబ్బిబ్బు చేసి కొంత వరకన్నా నిజాన్ని తననించి రాబట్టి

వుండేది

పాపం తల్లి అమాయకురాలు వచ్చేప్పుడు జాగ్రత్తగా రామ్మా అని మాత్రం అన్నది

తను వెళ్ళేసరికి కీర్తి రెడీగా వున్నాడు తన కోసం ఎదురుచూస్తూ

ముందు సీతానగరం వెళ్ళారు అక్కణ్ణుంచి బేరేజీ మీదుగా తిరిగి వచ్చి మనోరమలో భోజనం చేశారు

సినిమాకి వెడదామా? అన్నాడు కీర్తి

తల వూపింది రాధిక సరేనన్నట్టుగా లీలా మహల్లో మ్యాట్నీ చూశారు

సినిమా విడిచాక ఇక నువ్వు వెళ్ళిపోవాలిగాబోలు రాధీ అని కీర్తి దిగులుగా అంటుంటే ఏడు గంటల దాకా ఫరవాలేదు అంది రాధిక

సరాసరి ఇక్కడికి వచ్చారు

కాలేజీ తప్పితే కూరల మార్కెట్టు మినహా వూరేమిటో ఎరుగని తను ప్రొద్దుటనించీ ఈ తిరుగుడు అందునా ఓ యువకుడి వెంట షికార్లు చేస్తోందంటే ఇప్పటికీ నమ్మ శక్యం కాని ఆశ్చర్యంగా వుంది రాధికకి

మోకాళ్ళ చుట్టూ చేతులు చుట్టి ముడుకులపై చుబుకముంచి ముద్దరాలిలా కూర్చున్న రాధికకేసి ఆప్యాయంగా చూస్తున్నాడు కీర్తి

ఆలోచనలో పడ్డావా రాధీ

ఉదయం బయలుదేరినప్పుడు టాక్సీలో అడిగాడు కీర్తి రాదికా నన్ను నీ మునుపటి కీర్తిగానే బావిస్తున్నావు కదూ? అని

ఎందుకొచ్చినట్టూ సందేహం? తెల్లబోయింది రాదిక

ముందు చెప్పండి చిన్న ఎల్లాడిలా అన్నాడు కీర్తి

అవును రాదిక తల వూగించింది

అయితే నిన్ను నేను ఎప్పటిలా రాధీ అంటాను నువ్వు నన్ను కీర్తి అనే ఎలువు లేకపోతే ఇంకా నన్ను నువ్వు క్షమించనట్టుగానే అనిపిస్తోంది అన్నాడు

నవ్వింది రాధిక ఒప్పుదలగా

అమ్మయ్య బెంగ తీరింది తేలిగ్గా అన్నాడు కీర్తి

అప్పట్నుంచీ ఏక వచనంలోనే సంబోదించుకుంటున్నారు ఇద్దరూ అది వారిద్దరి మధ్య ఏకాస్తో మిగిలిన కొత్తదనాన్ని పక్కకి నెట్టి తిరిగి ఉత్తరాల్లోని కీర్తి రాదికల్ని చేసింది

కానీ కానీ అతడు రాధీ అని ఎలుస్తోంటే ఉత్తరాలలో, ఒక స్నేహితురాలిగా నా రాధీ అని రాసినప్పుడు కలగని సంచలనమేదో కలుగుతోంది రాధికలో

నీవే నాలోకమన్నట్టు తన చుట్టూరానే భ్రమించే అతని చూపులు మృదువుగా స్నేహం చిప్పిల్లుతోన్న అతని మధుర బాషణ ఎద లోయల్లో సుతి మెత్తని మీటలేవో మీటుతున్న అనుభూతి కలిగిస్తున్నాయి స్వతహాగా మితబాషి అయిన తనకు గూడా ఏదో మాట్లాడాలనీ ఏవేవో చెప్పాలనే ఉత్సాహాన్ని రేకెత్తిస్తున్నాయి

తనలో ఏవో నూతన ద్వారాలు తెరుస్తున్న ఆ యువకుని పైన తెలీని మక్కువ కలుగుతోంది రాధికకి

పర ధ్యానం లేదు తమ ధ్యానమే రాధిక మందస్మితం చేసింది

పరమ వీరచక్ర బహుమతి అందుకున్న సంబరం కనబడింది కీర్తి మొహంలో

చటుక్కున రాధిక చేయి అందుకుని నొక్కి వదిలాడు

రాధిక గుండెలు ఝల్లుమన్నాయి

వాతావరణం ప్రశాంతంగా వుంది ఆకాశం తెల్ల మబ్బుల నీలి చీర కట్టుకుని సుందరంగా వుంది

శెలవు దినం కాకపోవటం వల్ల జనం సందడి అంతగా లేదు పల్చ పల్చగా మాత్రమే కనిపిస్తున్నారు అక్కడక్కడా కొన్ని జంటలు ఏకాంతాన్ని దూర దూరాన వెతుక్కుంటున్నారు ఎల్లలతో వున్న కుటుంబాలు చూడాలిసిన వన్నీ అదిగూడ ఒక పనే అన్నట్టు చక చక చూసేసి పద పద అంటూ తిరుగు మొహం పడుతున్నారు

కీర్తి వేరుశెనక్కాయలు కొన్నాడు అవి ఒలుచుకు తింటూ ఇదరూ కబుర్లలో పడ్డారు



పెన్‌ఫ్రెండ్

ఇదీ సిటీనే నేనుంటున్నదీ సిటీనే కానీ అక్కడికీ ఇక్కడికి ఎంత బేదం రాధీ! మిగతా ప్రాంతాల వుండే తొందరా హడావిడీ మన వైపున వుండవు సుమా! తెల్లవారిందంటే అక్కడందరికీ కంగారే ఒక కొసన మకాం! ఒక కొసన నౌకరీ! ఇంకొక కొసన ఎల్లల స్కూళ్ళు దాంతో లేచిన దగ్గర్నించీ అంతా పరుగే ఇల్లు విడిచిన దగ్గర్నించీ బస్సుల కోసం వెయిటింగు ఆఫీసులో చాకిరీ ఆ తరవాత షాపింగో మరో అవసరమయిన పనుల్తోనో పగలంతా ఊపిరి పీల్చుకునే సందయినా లేకుండా వడి వడిగా గడబిడగా గడుపుతారు చీకటితో చూసుకుంటే తిరిగి చీకటి పడింతరవాతే ఇంటి మొహమైనా తన వాళ్ళ మొహమైనా చూడగల్గటం ఆడేమిటి మొగేమిటి ఎల్లలేమిటి అందరికీ ఇదే పరిస్థితి

వారితో పోల్చుకుంటే ఇక్కడి వారి జీవనమెంత నెమ్మదిగా సాగుతోందో ప్రశాంతతలోని హాయీ సుఖమూ వీరిలా వారికెప్పటికీ అనుభవానికి రాదనిపిస్తుంది నాకు

అక్కడనేమిటి ఇక్కడనేమిటి భార్యాభర్త లిద్దరూ ఉద్యోగస్తులయిన ఏ కుటుంబానికైనా ఈ పరుగు పందెం తప్పనిసరి కాకపోతే ఇది అంత పెద్ద సిటీ కాదు కాబట్టి ఉద్యోగానికి దగ్గరగా నివేశనం చూసుకోవడం అంత ప్రాబ్లమ్ కాదు అందువలన కొంత టైము కలిసి వస్తుంది ఉద్యోగం చెయ్యని ఆడవాళ్ళున్నారంటే ఇంటి పనితోపాటు కొన్ని బజారు పనులు కూడా చక్కబెట్టడం మూలాన్న మగవారికి కాస్త విసులుబాటు చిక్కుతుంది అందువలన హడావిడి అంతగా వుండదందరికీ

అదలా వుంచండి తీరిక ఎక్కువుంటే ప్రశాంతంగా వుంటుందనీ ప్రశాంతంలో హాయీ సుఖమూ లభిస్తాయనీ అనుకుంటున్నారా మీరు?

ఊపిరి సలపని పనుల మధ్య కాస్త విరామం విశ్రాంతినిచ్చే మాట నిజమే కానీ ఆ తీరికే ఎక్కువయితే ఆ సమయాన్ని సద్వినియోగం చేసేవారెంత మంది అంటారు?

నాకు తెలిసినంత మటుకూ మితి మీరిన ఖాళీ సమయం మనిషిని పాడు చేస్తుంది సోమరితనం ప్రబలుతుంది చెడ్డ ఆలోచనల్ని రేపుతుంది వృథాగా పనికిమాలిన వ్యాపకాలకు వ్యయపరచటమవుతుంది

పని లేని వాడి బుర్ర సైతానుకు నిలయమన్న సామెత అబద్ధం కాదు ప్రశాంతతలోని సుఖం మాట అలా వుంచండి తీరిక ఎక్కువయితే కలిగే అనర్థాలెన్నో అంతకంటే చేతినిండా పనితో తీరుబాటు లేకపోవటమే మంచిది కదా!

రాదిక మాటలాడుతున్నంత సేపూ ఆమెనే చూస్తున్న కీర్తి ఆమె మాటలాపగానే ఉల్లాసంగా నవ్వాడు



మాట్లాడడం రాదనుకున్నాను బాగానే వాదించగలవు సుమా!

అంత వరకూ ఇన్నేసి మాటలు ఎప్పుడైనా మాట్లాడానా అని తనలో తనే విస్తుపోతున్న రాధిక అతని మాటలకు ఛిడియంగా తల వాల్చుకున్నది"ఆ క్రెడిట్ మీదే అంటూ

చీకట్లు ముసురుకుంటున్నాయి జరీ చీరలు కట్టుకున్న తారలు ఒక్కటొక్కటిగా తళుక్ తళుక్ మంటూ విను వీధిన ఫాషన్ పరేడ్‌లో అందాల భామల్లా దర్శనమిస్తున్నాయి

ఇద్దరూ క్రిందికి దిగసాగారు

ఇందాక నువ్వు చెప్పిన దాన్లో ఎంతో నిజముంది రాధీ! ఆర్పనేజి ఒదిలిన మొదట్లో మూడు నాలుగేళ్ళు ఈ ప్రాంతానే పని చేశాను అన్నేళ్ళూ నా చుట్టు ప్రక్కల వాళ్ళకి నేనో వింత జంతువుని ప్రదర్శన వస్తువుని తడిమి తడిమి తరచి తరచి నా పుట్టుకలోని లోపాన్ని కెలకటంలో ఎంత క్యూరియాసిటీనో వారికీ నాకూ గల అంతరాన్ని చేతనయినంత అవమానకరంగా అసభ్యంగా ఉదాహరణలతో తెలియపరిచి నన్ను చిన్నబుచ్చడంలో ఎంత ఉత్సాహమో

నువ్వు ఏమీ అనుకోనంటే ముఖ్యంగా పనీ పాటా లేని ఇక్కడి ఆడవాళ్ళు ఎత్తి మీదా ఎలక మీదా పెట్టి అసలు వాళ్ళకి తగిలేలా మాటలు విసరటంలో వాళ్ళకి వాళ్ళే సాటి వాళ్ళు నన్ను పెట్టిన హింస ఏమని చెప్పమంటావ్ వారి పైశాచిక ప్రవృత్తికి ఉపకరణాన్నయిన కారణంగా నిద్ర పట్టక వేగించిన రాత్రులెన్నో

బొంబాయికెళ్ళి బ్రతికిపోయాననుకో

రాధిక జాలిగా చూసి అవునది నాకూ అనుభవమే అన్నది

బొంబేలో ప్రత్యేకించి నన్ను ఎవరూ ఏర్పాటుగా చూడలేదింత వరకూ నీ తండ్రీ తాతా అంటూ వంశ వృక్షం వేళ్ళు తవ్వి పరీక్షించాలనుకోలేదు నేను అనాథని అని ఫ్రాంక్‌గా చెబితే అదీ ఓ కులమే అన్నట్టు అలాగా అని సాదాగా అనేస్తారు అది వారి మనస్తత్వమేకొంత కారణం కావచ్చు కానీ పరుగు తప్ప నడవనీయని వారి జీవిత విధానం ఇలాంటివన్నీ పట్టించుకుందుకు వ్యవధాన మియకపోవటమే అసలయిన కారణమనిపిస్తుంది

ఏమయినా ఈ విషయంగా మాత్రం నేనక్కడ సుఖంగా వున్నాను ఆంధ్ర దేశం మీద అభిమానమున్నా ఇక్కడకు వచ్చే సాహసం చేయలేకపోతున్నానందుకే

ఎక్కడ ఆదరణ లభిస్తుందో అదే మన స్వప్రదేశం అనుకోవాలి అన్నది రాధిక సానుభూతిగా

మాటల్లోనే దిగటమయింది

నారాయణస్వామి దగ్గర ఆటో దిగి పోతూ అన్నాడు నాకిప్పుడనిపిస్తోంది రాధీ నేనాడపిల్లనయి వుంటే ఈ రాత్రి ఒంటరిగా ఈ హోటల్లో ఎప్పుడు తెల్లారుతుందా మళ్ళీ నిన్నెప్పుడు చూస్తానా అని ఘడియలు లెక్క పెట్టుకుంటూ నిస్సారంగా గడిపే బాధ లేకుండా నీతో బాటే మీ ఇంటికి వచ్చి వుండే వాణ్ణి గదా అని అతని కంఠ స్వరంలో తొణికిన ఆర్తికి రాధిక మనసు కరిగిపోయింది

ఇలాంటి సమయాల్లోనే తన్ను తాను మరచి ఇతనికి అంత సన్నిహితత్వం పెంచుకోకుమని వారించే బుద్ధిని కూడా లక్ష్యపెట్టట్లేదామె మనసు

పైగా ఆప్యాయతను వాచిపోయి అతడు నువ్వంటే అంత పెంపర్లాడుతున్నాడనా అలుసు చేస్తున్నావ్! హృదయమున్న మనిషివేనా నువ్వని మందలిస్తోంది ఉత్తరాల్లో అయితేనేమి అతను అందించిన మధుర స్నేహం నిర్మలమైన అభిమానం పెంచిన స్నేహ మాధురి అప్పుడే మరచిపోయావా? నమ్మినట్లే చెప్పావ్ అదంతా బూటకమేనా అని నిలేస్తోంది

ఇంకొంత సేపు అతనితో గడపమంటున్న మనసుని బలవంతాన నిగ్రహించి శెలవు తీసుకున్నది రాధిక

ఆ రాత్రంతా ఆమె ఆలోచనల నిండా అతనే అచ్చంగా అతడన్నట్టే ఎప్పుడెప్పుడు తెల్లవారుతుందా ఎప్పుడతన్ని చూస్తానా అన్న కలవరింతే

* * * * *

ఈ రోజు ఎక్కడకు తీసుకు వెడతావ్ కీర్తి అడిగాడు

అమరావతి రాధిక చెప్పింది

హోటల్ రూమ్‌లోనే కాఫీ ఫలహారాలు ముగించి అప్పుడే రోడ్డు మీదికి వచ్చి నిలుచున్నారు

రాధిక ఈ రోజు హోటల్‌కి వచ్చేటప్పటికే పదిన్నర గంటలవుతోంది తను వచ్చేసరికి అతను కాఫీ టిఫిన్లు ముగించి తయారుగా వుంటాడనుకున్నది

కానీ అతడు కాఫీ కూడా తాగకుండా తన కోసం కనిపెట్టుకునున్నాడు

అయ్యయ్యో పదిన్నర అయిపోయిందే ఇప్పటిదాకా కాళీ కడుపుతో వున్నారా? నేను ఇంటి దగ్గర ఏదో ఒకటి తినకుండా బయలుదేరను నా కోసం మీరు తినకుండా వుండటమెందుకు కనీసం నారాక ఇంత ఆలస్యమయినప్పుడయినా తీసుకోకూడదా? నొచ్చుకున్నది రాధిక

నువ్వు వస్తావు కదా కలిసి తినవచ్చునని పది గంటల దాకా ఎదురు చూశాను పది దాటిన దగ్గర్నించీ ఇక రావేమో అన్న ఆందోళనతో అసలు టిఫిన్ చెయ్యలేదన్న మాటే మరచిపోయాను కపటం లేని నవ్వు నవ్వుతూ అంటున్న అతనికేసి అలాగే చూస్తుండిపోయింది రాధిక

అతనేదో నాలుగు రోజులు స్నేహ రీత్యా కలుసుకుని కాలక్షేపం చేద్దామని వచ్చాడు మర్యాద చెడకుండా పబ్బం గడిపి పంపేద్దామనుకుంటుంటే ఇతనేమిటి మాటలతో మనసుకు చేరువ అయిపోతున్నాడు చేష్టలతో మరింత గాఢంగా మనసుకు మనసును పెన వేయిస్తున్నాడు

మూగగా చూస్తున్న ఆమెతో ఇంత ఆలస్యమయిందేం రాధీ అని అడిగాడు కీర్తి మృదువుగా

వసంతను చూసి ఇటు వస్తోంది రాధిక ఆ మాటే చెప్పింది కీర్తితో

వసంత కాలు కొంచెం నయమే కానీ ఈ రోజు కూడా కాలేజీకి వెళ్ళటం లేదు

రేపు వెడతాలే అటెండెన్స్ కోసం వర్రీ అవకు నేనేదో మేనేజ్ చేస్తాలే అన్నది అభయమిచ్చే ధోరణిలో

వసంత మంచిది నేనంటే ప్రాణం విడుస్తుంది దేవుడు దేన్లో లోపం చేసినా మంచి స్నేహితుల్ని మాత్రం ప్రసాదించి అదృష్టవంతురాల్ని చేసేడు అన్నది రాధిక వసంత మాటల్ని గుర్తు చేసుకుంటూ కీర్తిని చూస్తూ

ఇద్దరూ బస్ స్టాండుకి వెళ్ళి అమరావతి వెళ్ళే బస్సులో ఎక్కారు

లేడీస్ సీట్లు ఫుల్ అవటం వల్ల కీర్తి పక్కన కూర్చున్నదేగానీ రాధికకి ఏదో తడబాటుగా వుంది ఆటోలో అంటే అది వేరు కొంచెం ఎడం వుంటుంది ఈ సీట్లు మరీ అనుకున్నట్లు

ఇటువంటి సంకోచాలేమీ లేని కీర్తి ప్రసన్న వదనంతో అవీ ఇవీ చెప్పుకుపోతున్నాడు బొంబాయి దాని పరిసరాలు తన అనుభవాలు ఏవేవో

కీర్తి మాటల్లో ఏదో ఆకర్షణ శక్తి వుంది వాటికి ఊ కొడుతూ మధ్య మధ్య ఒక మాట వేస్తూ మెల్ల మెల్లగా తన బిరుకును కప్పి పుచ్చుకున్నది రాధిక

కాలం ఎలా గడిచిందో తెలీదు బస్సాగితే అప్పుడే వచ్చేసిందా అమరావతి అనిపించింది

ఏడాది క్రితం ఇదే అమరావతి పిన తల్లి వాళ్ళతో కలిసి వచ్చింది. బస్సులో కూర్చోడానికి లేదు నించోడానికి లేదు తొడ తొక్కిడి ఉక్క చెమట దిగేటప్పటికి యుగం గడిచినట్టయింది ఆ సంగతి గుర్తొచ్చింది ఎంత తేడా! ఎందుకని?

ముందుగా ఆలయానికి వెళ్ళి అమరేశ్వరుడికి అభిషేకమూ బాల చాముండేశ్వరికి కుంకుమ పూజా చేయించారు

పూజారి ధర్మపత్నీ సమేతస్య అంటూంటే గతుక్కుమని ఓరగా ఒకరి మొహాలొకరు చూసుకున్నారు కళ్ళూ కళ్ళూ కలిసేసరికి తప్పు చేసినట్టు మొహాలు తిప్పుకున్నారు

ధ్వజ స్తంభం దగ్గర కూర్చుని కొబ్బరి చెక్క కొరుకుతూ అన్నాడు కీర్తి

క్షమించు రాధీ ముందు అయనకి చెప్పకపోడం నాది పొరపాటు

ఊహు అది అయన ఇంకా గొప్ప పొరపాటుగా వూహించే ప్రమాదానికి దారి తీసేది పోనీండి దానికి నేనేమీ ఫీలవలేదు అన్నది రాధిక

ఆ విషయాన్ని తేలికగానే తీసుకున్నదని గ్రహించాక కుదుటపడ్డాడు కీర్తి మ్యూజియం చూసిన తరవాత కృష్ణ ఒడ్డుకి వచ్చి చేరారు

ఎండవేళ అవటం వల్ల తీరం దాదాపు నిర్మానుష్యంగా వుంది చెట్ల కింద చల్లని నీడ నది మీద నించి వచ్చే గాలి ఎండనబడి తమ దరి చేరిన అతిథుల సేద తీర్చుతున్నాయి

చలాకీ యువతిలా తుళ్ళి గింతలు పెడుతో కదిలిపోతోంది కృష్ణమ్మ ఇసుక తిన్నెలు ఇంకా పైన లంకలు ఆ లంకల్లో పశువులు వాట్ని మేపే ఎల్లకాయలు కదుల్తున్న బొమ్మలల్లే కనిపిస్తున్నారు

ఓ చెట్టు వేరు బాగా పైకి వచ్చి కూర్చోటానికి అనువుగా వుంటే ఇద్దరూ దాని మీద కూర్చున్నారు – నదికి అభిముఖంగా

ఎగ్జిబిషన్లో రంగుల రాట్నాన్ని పరవశంగా చూస్తోన్న చిన్నిపాపలా కదిలిపోతున్న కృష్ణమ్మన్ని కళ్ళు విశాల్పు చేసుకుని చూస్తున్న రాధిని తదేకంగా చూడసాగేడు కీర్తి

చామనఛాయ లేత ఆకుపచ్చ రంగు ఆర్గండీ చీర అదే రంగు జాకెట్టు మెడలో సన్నపాటి గొలుసు చెవులకు అంటి పెట్టుకునున్న వెడల్పాటి మారా రింగులు రాధిక చాలా నిరాడంబరంగా వుంటుంది గొప్ప అందగత్తె కూడా కాదు

కానీ మెరగా వుండే ఆ పెద్దకళ్ళు నిర్మలంగా అమాయకంగా చూసే కళ్ళు ఏ బావాన్నీ దాచుకోలేక ఎదుటి వారికి స్పష్టం చేసే ఆ కళ్ళు చూడంగానే సద్భావాన్నీ ఆత్మీయతా బావాన్నీ కలగజేసే ఆ కళ్ళు ఎంత సేపు చూసినా ఇంకా చూడాలనిపించే ఆకర్షణ దాచుకున్న ఆ కళ్ళు అవి అతణ్ణి ఎంతగా



పరవశుణ్ణి చేస్తున్నాయి

ఇదివరకెప్పుడూ నువ్విక్కడకు రాలేదా రాదీ?

చిన్నగా నవ్వుతూ రాశాం కానీ ఇంత అందం అప్పుడెక్కడ దాచుకుందో ఈ అమరావతి? రాతి బొమ్మలూ పారే నీళ్ళు అని మాత్రమే అనిపించింది అన్నది నిర్లిప్తంగా

ఆమె మనసులో ఏడాది క్రితం కోకిలాంబతో అమరావతి యాత్రకు వచ్చిన నాటి సంఘటనలు ఒకటొకటిగా మెదిలాయి

ఏడాది క్రితం కార్తీక మాసంలో అమరావతి ప్రయాణం పెట్టింది కోకిలాంబ మరదలు మీనాక్షికి కబురు వెళ్ళింది ఆవిడ ఎల్లాబెల్లాతో పిల్లలకోడిలా వచ్చి చేరింది

ఇక చెప్పేదేముంది ఎల్లామేకతో ప్రయాణం వంట అక్కడే కృష్ణ ఒడ్డున చేసుకోవాలనుకోడంతో వంట సామానూ గట్రా కావాల్సినంత లగేజీ ఉత్సవాల రోజులవటంతో దూది బస్తాల్లా జనాన్ని కుక్కుకున్న బస్సులు గింజుకుంటూ ఏడుస్తూన్న ఎల్లల్ని ఒకచేతో పాతిక కిలోలు బరువున్న సంచుల్ని ఒకచేతో మోస్తూ నిలబడి ఊపిరాడని ఆ బస్సులో ప్రయాణం

ఓహ్ నరక సదృశ్యం తలుచుకుంటే మళ్ళీ [illegible]స్తున్నట్టే వుంటుంది

ఆ తర్వాత మాత్రం – ముందు కృష్ణలో స్నానమన్నారు మొదటగా ఎల్లల్ని

చి లేపి తరవాత రాదికా మాణిక్యాంబ చేసి ఇవతలికి వచ్చారు

ఎక్కువ లోతుకు పోతామంటున్న ఎల్లల భుజాలు పట్టి ఆపుతూ అసలు ంం చెయ్యనంటున్న చిన్నఎల్లల్ని బలవంతాన ముంచి లేపుతూ రిబిక్కిరయి ఏడుస్తున్న వాళ్ళని సమాదాయిస్తూ - అదో పెద్ద జ్ఞమయింది

ఇక రామశర్మ కోకిలాంబా వాళ్ళు సంకల్పాలూ సరిగంగ స్నానాలూ బాటుగా ముగించుకొచ్చే వరకూ ఒడూ గుంటా చూసుకోకుండా గంతులు ఆ చిచ్చర ఎడుగుల్ని పట్టుకోటం అదో ప్రళయమయిపోయింది

అలా స్నానాల పట్టమయింది వంట ప్రయత్నానికి మాణిక్యాంబని లేసి మిగతా వాళ్ళంతా ఆలయానికి బయలుదేరారు మేము వచ్చాక నువ్వు దువు లేవమ్మా అన్నారు మాణిక్యాంబతో

రాదికని మాత్రం వదల్లేదు - మరి పాపం వారి పూజా కార్యక్రమాలూ గతా చారిత్రక స లాల సందర్శనా నిర్విఘ్నంగా నిరాటంకంగా జరగాలంటే ఈ రాక్షసుల్ని చూసుకోడానికి ఓ మనిషి అవసరం కద!


వాళ్లటు గుడిలో అష్టోత్తరాలూ అభిషేకాలూ చేయిస్తోంటే ఇక్కడ కారాల్లో ఒక ప్రహసనం పూర్తయింది

ప్రాకారాల్లో చిన్న చిన్న గుళ్లేవో వుంటే అవి ఎల్లలకి చూపిస్తూ ళ్ళడిగే యక్ష ప్రశ్నలకి తోచిన సమాధానాలిస్తూ చూపులనేవి ఆకర్షిస్తే నికోసి పరుగులు తీసే ఎల్లల వెంట పరుగు పెట్టి వాళ్ళనో దోవకి తెస్తూ ంచినీళ్ళనీ ఒకటి కనీ ఆకలనీ అదనీ ఇదనీ మారాం చేసే ఎల్లలకి ఆ వసరాలు తీరుస్తూ శతావదానం జాగ్రత్తగా చేస్తూ వుంది రాదిక - అంతలోనే ా కనుగప్పాడో అప్పటి దాకా పక్కనే వున్న పెద్దఎల్లాడు ఓ చిన్న మందిరంలో క్తులు విసిరిన నాణాలు ఏరేసి జేబులోకి తోసేసాట్ట ఎల్లా చూశాడో ఓ అర్చక వ్యమి పరుగెట్టుకొచ్చేసాడు - కళ్ళెర్రజేస్తూ

ఆ ఎల్లడి వీపు మీద నాలుగంటించబోయి రాధిక కాళ్ళావేళ్ళాబడి అయ్యో బూ అంటే ఒక్క దరువు మాత్రం వేసి ఒదిలేశాడు

చేసిన పని తప్పు గదా కిక్కురు మనకుండా వూరుకోవాలా - ఏమీ తెలీని న్నవాడా అంటే మరీ చిన్నవాడు కాదు - పన్నెండేళ్ళవాడు - తన సొమ్మే తరులు దోచేసినట్టుగా ఆలయం మారుమోగేలా ఒకటే ఏడుపు

ఇంకేముంది - ఆ ఆర్తనాదం అప్పుడే పూజలు ముగించుకు వస్తున్న ానాక్షి చెవిన పట్టం అంబా అన్న లేగదూడ అరుపు విన్న గోమాతలా అయ్యో బిడ్డో అంటూ మీనాక్షి పరిగెత్తుకు రావటం ఎం చేశావే నా బిడ్డనీ - ంటూ రాదిక మీద విరుచుకు పడ్డం క్షణాల మీద జరిగింది



ఆ చుట్టుపక్కల ఇందాకటి గొడవ విన్నవాళ్ళూ అర్చక స్వామి జరిగిందేమిటో చెప్ప గా కొంత చల్లారింది గానీ కొడుకుదే తప్పని ఒప్పుకోదే-

ఏ నాడూ వాడికా అలవాటు లేదంటుంది ఎవరు మప్పి పెట్టారో అంటుంది

పోన్లేవే పసిఎల్లడు తెలియకేదో చేసుంటాడు వూరుకోవే మీనూ ఎందుకు రచ్చ చేసుకుంటం అని కోకిలాంబా ఊరుకోవమ్మా అయిందేదో అయిపోయిందిగా అంటూ రామశర్మా ఎంత నచ్చ చెప్పినా వూరుకోదే-

కొడుకా పని చేసుండడు అమాయకుణ్ణి చేసి అందరూ కల్లగట్టి అబద్దాలు చెప్పి తన కొడుకు మీద అబాండం వేస్తున్నారని ఆవిడ ఉక్రోషం ఒకవేళ చేసినా ఎవరి ప్రోత్సాహమో అందుకు కారణమని ఆవిడ దృఢ నమ్మకం

కొడుకుతో పాటు ఏడుపులోకి దిగిపోయి నన్ను నా బిడ్డనీ చూసి ఎవరో కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారంటుంది అసూయ పడుతున్నారంటుంది బిడ్డలంటే పడని వాళ్ల దగ్గర వదలి వెళ్లటం తనదే తప్పంటుంది ఎవరూ నేర్పకపోతే వాడలాంటి పని చేయడంటుంది సూటిగా ఎవరో చెప్పకపోయినా ఆవిడ అక్కసంతా రాధిక మీదే అని తెలుస్తోనే వుంది చివరికి మరదలి తృప్తి కోసరం కోకిలాంబ రాధిక మీద నోరు చేసుకోక తప్పలేదు

"నిన్ను నమ్మి ఎల్లల్ని నీ మీద వదిలినందుకు బాగా శాస్తి చేసేవులే దగ్గరే వున్న దానివి నిన్ను కాననీకుండా వాడెలా చేశాడా పని నువ్వేమీ చెప్పందేనే ఆ పిచ్చి సన్నాసికి అంతాలోచన వచ్చిందంటావా? అంటో మీనాక్షికి మద్దతిస్తున్నట్టుగా మందలిస్తే తప్ప ఆవిడగారు శాంతించలేదు

బాద పడ్డం కూడా మరచిపోయినట్టు రాయిలా వుండిపోయింది రాదిక

ఇలాంటి అవమానాల నెన్నిటినో దిగమింగి మానసికంగా ఎంతో చితికిపోయి చివరికి అభిమానాన్నీ అహాన్నీ ఆత్మ గౌరవాన్నీ చంపుకుని ఇలా శిలలా వుండగలగటం నేర్చుకున్నది ఆమె

కానీ తల్లి విషయంలో మాత్రం ఇంకా ఆరాయి చమరించటం మానుకోలేకపోతోంది

కోపం తన మీదే అయినా ఆగాలి సెగ తల్లికి గూడా సోకక మానదని తెలుసు - పాపం సరియైన ఒనరు లేకపోయినా అల్లాగే తంటాలుపడి ఎండి వంటతో సహా వంట పూర్తి చేసి వచ్చేటప్పటికి హాజరుగా ఆకు వేసి వడ్డిస్తే రుసరుసలాడుతూ వచ్చి అది బాగులేదు - ఇది వుడకలేదు అంటూ ఒంక లెంచుతూ భోంచేశారు - మీనాక్షి మరీ

ఇలా చిన్నబుచ్చుట మొక్కటే చాల్లేదు మీనాక్షికి - భోజనాలవటమేమిటి తిరుగు మొహం పట్టింది - ఇంకిక్కడొక్క క్షణం వుండనంటూ-

అప్పటికింకా మాణిక్యాంబ దేవుడి దర్శనానికే వెళ్ళలేదు నోట్లో గంగ కూడా పోసుకోకుండా వీళ్ళ భోజనాలవగానే వెడదామని కాచుకునున్నది

మరి అప్పటి వరకూ అసలు వెడతానని అంటానికే ఎవ్వరూ సందివ్వలేదయ్యో పాపం ఆవిడకి

ఏమో నా కదంతా తెలీదు నా బిడ మీద నింద మోపిన గడ్డ మీద నిలవబుద్ధి కావటం లేదు మీ రాకపోతే పోనీ నేనూ ఎల్లలూ వెళ్ళిపోతాం అన్నది మీనాక్షి మొండితనంగా

దానిది సున్నితమైన తత్వమర్రా నాకు తెలుసుగా దాని మనసు గాయపడింది ఇంక అది ఆగదు ఇంకోసారి వచ్చినప్పుడు చూస్తుందిలే అక్కయ్యా మనం మాత్రం అన్నీ చూశామా? ఏం చేస్తాము వెళ్ళిపోదాం పదండి మీనూ నొక్కర్తినే ఎలా పంపిస్తాం తేల్చేసింది కోకిలాంబ ఈ మధ్య కోకిలాంబకి మరదలంటే ఎక్కడా ఆగటం లేదు

అప్పుడు చూసింది రాధిక - పాలిపోయిన మొహంతో మౌనంగా సామాన్లు సర్దుతున్న తల్లి కళ్ళలో మెరుపు

ఏ నాడో కాంతిని పోగొట్టుకున్న ఆ కళ్ళది కాదా మెరుపు అప్పుడే వూరిన కన్నీటి కణానిది

అప్పుడు తన్నుకొచ్చింది రాధికకి కడుపులోంచి గుబులుగా దుఃఖం అమ్మా అమ్మా నిన్ను ఈ నరకం నించి బయటకు తీసుకురాలేని నా జన్మ ఎందుకమ్మా అంటూ నిస్సహాయ స్థితిలో ఆక్రోశిస్తోంది హృదయం

ఇప్పటికీ తలుచుకుంటే అంత బాధా కమ్ముకొచ్చేస్తుంది రాధికకి

నీళ్ళు చిప్పిల్లిన కళ్ళను కొంగుతో వత్తుకుంటున్న రాధికను దగ్గరకు తీసి

ఉగాది విందు

ఎన్ని వసంతా లొచ్చి ఎ మొరగపెట్ట్యేయి?
గత వత్సరము గూర్చి నమిత విషాదమును
వరద బీబత్సాల వికటాట్ట హాసాల
కరువు కాటకాల కరాళ నృత్యాల
ధన ధాన్య ప్రాణాలు చండిగా బలిగొనెను!
చివురు మేసే కోయిల కంఠం
చీమ కుట్టి కూతేలేదు నేడు
మామిడి పూతే లేదు!
విరుల హృదయాలలో విషం చేరుకొని
మదు మక్షికాలాయె మంట గలసిన శలబాలు!
సుమాత్తరుల గుబాళింపుల
కలవాటు పద్మ వనం
నిర్గంధ కుసుమాలతో నిండి
గాలి పీల్చుకో లేదు!
హేమంత శిశిరాల మధ్య నలిగి
వాడి కుశించుకు పోయిన
వసంతం జీవితం
హసించడమే మరిచి పోయింది!
ఇన్ని కలిసి వగా చేసినా
ఉగాది వచ్చి నిలుచుంది
ఎగాదిగా చూస్తూ!
గుమ్మంలో నిలుచున్నాక
పొమ్మని ఎలా అంటాం?
రమ్మన మన్నాను లోనికి—
పాత కాలపు కొత్త పెళ్లి కూతురులా
వచ్చి తలవంచుకుని నిలుచుంది
కాళ్ళు కడుక్కో - బోజనం చేద్దువుగాని అన్నాను
అందుకు కాదు— మీ అందరినీ విందుకు పిలవడానికే వచ్చాను అంది
ఏమిటి విశేషం?
ఈ రోజే ప్రభవించాను— నేను ప్రభవను
ఏం శుభాలు తెచ్చావు?
ఈ విందుతో నే మీకు శుభాలు ప్రారంభం— రండి' అంటూనే వెను తిరిగింది
శుభం — అయితే పద—

—మేకా సుదాకరరావు

పెన్ ఫ్రెండ్

అనునయించాలని ఎంతగానో అనిపించింది కీర్తికి కానీ కనిపించని హద్దేదో అడ్డుకున్నట్టయి ఆర్ద్రమైన దృక్కులతో ఆత్మీయతగా చూస్తూండి పోయాడంతే

తనకు తనే సంబాళించుకున్నది రాదిక

నా లక్ష్యం ఒక్కటే కీర్తి ఈ చదువు పూర్తి చేసి నా కాళ్ల మీద నేను నిలవగలగాలి అమ్మనీ కారాగారం నించి విడుదల చేసి అప్పటినించయినా సుఖ పెట్టాలి నాయీ కోరిక నెరవేరే వరకూ నాకు శాంతి వుండదు

ఆమె అంతరంగ మెంత అగ్ని పెట్టిన ఆవంలా కుములుతోందో గ్రహించగలిగిన కీర్తి హృదయం ద్రవీభూతమయింది ఏదో ఆవేశం ఉప్పెనలా పొంగి వచ్చింది

కానీ – ఏం చేయగలడు తన ఈ నెచ్చెలి బాద బాపడానికి?

అవకాశం ఇస్తే ఆ కళ్ల నీళ్ళు తుడిచి నీ విచారం నేను చూడలేను రాదీ అని ఓదార్చాలని వుంది

ఎప్పటి దాకానో వద్దు నీ లక్ష్యసాదనలో నన్నూ పాలు పంచుకోనియ్యి 'అని అడగాలని వుంది

నీ కష్టం నాది నీ సుఖమూ సాది వాటిల్లో నాకూ బాగమివ్వు అనాలని వుంది

నువ్వు సరేనను – నా సర్వస్వం నీకు ఇచ్చేస్తాను అని ప్రాదేయపడాలని వుంది

కానీ తను అనాద కులం గోత్రం లేని అనామకుడు ఆమె సాంప్రదాయంకల ఇంటి ఆడపడుచు ఆమెను అలా అడగగలిగే అర్హత వుందా తనకు

అతనిలో తీవ్రమైన మదన చెలరేగింది

ఎంతో మానసిక సంఘర్షణ అనంతరం మర్నాడు మర కొంత మిష్ట తన మనసు విప్పాడు కీర్తి

అంతకుముందే ఎత్తు ఎక్కవలిసి వస్తే ఆమెకు చెయి సాయమిచ్చాడు అప్పటికింకా ఆ చేయి అతని చేతిలో నే వున్నది

రాదీ

ఊ

రేపు రాత్రి ట్రైనుకే నేను వెళ్ళిపోయేది

రాదిక మాట్లాడలేదు ఒంట్లో ఏదో సన్నగా మెలిపెడుతున్న బాధ

రాధీ

ఊ

వెళ్ళేలో గా నిన్నో కోరిక కోరాలనుకుంటున్నాను

చెప్పండి

రాధీ ఈ చేయి నా చేతిలో ఎప్పటికీ కలిపి వుంచగలవా! మన ఈ అనుబంధాన్ని శాశ్వతం చేయగలవా! సంకోచ పడుతూనే ఆశగా అడిగాడు కీర్తి

తను విన్నదేమిటి? క్షణం అయోమయంగా అతని మొహంలోకి చూసిన రాధిక మరుక్షణాన అర్థమై కలవరపడుతూ దృష్టి మరల్చుకున్నది

అది చూసి కీర్తి మొహం వివర్ణమయింది

నాది అత్యాశ అని తెలుసును రాధీ! ఊరూ పేరూ గానీ, నాది అనీ – నా అనే వారుగానీ లేని అనామకుణ్ణి అన్నీ ఉన్న నిన్ను కోరుకోవటం సాహసమే. కానీ ఆశ చెడ్డది రాధీ

ఊరుకోండి ఎందుకు మిమ్మల్ని మీరలా కించపరుచుకుంటారు వారించింది రాధిక

ఆమె కంఠంలో పలికిన అభిమానానికి కీర్తి కళ్లలో తిరిగి వెలుగూ ధైర్యమూ చోటు చేసుకున్నాయి

నాకు కులగోత్రాలు లేకపోవచ్చు గానీ నన్నబిమానించిన వారికి ప్రాణమియ్యగల విశ్వాసముంది నన్ను తన వాడిగా భావించగల వారికి గుండెలో గుడి కట్టి అర్చించుకోవాలనే ప్రేమైక హృదయముంది

రాదీ ఈ బండరాయి మనసులో పలికిన తొలి రాగానివి నీవు అసలు ప్రేమంటే ఎరుగని ఈ శిలకు ఆప్యాయతాత్మీయతలని చవి చూపించింది నీవు

ఆ రాగం నా జీవితం పొడవునా ఆలపించు ఆ అనురాగాన్ని కలకాలం అనుబవించే అదృష్టాన్ని నాకు మిగుల్చు

రాదీ అర్షేయ పౌరుషేయాలు లేని వాడినే కానీ సహచరికి ఏ లోటూ లేకుండా చూసుకోగల స్థోమతు గలవాడినే నిన్ను నా కంటి పాపలా చూసుకుంటాను

మీ అమ్మగారి విషయంలో కూడా నువ్వు ఎటువంటి సంశయం పెట్టుకో వద్దు రాదీ నన్ను కన్న స్త్రీని నే నెప్పుడూ అమ్మగా తలుచుకోలేదు నా హృదయంలో నా తల్లి కివ్వాలిసిన పవిత్ర స్థానం ఇప్పటికీ ఖాళీగానే వుంది ఆ స్థానంలో అనురాగమూర్తియైన నీ తల్లిని ప్రతిష్ఠించుకుంటాను అమ్మ మన ఇద్దరికీ అమ్మే అనుకుందాము నీ ఆశయం అబిలాషా ఏమిటో నాకు తెలుసు ఇకనుండీ ఆ బాద్యత మన ఇద్దరిదీ కీర్తి ఆగి రాదిక వంక చూశాడు

తల వంచి వింటోంది ఆమె ఆమె మొహంలో తిరస్కృతి గానీ అంగీకృతి గానీ అగుపించటం లేదు

ఈ క్షణమే నీ నిర్ణయాన్ని తెలపక్కరలేదు రాదీ నువ్వు బాగా ఆలోచించుకునే చెప్పు ఇంకొక మాట ఆ నిర్ణయంలో మొహమాటాల గ్గానీ

జాలీ సానుభూతిగ్గానీ తావుండటాన్ని నేను భరించలేను సుమా మనస్ఫూర్తిగా నిన్ను సుఖపెట్టాలని తలచే నా మనసు మీదా నిన్ను నిండారా ప్రేమిస్తున్న నా హృదయం మీదా పూర్తి విశ్వాసముంటేనే నా ప్రపోజల్ గురించి ఆలోచించు చివరిగా తన చేతిలో అంతవరకూ నలుగుతున్న ఆమె చేతిని వత్తి వదులుతూ ఒక్క విషయం నువ్వు కాదని చెప్పాలనుకుంటే అందుకు వెనకాడతావేమో నా అదృష్టం మీద నాకెప్పుడూ నమ్మకం లేదు నా ఊహ భ్రమ కాదనీ పరమ సత్యమనీ మరోసారి రుజువవుతుంది అంతే దానికి నేను తట్టుకోగలను కానీ నీ స్నేహానికి మాత్రం నన్ను దూరం కానీకు రాధీ ఇదే నిన్ను నేను అర్థించేది

* * * * *

ఇంటికి ఎలా చేరుకున్నదో భోజనాలయి పడక ఎలా ఎక్కిందో రాధికకే తెలీదు మనసున తీవ్ర సంచలనం ఎడతెగని ఆలోచనల పరంపర అతని ప్రపోజల్ని అదృష్టంగా స్వీకరించాలా – అరిష్టమని త్రోసిపుచ్చాలా? కుల మతాలకి అధిక ప్రాముఖ్యమిచ్చే ఈ సమాజం అతనితో వివాహాన్ని సమ్మతిస్తుందా – ఊహు – తమని బహిష్కరించి తరిమి కొడుతుంది అది నిజం

హు ! అవి నిలుపుకొన్న తమని ఈ సమాజం ఉద్ధరించిందేముంది?

ఇంత నిశ్శబ్దంలలో దీనంగా మౌనంగా బ్రతుకుతోంటే ఏమాత్రం కనికరించి ముందు కొచ్చి మార్చటానికి ప్రయత్నించింది

కులమూ స్థలమూ అంటే నీ తాహతుకి తగినవివీ అంటూ వచ్చిన సంబంధా లేపాటివో తను చూసింది కదా!

పోనీ ఇంకా ముందేదో తవ్వి తలకెత్తుతుందన్న ఆశ వుందా – ఉహు – తనకేమాత్రమూ లేదు

మరెందుకిక ఈ సమాజానికి భయపడాలి?

కీర్తి! ఎంత మంచి మనసున్నవాడు!

కేవలం లేఖా పరిచయంతో మమకారం పెంచుకుని అంత దూరం నించి వెతుక్కుంటూ వచ్చి అతిసామాన్యురాలైన తన సాంగత్యాన్ని జీవితాంతమూ నిలుపుకోగోరుతున్న అతని దెంత ఉన్నత హృదయం!

అందచందాలూ చదువు సంస్కారాలూ లోటులేని ఆర్థిక స్థితిగతులూ –కన్నెలు కలలుగనే రాకుమారుడు కదా అతడు

ప్రేమ భావం అపురూపం చేయబట్టి అతడు తననంత గాఢంగా కోరుతున్నాడు గానీ నిజమాలోచిస్తే తను అతని కెంత మాత్రమూ తగిన జోడీ కానేకాదు

అతడే అన్నట్టు అనాథ అన్న ఆ ఒక్క లోపం వింతన – మూర్ఖంగా ఆలోచించకపోతే అది ఒక లోపమూ కాదు అదతని దోషమూ కాదు – చెయ్యని తప్పుకు దండన విధిస్తున్నట్టు అతన్ని తిరస్కరిస్తే ఈ జన్మలో అతని లాంటి వరుణ్ణి – అందునా నన్ను నన్నుగా ప్రేమిస్తున్న వ్యక్తిని పొందగలదా?

కానీ – తన నిర్ణయాన్ని తల్లి కూడా హర్షించదేమో ఏమో ఏమిటి ముమ్మాటికీ ఒప్పుకోదు ఆవిడ ఊహలు తనకు తెలుసు!

తన చదువుపూర్తయితే చిన్న ఉద్యోగమేదో దొరక్కపోదనీ ఉద్యోగమంటూ వుంటే తనకు అపురూపమైన వరుడు దొరకటం ఒక సమస్య కాదనీ ఆవిడ విశ్వాసం

ఆ పిమ్మట మా పిల్లపాపల్ని చూసుకుంటూ మా ఇద్దరి నీడనా తనువు నిశ్చింతగా గడిపే కమ్మటి రోజుల కోసం ఈ కష్టాలు తాత్కాలికమైనవేనని మనసుకు ఊరట కలిగించుకుంటూ వేచి వున్నదావిడ

నాలుగు రోజుల క్రితం కీర్తి వచ్చే దాకా తన అభిప్రాయాలూ అవే

కానీ ఇప్పుడు కీర్తి వచ్చాడు మాకు వున్న ఆలోచనల్నన్నీ చిందరవందర చేసేశాడు నా బ్రతుకు నువ్వన్నాడు నా లోకాన్ని తనతో నింపేశాడు.

ఈ సంగతి అమ్మ అర్థం చేసుకోగలదా!

ఆవిడ ఏమంటుందన్న సంగతి అటుంచి కీర్తితో వివాహమంటే జీవితంతో పోరాడి పోరాడి అలిసిపోయి ఇక సీదా సాదాగా గడిపేయాలని ఆశిస్తున్న ఈ వయసులో తిరిగి ఆవిణ్ని అసంతృప్తికీ మనోక్లేశానికీ ఘర్షణకీ గురి చెయ్యటమే అవుతుందేమో!

అయిన వాళ్లతో వెలి నలుగురు నడిచే దారి కాకపోటం మూలాన వేలెత్తి

[illegible]

నాపించుకోవాల్సి రావటం జీవితాన్ని మళ్లీ ఛాలెంజ్‌గా తీసుకోవాల్సి రావటం ఆవిడ కోరుకునే శాంతిని [illegible] సుఖ పెట్టాలనుకునే తనే దూరం చేయటమా?

మనసు రెండిందాలా ఊగిసలాడుతోందేం? అటు నీ బ్రతుకు బరువుని తప్పులా మీది కెత్తుకుని సంతోషంగా మోయగలనంటున్న అతని చేతిని వదిలి పెట్టకు అంటుంది ఇటు కన్నతల్లిని క్షోభ పెడతావా అంటుంది ఏం చెయ్యటం? ఎవరిని సలహా అడగటం!

*   *   *   *   *

నెల తర్వాత –

అప్పటికి మూడు రోజులయింది రామశర్మ దంపతులు మీనాక్షి కొడుకు బాలుని దత్తత తీసుకుని

అది పదకొండు గంటల సమయం ముందు హాల్లో రామశర్మా మీనాక్షి పినిమిటి రంగనాథం పుస్తకాలూ బిల్లులూ ముందేసుకుని ఆ శుభకార్యానికైన జమాఖర్చుల లెక్కలతో క్రిందా మీదా పడుతున్నారు

పడగ్గదిలో కోకిలాంబా మీనాక్షి వచ్చిన కానుకలు ఒకటొకటిగా తీసి వాటి విలువలు బేరీజు వేస్తున్నారు

మాణిక్యాంబ యధాప్రకారం వంట గదిలో పనితో తల మునకలుగా వుంది గుమ్మం ముందు టాక్సీ ఆగిన చప్పుడుకు తల పైకెత్తి చూసి ఉలిక్కి పడ్డాడు రామశర్మ ముందు రాధిక – ఆ వెనుక మరో యువకుడూ దిగుతున్నారు మెడలో దండలతో ఆ వెనుక వసంత

ఆయనాశ్చర్యంలోంచి తేరుకునే లోపల వాళ్ళిద్దరూ మెట్లెక్కి వచ్చి అతని కాళ్లంటుకుని లేచారు

చిన్నాన్నా ఈయన కీర్తి రెండేళ్ళ క్రితం పరిచయమయ్యారు మా మనసులు కలిశాయి మేము మేము

ఇప్పుడే రిజిష్టరాఫీసులో మేరేజ్ చేసుకు వస్తున్నాం రంకుల్ వాళ్ల నాశీర్వదించండి రాధిక మాటల్ని వసంత పూర్తి చేసింది

మొద్దుబారిన మెదడు [illegible]

అప్రయత్నంగానే ఒళ్ళు [illegible] "ఏమిటీ – పెళ్లి చేసుకుందా – మాకెవ్వరికీ తెలీకుండానే [illegible] అంటూనే, 'ఛదినా' అని ఒక్క గావుకేక వేసాడు

ఆ అరుపుకి అదురుకుని ముందు పిల్లలు, ఆ వెనుక కోకిలాంబా, మీనాక్షి, వేస్తున్న తిరగమోత ఆ మట్నునే ఆపి ఆఖరికి మాణిక్యాంబా కంగారుగా పరిగెత్తుకొచ్చారు

చూసి నిశ్చేష్టులయిపోయారు

మాట మాత్రం తెలీనీకుండా అంతా మీ ఇష్ట ప్రకారం జరుపుకొచ్చి ఇప్పుడు మా ఆశీర్వాదాలు మాత్రం ఎందుకమ్మా అంటున్నాడు రామశర్మ కొంత బాధా నిష్ఠూరమూ ధ్వనిస్తూ

అయ్యో – అయ్యో నాలి ముచ్చులా కాలేజీకంటూ వెళ్ళి ఇదా చేసుకొచ్చిన నిర్వాకం నలుగుర్లోనూ ఎలా తల వేత్తుకోటం' కోకిలాంబ ఆక్రోశం

నే నెప్పుడో అనుకున్నాను సుమీ ఈ పిల్ల అసలే వయ్యారి – కాలేజీ అంటూ వీధి షికార్లు మప్పుతున్నారు – ఇలాంటి ముసలమేదో ఇంటి మీదికి తెస్తుందని పిదప కాలం పిదప బుద్ధులూను మీనాక్షి సన్నాయి నొక్కులు

నోరప్పగించి చూస్తున్నాడు రంగనాథం

మీ రాగండి కాస్సేపు రామశర్మ కసిరాడు 'నీ స్వస్థలం ఏది బాబూ – ఎవరి అబ్బాయివి నువ్వు? కీర్తి కేసి చూస్తూ అడిగాడు గంభీరంగా

అప్పటికే కళ తప్పింది కీర్తి మొహం

పుట్టింది ఎక్కడో గానీ పెరిగింది అనాథాశ్రమంలో బాబుగారూ నా తల్లీ తండ్రీ కూడా ఆ భగవంతుడే అతడు తప్ప మరే బంధువర్గమూ లేనివాణ్ని మీ అమ్మాయిని వివాహమాడ్డంతో ఆ లోటు తీరిందని సంతోషిస్తున్నాను మీకు ముందు తెలీపర్చకపోటం మాది పొరపాటే బాబుగారూ! చిన్నవారి తప్పుల్ని పెద్దలు మీరు కాక ఎవరు క్షమిస్తారు? సహృదయంతో మమ్మల్ని దీవించి మీలో చేర్చుకోమని ప్రార్థిస్తున్నాను చేతులెత్తి జోడిస్తూ అన్నాడు కీర్తి వినయంగా

ఏమిటా కులగోత్రాలు కూడా లేనివాణ్ని ముడెట్టుకున్నావా? వంశాన్ని భ్రష్టు పట్టించావు గదే జెష్టా' సిగ్గు విడిచి తగుదునమ్మా అంటూ వాణ్ని వెంటేసుకు మరీ వచ్చావా? కదులు ముందు నా గుమ్మం దిగి మాట్లాడు కోకిలాంబ శివాలెత్తూ రెచ్చిపోయింది

అంత తగని పని ఏం చేశాను పిన్నీ రాధిక సౌమ్యంగానే నచ్చజెప్ప బోయింది

అమ్మో అమ్మో గుండెలు తీసనబంటూ అటు ఏడేడుతరాల ఎత్పద్దేవతల్ని అదోగతి పాల్జేసి ఇటు బ్రతికున్న బంధువుల్ని అవమానం పాల్జేసి నంగనాచిలా ఏం చేశానూ అంటోంది – మేమెరగమమ్మా ఇంత తెంపరి తనాలూ మీనాక్షి చేతులు తిప్పుతోంది

ఈ హడావిడికి చుట్టుపక్కల వాళ్ళు తొంగి చూస్తున్నారు రోడ్డున పోయే నలుగురూ కూడుకుంటున్నారు

చూడు నాయనా' అది మైనారిటీ తీరిన పిల్ల దానికిష్టమై మా ఇష్టా ఇష్టాలతో పని లేకుండా నిన్ను చేసుకున్నది మరిక మా సంబంధబాంధవ్యాలతో మటుకు మీకు నిమిత్తమేమిటి? ఏదో ఇప్పటి వరకూ నియమనిష్ఠలతో పరువు మర్యాద నిలుపుకుని బ్రతుకుతున్న వాళ్లం మమ్మల్ని బజారు కీడ్వడానిగ్గాక పోతే ఎంత సేపీ ప్రదర్శన' దాన్ని తీసుకుని వెంటనే దయచేస్తే సంతోషిస్తాను అన్నాడు రామశర్మ తనూ చేతులు జోడిస్తూ విసుగ్గా

అరికాళ్లమంట నసాళాని కంటింది వసంతకి

పదవే ఇంకా ఏం దేవిరిస్తావు ఏం– వాళ్ల కటాక్షం లేకపోతే బ్రతకలేరా మీరు' అంటూ రాధిక బుజం పట్టుకుని లాగింది

వసంత చేతిని మృదువుగా విడిపించుకుంటూ నేను నిలబడింది వీరి దయా దర్మం కోసం కాదు వసూ– మా అమ్మకోసం అంటూ రాధిక తల్లి వైపు అడుగులు వేస దగ్గరగా వెళ్తూ అమ్మా అన్నది

మాణిక్యాంబ అప్పుడున్న స్థితి వర్ణనకతీతం జరుగుతున్నదేమిటో ఆమె బుద్ధికి తెలుస్తోందో లేదో అందరూ అంటున్న మాటలు చెవుల కెక్కుతున్నాయో లేదో తెలీదు స్థాణువులా నిలబడి తల దిమ్మెక్కిన దానిలా వెర్రిగా చూస్తోంది

అమ్మా! వీళ్ల మూర్ఖపు నియమ నిష్ఠలూ దురాచార వ్యవహారాలూ చెడు సాంప్రదాయాలూ వీళ్ల దగ్గరే వుండనీ నువ్విలా వచ్చెయ్ అమ్మా నాభర్త దగ్గర వీళ్ల దగ్గర లేని పక్కా మనిషిని ప్రేమించ గలిగే అమృత హృదయ మున్నదమ్మా

కుచ్చిత స్వార్థాలకీ కులమతాల వైరౌ ద్యానికీ అతీతమైన బగవంతుడి లక్షణమమ్మా అది ఆయనది దేవుడి కులమమ్మా' ఆదేవుడి మతం జాతి

ఆయన చల్లని నీడలో ఇకనైనా సుఖపడదాం పదమ్మా తల్లి చెయ్యి పట్టుకు గుంజుతూ ఆవేశం ముంచెత్తుతుండగా అన్నది రాధిక

ఆ– ఆ వెళ్ళు వెళ్ళు నాలుగు రోజులు మోజు తీర్చుకుని వాడు దాన్ని వీధిలోకి గెంటితే ఆ తెలీని వూళ్లో ముష్టెత్తుకోటానికి ఒకరి కొకరు తోడుంటారు కోకిలాంబ కెందుకో అంతటికక్ష

నువ్వుండవమ్మా ఇంత ఆంధోళనలో మంచి దారేదో చెడ్డదారేదో ఆవిడకేం తోచుబాటవుతుందీ– ఇలాంటి సమయాల్లోనే ఎవరికైనా ఆప్తుల సలహా కావాలి మరి అంటూ మాణిక్యాంబ వదినా నామాట విను కులం చెడిన పిల్లతో వెళ్లి ఇహమూ పరమూ చెడగొట్టుకోకు ఇవ్వాళ నాకూతురో అంటో వెళ్ళావంటే రేపు ఊపిరాగాక ఆ దిక్కుమాలిన వాడి చేతొ తలకొరివి పెట్టించు కోక తప్పదు కదా ఇక నీకు పుట్టగతులుండవ్ నే చెప్పేది విని ఇక్కడే వుండు నీకేమిటమ్మా నిక్షేపంలా నీ మరిది వున్నాడు నీ తనువు వెళ్లమార దీస్తాడు ఎవిత్రంగా పిండోదకాలు వదిలి ఉత్తమగతులు కల్పిస్తాడు మీనాక్షమ్మ హితవు చెబుతోంది మాణిక్యాంబ మరో చెయ్యి పట్టుకుని

అసలావిడ ఆలోచనలు వేరే

ఇంట్లో ఇద్దరు జీతం బత్తెం లేని నౌకర్లున్నారు కదా అని పెంపక మిచ్చిన కొడుకుతో పాటు ఇంకో ఇద్దరు పిల్లల్ని కూడా ఇక్కడ స్కూల్లో చేర్పింది

పిల్లల వంకతో తానూ ఇక్కడ తరచుగా తిష్టవేసి ముచ్చట్లు తీర్చుకో వచ్చు అమె పథకం ఇప్పుడు వీళ్ళిద్దరూ వెళ్ళిపోతే ఇంట్లో వాళ్ళందరికీ చాకిరీ చె వాళ్ళెవరు? కోకిలాంబ ఎంత పని మంతురాలో తెలీదు! అందుకని ఒంత తప్పించుకున్నా ఇంకొకతెనయినాదక్కించుకోవాలని అవిడ తాపత్రయం

అవిడ వంక మండి పడుతూ చూసింది రాధిక

అవిడ తనువు వెళ్ళమారే మాట తరవాత చూడచ్చు– మీరోజు గడిచే దిక్కు చూసుకోండి ముందర అని పదమ్మా ఇంతవరకూ ఈ పాపిష్టి వాళ్ళకి చేసి సేవ చాలు ఈ వంచకుల మాటలు వినవద్దిక పద అన్నది తల్లిని నడిపించ ప్రయత్నం చేస్తూ

ఇందరిన్ని మాటలంటున్నా, అటూ ఇటూ చేతులు లాగుతున్నా మాణిక్యాంబలో కదలిక లేదు

కోకిలాంబకి ధైర్య మొచ్చింది

అవిడ నీలా నీతీ జాతీ ఒదులుకున్న రకం కాదే నువ్వింక దయచెయ్ అక్కయ్య నీతో రాదు అన్నది

అమ్మా రావానాతో? తల్లి చెయ్యి వూపుతూ బెంబేలెత్తి పోతోంది రాదిక చెప్పమ్మా– చెప్పు అంటోంది

రామశర్మ జోక్యం చేసుకున్నాడు అవిడ అభిప్రాయం తెలీటం లేదా రాధికా ఎవరో అన్నట్టు మబ్బుల్లో నీళ్ళు చూసి కుండలో నీళ్ళు ఒలక పోసుకునే తెలివి తక్కువది కాదు మా వదిన అవిడరాదు మీరు వెళ్ళొచ్చు అన్నాడు కటువుగా

అటు ఏమీ అర్థంకాని మాణిక్యాంబ వాలకం – ఇటు వీళ్ళ పెళుసు మాటలు– వసంతకి ఉక్రోషం ఆగలేదు

రావే ముందు ముందు అవిడే తెలుసుకుంటుందిలే – వీళ్ళు ఎందుకోసం తనని అంత ప్రేమగా వుంచేసుకుంటామని వెంపర్లాడుతున్నారో అంది అసహనంగా

రాదిక నమ్మలేక పోతోంది

అమ్మకయినా సరే ముందు చెప్పక పోటమే మంచిది పెద్ద వాళ్ళ దృక్పథాలు వేరుగా వుంటయ్ వారికోసం మన బావి జీవితాన్ని పాడు చేసుకోడం పిచ్చితనం ముందు చెబితే అవిడ ఛాందసంగా కాదనంటే నువ్వు ఇరుకున పడతావు అంతా అయ్యాక చెబుదాం అవిడే సద్దుకుంటుంది కన్న బిడ్డని నిన్ను ఒదులుకో లేదుకదా! అని వసంత అంటే అవుననుకుంది కానీ ఇలా అవుతుందనుకోలేదు

తల్లి తనని క్షమించలేదా – నిజంగానే తనతో రాదా– తనకంటే ఆ క్షుద్ర నియమాలే ఎక్కువా? ఆ మూగనోమేమిటి? తనతో మాట్లాడ్డానికి కూడా వైముఖ్యమా – తనతో బందమే విడగొట్టుకోడానికి సిద్ధ పడుతోందా?

అమ్మ రాకుండానే తను వెళ్ళి పోవాలా , అమ్మ కష్టాన్ని కడతేర్చాలనీ, సుఖ పెట్టాలనీ తను కన్న కలలు అమ్మా అమ్మా ,' రాదిక కళ్ళు ఏకధాటిగా వర్షిస్తున్నాయి హృదయం హోరుమని ఆక్రోశిస్తోంది

అప్పటి వరకూ అన్నీ వింటూ నిస్సహాయంగా నిలబడిన కీర్తి కదలి మాణిక్యాంబ ముందుకు వచ్చాడు

అమ్మా! తల్లిప్రేమంటే ఏమిటో ఎరగని వాణ్ణి మీ చల్లని లాలనతో తిరిగి పసివాణ్ణయి పో వాలని కలలు గన్నాను నాకా భాగ్యం కలిగించండి రాదికనీ మిమ్మల్నీ నాకళ్ళలో పెట్టుకుని చూసుకుంటాను దోసిలొగ్గాడు

ఉహు! మాణిక్యాంబ పలకలేదు

నిట్టూర్చాడు కీర్తి

జేబులోంచి విజిటింగ్ కార్డు తీశాడు దాన్ని మాణిక్యాంబ పాదాల దగ్గరగా పెట్టి , మీకు కనికరం కలిగినప్పుడు కబురంపించండమ్మా! రెక్కలు కట్టుకుని వాలి తీసుకు వెడతాను అని చెప్పి పదరాధీ అంటూ ఏడుస్తున్న రాదిక బుజంచుట్టూరా చెయ్యి వేసి బయటకు నడిపించాడు కీర్తి

టాక్సీ తలుపు తెరిచి పట్టుకున్నది వసంత కీర్తి రాదికను అనునయిస్తూ లోపల కూర్చోబెట్ట బోతున్నాడు

అప్పుడు వచ్చింది చిత్తరువులా నిలబడిన మాణిక్యాంబలో చలనం

అమ్మలూ


పట్టలేని సంభ్రమంతో తిరిగి చూసింది రాధిక ఆకళ్ళలో వెలుగు ఆవెనక అర్ద్రత

మాణిక్యాంబ స్తబ్దత ఎటు మాయమయిందో రెండంగల్లో మెట్లు దిగింది మరు క్షణంలో తల్లి పరిష్వంగంలో వున్నది రాదిక– ఎన్నాళ్ళమట్టో ఆ సుఖానికి దూరమయి తిరిగి పొందినట్టు పారవశ్యంలో కళ్ళు మూసుకుని

టాక్సీ ఉత్సాహాన్ని మోసుకుని బయలుదేరింది అది కనుమరుగయ్యేదాకా వసంత చెయ్యూపుతూనే వుంది

(అయిపోయింది)

కొత్త శీర్షిక




కబీరు భావాలు

ఆరుద్ర బట్వాడా

లోకు లెంతట వెర్రికుంకలు?
వొంగి రాళ్ళకు మొక్కుచుందురు
ఇంటి తిరగలి కేల మొక్కరు?
వంట కోసము పిండి విసరదా?

తురకలకు మసీదు మాత్రమె
తోచునే మాఖుదా నిలయము
హిందు జనులకు రాముడెన్నడు
మందిరమునే గోచరించునా?



గుడి మసీదులు కానిచోటుల
కొలువుతీరే దైవ మెవ్వరు?
తెలుసుకొంటే గుట్టు మట్టులు
తేట తెల్లము కాకపోవునె?

మనిషి రాయికి మొక్కి చచ్చిన
మంటలందున కాల్చుచుందురు
తలను వంచి నమాజు చేసిన
ధరణి లోపల పూడ్చుచుందురు

వారికైనా వీరికైనా
ఏరికైనా చావు తప్పదు
చావు పుట్టుక లేని దొకటే
జగత్కారణశక్తి బీజము

అందరందున వెలుగు కృష్ణుని
నందనందను డనుచు పిలిచిన
నెంచు డెవ్వని నందనుండో
నాకు తెలుపుదయా?

చేరువనుకొని పొంగిపోతే
దూరమగు నా దైవరాయుడు
దూరమని దురసిల్లు వానికి
చేరువైతా సేవ తీర్చును

ఘటము లోపల నీరమున్నది
కడలి లోపల నీరమున్నది
కడలి కడుపున ఘటము మునిగిన
కడకు నీరము సర్వ మొకటే

మంచు వచ్చును నీటి నుండే
మంచు కరిగిన నీరు వచ్చును
నీరు మంచూ వేరు కావుత
నీవు నేనూ ఒక్కటే

ఏటి లోపల యెన్నడైనా
నీటి బొట్టులు విడిగ నుండునె
ఏరు తానే బొట్టు నేనే
కోరి తనలో లీనమవనా?

–ఆరుద్ర

వ్యక్తిగతం



రిచర్డ్ అటెన్‌బరో నిర్మించిన 'గాంధీ' చిత్రం అంతర్జాతీయంగా ప్రతిష్ఠాత్మకమైన బహుమతులెన్నిటినో గెలుచుకుంది ఆ చిత్రానికి వస్త్రాలంకరణ నిపుణురాలిగా పనిచేసిన శ్రీమతి భాను అతయ్యా ఆస్కార్ బహుమతి పొందారు. గత చరిత్రకు సంబంధించిన ఐదువేలమంది స్త్రీ పురుషులకు అవసరమైన దుస్తుల్ని, చారిత్రక అపభ్రంశాలు లేకుండా రూపకల్పన చేయడమనే అద్భుతాన్ని ఆమె సాధించారు. ఢిల్లీలోని మౌర్య హోటల్ సిబ్బందికి ప్రాచీన భారత సంప్రదాయంతో, బెంగుళూరులోని విండ్సర్ పాలెస్ సిబ్బందికి ఆనాటి బ్రిటిష్ సంప్రదాయంతో ఆమె దుస్తుల్ని రూపొందించారు. ప్రస్తుతం ఎయిర్ ఇండియా సిబ్బందికి కొత్తగా దుస్తులు రూపొందించే గురుతర బాధ్యతని కూడా భాను అతయ్యా నిర్వహిస్తున్నారు... □



డాక్టర్ నట్వర్ గాంధీ. అమెరికా ప్రభుత్వ జనరల్ అక్కౌంటింగ్ ఆఫీస్ అందజేసే మెరిటోరియస్ సర్వీస్ అవార్డు లభించింది. జనరల్ అక్కౌంటింగ్ ఆఫీస్ అనేది అమెరికన్ కాంగ్రెస్ సంస్థ. ఆ కార్యాలయానికి చెందిన సాధారణ ప్రభుత్వ విభాగంలోని పన్నుల విధాన బృందానికి శ్రీ నట్వర్ గాంధీ డైరెక్టర్‌గా ఉన్నారు రానున్న ఐదు సంవత్సరాలలో అమెరికన్ ప్రభుత్వానికి పన్నులద్వారా 7 బిలియన్ డాలర్లు వచ్చే పథకాన్ని ఆయన రూపొందించారు ఆయన సూచనల పట్ల పారిశ్రామికవేత్తలు, అధ్యక్షుడు రీగన్ కూడా వ్యతిరేకత కనబరిచినప్పటికీ కాంగ్రెస్ ఆయన సూచనలను అంగీకరించింది శ్రీ గాంధీ వయసు 46 సంవత్సరాలు గుజరాత్‌లో జన్మించిన శ్రీ గాంధీ బొంబాయిలో న్యాయశాస్త్ర పట్టా పుచ్చుకుని 1965లో అమెరికా చేరారు లూసియానా స్టేట్ విశ్వవిద్యాలయంలో అక్కౌంటింగ్‌లో పి హెచ్ డి చేశారు పిట్స్‌బర్గ్ విశ్వవిద్యాలయంలో, మేరీలాండ్ విశ్వవిద్యాలయంలో ఆయన అక్కౌంటింగ్ బోధించారు జనరల్ అక్కౌంటింగ్ ఆఫీస్‌లో బాధ్యతలకు అదనంగా ఆయన ఈ బోధనా వృత్తి చేపట్టారు ఆయన తమకు ఎక్కువ ఆసక్తికరమైన విషయాలు తత్వశాస్త్రం, సాహిత్యం అని అంటున్నారు □

వారఫలం

3-4-1987 శుక్రవారం మొదలు 9-4-1987 గురువారం వరకు

★ **మేషం** ఉద్యోగ వృత్తియందు ప్రగతి కనిపిస్తుంది శుభ కార్య ప్రస్తావనలుంటాయి చేసే వ్యాపారం పత్రికా సంబంధమయితే లాభదాయకం భారీ వ్యాపారమయితే సర్వానుకూలం స్త్రీలకు కృషిలోపం లేకపోతే వస్తుసంపాదనకు ఉద్యోగమందు ప్రగతికి అనుకూలం

★ **వృషభం** నూతనంగా మీరు ఏదైనా కార్యక్రమం తలపెట్టారా? అలాగైతే జాగ్రత్తపడాలిగా? సర్వరంగాలలో అనుకూల వార్తలు వింటారు మీ వృత్తియందు ప్రగతి కనిపిస్తుంది స్త్రీలకు వస్తు వాహన సంపాదనకు ఆరోగ్యాభివృద్ధికి కృషి చేయాలి అలా చేస్తే అనుకూలమే

★ **మిథునం** అధికాదాయం చెప్పదగిన వారం ఎలాగా? కృషి లోపం చేయకుంటే వ్యాపారం సక్రమంగా జరుపుకుంటే తీసే చిత్ర విషయంలో జాగ్రత్తపడితే, యింకేం కావాలి వారమంతా విజయప్రదమే కొందరకు వాహన ప్రాప్తి కొందరకు సాహిత్యపరంగా పెంపు స్త్రీలకు ఆరోగ్యరీత్యా పెంపు అనుకూల వార్తలు

★ **కర్కాటకం** మేలుకోరిన మిత్రులో, బంధువులో యింటికి రాగలరు ఉద్యోగ, వృత్తులందు మెరుగు చెప్పదగిన అంశం కానివారున్నారు, గ్రహించి మసలుకోండి మతిమరపు అధికం కానటం వస్తువులు పోగొట్టుకోటం జరగవచ్చు జాగ్రత్త స్త్రీలకు శుభవర్తమానం ఆరోగ్యరీత్యా పెంపు

★ **సింహం** వృత్తియందు వికాసం, ఉద్యోగరీత్యా చేసిన ప్రయత్నాలు సానుకూలమవుతాయి కొందరకు ఆరోగ్యమందు పెంపు చెప్పదగిన సమయం అనవసర పోగడ్తతే వృత్తిగల వారిని యింటికి రానీయకండి స్త్రీలకు ఉద్యోగమందు శుభవార్తాశ్రవణం

★ **కన్య** నూతన వృత్తియందు మెరుగు కనిపిస్తుంది దనలోపం కనిపించదు మధ్యవర్తుల వలన ఒకానొక వ్యవహారం సానుకూలం కాగలదు ఆరోగ్యమందు పెంపు చెప్పదగిన సమయం నూతనోద్యోగ ప్రాప్తి, ఉత్సాహం ఆనందదాయక వారంగా పరిగణన స్త్రీలకు రాజకీయంగా, సాహితీ పరంగా మేలే!

★ **తుల** రాజకీయంగా మీకు మేలు కలిగిందా? రావలసిన డబ్బు సమయానికి అందిందా? కృషి ఆనందదాయకంగా ముగిసిందా? ఏదీలేదు ఉపకారం చేస్తామన్నవారు దరిదాపుల్లో కనిపించరు స్త్రీలకు ఉద్యోగ మందు పెంపు స్వల్పాదాయం

★ **వృశ్చికం** వారమంతా జాగ్రత్త పడాలి ప్రయాణాలు అత్యవసరమైతేనేతప్ప సాగించకండి ఒకానొక వ్యవహారం వారమంతా పోరాడినా సానుకూలం కాలేదే అని ఆవేదన పడుతారు ఏం ప్రయోజనం? గ్రహించండి స్త్రీలకు కృషి లోపంలేదు అనుకూల వార్తాశ్రవణం ఉత్తరాల మూలంగా అనేక విషయాలు తెలిసికొంటారు

★ **దనుస్సు** మీరు వ్యాపారం చేస్తారా? అలాగైతే వారమంతా జాగ్రత్తపడాలి మీరు చిత్ర నిర్మాణం చేపడతారా? ఇది సమయంగాదు స్తోత్రపాఠకులు హటాత్తుగా యింటిక రానున్నారు గమనించండి స్త్రీలకు శుభ కార్యాలందు హడావుడి ప్రభుత్వరంగ పరంగా రావలసిన పైకం అందుతుంది గ్రహించండి

★ **మకరం** అనుకొన్న వ్యవహారాలు సానుకూలమయ్యే వారం మిత్రుల వలన ఏదో మేలు చేకూరుట గమనింపదగిన అంశం కొందరకు పోయిన వస్తువులు హటాత్తుగా దొరకటం విశేషం వ్యవహారరీత్యా మేలైన వారం స్త్రీలకు ఆదాయమందు లోప ముండదు సభామర్యాద చేకూరుతుంది కొందరకు పత్రికాగౌరవం

★ **కుంభం** దారి తెన్నూ కానక ఒకానొక విషయంలో బాదపడతారు శుభకార్యం వాయిదా పడుతుంది స్థితియందు మెరుగుకనిపిస్తుంది సభాగౌరవం, పత్రికా గౌరవం చేకూరుతుంది స్త్రీలకు వస్తుసేకరణ, వాహనానుకూలం విద్యా విషయములందు పెంపు గలవారం

★ **మీనం** అన్ని విధాలా అనుకూలం ధనాదాయమున్నది బంధుమిత్రుల వలన మేలుంటుంది క్రితం పోగొట్టుకొన్న వస్తువులు సేకరించుకోగలుగుతారు స్థిరాస్థి వ్యవహారాలు సానుకూలం కాగలవు స్త్రీలకు సుఖశాంతులు ధనవిషయమందు పెంపు కొందరకు నూత్న వాహన ప్రాప్తి

–విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

దొంగకన్నీరు

చీకటి తనంత తాను బాధించక పోయినా తన చాటున అనేక దురంతాలకు అవకాశం ఇస్తుంది అందుకే ఏ వయసులోనైనా చీకటిని ద్వేషిస్తాడు మానవుడు

కాని నాకు చీకటి బగవంతుడు ప్రసాదించిన వరం నిరాటంకంగా నా వృత్తి చేసుకోగల ధైర్యం నాకు చీకటే ప్రసాదిస్తుంది

రైలు ఏ దూర తీరాలు చేరేందుకో ఆ చీకట్లో స్పీడుగా పరిగెడుతోంది కొండలు, బండరాళ్ళు, చెట్లు వేటినీ లెక్క చేయడం లేదు రైలు

నాలాంటి బందరాయికి ఆ రైలు, ఇలాంటి కంపార్టుమెంటులు, ఉయ్యాల్లోని పసిపాపల్లా నిద్రపోతున్న జనం కొత్త కాదు తెల్లారేసరికి వీళ్ళలో కొందరు జేబులు కత్తిరించబడి లబో దిబో మంటారు. మరికొందరు పోయిన సామానులను గమనించి బావురు మంటారు

చకచకా ఆ చీకట్లో. నా పని చేసుకు పోదామనుకుంటే కాస్త నిరాశ ఎదురయ్యింది ఈ మధ్య రైళ్ళలో దొంగతనాల గురించి పేపర్లలో చదివి జనం చాల తెలివి మీరి పోతున్నారన్న మాట.

నా చెయ్యి నా ఎదుటి బెర్తుమీదనున్న వ్యక్తి, తాలూకు చొక్కా జేబు వైపుకు పోతూ అప్రయత్నంగా వణికింది కాని అతని దగ్గర తప్పకుండా ఆరు వందలైనా దొరుకుతాయని తెలుసు– ఎందుకంటే–

నా అందమైన రూపాన్ని చూసి దొంగ అని తెలుసుకోలేక అతమా భ్రమలో పడ్డాడు పైగా ఇరవై గంటలుగా కలసి చేస్తున్న ప్రయాణంలో ఆప్త మిత్రుడయ్యాడు అన్నదమ్ముడిలా తన భోజనం పంచి ఇచ్చాడు అరమరిక లేకుండా కష్టసుఖాలు చెప్పుకున్నాడు

"మనిషి దూరమైన తర్వాతే మమతలు తెలిసేవి అంతవరకు దాచుకున్న మనసులోని ప్రేమ అభిమానాలు ఆ వ్యక్తులు దూరమయ్యాకే తెలుస్తాయి అలనాటి సంఘటనలన్నీ ఒక్కొక్కటీ గుర్తుకొచ్చి ఆ వ్యక్తి విలువను తెలియ జేస్తాయి. అయినా తీవ్రంగా బాదపడ్డం తప్ప ఏం చెయ్యలేం అశ్వత్థామా! నా తమ్ముడు బ్రతికుంటే నీలాగే ఉండేవాడేమో! ఎందుకో నిన్ను చూస్తే చిన్నప్పుడు తప్పిపోయిన నా తమ్ముడు గుర్తుకొస్తున్నాడు పోనీ ఇపుడు మాత్రమేం మనది అందరిలాంటి స్నేహం కాకూడదు కోటి దివ్యవీణల సంగీతం, మంజీరనాదం కావాలి నాకు కాస్త భావుకత ఎక్కువ– ఏమనుకోకు."

మళ్ళీ కాసేపట్లోనే అన్నాడు– "నీకెందుకు అబద్ధం చెప్పాలి. మా తమ్ముడిని మా నాన్న ద్రోహం చేసాడు. కన్నతండ్రి కనుక అయన్ని నేను అప్పట్లో తప్పు పట్టలేక పోయినా నా మనసెందుకో వాడిని చూడాలని పదేపదే కోరుకుంటోంది అశ్వత్థామా! వాడిని వెతకడానికే బయలు దేరిన నేను నిరాశతో తిరిగి వస్తున్నాను. ఏదో సినిమాలో లాగ నువ్వే నా తమ్ముడివి అయితే ఎంత బాగుండును. మా నాన్న చేసిన పాపాన్ని కన్నీటితో కడిగేద్దును'.

నలభయ్యేళ్ళ వ్యక్తి అలా చంటి పిల్లాడిలా కళ్ళ నీళ్ళు పెట్టుకుంటుంటే తనకూ కంటినీరు సుడులు తిరగ బోయి ఆగిపోయింది కాదు– నేనే ఆపేసాను ఛ! ఇలాంటి సెంటిమెంట్లకి లొంగకూడదు అతను నిద్రపోగానే డబ్బు చేజిక్కించుకుని దిగిపోవాలి ప్రస్తుతం చేతిలో డబ్బులులేని నాకు తన గమ్యం చేరేంతలో ఎంతైనా డబ్బు అవసరం

అసలు ఆ ఊళ్ళో ఎంతకాలం ఉండాల్సి వస్తుందో– ముసలాయన చావు– హృదయ విదారకమైన చావు కళ్ళారా చూడాలి

ఆలోచనల్లోపడ నా చెయ్యి అతని జేబుకు బదులు చెంపను తాకింది వెంటనే కరెంటు షాక్ కొట్టినట్లు చెయ్యి లాక్కున్నాను కారణం?–

మంచుకంటి చల్లగా ఉంది అతని చెంప– కొంపదీసి బాల్చీ తన్నేయ లేదుకదా! అప్రయత్నంగా నా చెయ్యి అతని చేతిని తాకింది నా ఆలోచన నిజమే–

అతను చచ్చిపోయాడు.

మైగాడ్! అంటే హార్ట్ ఎటాక్‌తో పోయి వుంటాడు ఇందాక కాస్త నొప్పిగా ఉందని ఏదో మాత్ర వేసుకున్నాడు

ఇప్పుడెలా?

ఛ! ఏమిటి నేను ఆలోచిస్తున్నాను? అతనేమైతే నాకెందుకు? తనకి కావలసింది డబ్బు–

కానీ శవం జేబులో డబ్బు దొంగిలించడం–?

తనలో మానవత్వం పూర్తిగా తుడిచి పెట్టుకు పోయిందా? అవును– మరయితే ఈ కలవరం దేనికి?

"అద్దం లాంటిది నీ మనసు తమ్ముడూ! ఎంత నిర్మలమైనదో అంత సున్నిత మైనది కూడ నీ మనస్సు ఎందుకో ముక్కలయిందన్న సత్యం నీ ముఖమే చెప్తోంది నీ కళ్ళలో ఏదో 'నిర్లిప్తత, పోగొట్టుకున్నానన్న 'ఆవేదన, దేనినో పొందలేక పోయానన్న తపన కనిపిస్తున్నాయి నాకు చెప్పకూడదా!"

ముక్కు మొహం తెలియని ఈ వ్యక్తి మాటలిందుకిలా వెంటాడు తున్నాయి స్నేహమా?–

ఛ!– స్నేహమనేది ఈ ప్రపంచంలో స్వార్థానికి ఒక ముసుగు మాత్రమేనని లోకం నేర్పిన అనుభవాల పాఠాల నెలా మర్చిపోను–

నా మనసును రాతికంటే కఠినం చేసుకున్నాను అలవాటుగానే.

చకచకా నా పని పూర్తయింది. అతని జేబులో చాల డబ్బే వుంది. అతని ఆచూకీ తెలిపే కాగితాలు చింపి రైల్లోంచి విసిరేసాను.

అదృష్టవశాత్తు నేను దిగాలనుకుంటున్నది పక్క స్టేషనే– రైలాగగానే ఒక్క క్షణం ఆలస్యం చెయ్యలేదు

నడుస్తున్నా ఆలోచన అతని దగ్గరకి వెళ్ళి ఆగుతోంది. బలవంతాన– తెలియని ఆ ఊళ్ళో– చీకట్లో నడుస్తూ అతని ఆలోచన తప్పించాలని నా జీవితం వైపు మళ్ళించాను

* * * *

గాలివాటు బ్రతుకు నాది ఎందుకు బ్రతుకుతున్నానో ఎవరికోసమో. తెలియదు బ్రతకాలి అంతే–

తెల్లవారుతుంది– పగలు సాగుతుంది– సంధ్య అలముకుంటుంది చీకటి కబళిస్తుంది– ఆ రోజుకి నా జీవన బృతి దొరుకుతుంది

దూరంగా ఏరు ప్రవహిస్తుంది చెట్లమీద పక్షులు ఎగురుతాయి– మళ్ళీ గూడు చేరుకుంటాయి– నాకో గూడు లేదు పువ్వులు పరిమళిస్తాయి– వాడిపోతాయి– అవే దృశ్యాలు నూతన స్పందన లేదు– బావురుమనే ఒంటరితనం– ప్రగాఢ నిశ్శబ్దం!

జీవితం మీద సమాజం మీద తోటి మనుషుల మీద ఏదో చెప్పలేని కక్ష, వ్యక్తం చెయ్యలేని కసి బహిర్గతం చెయ్యలేని ద్వేషం నాలో ప్రబలి పోయాయి ఆ రోజు– నా దృష్టి మళ్ళీ దినపత్రికలోని ప్రకటన మీదకి మళ్ళింది.

"నాయనా సుధీర్! నువ్వెక్కడున్నావో తెలియక ఈ ప్రకటన ఇస్తున్నాను తమ్ముడి పిల్లల్ని ద్రోహం చేసినందుకు చెట్టంత ఎదిగిన ఇద్దరు కొడుకుల్ని పోగొట్టుకున్నాను అవసాన దశలో నీ ఆస్థి నీకు అప్పగించాలనీ, నిన్ను కళ్ళారా చూసి క్షమాభిక్ష కోరాలనీ తపించి పోతున్నాను పెదనాన్నని క్షమించి ఎక్కడున్నారా

ఇట్లు"

సంతకం చేసేచోట ఆ పేరు చూసి నా కళ్ళు ఎఱ్ఱబడ్డాయి నా పిడికిళ్ళు బిగుసుకున్నాయి– పెద్దనాన్నట–

ఈ ప్రేమ చిన్నప్పుడు తల్లిదండ్రు లిద్దర్నీ ఏక్సిడెంట్‌లో పోగొట్టుకుని అనాథల్లా మిగిలిన పసివాళ్ళపై ఎందుక్కలగలేదు? అనాడే చెల్లాయికి తనకి పెత్తండ్రి నీడ దొరికితే తమ బ్రతుకులింత దుర్భరంగా తయారయ్యేవా?

నా కళ్ళ నుంచి బాధతోనో కోపంతోనో నీళ్ళు కారిపోతున్నాయి.

మందులులేక దిక్కులేని చావు చచ్చిపోయిన



చెల్లాయి జ్ఞాపకంతో - ప్రకటన చూడగానే ఏకాకిగా మిగిలిపోయిన నాలో మొదట కలిగిన సానుభూతి తుడిచి పెట్టుకు పోయింది.

మనుషుల మధ్య ఆత్మీయత, అనురాగం, ప్రేమ ఎక్కువగా పెంచుకోకూడదు ఆ లతలు పెరిగి పెద్దవైన తర్వాత తెంచుకుని బాధపడేకంటే మొక్కగా ఉన్నప్పుడు తుంచేస్తేనే మంచిది

ఈ నగ్నసత్యం చిన్నప్పుడే నాకు పాఠం నేర్పింది.

ప్రతీ తల్లిలాగే నా తల్లికూడ నేను అందరికన్నా అతీతంగా ఏదో గొప్పవాడయి పోవాలని భగవంతుని సన్నిధిని ఉదయ సంధ్యల్లో కోరుకుంది కాని అదృష్టం అడ్డదారులు పట్టి ఆర్థిక సమస్యలు అడ్డు తగిలి [illegible] దొంగగా మారాను

[illegible] కాయకష్టం చేసి అయినా చదువుకోవాలని అనుకుంటే-

పొంగిపొరలే స్వార్థంతో తడిసిన విద్యావృక్షం- పేద పిల్లలకి ప్రభుత్వం ఇచ్చే నిధుల్ని స్వాహా చేసే- అధికార్లు - [illegible] - అసహ్యం కలిగింది

[illegible] లోకువ అని ఆకలితో నీరసపు చూపులు చూసే నా మీద చెయ్యని

దొంగతనాన్ని ఆరోపించింది లోకం- ఆ ముద్ర ఎందుకో స్థిరపడి పోయింది

చెయ్యని నేరానికి లోకం విధించిన శిక్ష నుంచి ఏ భగవంతుడూ కాపాడలేక పోయాడు. విధిచేత, సంఘం చేత, తల్లిదండ్రుల చేత వంచితుడైన అభాగ్యుడిగా మిగిలిపోయాను

ఎన్నో అవమానాల నెదుర్కొని చివరికి మొండివాడిగా రాటు తేలాను.

పచ్చి దొంగనయినా ఈ రోజు సంఘంలో నేనొక గౌరవప్రదమైన వ్యక్తిని అందమైన నా రూపం అంత త్వరగా పట్టివ్వదు.

నేరస్థులను పట్టుకునే పోలీసులు నా మిత్రులు

లేత వయసులో అందరి ప్రవర్తన నాలో ఎలాంటి విషబీజాలు నాటిందో ఒక్కో సమయంలో క్రోధం పట్టలేక ఒంటరిగా ఏడ్చేవాడిని అనాడు నా చుట్టూ నేనొక వలయం గీసుకున్నాను ఆ పరిధిని దాటి నా సమీపాని కెవరూ రాకూడదని నాలో కఠోరమైన పగతో కూడిన నిర్ణయం జ్వలిస్తూండేది

ఈనాడిలా అన్నిటినీ త్రోసి నిబ్బరంగా గర్వంగా తిరగ్గలుగు తున్నానంటే ఆత్మవిశ్వాసమే కారణం అందరికంటె ఉన్నతుడిని అన్న అహాన్ని పెంచుకో బట్టే పెరిగి పెద్దవాడి నయినాను లేదా చిన్నపుడే ఏ మురిక్కాలవ పక్కనో నాశవాన్ని కుక్కలు పీక్కుతినేవి

రోడ్డుమీద కుక్కల అరుపులతో వాస్తవంలోకి వచ్చాను. ఊరకుక్కలు తీవ్రంగా పోట్లాడు కుంటున్నాయి మనుషుల్లాగే వాటికీ పడదో ఏమో ఆ నల్లకుక్క, మచ్చలకుక్క ఎప్పుడూ పోట్లాడు కుంటూనే వుంటాయి బలవంతుల రాజ్యంలా- కాస్త పెద్దదయిన నల్లకుక్క- మచ్చల కుక్కని కరిచి పారిపోయింది. కుయ్యోమంటూ కూలబడి పోయింది మచ్చల కుక్క

గాలికి ప్రకటన ఉన్న దినపత్రిక రెపరెపలాడు తోంది నవ్వొచ్చింది నాకు

మనిషి ఎంత వెర్రివాడో – సత్తువ ఉన్నంత కాలం తనంతవాడు లేడని విర్రవీగుతాడు. కూడా పట్టుకుపోయే వాడిలా లక్షలు సంపాదిస్తాడు అనుభవించే వంశాకురం మిగలకపోతే నరక బాధ-

రాత్రిలో నీరు

అందుకే- సరిగ్గా అందుకే ముసలాయన ప్రకటన ఇచ్చాడు

కొందరికి తమని ప్రేమించే వ్యక్తులుంటే తప్ప బ్రతకలేని మానసిక దౌర్బల్యం ఆ దౌర్బల్యం అతనికి తెలియకుండానే అతన్ని వశపరచు కుంటుంది ఆ బలహీనతను జయించే శక్తి కోల్పోయినపుడే పాతకక్షలు, ఆత్మాభిమానాలు పోయి ఆత్మీయుల కోసం ఆరాటం

మనిషి బ్రతకడానికి కావలసింది సుఖమొక్కటే కాదు సంతోషం కూడ. సుఖాలను డబ్బుతో కొనుక్కోవచ్చు కాని సంతోషం మానసిక మైనది.

ముసలాయన నాకు చేసిన ద్రోహానికి- ఈ రోజు నేను దొంగగా బ్రతకడానికి కారణమైన ఆ వ్యక్తిని మానసికంగా ఇంకా చిత్రవధ చెయ్యాలి.

ఆవేశంగా లెటర్ వ్రాసి ప్రకటనలోని అడ్రసుకు పోస్టు చేసాను.

"నీ ప్రకటన చూసాను నీ డబ్బు నా కక్కర లేదు '– ఇదీ సారాంశం.

అది ఎవరో వ్రాసారనుకోడానికి వీల్లేకుండా తన తమ్ముడి కొడుకునే అని గుర్తించేందుకు వీలుగా కొన్ని సంఘటనలు వ్రాసాను సుధీర్ని- అశ్వత్థామగా ఎలా మారానో మాత్రం వ్రాయలేదు

ఆ మనిషి ఎలా గిలగిల్లాడతాడో చూడాలనే కాంక్ష నాలో ప్రబలి పోయింది

ఎంత డబ్బు హోదావున్నా ఎన్ని పదవులు పేర్లు ఉన్నా మనిషి తహతహలాడేది ప్రేమకోసమే గాలి వెల్తురు మనిషి శారీరకారోగ్యానికి ఎంత అవసరమో 'ప్రేమ" మానసికారోగ్యాని కంత అవసరం ప్రేమ సానుభూతి లేనినాడు మనిషి నాలా దానవుడన్నా అవుతాడు. యంత్రంలాగైనా మారిపోతాడు

ఆ మనుషులు- ఆ వూరు- ఆ యిల్లు నేను గుర్తుపట్ట గలనా? కుతూహలం నా చేతిలో డబ్బులేక పోయినా నన్ను పరిగెత్తించింది అయితే ఆ రైలు ప్రయాణం నన్నొక పెద్ద పరీక్షలో పడవేస్తుందని ఊహించ లేదు.

* * * * * * * * * *

జల్లు పడుతోంది- మళ్ళీ నా ప్రయత్నం లేకుండానే ఆలోచనలు రైల్లో పరిచయమైన వ్యక్తి వైపు మళ్ళాయి

ఈ పాటికి రైలు ప్రక్కస్టేషన్ చేరుకుంటుంది ఎవరో అతడు చచ్చిపోయాడని గుర్తించి రైల్వే పోలీసులకి తెలియ జేస్తారు నా మీద అనుమానమే రాదు ఎవరికీ- తన స్టేషన్ రాగానే దిగిపోయాడను కుంటారు

ఎవరూ అతడెవరైందీ గుర్తించలేక పోతే రైల్వేవాళ్ళే అతని శరీరాన్ని ఏ వేగన్లోనో పడేసి దిక్కులేని శవంలా నా బుఱ్ఱ తిరిగి పోతోంది

"తమ్ముడూ!"– ఎప్పుడో తప్పిపోయిన తమ్ముడి కోసం ఇప్పటికీ వెతుకుతున్న అతని దీనమైన మొహం కళ్ళముందు కదలాడింది

ఛ – తను చలించకూడదు

ఈసారి అంతరాత్మ మనసు పీక నొక్కేసింది

"ఎందుకు చలించకూడదు- నువ్వు మనిషివి కావా? నోరులేని మూగజీవం కుక్కపాటి కూడ చెయ్యవా???" కళ్ళముందు- ఒళ్ళు జలదరించే లాంటి దృశ్యం- ఆ కుక్క ఏ లారీ క్రిందో పడి పచ్చడై పోయివుంటుంది. నేను బయలుదేరిన ముందు రాత్రి-

ఎప్పుడు మచ్చలకుక్కతో పోట్లాడి గెలిచే నల్ల కుక్క ఆ మాంసం ముద్ద చుట్టూ తిరుగుతూ- గుండెలవిసేలా మొరుగుతూ- కాకులు ఆ మాంసం ముద్దని పీక్కుతినకుండా కాపలా కాస్తూ- అతికష్టంమీద భీభత్సంగా ఉన్న ఆ మాంసం ముద్దని పెంటకుప్ప వరకు ఈడ్చుకొచ్చి- చెత్తతో కప్పేసింది- ఒక రోజంతా తిండి తిప్పలు లేకుండా అక్కడే కన్నీళ్ళు కారుస్తూ కూర్చుంది

ఎవరైనా చెప్తే నేను నమ్మేవాడిని కాను- ఆ రోజు తనని ఏమాత్రం కదిలించని ఆ దృశ్యం . అతను కూడ.


బాప్రే- అతనికి అలా కాకూడదు- రక్తం పంచుకు పుట్టకపోయినా అనుభూతులు పంచుకున్న అతడు తన సోదరుడే. శిలలాంటి నా మనసు మైనంలా కరుగుతోంది

నేనీ వూరు ఎందుకొచ్చాను? ఎపుడో చిన్నప్పుడు ధన మదంతో పెత్తండ్రి చేసిన ద్రోహానికి ప్రతీకారం తీర్చుకోడానికా? సగం చచ్చిన అతన్ని నేనేం చంపుతాను? చంపి నేనేం చేసుకోను- అంతే- నాలో ఏదో కదలిక-


వెంటనే పిచ్చివాడిలా స్టేషన్ వైపు పరిగెత్తాను నా జేబులోని వందలు అతని అంతిమ సంస్కారానికి ఉపయోగించకపోతే- నేను నల్లకుక్కకన్నా నికృష్టమైన వాడితో సమానం.

రైల్వేవారితో నేనేం చెప్పానో – పక్క స్టేషన్కి ఎలా చేరానో తెలియదు. నా కళ్ళ ముందు ఎదురుగా అమాయకంగా నిద్రపోతున్నట్టున్న అతని ముఖం- నా మనసు పూర్తిగా కరిగి నీరై కళ్ళ వెంట ప్రవహిస్తోంది- అయితే అది ఈసారి- మానవత్వం-


రెండు అపశృతుల నుంచి ఈసారి వికృతరాగం కాదు పుట్టింది- ఒక మహారాగం బహిర్గత మైంది. □



గెలవండి!
రూ. 20,000/-ల
విలువైన బహుమతులు!



కలువబాల
చందాదారులకు
లక్కీడిప్:



మొదటి బహుమతి
★ ఒక కలర్ టి.వి.

రెండవ బహుమతులు
★★ రెండు బ్లాక్ అండ్ వైట్ టి.వి.లు

మూడవ బహుమతులు
★★★ మూడు "కిచెన్ మెషిన్"లు (మిక్సర్‌లు)

నాలుగవ బహుమతులు
★★★★ నాలుగు "లేడీస్ రిస్ట్ వాచీ"లు

"డ్రా" ఏప్రియల్ 4 శనివారం



గడువులోగా చందాదారులుగా చేరిన వారందరి "నెంబరులు" కలిపి డ్రాతీసి ఆయాబహుమతులందుకున్న వారి పేర్లు ప్రకటిస్తాము.

-కలువబాల

ఆధునిక అధికార స్వరూపం

కొన్ని సంవత్సరాల క్రితం ఢిల్లీనుంచి ముస్సోరీ వెడుతూ బెర్ట్రాండ్ రసెల్ రాసిన పవర్ అనే పుస్తకం చదువుతున్నాను నా ప్రక్కన కూర్చున్న ఒకాయన అది అణుశక్తి గురించా, జల విద్యుత్తు గురించా, ఇంధన శక్తి గురించా అని అడిగాడు నాకప్పుడు ఇరవై రెండు సంవత్సరాలు ఆశ్చర్యం వేసింది రసెల్ ఎలెక్ట్రిసిటీ యింజనీరు కాదని తెలియదా అని ఆయన రూర్కీలో ఎలెక్ట్రికల్ యింజనీరింగు ప్రొఫెసరు అయితే భౌతికమైన విద్యుశ్ఛక్తి శాస్త్రానికి సామాజిక పరమైన అదికార శక్తికీ వున్న సంబంధం నేతి బీర - నెయ్యి వంటిది మాత్రం కాదని తెలుసుకోవడానికి చాలా సంవత్సరాలు పట్టవచ్చు అనేది అప్రస్తుతం చాలాకాలం తరువాత గాల్‌బ్రెయిత్ రాసిన 'అదికారం' మీది పుస్తకం చదివాను కొన్ని భాగాలు అయితే రసెల్‌కన్నా ముందో తర్వాతనో ప్రచురితమయిన మరొక పుస్తకం "అధికార స్వరూప విశ్లేషణ" మీద ఢిల్లీలో ఒక లైబ్రరీలో చూసాను గాల్‌బ్రెయిత్ కన్న విపులంగా, సమగ్రంగా వ్రాయబడినది బహుశా ఆయన చూచి ఉండక పోవచ్చు

చాణుక్యుడు, మెకీవిల్లీ, ప్లేటోలుగానీ, హెగెల్, రూసోలుగానీ, ఆదమ్‌స్మిత్, మిల్, మార్షల్ వంటి వారు గానీ రచించిన గ్రంథాలు ప్రభుత్వ నిర్వహణ, సార్వభౌమత్వం- ప్రజలు, ఆర్థిక వ్యవస్థలో శక్తి అదికారం వంటి అంశాలు వివిధ సామాజిక శాస్త్రాలుగా రూపొందాయి అయితే సామాజిక పరమైన ప్రతి కార్యకలాపానికీ ఒక వ్యవస్థ, అధికార స్వరూపం ఉంటాయి రాజకీయం, మతం, ఆర్థిక వ్యవస్థ, ప్రాంతం మొదలైన ఏర్పాట్లన్నిటికీ అధికార స్వరూపం వేరుగా ఉంటుంది అధికారం యొక్క ఆవిర్భావం, ఆవిష్కారం, నిర్వహణ, ప్రబావం పలు కార్యకలాపాలలో పలు విధాలుగా ఉంటాయి రసెల్, గాల్‌బ్రెయిత్ తదితరులు వీటిని వివరించారు తమ రచనల్లో

సాధారణంగా ప్రభుత్వాధికారం చట్టబద్ధమూ, సైనిక శక్తియుతమూ అయి వుంటుంది ప్రజల నడవడి మీద ప్రాభవం నెరపుతుంది నిర్ణయాత్మకంగా మతాధికారం, ప్రజల విశ్వాసాలు, సంస్కృతి జీవన విధానాల మీద కొంతవరకు ఐచ్ఛికమైన ప్రభావం చూపుతుంది మేధోబద్ధమైన అధికారం ప్రజల ఆలోచనల మీద నడవడి మీద శక్తి చూపుతుంది. ఆస్తి వనరుల పరమైన అధికారం ప్రజల వస్తు సంపదలు, వినియోగం ఆయా విభజనల వంటి అంశాల మీద పని చేస్తుంటుంది ఈ విధంగా పలురంగాలకు చెందిన అధికార స్వరూప నిరూపణలో ఒక పరిణామం గోచరిస్తుంది వ్యవస్థలలో స్వతహాగా మార్పులు వచ్చి అధికార స్వరూపం తదనుగుణంగా మారడం ఒక రీతి, అధికార స్వరూపంలోనే వచ్చిన మార్పుల కనుగుణంగా వ్యవస్థ రూపుదిద్దుకోవడం మరొక రీతి

అధికారతత్వం ఏమిటి? ప్రాణం వైయక్తికమైన పదార్థంలో నిక్షిప్తమై వుంటుంది ప్రాణంగల జీవపదార్థాల లక్షణం ఒకటికాదు అయితే స్థూలమైన స్వరూప స్వభావాలను బట్టి "జీవరాశులు", వర్గాలు సమాజాలుగా విభజింప బడ్డాయి సామాజిక నిబంధనలు, ఉల్లంఘనకు ప్రతిక్రియలు, వాటిని అమలు జరిపేందుకు యంత్రాంగం రూపొందాయి ఇవన్నీ వైయక్తికమైన యిచ్ఛాశక్తికి ప్రతిబంధకాలుగా స్వేచ్ఛకు ఆటంకాలుగా భావించడం అసమంజసం అయితే వ్యక్తుల యిచ్ఛాశక్తి వ్యక్తం కాకుండా ఉపయుక్తం కాకుండా తయారయేందుకు పూనుకునే యంత్రాంగంగానీ దాని అధికారాలుగానీ ఆధునిక వ్యవస్థకు అంగీకృతం కాదు ప్రాచీన సమాజాల్లో పాలకుల నిరంకుశత్వానికి లోబడి వ్యవహరించిన సమాజాలు అధికారాన్ని అంగీకరించినవని అంటే కొన్ని ప్రాథమిక ప్రశ్నలు మొలకెత్తుతాయి, వాటికి సమాధానాలు అన్వేషించాలి అదేవిధంగా నేటి సమాజాల్లో సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజల అంగీకృతి అనేసాధనం స్వీకరించి నడుపుతున్న ప్రభుత్వ వ్యవస్థలు ప్రజల యిచ్ఛాశక్తిని ఏవిదంగా మన్నిస్తున్నాయి అనే ప్రశ్న కూడా సందర్భోచితమే అవుతుంది

ఇచ్ఛాశక్తి అంటే ఏమిటి? ప్రాకృతిమైన యిచ్ఛాశక్తి స్వైరంగా వ్యవహరించేందుకు అవకాశం ఏనాడూలేదు. ప్రాకృతికమైనది కేవలం శారీరకమైన ఆకలి దప్పుల బాధలను తీర్చుకోడానికి మాత్రమే ఉపయుక్తం అయ్యేది అటువంటి అనేక యిచ్ఛాశక్తులు ఒకే సమయంలో, అనేక లక్ష్యాలతో పని జేస్తుంటే వుధ్భవించే సంఘర్షణను నివారించడానికి జరిగే ఏర్పాట్లలో సమాజవ్యవస్థ రూపొందింది ఇచ్ఛకు కొంత లక్ష్యశుద్ధి, కొంత నిగ్రహం, నియమం, బంధన, ప్రతిష్టంభన ఏర్పడ్డాయి అధికారం అనేది ప్రాకృతికం, శారీరకం అయిన వైయక్తిక యిచ్ఛాశక్తికి మెరుగుదిద్ది లక్ష్యశుద్ధి నిగ్రహం తదితరమైనవి ఏర్పడేందుకు వుపయోగించే సాధనం. అంగీకృతిమీద జనించిన శక్తి అయితే "బలప్రయోగం" మీదనే కొనసాగవలసిన అవసరం వుండదు. శారీరకమైన, సాధన సంపత్తిపరమైన అధికారం అయితే పరిమితం తాత్కాలికమూ అవుతుంది దశాబ్దాల తరబడి సైనిక నియంతృత్వాలు కొనసాగిన సమాజాలు వున్నాయి గ్రీకు నగర రాజ్యాల శాసన సభల పద్ధతులను సుసంస్కృతం చేసి అధికారం నిర్వహించే అవకాశం, అధికారానికి లోబడివుండే ప్రతివ్యక్తికీ లభించేటట్లు నడుపుకుంటున్న సమాజాలూ వున్నాయి

అధికారం యిచ్ఛాశక్తియొక్క ప్రకటన, ప్రాభవమూ అయితే ఏతత్ శక్తిని సాధనంగా వుపయోగించుకునే వ్యక్తులలో కూడా శారీరకమైన వైయక్తిక విలక్షణత ఏర్పడుతుంది అయితే సహజమూ స్వభావసిద్ధమూ అయిన యిచ్ఛాశక్తితో లభించే అధికారం సమాజాన్ని వికృత పరిణామానికి గురిచెయ్యవలసిన అవసరం లేకుండానే, ఒకలక్ష్యం మాత్రంగాక, లక్ష్యసాధనకుపకరించే సాధనంగా పనికి వస్తుంది స్వాభావికం అంటే కేవలం శారీరకమైన ప్రభావం, మానసికమైన ప్రాబవం అయితే పలురకాల అధికారాలు, యింతకుపూర్వం మనం పేర్కొన్నట్లు, ఏ విధంగా జనించడానికి అవకాశం వుంటుంది? వ్యక్తిగతంగా అధికారం నిర్వహించేశక్తి, అవకాశమూ కొన్ని ఆబ్జెక్టివ్ పరిస్థితులవలన లభిస్తాయి సామ్రాజ్యాల స్థాపన, విప్లవాలు, తిరుగుబాట్లు, మతచింతన, ప్రవక్తలు, నిర్మాణాలు, నూతన వస్తు నిర్మాణ కౌశలం యివన్నీ చరిత్రలో అధికారానికి పునాదులుగానూ, అధికారం యొక్క ఫలితాలుగానూ గోచరిస్తాయి', అవి పదిమందికీ చెందేవి వుపకరించేవి అయినంతకాలం వాటి ప్రాభవం వుంటుంది తరువాత మరొక శక్తి ఆవిర్భవిస్తుంది అధికారం నెరపే నాయకత్వం యితరుల యిచ్ఛాశక్తి యొక్క సహకారంతోగానీ, కుంచింప జెయ్యడంతోగానీ జనించి, కొనసాగేటప్పుడు ఒక వ్యవస్థ యొక్క ఏర్పాటు అవసరం చెల్లాచెదురుగా విస్తరించిన సమాజాలలో మతప్రవక్తలు, దండయాత్రల నాయకులు, సార్థవాహులు తమ యాత్రలతో, కార్యక్రమాలతో అధికారం నెలకొల్పి ప్రజలను మరికొంత ఏకీకృతం చెయ్యగలిగారు ప్రభుత్వ వ్యవస్థ, రాజ్యాంగ పద్ధతులు రూపొంది యిదంతా వ్యక్తి నిరపేక్షంగా, సమాజ పరమైన శాశ్వత ప్రాతిపదికగా మారింది వ్యవహార నిర్వహణ, ప్రజల భాగస్వామ్యం పెరిగినకొలదీ అధికారం తాత్కాలికమూ, బాధ్యతాయుతమూ అవుతుంది పలురకాల అధికారం, అనేక రూపాలలో వ్యక్తమవుతుంది రాజకీయం, సామాజికం, ఆర్థికం, మతం, లలితకళలు, సమాచారం, వ్యాఖ్యానాలు - యింకా అనేకం

మానవ సమాజంలో ప్రతి కార్యక్రమానికి నాయకత్వం అధికారం ఏర్పడినప్పటికీ, ప్రజల నడవడికను పరస్పర, సాముదాయిక వ్యవహార నిర్వహణకుగల అధికారం ఆదినుంచి మౌలికంగా, ప్రముఖంగా కొనసాగుతున్నది. ప్రభుత్వాధికారం అనవచ్చు దీనినే ప్రభుత్వ పరంగాని రాజకీయాధికారం కూడా వుంటుందని మనకు తెలుసు, రాజకీయ పక్షాలు, ప్రతిపక్షాల ప్రభావం వంటివి మతపరమైన అధికారం ప్రాథమిక సమాజాల్లోనూ, కలతలపాలై అస్థిరత్వంతో ఉడుకు

లెత్తుతున్న సమాజాల్లోనూ ప్రబావం చూపెట్టినట్లు తెలుస్తుంది కడగండ్లపాలై అశాంతి మయమైన సమాజాల్లో మౌలికమైన మార్పులు, రాజకీయ సిద్ధాంతపరమైన తీవ్రబావావేశయుతమైన విప్లవాల ద్వారా సిద్ధించాయి బహుముఖమూ, వర్గీకృతము, క్లిష్టమూ, అయిన నేటి సమాజాలలో విద్య, విజ్ఞానం, పత్రికలు, రేడియో, వైద్యం, సాహిత్యం, తదితర రంగాలలో అధికారం పొందడం తీవ్రమైన కృషి, ప్రభావంవల్లనే సాధ్యం అయితే, ఒకవైపు విభాజితము పాక్షికమూ అవుతున్నప్పటికీ, సమాజం మరొకవైపు కేంద్రీకృతం అయిన నిబందన లేర్పరచుకుంటున్నది మొదటిదాని పలితం సమాజంలో అదికార స్వరూప ఆవిర్భావాల వైవిధ్యము, రెండవ దోరణి ఫలితం విస్తృతమూ, ప్రగాఢమూ అయిన అధికారం ప్రభుత్వంలోనూ ఆర్థిక సంస్థలలోనూ కేద్రీకరింపబడటం అదికార స్వరూప ఆవిర్భావాల వైవిధ్యమూ కేంద్రీకృత వ్యవస్థమీద కట్టుబాట్లకోసం ఉపకరించగలదు కానీ ఆధునిక సమాజం యొక్క సందిగ్ధ పరిస్థితి సరిగా అవగాహన చేసుకుంటే నిజం అందుకు యితరంగా గోచరిస్తుంది వైయక్తికమైన అస్తిత్వం కుటుంబపరంగా, స్థానీయంగా, వర్గపరంగా, సమాజం దృష్ట్యా సాముదాయిక మవుతుంటుంది అనేది అందరకూ తెలుసు అంటే వైయక్తికమైన శక్తియుక్తులు, వాని వినియోగం, ప్రతిఫలం సాముదాయికమైన వ్యవస్థల ద్వారా నిర్ణయింపబడుతుంటాయి ఇక్కడ ఒక చిన్న క్లిష్టత్వం వున్నది ఒకొక్క కార్యకలాపానికి ఒక ప్రత్యేక వ్యవస్థ నేర్పాటుచేసి అందులో వ్యక్తులు తమ తమ విశిష్టత ననుసరించి వ్యవహరించడం, ఏతత్ వ్యవహరణకు తగిన నియమావళిని ఆచార కార్యక్రమాన్ని రూపొందించుకొవడం ఒక ఎత్తు రెండవది, ప్రతిరంగలోనూ సమాజం మొత్తంలో వ్యక్తులను గురించి సమాచారం సేకరించి వారి స్థితిగతులను నిర్ణయించేందుకు తగిన అధికారం సాధన సంపత్తిని సమకూర్చుకుని కేంద్రీకృతమైన వ్యవస్థాధికారాన్ని స్థాపించడం మొదటిది ప్రజాస్వామ్యపరమైన కాంపిటీటివ్ యీక్విలిబ్రియమ్ రెండవది నిరంకుశాత్మకమైన పాసిజమ్


సహజ సిద్ధమైన శక్తి యుక్తులు రాణించేందుకు, వస్తువుల వుత్పాదనవ్యయం ఉపభోగఫలాలను సమానం చేసేందుకు తోడ్పడే సమాజం అత్యుత్తమమైనదిగా, చిన్నప్పటినుంచి చదువు కుంటున్న పొలిటికల్ సైన్సు, ఎకనమిక్సు సిద్ధాంతాలు వల్లిస్తున్నాయి భౌతిక శాస్త్ర దృష్ట్యా యిది అత్యంత వాంఛ నీయమైనది పదార్థం అనేది ప్రకృతిలో పలురూపాలలో లభ్యమవుతుంటుంది. దానిని ఉపభోగయుక్తమైన వస్తువులలోకి మార్చి విక్రయించేటప్పుడు యితరుల శ్రమఫలం, అస్తిమీది అయం, విక్రయంమీది అర్జన వంటి ప్రతిఫలం పొందుతాం. అయితే విక్రయించే పదార్థం విలువ, దాని ప్రతిపలం సరిగా వుండకపోతే విపణి యీక్విలిబ్రియమ్ స్థితిలో లేదని చెప్ప వలసి వస్తుంది విక్రయదారుల ఒప్పందాలు దరల మీది చూబెట్టే ప్రభావం వినియోగదారులకు వ్యతిరేకం క్రయవిక్రయాలకు పూర్వం వున్న స్థితిగతులు మారిపోతాయి ఆదిలో వున్న వస్తుసంపద యొక్క పునర్విబజన జరుగుతుంది కొందరి సంపద అరిగి పోతుంది కొందరి సంపద కూడ చెడుతుంది విపణిలో 'కాంపిటీటివ్ శక్తులను అణిచి వేసేందుకు వ్యక్తుల బౌతికస్థితి గతులను మార్చి వేసేందుకు కేంద్రీకృతమైన అధికారం ఒక సాధనం

అయితే రాజకీయమైన అధికారం కేంద్రీకృతం కావడం వలన ఫలితమేమిటి అనే ప్రశ్న కన్న, కేంద్రీకృతం కావడానికి ప్రోద్బలం చేసే శక్తులేవి అనే ప్రశ్న ముఖ్యం క్రయ విక్రయాలలో తమ స్థితిగతులు యిబ్బడి ముబ్బడిగా మెరుగు పడే విదంగా విపణి వ్యవస్థను నియంత్రం చెయ్యాలంటే రాజకీయాధికారాన్ని కూడా కేంద్రీకృతం చెయ్యవలసిన అవసరం వుంటుంది విపణి వ్యవస్థ ఎవరికి లాభకారిగా పరిణ మిస్తుందో వారికి ప్రభుత్వాధికారాన్ని కేంద్రీకరించే అవసరం ఏర్పడుతుంది ఉత్పాదన విధానాలు, సాంకేతిక పద్ధతులు ఎఫిసియన్సీ'ని ప్రోత్సహించేవి అని వాదుక ఎవరి ఎఫిసియన్సీ అనేది ప్రశ్న, పెద్ద ఎత్తున వుత్పత్తిని కొనసాగించడం, ఖర్చుల తగ్గింపు వంటివి కాక విపణి మీద అదికారం పొందడానికి, అందుకు అనువైన పరిస్థితులు కొనసాగేందుకు రాజకీయాది కారాన్ని కేంద్రీకరింప జెయ్య డానికి అనేది సమాధానం అయితే యీ సమాధానం తర్కసంబద్ధం అయినా చాలామంది దాటేస్తుంటారు పెద్ద ఎత్తున వుత్పత్తి విపణిమీది అదికారం రాజకీయ నిర్ణాయాదికార కేంద్రీకం ఒకదాని కొకటితోడు నీడగా వుంటాయి వినియోగదారునిగా, పౌరునిగా వ్యక్తి యొక్క స్వేచ్ఛజటిలం అవుతుంది

అదికారం అనేది ప్రాకృతికం సహజసిద్ధం అ స్వేచ్ఛను నియంత్రితం చెయ్యగలగడవే మొదట్లో చెప్పుకున్నాం అయితే లక్ష్య రహిత నియంత్రణం గాక, వ్యక్తులే తమ గమ్యా నిర్ణయించుకుని తత్ సాదనకు తమ స్వేచ ఐచ్ఛికంగా కుదింపు జేసుకునే వ్య ప్రజాస్వామ్యం అవుతుంది ఇతరం ఏమ అవచ్చు

విపణిలో మనకు కావల్సిన వస్తువు లభిస్తున్నాయా, లభిస్తున్న వాటినే మ కొంటున్నామా? మనకు కావల్సిన వేవో తెలుసు తయారు చేస్తుంటాం, వాటిలో ఎన్నిక చేసు కొనుగోలు దారుడు వ్యవహరించాలి అంటారు వైపు నిజమే వస్తువు రూప స్వభావాలు చూ గానీ మనకు తెలియదు గనక వున్న వాటిలోనే ఎ చేసుకోవాలి స్వభావం మన అవసరాన్ని బ వూహించుకుంటాం రూపాన్ని సాంకేతిక పరిజ్ఞా తోనూ విలువ బేరీజుతోనూ నిర్ణయిస్తా ఉత్పాదన దారులు ఒకే అవసరాన్ని తీర్చేంద అనేకరకాల వస్తువులుంటాయి వాటిలో కొ చిరకాలం విపణిలో వుంటాయి కొన్ని మరు పడ్తాయి ఈ విషయంలో కొనుగోలు ధార ఎంపిక కొంత వరకు ఉత్పాదకుల నిర్ణయ మరికొంత వరకూ ముఖ్య పా నిర్వహిస్తుంటాయి విపణి మీది అదికారం అ కొనుగోలు దార్లు ఒకవైపు, కొద్ది మంది ఉత్పాద లోక వైపు వున్నప్పుడు, మొగ్గు రెండవ వై వుంటుందనేది నిర్వివాదాంశం ముఖ్యం ఉత్పాదకులు, విక్రయదారులు కల వ్యవహరించేటప్పుడు అనివార్య వినియోగ దారు శక్తి సన్నగిలుతుంది

రాజకీయాధికారం కొంత విచిత్రమైనది ప్రజ ఎన్నిక ద్వారా సిద్ధించేటప్పుడు నియమితకాల తర్వాత మారడానికి అవకాశం వుంటుంది కొ సమయాల్లో త్వరలోనే మారవచ్చు కొ స్థూలమైన ప్రాతి పదికల మీద నిర్వచింపబ



ఆధునిక అధికార స్వరూపం

్యల కోసం రాజకీయాదికారం సిద్ధిస్తుంది కానీ కారం పొందే విదానమూ. అదికారం నిర్వహించే తీ కూడా వాంచ నీయమైనస్థితి చేరుకోడానికి లా సమయం పడుతుంది కొద్ది మంది ప్రజలు క్షరాస్యులు, దారిద్ర్యంతో వున్నవారి అంగీకృతిని రించి ప్రకటించడంలో పోలీసు, గూడచారి, ్యం పాలనావ్యవస్థల పాత్ర గణనీయమైన ్రావం గలిగి వుంటుంది శక్తి యుక్తులూ, క్తి కలిగి వున్న వారికి పాలనాదికారం ందేందుకు ప్రజల అంగీకృతి లబించడం లభసాధ్యం కాదు ఆర్థికమైన వనరులు, ప్రచార దనాల మీద అదికారం కలిగి వుండాలి అంటే ్థిక వ్యవస్థ మీద అదికారం వుంటే తప్ప జకీయాదికారం పొందడం కష్టం అని ్యవసానం


రాజకీయాది కారానికి ఆర్థికశక్తి ఒక్కటే ప్రముఖ ందా? అలాయితే వ్యాపారులు, వాణిజ్య వేత్తలే జకీయాదికారం కోసం ప్రయత్నించవచ్చుగదా! త్యక్షంగా రాజకీయాదికారం పొందడమూ, ్వహించడమూ ఖర్చులతో గూడినపని ండొకచో కీర్తి ప్రతిష్ఠలకు సంబందించినది ూడా ప్రజల సంక్షేమం పట్ల చట్టబద్ధమైన ్ధ్యత స్వీకరించి నప్పుడు ఏనాటికైనా ప్రచ్ఛితం వడం అనివార్యం అటువంటప్పుడు, తమకు ప్పుడే వారిని అదికారంలోకి వచ్చేందుకు మద్దిస్తే సరిపోతుంది అనేది ఒక వ్యవహారసరళి సరళిలో నే కొనసాగుతూ వున్నది పరిస్థితి కానీ, మద్దతుల ఒత్తిడులు ప్రభావాల వలన, ంజుకునే శక్తి యుక్తుల వలన నాయకులకు కాకులు యిబ్బందులు వాటిని ప్పించుకునేందుకు ఆర్థిక వనరులు సమకూర్చు వడం తప్పదు అని బావిస్తారు ఇతరుల శక్తి మీద గాక స్వశక్తి మీదనే అదికారం సంపాదించి నిలబెట్టుకోవడం న్యాయంగా తలుస్తారు ఆర్థిక శక్తిలో నుంచీ రాజకీయాదికారం జనించితే, రాజకీయాదికారం ఆర్థిక శక్తి పెంపొందడానికి తోడ్పడుతుందని యీ చంక్రమణం యొక్క తాత్పర్యం

ఇదంతా 'నేల విడిచి సాము కు వ్యతిరేకం తీవ్రమైన అలజడులకు యిబ్బందులకు గురి కాని సమాజాల్లో జరుగుతున్న తీరు మౌలిక మైన, వ్యవస్థా పరమైన పరిణామాలు విప్లవాత్మకంగా వుంటాయి విప్లవాలు భావావేశం తోనూ, నైతిక శక్తితోనూ, కూడుకుని వుంటాయి రాజకీయ విశ్వాసాలు, నడవడుల మీది కట్టు బాట్లకు ప్రముఖ స్థానం వుంటుంది ఫ్రాన్సు, రష్యా యితర చోట్ల జరిగిన విప్లవాలు కొన్ని విశ్వాసాల మీద స్వాతంత్ర్య పిపాస, సమానత్వ కాంక్షల మీద – జరిగినవి ఇప్పటికీన్నీ అలాంటి అవకాశం పలుదేశాలలో జరగవలసిన అవసరం వున్నదే 1776లో అమెరికా సంయుక్త రాష్ట్రాలు స్వాతంత్ర్యం పొందాయి 1789లో ఫ్రెంచి విప్లవం జరిగింది 1917లో రష్యాలో సామ్యవాద స్థాపన, 1947లో బారత స్వాతంత్ర్యం విదేశీయుల పాలన నుంచి విముక్తి పొందడం కన్న ఆంతరంగిక మైన విప్లవం కష్టతరం ప్రతిదేశం లోనూ ప్రభుత్వం పౌరుల స్వేచ్ఛను అధికారాన్నీ మరింత కుదింపు చేసేందుకు తగిన సిద్ధాంతాలనూ, సాధన సంపత్తినీ, కార్య కర్తలనూ, శాసనాదికారాన్ని సమకూర్చుకోడానికి వుత్సాహంతో వురకలు వేస్తున్నది ప్రచార సాదనాలు, వివణులు, ప్రభుత్వ యంత్రాంగం ప్రజల స్వేచ్ఛమీద దాడులు సల్పుతున్నాయి జ్ఞానం, విజ్ఞానం, రెండూ వేరు అజ్ఞానం రెంటికీ వ్యతిరేకార్థంలో వాడబడుతున్న ఒకే పదం కావచ్చు ప్రజలు విజ్ఞానవంతు లవుతున్నారు కానీ తమ స్వేచ్ఛ ఏవిదంగా హరించుకు పోతున్నదీ తెలియని అజ్ఞానంలో వున్నారు విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలు వుత్పాదన చేసే విజ్ఞానం మానవ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు వ్యతిరేకంగా వుపకరించేదిగా వున్నది. వుపయుక్తం అవుతున్నది శాసన అతిరిక్తమైన అధికారం ప్రభుత్వ నిర్వహణలో ప్రముఖస్థానం వహిస్తున్నది సాంకేతిక పరిజ్ఞానం అతి వేగంతో వుపయుక్తం అవుతున్నప్పుడు, తద్వారా జనించిన అదికారాన్ని, సాదన సంపత్తిని చట్ట బద్ధం చెయ్యడానికి గానీ, చట్ట వ్యతిరేకమని నిరూపించ డానికి గానీ శ్రమ, సమయమూ అవసరమవుతాయి దైనందిన జీవన వ్యవహారాలలోనూ, భవిష్యం మెరుగు పరుచు కోవడానికీ నిరంతరం కార్య నిమగ్ను లైన ప్రజలకు సాధారణంగా సామూహిక వ్యవహారాల నైతిక ప్రతిపత్తులను వివేచించే అవకాశం తక్కువ అటువంటి పరిస్థితిని తమకనుకూలంగా వినియోగించుకో డానికి వెనుదీయడం లేదు ప్రభుత్వ వ్యవస్థలు ఇటువంటి అవ్యవస్థలో నుంచీ జనించే సమాజ పరిణామం ఏ ఫలితాల నిస్తుందో తెలుసుకోడానికి తార్కికమూ, నైతికమూ అయిన ఆలోచనా శక్తి కావాలి స్థూలంగా, నేటి పరిస్థితి యొక్క విషయత, వైక్లబ్యం అవగాహనలోకి వచ్చినట్టు గోచరించదు ఎక్కడా!

మతపరమైన అధికారం గడచిన రెండు శతాబ్దాలలో తీవ్ర ప్రభావం నెరపింది రాజకీయ అదికారానికి ఒక అంగంగా వ్యవహరించింది వలస రాజ్యాల పరిపాలన సులబ తరం కావడానికి తోడ్పడింది అయితే వైయుక్తింగా మతపరమైన ఆచార వ్యవహారాలు తత్త్వశాస్త్ర అధ్యయనం సన్నగిలి సామూహిక మైన భావనలకు, కార్యక్రమాలకు, రాజకీయ శక్తులకు, ఆలంబనగా మారిపోయింది మతాధి కారుల నైతిక ప్రభావం కన్న భౌతిక వస్తుసంపదలకే తమ అధికార వినియోగం పరిమితం చేసుకుంటున్నారు అదే విధంగా మేధావులు కూడా వ్యవస్థా పరమైన వృత్తులలోని నియమ నిబంధనలు కీర్తి కండూతుల వలన వైయ క్తిక స్వేచ్ఛా సాంతత్ర్యాల మీద నిర్బంధాలకు, నియంతృత్వాలకు వ్యతిరేకంగా నిలబడటానికి యిచ్ఛశక్తి లేక అయోమయంలో వున్నారు

ఇదంతా గడచిన మూడున్నర శతాబ్దాలపై బడి వచ్చిన పరిణామం అంతకు పూర్వం కూడా యిదే స్థితి వుండి వుండవచ్చు కానీ చరిత్ర ఒక్కొక్కప్పుడు అనూహ్య మైన మలుపులు తిరుగు తుంటుంది పదహారవ శతాబ్ది నుంచీ ప్రపంచ స్థితి గతులలోని ధోరణులు నేటికీ కొనసాగుతున్నాయి ఆలోచనా పరులు నిర్లక్ష్యం చెయ్యరాని అంశమూ సమయమూ

–విష్ణుభట్ల శ్రీరామచంద్ర





దొంగలొచ్చారు
హాస్యచిత్రావళి
బాపు
ఇంగ్లీషు సినిమాల్లో మాదిరిగా బట్టలన్నీ విప్పి పడుకో వద్దండీ అంటే విన్నారు కాదు!...
ఏమేవ్! మనం ఊరెళ్లేముందు కొంత సామాను ఇంట్లో వుంచే వెళ్లాం కదూ?...
మీ ఓట్లన్నీ మాకే వెయ్యాలి, జాగ్రత్త!
బ్యాంక్
సాయంత్రం సినిమా కెళదాం, తొందరగా రమ్మంటావా! —
నీ పిండా కూడు —
నేనివాళ ప్రాణాలతో ఇంటికి చేరితే అట్లాగే వెళదాం!

సీరియల్

ప్రత్యూష పవనాలు

జి. భవానీ కృష్ణమూర్తి

(గత సంచిక తరువాయి)

ఆ రాత్రి ఎంతకీ నిద్ర పట్టలేదు ప్రఫుల్లకి

సూదంటు రాయిలా వాడిగా పట్టుదల ప్రతిబింబించేలా ఉన్న అతని కళ్ళు, చూపులు ఆమెని కలవర పెట్టసాగాయి అతనికి తన వల్ల అన్యాయం జరిగిందనే భావన ఆమెను నిద్ర పోనివ్వలేదు

అతని మీద బురద నీళ్ళు చిమ్మిన విషయం ప్రత్యూషకి తెలుసు యాక్సిడెంటు విషయం వత్సలకి తెలుసు కానీ, ఆ యిద్దరూ ఆ విషయాన్ని మాలతీదేవికి గానీ, ప్రహ్లాద్‌కి గానీ చెప్పలేదు ఒకవేళ చెప్పినా మాలతీదేవి కూతుర్ని తిట్టదు కొట్టదు అది ఆమె స్వభావానికే విరుద్ధం మౌనంతోన ఆమె పిల్లల్ని శిక్షిస్తుంది తమ తప్పు తాము తెలుసుకునేలా చేస్తుంది

కొట్టినా, తిట్టినా పిల్లలు రెచ్చిపోతారు ఎదురు తిరుగుతారు తప్ప, తమ తప్పు తాము తెలుసుకోలేరు అని మాలతీదేవి పూర్తి నమ్మకం తల్లి ఏమీ మందలించదు అని తెలుసు కాబట్టే చేసిన తప్పుని ఆమెకి విన్నవించి దోషుల్లా తల దించుకోడానికి ఏమాత్రం సంశయించరు పిల్లలు

చిన్నీ – నిద్ర రావడం లేదా? ప్రత్యూష చెయ్యి మీద పడడంతో ఇబ్బందిగా కదులుతున్న ప్రఫుల్ల ఉలిక్కి పడింది

ఎందుకో నిద్ర పట్టడం లేదక్కా మెల్లగా అంది

కాలేజీలో ఏదైనా గొడవ జరిగిందా

అబ్బే అదేం లేదక్కా

మరెందుకిలా ఇబ్బంది పీలవుతున్నావ్? లాలనగా అడిగేసరికి లేచి కూర్చుని దిండుని ఒళ్ళో పెట్టుకుని, దాని మీద మోచేతులానించి, అరచేతుల మీద గడ్డం ఆనించి, మంద స్వరంతో జరిగినదంతా చెప్పేసింది ప్రఫుల్ల

పిచ్చీ! ఈ మాత్రానికి నీలో నువ్వే ఇలా కుమిలి పోవడం దేనికి? అన్నయ్యతో చెప్పి మన కంపెనీలో ఏదైనా ఉద్యోగం ఇవ్వమందాము అతనికి లేదా, అన్నయ్యకి తెలిసిన మరో చోట ఇప్పించమందాము అయినా చిన్నీ! నీ ధోరణి నీదే గానీ, ముందు జరగబోయే దాని గురించి ఆలోచించవు పోనీ అని, చెప్పినా అర్థం చేసుకోవు అతనికి ఉద్యోగం అంటే మన చేతుల్లో ఉంది కనుక ఇప్పించగలం ఆ పిల్లకి ఏదైనా జరగరానిది జరిగిందనుకో వైద్యం చేయించగలమే కానీ, ప్రాణ దానం చెయ్యగలమా? మన సరదా కోసం ప్రాణాలతో చెలగాటం ఆడే హక్కు మనకేం ఉందే? సర్లే! జరిగిందేదో జరిగి పోయింది ఇక ముందయినా జాగ్రత్తగా బిహేవ్ చెయ్యి రా, పడుకో కళ్ళు మూసుకుంటే అదే నిద్ర వస్తుంది తన పక్కనే పడుకోబెట్టుకుని జో కొడుతున్నట్లు చేత్తో మెల్లగా వీపు మీద తడుతూంటే అలాగే నిద్రలోకి జారుకుంది ప్రఫుల్ల చెల్లెలు నిద్రపోయిందని గ్రహించి ఆమెను సరిగా పడుకోబెట్టి తనూ నిద్రకి ఉపక్రమించింది ప్రత్యూష

మరునాడు ఉదయం పూజా కార్యక్రమం ముగిశాక డైనింగ్ టేబులు దగ్గర ఆ విషయం అన్నకి, తల్లికి చెప్పాక గానీ, ఆమె మనసు కుదుటపడలేదు

చేసిన పొరపాటు చెప్పి పశ్చాత్తాప పడుతున్న వయసొచ్చిన పిల్లని ఏమనగలదు ఏ తల్లి అయితే మాత్రం? మాలతీదేవీ అంతే

'ఇప్పుడు జరిగిందేదో జరిగిపోయింది మరోసారి కారు డ్రైవ్ చెయ్యకు మన సుఖం, సంతోషం గురించి కంటే మన వల్ల ఇతరులకి హాని జరగనిదిగ్గా ఉండాలి మనం చేసే ఏ పని అయినా నువ్వింకా చిన్న పిల్లవి కాదు మంచి చెడూ ఆలోచించుకుని ప్రవర్తించాలి సర్లే ముందు టిఫిను తిను' అంది మృదువుగా.

ఈ సారి అతను కనిపిస్తే ఆఫీసు కొచ్చి నన్ను కలవమని చెప్పు చిన్నీ' అన్నాడు ప్రహ్లాద్

ఊ ప్రోబ్లమ్ సాల్వ్ అయిపోయిందిగా ఇంక టిఫిను తిను ఇందాకట్నుంచీ ప్లేట్లో చెయ్యి పెట్టుకుని కూర్చున్నావు అంది వత్సల

చెల్లెలు బుంగమూతితో అలా మొహం ముడుచుకుని కూర్చుంటే జాలేసింది ప్రత్యూషకి

చిన్నీ! టైమవుతోంది తొందరగా తినవే' భుజం తట్టింది ప్రత్యూష

పిచ్చి పిల్ల! నీ మీద ఎవరికీ కోపం లేదు నాకయితే అస్సలు లేదు. కన్నా! నీకురా? అడిగింది మాలతీదేవి కొడుకుని

'బలే దానివే మా చిన్నమ్మంటే నాకెందుకు కోపం? మా చిన్నమ్మ మీద నాకెప్పుడూ కోపం రానేరాదు' అన్నాడు ప్రహ్లాద్, తలెత్తి చెల్లెలి వైపు చూస్తూ

'వత్సలా! నీకు?'

నాకూ కోపం లేదత్తయ్యా ఆడపడుచు అర్ధ మొగుడు కదా! అర్ధ మొగుడు మీద కోపం తెచ్చుకుంటే అసలు మొగుడు మీద కోపం తెచ్చుకున్నట్లేగా ఆయనన్నా, చిన్ని అన్నా నాకూ చాలా ఇష్టం అత్తయ్యా' అంది వత్సల, ప్రఫుల్ల కేసి చూసి నవ్వుతూ

'మున్నీ! నీకమ్మా "

అమ్మా! చిన్నీ నా ప్రాణంలో ప్రాణం దాని మీద కోపం తెచ్చుకుంటే నా మీద నేనే కోపం తెచ్చుకున్నట్లు అన్న మాట ఎవరి మీద వాళ్ళు అకారణంగా కోపం తెచ్చుకుంటారేమిటి?' అంది ప్రత్యూష

అందరూ తన వైపు చూసి ముసిముసిగా నవ్వుతూంటే తనూ నవ్వేసింది ప్రఫుల్ల

అంత వరకూ స్తబ్దుగా ఉన్న వాతావరణం ఉత్సాహాన్ని పుంజుకుంది

ఆ రోజు కూడా డ్రైవరు రాలేదు అక్క చెల్లెళ్ళిద్దరూ ఆటోలో బయలుదేరారు. దారి పొడుగునా ధీరజ్ కోసం చూస్తూనే ఉంది ప్రఫుల్ల

అతను కనిపించినప్పుడే చెప్పొచ్చులే అలా తల బయటికి పెట్టి కూర్చుంటే కిందపడతావు కూడాను ప్రత్యూష మందలించడంతో

జరిగిన కథ – 1 : మాలతీదేవి కొడుకు ప్రహ్లాద్ ఇంజనీరు మాలతీ ఆటో మొబైల్స్ నిర్వహణ చూసుకుంటుంటాడు. కోడలు వత్సల డాక్టరు పెద్దకూతురు ప్రత్యూష, చిన్న కూతురు ప్రఫుల్ల ప్రఫుల్ల కారును రాష్‌గా నడిపించడం వల్ల ధీరజ్‌తో పరిచయమవుతుంది



తప్పదన్నట్లుగా సరిగా కూర్చున్నా దృష్టి మాత్రం బయటే ఉంద

వెళ్ళేటప్పుడూ వచ్చేటప్పుడూ కూడా కళ్ళల్లో వత్తులు వేసుకుని వెతికినా అతను కనిపించనే లేదు

రాత్రి వత్సల ఇంటికి రాగానే వదినా! అతను పాపని మందు కోసం నీ దగ్గరికి తీసుకొచ్చాడా? అడిగింది

రాలేదమ్మా అవసరం లేకపోయిందేమో? ఈ రోజుకి కూడా మందు

ప్రత్యూష పవనాలు

ఇచ్చేనుగా నిన్ననే వస్తే రేపు రావచ్చును అంది

అంత ఆరాటం ఎందుకమ్మా మన నర్సింగ్‌హోము అతనికి తెలుసుగా మా అన్నయ్యతో చెప్పి ఉద్యోగం ఇప్పిస్తానని అడ్వాన్సుగా చెప్పేశావుగా అవసరం అనుకుంటే అక్కడి కొచ్చి చెప్తాడులే అప్పుడు చూద్దాం అన్నాడు ప్రహ్లాద్

అన్నగారు అలా అంటూంటే ఇంకేం మాట్లాడాలో తోచక ఊరుకుండి పోయింది ప్రఫుల్ల కానీ, ఆమె మనసు ఆమెకి తెలియకుండానే అతని కోసం ఆరాటపడ సాగింది

★ ★ ★ ★

తల్లి పూజ ముగించక ముందే స్నానం చేసి వెళ్ళి పూజలో పాల్గొని హారతి తీసుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించడం చిన్నతనం నుంచీ విధిగా పాటిస్తున్న నియమం

అలా చెయ్యమని మాలతీదేవి ఏ నాడూ పిల్లల్ని నిర్బంధించలేదు కానీ ఆరు నూరయినా తను మాత్రం ఆ టైముకి పూజ చెయ్యాల్సిందే కాసేపు భగవత్ప్రార్థన చేస్తే మనసు తేలికగా ఉంటుంది ఆత్మ విశ్వాసం, ఆత్మ నిగ్రహం అలవడతాయి అని ఆమె అనుభవం ద్వారా గ్రహించింది తల్లి అలవాటు వారసత్వంగా పిల్లలకి సంక్రమించింది

వత్సల కూడా కోడలిగా ఆ యింట అడుగు పెట్టాక వాని నియమాన్ని అనుసరించింది, అంతకు ముందు అలవాటు లేకపోయినా

గడియారం ఒక గంట కొట్టిన చప్పుడుకి దిగ్గున లేచి కూర్చుంది ప్రత్యూష

అరె! ఆరున్నర అమ్మ పూజ అయిపోయిందేమో? తనలో తనకే తప్పు చేశానేమోనన్న ఫీలింగ్

చిన్నీ! లేవ్వే ఆరున్నర అయింది చెల్లెల్ని తట్టి లేపింది


అబ్బా! అప్పుడే తెల్లారిందే అక్కా

'చీ, నోర్ముయ్! త్వరగాలే ఇవాళ శుక్రవారం తలంటి పోసుకుని వచ్చేసరికి అమ్మ పూజ అయిపోతుంది అంటూ బలవంతంగా లేవదీసి, నీ గదిలోకి వెళ్ళి త్వరగా స్నానం చేసిరా అంటూ తోసింది

ఇద్దరికీ వేరు వేరుగా గదులున్నాయి, ఎటాచ్డ్ బాత్‌తో కానీ, ప్రఫుల్ల రోజూ ఒక్క దాన్నీ కూర్చోవడం బోర్ అంటూ వచ్చి ప్రత్యూష గదిలోనే గడిపేస్తుంది, పడకతో సహా

ఇలా ఇద్దరూ ఒకేసారి స్నానం చెయ్యవలసి వచ్చినప్పుడు మాత్రం నా స్నానం అయ్యే దాకా కూర్చుంటే ఆలస్యం అవుతుంది నువ్వు నీ గదికి పో అని చెల్లెల్ని తరిమేస్తుంది ప్రత్యూష

షాంపూతో తలారా స్నానం చేసి, హడావిడిగా తమ గదుల్లో నుంచి బయటికి వచ్చారు ప్రత్యూష, ప్రఫుల్ల



బయటి నుంచి ఎవరో వస్తున్న అలికిడి విని, పూజ గదిలోకి వెళ్ళబోతూ ఆగి అటు చూశారు

ఇద్దరూ ఒకే రంగు, ఒకే డిజైను ఉన్న కాశ్మీరు సిల్కు చీరల్లో ఉన్నారు తెల్లని తెలుపు ఒక్కటే అయితే వెలవెల బోయినట్లుంటుందేమో అన్నట్లు కాస్త గులాబీ రంగు రంగరించినట్లున్న ముఖ వర్చస్సు, పాల బాగాన చిందరవందరగా అలుముకున్న నల్లని తడి వెంట్రుకలు, తాజా దానిమ్మ పువ్వుల్లా మెరుస్తున్న లేత పెదాలు, దగ్గరకు ముడుచుకున్న తీర్చి దిద్దినట్లున్న కనుబొమ్మలు, బాల భానుడిలా ఎర్రగా మెరుస్తున్న గుండ్రని బొట్టు

ఈమె కంటే ఆమె కాస్త పొట్టిగా, కొద్దిగా లావుగా ఉంది సన్నగా పొడుగ్గా ఉన్న ఆమె అక్క, ఈమె చెల్లెలు కాబోలు ఈ తేడా లేకపోతే ఒకే అలంకరణలో ఉన్న వీరిని ఎవరెవరో గుర్తు పట్టడం కష్టం అనుకుంటూ తదేకంగా వారినే చూస్తూ నిలబడిపోయిన ఆగంతకుడిని ఏవండోయ్ మిమ్మల్నే – మీరు – ఎవరి కోసం వచ్చారు? ప్రఫుల్ల మూడో సారి గట్టిగా అడగడంతో ఉలిక్కిపడి చేతిలో ఉన్న సూట్‌కేసు కిందకి వదిలేశాడు అది కాలి మీద పడడంతో అబ్బా! అంటూ కాలుని పైకి మడిచి పాదాన్ని చేత్తో పట్టుకున్నాడు

ప్రత్యూష నవ్వుని పైకి రాకుండా బిగపట్టింది గానీ, ప్రఫుల్ల ఫక్కున నవ్వేసింది

తన బాధని మరచిపోయి అపురూప సుందర దృశ్యాన్ని చూస్తున్నట్లు తన్మయత్వంతో చూడసాగాడు

ఏయ్ మిష్టర్! మిమ్మల్నే! మీరెవరి కోసం వచ్చారూ అని ఇప్పటికి అరడజను సార్లు అడిగాను

అతను తడబడి అయామ్ సారీ! వెరీ వెరీ సారీ – నేను ప్రహ్లాద్ కోసం వచ్చాను నాపేరు మనోజ్ చెప్పాడు ఏదో పాఠం అప్పచెప్తున్నట్లుగా

అన్నగారి కోసం అనగానే ప్రత్యూష ముందుకి వచ్చి ప్లీజ్ కమిన్ మర్యాదగా లోపలికి ఆహ్వానించింది

కిందపడిన సూట్‌కేస్ అందుకుని అతను లోపలి కొచ్చాడు

కూర్చోండి '

అతను కూర్చున్నాక చిన్నీ! పైకెళ్ళి అన్నయ్య లేచాడో లేదో చూసి పిల్చుకురా చెల్లెల్ని మేడ మీదికి పంపించి, అప్పుడే వచ్చిన పేపరు అందుకుని మనోజ్ ముందున్న టీపాయ్ మీద పెట్టి చూస్తూండండి అన్నయ్య వస్తాడు అని చెప్పేసి, తన పని అయిపోయిందన్నట్లు పూజ గదిలోకి నడిచింది

అప్పటికి మాలతీదేవి పూజ అయిపోయింది వత్సలకి తీర్థ ప్రసాదాలు ఇస్తోంది

హారతి కళ్ళ కద్దుకుని ప్రసాదం తీసుకుని 'బయటికి వచ్చాక అమ్మా! అన్నయ్య కోసం ఎవరో ఒకతను వచ్చాడు పెట్టేబేడాతో సహా వచ్చాడు ఏదో ఊరు నుంచి వచ్చినట్లున్నాడు అంది

పూజ గదిలో ఉన్నంత సేపూ ఎక్కువగా వేరే విషయాలేవీ మాట్లాడదు మాలతీదేవి

"మీ అన్నయ్య లేచి వచ్చారా మున్నీ?' అడిగింది వత్సల.

చిన్ని వెళ్ళింది వదినా, చూసి రావడానికి నువ్వెళ్ళి దాన్ని పంపించు ప్రసాదం తీసుకుంటుంది అంది ప్రత్యూష జుట్టు చివర నుంచి జారుతున్న నీటిని టవల్‌తో తుడుచుకుంటూ

వత్సల మేడ మీదికి వెళ్ళబోతూ పైనుంచి దిగి వస్తున్న అన్నాచెల్లెళ్ళని చూసి వెనక్కి వచ్చేసింది

హల్లో మనూ, ఏమిట్రా ఇలా హఠాత్తుగా ఊడిపడ్డావ్?" మిత్రుణ్ణి కౌగలించుకున్నాడు ప్రహ్లాద్

అనుకోకుండా బయల్దేరాన్రా

వెరీగుడ్! అనుకుని అయితే ఈ జన్మలో హైదరాబాదు వచ్చేవాడివి కాదుగా నవ్వాడు ప్రహ్లాద్

అదేం కాదులే

పద స్నానం చేద్దువు గాని అంటూ అమ్మా! అని పిలిచాడు మాలతీదేవి బయటికి వచ్చింది

"అమ్మా! విశాఖపట్నంలో నేను ఇంజనరింగ్ చదివేటప్పుడు ఇతను నా బెస్టు ఫ్రెండు మనూ! మా అమ్మ మాలతీదేవి పరస్పరం పరిచయం చేశాడు

మనోజ్ లేచి నిలబడి "నమస్కారం అంటీ! మీ గురించి ప్రహ్లాద్ చాలా సార్లు చెప్పాడు ఇన్నాళ్ళకి మిమ్మల్ని ఇలా కలుసుకోగలిగినందుకు చాలా సంతోషంగా ఉంది" అన్నాడు చేతులు జోడించి నమస్కరిస్తూ

అయ్యయ్యో! లేచావెందుకు? కూర్చో బాబూ నువ్వు క్రికెట్ చాలా బాగా ఆడతావటగా అబ్బాయి ఎప్పుడూ నీ గురించే చెప్తూంటాడు అంటూ ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చుంది మాలతీదేవి

ఏదో మీ బోటి పెద్దల ఆశీర్వాదం '

'వత్సలా! రావోయ్ అక్కడే నిలబడి పోయావేమిటి? మనూ! అదిగో మా బెటర్ హాఫ్ వత్సలా కుమారి అంటూ ఉండగానే, నమస్తే సిస్టర్! గ్లాడ్ టూ మీట్ యూ పెళ్ళికి శుభ లేఖ పంపాడు ప్రహ్లాద్ కానీ, అదే ముహూర్తానికి మా చెల్లెలి పెళ్ళి కావడంతో రాలేకపోయాను" అన్నాడు మనోజ్

"మీరు పంపిన గ్రీటింగ్స్ అందాయి లెండి" అంది వత్సల చిన్నగా నవ్వుతూ

"మనూ! అది మా పెద్ద చెల్లి ప్రత్యూష, ఎమ్మే. ఇది మా చిన్న చెల్లి ప్రఫుల్ల బి యస్సీ "

"నమస్తే! వస్తూనే మిమ్మల్ని చికాకు పరిచినందుకు క్షంతవ్యుణ్ని" అన్నాడు కొద్దిగా తల వంచి

"డోంట్ థింక్ లైక్ దట్ మా చెల్లాయే మిమ్మల్ని గాభరా పెట్టేసింది అన్నయ్య స్నేహితులు మాకూ స్నేహితులే' అంది ప్రత్యూష మృదువుగా

"బాబూ! నువ్వెళ్ళి స్నానం చేసిరా నాయనా, టిఫిను తింటూ కబుర్లు చెప్పుకోవచ్చు" అంది మాలతీదేవి

లేచి తన గది పక్క నున్న గదిని పనిమనిషి చేత శుభ్రం చేయించి, తెల్లని దుప్పటి బెడ్ మీద పరిపించింది – అతను స్నానం చేసి వచ్చే లోపల

"ఒరే మనూ! నువ్వీ ఊళ్ళో ఉన్నన్నాళ్ళూ ఈ గది నీది అర్థమైందా? ఈ ఇల్లు నీది, మేమందరం నీ వాళ్ళం అనుకుని ఫ్రీగా ఉండు. నీ కసలే మొహమాటం, సిగ్గు ఎక్కువ ఇక్కడ ఉన్నన్నాళ్ళు వాటిని కట్టకట్టి మురిక్కాలవలో పారేయ్ "

"అది కాదురా చాలా రోజులైంది కదా, ఒకసారి నిన్ను చూసి పోదామని వచ్చాను ఇంచుమించుగా నెల్లాళ్ళు ఈ ఊళ్ళో ఉండాలి అన్నాళ్ళు మీ అందర్నీ ఇబ్బంది పెట్టడం ఏం బాగుంటుంది చెప్పు?" అన్నాడు మొహమాటంగా

"నోరు ముయ్యరా ఫూల్ ముందు టిఫిను తిను ఆ తరువాత చెప్తా నీ సంగతి" అంటూ డైనింగ్ టేబులు దగ్గరకి లాక్కొచ్చాడు అతన్ని.

'అమ్మా! ఒక మనిషి నెల్లాళ్ళు మనింట్లో ఉంటే మనకేమైనా ఇబ్బందా?' అన్నాడు తల్లితో

"అయ్యో! అదేం మాట రా నాన్నా ఇంత ఇల్లు ఉంది, ఉండడానికి వంటకి వంట మనిషి, పై పనికి పనిమనిషి ఉన్నారు మనం అతని కోసం ప్రత్యేకంగా శ్రమపడేదేముంది?

బాబూ మనోజ్! ఇది నీ స్వంత ఇల్లనుకుని హాయిగా, సరదాగా ఉండు స్నేహితులయ్యాక ఇబ్బంది అనుకుంటే ఎలాగయ్యా "

"అది కాదాంటీ. . ."

"ఒరే ఫూల్!.... ఇంక నోరెత్తావంటే పీక నొక్కుతాను" మనోజ్ భుజమ్మీద చరిచాడు ప్రహ్లాద్.

"ఈ రోజుల్లో ఆడపిల్లలే సిగ్గు పడడం లేదు మీరేమిటండీ మరీ ఇంత సిగ్గు, మొహమాటంగా ఫీలవుతున్నారు నాలుగు సంవత్సరాలు కలిసి చదువుకున్న స్నేహితులు – ఇన్నాళ్ళకి కలిశారు మళ్ళీ ఆ రోజుల్ని జ్ఞాపకం తెచ్చుకుంటూ హాయిగా ఎంజాయ్ చెయ్యచ్చు ఇద్దరూ కలసి' అంది వత్సల

ఇంకేమీ మాట్లాడలేకపోయాడు మనోజ్

"అమ్మా! ఆఫీసు పనేదో ఉందట వీడికి అది చూసుకుని సాయంకాలం ఇంటికి వచ్చేస్తూంటాడు నేను రేపు గుంటూరు వెడుతున్నాను ఈ మొహమాటంతో తిండీ తిప్పలు కూడా మరచిపోతాడు వీడు కాస్త కనిపెట్టి చూస్తూండు "

'అలాగేలే' నవ్వింది మాలతీదేవి

'తిండిమాట ఆయన మరచి పోదామనుకున్నా కడుపులో ఎలుకలు రన్నింగ్ రేస్ చేస్తూ గుర్తు చేస్తూనే ఉంటాయిలే " అంది ప్రఫుల్ల నవ్వుతూ.

"నిజమే నన్నుకో? ఎలుకలు అలా రన్నింగ్‌రేస్ చేస్తున్నా కూజాఎత్తి గటగటా నీళ్ళు తాగేసి, హాయిగా గుర్రెట్టి నిద్రపోయే వాడు– ఆదివారాల్లో బయటికి ఎక్కడికైనా వెళ్ళి ఆలస్యంగా హాస్టలుకి వస్తే మెస్ మూసేయడంతో మళ్ళీ వెళ్ళి హోటల్లో తిని రావాలంటే బద్ధకం

'బాప్‌రే! ఇంత బద్ధకస్తులతో డేంజరే అయినా అన్నయ్యా


'ఏయ్ మొద్దు! ఏమిటా అతివాగుడు? నోరు మూసుకుని తిండి తినక నోటికి చెయ్యి అడ్డు పెట్టుకుని మెల్లగా కసిరింది ప్రత్యూష – అతను ప్రఫుల్లనే రెప్ప వాల్చకుండా చూస్తూ ఉండడం గమనించి

ఎప్పుడో – ఎక్కడో చూసినట్లు – తనకి అతి పరిచితమైన మనిషి అన్నట్లుగా అనిపిస్తూంటే ఎక్కడ – ఎప్పుడు చూశానా ఈమెని అని ఆలోచిస్తూ ప్రఫుల్లనే తదేకంగా చూస్తున్న మనోజ్, ప్రత్యూష మెల్లగా అన్న మాటలు వినిపించి గభాల్న తల దించేసుకుని త్వరత్వరగా టిఫిన్ తినసాగాడు

'మెల్లగా తినరా ఇవాళ ఎట్లైనా వెళ్ళాలా నువ్వు నాతో మా కంపెనీకి వస్తావా? అడిగాడు ప్రహ్లాద్

ఒక్కసారి అలా వెళ్ళి మావాళ్ళని కలిసి ఏ ఏ వేళల్లో అక్కడికి వెళ్ళాలో కనుక్కుని వస్తాను

సరే! ఆ కాఫీ తాగేసి త్వరగారెడీ అవ్వు నేను నిన్నక్కడ డ్రాప్ చేసి వెడతాను



నీ పని చూసుకుని తిన్నగా ఇంటికొచ్చేయ్ వత్సలా! చెల్లాయి లిద్దరితో పాటు నువ్వు కూడా కార్లో వెళ్ళు నర్సింగ్ హోమ్‌కి,' అని చెప్పేసి కాఫీ కప్పు టేబులు మీద పెట్టేసి, "అమ్మా! నేనలా కంపెనీ కెళ్ళొస్తాను" అని చెప్పి మేడ మీదికి వెళ్ళి బ్రీఫ్‌కేసుతీసుకుని వచ్చే సరికి మనోజ్ నీట్‌గా డ్రెస్ అయి సిద్ధంగా ఉన్నాడు

"అలా వెళ్ళొస్తాను అంటీ" మాలతీ దేవికి చెప్పి వెళ్ళి స్కూటరు వెనక సీటు మీద కూర్చున్నాడు మనోజ్

"అబ్బ? ఏం సిగ్గే అక్కా మరీ ముద్దపప్పు వాటంలా ఉన్నాడు" అంది ప్రఫుల్ల మాటకి ముందు అతనలా తడబడటం, ముడుచుకు పోతున్నట్లు ఒదిగి ఒదిగి కూర్చోవడం - అతనిలా అనుకరించి అక్క, వదినలకి చూపిస్తూ నవ్వింది.

"ఏమిటమ్మా అది చిన్న పిల్లలా కాలేజీకి టైమవడం లేదూ?" తల్లి మందలింపుతో ఒక్క పరుగులో వెళ్ళి గది లో దూరింది

ప్రత్యూష, వత్సల కూడా నవ్వులు ఆపేసి తమ తమ పనుల్లో నిమగ్నమయ్యారు.

* * * * * * * * * *

ఈరోజు ఎట్లా గయినా ధీరజ్‌ని కలుసుకుని తీరాలని నిశ్చయించుకుని, లంచ్ టైములో ఆటో లో బయలుదేరి ఆ రోజు కార్లో తను డ్రాప్ చేసిన చోట దిగి, అతను అడ్రసు రాసిచ్చిన కాగితం చేతో పట్టుకుని అతను వెళ్ళిన సందులోకి నడిచింది ప్రఫుల్ల

ప్రత్యూష పవనాలు

గేట్ల మీద ఉన్న ఇళ్ళ నంబర్లు చూసుకుంటూ ముందుకు నడుస్తోంది తిరిగి తిరిగి కాళ్ళు నొప్పులు వచ్చాయి గానీ ప్రయోజనం లేక పోయింది

అతను ఇచ్చిన నంబరు 7–9–146/7/9/11ఎ కానీ, ఆ సందులో ఉన్న నంబర్లన్నీ 4–7–తో మొదలయ్యేవే

ఇద్దరు ముగ్గుర్ని అడిగి చూసింది

ఆ నంబర్లు అక్కడ లేవని చెప్పారు

అతను తప్పుడు అడ్రసు ఇచ్చాడని అర్ధమై పోయింది ఆమెకి అతని మీద చెప్పలేనంత కోపం వచ్చింది

'అయ్యో పాపం అని జాలితలచి ఉద్యోగం ఇప్పిస్తానయ్యా అంటే నన్నింత మోసం చేస్తాడా? చెప్తా అతని సంగతి, ఈ సారి కనిపించనీ అనుకుంటూ వాచీ చూసుకుంది మూడూ ఇరవై

'అతనింత మోసగాడని తెలియక అనవసరంగా ఒక పూట క్లాసులు మిస్సయ్యాను' అనుకుని ఆటో ఎక్కి ఇల్లు చేరుకుంది

మనోజ్ కాఫీ తాగుతూ మాలతీదేవితో కబుర్లు చెప్తున్నాడు

'హలో' చిరునవ్వుతో పలకరించి తల్లి ఇచ్చిన కాఫీ కప్పు అందుకుని మరో కుర్చీలో కూర్చుంది

సుమారు రెండు గంటల సేపు ఎండలో తిరగడం వల్ల ఆమె ముఖం ఎర్రగా కంది పోయిఉంది అతను తనని మోసం చేశాడనే భావం వల్ల కలిగిన కోపపు చాయలు ఇంకా ఆ సోగకళ్ళలో దోబూచులాడుతున్నాయి

ప్రొద్దుట తాజా రోజాలా ఉన్న అమ్మాయేనా ఈమె అనుకున్నాడు మనోజ్

చ! ఏమిటలా గుడ్లప్పగించి నన్నే చూస్తాడు అనుకుని చిరాకు పడింది లోలోపలే


అలా ఉన్నావేమిటమ్మా కాలేజీలో ఎవరితో నైనా గొడవ పడ్డావా? అడిగింది మాలతీదేవి

అదేం లేదమ్మా వదిన మధ్యాహ్నం భోజనానికి వచ్చిందా? మాట మార్చేసింది

రావడమే రెండయ్యాక వచ్చింది తిండి తిని కాసేపు నడుము వాల్చిందో లేదో అర్జంటు కేసు అంటూ ఫోను వస్తే హడావిడిగా పరుగెత్తింది

ఖాళీ కప్పు పనిమనిషి తెచ్చిన ట్రేలో పెట్టేసి సారీ! అమ్మతో మాట్లాడుతూండండి చాలా చిరాగ్గా ఉంది నేను వెళ్ళి స్నానం చేసి వస్తాను అంటూ లేచింది

శుభం! వెళ్ళిరండి ఆమాట ఎప్పుడంటారా అని చూస్తున్నాను అన్న మనోజ్ మాటలు విని తలతిప్పి చురుగ్గా అతని ముఖంలోకి చూసింది



అహ మీరలా సీరియస్ అయిపోవద్దు నా ఉద్దేశ్యం మీరు చాలా అలసి పోయినట్లు కనిపిస్తున్నారు స్నానం చేసి రిఫ్రెష్ అయివస్తే తప్ప చూడబుల్‌గా కనిపించరు

అతిచనువు తీసుకుంటున్నాడనిపించి కోపంగా ఏదో అనబోయి తల్లి మొహంలోకి చూసి తమాయించుకుని లోపలికి వెళ్ళిపోయింది ప్రఫుల్ల

అతని ఎదురుగా కూర్చున్నంతసేపూ ముళ్ళమీద కూర్చున్నట్లు ఇబ్బందిగా ఫీలయిన ప్రఫుల్ల లోపలికి వెళ్లాక హాయిగా ఊపిరి పీల్చుకుంది

చ! ఎప్పటి కప్పుడే కొత్త మనిషిని చూసినట్లు అలా గుడ్లప్పగించి చూస్తాడేమిటి? అన్నయ్య స్నేహితుడు కదాని మర్యాద ఇస్తూంటే రోజు రోజుకీ మితిమీరిపోతున్నాడు చికాకుపడుతూ వాచీతీసి టేబులుమీదపెట్టి టవల్ తీసుకుని బాత్‌రూములోకి నడిచింది

స్నానం ముగించి తెలుపు, నలుపు కలిసిన పువ్వుల డిజైను ఉన్న పంజాబీ డ్రెస్ వేసుకుని తెల్లటి వోణీ వేసుకుని జారిపోకుండా భుజాల దగ్గర పిన్నులు పెట్టుకుంది రెండు జడలు వేసుకుని, దోసగింజ ఆకారంలో బొట్టు దిద్దుకుంది

అలంకరణ పూర్తయ్యే సరికి ప్రత్యూష వచ్చింది

అక్కా! త్వరగారావే బలే బోరుగా ఉంది కాసేపు టెన్నిస్ ఆడుకుందాం

ఇంట్లో గెస్టు ఉన్నారు మనం అలా ఎగిరి గంతులేస్తే ఏమనుకుంటారు? బొత్తిగా ఆలోచన లేదేమే? విసుక్కుంది ప్రత్యూష

ఏమనుకుంటారు? టెన్నిస్ ఆడితే తప్పేమిటి? ఆయన ఆడరూ క్రికెట్? మరి మనం ఆడితే ఏం?

అనవసరంగా ఆర్గ్యూ చెయ్యకు అన్నగారి స్కూటరు శబ్దం విని అన్నయ్య వచ్చాడు వాళ్ళిద్దరూ కలసి ఎట్లైనా వెడతారేమో? వెడితే ఆడుకుందాం లేక పోతే లేదు అంది ప్రత్యూష

నువ్వెక్కడ ముసలి పెద్దమ్మ దొరికావే నాకు వెళ్ళి అన్నయ్యని అడుగుతాను టెన్నిస్ ఆడమని అంటూ బయటికి వెడుతున్న చెల్లెల్ని చూసి, నీ ఇష్టం వచ్చినట్లు అఘోరించు విసుగ్గా అంది ప్రత్యూష

అన్నయ్యా! నువ్విప్పుడు మళ్ళీ బయటికి వెళ్ళాలా? టెన్నిస్ బాట్ ఊపుకుంటూ వచ్చింది, అతనికి ఎదురుగా

నాకేం పని లేదమ్మా ఏరామనూ! నువ్వు ఎట్లైనా వెళ్ళాలా? మనోజ్‌ని అడిగాడు ప్రహ్లాద్, టైనాట్ లూజ్ చేసుకుంటూ

నో నో! అందుకేతీరిగ్గా ఆంటీతో కబుర్లు చెప్తూ కూర్చున్నాను

గుడ్! అక్కని కూడా రమ్మనమ్మా రెండాట లాడదాం అంటూ షూస్ తీసి సోఫాకిందకి నెట్టాడు

ఆవిడగారు ఆడదట

అదేం? మన ముగ్గురం ఎలా ఆడతాం? రమ్మను కాసేపు సరదాగా ఆడుతుంది అంటూ తనే ప్రత్యూష గదిలోకి వెళ్ళి మున్నీ! రామ్మా, అది గొడవ చేస్తోంది రెండాటలాడి మానేద్దాం అన్నాడు

అప్పటికి ప్రత్యూష డ్రెస్ మార్చుకుని, నీట్‌గా ముస్తాబయింది

లేదన్నయ్యా నువ్వు మీ ఫ్రెండు ఆడుకోండి ఆయన ముందు మేము చిన్న పిల్లల్లా ఎగిరిగంతులేస్తే ఏం బాగుంటుంది? ప్రత్యూష అనే సరికి ప్రహ్లాద్ ఆమె తల నిమురుతూ, మీరు చిన్న పిల్లలు కాక ముసలమ్మలేమిటమ్మా వాడేమీ అనుకోడు మనం ఆడం అంటే చిన్ని ఇంక మూతి ముడిచి పెట్టుకుని కూర్చుంటుంది సరదాగా రెండాటలాడి ఆ తరువాత హాయిగా కూర్చుని కబుర్లు చెప్పుకుందాము అన్నాడు

సరే, నువ్వు పద నేనొస్తున్నాను అంది అన్నగారి మాట తీసెయ్యలేక

అమ్మా నువ్వుకూడా రా చూద్దువుగాని ఒరే అన్నయ్యా నువ్వూ నేను ఒక పార్టీ అక్క, మనోజ్‌గారు ఒకపార్టీ అంటూ తల్లి చెయ్యి పట్టి గ్రౌండులోకి లాక్కెడుతూంటే, వదలవే నేనొస్తానులే నీతో సమానంగా పరుగెత్తడానికి నేనేమైనా చిన్న పిల్లనా? నవ్వుతూ చెయ్యి విడిపించుకుంది మాలతీదేవి

తను వస్తూ కూడా మాలతీ దేవి కోసం కుర్చీ కూడా తీసుకొచ్చాడు మనోజ్


అయ్యయ్యో! నువ్వు తేవడం ఎందుకయ్యా నొచ్చుకుంది మాలతీదేవి

ఫరవాలేదంటూ నవ్వాడు మనోజ్

మాలతీదేవి పట్ల అతనికి ఒక విధమైన గౌరవ భావం ఏర్పడింది ఆమె


పండుగ కానుక
క్వార్ట్జ్ గోడ గడియారం
QUARTZ
ఉచితం! ప్రతి
యూనిమిక్స్
కిచెన్-మెషిన్‌తో
త్వరపడండి!
ఈ అవకాశము కొన్ని రోజుల వరకే
Unimix
KITCHEN MACHINE
ఆంధ్రప్రదేశ్ పంపిణీదారులు.
ELITE AGENCIES
నాంపల్లి, హైద్రాబాద్-1
ఫోన్ నెం. 46150
దుర్గయ్య వీధి, ఏలూరు రోడ్డు,
అరండల్ పేట, విజయవాడ-2

దొడ్డ మనసు



ఉదయభానుడి తీవ్రతకి భయపడి రోడ్డుమీద ఒక్క పిట్టకూడా కనపడటం లేదు

స్వయంగా జీపు నడుపుతున్న గోపాల్ వీధి చివర పెంకుటింటి ముందు జీపు ఆపుచేసి దిగాడు ఒక్క క్షణం ఆగి ఆ ఇంటి వైపుకి చూసాడు అనిర్వచనీయమైన ఆనందంతో మేను పులక రించింది

జీపు ఆగిన శబ్దానికి యిరుగు పొరుగులు తొంగి చూస్తున్నారు

మెట్లెక్కి తలుపు దగ్గర ఆగిన గోపాల్ "మాష్టారూ!" అని పిల్చాడు

'ఎవరూ?' అంటూ పక్కనున్న కళ్ళజోడు అందుకుని వధిలోకి వంగి చూసాడు తారకంగారు

"నేను మాష్టారూ! మీ శిష్యుడిని, పరాశరంగారి అబ్బాయి గోపాల్ ని' అంటూ దగ్గరగా వచ్చి తారకం గారి కాళ్ళని తాకి పక్కనే కూర్చున్నాడు

నువ్వాబాబూ! ఎంత పెద్దవాడి వయ్యావోయ్! ఎప్పు డొచ్చావు? నాన్నా, అమ్మా బాగున్నారా? చెల్లాయిలు ఏ వూళ్ళల్లో వున్నారు? అంటూ ప్రశ్నమీద ప్రశ్న వేస్తూ పక్కనే కూర్చున్న తన చేతుల్ని ఆప్యాయంగా నిమురుతున్న తారకంగారి వంక చూసాడు గోపాల్

పదిహేనేళ్ళల్లో ఆయనలో ఎంతో మార్పు వార్ధక్యంతో పాటు అనారోగ్యం ఆయన ఆకారాన్నే మార్చేసింది ఓ కాలూ, చెయ్యీ స్వాధీనం లేవు పడక్కుర్చీలో కూర్చున్న తారకంగారు, మంజా! మంచినీళ్ళు పట్రా ఎవరొచ్చారో చూడమ్మా! మనింటికీ అంటూ కేక వెయ్యగానే మంచినీళ్ల గ్లాసుతో వచ్చింది మంజ పిలక జడా, మోకాళ్ళ క్రిందదాకా గౌనుతో చిన్నపుడు తనతో ఆటలాడిన మంజాలేనా?! అన్నట్లుగా ఎదిగిన మంజులలో పల్లెటూరి పడుచుతనపు అందం సంతరించు కుంది.

"ఏం మంజూ! బాగున్నావా? నన్ను గుర్తు పట్టేవా? అని అడిగిన దానికి సిగ్గుపడుతు తలూపి మంచి నీళ్ళ గ్లాసు పక్కన పెట్టి వెళ్ళి గుమ్మం దగ్గర నిలబడింది

ఆ మనుష్యుల్లో కాలం తెచ్చిన మార్పు తప్ప మరే మార్పూ ఆ ఇంట్లో కనపడటం లేదు అసలు ఆ ఇంట్లోనే కాదు ఈ వూరే ఏమీ మారినట్లు తనకి అనిపించటం లేదు

తండ్రి ఉద్యోగరీత్యా ఈ వూళ్ళో తమ కుటుంబం తారకం మేష్టారి గారింటి ఎదురింట్లోనే కాపరం వుండటంతో ఈ రెండు కుటుంబాల మధ్య సాన్నిహిత్యం ఎక్కువయింది

స్కూల్లో తారకం మేష్టారంటే పిల్లలందరికీ హడలే ఇంటి దగ్గర మాత్రం మేష్టారి గారంత మంచి వ్యక్తి లేడని పించేది గోపాల్‌కి


తారకం మేష్టారికి నలుగు రాడపిల్లలు అందరిలోకి ఆఖరిది మంజుల తన కన్నా చిన్నది కావడంతో యిద్దరూ కలిసి కబుర్లు, కథలు చెప్పుకుంటూ, కలిసి తిరిగేవారు తారకం మేష్టారు తనకి అర్థం కాని పాఠాలని నయాపైస ఆశించకుండా నిస్వార్థంగా గంటల తరబడి యింటి దగ్గర చెప్పేవాడు ఆ విధంగా కూడా గోపాల్‌కి ఆయనతో చనువు పెరిగింది

తను ఎనిమిదో తరగతి చదువుతూ వుండగా తండ్రికి బదిలీ కావడంతో గోపాల్ కుటుంబం ఆ వూరు వదిలెయ్య వలసి వచ్చింది మళ్ళీ యిన్నేళ్ళ తరవాత ఈ వూరికే ఆఫీసు పనిమీద రావలసి వచ్చింది ఈ వూరి పక్కనే కడుతున్న బ్రిడ్జి నిమిత్తం తన నీ వూరు పంపిస్తున్నారని తెలీగానే ఏదో అనిర్వచనీయమైన ఆనందం కలిగింది గోపాల్‌కి చిన్ననాటి స్మృతులు మనసుని స్పందించాయి ముఖ్యంగా తారకం మేష్టారి అభిమానం, ఆప్యాయత గుర్తొచ్చి, వూళ్ళో దిగిన దగ్గర నుంచీ ఎప్పుడెళ్ళి మాష్టారిని చూద్దామా అన్న ఆతృతని చంపుకోలేక గెస్టుహవుస్‌లో దిగగానే స్నానం చేసి తిన్నగా మాష్టారింటికే వచ్చాడు

ఆయన ఆప్యాయత, ఆశీర్వచనమే తనీనాడు యింజనీరవడానికి కారణం విద్యార్థిని సొంత బిడ్డలా ఆదరించి ఆనాడు తనకి నిస్వార్థంగా పాఠాలు బోధించి వుండకపోతే తనింతటి ఉద్యోగస్తుడయ్యేవాడే కాదేమో! మేష్టారు తీర్చి దిద్దిన విద్యార్థులు వేలకి వేలు గడించుకుంటున్నా, తీర్చిదిద్దిన వ్యక్తిలో మాత్రం ఆర్థికంగా ఏమార్పూ కనపడటం లేదు

కుశల ప్రశ్న లయ్యాక 'ఏం బాబూ! పెళ్ళయిందా?

పిల్లలా? అని అడిగిన దానికి, మీకు తెలీకుండా అవుతుందా మాష్టారూ! మొన్ననే కుదిరింది తాంబూలాలు పుచ్చుకున్నారు పెళ్ళి వచ్చే నెల్లోనే! మీరు తప్పక రావాలి పెళ్ళి కూతురిది హైదరాబాద్ పి హెచ్ డి చేసింది అని సిగ్గుపడుతూ చెప్తున్న గోపాల్ భుజం చరిచి, చాలా సంతోషం బాబూ! మీరంతా మా కళ్ళముందు పుట్టి, పెరిగి పెద్ద పెద్ద ఉద్యోగస్తులయ్యారు ఇంకా వృద్ధిలోకి రావాలి నాయనా! నేనీ స్థితిలో నీ పెళ్ళికి రాలేను గానీ నా ఆశీర్వచనాలు ఎప్పుడూ నీ కుంటాయి నాయనా!" అంటూ వంటింటి వైపుకి తిరిగి



కందుకూరి వెంకట మహాలక్ష్మి

మంజూ! వంటయిందా? నాకూ, గోపికీ వడ్డించెయ్యి" అంటూ కూతుర్ని ఆదేశించాడు

చిన్న బల్ల వేసి తండ్రికీ, తనకీ ఆ గదిలోనే అసలైన ఆంధ్రుల వంటకాలతో భోజనం వడ్డించింది మంజు హోటలు మెతుకులు తిని, తిని విసిగి పోయిన గోపాల్‌కి ఆ వంటకాలు అమృతం లాగున్నాయి

భోంచేస్తూ మేష్టారి కుటుంబం గురించి అడిగాడు గోపాల్ పెద్ద పిల్లలు ముగ్గురూ వారి వారి అత్తారిళ్ళల్లో వున్నారు బాబూ! పెద్దల్లుడు తాలూకా ఆఫీసు గుమాస్తా, రెండో అల్లుడు టైపిస్టు, మూడో అల్లుడు టీచరుగానూ వున్నారు ఏదో బాబూ! ఆ ముగ్గురూ వాళ్ళ పిల్లా పాపలతో వాళ్ళ సంసారాల్ని ఈదు కొంటున్నారు ధరలు మండిపోయే ఈ కాలంలో వాళ్ళ కొచ్చే జీతాలు ఏం సరిపోతాయి చెప్పు! నేను మాత్రం ఏం చెయ్యగలను? ఆ ముగ్గుర్ని అత్తవారిళ్ళకి పంపడానికి నా సర్వస్వం ధారపోసాను నా కంటూ మిగిలింది ఈ కొంప ఒక్కటే- వచ్చే పెన్షన్‌తో అతి కష్టంమీద రోజులు గడుస్తున్నాయి నా భార్య పోయాకా యింటి బాధ్యత, మంజుల మీద పడింది దానికి సాయం దేముడు నా కాలూ/ చెయ్యి లేకుండా చేసాడు మంజుకి పెళ్ళి చెయ్యాలి సంబంధాలు చూడాలన్నా నేను తిరగలేను నీలాగే అబిమాన మున్నవాళ్ళు పెళ్ళి కొడుకుల్ని తీసుకొచ్చి పిల్లని చూపిస్తున్నారు వాళ్ళ కోరికల్ని తీర్చే స్థోమతలేక వూరుకున్నాను బాబూ! పిల్లా- సంసార పక్షంగా వుంటుంది చదువా- ఈ వూళ్ళోవున్న దానితో చాలించింది ఈ రోజుల్లో బాగా కట్న మన్నా యివ్వగలగాలి, లేదా పెద్ద చదువు చదివి ఉద్యోగమన్నా చేస్తూ వుండాలి లేదా రంబలాగన్నా వుండి వుండాలి ఈ మూడింటితో పోటీపడలేని మంజుని కాలం ఏమాత్రం కనికరించకుండా పాతికేళ్ళని దాటించేసింది నాయనా! మొన్న ఓ సంబంధం తీసుకొచ్చాడు నా స్నేహితుడు పిల్లని చూసెళ్ళి పది వేలిస్తే వప్పుకుంటా"మని కబురు చేసారు సంబంధం మంచిదే కానీ పదివేలు ఎక్కడినుంచి తేను?! ఇంకా వాళ్ళ కేకబురూ చెయ్యలేదనుకో! ఇప్పుడు నా అనారోగ్యం కంటే నాకు ఎదురైన పెద్ద సమస్యల్లా దీని పెళ్ళే బాబూ! అంటూ మాష్టారు చెప్తున్నప్పుడు తలెత్తి మంజులని చూసాడు ఎటో చూస్తున్న ఆమె ముఖంలో ఏ భావమూ చదవలేక పోయాడు గోపాల్

`ఇంకొంచెం మజ్జిగ పోసుకోండి" అంటూ గోపాల్ ముఖంలోకి చూసి అతనూ తన్నే చూస్తున్నాడని తెలీగానే తల దించేసుకొంది అల్లరిగా, చిలిపిగా, గిల్లికజ్జాలు పెట్టుకుంటూ తన వెంట తిరిగే మంజుల ఈ రోజింత గంభీరంగా, బిడియంగా తనని ఎరగనట్లు ప్రవర్తించడం గోపాల్‌కి ఆశ్చర్యంగానూ, బాధగానూ వుంది

చేతులు కడుక్కుని రాగానే ఓ చేతో తువ్వాలు, మరో చేతో వక్కపొడి తీసుకొచ్చి పక్కనుంచి వెళ్ళిపోయింది

మేష్టారి సమస్యల్ని విన్న గోపాల్ మనసు కలచి వేసింది ఆలోచనలు పరిపరి విధాల పోసాగాయి

తనీనాడు నాలుగు వేలు గడించు కుంటున్నాడు ఎవ్వరికీ సయాపైస పంపక్కర లేదు బ్యాంకిలో వేసుకున్న సొమ్ముతో తారకం మాష్టారికి సహాయపడితే!" అన్న ఆలోచన రాగానే గోపాల్ మనసెందుకో గాలిలో తేలిపోయింది మెల్లిగా ఆయన పక్క కొచ్చి కూర్చుని, మొన్న పదివేలడిగిన సంబంధం ఖాయం చెయ్యండి మాష్టారూ! నేనా కట్నం డబ్బు యిస్తాను పెళ్ళికయ్యే ఖర్చు కూడా నేను చూసుకుంటాను నన్నింతటి వాడిని చేసిన ఋణం కాస్తన్నా ఈ విదంగా తీర్చుకోనియ్యండి, కాదనకండి అంటూ తన చేతుల్ని పట్టుకున్న గోపాల్‌ని చూసి తారకం గారి మనసు ఆర్ద్రమయి కంట్లోంచి జలజలా రాలిన నీటి బిందువుల్ని చూసిన గోపాల్ మనసు చలించి పోయింది

మళ్ళీ రేపొస్తాను మాష్టారు! ఆ పెళ్ళి వారికి ఉత్తరం రాద్దాం, నేను వెళ్ళాలి టైమవుతోం దని చెప్పిన గోపాల్‌ని మూగగానే సాగనంపాడు తారకం గారు

ఏదో అనిర్వచనీయమైన ఆనందానుభూతితో అక్కడి నుంచి బయలుదేరిన గోపాల్ లోపల మంజు కనపడుతుందని, ఆమె ముఖంలోని ఆనందాన్ని కూడా చూడాలని ఆశించాడు కానీ నిరాశే ఎదురయింది

గెస్టుహవుస్‌లో పడుకున్న గోపాల్‌కి చిన్ననాడు ఆడిపాడిన వూరు వచ్చి మేష్టారిని చూసినప్పుడు కలిగిన ఆనందం కన్నా, ఆయనని ఆదుకుని ఆయన సమస్యని పరిష్కరిస్తున్నందుకు కలిగిన ఆనందం రెట్టింపయింది అంతటితో అతని మనస్సాగటం లేదు మాష్టారిని తీసికెళ్ళి పట్నంలో మంచి వైద్యం చేయించాలని కూడా నిశ్చయించు కున్నాడు ఆలోచనలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న గోపాల్ ఆలోచనలు ఒక్కసారి బ్రేక్ వేసినట్లు ఆగిపోయాయి కారణం- ఎవరో తలుపు తట్టినట్లు కావడమే!

లేచి తలుపు తీసిన గోపాల్ స్తబ్ధులా నిలబడి పోయాడు• ఎదురుగా మంజు!! గోపాల్‌కి మతి పోయింది టైము రాత్రి ఎనిమిది కావస్తోంది ఆ వూళ్ళో బోజనాలు చేసి నిద్రకుపక్ర మించేవేళది ఆ టైములో! అందునా మంజుల!! ఉదయం యింటి

కెళ్ళినప్పుడు నోరు విప్పి ఒక్కమాట మాట్లాడని ముగ్ధ ఒంటరిగా తన గెస్టుహవుసుకి రావడమా!!!

తేరుకున్న గోపాల్, 'రా మంజూ! లోపలికి అని అహ్వానించి కుర్చీ చూపించాడు ఆ తరవాత ఏం మాట్లాడాలో అర్థం కాలేదు తలొంచుకుని గోళ్ళు గిల్లుకుంటూ కూర్చున్న మంజులని చూస్తూ కూర్చుండిపోయాడు నిశ్శబ్దం భరించరానిదయింది అఖరికి తెగించి, "ఏం మంజూ! ఇలా వచ్చావు? నాన్నగారి ఆరోగ్యం ఏమన్నా " అన్న మాటల్ని పూర్తి కానివ్వకుండానే "బాగానే వున్నారు నేను వచ్చిన పని వేరు అంది సూటిగా అతన్ని చూసి ఏమిటి?" అన్నట్టు నొసలు చిట్లించి చూస్తున్న గోపాల్‌కి మెడలోంచి పసుపుతాడుని కట్టిన మంగళసూత్రాలని తీసి చూపించింది వెర్రివాడిలా, "అవేమిటి? నీకు పెళ్ళయిందా?! మరి మాష్టారికి .!!" అంటున్న మాటలకి మళ్ళీ అడ్డు వస్తూ, 'అవును నాకు చిన్నతనంలోనే పెళ్ళయి పోయింది ఇంక నా పెళ్ళి ప్రయత్నం చెయ్యకండి' అంది

"అయితే మాష్టారి కెందుకు చెప్పలేదీ విషయం?" అన్నదానికి పేలవంగా నవ్వి, "చెప్పవలసిన అవసరం రాలేదు నాన్న నాకు పెళ్ళి చెయ్యలేరని తెలుసు. అందుకే ఆయనకి చెప్పి బాధించ దల్చుకోలేదు నాన్న తృప్తి కోసం వచ్చిన పెళ్ళివారి ఎదురుగా కూర్చుంటున్నానంతే! ఈ రోజు నా పెళ్ళయి పోయిందని చెప్పవలసిన అవసరం వచ్చింది గనకే, ఈ రాత్రివేళ యిలా వచ్చాను మీరు నాన్న కిచ్చిన మాట విన్నాను. దయచేసి ఆ ప్రయత్నం విరమించుకుని మీ పని కాగానే ఈ వూరి నుంచి వెళ్ళిపొండి "అంటూ లేచింది మంజుల.

"అసలు మాటలు వచ్చా?" అన్నట్టు ప్రవర్తించిన మంజులేనా యింత ధైర్యంగా, నిక్కచ్చిగా మాట్లాడుతుంట! అన్న ఆలోచన అశ్చర్యంతో పాటు, ఆమె బర్త ఎవరు? ఆ కథ ఏమిటి? అన్న సందేహాలు తలెత్తి, తెలుసుకోవాలన్న ఆతురతతో వెళ్ళబోతున్న మంజుకి అడ్డుగా నిల్చి, "నీ భర్త ఎవరు చెప్పు మంజూ! మీ మధ్య

దొడ్డ మనసు

ఏవన్నా కలతలు, గొడవలు వుంటే నేను చెయ్యగలిగింది చేసి మీ కాపరం సరిదిద్దుతాను" అన్న దానికి సూటిగా చూస్తూ, 'మీకా శ్రమ అక్కర లేదు నా భర్త ఎవరో కాదు మీరే" అంది

గోపాల్ ఆ మాటలకి చేష్టలుడిగి శిలలా నిలబడి పోయాడు మంజు మెళ్ళోని మంగళ సూత్రాలని చూస్తూ క్షణ క్షణానికి అతని మెదడు మొద్దుబారి పోయేలా వున్నాయి మంజుల మాటలు

వెల వెలపోతున్న బంగారం రంగులో వున్న రెండు బిళ్ళలకి కన్నాలు కొట్టి తాడు కెక్కించి వున్నాయా మంగళసూత్రాలు

'నేను నీ భర్త నేమిటి? నిన్నెప్పుడు పెళ్ళాడాను?" అన్నాడు కొంచెం కోపంగానే.

'గుర్తు తెచ్చుకోండి గోపాల్! మన వూరి కరణంగారి అమ్మాయి పెళ్ళికి మనందరం అన్నవరం వెళ్ళాం ఆ పెళ్ళయిన మండపంలోనే మన మంతా ఆడుకుంటూ పెళ్ళి కూతురూ, పెళ్ళి కొడుకూ లేచి వెళ్ళగానే ఆ పీటలమీదే మనిద్దరం కూర్చున్నాం ఇంతలో మన స్నేహితులంతా వచ్చి "మీ యిద్దరికీ పెళ్ళి చేస్తాం" అంటూ సోడా సీసాల మూతలకి కన్నాలు కొట్టి, తాడు కెక్కించి మీ చేత నాకు ముడేయించారు అక్కడే పడున్న తలంబ్రాలు పోయించారు మండపం చుట్టూ తిప్పారు ఆ తరవాత నుంచి మనిద్దర్నీ మన స్నేహితులంతా బార్యాభర్తలనే పిల్చేవారు. నువ్వు కూడా అప్పటి నుంచీ భార్యని గదమాయించినట్టే గదమాయించి, అన్ని పన్లూ చేయించుకోడమే కాకుండా, ఈ ఊరి నుంచి వెళ్ళేవరకూ నా పెళ్ళానివి" అనే అనేవాడివి మనం ఎప్పుడు ఏ అట ఆడినా నువ్వు నాన్నగా, నేను అమ్మగా ఆడుకునేవాళ్ళం చూడండి గోపాల్! ఆడదానికి ఒక్కడే భర్త, పుస్తె అన్నది పసుపుకొమ్మయినా, బంగారం దయినా, సోడా బిళ్ళయినా ఏదైనా పుస్తే!! నాకు చిన్నప్పుడే గుడిలో దేముడి సమక్షంలో మీతో పెళ్ళయి పోయింది పల్లెటూరిదాన్ననండి, మూర్ఖురాలి ననండి ఆ పెళ్ళి నా మనసులో శాశ్వతంగా ముద్రపడి పోయింది నేనింక ఎవ్వర్నీ పెళ్ళాడలేను నాకు మీరే భర్త దయచేసి నాకు మరో పెళ్ళి చేసే ప్రయత్నం చెయ్యకండి అలా జరిగితే నేను ఏ నుయ్యో, గొయ్యో చూసుకోవలసి వస్తుందని చెప్పడానికే వచ్చాను వస్తా–" అంటూ చకచకా వెళ్ళి పోయింది

కొయ్యబొమ్మలా మంజూ వెళ్ళిన వైపే చూస్తూ నిలబడి పోయాడు గోపాల్ బుర్ర బద్దలయి పోతోంది. ఏం తోచటం లేదు గతమంతా గుర్తొస్తోంది "మంజూ చెప్పిన మాటలు అన్నీ నిజాలే! చిన్నతనంలో ఆడుకున్న ఎన్నో ఆటల్లో అదీ ఒకటిగా అనుకుని మర్చిపోయాను. మంజూ మనసులో మాత్రం శాశ్వతమైన ముద్రపడి పోయిందన్నమాట పల్లెటూళ్ళల్లో చిన్న వయసులోనే వివాహాలు జరపడం చూసిన మంజు మనసులో ఆ సంఘటన నిల్చిపోవడం సహజం కావచ్చు– కానీ తనిప్పుడేం చెయ్యగలడు? ఏం చెయ్యాలి??" ఆలోచనలతో బుర్ర వేడెక్కిపో సాగింది ఓ పక్క తన పెళ్ళి పన్లు జరిగి పోతున్నాయి ముహూర్తాలు పెట్టారు హే భగవాన్! ఎందుకొచ్చా నీ వూరికి??" అంటూ రెండు చేతుల్తో తల పట్టుకుని కృంగిపోసాగాడు


తెల్లారి లేచిన గోపాల్ ఏదో నిర్ణయాని కొచ్చినవాడిలా లెటర్‌పేడ్ తీసి తండ్రికి, తన కాబోయే భార్య ఉమకి రాత్రి జరిగిన సంఘటన రాసి, చివరగా తన నిర్ణయం కూడా రాసి వేసాడు

తిరుగు టపాలో తండ్రి వద్దనుంచి ఉత్తరం వచ్చింది ప్రారంభం నుంచి, అఖరివరకూ వెర్రి

ఓ ఉగాదీ!

మా నాయకులు అయిదేళ్ళ కోసారి కనిపించి
యోగక్షేమాలడుగుతారు!
నువ్వేనయం సంవత్సరానికొకసారి
మా అతీగతీ పట్టించుకొంటావ్!
నిరుటికీ ఈ ఏటికీ మాస్థితి గతులు అలాగే ఉన్నాయ్
అదిక ధరలతో అతలాకుతలమై
కరువు కాటకాలతో కృంగి పోతున్నాం
కల్తీ రక్కసి పీడ
ధ్వని కాలుష్యపు చీడ
మా గుండెల్ని దడదడ లాడిస్తున్నాయ్
ఈ మధ్యే ఫోటోలు దిగాం
ఓట్ల కోసం, రేషన్ కార్డుల కోసం
ఫోటోల్లోని మా ముఖార విందాలు చూసి
నువ్వు దిమ్మెర పోతావ్
దిగుళ్ళతో కళావిహీనాలైన మొహాలు మావి!
నీ ఏలుబడిలో నైనా మాకు చిరునవ్వులు
ప్రసాదించు ఉగాదీ!
ఆనందాలు పంచు ప్రభవ సంవత్సరాదీ!

–కొడిమెల శ్రీరామమూర్తి



కోపంతో తిట్టిన తిట్లు తిట్టకుండా రాసిన ఉత్తరం ఛదివి మనసు బాదగా మూలిగింది కావాలంటే ధన సహాయం చెయ్యాలి గానీ మూర్ఖపు నమ్మకానికి బలి. కావద్దని, నా మాట కాదన్నావంటే నీకూ, నాకూ చెల్లని చివరిగా రాసాడు

ఇంక యివాళో, రేపో వచ్చే ఉమ వుత్తరంలో ఎన్ని బహుమతు లుంటాయో! అని ఆలోచిస్తూ ఆ ఉత్తరాన్ని పక్కగా పెట్టాడు

మేష్టారితో తన నిర్ణయం చెప్పినప్పుడు మాటలురాని మూగవాడిలా కృతజ్ఞతనంతా చూపుల్లో నింపుకున్నట్లుగా గోపాల్‌ని చూసి తల దించుకున్నాడు తారకంగారి కళ్ళ నుండి జలజలా రాలిన నీటి బిందువులు ఆనందాశ్రువులో వ్యధతో కూడినవో తెలుసుకోలేక గోపాల్ ఆయన రెండు చేతుల్నీ పట్టుకుని కళ్ళ కద్దుకున్నాడు ధైర్యం చెప్తున్నట్లు

ఏ ఆడంబరమూ లేకుండా ఆ వూరి పెద్దల సమక్షంలో గుళ్ళో మంజులని వివాహం చేసుకుంటు న్నాడు గోపాల్

గోపాల్ తల్లి, తండ్రులు రాలేదు తోటి ఉద్యోగులు మాత్రం నలుగు రైదుగురు హాజరయ్యారు

అంతలో వచ్చి ఆగింది టేక్సీ అందులోంచి దిగింది ఉమ గోపాల్ గుండె దడదడలాడింది కాళ్ళు వణకసాగాయి తండ్రి తిట్లు, చీవాట్లు ఉత్తరంతోటే సరిపెట్టాడు ఉమ స్వయంగానే వచ్చింది ఎంత రసాబాసుచేసి అల్లరి పెడుతుందో భగవంతుడా! అని గాబరాపడసాగాడు ఎదురెళ్ళి ఆమె రెండు చేతుల్నీ పట్టుకుని తలొంచుకున్నాడు క్షమించ మన్నట్లుగా ఉమ చిరునవ్వుతో "మంజుల ఏదీ? అంటూ మంటపం వద్దకి నడిచి పెళ్ళికూతురి చెయ్యి పట్టుకుని తీసుకొచ్చి, పీటలమీద కూర్చోపెట్టి తనే మంజుల తరఫున పెద్దగా నిలిచి పెళ్ళి జరిపించడం గోపాల్‌కే కాకుండా ఆ ఊరి వారందరికీ కూడా ఆశ్చర్యం కలిగింది

మధ్యాహ్నం విందు భోజనాలయి వెళ్ళిపోతున్న ఉమకి ధన్యవాదా లర్పిస్తూ "నన్ను మన్నించి ఒక స్నేహితుడిగా గుర్తుంచుకోండి ఉమా! అంటూ చేతులు జోడించి నమస్కరిస్తున్న గోపాల్‌ని చూసి చిరునవ్వుతో చూడండి గోపాల్ పెళ్ళిళ్ళు స్వర్గలోకంలో అవుతాయని పెద్దలు చెప్పింది నిజమని ఋజువయింది అది తెలిసి అర్థం చేసుకోలేని వారు కొందరున్నారు ఇక్కడ మూడు రకాల మనస్తత్వాల మధ్య మీరు యిరుక్కున్నారు మీ బాధ నేను అర్థం చేసుకోగలను పట్నంలో పుట్టిపెరిగినదాన్ని నా ఆలోచనలు వేరు పల్లెలో పుట్టి పెరిగిన మంజుల ఆలోచనలు వేరు ఆమెవి ఒక పరిధిలోనే వుంటాయి ఆమె బాహ్య ప్రపంచాన్ని చూడలేదు పెరిగిన వాతావరణాన్ని బట్టి మనిషి యొక్క మనస్తత్వం ఆధారపడి వుంటుంది పల్లెల్లో పిన్న వయసులో వివాహాలు యిప్పటికీ జరుగుతున్నాయి అవే చూసిన మంజుల మనసులో ఆనాటి సంఘటన నాటుకుపోయింది 'దాంతో మిమ్మల్నే భర్తగా ఆరాధించడం సహజం ఇక పోతే నా విషయం-పట్నవాసాల్లో ఎన్నో పెళ్ళిళ్ళు పీటలమీదవి కూడా తప్పిపోవడం చూసిన నాకు యిదేమీ పెద్దగా బాధించడం లేదు చదువుకుని ఉద్యోగం చేసుకుంటున్న నాకు పెళ్ళవడం కష్టం కాదన్నది నా అభిప్రాయం నా కా ధైర్యం వుంది ఇక మీ తల్లి తండ్రుల విషయం వాళ్ళు మనకంటే ఒకతరం ముందు వ్యక్తులు మీరిలా వివాహం చేసుకోడం వారి పెద్దరికాలకి భంగ మన్న దృష్టితోటే , కుదిరిన సంబంధం చేసుకోకపోవడం నలుగుర్లో తలవంపు లన్న దృష్టితోటే వారు మిమ్మల్ని మందలించి వుంటారు చూడండి! అంతా వారివారి మనస్తత్వాలని బట్టి నిర్ణయాలు తీసుకుని ప్రవర్తించారంతే! తల్లి తండ్రులకి బిడ్డలమీదొచ్చే కోపం తాత్కాలికమే! మీరు కొడుకు మంజు కోడలూ కాకపోరు వెళ్ళి వారి ఆశీర్వాదం పొందండి మీలాంటి ఉన్నత ఆదర్శ భావాలుగల యువకులు కొందరన్నా వుంటే దేశంలో మేష్టారు వంటి తండ్రులకి కొందరికన్నా సమస్యలు తీరతాయి కాలేజీలో లెక్చర్లివ్వడమే కాదు ఇలా ఆచరణలో పెట్టే మిమ్మల్ని మీ ఔదార్యాన్ని ఎంతో హర్షిస్తున్నానే తప్ప నిందించటంలేదు మీ దొడ్డ మనసుకి జోహార్లు అంటూ శలవుతీసుకుని టేక్సీ ఎక్కుతున్న ఉమని చూస్తూ దొడ్డ మనసు నాదికాదు ఉమా! నిండు హృదయంతో నన్నర్థం చేసుకున్న మహా మనిషివి నువ్వు దేవతవి నీదే దొడ్డ మనసు అంటూ తృప్తిగా ఊపిరి పీల్చాడు 'గోపాల్ □



ఈ 'వేమన' పద్యాలు



హీన గుణమువాని నిలు చేరనిచ్చిన
నెంతవానికైన నిడుము గలుగు
ఈగ కడుపు జొచ్చి యిట్టట్టు చేయదా
విశ్వదాభిరామ వినుర వేమ

అభిమాన తారలపై అభిప్రాయం

నేను దాసరి అభిమానిని స్వర్గం నరకంతో ప్రారంభమయిన ఆయన నట జీవితం దినదిన ప్రవర్ధమానమై ఎం. ఎల్. ఏ. ఏడుకొండలు స్థాయికెదిగింది ఆయన జాక్ ఆఫ్ ఆల్ కాదు మాస్టర్‌ఆఫ్ ఆల్ ఆర్ట్స్ ఆయన నటించలేని పాత్రలేదు చేపట్టని ప్రక్రియలేదు కథ, మాటలు పాటలు ... ఎక్కడెక్కడ అని ... అత్యంత


ప్రతిభావంతంగా నిర్వర్తించగల ... ఆయన. పోలీసు వెంకటస్వామి వంటి పాత్రలు దాసరికి తప్ప వేరొకరికి చేతకావు అన్న రీతిలో నటించారాయన. కథలో ఏమాత్రము జనరంజకంగా లేని పాత్ర సైతము, దాసరిగారు నటిస్తే అమిత జనరంజకంగా తయారవుతుంది. ఆయన తన నటనా విశ్వరూపాన్ని ప్రదర్శించిన ఏకైక చిత్రం ఎం. ఎల్. ఏ. ఏడుకొండలు. శ్రీ దాసరికి కళాప్రపూర్ణ బిరుదమునిచ్చి మనల్ని మనం సన్మానించుకున్నామని నా అభిప్రాయం. శ్రీ దాసరి నటనని వృత్తిగా స్వీకరించలేదు. కానీ, ఆయనే కనుక నటనని వృత్తిగా స్వీకరించి ఉంటే ఆచంద్ర తారార్కం ఆంధ్రావళి మరచిపోలేని మహా నటుడయ్యేవాడన్నది స్పష్టం.

- శీదానాగరాజు, నెహ్రూనగర్, గుంటూరు

* * *

నేటి చలనచిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలుపుకున్న రెబల్‌స్టార్ కృష్ణంరాజు నా అభిమాన హీరో.

నిన్నటి "కటకటాల రుద్రయ్య" వంటి నేటి "తాండ్ర




పాపారాయుడు" వరకు విభిన్న తరహా పాత్రలకు జీవం పోసిన "పులిరాజు" మా కృష్ణంరాజు.

డాక్టర్ కాకపోయినా యాక్టర్‌గా వుంటు డాక్టర్‌వలె కుష్ఠు రోగులకు మంచి మనసుతో వైద్యం చేస్తున్న మంచి మనిషి. అంతే కాకుండా ఇటీవల వరద తాకిడికి గురైన ప్రజలకు పది లక్షల రూపాయలు సహాయం చేసిన దర్మాత్ముడు మా రాజు.


కథాబలం లేని చిత్రాలలో నటించి అభిమానులకు, ప్రేక్షకులకు నిరాశ కలిగించవద్దు అని చిన్న విన్నపం

- టి. జయరామ్, విజయవాడ

* * *

డేరింగ్, డాషింగ్, డైనమిక్ హీరో చిరంజీవి నా అభిమాన నటుడు. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ఏర్పరచుకొని తిరుగులేని హీరోగా వెలుగొందుచున్నాడు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకోగల మేటిదిట్ట. క్లాస్ హీరోగానూ, మాస్ హీరోగానూ కూడా రాణించినాడు. గత సంవత్సరం చిరంజీవి నటించిన కొన్ని చిత్రాలు నాలాంటి అభిమానులకు నిరాశ కల్గించినాయి. కానీ ఇటీవల రాక్షసుడు, దొంగ మొగుడు వంటి హిట్ చిత్రాలలో నటించి మమ్మానందింప జేసినాడు.

అన్ని రకాల పాత్రలు ధరించి, అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకర్షించగలవాడే నిజమయిన నటుడు. కేవలం ఒకే రకమయిన చిత్రాలలో కాక విభిన్నమయిన చిత్రాలలో విభిన్న పాత్రలు ధరించాలని

చిరంజీవిని విజ్ఞప్తి చేస్తున్నాను. జయాపజయాలను లెక్క చేయక ధైర్యంగా వాటిని ఎదుర్కొని మా చిరంజీవి మరింత ఎత్తుకు ఎదగాలని ఆశిస్తున్నాను.


"రాక్షసుడు" చిత్రంలో కన్న తల్లి ప్రేమకోసం తపించే తనయునిగా చిరంజీవి శిఖరాగ్ర నటన సన్నివేశంతో ఆకర్షించింది. "చంటబ్బాయ్"లో నవరస నటన చిందింది. మా హృదయాలలో చిరంజీవి అయినాడు. చిరంజీవి అంటే-

చిన్న పెద్దల్ని
రంజింప జేస్తూ
జీవిస్తున్న
'విజేత'

–యం. ఆర్. ఫ్రాంక్లిన్, యాడికి (అనంతపూర్)

* * *

సూపర్‌స్టార్ క్రిష్ణ నా అభిమాన నటుడు. వరుసగా 4 సార్లు సూపర్‌స్టార్‌గా ఎన్నిక కాబడ్డ శ్రీ నటశేఖర క్రిష్ణంటే నాకెంతో అభిమానం. కారణం ఆయన తెలుగు సినిమా పరిశ్రమలో మరొకరితో పోల్చదగిన వ్యక్తి కాదు మనిషిని పోలిన మనిషి ఉండొచ్చు కాని క్రిష్ణలాంటి తత్వంగల మనిషి ఉండరు నాటి తేనె మనసులు చిత్రం నుండి నేటి తండ్రీ కొడుకుల చాలెంజ్ వరకు ఎన్నో, ఎన్నెన్నో విభిన్న పాత్రలు ధరించి తనకు తానే సాటని నిరూపించుకున్నారు క్రిష్ణ నటించిన ప్రతి సినిమా హిట్ కావాలని నా కోరిక ఈ సంవత్సరం విడుదల అవుతున్న సర్దార్ క్రిష్ణమనాయుడు, జమదగ్ని, విశ్వనాథ నాయకుడు తేనె మనసులు చిత్రాలతో క్రిష్ణ ఇమేజ్ మరింతగా




పెరుగుతుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. క్రిష్ణ సంగీతభరిత చిత్రంలో నటిస్తే చూడాలని ఉంది తన నటనా సామర్థ్యంతో లక్షల అభిమానుల హృదయాలను దోచుకున్న అగ్రకథా నాయకుడు క్రిష్ణ. ఈ కీర్తి ప్రతిష్ఠలు ఇలాగే అతనికి చిరస్థాయిగా నిలవాలని కోరుకొంటున్నాను.

-బి. శ్రీనివాస్, ఏలూరు

* * *

అందాల తార, విశాలనేత్రి భానుప్రియ నా అభిమాన నటి. ఆమె కన్నులలో ఏదో తెలియని ఆకర్షణ, ప్రత్యేకత ఉన్నాయి. నేను అభిమానించేది ఆమె కన్నులనే. ఆ నయనాలతో ఎదుటి వారిని మైమరపించగలదు. ఆజ్ఞాపించగలదు., అల్లరి చేయగలదు. ఏ రకపు పాత్రనయినా అవలీలగా అర్థం చేసుకుని తన నటనా కౌశలాన్ని ప్రదర్శించి సితార, అన్వేషణ, చిరంజీవి, అనాదిగా ఆడది కాష్మోరా మొదలైన చిత్రాల ద్వారా ఆంధ్ర ప్రజానీకాన్ని ఆకట్టుకుంది.

గంభీర పాత్రలో నైనా, చిలిపి పిల్లగానైనా, శృంగార రాణిగానైనా లీనమై నటించే అభినేత్రి భానుప్రియ అతి తక్కువ కాలంలోనే తెలుగు చిత్ర పరిశ్రమలో




విశిష్టమైన స్థానాన్ని పొంది నేడు హిందిలో కూడా అనేక చిత్రాలలో నటిస్తూ ఆలిండియా సూపర్‌స్టార్ అమితాబ్ సరసన హీరోయిన్‌గా నటిస్తున్నదంటే ఆమె గురించి వేరే ఏమీ చెప్పనక్కర లేదనుకుంటా చివరగా ఆమెకిచ్చే సలహా ఒక్కటే "హిందీ చిత్రాల మోజులో తనకు పేరు తెచ్చిపెట్టిన తెలుగు చిత్ర పరిశ్రమను మర్చిపోవద్దు" అని

-బి శ్రీనివాసరావు, ద్రాక్షారామ ☐



అభినేత్రి భానుప్రియ సమాధానాలు

కె శ్రీనివాస్, సద్దిపేట

ప్ర ఆడపిల్ల పుట్టిందని తల్లిదండ్రులు గర్వంగా చెప్పుకొనే రోజు ఎప్పుడొస్తుందంటారు, భానుప్రియగారూ?

జ రేపే రావాలని నేను కోరుకొంటున్నాను శ్రీనివాస్‌గారూ!

బి నాగరాజ్‌రెడ్డి, అంకిశెట్టిపల్లి

ప్ర కళాతపస్వి కె విశ్వనాద్‌గారి దర్శకత్వంలో ఒక కళాత్మక చిత్రంలో నటించి, జీవించాలని కోరుతున్నాను నటించే అవకాశం వస్తుందా?

జ వస్తే అంతకన్నా ఆనందం వేరే ఎదైనా ఉంటుందా?

బి ఎన్ రాజ్, గోపనపల్లి

ప్ర కొందరు సినిమాలు చూసి చెడిపోతారు మరికొందరు సినిమాలు చూసి తెలివి తెచ్చుకొంటారు మీ సమాదానం?

జ మంచీ చెడులు వాళ్ళు వాళ్ళు చూసే సినిమాల బట్టి ఉంటుంది

కె శ్రీనివాస్, అమ్మిపాలెం

ప్ర కీ శే స్మితాపాటిల్ లేని లోటు తీరుతుందంటారా?

జ అది తీరె లోటుకాదు

కె ఉమ, ప్రొద్దుటూరు

ప్ర మీ నటనను చూసి అబిమానించే వాళ్ళంటె ఇష్టమా, లేక 'అందం చూసి అబిమానించె వాళ్ళంటే ఇష్టమా?

జ నటనను చూసి అభిమానించే వాళ్ళంటేనే

ఎ డేవియర్, నెమలి

ప్ర ప్రియగారూ! మీరు హిందీ దోస్తీ దుష్మన్ లో మంచిగా నటించినారు మీకు హిందీ వచ్చా? రాదా?

జ వచ్చు

పి బి విజయలక్ష్మి, అలంపురం

ప్ర ఇటీవల బాలకృష్ణతో రెండు చిత్రాలలో మీరు నటిస్తున్నారని విన్నాము కాని, కొన్ని రాజకీయ శక్తులు మిమ్మల్ని ఆ చిత్రాలలో తొలగించాయని విన్నాము ఎంత వరకు నిజం!

జ అబద్ధం

శ్రీమతి నూర్జహాన్ బేగం, ఒంగోలు

ప్ర ఈ సంవత్సరము మీరు వెరైటీ పాత్రలు పోషిస్తున్నారు అవార్డు రావొచ్చునేమో! దీనిపై మీ కామెంట్ ప్లీజ్!

జ రావచ్చునేమో!

ఉత్తమ ప్రశ్న

జి జానకీదేవి, బరంపురం

ప్ర కొన్ని సినిమాల్లో స్త్రీల సమస్యలకి ఆత్మహత్యే పరిష్కార మార్గంలా చూపిస్తున్నారు అది నాకంత నచ్చలేదు మీ ఉద్దేశ్యం చెప్తారా?

జ: ఏ సమస్యకీ ఆత్మహత్య పరిష్కారం కాదు

గాదె లక్ష్మీ నరసమ్మ, బరంపురం

ప్ర నేటి విద్యార్థులు క్రమ శిక్షణ పాటించకుండా ప్రవర్తిస్తున్నారంటే- దానికి బాధ్యులు పూర్తిగా వారి తల్లిదండ్రులేనంటారా?

జ. తల్లి దండ్రులు కాదు; చెడు స్నేహితులు

అంగర గోపాలకృష్ణ, మండపేట

ప్ర ఉత్తమ ప్రశ్నకు బహుమతిగా మీ అందమైన ఫోటో ఇస్తున్నారు మరి, ఎన్నో ఉత్తమ సమాధానాలిచ్చే మీకు మేము ఏమి ఇవ్వగలము!

జ అభిమానం

ఎ తులసీ రాణి, డోన్

ప్ర నేటి సమాజంలో వరకట్న దురాచారం తొలగిపోవాలంటే ఏం చేయాలి?

జ: మీలాంటి యువతులు ఎదిరించి నిలబడాలి.

కె వెంకటరావు, ఖమ్మం

ప్ర స్త్రీకి స్త్రీయే శత్రువంటారు ఇదెంత వరకు నిజం?

జ ఈర్ష్య, అసూయ, ద్వేషం ఉన్నప్పుడు నిజమే

ఖాజా నుక్ర్యార్ అలీఖాన్, హన్మకొండ

ప్ర వరకట్న వేధింపులు, వాటివల్ల కలిగే చావులపై మీ అబిప్రాయం! ప్లీజ్, కామెంట్!?

జ: వరకట్నమన్న సాంప్రదాయం అమానుషం- రాక్షసం

కె. శ్రీనివాసరావు, మధిర

ప్ర: శోభనం గదిలో వధువు తెల్లచీర, వైవిధ్యంలో కట్టే తెల్లచీరకు తేడా చెప్పరూ, భానుప్రియగారూ.

జ: ముందు 'వైవిధ్యానికి'- 'వైధవ్యానికి' తేడా ఏమిటో తెలుసుకోండి

కె జయశ్రీ, గుంటూరు

ప్ర ఆడది అంటే మాతృప్రేమకు మరో పేరు అంటారు ఒక బిడ్డకి పాలు ఇచ్చే సన్నివేశంలో మీరెలాగ ఫీల్ అవుతారు!

జ తల్లిలా □

కూపన్.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
భానుప్రియ సమాధానాలు

ప్రశ్న : ____________________


____

____

పంపిన వారి పేరు ____________________

పూర్తి చిరునామా ____________________

____



సినిమా చూసి ఒంటరిగా వస్తున్న ఒకామెను సైకిల్ మీద వచ్చిన దొంగ కత్తి చూపించి, బెదిరించాడు 'మర్యాదగా నీ మెడలోని హారం, చేతికున్న గాజులు తీసిచ్చేయ్!'



ఇవి బంగారు నగలు కావు, గిల్టు నగలు," అందామె

నా చేతిలో ఉన్నది కూడా నిజమైన కత్తి కాదు. అట్ట కత్తి!' అన్నాడా దొంగ

* * *

మీకు మధ్యాహ్నం పూట నిద్రపోయే అలవాటుందా?


'లేదండి



సారీ మీకిక్కడ ఉద్యోగం ఇవ్వలేము ఇక్కడ మేమంతా మధ్యాహ్నం వేళల్లో నిద్ర పోతూంటాం మీరొక్కరు మేల్కొనుంటే బాగుండదు

* * *

ఒక మేస్టారు తపాలాపీసు గురించి పాఠం చెప్పాక ఒరేయ్, గోపీ! ఉత్తరాలను ఎక్కడ పోస్టు చెయ్యాలీ?' అని అడిగాడు



'మా అక్కయ్యేమో తను ఇచ్చే లెటర్‌ను ఎదురింటి అబ్బాయి కామేశం కిటికీ వద్ద ఉంచమంటూంటుందండి, అని జవాబిచ్చాడు గోపి

* * *

ఒక మందు బాయి అమాంతంగా ఒక టాక్సీలో కూలబడి, డ్రయివర్! ఆ బస్‌ను వెంబడించు ఆ కండక్టర్ నాకు పది పైసల చిల్లర ఇవ్వాలి ఈ త్వరగా!' అన్నాడు

* * *

మీ పక్కింటాయన అనవసరంగా లేనిపోని గొడవ చేస్తున్నాడన్నావుగా! ఇదుగో – ఈ పహిల్వాన్‌కు వంద రూపాయలిస్తే, మీ




పక్కింటాయన్ని చితకబాదేస్తాడు

అయ్ బాబోయ్! మా పక్కింటాయన ఈయనే!'

* * *

వెల్లకిలా పడుకుంటే, ఆకాశం విరిగి నెత్తిన పడ్డట్లు కల వస్తోంది. డాక్టర్!




ఐతే, బోర్లగిల పడుకో!'

అలా కూడా ఒకసారి పడుకున్నానండి అప్పుడు భూమి బీటలు వారినట్లు కల వచ్చింది '

* * *

ఏరా, వెధవా! హోంవర్క్ చేయకుండా బడికి వచ్చావా?

సార్! మాటలు తిన్నగా రానీయండి. ఐదు వందలు డొనేషన్ ఇచ్చి నేను ఈ క్లాసులో సీటు




సంపాదించాను. తెలుసా?

"ఓరి వెధవన్నర వెధవా! నేను పది వేలు లంచమిచ్చి ఇక్కడ టీచర్ ఉద్యోగం సంపాదించానురా!"

* * *

'ఇచ్చిన డబ్బును మళ్లీ తీసుకునే అలవాటు నాకు లేదు '

ఆ విషయం నాకు బాగా తెలుసు



ఎలా తెలుసు?

పోయిన సారి ఎలెక్షన్లప్పుడు కట్టిన డిపాజిట్ మీ చేతులకు మళ్లీ రాలేదుగా?

* * *

ఒక దొంగ అర్ధరాత్రి ఒక ఇంట్లో దూరాడు భార్యాభర్తలను బెదిరించి స్తంభానికి కట్టేసి,



బీర్వాలో ఉన్న నగలు, నగదు అంతా తెచ్చి పడేసి, వాటి లిస్టు తయారు చేశాక ఈ కాగితం మీద మీరిద్దరూ సంతకం పెట్టాలి, అన్నాడు

"ఎందుకు?" అన్నారా దంపతులు ఏడ్పు ముఖంతో

వీటిల్లో నేనేదైనా చిన్న ఇంట్లో ఇచ్చేశానని నా పెళ్ళాం అనుమానిస్తుంది గనుక, అన్నాడా దొంగ

(సేకరణ జి వి జి)

పాఠకులకు ఉగాది శుభవార్త!



లవ్, ఫిలాసఫీ, సెక్స్, క్రైం, పాలిటిక్స్
ఎడ్యుకేషన్, కాటేజ్ ఎడ్యుకేషన్, సైన్స్, రెలిజియన్
మ్యూజిక్, పొయిట్రీ, డాన్స్, డ్రామా, ఆర్ట్స్, సివిక్‌లైఫ్, హంటింగ్...

ఒకటేమిటి? ఏది కావాలంటే అది -
ఆనాటికీ, ఈనాటికీ, ఏనాటికీ

పండితుల్నేకాక సామాన్య పాఠకుల మనసుల్ని
సైతం 'థ్రిల్ చేయగల థ్రిల్'ఉన్న ఏకైక **నవల!**

ఏభై ఏళ్ళక్రితం 'ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక'లో
సీరియల్‌గా అపూర్వ సంచలనం సృష్టించిన అక్షర దృశ్యం!

కవిసమ్రాట్

విశ్వనాథ సత్యనారాయణ


మనకందించిన

వేయిపడగలు

వచ్చే వారం నుంచే
వారం వారం
సీరియల్‌గా....

ఆంధ్రసచిత్రవారపత్రిక

1986 సినిమా బాలట్ ఫలితాలు



ఉత్తమ నటుడు
కమలహాసన్




ఉత్తమ నటి
విజయశాంతి



ఉత్తమ దర్శకుడు
విశ్వనాధ్




ఉత్తమ సంగీత దర్శకుడు
ఇళయరాజా



ఉత్తమ సహాయనటుడు
రాజేంద్రప్రసాద్



ఉత్తమ సహాయనటి
శారద



ఉత్తమ హాస్య నటుడు
సుత్తివేలు



ఉత్తమ హాస్యనటి
శ్రీలక్ష్మి

ఉత్తమ చిత్రం

స్వాతిముత్యం

బాలట్ విజేత లందరికీ
మా ప్రభవ ఉగాది
శుభాకాంక్షలు!

(ఫొటోలు : ఉమా మహేశ్వర్)

బాలట్ విజేతలతో కొన్ని నిమిషాలు...

"ఇతరులకు తోడ్పడాలి" కమలహాసన్

"ఇంతవరకు 142 చిత్రాలలో నటించాను. వాటిలో చక్కని చిత్రాలెన్నో ఉన్నాయి. 'స్వాతి ముత్యం' విడుదలయ్యాక నా పేర అభిమాన సంఘాలు స్థాపిస్తామంటూ ఉత్తరాలు రాసేవారి సంఖ్య ఎంతో పెరిగింది. ఈ సంఘాల వారు సమాజ సేవకు కూడా పూనుకోవాలి. నేత్రదానం, రక్తదానం



లాంటివి చేయాలి. తమిళనాడులో నా అభిమానులు ఏడువేల మందికి పైగా నేత్రదానం చేస్తూ పత్రాలు రాసిచ్చారు. పేదలకు వస్త్రదానాలు చేశారు. వరకట్నం ఇచ్చి పుచ్చుకోమని హామీ ఇచ్చారు. వీటితో పాటు జాతిమత కుల విభేదాలను విస్మరించి, సమైక్యతతో సేవ చేసే వాళ్ళే సిసలైన నా అభిమానులు" అన్నారు కమలహాసన్.

కళాతపస్వి కె. విశ్వనాధ్

"జాతీయ స్థాయిలో జరిగే 'ఇండియన్ పెనోరమా'కు ప్రాంతీయ కమిటీ గత ఏడు ఎంపిక చేసిన నాలుగు తెలుగు చిత్రాలూ తిరస్కరింప బడడం భారతదేశం మొత్తం మీద అత్యధిక సంఖ్యలో చిత్రాలను నిర్మించే తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని అన్యాయం. 'పెనోరమా' కమిటీలో ఒక్క తెలుగు వ్యక్తికైనా ప్రాతినిధ్యం లేకపోవడం దురదృష్టకరం," అన్నారు తెలుగు భాషనుండి మొట్ట మొదటిసారి ఆస్కార్ అవార్డుకు ఎంపికైన "స్వాత ముత్యం" దర్శకుడు 'కళాతపస్వి' కె. విశ్వనాధ్.

ఆయన చిత్రాలలో సంప్రదాయం మాధుర్యం కొలువుతీరి ఉంటాయి. కథతో పాటు అంతర్లీనంగా శ్రుతిమించని హాస్యం ఉంటుంది. ప్రతి చిత్రంలోనూ కొత్తదనం కొట్టొచ్చినట్లు కనిపిస్తూంటుంది.

ఆయన చిత్రాలలో చిన్న పాత్ర లభించినా-



అదృష్టంగా భావిస్తారు చాలామంది కళాకారులు. ఖాకీ దుస్తుల్లో కార్మికుడుగా కనిపిస్తూ, హావభావాలు, ఉచ్చారణ అన్నీ స్వయంగా అభినయించి చూపిస్తారు. ఆయన చూపిన వాటిలో పదిశాతం చేసినా చాలు- ఏ తారకైనా ఎంతో పేరొస్తుంది.

ఉత్తమాభిరుచి గల నిర్మాతలే ఆయనతో చిత్రాలు తీయాలని ఉవ్విళ్ళూరుతారు. ఆయన డేట్స్ కోసం ఎంత కాలమైనా ఆగుతారు. ఆయనకే అన్ని బాధ్యతలూ అప్పగిస్తారు. ఆయన ఏకాగ్రతతో కృషి చేస్తారు. తనకు కావలసిన ఎఫెక్ట్ రాబట్టుకోడానికి ఎక్కడా రాజీపడరు. ఆ కార్యసాధనలో గంభీరంగా పైకి కనిపించినా ఎంతో మంచి మనసున్న మహామనీషి కె. విశ్వనాధ్.

తెలుగు చిత్ర నిర్మాణంలో ఊహకు అందనంత వేగం పెరిగిపోయింది. ఎంత త్వరగా సినిమా తీస్తే, అంత గొప్పగా భావించే అవాంఛనీయమైన స్థితికి చేరుకుంది గనుకే నాణ్యత ఎక్కడా కనిపించడం లేదు.

కాలంమారినా, ప్రేక్షకుల అభిరుచులు మారినా చిత్రసీమ మనుగడకు కళాత్మక చిత్రాల అవసరం కూడా ఎంతో ఉందని నిరూపించారు కె. విశ్వనాధ్. అశ్లీలతకు, అసభ్యతకు దూరంగా ఉండే చిత్రాలనే రూపొందిస్తున్నారు.

దర్శకునిపేరు, సంస్థపేరు చూసి ప్రేక్షకులు సినిమాకు వెళ్ళడం కె. విశ్వనాధ్, పూర్ణోదయా సంస్థ విషయంలోనే! అత్యుత్తమ చిత్రాలను నిర్మించాలనే దృక్పథాన్ని మార్చకుండా తెలుగు చిత్రాలకు అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించిపెట్టిన ఏడిద నాగేశ్వరరావు ఎంతైనా అభినందనీయులు.

వీరిద్దరి సమ్మేళనం సజీవ స్రవంతిగా సాగుతూనె ఉంటుంది...

★ ★ ★

దర్శకత్వం చేపట్టబోతున్న "విజయశాంతి"

"గత సంవత్సరం 'శ్రావణ సంధ్య, ముద్దుల క్రిష్ణయ్య, అరుణ కిరణం" చిత్రాలు నాకు మంచి పేరును తెచ్చిపెట్టాయి. విశ్వనాధ్‌గారి దర్శకత్వంలో నటించాలనే నా కోర్కె ఇంతకాలానికి నెరవేరింది. ఏడిద నాగేశ్వరరావుగారు నిర్మించే పూర్ణోదయావారి ఈ చిత్రంలో దేవాలయంవద్ద పాదరక్షలకు కాపలాకాచే యువతిగా నటిస్తున్నాను. 'ప్రతిఘటన' చిత్రంలాగా ఈ వెరైటీ పాత్ర కూడా నాకు మంచిపేరు తెచ్చిపెడుతుంది. ఇదే చిత్రాన్ని విశ్వనాధ్‌గారి దర్శకత్వంలోనే హిందీలో పి. మల్లికార్జునరావుగారు నిర్మిస్తారు. అందులో కూడా




ఆ పాత్రను నేనే ధరిస్తాను. అది నా తొలి హిందీ చిత్రమవుతుంది. త్వరలోనే ఒక చిత్రాన్ని డైరెక్ట్ చేయబోతున్నాను," అంది విజయశాంతి.

ఆల్‌రౌండర్ రాజేంద్రప్రసాద్

"టాలెంట్ ఉన్న నటుడికి ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని విశ్వసించే వారిలో నేనొకణ్ణి. మంచి ఆర్టిస్ట్‌గా పేరు తెచ్చుకోవాలని మొదట్నుంచీ ఎంతో కృషి చేశాను," అన్నారు రాజేంద్రప్రసాద్.

బాపు దర్శకత్వంలో "స్నేహం"తో చిత్ర రంగంలో ప్రవేశించి, వేజెళ్ల చిత్రం "ఈ చరిత్ర ఏ సిరాతో"తో



స్థిరపడి, వంశీ "ప్రేమించి పెళ్ళాడు" చిత్రంతో హీరోగా ఎదిగిన ఈయన మొదటి దశలో సీరియస్, రెండో దశలో కామెడీ పాత్రలు ధరించి, ఇప్పుడు హీరోగా 30 చిత్రాలలో బుక్ అయ్యారు. "ఈ హీరో పాత్రలు కూడా ఎంతో వెరైటీవి. నాకు ఎన్నో చోట్ల మహిళా అభిమాన సంఘాలు ఏర్పడ్డాయి. ఈ ప్రోత్సాహంతో మరింత ముందంజ వేయగలననుకుంటాను" అన్నారు రాజేంద్ర ప్రసాద్.

(జి.వి.జి)



మరణ మృదంగం లో కార్తీక్, రజని

విశ్వనాథ నాయకుడు ఉగాది కానుక

విశ్వనాత నాయకుడుగా కృష్ణ శ్రీ కృష్ణ దేవరాయ లుగా కృష్ణంరాజు నాగమనాయకుడుగా శివాజీగణేశన్ ప్రతి ఒక్కరూ పోటీ పడి నటించినందు వల్ల ఈ చిత్రం మేం ఆశించిన దాని కన్నా ఎంతో బాగా వచ్చింది ముఖ్యంగా నిర్మాతలు ఖర్చుకు వెనుకాడకుండా కావలసిన హంగులన్నీ సమకూర్చారు కేవలం సెట్స్‌కే ఎనభై లక్షల రూపాయలకు పైగా అయింది నెల రోజుల పాటు ఎకదాటిగా చిత్రీకరణ జరిగిన అపూర్వమైన యుద సన్నివేశాలకు నభై లక్షలకు పైగా అయింది మొత్తానికి రెండు కోట్ల డెబ్బై లక్షల వ్యయంతో

జ్వాలాముఖి లో ప్రశాంతి



సినిమా

అత్యంత బారీ చిత్రంగా తయారైంది ఈ చారిత్రాత్మక చిత్రం తప్పకుండా చరిత్ర సృష్టించి తీరుతుంది అన్నారు దాసరి నారాయణరావు ఈయన స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో వడ్డే రమేష్ నిర్మించిన విజయ మాదవీ పిక్చర్స్ విశ్వనాద నాయకుడు చిత్రంలో జయప్రద సుమలత కె



"పడమటి సంధ్యారాగం"లో

ఆర్ విజయ ప్రభ రాజసులోచన నిర్మల రంగనాద్ శరత్‌బాబు రామకృష్ణ జె వి సోమయాజులు గిరిబాబు ప్రభాకరరెడ్డి త్యాగరాజు ఆదిగా గలవారు పాల్గొన్నారు కొండముది శ్రీరామచంద్రమూర్తి కథ కొండవీటి వెంకటకవి మాటలు జె వి రాఘవులు సంగీతం వి ఎస్ ఆర్ స్వామి చాయ బాస్కరరాజు శిల్పం శీను నృత్యాలు నందం హరిశ్చంద్రరావు – దుర్గా నాగేశ్వరరావు సంయుక్త దర్శకత్వం జి జి కృష్ణారావు కూర్పు వడ్డే కిశోర్ నిర్వహణతో వడ్డే శోభనాద్రి సమర్పణ

రమేష్ సామ్రాట్ చివరి షెడ్యూల్

మా రమేష్ సరసన నటించే కొత్త హీరోయిన్ సోనమ్ ఫిబ్రవరి 21 నుంచి వరుసగా నలభై రోజుల

_జి.వి.జి.

పాటు ఆఖరి షెడ్యూల్ జరుగుతుంది అన్నారు కృష్ణ ఈయన సమర్పణలో జి హనుమంతరావు నిర్మిస్తున్న పద్మాలయా స్టూడియోస్ వారి పై చిత్రంలో శారద రంగనాద్ నూతన్‌ప్రసాద్ రాజేష్, కృష్ణవేణి తదితరు నటవర్గం పరుచూరి సోదరుల మాటలు బప్పీలహరి సంగీతం ఎ ఎస్ ఆర్ స్వామి



ే టాం, విజయశాంతి

చాయ బాస్కరరాజు శిల్పం కోటగిరి గోపాలరావు కూర్పుతో జి ఆదిశేషగిరిరావు నిర్మాణ సారధి ఎస్ ఎ రాజేంద్రసింగ్ దర్శకుడు

సురేష్ ప్రొడక్షన్స్ తదుపరి చిత్రాలు

బాలకృష్ణతో నవదర్శకుడు నాగేశ్వరరావు దర్శకత్వంలో ఇప్పుడొక చిత్రం తయారవుతోంది జూన్ నుంచి నాగార్జునతో నిర్మింపబడే చిత్రానికి ఎ మోహన్‌గాంది వెంకటేశ్ – నాగార్జున కలిసి నటించే చిత్రానికి కె మురళీమోహనరావు వెంకటేష్ హీరోగా ఎ కోదండరామిరెడ్డి దర్శకత్వం వహిస్తారని కళాకారులు సాంకేతిక నిపుణులందర్నీ కొత్త వారినే పరిచయం చేస్తూ ఓ లఘు బడ్జెట్ చిత్రం తీసే సంకల్పం ఉందని నిర్మాత డి రామానాయుడు తెలిపారు



కలెక్టరుగారి అబ్బాయి లో రజని, నాగార్జున

నటుడు చలపతిరావు సమర్పించే చిత్రానికి ఎ మోహన్‌గాంధి దర్శకత్వం

మేలో షూటింగ్ ప్రారంభించి జూలైలో పూర్తి చేస్తాం అన్నారు కేరెక్టర్ ఆర్టిస్ట్ చలపతిరావు ఈయన సమర్పణలో కొల్లి రాదాకృష్ణ నిర్మించే చిత్రంలో బానుప్రియ డాక్టర్ రాజశేఖర్ జగ్గయ్య, నూతన్‌ప్రసాద్ నిర్మల వేలు వై విజయ, చలపతిరావు ప్రభృత నటవర్గం పరుచూరి సోదరుల రచన చక్రవర్తి సంగీతం ప్రసాద్‌బాబు ఛాయ, గౌతంరాజు కూర్పు నిర్వహిస్తారు

చైతన్య రదం లో భానుచందర్, కల్పన



మళ్ళీ టి.వి.లో "రజని" ప్రియా తెండూల్కర్

'రజని' పేరును దూరదర్శని ప్రేక్షకులు మరచి ఉండరు; మరువ లేరు కూడా. సంఘంలోని చీడపురుగుల అన్యాయాలను ఎదిరించి, అవినీతిపరుల ఆట పట్టించే 'రజని' సీరియల్ ద్వారా ఆ సేతుహిమాచల పర్యంతం అందరినీ ఆకట్టుకున్న ప్రియా తెండూల్కర్ సంవత్సరంన్నర తర్వాత మళ్ళీ టి. వి. తెర మీద ప్రకాశించబోతోంది. అది "స్వయంసిద్ధ" అనే కొత్త సీరియల్. ఇందులో నిర్మలగా నటిస్తోంది.

రజనిగా లోకంలోని అన్యాయాలను ఎదుర్కొన్న ఈమె "స్వయం సిద్ధ"లో అత్తగారింట్లో పోరును ఎదుర్కొనే 'నిర్మల'.

తీయని కలలు కంటూ కాపురానికి వెళ్తుంది నిర్మల. భర్తే ప్రత్యక్ష దైవంగా భావించి, మాతృమూర్తి అవుతుంది. శిశువు జన్మించాక ఆమె పరిస్థితి తారుమారవుతుంది. ఎన్నో సమస్యలు, కలతలు.... భర్తతో పాటు అత్తవారింట్లోని వారందరూ తనని పురుగులా చూడడంతో ఆమెలో సహనం నశించింది. ఆత్మగౌరవం ఆమెలో ఆవేశం కల్గించింది. భర్త తోడ్పాటు లేకుండా ఈ ప్రపంచంలో తల ఎత్తుకు బ్రతకలేనా- అనుకుంది, అది నిరూపించడానికి వివాహరద్దు చేసుకుంది. నిరూపించింది. చివరకి భర్తే పశ్చాత్తాపం చెంది, ఆమెను మళ్ళీ ఏలుకుంటాడు.



ఈ సీరియల్ గురించి ప్రియ ఇలా అంటుంది: "ఈ సీరియల్‌ని రాసింది మా నాన్న విజయ్ తెండూల్కర్. ఆయన జీనియస్. అసలు ఇంకో వందేళ్ళ తర్వాత పుట్టవలసిన నాటకకర్త. ఆయనకు మేం ముగ్గురం కూతుళ్ళం. ఆయన మమ్మల్ని అల్లారు ముద్దుగా పెంచారు. మాకు విద్యాబుద్ధులు నేర్పించాక 'ఇక ఎవ్వరి మీదా ఆధార పడకుండా మీ కాళ్ళ మీద నిలుచోండి', అన్నారు. నేను ప్రింటింగ్ ప్రెస్‌లో పని చేశాను. 'ఎర్ ఇండియా'లో ఎర్ హోస్టెస్‌గా పని చేశాను. సినిమాలో అవకాశం రాగానే ఆ ఉద్యోగానికి స్వస్తి చెప్పాను. నా తొలి హిందీ చిత్రం శ్యామ్ బెనగల్‌గారి 'అంకుర్'. 15 మరాఠీ, 4 గుజరాతీ చిత్రాలలో కూడా నటించాను. ఈ విషయాన్ని ఇప్పుడు ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే, మా నాన్న 'స్వయంసిద్ధ' స్క్రిప్టును పూర్తి చేసే వరకు నాతో దాని గురించి ఏమీ చెప్పలేదు. ఉన్నట్టుండి ఒక రోజున ఆ కథ వివరించారు. మర్నాడు అందులోని హీరోయిన్ పాత్రను వేస్తావా- అని అడిగారు. ఆయన తమాషాకు అంటున్నారేమో ననుకున్నా. 'సీరియస్ గానే చెప్తున్నానమ్మా' అన్నారు. పరమానందభరితురాలినయ్యాను. ఇంకో కారణం కూడా ఉంది: మా అమ్మ పేరు కూడా నిర్మలే. కొన్ని సీన్‌లలో మా అమ్మనే ఇమిటేట్ చేస్తున్నా కూడా. ఇది 13 వారాల సీరియల్. నా భర్తగా శేఖర్ కపూర్, నా బిడ్డగా మా అక్కయ్య పాప వుంది, నా స్నేహితురాలిగా 'రజని, రాకెట్' సీరియల్స్‌లో పాల్గొన్న రీటారాణీ కపుల్ నటిస్తోంది." అనే ప్రియా తెండూల్కర్ రంగస్థలోపాసకురాలు. చక్కని కథకురాలుగా, చిత్రకారిణిగా పలు బహుమతులు, ప్రశంసలు అందుకుంది. —(జి. వి. జి.)

"మా పల్లెలో మగాడు"లో రమ్య




సినిమా

శరత్‌బాబు సమర్పణలో "గాంధీనగర్ రెండవ వీధి"

"గూర్ఖాగా రాజేంద్రప్రసాద్ ఒక సరికొత్త తరహా హీరో పాత్రను అత్యద్భుతంగా పోషిస్తున్నాడు. మార్చిలో పక్షం రోజుల షెడ్యూల్ ముగించాం. ఏప్రిల్ షెడ్యూల్‌తో మొత్తం షూటింగ్ పూర్తయి పోతుంది. గాంధీనగర్ అనే కాలనీలో పది కుటుంబాల మధ్య జరిగే సంఘటనలతో ఇదొక హాస్యరస ప్రేమ కథా చిత్రం," అన్నారు పి. ఎన్. రామచంద్రరావు. ఈయన దర్శకత్వంలో జి. రెడ్డి శేఖర్, జె. గోపాలరెడ్డి, పి. పార్థసారథిరెడ్డి నిర్మిస్తున్న సుశీల ఆర్ట్స్ వారి పై చిత్రంలో సమర్పకులు శరత్‌బాబుతో పాటు చంద్రమోహన్, రంగనాథ్, బాలాజీ, వీరభద్రరావు, మల్లికార్జున రావు, హేమసుందర్, జయసుధ, రమాప్రభ, గౌతమి, కాకినాడ శ్యామల, తాతినేని రాజేశ్వరి, ప్రతిభ పాత్రధారులు. జంధ్యాల సంభాషణలు, జి. ఆనంద్ సంగీతం, ఎన్. ఎస్. రాజు ఛాయ, రంగారావు శిల్పం, శివశంకర్ నృత్యాలు, టి. ప్రభాకర్ సంయుక్త దర్శకత్వం, కొల్లి జయరామకృష్ణ సహకార దర్శకత్వం, శీలం చంద్రశేఖర్ – సాయి ప్రొడక్షన్, సాంబశివరావు కూర్పు తెర వెనుక హంగులు.

చిత్ర నిర్మాణంలో 'ఫేడిన్, ఫేడౌట్'ల సంకలనకర్త దేవేంద్రనాథ్



చలన చిత్ర నిర్మాణంలో ఎడిటర్‌ది అత్యంత కీలకమైన పాత్ర ఎన్నో లక్షలు వెచ్చించి చిత్రీకరించిన ఫిలిమ్ బాగాలన్నిటినీ క్షుణ్ణంగా పరిశీలించి, వాటిని సరియైన క్రమంలో ఏర్చి కూర్చే ఎడిటర్ సమర్థవంతుడు కాకపోతే, చిత్రం రసాభాస అయ్యే ప్రమాదముంది అంతవరకు చేసిన ఖర్చు, పడిన శ్రమ అంతా కూడా బూడిదలో పోసిన పన్నీరవుతుంది

ఎడిటింగ్ సృజనాత్మక శాఖ సంకలనకర్తకు ఊహలూ, ఆలోచనలూ ఎంతో అవసరం దర్శకుని భావాలకు తన అభిరుచిని కూడా జోడించి చక్కని ప్రమాణాలు సాధించాలి దర్శకుడు, ఛాయాగ్రాహకుడు కలిసి తీసిన షాట్స్‌ను బట్టి సన్నివేశాల్ని ఏర్పాటు చేయాలి ఒక్కోసారి సన్నివేశంలో లేని ఎఫెక్ట్స్‌ను తీసుకురావడం కూడా ఎడిటర్ చేయగల్గాలి

మనకున్న సమర్థులైన ఎడిటర్‌లలో దేవేంద్రనాద్ ఒకరు ఈయన 1946లో భరణీ వారి రత్నమాల చిత్రం ద్వారా సినిమా రంగంలో ప్రవేశించారు ఎడిటింగ్ గురించి ఎన్నో ఆసక్తికరమైన విషయాలను తెలియజేయగలరు ఎడిటింగ్‌లో వైప్స్, డిసాల్వ్స్ వగైరాల ఆవశ్యకత గురించి ఆయన ఇలా తెలియజేశారు

హీరో బాల్యంలో తండ్రితో ఘర్షణపడి, ఇంట్లోంచి వెళ్ళిపోతాడు తర్వాత వచ్చే దృశ్యంలో ఒక మనిషి టాంగాలో ఆ ఇంటికి రావడం చూపబడుతుంది ఆ తర్వాత కొంత సేపటికి గాని ఆ మనిషి పెద్దవాడైన హీరో యేననీ, అతనితో వచ్చిన యువతి అతని భార్యననీ సంభాషణల వల్లగాని ప్రేక్షకులు గ్రహించ లేరు అంటే ఇల్లు విడిచి వెళ్ళాక అతను వివాహితుడై, ఒక కుమారైకు తండ్రి అయి, దాదాపు పదహారేళ్ళ తర్వాత ఆ ఇంటికి తిరిగొచ్చాడన్న మాట ఈ టైమ్ లాప్స్ కు ప్రేక్షకులు తికమకలు పడకుండా ఉండడానికి మొదటి సీన్‌కు, రెండో సీన్‌కు మధ్య ఫేడౌట్ – ఫేడిన్‌లు ఉపయోగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది

సీన్ ప్రారంభంలో ముందు నల్లగా ఉండి క్రమేపీ బొమ్మ కనిపిస్తుందే – దీన్ని 'ఫేడిన్' అంటారు అలాగే ఆ సన్నివేశం చివరన అస్పష్టంగా ఉండి నల్లగా వచ్చేదానిని 'ఫేడౌట్' అంటారు

ఒక్కోసారి ఒక దృశ్యం తర్వాత మరో దృశ్యం చూపడానికి మధ్యలో నక్షత్రం లాగో, పువ్వులాగో క్రమేపీ పెద్దదవుతూ చూపేదాన్ని 'వైప్' అంటారు

ఒకే సమయంలో రెండూ చూపాలంటే – ఉదాహరణకు హీరోయిన్ ఆత్మహత్య చేసుకునే ప్రయత్నంలో ఎత్తయిన కొండమీద నుంచి కింద ప్రవాహంలోకి దూకబోతూంటే, హఠాత్తుగా హీరో వచ్చి ఆమెను కాపాడుతాడు ఇక్కడ 'మిష్ పాన్' ను ఉపయోగిస్తారు

మరి, వీటిని ఈ రోజుల్లో ఎక్కువగా ఉపయోగిస్తున్నట్లు లేదేమంది? అన్న ప్రశ్నకు కాలానుగుణంగా వచ్చిన మార్పు చిత్ర నిర్మాణంలో వేగం పెరిగింది ఎడిటింగ్ ఘట్టంలో మరింత పెరిగింది హడావిడిగా షూటింగ్‌లు జరిపి, విడుదల తేదీ దగ్గర పడిందని ఎడిటర్‌ను తొందర పెడతారు ఇక రాజీ పడక తప్పదు కదా, ఈ వైప్స్‌కు, డిసాల్వ్స్‌కు కాస్త ఎక్కువ ఖర్చు అవుతుంది అందుకే, కలర్ సినిమాలు వచ్చిన తర్వాత వాటిని పట్టించుకునే నాధుడే లేరు అన్నారు దేవేంద్రనాథ్ నవ్వుతూ

(జి. వి. జి.)



దొరికితే దొంగలు"లో రాధ

మువ్వగోపాలుడు చివరి షెడ్యూల్


జనవరి నెలాఖరుకు ఫస్ట్ షెడ్యూల్ పూర్తి చేశాం లాస్ట్ షెడ్యూల్ ఫిబ్రవరి 15 నుంచి 28 వరకు అన్నారు పై చిత్రాన్ని నిర్మిస్తున్న భారత్ ఆర్ట్ ప్రొడక్షన్స్ అధినేత ఎస్ గోపాలరెడ్డి ఇందులో బాలకృష్ణ సరసన విజయశాంతి, శోభన నాయికలు రావు గోపాలరావు జయచిత్ర, గొల్లపూడి మారుతీరావు వై విజయ అనిత చిలకలాద తక్కిన నటవర్గం గణేష్‌పాత్రో మాటలు సి నారాయణరెడ్డి పాటలు కె వి మహాదేవన్ సంగీతం కె పెదరామలింగేశ్వరరావు శిల్పం, సాహుల్ సాహసాలు రావుశ్రీ సంయుక్త దర్శకత్వం ఎస్ ఎస్ రెడ్డి సహకార దర్శకత్వం శివసుబ్రహ్మణ్యం నృత్యాలతో కోడి రామకృష్ణ స్క్రీన్‌ప్లే దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్నారు. మత ద్వేషాల సమస్యల మీద ఇతివృత్తం హాస్యరసం కూడా తగు పాళ్ళలో ఉంటుంది. మే 28 రిలీజ్ అన్నారు నిర్మాత గోపాలరెడ్డి

కృష్ణ కె. ఎస్. ఆర్. దాస్‌ల ముద్దాయి"

ముద్దాయి నాగేంద్రగా కృష్ణ, ఖైదీలపై ప్రయోగం జరిపే లాయర్‌గా విజయశాంతి నటిస్తున్నారు. ఈ ప్రయోగంతో ఏర్పడిన పరిచయం ప్రణయంగా పరిణమిస్తుంది. చివరి షెడ్యూల్ మార్చి 21 నుండి 31 వరకు , అన్నారు కె. ఎస్. ఆర్. దాస్. ఈయన దర్శకత్వంతో వడ్డే బాలాజీరావు సుమారు ఎనభై లక్షల వ్యయంతో నిర్మిస్తున్న శ్రీ బాలాజీ ఆర్ట్ మూవీస్ "ముద్దాయి" చిత్రంలో కృష్ణ విజయశాంతి, రాధ, శరత్‌బాబు, గిరిబాబు, కన్నడ ప్రభాకర్ వేలు, అరుణ, బేబీ అను వగైరా తారాసందోహం. పరుచూరి సోదరుల రచన వేటూరి- జాలాది గీతాలు, చక్రవర్తి సంగీతం పుష్పాల గోపీ కృష్ణ ఛాయ, బి. చలం శిల్పం, రాజా సాహసాలు. వెంకటేశ్వరరావు కూర్పు, ఎస్. ఆది నిర్వహణతో వడ్డే అంజమ్మ సమర్పించే ఈ చిత్రానికి ప్రత్తి పాటి పుష్పలత, వడ్డే పుల్లయ్య నాయుడు సహ నిర్మాతలు. ఈ చిత్రానికి ఇటీవల నంది హిల్స్‌లో ఒక పాట చిత్రీకరింప బడింది



రుద్రరూపం"లో చంద్రమోహన్ కళ్యాణచక్రవర్తి



'అక్షింతలు'లో కళ్యాణచక్రవర్తి, రమ్య

శ్రీనివాసా ప్రొడక్షన్స్ చిత్రంలో కృష్ణ, శ్రీదేవి

"యర్రంశెట్టి శాయి, ఆకెళ్ళ, విజయ బాపినీడు కలిసి రూపొందించిన రసవత్తరమైన కథతో వచ్చే జనవరి 21 న షూటింగ్ ప్రారంభమై, మార్చిలో పూర్తవుతుంది." అన్నారు అట్లూరి రాధాకృష్ణ మూర్తి. ఈయనా, కొమ్మన నారాయణరావు కలిసి నిర్మించే చిత్రానికి విజయ బాపినీడు దర్శకుడు.

పి. చంద్రశేఖరరెడ్డి దర్శకత్వంలో రమేష్


"రమేష్ స్కోర్ చేయడానికి అనువైన సబ్జెక్ట్," అన్నారు పి. చంద్రశేఖరరెడ్డి. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఆర్ట్ ఇంటర్నేషనల్ అధినేత నహమ్‌లాల్ నిర్మాత. కొంపెల్ల విశ్వం కథకు పరుచూరి సోదరులు సంభాషణలు రాస్తున్నారు.

సినిమా

కృష్ణతో "దొంగగారూ, స్వాగతం"

"మహారణ్యం లాంటి జనారణ్యంలో మనసు, మానవత్వం గురించి చెప్పిన ఓ జ్వాలా కెరటం కథ. ఏప్రిల్, మే, జూన్‌లలో ప్రతినెలా 1–10 తేదీల మధ్య జరిగే షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది." అన్నారు జి. రామమోహనరావు. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో వై. సత్యనారాయణ నిర్మించే శుభోదయా ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి పై చిత్రంలో కృష్ణ, విజయశాంతి, జగ్గయ్య, సత్యనారాయణ, గొల్లపూడి మారుతీ రావు, గిరిబాబు, శుభలేఖ సుధాకర్, వై. విజయ, అన్నపూర్ణ, నిర్మల వగైరా తారాసందోహం. సాయినాథ్ కథ, మాటలు సమకూర్చారు. వేటూరి, చక్రవర్తి, పుష్పాల గోపీకృష్ణ, కోదండం, సత్యం, నాగేశ్వరరావు, సలీం, కె. ఎల్. ఎన్. శాస్త్రి ప్రభృత

"అనామిక"లో కాశీనాథ్, అభినయ



సాంకేతిక వర్గంతో సి. హెచ్. సత్యనారాయణ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.


విజయచందర్ "దయామయుడు"

"సెయింట్ పాల్ జీవిత చరిత్ర ఆధారంగ ఏసుక్రీస్తు ప్రాధాన్యతను తెలియజేసే చిత్రం క్రీస్తు వెనుక నాలుగేళ్ళ అనంతరం ఈ చిత్ర కథ మొదలవుతుంది. జనవరి 27 నుంచి ఫిబ్రవరి 1 వరకు పాండిచ్చేరిలో జరిగిన షెడ్యూల్స్‌తో స్పెషల్ ఎఫెక్ట్స్ మినహా దాదాపు షూటింగంతా పూర్తయినట్లే. మార్చి నెలాఖరుకు పిక్చర్ రెడీ అవుతుంది. ఇతర భారతీయ భాషలన్నిటిలో కాకుండా ఇంగ్లీష్, జర్మనీ, స్పానిష్ భాషల్లో కూడా డబ్ చేస్తాం," అన్నారు విజయచందర్ ఈయన ద్విపాత్రాభినయం చేస్తూ తొలిసారిగ



ఈ సీనులో నువ్వు నీ నటనలో
నవరసాలూ పండించాలి.
అందుకు ఈ ఉగాది పచ్చడి కాస్త తిను!

స్వయ దర్శకత్వంలో 75 లక్షల పైచిలుకు వ్యయంతో నిర్మించిన రాధాచిత్ర వారి పై చిత్రంలో చంద్రమోహన్, వేలు, శ్రీధర్, నారాయణరావు, రాజా కోట శ్రీనివాసరావు, జె. వి. సోమయాజుల ఈశ్వరరావు, కొమ్మినేని శేషగిరిరావు, వీరభద్రరావు సాక్షి రంగారావు, తనికెళ్ళ భరణి, డాక్టర్ తంబ మల్లికార్జునరావు, థమ్, భీమరాజు, శశిమోహన్ సూరి, కర్ణ, శివాజీ, శ్యాంబాబు, అజయ్, కృష్ణ రమ్యకృష్ణ, సంధ్య, స్మిత, గౌతమి, నీరజ విజయరంజని, జయవిజయ, చిలక రాధ నటించారు. మోదుకూరి జాన్సన్ మాటలు సీతారామశాస్త్రి పాటలు, సత్యం సంగీతం, వి సుబ్బారావు ఛాయ, దిలీప్‌సింగ్ – లీలాకృష్ణ శిల్ప శేషు నృత్యాలు, జి. రంగనాథరెడ్డి – సంతానం సంయుక్త దర్శకత్వం నిర్వహించారు. □




దేవీకమల్ మూవీస్
సామ్రాట్
Bhaskar
VIJAYA
కె.రాఘవేంద్రరావు బి.ఏ.,
కె.సి.శేఖర్ బాబు
గణేష్ పాత్రో వేటూరి చక్రవర్తి కె.యస్.ప్రకాష్

సీరియల్

రాగలత

ఘండికోట బ్రహ్మాజీరావు



(గత సంచిక తరువాయి)

నాగరత్నం చెప్పిన ప్రకారమే మరో మూడు రోజుల తరువాత ఆ నాటకమే ఆడారు మా అమ్మ కేకలేసినా ఏదో నచ్చచెప్పి రాత్రి ఎనిమిది గంటలకి నాటకం పెండాలు చేరాను అప్పటికి నాగభూషణం రాలేదు తోవలో కలియనూలేదు నేను వచ్చిన పది నిమిషాలకు నాగరత్నం వచ్చింది ఆమెతోబాటు ఒక ముసలావిడ ఎప్పుడూ ఉంటుంది ఇద్దరూ జట్కా మీద వచ్చారు నన్ను పెండాలు దగ్గిర చూసి ఆమె వేషాలు వేసే చోటికి తీసుకు పోయింది

లోపల పెట్రోమాక్సు లైట్లు వెలుగుతున్నాయి ఆమె అక్కడున్న కుర్చీలో కూర్చొని సావకాశంగా తనతో తెచ్చిన మేకప్ సామాను చిన్నబల్లమీద పెట్టి అద్దం ముందు నిల్చొని పైట సవరించుకుంది

నువ్వెప్పుడేనా నాటకాలు వేశావా? ఆమె అడిగింది

లేదు నాటకాలు చూడడంలేదు వేయడం కూడానా? అన్నాను

మరెందుకీ నాటకానికొచ్చావు?

నాగభూషణంగారు అద్భుతంగా నటిస్తారని అతని రాగాలు వింటే చాలు జన్మ తరిస్తుందని ఎవరినోట విన్నా తెలుస్తోంది

మరే నటుల గురించి నువ్వు వినలేదా?

లేదు వారెవరికీ బిరుదులు కనిపించలేదు పంచి పెట్టిన నాటకం పేపర్లలో మొదటినుంచి చివరి వరకు నాగభూషణంగారి గురించే వుంది

ఈ నాగభూషణం ఎంతకేనా తగును మేనేజరుతో చెప్పి ఆ కరపత్రాలన్నీ తనే వేయించాడు ప్రచారం కోసం ఎంత బాధలేనా పడతాడు

ప్రచారంకన్న కీర్తి అంటే బాగుంటుంది

జరిగిన కథ – 2 రాజశేఖరానికి మిత్రుడు నటనలో గురుతుల్యుడు నాగభూషణం క్షేమ సమాచారంతో క్రమం తప్పకుండా ఉత్తరాలు వ్రాస్తుండే ఆమె దగ్గరి నుంచి తక్షణం బయల్దేరి రమ్మని టెలిగ్రాం వస్తుంది రాజశేఖరం బయల్దేరుతాడు ప్రయాణంలో జ్ఞాపకాలు ముసురుకుంటాయి నాగభూషణానికి వాక్శుద్ధినేర్పి మంచి నటుడుగా రాణింప జేసినది రాజశేఖరమే నాగభూషణాన్ని సంస్కరించడానికి పూనుకుంటాడు రాజశేఖరం

నాగరత్నం నా వేపు చూసింది

నీకు పద్యాలు బాగా అర్థమవుతాయా?

అవునని తల ఊపాను

అప్పుడామె అయిదో ఆరో పద్యాలు చదివింది నాగరత్నం గొంతుక చాల బాగుంటుంది మంచి రాగజ్ఞానముంది అంతకుమించి బాషమీద అధికారముంది ఆమె మాటల్లో అమృతముంది

నాటకాల్లో రసం ప్రధానమైనది దానిని పోషించడమే నటుడి ధర్మం మహారాజు పాత్ర అయినా మామూలు బృత్యుడి పాత్ర అయినా ప్రేక్షకుల హృదయాలను కదిలించకపోతే ప్రయోజనం లేదు అంది ఆమె

అందులో ఆమె నటుడి వేష బాషల గురించికాని రాగజ్ఞానం గురించికాని ప్రస్తావించలేదు ఆమె ఆ రాత్రి నాతో అన్న ఈ మూడు వాక్యాలు నిత్యం స్మరిస్తూనే ఉంటాను వీటి వెనుక ఎంత అనుభవముందో ఎంత శాస్త్ర జ్ఞానముందో తరువాత తరువాత నాకు తెలిసింది

ఇదే నాగరత్నం ఉపదేశించిన మహా మంత్రం!

ఎంతమంది నాగభూషణాలకు ఇది చెప్పినా అర్థం కాదు

అందుకోసమే ఈనాటికి ఆమెనే గురువుగా బావిస్తాను

ఆ రెండోసారి నాగభూషణంతో మాట్లాడడానికి నాకు అవకాశం చిక్కలేదు ఈసారి నాగభూషణం నటనలో కొత్తదనముంటుందని నేను పూర్తిగా నమ్మాను ఈసారి కూడా అతని పోర్షను బాగులేదు

మరి మూడు రోజుల తరువాత అదే నాటకం ఆడించారు మా వూరికి అదే ఆఖరుసారి అన్నారు తప్పక వచ్చి చూచి తరించమన్నారు పల్లెటూళ్లకు కూడా వెళ్లి పేపర్లు పంచుకొచ్చారు నాగరత్నం ఆహ్వానం నా పట్ల ఎప్పటికీ పరిస్తుంది ఆఖరుసారి ఆమెతో కబుర్లు చెప్పాలని ఎదున్నరకే పెండాలు చేరుకున్నాను ఆమె మరో ఇరవైనిమిషాల తరువాత వచ్చింది

నన్ను చూడగానే చాల సంతోషించి లోపలికి తీసుకు పోయింది

బాబూ! ఈరోజు నీకో కొత్త సంగతి చెప్తున్నాను ఈ రాత్రి నువ్వు నాతో శోపాతుడి వేషం వేస్తావు అంది ఆమె

ఆ మాటలు విని నేను ఉబ్బి తబ్బిబ్బవలేదు

నాకేమీ తెలియదు పోర్షన్ రాదు పద్యాలు చదవలేను స్టేజిమీద రసాబాస అవుతుంది మీరు చేసిన ఎన్నిక సరిఅయిందికాదేమో? అన్నాను నేను



నాగరత్నం తడబడలేదు

రాజశేఖరం! కొందరు నటులుగా జన్మిస్తారు నువ్వు వేరే వేషం వేసుకోడం పద్యం కంఠతా పెట్టడం అక్కర్లేదు నువ్వీ నాటకం రెండు సార్లు చూశావు లోహితాస్యుది పోర్షను అంత పెద్దది కాదు అందులో మాటలన్నీ నీకు జ్ఞాపకం ఉన్నవే నాతో మాట్లాడినప్పుడు నువ్వు రమారమి పోర్షనంతా అప్పచెప్పినట్లే ఇటువంటి అవకాశం నీకు మరి కలగదు నిన్ను రంగస్థలానికి పరచయం చెయ్యడం కోసం నేను ఈ ఏర్పాటు చేశాను ముందుగా చెప్తే నీకు చాల సంశయాలు కలగవచ్చునని కిందటిసారి మనం కలిసినప్పుడు.ఏమీ చెప్పలేదు నేను నీ పక్క నుంటాను ప్రామ్టింగ్ చేసే అతను చాల చురుకైనవాడు నువ్వు మరేమీ సందేహించకు చొక్కా షరాయి విప్పు నీకు వేషం వేస్తాను

నేనేమీ జవాబు చెప్పడానికి ఆమె అవకాశ మివ్వలేదు

ఆ రాత్రి నా పోర్షను బాగుందా లెదా అనేది ప్రశ్న కాదు

ప్రేక్షకులు నామీద చెప్పులు విసరలేదు

నాగరత్నం పక్కన నటిస్తుంటే నాకు ఏవిదమయిన బయం కలగలేదు ఆత్రత లేదు కాళ్ళు వణకడం లేదు నటించడం చాల సహజంగా కనిఎంచింది

వేషం వేసుకున్న నాగభూషణం హరిశ్చంద్రుడిగానే కనిఎంచాడు నాగరత్నం ఎంతో మమత పెంచుకున్న చంద్రమతి నేను చేస్తున్నది నటనగా అనిపించలేదు ఆ నాటినుండి పాత్రలో తాదాత్మ్యం పొందడం నా కలవడింది

ఆరోజు నాగరత్నం చాల అద్భుతంగా నటించింది ఊళ్ల ఊళ్ల నుండి జనం వచ్చి పడ్డారు హాలు కిక్కిరిసిపోయింది నాటకం మొదలు పెట్టిన దగ్గిరనుంచి చివరి వరకు మంత్రబద్ధుల్లా మనుష్యులు కూర్చున్నారు నాగభూషణం పద్యాలకు వన్సుమోర్లు కొట్టారు కాని నాగరత్నం నటనకు కళ్లంట నీళ్ళు కార్చారు వారు పొందిన అనుభూతి చాల సహజమైనది వన్సుమోరు కొడితే మళ్లా అటువంటి బావం పొందలేరు పొందిన అనుభూతి తలచుకొని తలచుకొని రసానందం పొందాలి

నాకు ఆ వయసులో ఆ విషయాలేవీ తెలియవు

నాటకం ముగిసి అందరం తిరిగి గ్రీన్ రూములోకి వచ్చాము నాగరత్నం అద్భుతంగా నటించినందుకు ఈర్ష్య పడుతున్నాడు నాగభూషణం

నాటకం అయిపోయిన తరువాత అట్టేసేపు నతో మాట్లాడుతూ కూచో లేదు నాగరత్నం

బాబూ! త్వరగా వెళ్లిపో ప్రజలు నువ్వు ఇంతకుపూర్వం వేసిన లోహితాస్యుడు కాడని పసిగట్టారు ఎన్నందరూ అబినందించడానికి వస్తున్నారు ఇది గొప్పలకు తరుణంకాదు కొన్నాళ్ళు నువ్వెవరో ఎవరికీ



రాగలత

తెలియకుండా ఉండడం మంచిది

తొందరగా ఎట్టలు వేసుకుంటున్నాను

బాబూ! మరో విషయం చప్పడం మరచిపోయాను రేపు మా కంపెనీ వాళ్లందరూ వెళ్లిపోతున్నారు నేను మాత్రం ఎల్లుండి రాత్రి వెళ్తాను ఎల్లుండి ఉదయం తొమ్మిదిన్నరకు నేనుండే లాడ్జికి రా! మళ్లా ఎప్పుడు కలుసామో సరదాగా కొంతకాలం మాట్లాడుకుందాం

నాగరత్నం ఎళ్లిపోతానంటే నా కదో విదంగా అనిఎంచింది కొది రోజుల స్నేహానికే ఆమెయందు అంత గౌరవమా?

దాని కామె సమాదానం చెప్పింది

కొంతమందికి జన్మాంతరాల స్నేహం ఉంటుంది మ యిద్దరి మద్య అటువంటి అనుబందమే ఉందని అమె చెప్పింది

నేను నాటకంలో వేషం వేసినట్లు ఎవరికీ తెలీదు నాగభూషణానికి కూడా తెలిసినట్లు లేదు అతను కొంచెం ఆలస్యంగ వచ్చాడు ఆ సరికే నా వేషదారణ పూర్తి అయి నాగరత్నానికి కొంచెం దూరంలో కూర్చున్నాను అతడు నేను వేషం వేయగలనని కలలో కూడా అనుకోడు స్టేజిమీద అతను ఇతరులు ఎలా నటిస్తున్నారని కొంచెమైనా విచారించడు తనూ తన నటన తన వన్సుమోర్లు తన లోకం ఆఖరు రాత్రి ఆ వూళ్లో నాటక మాడడమేమో అతను అట్టే తాగి రాలేదు ప్రేక్షకులు కోరిన విదంగా వారిని రాగాల మత్తులో ముంచాడు ఆరోజు చాల వన్సుమోర్లు కొట్టారు పల్లెటూరి ప్రజలు

నేను ఇంటికొచ్చి మా అమ్మ పడుకున్న తరువాత కొబ్బరి నూనె ముఖానికి రాసుకొని సున్నిపిండి పట్టించి రంగన్నది కనిపించకుండా కడుక్కున్నాను

దేనికేనా పలితం ఉండక తప్పదు ఆ సంవత్సరం పెద్ద పరీక్షల్లో చాలా మంచి మార్కులు వచ్చి పాసవవలసింది లెక్కలు బాగా చేయక ఇంగ్లీషు అషామాషీగా చదివి పరీక్ష పాసయాను

కాని నాకు విచారం లేదు

జీవితానికి లక్ష్యమంటూ ఒకటి అప్పుడే ఏర్పడింది

ఆమెను కలియడం కోసం రెండు రాత్రుళ్లు చాల మేలుకొని ఆలోచించాను ఆమెతో ఎం మాట్లాడాలి ఎవి మట్లాడకూడదు? ఈ విదంగా ఆందోళన పడడమే మిగిలింది చివరకు ఎ నిర్ణయానికి రాలేక అమె చెప్పేవి వినడం ఉత్తమమనే అబిప్రాయానికి వచ్చాను

ఆమె గోకుల్ లాడ్జిలో రండో అంతస్తులో ఎడమవేపు చివరి గదిలో ఉంటానని చెప్పింది సాదారణంగా అమె ఆలస్యంగ నిద్ర లేస్తుంది అందుచేత తొమ్మిదికి లాడ్జి చేరుకొని సరిగా తొమ్మిదిన్నరకు నాగరత్నం ఎస చేసిన గదికి చేరుకున్నాను

పైన వేరండాలో ఎవరూ లేరు ఎడంచేతిపక్క చివరి గది తలుపు తట్టాను లోపలనుండి జవాబు లేదు మెల్లిగా తలుపు తోశాను తెరచుకుంది

లోపలికి ప్రవేశించిన నేను దిగ్భ్రాంతుడనయాను

నాగరత్నం మంచంమీద పడుక్కొంది ఆమెవంటిమీద నూలు పోగు కూడా లేదు ఆవిదంగా ఆమెను ఎడిచి పైకి వెళ్లడమా ఆమెను లేప బట్ట కప్పుకోమనడమా ఎం చేయాలి?

ఆమె నన్ను తన పుత్రుడిగా బావిస్తున్నది నా తల్లి గౌరవం కాపాడడం ముందు చేయవలసిన పని

మరి ఎ ఆలోచనలు పెట్టుకోకుండా ఆమె కాళ్ల దగ్గరనున్న దుప్పటి తీస ఆమెమీద కప్పాను

ఆమెకు తెలివి వచ్చినట్లుంది కదిలింది

గది నాలుగు పక్కలా చూశాను ఒక మూలనున్న టేబిలుమీద బ్రాందీ సీసా సోడాబుడ్లు ఖాళీవి గళాసులు ఉన్నాయి వాటి పక్కనే సిగిరెట్టు పీకలు పడి ఉన్నాయి

బాబూ! వచ్చి నా పక్కన కూర్చో నాగరత్నం పిలిచింది

మంచంమీద ఆమె పక్కను కూర్చున్నాను

నువ్వు వచ్చేవేళకు స్నానం అవీ ముగించుకొని కూర్చుందామనుకున్నాను మగత నిద్ర తెలివి ఉన్నట్లు లేనట్లు నా శరీరంమీద కూడా నాకు అధికారం లేకపోయింది ఏ తెల్లారురూమునో పడుక్కున్నాను

నేనేమీ జవాబు చెప్పలేదు ఏమి మాట్లాడడానికి నాకు తోచలేదు తలంతా ఖాళీగా ఉంది

మళ్లా ఆమె నిద్రలోకి జారిపోయింది

ఇంతలో లాడ్జి కుర్రాడు తలుపుమీద కొట్టి అడుగుతున్నాడు

అమ్మగారూ! తొమ్మిదిన్నర దాటిపోయింది లేపమన్నారు

నాగరత్నం కళ్లు మూసుకునే అంది

ఒక్క పావుగంట తర వాత వేన్నీళ్లు తీసుకురా తరువాత ఇద్దరికి టిఫిను కాఫీలు మరొక్క పది నిమిషాలలో ఆమె దుప్పటి కప్పుకొని లేచి బాత్ రూములోకి వెళ్లింది

ఆమె బాత్ రూము నుండి పైకి రావడానికి పది నిమిషాలు పట్టింది ఆ పది నిమిషాలు నేను బాధ పడ్డాను బల్లమీద బ్రాందీ సీసాలు ఆమె తలగడక్రింద నుండి పైకి స్పష్టంగా కనిపిస్తున్న మూడు వంద రూపాయల నోట్లు నలిగిన ఆమె శరీరం తెలివి లేకుండా చివరకు చీర కట్టుకోడానికి కూడా ఓపిక లేకుండా నిద్ర పోయిన ఆమె దైన్యం తలచుకుంటే నాకు జుగుప్స కలగలేదు ఇంత మంచి ఆమెకు కూడా జీవితం నిలుపుకోడానికి ఈ వృత్తి తప్పలేదు కదా అని బాధ పడ్డాను

ఆమె గదిలోకి వచ్చిన తరువాత నా సందేహాలన్నీ తీరిపోయాయి కుర్రాడు వేన్నీళ్లు తెచ్చాడు గది సర్దుతుంటే ఆమే నన్ను తలగడక్రిందనున్న డబ్బు తీసి మంచం కింద నున్న తన సూట్‌కేసులో పెట్టమన్నది తొందరగా స్నానం చేసి వచ్చి చలువ చేసిన బట్టలు కట్టుకొంది వేగంగా అలంకరించుకుంది

తరువాత గదంతా వెలుగే ఆమె మనస్సుకు మల్లే ఆనందంతో ఆ గది పరిమళించింది

సన్నని రాగం ఆమె గొంతులోంచి వచ్చింది కుర్రాడు తెచ్చిన టిఫిన్ ఇద్దరం తిన్నాము కాఫీలు తాగడం అయిన తరువాత కుర్రాడిని పంపించిన తరువాత ఆమె స్వయంగా వెళ్లి గది తలుపులు వేసింది

బాబూ! ఇప్పుడు మనం హాయిగా మాట్లాడుకోవచ్చు ఇంతకీ అసలు సంగతి అడగడమే మరిచిపోయాను స్టేజిమీద నటిస్తుంటే ఎలా ఉంది నీకు నవ్వుతూ ఆమె అడిగింది ఇద్దరం మంచంమీద ఎదురెదురుగా కూచున్నాం

ఎలా చెప్పడమో నాకు తెలీదు ఎదురుగుండా కూర్చున్న జనాన్ని చూస్తే నాకు దిగులు కలగడానికి బదులు వారేదో నేను చెప్పేవి మీరు పాడేవి వినడానికి ఆతృత చూపిస్తున్నట్లు కనిపించింది నేను నటిస్తున్నానని ప్రేక్షకులను రంజింప చేయాలని నాకు తట్టలేదు ఇంతకుముందు మూడుసార్లు నాటకం చూసానేమో నా పోర్షను ప్రాంప్టింగ్ చేయకుండానే అప్రయత్నంగా జ్ఞాపక మొచ్చింది నాకేం కష్టమనిపించలేదు అన్నాను నేను

ఆమె నా ముఖంలోకి వేయి కళ్లతో చూస్తున్నది

చంద్రమతి నాగరత్నంగారని నాగభూషణంగారు హరిశ్చంద్రుడని నేను లోహితాస్యుడనని- నాకు తట్టలేదు మనం వేరు వేరు దిక్కుల నుండి వచ్చి రంగస్థలంమీద కలుసుకుంటున్నామని నేననుకోలేదు అతడు రాజు మీరు రాణి నేను మీ పుత్రుడిని ఇదే నా మనసులో నిలిచింది

అందుకే నీ నటన అద్భుతంగా వుంది

మీ పద్యాలు మీ మాటలు మీ నటన అంత సమీపంలో ఉండి చూస్తుంటే నా మనసు ఆనంద సంకులమయింది నాకు భయమన్నది కలగలేదు, సరికదా ఏదో ఉత్సాహం పొంగి పొర్లింది

నువ్వు రెండే పద్యాలు చదివావు రెండూ అమోఘంగా చదివావు హాలులో అంతా నిశ్శబ్దం నాకు కూడా ఏదో చెప్పరాని విజయగర్వం

ఈసారి నేనే ఆమె కళ్లల్లోకి జవాబు లేకుండా చూచాను ఆమె కళ్లల్లో వేయి చంద్రుల చల్లదనం ఆమె హృదయంలో ఏదో అనిర్వచనీయమైన అనుభూతి


బాబూ! నేను చాల కాలమయి చింతిస్తున్నాను నాకు పిల్లలు లేరని మా కులంలో సాధారణంగా పిల్లల్ని పెంచుకుంటారు పెంచుకునేది ఆడపిల్లల్ని మగపిల్లలు మా వృత్తికి అక్కరలేదు ఆడపిల్ల అయితే తిరిగి ఈ రొచ్చులోకి దింపి డబ్బు సంపాదించవచ్చు నా కీ వృత్తిమీద మోజు లేదు మనసున్నా లేకపోయినా డబ్బిచ్చినవాడిమీద ప్రేమ చూపించాలి వాడి వెర్రి వికారపు పనులకి ఈ శరీరం వదిలి పెట్టాలి ఆ పనికి రానివాడు మహా రసికుడని మెచ్చుకోవాలి డబ్బిచ్చి ఈ శరీరాన్ని కొనుక్కుంటున్న వాళ్లందరూ పశువులు మరొక ఆడపిల్లను నేను మెచ్చని ఈ వృత్తిలోకి దింపి గొంతుక కోయడం నాకు సుతరాం యిష్టం లేదు

ఆమె చాల ఆవేశంతో చెప్తున్నది వినడమే నా ధర్మం

కాని నువ్వు నాటకంలో నా పక్కను నటించడంతో నా విచారమంతా తీరిపోయింది నా కడుపున పుట్టిన వాడికిమల్లే నువ్వు సంచరించావు నువ్వు నటించావని అంటే సరికాదు నీది నటన కాదు ఎన్ని సంవత్సరాలనుండో నా హృదయాన్ని మెలిపెడుతున్న ఈ సమస్య తీరిపోయింది

ఆమె కళ్లు చెమ్మగిల్లాయి క్రమంగా వాటి నుండి బిందువులు కారుతుంటే ఆమెనన్ను తన హృదయాని కద్దుకొంది వెచ్చటి ఆమె కన్నీళ్లతో నా చెంపలు క్షాళిత మయాయి రెండు చేతులు చాచి ఆమెను కౌగిలించుకొని ఆమె హృదయంలో నా ముఖం దాచుకన్నాను ఆమె నా కన్నీళ్లు తన చీర కొంగుతో తుడిచింది

ఒక్క పది నిమిషాలు ఇద్దరం ఒకరి ముఖాల్లోకి ఒకరం చూచి నిశ్శబ్దంగా ఉండిపోయాం



మనం మళ్లా ఎప్పుడో కలుస్తాం అనుకోకుండా ఇప్పటికిమల్లే కలుస్తాం మనం కలిసే వరకు మనస్సులలో ఈ జ్ఞాపకాలన్నీ ప్రాతఃకాలవేళ మంచు బిందువులు పడి తాజాగానున్న పారిజాతాలవలె పరిమళిస్తూ ఉంటాయి అంది ఆమె

తరువాత ఆవిడ చాల పద్యాలు వినిపించింది శ్లోకాలు వినిపించింది తన గురించి చెప్పింది

ఆవిడ చాల చదువుకొంది సంస్కృతంలో పంచకావ్యాలు పూర్తి చేసింది వాళ్ళది పెద్దాపురం ఆ వూళ్లో ఒక శాస్త్రులుగారు పురాణం చెప్తారు ఆయన బహుశాస్త్రుడు మహా పండితుడు అతని కంఠంలో మార్దవం ఒక సారి విన్న వారు ఎప్పుడూ మరచి పోరు ఆయన నాగరత్నానికి పంచకావ్యాలే కాక నాటకాంతం సాహిత్యమని సంస్కృత నాటకాలన్నీ పాఠం చెప్పారు భరతుడి నాట్య శాస్త్రం బట్టీ పట్టించారు తెలుగు నాటకాలు ఆమెకు కరతలామలకం- ఇంకా వాసుదేవయ్య గారు గాత్రం చెప్పారు వాళ్ల కులం ఆవిడే అప్పాయమ్మ గారు గజ్జెకట్టి అభినయించడం చెప్పారు

ఇన్ని విధాలుగా పాండిత్య మున్నా నాటకాల వేపు ఎందుకు ఆవిడ తిరిగారని నాకు సందేహం కలిగింది

ఆమె ధానికి సమాధానం చెప్పింది ఈ విద్యలన్నీ తానుగా ఆనందించడానికి

రాగలత

బాగుంటాయి సంగీతం నాట్యం ఏ కొద్ది మందినో అలరిస్తాయి కాని జనుల హృదయాలను చేరుకోవాలంటే నాటకం కన్న ముఖ్య మయిన సాధనం లేదు

ఒకచోట ఆమెను గౌరవంగా సంబోదిస్తున్నాను ఒకసారి ఆప్యాయంగా చనువుగా పిలుస్తున్నాను ఈ అనిశ్చయస్థితి నుండి ఆమే నన్ను విముక్తుడిని చేసింది

తల్లికీ కొడుకుకీ మద్య అరమరికలు గౌరవాలు ఎందుకూ!

నాగరత్నం నా పెంపుడు తల్లి నా గురువు నన్ను మనిషిని చేసిన మహామనీషి


* * * * * * * * * *

మెయిలు తుని స్టేషను దాటి పోయింది మద్యాహ్నం రెండు గంటలు పైగా వేళయింది మనసు ఏమీ బాగులేదు పది సంవత్సరాలయి మావాడితో తిరుగుతున్నానేమో చాల బాదగానే ఉంది ఆ మనిషి బాగుండాలని మళ్లీ యదా ప్రకారం నాటకాలు వెయ్యాలని నేను కోరుతున్నాను

హంస వరందాటి పోయింది అన్న వరంలో ఆగింది కార్తీకమాసం సత్యనారాయణ స్వామి వ్రతాలు చేసుకొని చాల మంది పాసింజర్లు అక్కడ ఎక్కారు బండి కదిలి వెళ్తుంటే ఎవరో గొలుసు లాగి ఆపారు అంతా గందరగోళం ఆడవాళ్లొకచోట ఎల్లలొకచోట మగాళ్లొకచోట– మొత్తానికి ప్లాట్‌పారము మీద నున్న నాలుగయిదు వందల మంది బండిలోకి ఎక్కేశారు మళ్లా నేను ఇరుకుగా కుర్చోవలసి వచ్చింది

కిటికీ దగ్గిర కూర్చున్నానేమో అంతగా బాదనిపించలేదు చల్లని గాలి ప్రాణానికి హాయిగా తగుల్తుంది పెట్టె నిండా మనుష్యులు అయినా నా మనసు మళ్ళీ నాగభూషణం వేపు పరుగెడుతున్నది

నాకు చాల కోపం వచ్చింది అంతటి విశ్వాస హీనుడిని మరి చూడదలచుకోలేదు వాడి ప్రాణాలు కాపాడడం కోసం నా కాలు విరగ్గొట్టుకున్నాను వాడికేం తెలుసు నేను చచ్చానో బ్రతికానో వాడికవుసరం లేదు సమయానికి నేను రాకపోతే ఆ వ్యాకరణం మాస్టారు వాడి తల పగులగొట్టేవారే నాటకాలలో వేషం కట్టినంత మాత్రాన ఆడ వాళ్లందరూ లొంగి పై బడతారా? వాడికి సరసమాడడం కూడా తెలీదు మద్యాహ్నం వేళ మంచి నీళ్ళు కావాలని ఇంట్లో ప్రవేశించి తన గురించి చాల చెప్పుకొని ఆమె వెంటే పడక గదిలోకి పోయి మీరు వంకాయకూర బాగా వండుతారని విన్నాను మొదలయిన మాటలాడుతూ ఆమెను మచ్చిక చేసుకో దలచాడు సరస మాడడం సామాన్య మైన పనా? ఏ కొద్దిమందో తప్ప ఆడవాళ్లను సులువుగా బుట్టలో వేసుకోలేరు వాళ్ళు అంత చవక బారయితే వాత్స్యాయనుడు కామసూత్రాలే రాస ఉండేవాడు కాడు



ముడుకు వాచిపోయి రోడ్డు పక్కను అరగంట వరకు ఆ మనిషి కోసం చూస్తూ కూర్చున్నాను ఎప్పటికీరాడు ఒంటెద్దు బండీ ఒకటి వెళ్తుంటే మెల్లిగా బండి వాడి సాయంతో మీదికెక్కి యిల్లు చేరుకునే సరికి ప్రళయమయింది మా అమ్మకు ఏమని చెప్పేది? ఎన్ని అబద్ధాలు చెప్పినా నిజం తెలిసినప్పుడు మనిషి విలువ తగ్గిపోతుంది మా అమ్మతో జరిగిందంతా చెప్పాను యిల్లు చేరిన వెంటనే వైద్యం మొదలయింది చింత పండు పిసికిన ముద్ద సున్నం బెల్లం కాపడాలు ఈ విధంగా వారం రోజులు గడచి పోయాయి మావాడి అంతు పట్టడం లేదు నాకు రోజు రోజుకీ వాడి మీద కోపం పెరిగింది మా స్నేహం పూర్తిగా తెగిపోయే స్థితికి చేరుకుంది ఆ రోజు బాగా చీకటి పడ్డ తరువాత బుర్రకో తువాలు చుట్టుకొని మా వాడు వచ్చాడు నన్ను చూడగనే బావురుమని ఏడ్చాడు ఈ వారం రోజులబట్టీ వాడు నా గురించి బాధ పడుతున్నాడట నాముఖం చూడడానికి చెల్లక ఎరికిగా యింటి దగ్గర కూర్చున్నాడు మనిషి రెండు రోజులుగా పస్తున్నట్లు ఉన్నాడు గెడ్డాం బాగా పెరిగింది ముఖం ఎండి పోయింది వాడు చెప్పిన వాటిలో అసత్యమేదీ లేదు

ఇక నాకు ఎవరిమీద కోపం?

పరీక్షలింకా పదిహేనురోజులే ఉన్నాయి మరి కాలేజీ క్లాసులకు వెళ్లలేదు పరీక్షలయే దాకా మెల్లిగా కాలంగడిపి పరీక్షలయిన వారం రోజుల నుండి మావాడి మీద శ్రద్ధ చూపించడం మొదలు పెట్టాను

ముందు వాడుంటున్న యిల్లు– ఎన్ని సంవత్సరాల నుండో దానికి మరామ్మత్తులు లేవు సరికదా సున్నాలయినా వేయించలేదు డబ్బు మావాడిదే కాని పర్యవేక్షణ నాది– ఇల్లు ఒక దారికి వచ్చే సరికి రమారమి నెల్లాళ్లయింది లంకంతయిల్లు అందులో మహానుబావుడు ఒక్కడు ఉన్నప్పుడుంటాడు లేకపోతే నెలల తరబడి పికరుండదు పాడయిన పెరడు పెరటి గోడ నుయ్యి అన్నీ బాగు చేయించాను ఇంట్లో కొళాయిలు కూడా ఉన్నాయి అంతటితో అయిపోలేదు మేడ గదుల్లో రెండు మంచాలున్నాయి ఒకటి పందిరిమంచం రెండవది పట్టెమంచం పరుపులు ఎండలో వేసి గలీబులు మార్చి దుప్పట్లు కొత్తవి తెచ్చి తలగడలు కుట్టించి– ఈ విధంగా ఎన్నని చెప్పను?

నేను మావాడిని – మాకు చాలా చనువు ఏర్పడడంతో – గౌరవ సూచకంగా పిలుపులు మానేశాం– అందుకోసమే శిష్య ప్రాయుడనైనా వాడిని చాల చనువుగా పిలుస్తూ వ్యవహరించడం మొదలు పెట్టాను బి యే యూనివర్సిటీ పరీక్షలయిన తరువాత రెండేళ్ల పాటు ఒకే దీక్షతో పనిచేశాను

ఇల్లు బాగు పడ్డ తరువాత ఇల్లాలి ఊసెత్తాను దానికి వాడు ససేమిరా ఒప్పుకోలేదు– డాక్టరు లేడిడాక్టరును లెక్చరరు కనీసం మాస్టరమ్మను– ఈ విధంగా తన వృత్తిలోనే రాణిస్తున్న మరొక స్త్రీని పెళ్ళాడడానికి మావాడు భీష్మించుకు కూచున్నాడు నేను కూడా అట్టే ప్రయత్నించలేదు

ఓ నాగభూషణం! నువ్వు నీ పెళ్ళాం పద్యాలు చదువుకొంటూ పాటలు పాడుకుంటూ మేడ గదిలో వేషాలు వేస్తుంటే తిండెవరు పెడతారు?

నా ప్రశ్నకు వాడు జవాబు చెప్పలేదు ఒక స్త్రీని కాదు చాల మంది స్త్రీల స్నేహం కోరవలసినవాడు అందుచేత నా సలహా తోసి పుచ్చాడు

ఇక మావాడి బోజనానికి ఏం చేయాలి?

మా యింట్లో తెచ్చి పెట్టుకోడానికి నాకు మనస్కరించలేదు చాల ముఖ్యమైనది ఆహార సమస్య దాని సమస్యకు నేను పెద్ద ప్రయత్నమే చేయ వలసి వచ్చింది పేదవాళ్ళైనా గౌరవంగా బ్రతకడానికి యిబ్బందులు పడుతున్న కుటుంబ మొకటి నా దృష్టిలో పడింది వాళ్లని తెచ్చి యింట్లో దింపాను వారి నుండి అద్దె తీసుకోకుండా మరో నూరు రూపాయలు నెలకు వాళ్ల కిచ్చి మావాడికి బోజన సౌకర్యాలు కల్పించాను పాత బియ్యపు టన్నం పెరుగు నెయ్యి కాయగూరలు వేళపట్టున బోజనం – ఇవన్నీ మావాడి ఆరోగ్యంలో చాల మార్పులు తెచ్చాయి

(ఇంకావుంది)

శ్రీ ప్రభవ నామ సంవత్సర తారాబలం-రాశిఫలం

ఇది ప్రభవ నామ సంవత్సరం షష్ఠి సంవత్సరములలో ఇది మొదటి సంవత్సరం గ్రహమండలంలో అనేక మార్పులు రానే వచ్చాయి వత్సరాదిపతి చంద్రుడు, మంత్రి కుజుడు, సేనాదిపతి చంద్రుడు, సస్యాదిపతి శుక్రుడు దాన్యాదిపతి బుదుడు, అర్ఘాదిపతి మేమాదిపతి చంద్రుడు రసాదిపతి రవి, నీరసాదిపతి శుక్రుడు పశుపాలకుడు కృష్ణుడు అగుటచే పశుసంతతికి సుబిక్షం వర్షాదిపతి శని యగుట అనావృష్టి రోగ అగ్ని నాయకపీడ చోర యుద్ధబయాదులు కొన్ని ప్రాంతములకు చెప్పనగును కొంతలో కొంత మెరుగైన పలముతే ఉండును శ్రీ ప్రబవ నామ సంవత్సరం శుద్ధపాడ్యమీ సోమవారంతో రేవతీ నక్షత్రంతో ప్రారంబం వాసంత నవరాత్రి ప్రారంబం ఇక మీ రాశి పలం గమనించండి

★ **మేషం** అశ్వని బరణి కృత్తిక 1 పా నకు చెందినది ఈ రాశి ఈ రాశి వారికి ఈ వత్సరాన గురుడు రాహుగ్రహాలు వ్యయమందు శని అష్టమ మందు షష్టమమగు కన్యారాశి యందు కేతుగ్రహ సంచారము ఈ వత్సరమంతయు అదిక వ్యయం ఉద్యోగ వ్యాపారాదులు చిత్ర పరిశ్రమ బారీ వ్యాపారాదులు గలవారికి అదిక శ్రమ అష్టమ శని కష్టపలప్రదాయకుడు అంతరాయములు అడుగడుగునా చెప్పదగిన అంశం చోర బయమున్నది అదిక నష్టము చెప్పదగియున్నది వత్సర మద్య బాగము నుండి శాంతి ప్రశాంతి దనాదాయం పోటీలందు గెలుపు నిర్మాణ కార్యక్రమమందు ప్రగతి రాజకీయంగా కళారంగానుగుణంగా అందం ఆనందం హాయి చేకూరుట నిశ్చయం డాక్టర్లు యాక్టర్లు లాయర్లు ఇంజనీ ర్లకు ఆగస్టు 1987 నుండి ప్రశాంతత చిక్కును గాయక వర్గానికి పత్రికారంగానుబవం గల వారికి మేతే సూర్య నమస్కా రాదులు సుందరకాండ పారాయణ అవశ్యాచరణీయం అందు మూలమున మేలు పొందనగును

★ **వృషభం** అదృష్టవంతమైన రాశి యీ పత్సరం పోటీలందు గెలుపున్నది ఉద్యోగమందు ప్రగతి వృత్తి రీత్యా పెంపు కళారంగాన ఆశించినట్లు ంచవకాశాలు లావదాయకంగా ఆనందదాయకంగా కనిఎంచును గురుని స్థితి లాబమందు రాహు స్థితి అక్కడే సప్తమ శని అపకారిగాడు అందుచేత సర్వేగ్రహ ఎకాదశ స్థానవరదా చవంతు అను న్యాయాన అధికలాబం ఆనందం హాయి అనుకూలం అపూర్వ వస్తు సేకరణకు అవకాశం అందమైన గృహనిర్మాణాలోచనలు దనాడ్యులతో హోదాగల వారితో పరిచయం వృత్తి వ్యాపారాదులందు అబివృద్ధి నొసగును గమనించండి కృత్తిక 2 3 4 పా రోహిణి మృగశిరా నక్షత్ర జాతకులు వృషబరాశిక చెందినవారు ఆరోగ్య రీత్యా శ్రద్ధ వహించి లలితా సహస్రనామ పఠనం అబిషేకాధుల వలన మేలు పొందనగును వత్సరమంతయు సుఖశాంతులతో జరిగిపోవును

★ **మిధునం** మృగశిర ఆర్ద్ర పునర్వసు నక్షత్ర జాతకులు ఈ రాశివారు గురుడు కొంత కాలం రాజ్యమందు కొంత కాలం లాబమందు లోహ రజతమూర్తులలో సంచరించును శని షష్ఠ సప్తమము లందు సంచారం రాహుకేతు గ్రహాల సంచారం లాబదాయకం మే నుండి వత్సరాంతము వరకు సకల శుబములు చేకూరును పత్రికారంగాన పని చేయు వారికి యజమానులకు చిత్రరంగానుబవం గలవారికి గాయనీ గాయకులకు సకల విదాలా శుబప్రదం పరిశ్రమ యందు పరిబ్రమించు వారికి దనదాన్య వసతి వృత్తి యందు ఆదాయం చేకూరును నీలాపనిందలు మద్య మద్య ఆటంకాలు ఆర్ద్రా నక్షత్ర జాతకులకు చెప్పనగును డాక్టర్లు యింజినీర్లకు నటకులకు బారీ వ్యాపారం చేయు వారికి లోహ దాన్య వ్యాపారస్థులకు అనుకూలం మే జూన్ అక్టోబరు నెలలందు అనారోగ్య సూచనలుండవచ్చు అట్లయిన అబిషేకాదులతో ఆరోగ్య సంపదనందనగును ఆనందం వెల్లివిరియును

★ **కర్కాటకం** పునర్వసు పుష్యమి ఆశ్రేషా నక్షత్ర జాతకులు ఈ రాశివారు గురు శని శుక్ర రాహు కేతుగ్రహాలు వత్సరమందు శుబ స్థానములందు స్థితులు ఆరోగ్యబాగ్యం ఆర్థిక సంపద అపూర్వ వస్తు సేకరణ ఆనందం కార్యానుకూలం కనివిని ఎరుగని విదాన దనాదాయం తీర్థాటనం వృత్తి యందు పెంపు ఆరోగ్యాబివృద్ధి చేకూరుట నిశ్చయం తమకో సంతానమునకో చేసిన ఉద్యోగ యత్నాలు జూన్ జూలై నెలలందు నెరవేరనున్నవి కొందరు నూతన వ్యాపారమందు ప్రవేశింపనున్నారు ఇంట వివాహాదులు జరుగును కుటుంబానందమున్నది మూడు పూలారు కాయలుగా పత్సరమంతయు వికాసవంతం

గడుసులోకం




తారాబలం - రాశిఫలం

★ **సింహం** మఘ 4 పా పుబ్బ 4 పాలు ఉత్త 1 పా దానికి సంబంధించిన వారు ఈ రాశి జాతకులు పరాక్రమవంతులు కార్యసాధకులు ప్రభవ యందు తమ ప్రతాపం చూపి మెప్పు పొంది వత్సరమంతయు ఆనందదాయకంగా గడుపగలవారు అయినా అర్ధాష్టమ బాధ తప్పదు గ్రహ జపం అవసరం అష్టమ గురు రాహువుల్లు, ద్వితీయ కేతువుల వలన మధ్య మధ్య ఆటంకములున్నను ఎప్రిల్ ఆగస్టు నవంబరు 88 జనవరి ఫిబ్రవరులందు వృత్తి ఉద్యోగ వ్యాపారాదు లందు మెరుగు ఆరోగ్య సంపద శుభకార్యానుకూలత ప్రాప్తించును దనలబ్ధి గౌరవాబివృద్ధి వృత్తి యందబివృద్ధి గల వత్సరం ప్రబవ సంవత్సరం

★ **కన్య** ఉత్తర 2 3 4 పా హస్త 4 పా చిత్త 1 2 పా ముల వారు ఈ రాశికి చెందినవారు రాశి యందే కేతుగ్రహస్థితి 3 లో శని సప్తమమున రాహు గురుల స్థితి శని స్థితి ఉత్తమ పలదాయకం ఎప్రిల్ జూలై అక్టోబరు 88 ఫిబ్రవరి మార్చి నెలలందు చక్కని సంపద సర్వత్రా అనుకూలత అన్నిరంగాలలో హాయి ప్రశాంతి ఐశ్వర్యాదులు చేకూరును నట గాయక పత్రికా రంగస్థల చిత్రరంగానుబవం గల వారికి సర్వానుకూలతకు ఆస్కారం దనాదాయమున్నది కొందరకు నూతనోద్యోగ ప్రాప్తి దనదాన్య సమృద్ధి విదేశయానం కొంధరకు సబా పత్రికా గౌరవాదులు కొందరకు చెప్పనగును ప్రబవ విబవాబిరామ మగుట నిశ్చయం

★ **తుల** వస్తుతః తులారాశి జాతకులు కళానైపుణ్యం గలవారు చాకచక్యం ప్రదర్శించి కార్యసాదకులగువారు ఎంతకైనను వెనుదీయని వారు మిన్ను విరిగి మీద పడినను చలించువారు గారు చిత్త 3 4 పా స్వాతి 4 పాలు విశాఖ 1 2 3 పాల వారు ఈ రాశి జాతకులు గురుడు షష్ఠమ సప్తమములందు శని రెంట 12 లో కేతువు రాహువు షష్ఠమమందు చాలమందికి అనారోగ్యబయముండును నేత్ర బాద కళత్ర అసౌక ర్యములు ఉద్యోగబయం మానసిక బాదలు చాలమందికి చాల వరకు చెప్పనగును బందు మిత్రులతో శతృత్వం రావచ్చు ఏమయినా మే ఆగస్టు నవంబరు 88 మార్చి నెలలు ప్రశాంతములైనవి ఉద్యోగ వ్యాపారాదులందు అప్రమత్తత అవసరం దుర్గ పూజ శని శాంతి వలన మేలు పొందవచ్చును

★ **వృశ్చికం** విశాఖ 4 పా అనూరాద 4 పాలు జ్యేష్ట 4 పాలలో జన్మించిన వారు ఈ రాశివారు రాశి యందు స్థితగ్రహం శని పంచమగురు రాహువులు లాబ కేతువు ఇక అడ్డు లేక ప్రతాపం చూపవచ్చు మబ్బువిడచిన సూర్యుని లాగు ప్రకాశింపవచ్చు చక్కగ వ్యాపారం చేయవచ్చు వాహనాదులు సాదించుకోవచ్చు ప్రబుత్వ పదవులు అలంకరింపవచ్చు శుబ కార్యములు జరుపవచ్చు రచనలు చేయవచ్చు చిత్రరంగాన ప్రగతి సాధింపవచ్చు ఆరోగ్య రీత్యా పుంజుకొనవచ్చు పంఎణీ బాధ్యత చేపట్టవచ్చు ఎప్రిల్ జూలై అక్టోబరు 88 మార్చి నెలలందు యోగాబివృద్ధి దన వస్తు వాహన సంపదాభివృద్ధి శుబకార్యములు యింట జరుగును క్రమంగా శుబఫల ప్రాప్తి ఆరోగ్యాబివృద్ధికై లలితా జపం అబిషేకాదులు అవశ్యాచరణీయములు



★ **ధనుస్సు** (మూల 1 2 3 4 పా పూ షాడ 4 పాదాలు ఉ షా 1 పా) ఈ రాశికి గురుడు చతుర్ధ మందు రాహుయుతుడు అనుకూలుడే శని సంచారం వ్యయ రాశియైన వృశ్చికమందు అంటే ఏడున్నర సంవత్సర శని యందున్న రాశియని యర్ధం రాహుకేతువులు 88 మార్చి 5 తా వరకు చతుర్ధరాజ్యములందు సంచరించనున్నారు ఆ కారణము వలన కొందరు దనదాన్య సంపత్తి ఆశింపవచ్చు కొందరకు నూత్న వాహన వసతి ఎర్పడును కొందరకు చిత్రరంగమున కళారంగమున సదవకాశములు లబ్యమగును ఉద్యోగులకు వ్యాపారులకు రచయితలకు పత్రికా సంస్థ లందు పని చేసేకొను వారికి అనుకూలము నటగాయకులకు అనుకూల కాలము ఎప్రిల్ మే జూన్ నెల లందు కొందరకు గృహ నిర్మాణ కార్యక్రమం కొనసాగును శ్రామికులకు వత్సరమంతయు మిశ్రమ ఫలదాయకం ఈ రాశివారు మార్చి ఎప్రిల్ జూలై నవంబరు నెలలందు సంభవించు కష్టనష్టములను అనారోగ్యతను శని గ్రహ జపం తిల దానం రుద్రాబిషేకాదుల వలన ఆరోగ్య బాగ్యమునందవచ్చును ఐశ్వర్యమును పొందవచ్చును ప్రబవ వత్సర రాశిఫలం ఈ రాశికి సామాన్యమే అని గ్రహించవలె

★ **మకరం** ఉత్తరాషాడ 2 3 4 పా శ్రవణ 4 పాలు దనిష్ఠ 1 2 పాదాలందు జన్మించిన వారు ఈ రాశికి చెందినవారు గురుడు తృతీయ చతుర్ధములందు సంచారం రాహు కేతువులు తృతీయ బాగ్యరాశులందు సంచారం ఎలాంటి కష్టనష్ట పలములుండవు మూర్తి బేదముల వలన ఒకటి రెండు నెలలు యిబ్బందిగానున్నను వత్సర మంతయు లాబదాయకమే ఆనందదాయకమే అనుకూలదాయకమే అబివృద్ధిదాయకమే ఉద్యోగమందు పెంపు గృహాబివృద్ధి గౌరవ ప్రదంగా మే జూన్ ఆగస్టు నవంబరు 88 ఫిబ్రవరులు జరుగును కొందరు నూతన వ్యాపారం ప్రారంబింపగలరు సబా పత్రికాగౌరవాదులతో విందు వినోదాలతో వత్సరం ముగియును


★ **కుంభం** దనిష్ఠ 3 4 పా శతబిష 4 పా పూ బాద్ర 1 2 3 పాల వారు ఈ రాశివారు సహజంగా నిబ్బరం గలవారు గాంబీర్యవంతులు పట్టు వదలని వారు విశ్వాస పాత్రులు ద్వితీయ తృతీయములందు గురుడు శని రాజ్యమందు రాహు కేతువులు ద్వితీయ అష్టమము లందు 88 మార్చి 5 తా వరకు సంచారం మే జూన్ లందు ఆరోగ్యాదులందు శ్రద్ధ వహించవలె దుర్గా పూజ అవశ్యాచరణీయం కొందరకు ఆపరేషన్ బయముండును నటవిటగాయక వర్గానికి లాబదాయకం ఉద్యోగ వ్యాపారాదులందు పెంపు కొందరకు దర్శకవృత్తి ప్రాప్తి నిర్మాతలకు అధిక లాభం పంపిణీదారులకు మేలున్నది ఆగస్టు నవంబర్‌లందు శుబకార్యానుకూలత గౌరవాభివృద్ధి సుఖ సంపదలు పత్రికా గౌరవం తీర్థాటనాదులు చెప్పనగును వ్యవహార రీత్యా అనుకూలం కొందరకు నూత్న వ్యాపారానుకూలం శుబ ప్రాప్తి

★ **మీనం** పూర్వాబాద్ర 4 ఉ బాద్ర 4 పా రేవతి 4 పా దాలలో జన్మించిన వారు ఈ రాశి జాతకులు గురుడు జన్మ రాశి యందు కొంత కాలం సంచారం ఎమ్మట ద్వితీయమందు రాహు కేతువులు జన్మ నవమములందు శని బాగ్యమందు సంచారం వత్సరమంతయు సుఖసౌఖ్యములు గౌరవప్రతిష్ఠలు వృత్తి యందు పెంపు ఉద్యోగ మందబివృద్ధి విదేశయానమునకు తీర్థాటనమునకు శుబ కార్యతత్పరతకు మిత్ర వృద్ధికి వ్యాపారమందు సముచిత లాబార్జనకు అమూల్య వస్తు ప్రాప్తికి పుణ్యకార్యాచరణమునకు పత్రికా ప్రకటనమున అఖండ లాబార్జనకు ఏప్రిల్ జూన్ ఆగస్టు డిశంబరు 88 జనవరులందు సర్వానుకూలత గలుగును సర్వత్రా విజయప్రదం మహదానందమునకు ఆస్కారమున్నది ఏమయినను జూన్ 15 నుండి ఆగస్టు 17 వరకు 88 ఫిబ్రవరిలో ఆరోగ్య రీత్యా వృత్తి రీత్యా జాగ్రత్త వహింపవలె ఆదిత్య హృదయ పఠనం లలితాంబ పూజాదులచే మేలు పొందనగును

ప్రబవ విజయీబవ అన్నట్లు ఆనందదాయకమగు గాక!
ఆరోగ్యమస్తు ఉత్తరోత్తరాభివృద్ధిరస్తు


—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

Builders' top choice



CHARMINAR Roofing Sheets


- DURABLE
- FIREPROOF
- WEATHERPROOF
- ECONOMICAL



For functional utility, elegance, versatility and fire resistance in building materials...

...think of

flex-o-board





Flex-O-Board, the only high-pressure steam-cured a c board made in the country, is a unique building board with great versatility and unbeatable elegance False ceilings, partitions, panelling, kiosks, signboards — Flex-O-Board has scores of interior and exterior applications What's more, Flex-O-Board is totally incombustible and fire-resistant–so ideal for high-rise buildings

- Can be easily cut, drilled, nailed, screwed with ordinary tools
- Can take in any paint, decorative paper or laminated paper
- Moth, insect and vermin-proof

HYDERABAD INDUSTRIES LTD
(Formerly Hyderabad Asbestos Cement Products Ltd)
Sanatnagar Hyderabad-500 018 (India)

ASP/HIL/869

జవరాలు

జానకీదేవి

హైద్రాబాద్‌లో సియం కాన్ఫరెన్సుకు వెళ్ళి రెండు రోజు లుండవలసి వచ్చింది జిల్లా రెవెన్యూ డి సి బి కన్‌సాలిడేటెడ్ రిపోర్ట్సులు ఎడ్యుకేషన్ గ్రాంటుకు ప్రపోజల్సు ఫుడ్ ఫర్ వర్క్ గ్రాంట్సు వగైరా విషయాలపై నివేదికలు సమర్పించి మూడో రోజున తిరుగు ప్రయాణమై విశాఖపట్నం చేరుకున్నాను

జాయింటు కలెక్టర్ డి ఎస్ ఒ డి ఇ ఒ డి డి ఒ లతో ఆఫీసుల పరిపాలనపై ఇన్‌స్ట్రక్షన్స్ జారీ చేసి క్వార్టర్సుకు వచ్చాను

నమస్కారం బాబుగారు స్నానం చేయండి! నీళ్ళు సిద్ధంగా పెట్టాను! రామస్వామి వినయంగా చెప్పాడు

నేను ఊఁ కొట్టి బాత్‌రూం వైపు వెళ్ళాను

బాత్‌రూం నుండి వచ్చి రామస్వామి యిచ్చిన టీ తాగి టేబుల్‌పై వున్న పేపర్స్ చూడసాగాను

నాకు పరిచయమైన దస్తూరి! మనస్సు ఆనందంతో వూగిసలాడింది కవరు చించి లోపలి కాగితం మడత విప్పాను

డియర్ ప్రదీప్!

క్షేమంగా వున్నావని తలుస్తున్నాను- నేను క్షేమంగా వున్నాను- నిన్ను చూచి చాన్నాళ్ళయింది చదువుకునే రోజుల్లోనే హాయిగా వుంది ఇపుడేమో సంసారం వృత్తి బాధ్యత తీరిక లేని జీవితం! నిన్ను చూడాలని వుస్తుంది నీవు నాకు మంచి స్నేహితుడివి నీలో ఏదో గొప్ప భావన వుంది అది నాకు మాత్రమే తెలుసు నీవు ఉద్యోగరీత్యా ఉన్నత శిఖరా లందుకున్నావు- ఆ తృప్తి ఆనందం నన్ను ఎల్లపుడూ సంతోష పెడతాయి- శుక్రవారం సాయంకాలానికి విశాఖపట్నం చేరుకుంటాము- మాలతి కూడ వస్తుంది దయచేసి మరెక్కడికీ క్యాంపులు వెళ్ళవద్దు- హెడ్ క్వార్టర్సులోనే వుండగోర్తాను- మా ప్రయాణం బై ఎయిర్

ఇట్లు
నందకిషోర్

ఉత్తరం మడుస్తూ నవ్వుకున్నాను- హైద్రాబాద్ నుండి వచ్చిన నాకూ కాస్త రిలీఫ్‌గా వుంటుందిలే! మంచి సమయంలో వస్తున్నారు-

అయ్యగారూ! భోజనం వడ్డిస్తాను?

వడ్డించు!

రాత్రి సమయం బంగళా వరండాలో పడుకున్నాను పిల్ల గాలి తెరలు తెరలుగా శరీరాన్ని తాకుతున్నాయి నైట్ క్వీన్ సువాసనలు వెదజల్లుతుంది- విరజాజిలు సన్నజాజులు పొగడలు పున్నాగ పూల సౌరభంతో ఆ ప్రదేశమంతా గుబాళిస్తుంది- మనస్సంతా ఏదో దివ్యానుభూతి పొందుతుంది

టి వి లో రజని పాడుతుందని ఎనౌన్సరు చెప్పింది రజని పాడుతూంది ఆర్కెస్ట్రాతో!

నన్ను మరువకురా ఓ చిలిపి చెలికాడా!
నీ బాసలన్నీ నీటి మూటలేరా!
ఏలుకోరావా! నన్ను నీ ఎదలోన!
ఎంత కాలమురా ఈ నిరీక్షణా!

నన్ను

నీలాల మబ్బుల్లో చంద్రుడా!
మదిలోని నీ బాస తెలుపరా!
జవరాలి ప్రేమను ఎరుగరా!
ప్రియురాలిపై ప్రేమ నిలుపరా!

నన్ను

దయలేనివాడవురా ఓ చంద్రుడా!
నల్ల మబ్బుల మాటు దాగెదవు ఏలరా!
రావయ్య రావయ్య వేగిరం రారా!
ప్రియురాలి విరహాగ్ని చల్లార్పరారా!

నన్ను

భగవంతుడు వేయి కోకిలల కంఠస్వరాలు ఒకటిగా జేసి ఈమె స్వరపేటికలో అమర్చి వుంటాడు- ఎంత మనోహరంగా పాడింది! ఆమె పూర్వ జన్మ సుకృతం- వీణారావం కంటి సన్నని రాగం! పాటలోని భావం ఎంత మధురంగా ఆలాపించినవి? ఏదో లోకంలో విడిచి పెట్టినట్టుంది- మలయ పర్వత లోయలలో విహరించినట్టున్న ఆ పల్లవి! ఆహా! అద్భుతం!

తన చిన్ననాటి రోజులు- ప్రాథమిక పాఠశాలలో చదువుకునే రోజులు- తను పేద కుటుంబంలో పుట్టాడు- తన తండ్రి ఇంటి పరిస్థితి పట్టించుకునే వాడు కాదు అమ్మ మనస్సు మంచిది బట్టల మిషనుతో ఇరుగు పొరుగు వారికి బట్టలు కుట్టి సంసారాన్ని పోషించేది తన తండ్రి ఒట్టి సోమరిపోతు- పని చేసేవాడు కాదు అమ్మ సంపాదనతో ఇల్లు గడిచేది కాదు నాన్న మంచివాడు కాదు మంచి చెడుల కలయికయే ఈ సృష్టిధర్మం కాబోలు!

రజని నందకిషోర్ చెల్లెలు- వారు ధనవంతులు ఖరీదైన బట్టలు ధరించి బడికి వచ్చేవారు వాళ్ళ నాన్న పెదకాపు బలరామయ్య గారు- పెద్ద రైతు- ఊరికి పెద్ద కాపు ఊరిలో తగవులాటలు రచ్చబండకాడ పెద్ద కాపు తీర్చాల్సిందే! ఆయన మాట వేదవాక్కు ఆయన ధనవంతుడే కాకుండా ధర్మాత్ముడు కూడ పరమ దయామయుడు

నేను రజని నందకిషోర్ ముగ్గురం ఒకే క్లాసులో వుండేవారము- చదువులో ఫస్టు! బడిలో బెస్టు! ఒకరికొకరం పోటీపడి చదివే వాళ్ళం!

రజని కంఠం అద్భుతం! ఆడపిల్లల్లో దేవుని ప్రార్థన గీతాలు పాడటంలో ఆమెదే పై చేయి ఆమెకు మించి పాడగలిగే ఆడపిల్లలు మరెవరూ లేరు- ప్రతి రోజూ ప్రార్థన ఆమె చేతనే పాడించేవారు ఆమె పాటలంటే తనకు ఎంతో ఇష్టం! ఆమె చక్కని అందగత్తె కూడ

రజనీ! నీ పాటలు నాకు చాలా ఇష్టం!

నిజం?

నిజంగా?

మరయితే నీవు కూడ పాడరాదూ?

నీలాగ పాడలేనుగా?

నేర్పుతా! నేర్చుకో!

ఊహుఁ! నీవు పాడు- నేను వింటాను!

మరి నాకేమిస్తావు?

వరం!

వరమా? అంటే?

తల్చుకుంటే నెరవేరేవి?

అయితే నేను నిన్నే తల్చుకుంటాను!

ఎందుకని?

మనిద్దరం జత కదా?, అందుకని!"

బలే మంచిదానవు!

రా! ఆడుకుందాం!

ఆ రోజులు వేరు! లోకజ్ఞానం తెలియని రోజులు

పెద్దకాపు బలరామయ్యగారు నందకిషోర్ రజనీలను పైచదువుల కోసం పట్నం పంపే ప్రయత్నంలో వున్నారు నా చదువును గురించి అమ్మ బేజారెత్తి పోయింది అయ్యో! నాయనా మీ నాన్న సంపాదించే వ్యక్తి కాదు- ఇల్లే గడవని నా సంపాదనతో నిన్నెలారా! చదివించేది? నన్ను తన గుండెలకు హత్తుకుని ఏడ్చింది! వెక్కి వెక్కిపడుతూ!

అమ్మా! శాంతమ్మ తల్లీ! పెద్దయ్య గారు తవర్ని పిలుచుకు రమ్మన్నారండీ! బలరామయ్య గారి పెద్ద పాలేరు చంద్రయ్య పిలిచాడు శాంతమ్మని!

తనను వెంట బెట్టుకుని అమ్మ బలరామయ్య గారింటికి వెళ్ళింది అమ్మను చూచి పెదకాపుగారు శాంతమ్మా! మా చిరంజీవుల్ని పై చదువుల కొరకు బస్తీకి పంపుతున్నాను అక్కడ మా బావమరది పోలీస్ ఆఫీసరే! చాల మంచివాడు మా పిల్లలతో పాటు నీ కొడుకుని కూడ పంపించు- పిల్లవాడు తెలివైన వాడు- చదువుకుని ప్రయోజకుడౌతాడు! ఏం? అన్నారు

నాకు బాగా గుర్తు! అమ్మ నన్ను దగ్గఱకు తీసికొని ముద్దుపెట్టుకుంది- అది బాబుని కూడ అడిగి చెప్తానయ్యగారూ! అంది

అది బాబు సంగతి నేను చూసుకుంటాగాని' నువ్వు మాఎటేల పిల్లవాడిని ప్రయాణానికి సిద్ధం చేయించు' పిల్లవాడి చదువును గురించి నీవేమీ దిగులు పడవద్దు చదువు ఖర్చు తిండి ఖర్చు బట్టల ఖర్చు' అంతా మా పిల్లలతో పాటే సాగిపోతుంది అదంతా నేను చూసుకుంటాను



అంటూ కుర్చీలో నుండి లేచారాయన

ఆవిధంగా పైకి తెచ్చారాయన నన్ను' నా పూర్వ జన్మ సుకృతమే నాకు చదువులో ఎదురు లేకుండా కాపాడింది అన్నీ ఫస్టు క్లాసులో పాసైనాను ఐ ఎ ఎస్ చేసి కలెక్టరయ్యాను

నందకిశోర్ డాక్టరయ్యాడు రజని తెలుగు మరియు శాన్స్క్రిట్‌లో ఎం ఏ చేసి జర్నలిజంలో పేరు పొంది వుంది గొప్ప రచయిత్రి అయింది రేడియో ఆర్టిస్టు అపుడపుడూ టి వి లో కూడ ప్రోగ్రాముస్ యిస్తూ వుంటుంది నివాసం మద్రాసులో! నందకిశోర్ వద్ద!

రజనిని మేనమామ జగపతిరావు గారి కుమార్డు శ్యామసుందర్‌కు యిచ్చి వివాహం చేయించారు ఈ వివాహం పెద్దలందరికీ ఇష్టమయినది శ్యామసుందర్ కూడ పోస్టుగ్రాడ్యేట్ తండ్రి అబీష్టం మేరకు పోలీస్ డిపార్టుమెంటులో

అపాయింట్ అయి సి ఐ గా చేసేవాడు ఎందుకనో వారి దాంపత్యం అన్యోన్యంగా కొనసాగలేదని నీలి దుమారం చెలరేగింది వారి కుటుంబానికి చాల సన్నిహితుడను గనుక నాకూ కొన్ని విషయాలు తెలుస్తూ వుండేవి

వృత్తిరీత్యానో ఫ్రెండ్సు సర్కిల్ వల్లనో అతడు తాగుడికి అలవాటు పడ్డాడు రజనికి యిలాంటివి గిట్టవు చాల రిజర్వుడుగా వుండేది ప్రతి విషయంలో' అతని అలవాట్లు నచ్చక భర్తతో అనురాగానికి దూరమవసాగింది ఇరువురిలో ఒకరిపై ఒకరికి ఆదరణ కరువయ్యింది

రజని రేడియోలో పాడటానికి అతను ఒప్పుకునే వాడు కాదు– తనకు పుట్టుకతో ప్రాప్తించిన కళను

మెరుగులు దిద్దుకోటానికి ప్రోత్సహించటానికి బదులు తన పాటలను తన రచనలను భర్త ఆదరించక పోవటంతో రజనికి అతనిపై ప్రేమానురాగాలు నశించినై! ఫలితంగా ఇరువురి మధ్య గాలి దుమారం ప్రారంభమై తుఫానుగా మారింది

ఓ నాటి వర్షపు రాత్రిలో బాగా తాగి వచ్చి ఇంట్లో అనవసరంగా గొడవ పెట్టుకుని రజని వీపంతా వచ్చుడి అయ్యేదాకా చావ బాదాడట! నోటికి వచ్చిన దుర్భాషలాడి అన్నం పళ్ళెం బోర్లా కొట్టి అపస్మారకంగా పడిపోయాడట!

ఈ సంఘటనతో అవమానం భరించలేక రజని భర్తకు చెప్పకుండా వచ్చి పుట్టింట్లో మకాం పెట్టింది రజనికి వీపుమీద గాయాలు మానటానికి మూడు వారాలు పట్టింది ఇంత చదువుకుని రచయిత్రిగా పేరు తెచ్చుకుని మధురమైన కంఠంతో ప్రేక్షకలోకాన్ని ముగ్ధుల్ని గావిస్తున్న తనకు యిలాంటి త్రాగుబోతు భర్త దొరకటం నిజంగా గ్రేట్ మిస్‌ఫార్ట్యూన్! అనుకుందావిడ

చావటానికి సిద్ధపడతాగాని ఆ మూర్ఖునితో తన సంసారం ఇక సాగదని ఖచ్చితంగా చెప్పేసింది రజని తన పెద్దలతో! ఎవరు మాత్రం ఏం చేస్తారు? అతను ఆమెకు డైవోర్స్ యిచ్చి మరో వివాహం చేసికున్నాడు రజని తన సోదరుడు నందకిషోర్ ఇంట్లో వుండసాగింది ఎపుడు నిద్ర పట్టిందో తెలియదు

రజని దేవకన్యలా వుంది- ఆమె సౌందర్యం అద్భుతం- తాను ఓ రాకుమారునిలా వున్నాడు- ఆమె గాలిలో తేలియాడుతూ నృత్యం చేస్తూంది- ఆలాపిస్తూంది

నీకు తెలుసుగదరా! నా మనసు!
మౌన మేలరా! చెలికాడా!
రారా! ఇటురారా! ఏలుకోరా!
మన్మథుడా! మనువాడరా!

నా మనసు నీ కోసమేరా! ఎన్ని

జవరాలు

నాళ్ళుగా ఎదురు చూడనురా!
నాపై నీకు దయరా దేలరా!
వేగిరమ్ము రారా! నన్నందుకోరా!

వసంతమ్ము తొంగి చూసెను రా!
కోకిలమ్మ పాడుచున్నది రా!
ఈ ప్రకృతి కాంత నందుకోరా!
పొందరా నీ దేవిని తెల్లవారకముందే!

ఆమె నన్ను ఏదో లోకంలోనికి తీసి కెళుతూంది- ఆమె వెంట నేను గాలిలో తేలిపోతున్నాను- ఆమె నాకు బాగా తెలుసు- నేనంటే ఎంతో ఇష్టం! నన్ను మాయాజాలంతో తన చుట్టూ తిప్పుతూంది తనలో నన్ను! ఆమె బాహువులు మధ్య! ఎత్తైన ఆమె పాలిండ్లపైన తన ముఖాన్ని దాచుకుంటుంది దివ్యమైన సుగంధ పరిమళంతో మైమరచి పోతున్నాను- ఆమె వెంట వెళ్ళి పోతున్నాను ఇంద్రలోకంలోకి! ఆమె నయనాలు మీనాలు! ఆమె అధరాలు దొండపండ్లు! ఆమె చెక్కిళ్ళు గులాబి పువ్వులు! ఆమె పాలిండ్లు ఉన్నత శిఖరాలు- కందిరీగ నడుము ఆమెది ఆమె పిరుదులు ఇసుక దిన్నెలు- ఆమె నాట్యం చేస్తూంది ఎంతో మురిపెంగా! తాను తిలకిస్తున్నాడు- తనపై పారిజాత పుష్పాలు జిమ్ముతుందామె!

అలారంపీస్ మ్రోగటంతో మేల్కొంచాను ఏదో దివ్యమైన అనుభూతి నుండి యీవలికి వచ్చినట్లు అనిపించింది వా ట్ ఎ డ్రీమ్! రజనీ! నీవు నాలో! వచ్చేస్తున్నావు! తాను రాత్రి ఆమెను ఆమె పాటను ఆమెతో తన చిన్న నాటి విషయాలు జ్ఞప్తికి తెచ్చుకుంటూ రంగుల కలలో విహరించాడు

అలారంపీస్‌లో టైం నాలుగు ఏభై చూపింది కాలకృత్యాలు స్నానం పూర్తి చేసి భగవద్గీతలో సంస్కృత శ్లోకాలు వల్లిస్తూ కూర్చున్నాను

నౌకరు రామస్వామి వేడివేడి కమ్మని టీ తెచ్చాడు టీని సిప్ చేసి ప్రాతఃకాల ఉషోదయ గాలి తెరలను ఆస్వాదిస్తూ లాన్‌లో కూర్చున్నాను

పేపర్‌బాయ్ హిందూ ఆంగ్ల పత్రిక తెచ్చాడేమో! రామస్వామి తెచ్చి నా ఎదురుగా వున్న లాకర్‌పై వుంచివెళ్ళిపోయాడు

పేపర్లో న్యూస్ చదువుతున్నాను! కాని మాటిమాటికీ రజని గుర్తుకు వస్తూంది! వెన్నెల వెలుగులా గోదావరి వరదలా చిరు గాలి తిమ్మెరలా పూల సౌరభంలా దేవకన్యలా ఆమె రూపమే మనస్సులో మెదులాడుతుంది

అయ్యగారూ! గుర్తుచేయమన్నారు తమరు సింహాచలం వెళ్ళాలన్నారు!

అవును

డ్రైవరు కారు తెచ్చివుంచాడు బాబుగారూ? రామస్వామి నెమ్మదిగా అన్నాడు

నేను లేచి లోనికి వెళ్ళాను డ్రస్ చేసుకుని వచ్చి కార్లో కూర్చున్నాను కారుముందుకు కదిలింది

విమానాశ్రయంలో నందకిషోర్ అతనిభార్య మాలతితో పాటు వాడిచెల్లెలు రజనిని కూడ చూచి చాలా సంబరపడిపోయాను

అంతా నాకు విష్‌చేశారు

ఏమిటి? పరాయివాణ్ణా?

అదికాదు జిల్లా అధికారివి గౌరవించటం మా విధి అన్నాడు నందకిషోర్ వారిని చూశాక నాకు ఎంతో ఆనందం కలిగింది రజని నేను నందకుమార్ చిన్నతనంలో ఒకే బడిలో చదువుకున్నాం! ఇప్పుడిలా ఎదిగిపోయాం! నిజంగా ఎంత మధురమైన క్షణాలు

విమల్ డ్రెస్‌లో వున్నాడు నందకిషోర్! ఏషకలర్ పాంటు కోటు తెల్ల షర్టుమీద నెక్‌టై బ్లూ కలర్‌ది బిగించాడు నీట్‌గా హుందాగా వున్నాడు


మాలతి బన్‌ముడి వేసింది ఎర్రని కనకాంబరాలు ముడిచుట్టూ మాల బిగించింది స్కైకలర్ అమెరికన్ జార్జెట్ శారి! అదే రంగు బ్లౌజు! హైహీల్సు ఎర్రరంగు అందగత్తె అతనితోపాటు డాక్టర్! దంపతు లిరువురూ మంచి ప్రొఫెషన్‌లో వున్నారు

రజని చిలకపచ్చ జపాన్ జార్జెట్ శారీలో దేవకన్యలా వుంది తెల్లని జామ పండులా వుంది పెదవులకు ఎర్రని లిప్‌స్టిక్ పూసింది ఎయిర్‌హోస్టెస్‌లా పైకి దువ్వేసి వెనుక జుట్టుకి ఎలాస్టిక్ బ్యాండ్ టై చేసింది గుర్రం తోకలా వున్నాయి తల వెంట్రుకలు బంగారం పూతలా వున్న పల్చని ఆకు చెప్పులు-నల్ల కళ్ళజోడులో టీవిగా వుంది గ్రీకు సుందరిలా!

పరస్పరం మాట్లాడుకున్నాక అందరం కార్లో కూర్చున్నాము వెనుకసీట్లో మాలతి రజని ఫ్రంట్ సీట్లో నందకిషోర్ కూర్చున్నారు నేను కారు డ్రైవ్‌చేస్తూ బంగళాకు పోనిచ్చాను

భోజనాల సమయంలో అన్నాను నందకిషోర్‌తో! నీ లెటర్‌లో రజని వస్తున్నట్లు వ్రాయలేదు కదూ? అంటూ రజని కళ్ళల్లోకి చూశాను రజని నావంక చూసి చిన్నగానవ్వింది

అవును ముందు చెప్పలేదు! ప్రోగ్రాము వుంటయేమో ననుకుంది! మేము వచ్చేటప్పుడు



గోదావరి



ప్రభవ ఉగాది శుభాకాంక్షలు


రైతు జగతికి ప్రగతి సంకేతం గోదావరి ఎరువుల కర్మాగారం కాకినాడలో శరవేగంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మితమౌతున్న యీ కర్మాగారం ఆంధ్ర ప్రజల ఆశాజ్యోతిగా వెలుగుతుంది

ఎరువుల ఉత్పత్తికి కావలసిన నీరు విద్యుచ్ఛక్తి యితర సౌకర్యాలు అనుకున్న సమయం కన్నా ముందే నెలకొల్పబడ్డాయి ఎప్రిల్ నెలలో వీటిని ప్రారంభించి ఎరువుల ఉత్పత్తికి నాంది పలుకుతుంది ఈ సంవత్సరం డిసెంబరు మాసంలో అనుకున్న ప్రకారం ఎరువుల ఉత్పత్తిని ప్రారంభిస్తుంది ఈలోగా కేంద్ర ప్రభుత్వం వారు గోదావరి ఎరువుల సంస్థను కాకినాడ రేవులో ఎరువుల దిగుమతికి పంపిణీకి ఎజెంట్‌గా నియమించారు ఇప్పటి వరకు 2 2 లక్షల టన్నుల ఎరువులను దిగుమతి చేసి నాణ్యమైన డి ఎ పి యూరియా ఎరువులను సకాలంలో అన్ని ప్రాంతాల రైతులకు అందించి వారి దీవెనలను పొందింది

ప్రస్తుత రబీ పంటకాలంలో గోదావరి డి ఎ పి ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగా అమ్మబడి ప్రథమ స్థానాన్ని సాధించింది వాస్తవానికి యీ విజయం రైతులకు ఎరువుల వ్యాపారస్తులకు సహకార సంస్థలకే చెందుతుంది మా గోదావరి ఎరువుల సంస్థ మీద మా నాణ్యమైన ఎరువుల మీద వారికి వున్న మక్కువే దీనికి కారణం

ఈ ప్రభవ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో అత్యాధునిక కర్మాగారంలో శ్రేష్ఠమైన డి ఎ పి ఎరువును ఉత్పత్తి చేసి రైతులకు అందించడానికి గోదావరి ఎరువుల సంస్థ దృఢ సంకల్పంతో ద్విగుణీకృత ఉత్సాహంతో ముందుకు సాగుతోంది ఈ నూతన సంవత్సరం అందరికి సిరి సంపదలు శాంతి సౌఖ్యాలు చేకూర్చు గాక

నిరంతరం రైతు సేవకు అంకితం



మీ శుభకరి
గోదావరి



గోదావరి ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్

వాణి నిలయం 50 సెబాస్టియన్ రోడ్ సికింద్రాబాదు 500 003

పైరుదిగుబడికి రైతురాబడికి

Priyadarshini GFCL 871M

తనూ వస్తానంది! అన్నాడు నందకిశోర్

నైస్ లొకేషన్! అందరూరావడమే మంచిది అన్నాను రజని మళ్ళీ నావంక చూచి అన్నం నములుతూ అదోలా నవ్వింది

రాత్రి భోజనాలయాక టి వి ప్రోగ్రామ్సు చూశాము మొన్న నీ పాట విన్నాను రజనీ? చాలా బాగుంది ఆలాపన! అన్నాను

థ్యాంక్యూ

నందకిషోర్ మాలతి దంపతులకు రజనికి వేరువేరు గెస్టు హౌసులు ఏర్పాటు చేయించాము

రెండు రోజులు కులాసాగా గడిపాము–మాలతి కిషోర్ దూరంగా లాన్‌లో మాట్లాడుకుటుంటే రజని తలవని తలంపుగా నావైపు వస్తూ టాయిలెట్ గదిలోకి వెళ్ళబోతూ; నేను రమ్మని సంజ్ఞ చేయటంతో వచ్చి కుర్చీలో కూర్చుంది

రజనీ!! నీ నుండి నాకు కబుర్లు ఏమీ లేవా?

మీరు పెద్ద ఆఫీసర్!! మీతో మాట్లాడగలనా? అంది

రచయిత్రివి కదూ! వ్రాయటమే వస్తుందా? అన్నాను

"మిమ్మల్ని చూడాలనే వచ్చాను! నిజానికి

కృతజ్ఞుణ్ణి

'అన్నయ్య వదినె వస్తున్నారు! లేచి లోనికెళ్ళింది రజని వెళ్ళినవైపే చూస్తుండి పోయాను అరనిమిషంలో మాలతి కిషోర్ వచ్చి నాప్రక్క కుర్చీల కూర్చున్నారు వెంటనే మరల రజని వచ్చి ఏమీ ఎరగనట్టు ఒక కుర్చీలో కూర్చుంది

రామస్వామి అందరికీ బిస్కెట్టు టీ అందించాడు

వాళ్ళు బయలుదేరే రోజున సింహాచలం నుండి తెప్పించిన పనసకాయలు నాలుగు పాక్ చేయించాడు రామస్వామి ముగ్గురికీ మూడు పర్సులిచ్చాను అయిదువేలుంచాను ప్రతి పర్సులో

ఏమిటివి?ఎందుకివి? కిషోర్ అడిగేడు

మద్రాసు వెళ్ళాక మీకు ఇష్టమైన బట్టలు తెచ్చుకోండి! అన్నాను

జవరాలు

ప్రదీప్! ఏమిటి? నీవుకూడా ఇలా?

కిషోర్!! నేను నీ చిన్ననాటి స్నేహితుణ్ని! నీవు నా కోసం అంతదూరం నుండి వచ్చావు మీ నాన్నగారు నాకు చేసిన సహాయం ఎన్ని జన్మలకైనా మరువరానిది మీ కుటుంబానికి నేను ఎంచేస్తే ఋణం తీరుతుంది

నీవు ఎంతఎదిగినా నీ మనస్సు వెన్నపూస! నిన్ను కూడ ఒకింటివాడిని చేయమని భగవంతుని ప్రార్థిస్తునాను కిషోర్ నా చేతిని అతని చేతిలోకి తీసుకున్నాడు

వాళ్ళు ఎక్కిన విమానం గాలిలో ఎగిరిపోయింది

నేను బంగళాకు వెళ్ళాక రామస్వామి ఒక్క కవరు తెచ్చి రజని అమ్మాయిగారు మీకిమ్మన్నారు బాబుగారు! అంటూ కవరు నాకు యిచ్చాడు– అసక్తిగా తీసుకున్నాను

నాగదిలో కెళ్ళి కుర్చీలో కూర్చుని కవరు చించాను అందులో రెండు కాగితాలు విడివిడిగా మడతలు పెట్టివున్నాయి ఆత్రుతగా మడతలు విప్పి చూశాను

ఒకటి తాను రజనికి ఏనాడో వ్రాసిన లెటరు రజని పెండ్లి శ్యామసుందర్‌తో కాకముందు తాను ఆమెకు వ్రాసిన ప్రేమలేఖ అది

డియర్ రజనీ!

నా మనస్సు నీకు తెలుసు! అలాగే నీ మనస్సు నాకు తెలుసు మనిద్దరి భావాలూ ఒకటే! ఇరువురం యవ్వనంలో అడుగు పెట్టాం! నీవు ధనవంతుల బిడ్డవి! నీవు నన్ను అపార్థం చేసికుంటావని అనుకోను నీవు నాలో వున్నావు నిన్ను ప్రేమిస్తున్నాను– నీ మనోబావం కూడ తెలుసు నాకూ ధైర్యం వస్తుంది నీవు ఇష్టపడితే మీ అన్నయ్యకు చెపుతాను అతని వద్ద నాకు చాల చొరవుంది ఇది నిజం! నీ సమాధానం కొరకు వేచి వుంటాను

ఇట్లు
ప్రదీప్

"ప్రభవ గీతి"

పండుగకు పుట్టినింటికి వచ్చినట్టు
పండు ముత్తైదువైవచ్చె ప్రబవ మిపుడు
ఔర బహుకాల దర్శనానందముననుు–
స్మృతులు బరువయ్యె వాసంత గతులుతో చి–

పూలపుప్పొళ్ళ (దే నెలజాలు కలిపి
అలికి కొన్నవి చెట్టు పత్రాంగణముల
కోయిలలు– తుమ్మెదలు గొంతు కోసలు విసరి
రాగ మాలిక లల్లి తోరణముఁగట్టి

చైత్ర రథమును –డిగ్గి –హాసమున వచ్చి
పిన్న పెద్దల సేమమ్ము పేరు పేరు
అడిగి కొనునట్టి వట్టి యాప్యాయ మూర్తి!
అబ్ద సంతతిలో తొలియాడు బిడ్డ!

దాడి మీసుమ కుంకుమ తరుణ రేఖ
చిగురు చీరయు – పుప్పొడి చిందు పసుపు
నాల్గు మదారపూలు కొప్పలిడ మదిని
పొంగి పోయెడు తెలుగింటి ముద్దరాలు!!

ఎదొ యున్నంతలో చేసి చేదువేప
పచ్చడినె పెట్ట– మెసవి శుబాన్వితంపు
మదుర మదురాక్షరాశీస్సు మాలఁజల్లు
ప్రభవ ప్రబలెల్ల దిగ్జయ ప్రదిత మగుత!!

–బులుసు వేంకటేశ్వర్లు

ఆ ఉత్తరం మళ్ళీ ఈనాడు చదువుకుని నవ్వుకున్నాను యవ్వన దశలోని మనస్సులోని బావం అనాడు ఆమెకు ప్రేమ లేఖ ద్వారా తెల్పినాను– కాని ఆమె నుండి జవాబు రాలేదు– ఎంతో దిగులు పడ్డాను ఆమెకు శ్యామసుందర్‌తో వివాహం జరగటం! అపైన వారి దాంపత్యంలో కీచులాటలు– చివరికి డైవోర్స్! జరిగిన కథ


మరో లెటరు– రజని ఈనాటికి నాకు వ్రాసిన జవాబు–


డియర్ ప్రదీప్!

ఆ నాడు మీ లెటరు చదువుకుని ఎంతో మురిశాను– కాని మా పెద్దలు శ్యామసుందర్‌తో నా వివాహం నిశ్చయించారు– పెద్దలు చేస్తున్న నా పెళ్ళికి ఎలా ఎదురు తిరగాలో ధైర్యం చాల లేదు అనాడు నాన్నగారు బ్రతికి వున్నారు అయనకు ఎలా చెప్పగలను? అలాగే అన్నయ్యకు కూడ! విధిని విధాత కూడ తప్పించలేడు అదొక పీడ కల! ఇపుడు మీ బార్య నవటానికి సిద్ధంగా వున్నాను– అన్నయ్యతో మాట్లాడండి! మీ కొరకు ఎదురు చూస్తూ వుంటాను

ఇట్లు
మీ రజని

రజని జవాబు నాలో దివ్యశక్తిని చేకూర్చింది నా ఎదలో కోటి దీపాలు వెలిగాయి– ఆ వెలుగులో అనంతకోటి రజనీలు ప్రకాశిస్తున్నారు □





వీడియో! భీడియో! వద్దుమన్నాడట కుటుంబరావు

మహాలక్ష్మమ్మకి పచ్చని సంసారాల్లో చిచ్చు పెట్టటమంటే మహాఇష్టం! ఈ మధ్య ఇలాంటి భోజనం దొరకక అవురావురు మంటోంది! తన ఇంటి కెదురుగా ఓ నవయువ జంట దిగేసరికి ఆమె పరమానంద భరితురాలయ్యింది మూడో నాటి నుంచే ప్రదర్శించటం మొదలు పెట్టింది తన బ్రహ్మవిద్యని చూశావా అమ్మాయ్! నువ్వెంత అమాయకురాలివో? మీ ఆయన తాగుతాట్ట! పేకాడతాడట! పరస్త్రీలతో కులుకుతాట్ట! నువ్వో ఎచ్చిమాలోకానివి! అతడే దైవమని పాదపూజ చేస్తున్నావు అంది ఆమె తల ప్రేమగా నిమురుతున్నట్టు నటిస్తూ ఆమె పేరు రాణి! ఆమెకు నమ్మ శక్యంగా లేదు మహాలక్ష్మమ్మ మాటలు తాగితే వాసన రావాలిగా? అంది ఈ మద్య కొత్తరకం వక్క పొడి వచ్చిందట బజార్లోకి అదేసుకుంటే అసలు తాగినట్టే తెలియదుట! అని సర్దేశింది మహాలక్ష్మమ్మ ఆడవాళ్ళ దగ్గర కులికి వస్తే పూలవాసన వెయ్యాలిగా? అందిరాణి పిచ్చి తల్లీ! రోజూ రాత్రి నీదగ్గర ఉంటంలా మీ ఆయన? మరేం వాసనేస్తోంది చెప్పు? అదీ అంతే! నని కొట్టి పారేసింది మహాలక్ష్మమ్మ పేకాడుతుంటే డబ్బులు తగ్గిపోతుండాలిగా? మరాయన పర్సులో డబ్బులు సరిగానే ఉన్నయ్యే! అనుమానం వెలిబుచ్చింది రాణి ఓసి ఎచ్చికూన! పెళ్ళానికి అనుమానం రాకుండా స్నేహితుడి దగ్గర అప్పు తీసుకుని ఆడి ఉండొచ్చుగా? దాన్ని తోసిరాజంది మహాలక్ష్మమ్మ ఇలా రోజూ అతను లేనప్పుడు పని గట్టుకుని పది రోజులు నూరి పోసేసరికి రాణికి బ్రెయిన్ వాషయి పోయింది రాజా ఆమె భర్త – ఆమె కంటికి ఇప్పుడు నయవంచకుడిలా కనిపించసాగాడు ఏదో ఒకదానికి అతనితో కావాలని తగాదా పెట్టుకొని రుసరుసలాడ సాగింది రాణి అంతే కాదు రాత్రి పూట దగ్గరకు రావటానికి కూడా ఒప్పుకోవటం లేదు భార్యలో వచ్చిన ఈ మార్పుకి కంగుతినిపోయాడు రాజా! తనని అతిగా ప్రేమించే రాణి పిచ్చెక్కిన దానిలా ఎందుకు ప్రవర్తిస్తోందో అర్థం కాలేదతనికి ఇక ఆపుకోలేక ఆవేదన అణచుకో లేక తన చిన్ననాటి క్లాసుమేటు వీడియో స్టూడియో ప్రొప్రయిటరూ అయిన రాముకి చెప్పుకున్నాడు తనగోడు! నాకు చేతయిన సాయం చేస్తాను డోంట్ వర్రీ! అన్నాడతను

రాణికి, రాముని పరిచయం చేశాడు రాజా ముక్తసరిగా నమస్తే! అంది ఆ తరువాత కూడా నాలుగయిదు సార్లు ఇంటికి వచ్చాడు గానీ రాజా స్నేహితుడవటం వల్ల రాణి అభిమానం సంపాయించుకోలేక పోయాడతను

ఒకరోజు మధ్యాన్నం మహాలక్ష్మమ్మ పనిగట్టుకుని వచ్చి రాజా మీద అభియోగాల్ని వర్ణించి మరీ చెపుతోంది రాణి మనసు కకావికలయి పోయింది ఏం చెయ్యమంటావు ఎన్నీ ఈ పరిస్థితిలో? అంది తెగ తెంపులు చేసుకుని పుట్టింటి కెళ్ళిపో! తిక్కమని తిక్క కుదురు తుంది అని సలహా ఇచ్చింది – మహాలక్ష్మమ్మ అలాగేనని తల ఊపి ఆమెను సాగనంపటానికి బయటకొచ్చే సరికి అక్కడున్న కుర్చీల్లో రాము మరో అతను కూర్చుని ఉన్నారు

ఆశ్చర్య పోయిన రాణి ఎంతసేపయింది మీరొచ్చి? అంది ఏదో పలకరించాలిగదాని

జస్ట్ ! ఇప్పుడేనమ్మా! ఓ ఫ్రండ్ ఇంట్లో మారేజి ఫంక్షను ఉంటేను దీంతో వీడియో తీసి భోంచేసి వెడుతూ రాజా మహాశయుడు ఉన్నాడేమో చూసి వెడదామని వచ్చాను అన్నాడు రాము

ఆయనే వేళప్పుడు ఎక్కడెక్కడుంటారో ఆ దేవుడికి కూడా తెలియదు!! అంది రాణి వెటకారంగా మహాలక్ష్మమ్మ ఆమెకేసి ప్రశంసాపూర్వకంగా చూసి తనింట్లోకి వెళ్ళి పోయింది

సరే! వస్తానమ్మా! వాడొచ్చిన తరవాతే వస్తాలే! అంటూ పక్కన తన్ని తీసుకుని వెళ్ళి పోయాడు రాము వాళ్ళ వేపు నిరసనగా చూసింది రాణి

ఆ రాత్రి నిష్కారణంగా రాజాతో తగాదా పెట్టుకుంది నువ్వు జూదగాడివి ! తాగుబోతువి! తిరుగుబోతువి! నీతో నేను కాపరం చెయ్యలేను అని అతన్ని అనేక విదాల మానసికంగా హింసించి తెల్లారగానే ఫస్టు బస్‌కి వెళ్ళి పోయింది రాజా ఎంత బ్రతిమాలినా వినకుండా

హతాశుదయ్యాడు రాజా!

హర్షపులకాంకితురాలయ్యింది మహాలక్ష్మమ్మ!

పరుగు పరుగున వెళ్ళి రామూను కావులించుకుని బావురు మన్నాడు రాజా

డోన్ట్ వర్రీ రాజా! ఇలాంటప్పుడే ధైర్యం చాలా అవసరం ఎందుకయినా మంచిది! మీ యింటిదురుగా మహాలక్ష్మమ్మగారనే పెద్దావిడ ఉంది ఆవిడ సలహా తీసుకో! రాణి ఆమెతో బాగానే ఉన్నట్టుండేది అన్నాడు రాము ఏదో ఆలోచిస్తూ

ఆ సాయంత్రం రాజా ఆమెదగ్గరికి వెళ్ళి ఏం చెయ్యాలో చెప్పి పుణ్యం కట్టుకో మన్నాడు

అబ్బాయ్! ఒక విషయం చెపుతాను నీకు కోపం రాదుగదా! అంది ఏమిటో చెప్పమన్నాడు రాజా

మీ ఆవిడ పక్కా తిరుగు బోతు! అంది పక్కలో బాంబు పడ్డట్టుగా అదిరి పడ్డాడు రాజా ఏమిటండీ మీరనేది? అన్నాడు షాక్‌లోనే

ఏం చెప్పను నాయనా? పెద్ద ముండాదాన్ని నాకే సిగ్గేసేది మీ ఆవిడ బరి తెగించిన తనం చూస్తే నువ్విలా ఆఫీసుకు వెళ్ళే వాడివా ? ఇలా వచ్చేసేవాడు ఒక ప్రియుడు! గంట తరవాత మరొకడు ! అబ్బ! నా నోటితో నేను చెప్పలేనయ్యా ! హావభావాలభినయించింది

నిజంగానా? తలపట్టుకుంటూ అన్నాడు రాజా

నిజం కాకపోతే నీకెందుకు చెపుతానయ్యా! అక్కడికీ నేను చాలా సార్లు మందలించానబ్బాయ్! బంగారు లాంటి మొగుడుండగా వెలిగారంలాంటి ఈ మిండగాళ్ళెందుకమ్మా తప్పు! తప్పు! అని– నా మాట వింటేనా?! నువ్వు రోజుకో కొత్త ఆడదానితో పోతున్నావట! అందుకని ఆమె కూడా అదే పని చేస్తోందట!

నేను రోజుకో ఆడదానితోనా ? రామరామ! చెవులు మూసుకున్నాడు రాజా

నా మాటలు కాదబ్బాయ్! ఇవి సాక్షాత్తూ మీ ఆవిడ అన్న మాటలు! పైగా నువ్వు జూదగాడివట! తాగుబోతువట! ఈ సంగతి నాదగ్గర చెప్పుకుని వలవలా ఏడ్చిందనుకో

నేను తాగుబోతునా? జూదమాడతానా హరీ! హరీ? నెత్తి బాదుకున్నాడు రాజా

నువ్వు అలాంటి వాడివి కాదబ్బాయ్! ఆ సంగతి నాకు తెలుసు! అప్పటికీ మీ ఆవిడతో అన్నాను కూడా! తంపులు పెట్టి కొంపలు కూల్చి సొంపులు చూసే ముండలెవరో నీకు భర్త మీద చెడుగా చెప్పినంత మాత్రాన అవి నమ్మి నీకాపురం చెడగొట్టుకో వద్దని ససేమిరా వినలేదనుకో!

ఇప్పుడు నేనేం చెయ్యాలో చెప్పండి నా కంతా అయోమయంగా ఉంది ప్రాధేయ పూర్వకంగా అడిగాడు రాజా

గుసగుసగా అంది మహాలక్ష్మమ్మ పెద్దదాన్ని నీ బాగు కోరి చెబుతున్నాను వినుకో పచ్చి తిరుగుబోతు నీ భార్యతో ఇక ముందు కాపరం ఎలా చేస్తావు? నలుగురిలో తల ఎత్తుకుని ఎలా తిరగగలవు? అందుకని నా సలహా ఏమిటంటే నీ భార్య మంచిది కాదని అందుకని వదిలి పెట్టేశానని మీ అత్తమామలతో చెప్పి విడాకులు తీసుకునేట్టు చేసుకో ఆ సంగతి నా కొదిలెయ్ మా తమ్ముడి కూతురుంది పెళ్ళికి రవ్వలడ్డూలా ఉంటుంది! రవ్వల నెక్లెస్‌తో పాటు నీ వళ్ళోవచ్చి పడుతుంది పెళ్ళి చేసుకుంటే గలగల సాగుతున్న మహాలక్ష్మమ్మ వాగ్ధాటికి ఆనకట్ట పడింది – వచ్చిన రామూని అతని పక్కన ఉన్న మనిషిని చూసి

ఒరే రాజా! నువ్విక్కడున్నావా! త్వరగా రా నిన్ను మంచి వీడియో పార్టీకి తీసుకెడతా నన్నాగా? అన్నాడు రాము రాజా నుద్దేశించి

సరే! వెళ్ళునాయనా! మళ్ళీ మాట్లాడుకుందాంలే ఈ సారి నేనే నీదగ్గరకు వస్తాను అంది మహాలక్ష్మి రాజా స్వయంగా తన ముగ్గులోకి వస్తాడని ఊహించలేదామె అందుకే ఆమెకి పరమాన్నం తిన్నంత పరమానందంగా ఉంది

ఒరేయ్! వీడియో ఎక్విప్‌మెంటు అంతా సరిగా ఉందా? మనం వెళ్ళేచోట బాగా తియ్యాలి అన్నాడు రాము అతనితో వచ్చినతనితో

తలూపాడతను

రామూతో కలిసి వెడుతున్న రాజాకి అంతా కన్‌ఫ్యూజన్‌గా ఉంది కొంతదూరం వచ్చాక-

ఎక్కడికీ హడావుడి? మహాలక్ష్మి ఏం చెప్పిందో చెప్పనిస్తావా లేదా? అసహనంగా అన్నాడు రాజా

అదంతా తరవాత! ముందునన్ను మీ ఆవిడదగ్గరికి తీసుకెళ్ళు అన్నాడు రాము- రాజాని తొందరపెడుతూ

ఎందుకు? క్వశ్చన్ మార్కు ముఖం పెట్టాడు రాజా

అడ్డు చెప్పకు! ముందు చెప్పింది చెయ్! చికాకు పడ్డాడు రాము రాజా, రాము అతని మనిషి కలిసి రాణి వాళ్ళ యింటికి వెళ్ళే సరికి రాత్రి ఎనిమిది గంటయ్యింది ఇంటిల్లిపాదీ టి వి చూస్తున్నారు

రాజాని చూడగానే మామగారి ముఖం మటమటలాడింది అత్తగారు మిర్రి మిర్రి చూసింది రాణి ఛీత్కారంగా చూసి మరో గదిలోకి వెళ్ళి పోయింది

వాతావరణం భరించరానంత టెన్షన్‌లో ఉంది

ఏమనుకున్నారో ఏమో కొంచెం తేరుకుని రండి అల్లుడు గారూ! అన్నాడు రాజామామగారు అతనితో పాటు రామూని అతని మనిషిని కూడా ఆహ్వానించారు

రాము – రాజా మామగార్ని డైరెక్టుగా అడిగేశాడు మీకు టి వి తో పాటు వి సి పి గానీ వి సి ఆర్ గానీ ఉందా అని

వి సి పి – ఉందన్నాడాయన

అంతే! ఒక్క గంతేశాడు రామూ లోపలికి చటుక్కున టి వి ఛానలుని డిస్కనెక్టు చేసి తమ వెంట తెచ్చిన వీడియోలోని కాసెట్టుని తీసి ఫిట్ చేసి వి సి పి ఆపరేట్ చేస్తూ అరిచాడు రాజా! నువ్వు మీ ఆవిడ మీ అత్తగారు మామగార్లు త్వరగా వచ్చి చూడండి! ఆ తరువాత నన్నేమన్నా అనదల్చుకుంటే అనండి ఒకే"

టి వి స్క్రీను మీద రాణి మహాలక్ష్మిలు కనుపిస్తున్నారు వారి మాటలు వినిపిస్తున్నాయ్ రాజాతో పాటు అతని అత్తమామ లిద్దరూ ఆ బొమ్మలు చూస్తూ ఆ మాటలు వింటూ విస్తు



పోతున్నారు

రాజా! బెల్లం కొట్టిన రాయిలా ఇంకా ఇక్కడే ఉన్నావా? వెళ్ళు! మీ ఆవిణ్ణి రెక్క పుచ్చుకు లాక్కొచ్చి టి వి స్క్రీను ముందు కూర్చో పెట్టు! ఆజ్ఞాపించాడు రాము

అసలీ గందర గోళానికి కారణ మేమిటో తెలుసుకోవాలని తనంతట తానే వచ్చి టి వి చూడసాగింది రాణి చూస్తున్న కొద్దీ ఆమె ముఖం పాలిపోవటం గమనించాడు రాజా

ఏదో మాట్లాడబోయింది రాణి మధ్యలో ఆగమ్మా! అంతా అయ్యేంతవరకూ నోరు మెదపవద్దు ఇంకా ముందు చూడు నీకు కన్నుల విందు! నవ్వుతూనే వారించాడు రాము

ఈసారి టివిస్క్రీనుమీద రాజా అతనికి దుస్సలహా ఇస్తున్న మహాలక్ష్మమ్మ కనుపించారు వారి మాటలు వినిపించ సాగాయి

అమ్మ! దొంగముండో! మా వారి గురించి ఈ తప్పుడు మాటలన్నీ చెప్పింది నువ్వు కాదూ! పైగా ఆయనకి ఇవన్ని నేనన్నట్లు చెపుతున్నావా? తగుదునమ్మా అంటూ మీ తమ్ముడి కూతుర్నిచ్చి ఆయనకి పెళ్ళి చేస్తావా? తనకు తెలియకుండానే పైకనేసింది రాణి పశ్చాత్తాపంతో ఆమె మనసు దహించుకు పోతోంది

అయిపోగానే కాసెట్ తీసేశాడు రాము ఇప్పుడేమంటావు చెల్లిమ్మా? జూదగాడు తాగుబోతు తిరుగుబోతు అయిన నీ శ్రీ వార్ని ఉరఫ్ మా బావగార్ని ఏలుకుంటావా? గాలి కొది లేస్తావా? ఉడికించాడు

నన్ను క్షమించండన్నయ్యా! తంపులు విని కొంపకు నిప్పెట్టుకో బోతున్న నన్ను మీ వీడియో తో కళ్ళు తెరిపించారు నా సంసారాన్ని నిలబెట్టారు మీ ఋణం ఏం చేసినా తీరదు- ఏమండీ? నన్ను క్షమించరూ! అనవసరంగా మీ మీద అభాండాలు వేసి అభాసు పాలయ్యాను అంటూ రాజా పాదాల మీద పడపోయింది రాణి

రాజా అత్తమామలు కూడా అమ్మాయి తొందర పాటుకి ఎంత గానో నొచ్చుకుని మన్నించమని

వీడియో! ఛీరియో!

వేడుకున్నారు రాజాని

రాణిని లేవనెత్తి భుజం మీద చెయ్యేసి తడుతూ అన్నాడు రాజా రామూ! ప్రాణస్నేహితుడవైన నీ మేలు జన్మ జన్మలకీ మర్చిపోలేను'

ఇట్సాల్‌రైట్! డోంట్ వర్రీ! అన్నాడు రాము తేలిగ్గా నవ్వేస్తూ

అది సరేగానీ- మా ఆవిడ నేను మహాలక్ష్మమ్మ చూడకుండా వీడియో ఎలా తీశావోయ్? ఆశ్చర్యంగా అడిగాడు రాజా అందరికీ కుతూహలంగానే ఉంది వినాలని

ఆ ఘనత నాది కాదు మా వాడు వీడిది ప్రశంసా పూర్వకంగా అతని వీపు తట్టాడు రాము

నేను మిలిటరీలో పన్జేసే వాడినండయ్యా ఇంతకుముందు అక్కడ శత్రువుల్ని – వాళ్ళ రహస్య స్థలాల్ని – వాళ్ళకేమాత్రం అలికిడి తగల కుండా వీడియో తియ్యటంలో మాకు ప్రత్యేక మైన శిక్షణ ఇచ్చారు అదిప్పుడు ఒక కాపరం నిలబెట్ట టానికి పనికి వచ్చింది! ఒకసారి ఎక్కడినుంచో వీడియో తీసి వస్తున్నట్టుగా నటించి అమ్మాయిగార్ని ఆ తంపుల మారి తద్దినమ్మ గార్ని – తీశాం రెండో సారి మరో చోట వీడియో తీయటానికెడుతున్నాం రమ్మన మన్నట్టుగా వచ్చి రాజా బాబుగార్ని ఆ తద్దినమ్మ గార్ని వీడియో తీసేశాం ఎప్పటి కప్పుడు మూమెంట్స్ వాచ్ చెయ్యటం సరైన టైములో వీడియో నా చేత తీయించటం చివరి వరకూ అందర్నీ సస్పెన్సులో ముంచి ఇప్పుడు సంతోషంలో తేల్చటం ఇదంతా మా బాస్ రామూగారి ప్లాను! అంటూ ముగించాడతను


అందరూ రామూని అతని మనిషిని ఎంతగానో మెచ్చుకున్నారు

అందరికీ మంచి విందు ఈ పూట! డిక్లేర్ చేసింది రాణి తల్లీ కూతుళ్ళిద్దరూ కిచెన్ సెక్షన్‌కి వెళ్ళి పోయారు

రేపు దాని సంగతి! అన్నాడు రాము

ఆ మహాలక్ష్మమ్మ సంగతేనా? ఎలా అతృతగా అడిగాడు రాజా

సింపుల్! రేపు మీ ఇంటికి వెళ్ళి వి సి పి తో ఈ కాసెట్ ప్లే చేసి టి వి లో ఈ తంపుల సినిమా చూపిద్దాం దిగ్రేట్ మహాలక్ష్మమ్మకి – కొత్త రకం సినిమా వచ్చింది చూద్దురుగాని రండీ అని చెల్లిమ్మతో ఆహ్వానింప జేసి ఇక చూడు మొదటి ఘట్టం చూడగానే వీడియో! ఛీరియో! అంటూ కథాకళి చేస్తూ సూర్యకాంతంలా పారిపోక పోతే నా పేరు రాము కాదు పాము అని మార్చుకుంటాను అన్నాడు ఉత్సాహంగా □



ప్రభవ ప్రభ

స్వాగతం స్వాగతం
ప్రభవకు అరవై
ప్రభలతో స్వాగతం
నీ ఆరు పదుల పండుగ
మార్చి 30 వ రోజు

చాలా మంచి రోజులకు
ముందు రోజు కావాలి
సంతోషం సంభ్రమం

నిన్న నీవు పెద్ద
నేడు నీవు చిన్న
అరవై ఏళ్ల నాటి
మాటలకు నేటి
చేతలకు లేదు సామ్యం

ఇప్పటి గమ్యం శూన్యం
వేపపువ్వు దొరికింది ఇంకా
ఏలికలు వేయలేదు సుంకం

బెల్లం అల్లం మామిడి
చింతపండు పెరిగాయి
గత కాలము మేలు
వచ్చు కాలము కంటెన్
గత అనుభవాల సమీక్షకు
సమయం ఈ కాలం
చాలదు అయినా అవి
ఎవరికి జ్ఞాపకం?

ఆహారం వ్యవహారం
అన్నీ మార్పులు
వేషం బాష అన్నీ
చేర్పులు కూర్పులు

మళ్ళీ నీవు వచ్చావు
మంచి రోజులు
వస్తున్నాయని
ఆశపెట్టుకున్నాం
ఆశలు పండించి
ధాన్యరాసులు వడ్డించు
ప్రభవా నీకు స్వాగతం
అందరం గత మెంతో
మన కీర్తి గలవాళ్లం

–ఎం ఎస్ ఎం.

సీరియల్

ప్రతిస్పందన

'అన్నపూర్ణ'



(గత సంచిక తరువాయి)

రవికిరణ్ చాలా హుషారుగా వుంటున్నాడిప్పుడు

కొడుకు ప్రవర్తనలో మార్పు కనిపించే సరికి కొంత వూరట చెందాడు శేషాద్రిగారు

బాబీలో పరిమార్పును శాశ్వతం చెయ్యి బగవాన్ అంటూ దేవుణ్ణి ప్రార్థించింది యమునాదేవి

తన అన్నయ్య పట్ల సోదర ప్రేమ ఇనుమడిస్తోంది ఇప్పుడు సౌందర్యలో

తాను ఇచ్చిన మాట ప్రకారం సాకేతను తమ యింటికి రప్పించింది ఆమె

రవికిరణ్ పరితప్త హృదయంతో సాకేతకు క్షమాపణ చెప్పుకోవటం కళ్ళారా చూసింది

ఎక పక్షంగా జనించే ప్రేమకు అర్ధం లేదని తెలుసుకున్నాను సాకేతగారూ మీ అనుమతి లేకుండా మీ మీద ఆశలు పెంచుకోవటం నా బుద్ధిపొరబాటు ఎవరి జీవితం వారిది ఎవరి ఇష్టం వారిది జీవితాలు నిర్ణయించుకొనే విషయంలో ఒకరి బలవంతం వుండకూడదు మీ పట్ల నేను మొరటుగా ప్రవర్తించాను మూర్ఖంగా మాట్లాడాను అందుకు నన్ను మన్నించండి బవిష్యత్తులో మీ పట్లే కాదు ఏ పరాయి ఆడపిల్ల పట్ల కూడా అసభ్యంగా ప్రవర్తించను మా చెల్లాయి మీరు ఆప్త మిత్రురాళ్ళు మీ స్నేహాన్ని అలాగే కొనసాగించండి ఇక ముందు మీరు ఎప్పటిలానే మాయింటికి వస్తూ వుండండి విశాల హృదయముంటే నన్నూ ఓ స్నేహితుడిగా గుర్తించి సాటి మనిషిగా ఆదరించండి అంటూ బట్టీ పట్టిన పాఠంలా సాకేత ముందు వల్లించాడు రవికిరణ్ ఏడుపు ముఖం పెట్టి

ఓ స్నేహితుడిగా సాటి మనిషిగా మీతో వ్యవహరించటానికి నాకేం అబ్యంతరం లేదు రవికిరణ్‌గారూ పొరబాటున ఆ రోజు అలా ప్రవర్తించాను అంటున్నారు పశ్చాత్తాపం వ్యక్తం చేశారు అంతేచాలు సౌందర్య లానే మీరూ మా యింటికీ వచ్చి పోతూండ వచ్చు అంది సాకేత – మరో అడుగు ముందుకు వేసినట్లు

తాను ఇక ముందు సాకేత వాళ్ళ యింటికి వెళ్ళే పర్మిషన్ కూడా దొరికిందిప్పుడు తనను అవమానించిన దాని పొగరు అణచటానికి మార్గాలు సుగమమవుతున్నయ్

ఒరేయ్ రవికిరణ్! నటించటంలో నీకు నువ్వే సాటిరా మొత్తానికి అందర్నీ బోల్తా కొట్టించేశావ్ అంటూ తనని తాను ఘనంగా మెచ్చుకున్నాడు రవికిరణ్

ఆరోజు సాకేతను ప్రసన్నురాలిని చేసుకున్న తర్వాత తన మిగతా ప్రయత్నాలు మొదలు పెట్టాడు అతడు

బొమ్మలు చేయటానికి తాటాకు కావాలి అందును గురించి ఓ రోజు దగ్గిరలో వున్న పల్లెకు వెళ్ళి తాటాకు సంపాదించి అక్కడే ఓ అరడజను బొమ్మలు తయారు చేసి బ్యాగ్‌లో పెట్టుకు వచ్చాడు రూల్ ప్రకారం ఓ తెల్ల కాగితం మీద పెద్ద పెద్ద అక్షరాలతో సాకేత పేరు వయసు వూరు అన్నీ వ్రాసి పెట్టి వుంచాడు తర్వాత బీరువాలో వున్న తల్లి కొత్త చీరెను చించి తనకు కావలసినంత ముక్క తీసుకున్నాడు గుట్టుగా ఎందుకంటే అది పూలచీరె!

మరురోజు యమునాదేవి బీరువాలో వున్న నా చీరెను ఎవరు చింపారే అని సౌందర్యను అడిగింది

ఏమో మమ్మీ ఒక వేళ ఎలుకలు జొరబడ్డాయేమో బీరువాలోకి? అంటూ సౌందర్య అనుమానం వ్యక్తం చేయటం అంతేగామాలు బేబీ నువ్వు గాని బీరువా తీస్తే వెంటనే తలుపులు వేసి గొళ్ళెం పెడుతూండు లేక పోతే నిక్షేపంలాంటి బట్టలు పాడైపోతయ్ అని తల్లి అనటం – అన్నీ గమనిస్తూనే వున్నాడు రవికిరణ్

తల్లి చీరె చినగటం గురించి అట్టే రబస జరుగకుండా సద్దుమణిగి పోవటంతో అతడికి సంతోషం అనిపించింది

తను ఆచరించబోయే కార్యక్రమానికి ముఖ్యమైనవి కొన్ని వనగూడాయి ఇక కావలసింది మూడు అడుగులు గొయ్యి తవ్వటానికి ఓ చిన్న గునపం అవసరం ఇంకా పూలగుడ్డను బొమ్మకు కట్టటానికి దారం– దాంచేముంది? పెద్ద దారపురీలే కొనచ్చు

అన్నింటి కంటే ముఖ్యం కేశదళం! ఇదే గొప్ప చిక్కు సాకేత జడమీద తాను చేయి వేసి తల వెంట్రుకలు పీకాలి– ఇది జరిగే పనేనా? ఒక్క కేశదళాన్ని

జరిగిన కథ – 4 : సౌందర్య అన్నయ్య రవికిరణ్ చెల్లెలి స్నేహితురాలు సాకేతతో సాన్నిహిత్యం పొందాలని ప్రయత్నిస్తాడు నిరాకరించబడి ప్రతీకార వాంచతో రగులుతుంటాడు సాకేత మేనబావ అనిరుద్ధ్ శేషాద్రి కంపెనీలో ఉద్యోగంలో చేరుతాడు రవికిరణ్‌కు వ్యవసాయ బాధ్యత అప్పగించి బాగు పరుద్దామనుకున్న శేషాద్రి ప్రయత్నాన్ని రవికిరణ్ తిరస్కరిస్తాడు తాను అభిమానించే రచయిత సమాజ సత్యం అనిరుద్ధేనని సౌందర్యకు తెలిసి పోతుంది క్షుద్రశక్తులనవలల ప్రబావంతో రవికిరణ్ సాకేత మీద వశీకరణ మంత్రాన్ని ప్రయోగించ దలచుకుంటాడు



సంపాదించగలిగితే సాకేత బ్రబక్ వశీకరణ విద్యకు లోనైనట్లే అప్పుడు చూడాలి దాని అవస్థ ఓహ్! ఆ ఆనందాన్ని తాను ఏరోజు అనుభవిస్తాడో కదా!

అటుపైన కమ్మరి దగ్గిరికి వెళ్ళి దృఢంగా రెండడుగులు పొడవుండే ఓ గునపాన్ని తయారు చేయించి తెచ్చాడు దారపు రీలుతో సహా సరంజామా అంతా ఓ ఎయిర్ బ్యాగ్‌లో భద్రపరిచి -దాన్ని తనగదిలో ని బీరువాలో పెట్టి లాక్ చేసి తాళం చేతులను జేబులో వేసుకున్నాడు

అన్నీ సమకూరాయి కాబట్టి ఈ రోజే సాకేతకు సంబంధించిన కేశదళాన్ని సంపాదిస్తే?

అంతలో నే గుర్తు వచ్చింది ఈ కార్యాన్ని అమావాశ్య ముందు మూడు' రోజులలో గాని అమావాస్య తరువాత మూడు రోజులలో వు గాని చేయాలి అన్న విషయం

వెళ్ళి గోడకు వున్న తెలుగు క్యాలండర్ చూశాడు బహుళ పంచమి – అంటే వచ్చేది అమావాశ్యే మూడు రోజుల ముందు అంటే ద్వాదశి నుంచీ చెయ్యొచ్చు ఇంకా వారం రోజులు వుంది

ఆరోజుకు ఆరోజు సేకరించిన కేశ దళాన్ని వుపయోగించటం సర్వశ్రేష్ఠ మని రచయిత పేర్కొన్న విషయం గుర్తు వచ్చింది కాబట్టి సాకేత తల వెంట్రుకల గురించి ద్వాదశి వరకు ప్రయత్నాలు చేయటం అనవసరం

అంతవరకు తాను వేచి వుండాల్సిందే ఈ లోపుగా రవికిరణ్ ఎంతో మంచివాడు అని సాకేత అభిప్రాయ పడే విధంగా తాను మరికొంత నటన ప్రదర్శించాలి తప్పదు అంటూ దుష్టాలోచన చేశాడు రవికిరణ్

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

చదివేసిన పుస్తకాలను తిరిగి అనిరుధ్‌కు ఇచ్చేయటానికని ఇంటి దగ్గిర నుంచీ బయలు దేరింది సౌందర్య ఆ సాయంత్రం

ప్రతిస్పందన

ఎమిటో సరాసరి అతడి గదికి వెళ్ళటానికి బిడియం అనిపించి సాకేత వాళ్ళ యింటికి వెళ్ళింది

ముందు గదిలో సాకేత ఒక్కర్తే కనిపించింది ఏదో దీర్ఘాలోచనలో మునిగినట్లుంది ఆమె వాలకం

ఎమిటి ఆలోచిస్తున్నావ్? అంటూ సాకేత ప్రక్కనే కుర్చీలో కూర్చుంది శౌందర్య

ఆలోచన లేదు పాడు లేదు

అంటే? వూహాలో కాల్లో తేలిపోతున్నావా?

అదేమీ లేదు ఎమిటి విశేషాలు?

విశేషాలు ఎముంటయ్‌గాని మీ చెల్లెలు లేదా?

ఇంటర్ అయిపోయింది కద? డిగ్రీలో చేరాలని తెగ తొందర పడిపోతోంది అది ఎ స్నేహితురాలింటికి వెళ్ళిందో? దాంతో పనేమిటి?

మీ బావగారింటికి వెళ్ళి ఈ పుస్తకాలు యిచ్చి వద్దామని

కాసేపు చూడు వస్తుంది

ఏం చంద్రికతప్ప మీ బావ వాళ్ళ యింటికి నువ్వు రాకూడదా?

రాకూడదని కాదు కానీ నాకే ఏమిటో బిడియం చంద్రిక అయితే బావ వాళ్ళ గదికి చొరవగా వెళుతుంది దాన్ని రానీ ఈలోగా మనం మరేమైనా విషయాలు మాట్లాడుకుందాం

రిజల్ట్స్ వచ్చాక ఏం చెయ్య దలుచుకున్నావ్ నువ్వు

నువ్వు?

నేనైతే పోస్టు గ్రాడ్యుయేషన్ చేయాలనుకుంటున్నాను

నేను మాత్రం ఇంకా చదవాలనుకోవటం లేదు


మరి?

ఏదైనా జాబ్ చూసుకుంటాను డిగ్రీతో పాటు టైప్ షార్టుహాండ్ వున్నయ్ గవర్నమెంట్ వుద్యోగం అంత సులబంగా దొరకదని నాకూ తెలుసు ప్రయత్నిస్తే ఎ ప్రైవేట్ కన్సరన్ లో నైనా దొరకవచ్చు

హఠాత్తుగా నువ్వు వుద్యోగం చేసే నిర్ణయానికి వచ్చావేమిటి?

పరిస్థితులు నీకు తెలియందేముంది మా కుటుంబం గురించి? చంద్రిక చదవాలని పట్టుబడుతోంది ప్రతాప్ టెన్త్‌లోకి వచ్చాడు వాడికి ట్యూషన్ పెట్టించాలి ప్రదీప్ చదువుకుంటున్నాడు మా నాన్న గార్ని ఆర్థిక ఇబ్బందులు వూపిరి సలపనీయ కుండా చేస్తున్నాయి ఎదైనా వుద్యోగంలో చేరితే నేను ఆయనకు చేదోడు వాదోడుగా నిలువగలుగుతాను ఇంట్లో వాళ్ళకు కొంత మనశ్శాంతి ఏర్పడుతుంది

మొత్తానికి బాగానే ఆలోచించావ్ ఈ విషయంలో నీ నిర్ణయాన్ని నేను



హర్షిస్తున్నాను సాకేతా!

—తన అభిప్రాయం తెలియజేసింది శౌందర్య

మరికాసేపటికే చంద్రిక బయటి నుంచీ వచ్చింది

శౌందర్య అడగటంతో ఆమెకూడా అనిరుధ్ వాళ్ళ గదికి బయలుదేరింది

నడుస్తూ నడుస్తూ మీ అక్కయ్య పోస్టు గ్రాడ్యుయేషన్ చెయ్యదట కద? అంది శౌందర్య

అలా అని చెప్పిందా నీకు?

ఊఁ

అబద్ధం అక్కయ్యకు ఇంకా చదవాలనే వుంది ఈ మాట మానాన్న గారితో అంటే చదివింది చాలు ఇంకా అఖ్ఖరలేదు అని చెప్పారు అంతే కాదు బుద్ధిగా బావను పెళ్ళి చేసుకోమన్నారు ఈ మధ్య మానాన్నగారు అక్కయ్యను గురించి బావ అభిప్రాయం అడిగారులే అప్పుడు బావ ఎవరి బలవంతము వత్తిడి లేకుండా సాకేత తనకు తానుగా నాదగ్గరికి వచ్చి నిన్ను నేను పెళ్ళి చేసుకుంటాను అని అంటే పైసా కట్నం లేకుండా నేను ఆమెను వివాహమాడతాను అంతే గాని మీ బాధ్యత తీర్చుకోవటం కోసం సాకేతను నాకు అంట గట్టాలని చూస్తే తరువాత ఎవరికీ మంచిది కాదు అంటూ కరాఖండిగా చెప్పాడు దాంతో మా అమ్మ నాన్న కట్నకానుకలు లేకుండా పెళ్ళిచేసుకుంటా నంటున్నాడు పైగా అనిరుధ్‌కు గవర్న మెంట్ వుద్యోగం కూడా వుంది! ఇదొక సదవకాశం వృధా చేసుకోవద్దు అంటూ ఒకటే పోరు బెడుతున్నారు అందరి మాట కాదని నాకిపుడు పెళ్ళి చేసుకోవాలని లేదు రేపు రిజల్ట్స్ రాగానే ఏదైనా వుద్యోగంలో చేరతాను మీకూ తోడ్పడ గలుగుతున్నానన్న సంతృప్తి అయినా నాకు మిగులుతుంది అంటూ ఈ వేళ వుదయమే నాన్న గారితో అంది నీ జీవితం నీయిష్టమమ్మా అని వూరుకున్నారు నాన్న

అదావిషయం! ఇందాక నేను మీ యింటికి వచ్చే సరికి ఏదో గొప్ప ఆలోచనలో మునిగి పోయినట్లు కనిపించింది మీ అక్క పైకి మాత్రం ఏం లేదని చెప్పింది తర్వాత ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు బాదాకరంగా వున్నాయి ఎదైనా వుద్యోగంలో చేరి మా నాన్న గారికి సహాయ పడాలని అనుకుంటున్నాను అని చెప్పింది నాకు నిజమే అనుకున్నాను

అయితే అక్కయ్య ప్రాణ మిత్రురాలివైన నీ ముందు కూడా కొన్ని కొన్ని విషయాలు దాస్తోందన్న మాట

అందును గురించి నేను ఏమీ అనుకోవటం లేదులే చంద్రికా కాకపోతే మీ అక్కయ్య అమాయకంగా ఆలోచిస్తోంది ప్రస్తుతం వూహాలోకం వేరు జీవితం వేరు ఈ సత్యం బోధపడిన రోజున అనిరుధ్ గార్ని వెతుక్కుంటూ సాకేతే వస్తుంది రావాలి అది నా కోరిక

ఈలోగా బావ వేరే అమ్మాయిని ఎవరినైనా పెళ్ళి చేసుకొంటే?

అది మీ అక్కయ్య బ్యాడ్ లక్ అవుతుంది

అనిరుధ్ రూమ్ దగ్గరికి వచ్చేసరికి తమ సంబాషణ ధోరణి మార్చి వేశారు శౌందర్య చంద్రిక

* * * * * * * * *

రవికిరణ్ మనసు మనసులో లేదు ఆరోజు

ఎందుకంటే ఎల్లుండే అమావాశ్య ఆ తరువాత కూడా మూడు రోజులు అవకాశం వున్నా అనుకున్నది సాదించ గలదన్న నమ్మకం అతనికి కలగటం లేదు పరిస్థితులను బట్టి

సాకేత తమ యింటికి యదాప్రకారంగానే వస్తోంది పోతోంది తనతో ఇప్పుడు అది వరకటి కంటే చాలా సోషల్‌గా మాట్లాడుతోంది

అలా అని ఆమె మీద తను చెయ్యి వెయ్యటమే? అలా చేస్తే అసలుకే మోసం జరుగుతుంది తన దుష్ట ఆలోచన అందరికీ అర్థమై పోతుంది నలుగురిలో ఇక తల ఎత్తుకొని తిరగలేడు

మరి కర్తవ్యం?

సాకేతకు సంబందించి కేశదళాన్ని తాను ఎలా సేకరించాలి? స్వహస్తాలతో వాట్ని సేకరించలేక పోతే బ్రక్ విద్యను ప్రయోగించటం అసంబవం అవుతుంది తనను ఘోరంగా అవమానించిన సాకేత మీద ప్రతీకారం తీర్చుకో లేక పోతే ఈ హృదయాగ్ని చల్లారేది ఎలా ఇక?


భవిష్యత్తులో
మీ
అవసరాలకు
6 సంవత్సరాల
జాతీయ పొదుపు సర్టిఫికెట్లు
ఏడవ విడుదల
ప్రతి ఆరు నెలలకు 12% వడ్డీ చెల్లింపు
నివాసేతరులకు 13% వడ్డీ చెల్లింపు
ఆదాయపు పన్ను రాయితీ (80-సి సెక్షను) పెట్టుబడికి
పన్ను మినహాయింపు (80ఎల్ సెక్షను)
సంపద పన్నునుండి రాయితీ (5-1ఎ)
సర్టిఫికెట్లు ఒకరైనా, ఎంతమంది పేర్లనైనా కొనుగోలు చేయవచ్చు బదిలీ - కుదువ - నామినేషన్ - మైనర్ల పేర్లమీద కొనే సౌకర్యాలు
పెట్టుబడిపై పరిమితి లేదు
వివరాలకు
మీ సమీపంలోని పోస్టాఫీసులో
కలెక్టరు కార్యాలయంలోని తాసిల్దార్ని లేదా
జాతీయ పొదుపు సంస్థ జిల్లా పొదుపు
అధికారిని లేదా
ఈ సంస్థ ఏజంట్లను సంప్రదించండి
కమీషనర్
చిన్నమొత్తాల పొదుపు సంస్థ
తిలక్ రోడ్, ఆబిడ్స్ హైదరాబాదు
ఫోను 232939 231468
తెలుగు

ప్రతిస్పందన

లేదు తను ఏదో ఒకటి చేయాలి అనుకున్నది సాధించగలగాలి

ఆవేళల్లా పథకాల మీద పథకాలు వేస్తూనే వున్నాడు రవికిరణ్

చివరికి అతడికొక మెరుపులాంటి ఆలోచన వచ్చింది ఆ రోజే దాన్ని ఆచరించాలని నిశ్చయించుకున్నాడు కూడా

గడుస్తున్నది జూలై నెల అడపా దడపా పడుతున్నా ఆ సంవత్సరం వర్షాలు చాలా తక్కువ ఇరుకు గదుల్లో కాపురాలు వుండే వాళ్ళంతా ఇంకా ఆరు బయటే పడుకుంటున్నారు రాత్రిళ్ళు

వాళ్ల యింట్లో రవికిరణ్ ఒక్కడే డాబా మీద పడుకుంటాడు రోజూ

తన పథకాన్ని పకడ్బందీగా నడిపించాలన్నది అతడి ఆలోచన

ప్రక్రియకు వుపయోగపడే సామానులు వున్న ఎయిర్ బాగ్‌ను ముందుగానే డాబా మీదకు చేర్చాడు ఎవరూ చూడకుండా

రాత్రి కొంచెం ప్రొద్దు పోయే దాకా అటు ఇటు తిరిగి వచ్చి భోంచేసి డ్రస్సు మార్చుకోకుండానే డాబా మీదికి చేరాడు పడుకోవటానికని

నిరంజనరావు రేణుకమ్మ లోపల పడుకుంటారు ఫ్యాన్ పెట్టుకొని సాకేత చంద్రిక ప్రతాప్ ప్రదీప్ ముందు వరండాలో పడుకుంటారు ఈ విషయం రవికిరణ్‌కు తెలుసు తనకు కావలసిన కోరికల కోసం వాళ్ళయింటికి దొంగతనానికి వెళ్ళాలని నిశ్చయించుకున్నాడు అతడు! పదకొండున్నర పన్నెండు గంటల మధ్య తను వాళ్ళ యింటికి వెళ్తాడు (రాత్రికి) అప్పుడు అంతా నిద్రపోతుంటారు ముఖం కనబడకుండా దస్తీ కట్టుకుంటాడు తను వెళ్ళి సాకేత ఎక్కడుందో ముందు తెలుసుకోవాలి టార్చిలైటు కూడా తీసుకు వెళ్ళి దాని వెలుగులో ఆమెను కనిపెట్టి – జాగ్రత్తగా ఓ మూడు తల వెంట్రుకలు లాగాలి అప్పుడు పొరపాటున సాకేత కళ్ళు తెరిచినా దస్తీ కట్టుకుంటాడు కాబట్టి ఆమెకు తన ముఖం కనబడదు భయంతో కేకలు పెట్టినా పెట్టవచ్చు అప్పుడు ఒక్కవుదుటున తను అక్కణ్ణుంచీ బయట పడాలి లేకపోతే కొంపలు అంటుకు పోతాయి సాకేత వాళ్ళ యింటి నుంచీ సరాసరి తమ డాబా మీదికి వచ్చి కావలసిన సరంజామా తీసుకుని వెంటనే ప్రక్రియ జరపవలసిన స్థలానికి వెళ్ళి పోవాలి చిన్న గునపంతో మూడు అడుగుల గొయ్యి తవ్వాలంటే కొంచెం టైమ్ పడుతుంది కరెక్ట్‌గా తెల్లవారు ఝామున మూడు గంటలకల్లా అనుకున్న కార్యక్రమం నిర్వర్తించేయాలి మరి!

పడుకొని నక్షత్రాలు లెక్కపెడుతున్నట్లు నీలి ఆకాశంలోకి చూస్తున్నాడు రవికిరణ్ ప్రక్కనేవున్న పాకెట్ సైజు రేడియోలోంచి హిందీ పాటలు వినిపిస్తున్నాయి క్రికెట్ కామెంటరీలు వినటానికని లోగడ ఎప్పుడో కొన్నాడు దాన్ని

పొరబాటున నిద్రలోకి జారుకుంటే ప్లాన్ అంతా అప్‌సెట్ పాటలు వింటూ మధ్య మధ్య సిగరెట్లు త్రాగుతున్నాడు

రేడియో టైమ్ చెప్పింది పదకొండు గంటలు అయింది ఇంగ్లీష్ హిందీ బాషల్లో వార్తలు కూడా అయిపోయాయి

మరో పావుగంట అలాగే గడిపాడు తర్వాత కార్యక్రమానికి బయలుదేరాడు

సాకేత వాళ్ళ యింటి సమీపం వరకు మామూలుగా వచ్చి అక్కడ కళ్ళుబాగానికి తప్ప మిగతా ముఖానికి దస్తీ కట్టేసుకున్నాడు ఎందుకయినా మంచిదని కాళ్ళ జోళ్ళు వేసుకురాలేదు

చూస్తే వరండాలో చాలా మంది పడుకొని కనిపించారు సాకేత వాళ్ళ ప్రక్క వాటాలో వాళ్ళు కూడా బయటే పడుకున్నట్లున్నారు

ఇంత మంది వున్నారు పొరబాటున తాను దొరికి పోతే? తలో దెబ్బ వేస్తే తాను బ్రతుకుతాడా తర్వాత?

అలా అని? ప్రాణం మీది భయంతో పిరికి తనానికి పోయి వేసిన అడుగు వెనక్కు తీయటమా? ధైర్యే సాహసే లక్ష్మీ అన్నారు తెగింపు చూపగలిగితేనే విజయలక్ష్మి వరిస్తుందట ఇదొక ఎడ్వెంచర్! ఏది ఏమైనా తను ఎవరికీ చిక్కకూడదు అందుకు ఎంత సాహస మైనా చేయాలి

నిదానంగా నడుచుకొంటూ సాకేత వాళ్ళ వాటా వైపు వెళ్ళాడు అందరూ నిద్రపోతున్నారు గాఢంగా

ట్రాన్స్ ఫార్మర్ బల్బు వెలుగుతున్నా ముఖాలు అస్పష్టంగా కనబడుతున్నాయి

తలాపు దిక్కున కొద్ది సేపు గుప్ చిప్‌గా నిలబడి నిదానంగా టార్చి లైట్ వేశాడు

ఇవతల ప్రక్కన పడుకున్న ఇద్దరూ ఆడపిల్లలే అంటే సాకేత వాళ్ళ చెల్లెలు కాకపోతే వాళ్ళు అటు పత్తిగిలి పడుకున్నారు మరో రెండడుగులు ముందుకు వేసి ముఖాలు చూడటానికి ప్రయత్నించాడు

ఈలోగా అటు ప్రక్కనుంచీ బేర్ అన్న భయ భ్రాంత మైన కేక ఆ వెనక దొంగ దొంగ అన్న అరుపులు మొదలయ్యాయి

రవికిరణ్ గుండె గుబేలుమంది ఒకే ఒక్క దూకుతో రోడ్డు మీదికి చేరాడు

దొంగ దొంగ అన్న అరుపులు ఇంకా ఎక్కువ అయ్యాయి

వీధి వీధంతా అలజడి అయి పోయింది

ప్రమాదం నుంచీ ఎలాగోలా బయట పడి తమ డాబా మీదికి చేరగలిగాడు రొప్పుతూ రోజుతూ ముఖానికున్న కర్చీఫ్ తీసేసి డాబా పిట్ట గోడ దగ్గిర నిలబడి గమనించటం మొదలు పెట్టాడు రోడ్డు మీద పరిస్థితి

కొందరు కర్రలు చేత పట్టుకొని కనిపించారు పరుగులెత్తుతూ

తప్పించుకు పోయాడండీ వెధవ – తమ యింటి ముందు దాకా వచ్చి ఆగి పోయారు

కొద్దిలో పోయాడండీ లేక పోతే ఎముకలు ఏరి పారేద్దుం

ఈమధ్య దొంగతనాలు అణిగి పోయాయి కద? మళ్ళా ఏమిటి?

పోలీస్ పెట్రోలింగ్ తగ్గి పోయిందిగా? అందుకే మళ్ళీ మొదలు పెట్టారు

మళ్ళీ ఏదో గ్యాంగి చేరి వుంటుంది సిటీకి

పోలీస్‌కు కంప్లయింట్ చేద్దాం ముందు ఏదైనా రేపట్నుంచీ కొంచెం జాగ్రత్తగా పడుకుంటూండమని మన వీధిలోని జనాన్ని హెచ్చరించాలి మనం

అవును మన జాగ్రత్తలో మనం వుండాలి తమలో తాము మాట్లాడుకుంటున్నారు వాళ్ళు

ఈలోగా బయటి హడావిడికి శేషాద్రిగారు యమునాదేవి బయటికి వచ్చారు నిద్రలేచి సౌందర్యకు మెలుకువ రానట్లుంది తల్లిదండ్రులతో కలిసి రాలేదు

వీధిలో పెద్దగా మాట్లాడు కుంటున్న జనాన్ని వాళ్ళు వాకబు చేసి విషయం ఏమిటో తెలుసుకున్నారు

ఇటు వేపే వచ్చాడండీ ఆ దొంగ వెధవ కళ్ళు కప్పి మాయమై పోయాడు మీరూ కొంచెం జాగ్రత్తగా పడుకోండి – అని జనంలో ఒకరు హెచ్చరిక కూ[illegible]శాడు

అలాగే అలాగే అని లోపలికి వెళ్ళి పోయారు శేషాద్రిగారు



యమునాదేవి డాబా మీదికి వచ్చి బాబీ! అని పిలిచింది

తల్లిని గమనించి తన స్థానంలోకి వెళ్ళి పడుకున్న రవికిరణ్ ఏమిటి మమ్మీ? అడిగాడు అమాయకంగా

ఇక్కడ పడుకుంటావా? ఇంట్లోకి వస్తావా?

ఇక్కడే పడుకుంటా మమ్మీ

జాగ్రత్త! మన వీధిలో దొంగల హడావిడిగా వుందట

నాకేం భయం లేదులే మమ్మీ నువ్వెళ్ళు

యమునాదేవి వెళ్ళి పోయింది

పిచ్చి జనం! – పెద్దగా నవ్వాలనిపించింది రవికిరణ్‌కు తానేదో ఘనకార్యం చేసినట్లుంది అతడికి

మర్నాడు విషయం తెలిసి దొంగ వల్ల భయ విహ్వలురాలైన తన స్నేహితురాల్ని పలకరించి రావటానికి బయలు దేరింది సౌందర్య

నేనూ వస్తా చెల్లాయ్ అంటూ తనూ సాకేత వాళ్ళ యింటికి వెళ్ళాడు చెల్లెలితో కలిసి రవికిరణ్

నా మెళ్ళోను చంద్రిక మెళ్ళోను ఏవో బంగారు నగలుంటయ్ వాట్ని కాజేద్దామని వచ్చినట్లున్నాడు కానీ మా మెళ్ళల్లో వీసమెత్తు బంగారం కూడా లేదని ఆ వెదవకు తెలియనట్లుంది ఎక్కడా దొరకనట్లు మా యింటికి దొంగతనానికి వచ్చాడు ఆరోగ్!

–సాకేత వాళ్ళ యింట్లో కాసేపు వుండి కర్ణకఠోరమైన మాటలు విని సౌందర్యను అక్కడే వదిలేసి తను ఇంటికి వచ్చేశాడు రవికిరణ్

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

ఆవేళ ఆదివారం కాక పోయినా ఏదో మత సంబంధమైన పండుగ కాబట్టి ప్రభుత్వ కార్యాలయాలకు శలవు రోజు అది

అనిరుధ్ ఇంట్లోనే వుంటాడు చదువుకోవటానికి ఇంకేమైనా పుస్తకాలు తెచ్చుకుందామని అతడి గదికి బయలుదేరింది సౌందర్య ఆ సాయంత్రం

ఇప్పుడు అనిరుధ్‌కు సౌందర్యకు బాగానే పరిచయం ఏర్పడింది

మంచం మీద గోడకు ఆనుకొని కూర్చొని ఏదో వ్రాసుకుంటున్న వాడల్లా సౌందర్య రాకతో లేచి మీరా! రండి కూర్చోండి అంటూ ఓ స్టూల్ తెచ్చి వేశాడు అనిరుధ్

ఏమిటండీ మీరు మొదలు పెట్టిన నవల ఇంకా పూర్తి కాలేదా? – కూర్చుంటూ అడిగింది సౌందర్య

లేదండీ కథ అంటే ఇలా ప్రారంభించాలి ఇలా ముగించాలి అన్న ఐడియా ముందే ఏర్పడుతుంది ఆ ప్రకారమే వ్రాసి అవసరమనుకొంటే ఒక్క రోజులోనే పూర్తి చేసెయ్యవచ్చు కానీ నవల అలాకాదు

నిజమేలెండి నవల అంటే అనేక మైన పాత్రలు వుంటయ్ వాళ్ళకు వింత వింత మనస్తత్వాలూ వుంటయ్ అనుకోండి అన్నీ కూడదీసుకొని వ్రాసే సరికి – టైమ్ ఎక్కువ తీసుకొంటుంది

నవల విషయంలోనూ రచయితకు ఓ నిర్దిష్టమైన ఐడియా మొదటే వుంటుందనుకోండి అయినా కొన్ని కొన్ని సందర్భాలలో మనసులో వేసుకున్న స్కెచ్ ప్రకారం కథ నడిచే అవకాశం వుండదు సన్నివేశాలు సంఘటనలను బట్టి మధ్య మధ్య కొత్త కొత్త పాత్రలు వస్తూంటయ్ అవసరానికి అనుగుణంగా ఒక్కొక్కప్పుడు వాటికీ ప్రాధాన్యత కల్పించ వలసి వస్తుంది ఓ పెద్ద నవల వ్రాయాలని మొదలు పెట్టేంది ఎన్నుకున్న కథను బట్టి చిన్న నవలగా కుదించుకో వలసి వస్తుంది అదే చిన్న నవల అని ప్రారంభించింది పెరిగిన పాత్రల అవసరాన్ని బట్టి ఓ పెద్ద నవలగా అవతరించినా ఆశ్చర్య పడనక్కరలేదు అంతా రచయితలను బట్టి వుంటుందనుకోండి

కావచ్చు మరి మీ నవల ఎంత దాకా వచ్చింది?

సగం కూడా పూర్తి కాలేదు ఏదైనా ఈ నెలాఖరు కైనా పూర్తి చేద్దాం అనుకుంటున్నాను

తర్వాత సౌందర్య లేచి మరేమైనా నాకు నచ్చిన పుస్తకాలుంటే తీసుకుంటాను అంటూ అల్మైరా దగ్గిరికి వెళ్ళింది

అలాగే మరో మాటండోయ్ సౌందర్య గారూ! ఓన్‌కుకింగ్ మొదలు పెట్టేశాను నేను పోయిన ఆదివారం మా వూరు వెళ్ళి సామాన్లు

ప్రతిస్పందన

తెచ్చేసుకున్నాను నా చేతి మీదుగా కాఫీ చేసి యిస్తాను రుచి చూడండి అన్నాడు అనిరుద్ధ్

అలాగే ఇవ్వండి ఓ రచయిత కలం నుండీ వెలువడిన రచనలు చదవటమే కాకుండా అతడు తన స్వహస్తాలతో తయారు చేసిచ్చిన కాఫీ త్రాగాను– అన్న మంచి అనుభూతి కూడా కలుగుతుంది నాకు అంది సౌందర్య

అల్మైరాలోని పుస్తకాలు కాకుండా గదిలో పరిచిన సామాన్ల వైపు చూసింది కొద్దిసేపు

స్టౌ వెలిగించి నీళ్ళు పెట్టాడు దాని మీద

వంట కూడా మీరే చేసుకుంటున్నారా?

నా వంటను నేను చేసుకొనే అవకాశం ఇవ్వటం లేదండీ చంద్రిక తన చదువును పక్కనపెట్టి ప్రొద్దున వచ్చి వంట చేసి పెడుతుంది సాయంత్రం నేను చేసుకుంటాలే అన్నా వినదు ప్రొద్దు గూక గానే మళ్ళా వస్తుంది కనీసం అంట్లు గిన్నెలు తోమటానికైనాపనిమనిషిని మాట్లాడుతానన్నాను డబ్బు దండగ అయినా చేసి పెట్టేదాన్ని నేనున్నానుగా బావా అంటుంది మనస్తత్వాల విషయంలో సౌశీలకు చంద్రికకు ఎంత తేడాయో చూశారా? మొత్తానికి నన్ను రుణగ్రస్తుణ్ని చేసి పారేస్తోందండీ చంద్రిక

నేనూ గమనించానండీ చంద్రికకు మీరంటే ఎంతో అబిమానం

బందువుగా కొంత అబిమానం వుండటం సహజమే అనుకోండి కానీ చంద్రిక వెర్రి అభిమానమే నన్ను కొంత ఇబ్బంది పెడుతోంది మరీను ప్రొద్దున సాయంత్రం మాయింటికి వచ్చి– ఇక్కడ గంటల తరబడీ వుంటున్నా చంద్రికను ఏమాత్రం హెచ్చరిస్తున్నట్టు లేదు అత్తయ్య మామయ్య ఎందుకంటే ఆమె కూడా యుక్త వయసులోకి వచ్చేసింది ముఖ్యంగా ఇరుగు పొరుగు ఏమనుకుంటారు అన్న సంశయం కూడా వాళ్ళకు కలగటం లేదు అదేనాకు ఆశ్చర్యంగా వుంటోంది

ఆశ్చర్యం ఎందుకండీ? మీ మీద మీ మంచితనం మీద నిరంజనరావు గారికి రేణుకమ్మ గారికి కొండంత నమ్మకం వుండి వుండొచ్చు ఇక ఇరుగు పొరుగు అంటారా– ఏవేవో వూహించు కుంటూంటారు అవన్నీ పట్టించుకో కూడదు మనం అయినా ఓ రచయిత అయిన మీకు నేను చెప్ప వలసిన పని లేదనుకోండి

నేనూ అలావుద్దేశ్య పడబట్టే నండీ మా యింటికి రావద్దు అని చంద్రికకు నిర్మోహ మాటంగా చెప్పకుండా వూరుకుంటున్నది

సౌందర్య తనకు కావలసిన పుస్తకాలు చూసుకోవటం లోనూ అనిరుద్ధ్ కాఫీ తయారు చేయటంలోనూ మునిగి పోయారు

అదే సమయంలో అక్కడికి చంద్రిక వచ్చింది

నీకూ నా చేతి కాఫీ ప్రాప్త ముంది సమయానికి వచ్చావు రా చంద్రికా అన్నాడు అనిరుద్ధ్ నవ్వుతూ

నీ చేతి కాఫీ త్రాగటమా! ఎంత భాగ్యం! ఏం సౌందర్య అక్కా నువ్వు వచ్చి ఎంతసేపైంది? అంటూ సౌందర్య దగ్గరికి వచ్చింది

కొద్దిసేపైంది ఏమిటి ఇలావచ్చావ్? మీ బావకు వంట చేసి పెట్టే టైమ్ అయిందా అప్పుడే? నవ్వుతూ అడిగింది సౌందర్య

అవును బావ అందరిలాంటి మామూలు మనిషి అయితే నేను రిస్క్ తీసుకొనే దాన్నే కాదక్కా జీవితాలు మనుషులు మనస్తత్వాలు – వీట్ని విపులంగా అర్థం చేసుకో గల రచయిత! ఇప్పుడు నేనూ బావ అభిమాన పాఠకు రాళ్ళ లిస్టులో చేరి పోయానక్కా! ఆఫీసులో చాకిరీ ఎలాగో తప్పదు ఇక ఇంటి దగ్గిర కూడా వంట – ఇంటి చాకిరీ మొదలు పెడితే అతడికి మంచి మంచి కథలు వ్రాసే సమయం ఎలా చిక్కుతుంది? బావ మీది గౌరవంతో ఏదో వుడతాభక్తిగా తోడ్పడాలను కున్నాను ఆ ప్రకారం చేస్తున్నాను అంటూ తన అభిప్రాయం చెప్పింది చంద్రిక

సౌందర్య, అనిరుద్ధ్ మరి మాట్లాడ లేక పోయారు కొద్ది సేపు

(ఇంకాఉంది)

సుధీమణి శ్రీ దేవరాజ సుధీ

మద్రాసు నగరం నాలుగు దశాబ్దాల క్రిందటి వరకూ తెలుగు బాషా సాహిత్యాలకు కూడా తమిళంతో పాటు కేంద్రంగా ఉండినది ఉత్తరాన ఒరిస్సాలోని చత్రపురం మొదలు దక్షిణాన తిరునల్వేలి వరకూ తెలుగు బాష వ్యాప్తమయి ఉండినది తంజావూరు మధుర ఎట్టియాపురం పుదుకోట పాలకులు తెలుగు బాషను ఆదరించే వారు ఆంధ్ర వాఙ్మయాన్ని వారు పోషించి ఎన్నో గ్రంథాలను రచింపజేసిన సంగతి వాఙ్మయాబిమానులకు తెలియనిది కాదు ఆ ప్రాంతాల విద్వాంసులు ఇండ్లలోనూ వ్యవహారాదుల్లోనూ తమిళ బాషను వాడుతున్నా గ్రంథ రచన చేసి ఆంధ్ర వాఙ్మయానికి పుష్టిని కలిగించారు దక్షిణాత్యాంధ్రులు తెలుగు దేశంలో ఉన్నవారికి ఈ విషయంలో ఏ మాత్రం తీసిపోలేదు చెంగల్పట్టు జిల్లా శ్రీ పెరుంబు దూరులో ఉండిన పరవస్తు చిన్నయసూరిగారి నీతి చంద్రిక తెలుగు విద్యార్థులందరికీ అవశ్య పఠనీయంగా ఉండినది ఆంధ్ర వ్యాకరణ పరిజ్ఞానానికి సూరిగారి బాల వ్యాకరణం ఎంతగా ఉపయోగపడుతున్నదీ అందరికీ తెలుసును శబ్దార్థావగతికి ఆధారంగా ఉంటూ అమూల్యమైన శబ్ద రత్నాకర నిఘంటువును రచించిన బహుజనపల్లి సీతారామాచార్యులుగారు తంజావూరు జిల్లా నాగ పట్టణానికి చెందిన వారని చాలా మందికి తెలియకపోవచ్చు వీరిద్దరూ చెన్న పట్టణంలోని విద్యాలయాలలో అధ్యాపకులుగా ఉండి సాటి లేని సాహిత్య సేవ చేశారు చెప్పడం మరిచాను శ్రీ సీతారామాచార్యులుగారు నిఘంటువుతో పాటు ప్రౌఢ వ్యాకరణమనే వ్యాకరణ గ్రంథాన్ని వ్రాశారు దానిని పఠించి అవగాహన చేసికోనిదే తెలుగు వ్యాకరణంలో పాండిత్యం సంపాదించడం సాధ్యం కాదు


వీరి కోవకు చెందినవారే తంజావూరు వారు తంజనగరం దేవరాజసుధీ అనే సుధీమణి దేవరాజ సుధి అనే పేరు కొంత వింతగా తోచవచ్చు ఆయన అసలు పేరు తేవప్పెరుమాళ్లయ్య తెలుగుతో పాటు సంస్కృతంలో కూడా గొప్ప విద్వాంసులైన తేవప్పెరుమాళ్లయ్యగారు తమకుగల సంస్కృత బాషాబిమానంకొద్దీ తమ పేరును సంస్కృతీకరించి దేవరాజ సుధి అని చెప్పుకున్నారు ఆయన సందర్భానుసారంగా ఈ రెండు పేర్లను వాడేవారు ఈయన కూడా పై వారి వలెనే చెన్న పట్నానికి వచ్చి స్థిర నివాసం కల్పించుకున్నారు ఈయన అధ్యాపకులుగా పని చేసినదీ లేనిదీ తెలియదు కాని గ్రంథాలను ప్రకటించే సంస్థలలో పని చేస్తూ ఉండేవారు

సంస్కృతాంధ్ర గ్రంథాలు ప్రకటించుటలో అప్పుడు వావిళ్లవారిదే పై చేయి అని అందరికీ తెలుసును వావిళ్ల సంస్థవలెనే ఆనంద ముద్రణాలయం వారు కూడా సంస్కృతాంధ్ర గ్రంథాలనూ కన్నడ గ్రంథాలనూ ముద్రించి ప్రకటించేవారు తేవప్పెరుమాళ్లయ్యగారికి ఆనంద ప్రెస్సువారి ఆశ్రయం లభించినది ఆ ప్రెస్సు వారు ప్రకటించే ఆంధ్ర గ్రంథాలనుతెలుగు దేవనాగరి లిపులలో ప్రకటించే సంస్కృత గ్రంథాలనూ తెలుగు లిపిలో ప్రకటించే ద్రావిడ దివ్య ప్రబంధాలనూ వీరు పరిష్కరించేవారు

గ్రంథ సంస్కరణలోనే కాదు గ్రంథ రచనలో కూడా ఈయన మిక్కిలి సమర్థులు ఆనంద ముద్రణాలయాధిపతుల ప్రార్థన పయి ఈయన వాల్మీకి రామాయణాన్ని యదా మూలంగా వచనంలో అనువదించారు ఆ బృహద్గ్రంథం పెద్ద సైజులో చాలా సంపుటాలుగా ప్రకటించబడినది అదస్సూచికలలో విశేష విషయాలు వివరించబడినవి అంతకు ముందు యదా మూలమైన ఆంధ్ర వచనం వాల్మీకి రామాయణానికి వచ్చినట్లు లేదు అది తెలుగు నాట మంచి ప్రచారం పొందింది ఆయన సంస్కృత విద్వాంసులగుట వల్లనూ గ్రాంథిక బాషాబిమానులు కావటం వల్లనూ శైలి కొంత ప్రౌఢంగా ఉండడం సహజం అయినా చదువరులకు అర్థం చేసుకోవడంలో శ్రమ ఉండేది కాదు

ఆనంద సంస్థ వారు ప్రచురించిన వసు చరిత్రకు ఈయన విపులమైన వ్యాఖ్య వ్రాయడం కూడా వీరి యశస్సునకు దోహదమయింది అంత విపులమైన వ్యాఖ్య ఆ ప్రబంధానికి మరొకటి వెలువడలేదు దానిని పరిశీలన దృష్టితో పఠించినవారికి సంస్కృతాంధ్రాలలో చక్కని జ్ఞానం కలుగుటలో సందేహం లేదు

ఈ శతాబ్ది ప్రారంభ దశలోనే తెలుగు బాషలో గ్రాంథిక వ్యావహారిక వాదాలు అంకురించి ప్రచారానికి సిద్ధమయాయి వ్యావహారిక వాదానికి గురజాడ అప్పారావుగారు నాయకులు గ్రాంథిక వాదానికి జయంతి రామయ్యపంతులుగారు మొనగాళ్లు మద్రాసులో ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుగా ఉన్నత పదవిలో ఉన్న రామయ్య పంతులుగారికి గ్రాంథిక బాషాబిమానులు పిఠాపురం మహారాజా వారు అండగా నిలిచారు అప్పుడే మద్రాసులో పిఠాపుర ప్రభువుల ఆర్థిక సహాయంతో ఆంధ్ర సాహిత్య పరిషత్తు స్థాపించబడింది అది రెండు నెలలకు ఒకసారి వెలువడే సాహిత్య పత్రికను గ్రాంథిక బాషా ప్రచారానికి ప్రారంభించింది సూర్యరాయాంధ్ర నిఘంటువు ప్రారంభమైనది కూడా ఆ సమయంలోనే మహారాజావారి పేరుతో వెలువడే ఆ నిఘంటు నిర్మాణానికి అయే వ్యయమంతా తామే భరించ డానికి ఆ ప్రభువు నిశ్చయించుకున్నారు పరిషత్తు కార్యాలయం పుదుపేటలో చిన్న ఇంటిలో ఉన్నందున పెక్కు మంది విద్వాంసులు పని చేయుటకు అనువుగా నిఘంటు కార్యాలయం పుదుపేటకు దగ్గరగా ఉన్న చింతాద్రి పేటలో కొమర్రాజు లక్ష్మణరావు పంతులుగారు స్థాపించిన విజ్ఞానచంద్రికా గ్రంథ మండలి ఉన్న గృహానికే మార్చబడింది సూర్యరాయాంధ్ర నిఘంటువూ లక్ష్మణరావు పంతులుగారి ఆంధ్ర విజ్ఞాన సర్వస్వం ఒకే స్థలం నుండి వెలువడసాగినవి రెండు కార్యాలయాలలోని వారూ పరస్పరం సంప్రతింపులు జరుపుకునేవారు నిఘంటు కార్యాలయంలో ప్రధాన పండితులు శ్రీ వేదం వేంకటరాయశాస్త్రి గారు వారి తరువాతి స్థానం శ్రీ తేవప్పెరుమాళ్లయ్యగారిది వీరు ప్రధానంగా సంస్కృత పదాలను చూసేవారట!



సుధీమణి శ్రీ దేవరాజసుధి

ఈ కార్యాలయంలో ప్రవేశించిన తర్వాత ఆయన ఆనంద ప్రెస్సు వారి తోడి సంబంధం తగ్గించుకున్నారు ప్రెస్సు యాజమాన్యంలోని మార్పు కూడా దీనికి కొంత కారణమై యుండవచ్చును

సూర్యరాయాంధ్ర నిఘంటువు పని మందకొడిగా జరిగేదని ప్రతీతి ఏమంటే ప్రతీ పదానికీ అర్థ నిర్ణయంలో పెక్కు గ్రంథాల నుండి ఎక్కువగా ప్రమాణాలు ఇస్తూ ఉండడం వల్ల జాప్యం జరుగుతూ ఉండవచ్చును అదీ కాక దానిని పర్యవేక్షిస్తున్న రామయ్యపంతులుగారు ఉద్యోగ విరమణ చేసి విశ్రాంతి తీసుకొనుటకు మద్రాసు విడిచి వెళ్ళడం కూడా ఒక కారణమై ఉండవచ్చును అందువల్ల మహారాజావారు నిఘంటు కార్యాలయాన్ని మద్రాసు నుండి పిఠాపురానికి మార్చారు స్వస్థానాన్ని విడిచి అక్కడికి వెళ్ళడానికి వెంకటరాయశాస్త్రి గారు ఇష్టపడలేదు కాని తేవప్పెరుమాళ్ళయ్యగారు మాత్రం సమ్మతించి పిఠాపురం వెళ్ళినారు ఆయన తమ జీవిత శేషాన్ని అక్కడనే గడపినట్లు కాన వస్తున్నది అక్కడి పండితులతోడి గోష్ఠి ఆయనకు తృప్తి కలిగించినట్లు వినికిడి

శ్రీ దేవరాజ సుధి నిండు కుండ మహా విద్వాంసులై ఉన్నా ఆయన సామాన్యుని వలెనే కనబడేవారట! పరమ శాంతమూర్తి ఎవరు నిందించినా ఎవరు విమర్శించినా తన్ను కాదనుకునే పద్ధతిలోనే ఉండేవారు

వాల్మీకి రామాయణాన్ని సరళమైన వ్యావహారిక భాషలో రచించి ప్రఖ్యాతి గాంచిన శ్రీ శ్రీనివాస శిరోమణిగారు ఒకప్పుడు తంజావూరు నుండి మద్రాసు రావడానికి అక్కడ రైలెక్కారు మద్రాసుకు వస్తున్న శ్రీ తేవప్పెరుమాళ్ళయ్యగారు కూడా ఆ పెట్టెలోనే ఎక్కడం తటస్థించింది ఆయన ఎవరైనదీ శిరోమణిగారికి తెలియదు ఎవరో సామాన్య వ్యక్తి అని అనుకున్నారు ఆయన ఎవరైనదీ ప్రశ్నించలేదు కూడా

రాత్రి ప్రయాణంలో రైలు ప్రయాణీకులకు నిద్ర పట్టడం అరుదు అందులోనూ అప్పుడు రిజర్వేషను పద్ధతి లేదు కూర్చోడా నికి జాగా దొరికితే చాలని అనిపించేది తెవప్పెరుమాళ్ళయ్యగారుతన ప్రక్కన కూర్చున్న ఒకరితో తెలుగు మాట్లాడడం వల్ల ఆయన ఆ ప్రాంతానికి చెందిన తెలుగువారే అయి ఉంటారని శిరోమణిగారు గ్రహించారు ఆయనతో మాటలాడాలనే కుతూహలం కలిగి పలకరించారు ఇష్టాగోష్ఠ సంబాషణల్లో వాఙ్మయాన్ని గురించిన ప్రస్తావన కూడా వచ్చింది దానితోపాటు రామాయణం అనువాదాలను గురించిన చర్చ కూడా ప్రసక్తమయింది తేవప్పెరుమాళ్ళయ్యగారి అనువాదం అదివరకే మంచి ప్రచారాన్ని పొంది ఉండినది సందర్భానుసారంగా శిరోమణిగారు ఆ రామాయణానువాదాన్ని గూర్చి మాట్లాడుతూ అందులోని రచన అస్వాబావికంగా ఉన్నదనీ బాష వింత రీతిలో ఉన్నదనీ అది జనానికి ఉపయోగించదనీ అంటూ కొన్ని సందర్భాలను ఉదహరించారు ఆయన అభిప్రాయం ఈ విధంగా ఉండవచ్చునేమో! అని సమాధానం శాంతంగానే వచ్చింది శిరోమణిగారు ఊరుకోక ఆ రచనను తీవ్రంగా విమర్శించారు చర్చ చాలా సేపు జరిగింది మరొకరైతే ఉద్రేకంతో పరుషంగా మాట్లాడేవారు కాని శాంత మూర్తి అయిన తేవప్పెరుమాళ్ళయ్యగారు తమర్శివిమర్శించినా ? మాత్రం చలించలేదు ఇలా రాత్రి గడిచిపోయింది మరి కొన్ని గ్రంథాలను గురించిన సంభాషణలతో

ఉదయం రైలు ఎగ్మూరు స్టేషను చేరుకున్నది ఇద్దరూ రైలు దిగుతున్నప్పుడు శిరోమణిగారు పెరుమాళ్ళయ్యగారితో రాత్రంతా మీతో సంబాషించినా మీరెవ్వరో అడగడమే మరచిపోయాను మీ నామదేయం ఏమిటి అని అన్నారు ఆ తేవప్పెరుమాళ్ళయ్యను నేనే అని మెల్లగా అన్నారు ఆ మాట విని శిరోమణిగారు నిర్ఘాంతపోయారట! క్షణం నిశ్చేష్టులయి నిలిచిపోయారట! క్షమాపణ చెప్ప యత్నించేలోగా ఆ శాంతమూర్తి వెళ్ళిపోయారట!

ఒకప్పుడు ప్రసంగవశాన ఈ సంగతిని శ్రీనివాస శిరోమణిగారే నాతో చెప్పారు ఆ సుధీమణి స్వబావాన్ని తెలుపుటకు ఈ ఒక్క ఉదాహరణే చాలుననుకుంటాను —'అంగిరస'

నాగరాజు

శ్రీమతి శుభ

"నాగపూజ సినిమాలో ఒక చిన్న పాప పాములాగ ప్రవర్తిస్తూ ఉంటుంది రాత్రిపూట ఆ పాప నాగుపాముగా మారి దుష్టశిక్ష, శిష్టరక్ష చేస్తూ వుంటుంది ఆమె పిలిస్తే చాలు కొండల్లో నుంచి కోనల్లో నుంచి పాములు బిలబిలా వచ్చేస్తూ వుంటాయి నృత్యం చేస్తాయి సంగీత వాద్యాలు మోగిస్తాయి వాటిలో నూ- మంచివీ చెడ్డవీ! వాటికి పగలూ ప్రణయాలూ! ఒకటి కాటు వేస్తే మరొకటి వచ్చి విషాన్ని పీల్చేసి మనిషిని బ్రతికించడం! వాటిలో నూ రాజకీయాలు!

నాగపట్నం ప్రజల్ని ఆసినిమా బ్రహ్మాండంగా ఆకర్షించింది ముఖ్యంగా మహిళల్ని పిల్లల్ని

ఆ సినిమా హాలుక ఎదురుగా ఒకరిక్షా దాని రెండు ప్రక్కలా-

అద్భుత సర్ప ప్రదర్శన

అఖిల భారత ఖ్యాతి గాంచిన నాగరాజు గారి

స్నేక్ షో

ప్రవేశ రుసుము ఒక రూపాయి మాత్రమే

అని రాసి ఉన్న బోర్డులు

సినిమా నుండి జనం బయటకు వస్తున్న సమయంలో రిక్షాలో కూర్చున్న కుర్రాడు మైక్ అందుకొని-

సినిమా చూసి వస్తున్న మహాజనులారా! వినండి! మీరిప్పుడు తెరమీద పాములు చూసి వస్తున్నారు అవి నిజం పాములు కావు! సినిమా ట్రిక్కులు! పాములు అలా ప్రవర్తించవు! రండి! సజీవ సర్పాల్ని చూడండి వాటి గురించి తెలుసుకోండి మూఢనమ్మకాలు తొలగించు కోండ అని ఉపన్యాసం ప్రారంభించాడు

నాగపట్నంలో సర్ప ప్రదర్శన రెండు వారాలుగా జరుగుతోంది నాగరాజు ఆంధ్రుడే చదువు వంటబట్టక పదో క్లాసుతో ఆపేసి యింట్లోంచి పారిపోయి అడవుల్లో తిరుగుతూ ఆదివాసుల్ని మచ్చిక చేసుకుని పాములు పట్టడం విషం పిండడం నేర్చుకున్నాడు వాటిలో రకాలూ అలవాట్లు క్షుణ్ణంగా పరిశీలించాడు

వాటి గురించి ఒక పుస్తకం రాయాలనీ ప్రజల మూఢ నమ్మకాల్ని రూపు మాపాలని కోరిక కలిగింది చిన్న లారీ గాజు తొట్లు గట్రా సమకూర్చుకుని ఊరూరు తిరుగుతూ ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నారు

మ్యాటినీ చూసి బయటకు వస్తూ స్నేక్‌షో ప్రకటన విన్న బుజ్జి "అక్కడికి వెళ్దామని మారాం చేస్తే - కుర్రాడు ముచ్చట పడుతున్నాడు కదాని తీసుకు వెళ్ళాడు చిన్నారావు

పొడుగ్గా గుడారంలో మధ్యగా ఈ చివర నుండి ఆ చివరకు తాడు కట్టబడి వుంది ఆ హద్దుదాటి ఎవరూ లోనికి వెళ్ళ కూడదు తాడుకు అటు ప్రక్కగా పొడవునా బెంచీలున్నాయి- ఎత్తుగా వాటి మీదున్న గాజు తొట్టెల్లో పాములున్నాయి మూత తెరిచి తొట్టెలో చుట్ట బెట్టుకుని పడుకున్న పాముని బయటకు తీసి వివరిస్తున్నాడు నాగరాజు

అక్కడ సుమారు పాతిక మంది ఉంటారు వాళ్ళెవరూ ఉపన్యాసం వినడం లేదు! నాగరాజు శరీరం మీద ప్రాకుతున్న పాముల్ని వింతగా చూస్తున్నారు!

అతని షర్ట్ జేబులో దూరిన ఒక పాము పిల్ల తలపైకెత్తి మనుషుల వైపు వింతగా చూస్తోంది మరొకటి ఫ్యాంట్ జేబులో దూరడాన్కి ప్రయత్నిస్తోంది ఇంకొకటి హారం లాగ తలకు చుట్టుకొని పైకి వెళ్ళాలా కిందకు వెళ్ళాలా అని కాబోలు ఆలోచిస్తోంది!

బుజ్జి చిన్నారావు నోళ్ళు తెరచి దిగ్భ్రాంతిగా చూస్తున్నారు

చీమ చిటుక్కుమన్నా వినగలిగే వాడికి పాము చెవులున్నాయి అంటారు గాని పాముకి చెవులు లేవుసార్! భూమిలో కలిగే ప్రకంపనాలను గ్రహించి ఎదురుగా ఏదోవస్తున్నదని తెలుసుకుంటుంది పాము అలా తెలుసుకుని తల ఎత్తి చూస్తుంది అనుమానం నాలుకను బయటకు చాపి వాయు తరంగాల నుండి శత్రువుల రాకను గ్రహిస్తుంది సంగీతం విని పాము నృత్యం చేస్తుందనడం శుద్ధ అబద్ధం! నాగస్వరం ఊదేవాడ్ని గమనించండి అతడు నాగస్వరం ఊదుతూ తల యిటూ అటూ తిప్పుతోంటే చలించే వాద్యాన్ని చూస్తున్న పాము కూడా తల తిప్పుతుంది! అది నృత్యం కాదు! ఆ వాద్యం తన మీద కొచ్చి పడుతుందేమో నన్న భయం! అందుకే జాగ్రత్తగా వాద్యాన్ని పరిశీలిస్తూ అది ఎటు తిరిగితే తల అటు తిప్పుతుంది!"

అలా చెబుతూనే ఒక తొట్టిలో చేయి పెట్టి పాముని బయటకు తీసాడు నాగరాజు బయటకు వస్తూనే అది ఖస్సుమని అతని చేతి మీద కాటు వేసింది ప్రేక్షకులంతా హడలిపోయి దూరంగా జరిగారు ఏమీ జరగనట్లే నాగరాజు మాట్లాడుతూనే రెండో చేతితో పాము తలను గట్టిగా పట్టుకున్నాడు అది విల విలలాడిపోతూ ఆ రెండో చేతికి చుట్టుకుంటోంది

నవ్వుతూ ప్రేక్షకుల వైపు చూసాడు "భయపడకండి కాటు వేసే ప్రతి పాముా కాలనాగు కాదు! ఇది విషం లేని పాము! ప్రమాదకరం కాదు! అంటూ ఆ పాము దౌడలు రెండూ విడదీసి దాని కోరల నిర్మాణం చూపించాడు తర్వాత తన మీద ప్రాకుతున్న పాములన్నింటిని తీసేసి తొట్టెల్లో ఉంచేశాడు

చివరి బెంచీ మీద పెద్ద శవ పేటిక లాగ గాజు పెట్టె ఒకటుంది దానిలో ఒక ప్రక్క పాలగిన్నె మరొక ప్రక నాలుగైదు కోడిగుడ్లు ఉన్నాయి

గుడారంలో ఒక ప్రక్క ప్రత్యేకంగా కొన్ని తొట్టెలున్నాయి అవన్నీ విషనాగులు ఒక చేతితో తల రెండో చేతితో తోక ఒడుపుగా పట్టుకొని ఒక నాగు పాముని జాగ్రత్తగా తెచ్చాడు నాగరాజు దానికి నిన్నటి నుండి ఆహారం యివ్వలేదట

దాన్ని చాలా జాగ్రత్తగా చివరి బెంచీ మీదున్న పేటికలో నికి వదిలాడు నాగరాజు ఆహారం కోసం అది ఆత్రంగా పేటిక అంతా కలియదిరుగుతోంది కాని పాలు తాగలేదు! గుడ్లు తినలేదు!

'చూశారా! మనవాళ్ళు నాగుల చవితి పేరు చెప్పి ఎన్ని పాలు, గుడ్లు వృధా చేస్తున్నారో! అని పక పక నవ్వేశాడు నాగరాజు అలా నవ్వుతూనే బోనులో నుంచి ఒక ఎలుకను తీసి పేటికలో వదిలిపెట్టాడు

వెంటనే పాము ఆహారాన్ని గుర్తించింది! ఎలుక అపాయాన్ని గ్రహించింది!

ప్రాణ భీతితో ఎలుక ఆ కాస్త చోటులోనే పరిగెత్తుతూ తప్పించుకోడాన్కి ప్రయత్నిస్తోంటే ఆకలితో దహించుకుపోతున్న పాము బుసలు కొడుతూ దాన్ని అందుకోడాన్కి ఆత్రపడుతోంది!

ప్రేక్షకులకు ఎంత థ్రిల్! ఎంత అద్భుతం!

చూస్తూ వుండగానే పాము ఫెళ్ మని ఎలుకను కాటు వేసి కదలకుండా చుట్టబెట్టుకుంటూ వుంటే ఎలుక గిజ గిజలాడుతూ అరుస్తోంటే-

అయ్యో పాపం అనుకున్నారు కొందరు

భలే భలే అనుకున్నాడు చిన్నారావు!

తర్వాత మరో నాగు పాముని తెచ్చి విషం ఎలా తీస్తారో చూపించాడు నాగరాజు దానికి కోపం జాస్తి కాబోలు! రుస రుసలాడుతూ బుస్ బుస్‌మని గాజుని కాటు వేస్తోంది విషం అంతా పిండేశాక- నాగరాజు ఏమరిపాటుగా వుండగా- ఆ అవకాశం కోసమే ఎదురు చూస్తున్నట్టు అతని చేతిమీద రక్‌మని కాటు అందుకుంది!

ప్రేక్షకుల గుండెలు ఝల్లుమన్నాయి!

వాళ్ళ ముఖాల్లోని భయం చూసి నవ్వుకున్నాడు నాగరాజు, 'విషం అంతా పిండేశాను కదా!' మళ్ళా



విషం తయారు కావడాన్కి కొన్ని గంటలు పట్టుతుంది. ఇప్పుడిది కాటు వేసినా ఫర్వాలేదు" అంటూ దాన్ని మెడకు చుట్టుకున్నాడు.

"రండి సార్! మీలో సాహసవంతులు ముందుకు వచ్చి ఈ నాగరాజుని మెడలో ధరించండి! రండి సార్! ఆహ్వానించాడు నాగరాజు.

అందరి ముఖాల్లోనూ భయమే! ఎవరూ ముందుకు రాలేదు.

ధైర్యంగా ధృఢంగా కనిపించిన చిన్నారావుని ఆహ్వానించాడు నాగరాజు.

చిన్నారావు ఒక అడుగు ముందుకేసాడు. నాగరాజూ ఒక అడుగు ముందుకు వచ్చాడు. అతని మెడలో వున్న నాగరాజు భయంకరంగా బుసకొట్టి మెరుపు వేగంతో పడగ విసిరింది!

ఆ కాటు సరిగా నెత్తి మీద పడవలసిందే. ఒక్క అంగుళంలో తప్పించుకున్నాడు చిన్నారావు.

అందరి గుండెలూ గుభేల్ మన్నాయి. చిన్న పిల్లలు కెవ్వున అరిచేశారు.

అంతే! చిన్నారావు బుజ్జిని లాక్కుని బిర బిర బయటకు పోయాడు.

అతని కంగారు చూసి నవ్వుకున్నాడు నాగరాజు. "పాముల్లో 90 శాతం నిరపాయకరం. కాటు వేసినా ప్రమాదం లేదు. మిగిలిన పది శాతంలో కూడా అన్ని వేళలా విషం ఉండదు. విషం లేనప్పుడు కాటు వేసినా ఫర్వాలేదని మీరు కళ్లారా చూసారు. ప్రజలు మూఢంగా మంత్రగాళ్ళని నమ్ముతున్నారు. తిత్తుల్ల నిండా విషం వున్న పాము కాటేస్తే ఏ మంత్రగాడూ



రక్షించలేడు! అలస్యంగా అయితే డాక్టర్లూ రక్షించలేరు! నిరపాయకరమైన పాము కాటు వేస్తే మాత్రం మంత్రగాడు ఫోజు పెట్టి తన వల్లనే మనిషి బ్రతికినట్లు చెప్పుకుంటాడు మంత్రాలు లేవు వాళ్ళని నమ్మకండి అలవాటుగా ఉపన్యాసం దంచేస్తూన్న నాగరాజు దృష్టి గుమ్మం వద్ద తచ్చాడుతున్న ఒక వ్యక్తి మీద పడింది

ఆయన పరమేశ్వరశాస్త్రి ఖద్దరు పంచె కట్టుకుని భుజం చుట్టూ పండిత శాలువా కప్పుకున్నాడు ముఖంలో వర్చస్సు కళ్ళల్లో వెలుగు నుదుట మూడు రేఖలు విభూతి మధ్య రేఖ మధ్యగా గంధం కుంకుమ బొట్టు

మనవడు స్నేక్‌షోకి వెళ్ళాడని తెలిసి వాడిని పిలుచుకు వెళ్ళడానికని వచ్చాడాయన నాగరాజు ఉపన్యాసం విని నవ్వుకుంటున్నాడాయన

ఏం పంతులుగారూ! నవ్వుకుంటున్నారు! నేను చెప్పిన దానిలో తప్పు ఉందా? అడిగాడు నాగ రాజు కవ్వింపుగా

శాస్త్రి లోనికి వచ్చాడు ముఖం గంభీరంగా వుంది మిడి మిడి జ్ఞానంతో మిడిసి పడ కు నాయనా! సైన్స్ సైన్స్ అంటారు గాని ఆ సైన్స్‌కి అందని విషయాలూ వున్నాయి పాము మంత్రం నాకు తెలుసు ఎందరినో రక్షించాను అన్నాడు సౌమ్యంగానే

'అవన్నీ విషం లేని బురద పాము కాట్లు అయ్యుంటాయి!

కాదు విష నాగు కాట్లే

'అయితే మీ మనవడిని నాగు పాముతో కాటు వేయిస్తాను మంత్రం వేసి రక్షించగలరా? దర్పంగా అడిగాడు నాగరాజు

శాస్త్రి మాట్లాడలేదు

పోనీ నన్ను నేను కాటు వేయించుకుంటా రక్షిస్తారా? ఛాలెంజ్ విసిరాడు నాగరాజు

నా దంతాలు ఊడిపోయాయి నాయనా! వాక్‌శుద్ధి ఉచ్చారణ సరిగా లేకపోతే మంత్రం పని చేయదు నేనిప్పుడు మంత్రం వేయలేను


పోనీ లోక కల్యాణం కోసం దంత వైద్యునిచే పళ్ళు కట్టించుకోండి

అందరూ ఘొల్లున నవ్వేశారు శాస్త్రి ముఖం జేవురించింది మనమడి చెయ్యి పట్టుకుని గంభీరంగా రెండడుగులు వేసి నాగరాజు వైపు తిరిగాడు -

నీ మెడలో వున్న ఆ నాగరాజు యిప్పుడే బయటకు వెళ్ళిన చిన్నారావు మీద ఎందుకనో పగ పట్టి వుంది! ఏదో ఒకనాడు ఆ చిన్నారావు ఈ నాగరాజు కాటు వల్లనే మరణిస్తాడు మంత్రాలను నమ్మవద్దులే నీ సైన్స్ ఉపయోగించి అతడ్ని బ్రతికించు చాలు!' అన్నాడు

పాముకి పగా?! తన పుట్ట ఎక్కడుందో తనే గుర్తు పెట్టుకోలేని ఉత్తి మతి మరుపు జీవి పాము! వెటకారంగా నాగరాజు నవ్వుతోంటే పెద్ద అంగలు వేస్తూ శాస్త్రి మనవడ్ని లాక్కుపోయాడు

అక్కడున్న పాతిక మందిలోనూ కొందరు



నాగరాజు

నాగరాజుని మరి కొందరు శాస్త్రిని మనసులోనే సమర్థించారు

వాళ్ళు ఆ సంభాషణను ఒకటి రెండు రోజుల్లో మరచిపోయే వారే! కాని మూడు రోజులు గడిచాకనాలుగో రోజు రాత్రి- చిన్నారావు మంచం మీద పడుకున్న వాడు పడుకున్నట్లే మరణించాడు పాము కాటు వల్ల మరణించినట్లు డాక్టర్ చెప్పాడు!

ఆ వార్త నాగపట్నంలో అపూర్వ సంచలనం కలిగించింది!

ఆ రోజు శాస్త్రి నాగరాజుల సంవాదం విన్న వారిలో స్థానిక దిన పత్రిక సంపాదకుడు కూడా వున్నాడు

చిన్నారావు మరణ వార్తను తన పత్రికలో ప్రచురిస్తూ ఆ సంపాదకుడు- సైన్స్ సైన్స్ అని గోల చేసే మిడి మిడి జ్ఞానం గాళ్ళని దుయ్యబట్టాడు అపూర్వ అద్భుత అమోఘ భారతీయ విజ్ఞానాన్ని పరిహసించే నాగరాజులాంటి కుహనా హేతువాదుల వల్లనే దేశం తగలబడిపోతోందని వాపోయాడు పాము పగ పట్టగలదని నిర్ద్వంద్వంగా నిరూపణ అయిందనీ స్నేక్‌షోలో ఎన్ని పాములు ఎంత మంది మీద పగలు పెంచుకున్నాయో తెలియదని వెంటనే ఆ ప్రదర్శనను ఆపు చేయించి నాగరాజును పట్నం నుండి పంపివేయాలని సంపాదకుడు రాసాడు

అంతే కాదు తన అభిప్రాయంతో ఏకీభవించే పాఠకులను చేరదీసి ఊరేగింపుగా కలక్టర్ వద్దకు వెళ్ళి మహజరు సమర్పించాడు

పరిస్థితి అనూహ్యంగా ఎదురు తిరగడంతో ఖిన్నుడయిపోయాడు నాగరాజు కలెక్టర్ నిషేదించినా మానినా ప్రజా విశ్వాసం కోల్పోయిన తర్వాత ప్రదర్శన ప్రయోజనం ఏమిటి? తనంతట తానే ప్రదర్శన రద్దు చేసి గుడారం విప్పేసి సామానంతా తన లారీలో చేర్చాడు

సాయంకాలం లారీ డ్రైవ్ చేసుకుంటూ పట్నం పొలిమేర చేరుకొని లారీ ఆపాడు కిందకు దిగి కాసేపు పక్కనే వున్న చెట్టు కింద కూర్చునాడు

పది నిముషాలు గడిచాక పరమేశ్వరి శాస్త్రి మనవడు వచ్చి ఒక మూట యిచ్చి వెళ్ళిపోయాడు దానిలో మూడు వేలు కాష్ ఉంది

మరో పది నిముషాలకు తలుపులు వచ్చాడు అతడు చిన్నారావు యింటి నౌకరు అతడికి వెయ్యి రూపాయిలిస్తూ జాగ్రత్త! ఆవిషయం పొక్కిందంటె ఆ నాగరాజు నీ కొంప మీద పడతాడు! అని హెచ్చరించాడు నాగరాజు!

తలుపులు వెళ్ళి పోయాక అటు నుండి డోర్ తెరిచి లారీ ఎక్కాడు నాగరాజు

డ్రైవర్ సీటులో పోలీస్ ఇన్‌స్పెక్టర్!

ప్రక్క సీటులో కూలబడి ఏమిటిలా వచ్చారు? అన్నాడు

నిన్ను అరెస్ట్ చేద్దామని! తక్కున చెప్పి కాసేపు ఆగి ఎందుకు? – అని అడగవేం? అన్నాడు ఇన్‌స్పెక్టర్ నవ్వుతూ

నాకు తెలుసు! చిన్నారావు ఎలాంటివాడో మీకూ తెలిసే వుంటుంది పక్కింటి పరమేశ్వర శాస్త్రి గార్ని అక్కడ నుండి తగిలేసి అక్కడ మేడ కట్టాలని చిన్నారావు ఆలోచన రోజూ వాళ్ళతో ఏదో తగాదా పెట్టుకుని వాళ్ళకి మనశ్శాంతి లేకుండా చేస్తున్నాడు చిన్నారావు అక్కడితో ఆగక శాస్త్రిగారి మనవరాల్ని రేప్ చేసాడట ఆ అమ్మాయి ఆత్మహత్య చేసుకుంది చిన్నారావుకి పరపతి వుంది కోర్టులకు అందకుండా తప్పించుకుని వెక్కిరించేందుకు డబ్బుంది తాతలనాటి యిల్లు చిన్నారావుకి అమ్మడం శాస్త్రి గారి కిష్టం లేదు కాని వాళ్ళు అక్కడ నుండి వెళ్ళక పోతే ఆ కుటుంబాన్ని సర్వనాశనం చేయడాన్కి కంకణం కట్టుకున్నాడు చిన్నారావు ఆకలి తీరిన పాము పడగనీడలో చిట్టెలుక నిర్భయంగా ఆడుకుంటుంది కాని దనవంతుని ఆకలి తీరదు దనవంతుని మేడ నీడలో పేదవాళ్ళు బ్రతకలేరు చిన్నారావు పీడ ఒదుల్చుకోడాన్కి శాస్త్రిగారూ నేనూ కలిసి చిన్న పథకం వేశాం ఆ రాత్రి తలుపులు తలుపు తెరిచాడు చిన్నారావు మంచం మీద నాగరాజుని ఒదిలేశాను అంతే నేను చేసింది న్యాయం కాక పోవచ్చు! కాని దర్మం!" పోలీసులు అరికట్టలేని దుర్మార్గాన్ని నేను నిర్మూలించాను! చెప్పడం ఆపి ఇన్‌స్పెక్టర్ ముఖంలోకి సూటిగా చూసాడు నాగరాజు

విషనాగు తన దారిన తను పోతుంది ఎవరైనా ఎదురైతే పక్కకి పారిపోతుంది దానిని పోనివ్వకుండా దారి అడ్డగిస్తే మాత్రం కాటు వేసి చంపుతుంది అన్నాడు

'ఆ స్వరంలో ఏదో తీవ్రత వినిపించింది ఇన్‌స్పెక్టర్‌కి ఏం బెదిరిస్తున్నావా? అన్నాడు


నాగరాజు చిన్నగా నవ్వేశాడు లేదు పారిపోతున్నా అన్నాడు

నువ్వు శాస్త్రిగారి మనవడివే కదూ?' హఠాత్తుగా అడిగాడు ఇన్‌స్పెక్టర్

నాగరాజు ముఖంలో నవ్వు ఆరిపోయింది కళ్ళు తడి అయాయి నన్ను వెలి వేశారు అందుకే చేసిన పనికి ప్రతిఫలంగా కూలి మూడు వేలు పంపారు! అన్నాడు బాదగా

తనకూ అతనికీ మధ్య వున్న గుడ్డ మీద ఇన్‌స్పెక్టర్ దృష్టి పడింది దానిలో రెండు వేలున్నాయి యింకా ఆడబ్బు తీసుకుని లారీ దిగాడు ఇన్‌స్పెక్టర్!

లారీ దుమ్ము రేపుకుంటూ వెళ్ళిపోయింది. □


తుళ్ళూ కుటుంబం నుండి ఒక క్రొత్త ఉత్పాదన
బూటీ మిక్సీ
బూటీ మిక్సీ
నాణ్యతనే కోరే వారికి
TULLU VIJAY
మీ వంటింటికి మిక్కిలి ప్రయోజనకారి
శక్తివంతమైన తుళ్ళూ టెక్నాలజీ మోటారుతో నడుస్తుంది.
కలపడానికి, కలియబెట్టడానికి, మిశ్రమము చేయడానికి, చిన్న చిన్న ముక్కలు
చేయడానికి, నురగ తెప్పించడానికి, తరగడానికి, పొడిచేయడానికి
రుబ్బడానికి అది మీకు ఉపకరిస్తుంది.
ఈ మిక్సీలో రెండు స్టెయిన్‌లెస్ స్టీల్ జార్లు, నాలుగు బ్లేడ్లు, ఒక ప్లాస్టిక్ ఇన్నర్
క్యాప్, స్పాచులా, స్పీడు కంట్రోలు కోసం ఇంచర్‌తో 3 స్పీడ్ రోటరీ స్విచ్ ఉంటాయి.
రసం తీయడానికి జ్యూసర్ ఎటాచ్‌మెంటు, గ్లాసును పెట్టడానికి స్టాండును కూడా తీసుకోవచ్చు.
నిర్మాతలు
తుళ్ళూ డొమెస్టిక్ ఎప్లయన్సెస
వారణాసి
స్పెసిఫికేషన్లు
● పవర్ సోర్స్ 220-240 వోల్టులు ఎసి
● పవర్ కంసంప్షన్ 400 వాట్లు ● రేటింగు 45 నిమిషాలు
SahGroup
ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్స్ : అగర్‌వాల్ ఏజన్సీస్, ఆర్.పి.రోడ్, సికింద్రాబాద్. *ట్విన్ సిటీస్‌మరియుతెలంగాణాకు ప్రధానడీలరు: హైదరాబాద్ రేడియోహౌస్, ఆబిడ్స్, హైదరాబాద్. *హైదరాబాద్ రామ్ ఎలక్ట్రానిక్స్ జె. యన్. రోడ్. *పిరాజీ ఎలక్ట్రానిక్స్, జె. యన్. రోడ్. * ఆశిష్ ఎంటర్ ప్రైజెస్, ద్యాంబు స్ట్రీట్. * మధుసూదన్ కార్పొరేషన్, కోఠి. * రాజధాని ఎలక్ట్రానిక్స్, స్టేషన్ రోడ్. * శ్రీ రమా రేడియో కార్పొరేషన్, అమీర్‌పేట. * వరదాని ఎంటర్‌ప్రైజెస్, కోఠి. * అయోధ్య ఎలక్ట్రానిక్స్, లకిడికాపూల్. * ప్రసాద్ ఎలక్ట్రానిక్స్, ఆర్. టి. సి. క్రాస్‌రోడ్. * ప్రగతి ఎలక్ట్రానిక్స్, ఖైరతాబాద్. * ఫిరోజ్ ఎలక్ట్రానిక్స్, అమీర్‌పేట. * శ్రీ గోపినాథ్ ఏజెన్సీస్, స్టేషన్ రోడ్. * శ్రీ రామకృష్ణ ఏజెన్సీస్, సిద్ధియంబర్ బజార్. * సౌత్ ఇండియా ఎలక్ట్రికల్ ఏజెన్సీస్, బషీర్‌బాగ్ రోడ్, సికింద్రాబాద్. * మోడరన్ ఎలక్ట్రికల్ స్టోర్సు, ఆర్. పి. రోడ్. * సిద్ధార్థ ఎంటర్‌ప్రైజెస్, యం. జి. రోడ్. * తెలంగాణా జిల్లాలు. * బాలాజీ హోమ్ డెకర్స్, కాస్త రోడ్, పాల్వంచ. * ఖమ్మం జిల్లా : శారదా ఏజెన్సీస్, మెయిన్ రోడ్, భైంసా ఆదిలాబాద్ జిల్లా. * తిరుమల ఏజెన్సీస్, జె. పి. యన్. రోడ్, వరంగల్. * శ్రీ లాము ఏజెన్సీస్, జె.పి. యన్. రోడ్, వరంగల్. * వెంకటేశ్వర పర్నిచర్ షాపు, మెయిన్ రోడ్, సూర్యాపేట, నల్గొండజిల్లా. * ధరమ్ ఎలక్ట్రిక్ స్టోర్సు, మెయిన్ రోడ్, సూర్యాపేట, నల్గొండ జిల్లా. * లక్ష్మి ఎలక్ట్రికల్ జనరల్ స్టోర్స్, కొత్త బస్టాండ్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా. * అగర్‌వాల్ ఏజెన్సీస్, రామ్ సరూప్ బిల్డింగు, స్టేషన్ రోడ్, నిజామాబాద్ * కోస్టల్ ఆంధ్ర. * ఎ. కె. ఏజెన్సీస్, విజయనగరం. * ఎ.కె. ఏజెన్సీస్, శ్రీకాకుళం. * రాజమండ్రి: విజయ సేల్సు ఏజెన్సీస్, పోస్టుపేటు, దండమ్ రోడ్. * దాసు ఎలక్ట్రికల్ & రేడియో స్టోర్సు, ఆంజనేయ జనరల్ & స్టేషనరీ స్టోర్సు, మెయిన్ రోడ్, గజ్వేల్. * ఆనంద ఎంటర్‌ప్రైజెస్, సోంపేట. * అసూర్ ఎలక్ట్రానిక్స్, గుడివాడ. * విజయ జనరల్ స్టోర్సు, వీరర్ రోడ్, పని * లైన్ ఎలక్ట్రికల్స్ & ఎలక్ట్రానిక్స్, మెయిన్ రోడ్, కాకినాడ. * శ్రీ సత్యనారాయణ ఎలక్ట్రికల్ స్టోర్సు, మెయిన్ రోడ్, మండపేట. * ఏలూరు: శ్రీనివాస ఎంటర్ ప్రైజెస్, స్టేషన్ రోడ్. * పల్లిక్యాడ్రు షాపింగు సెంటర్, జి. టి. రోడ్. * శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రికల్స్, విజయవాడ. * గుంటూరు: హుసేన్‌ఖాన్ మెకానికల్ వర్క్సు షాపు. * గాయత్రీ‌కం. * హాపిహోమ్, షాన్వతిపురం టౌన్. * గుప్త ఎలక్ట్రికల్స్, ఆర్. యస్. టి. రోడ్, పదిలీపట్నం. * జగజ్జననీ జనరల్ అండ్ ఫైన్ స్టోర్స్, మెయిన్ రోడ్, పెద్దాపురం. * క్వాలిటీ ఎంటర్ ప్రైజెస్, పట్టదటపువారి వీధి, అనకాపల్లి.
(BAP)



సీరియల్

ఆరోహణ

శైలకుమార్

(గతసంచిక తరువాయి)

"సార్ ఫోను ఫోనందించాడు బాయ్

ఎవరు

నేను సార్ కిరీటిని ప్రసాద్ స్టుడియో నుంచి మీరు వెంటనే రావాలి

ఏం కిరీటీ

ఓ డైలాగులో డౌటు వచ్చింది

వస్తున్నా ఫోను పెట్టేశాడు

చరణాలు రేపు రాసుకుందాం అని లేచాడు చక్రవర్తి అందరూ తల వూపారు

ప్రసాద్ స్టుడియో చేరుకున్నాడు చక్రవర్తి కిరీటి మూడవ సినిమా షూటింగు జరుగుతోంది అక్కడ వాళ్ల డౌటు క్లియర్ చేశాడు చక్రవర్తి

అక్కడ నుంచి అప్సరా ఎలిమ్స్ వాళ్ల షూటింగు జరుగుతున్న ఎ వి ఎమ్ ఫస్ట్ ఫ్లోరుకు వచ్చాడు బయటే మానస కారు కనిపించింది ఫ్లోరు ఎదురుగా మేడమీద వున్న ఎయిర్ కండీషన్డు మేకప్ రూముల వైపు నడిచాడు చక్రవర్తి మానస అని రాసివున్న మేకప్ రూమ్‌లోకి అడుగుపెట్టాడు

ఫైనల్ టచ్ ఇస్తున్నాడు మేకప్‌మాన్ మానసకు

రండి కవిగారూ ఆనందంగా పిలిచింది మానస

ఎలా వున్నావు అడిగాడు సిగరెట్ వెలిగించుకుంటూ

మేకప్ పూర్తి కావటంవల్ల మేకప్‌మాన్ బయటికి నడిచాడు

బావున్నాను మీ అక్షరంలా అంది నవ్వుతూ

కవిత్వం మాట్లాడుతున్నావు ఇకనుంచీ నీ సినిమాలకు నువ్వే రాసుకో చిలిపిగా అన్నాడు

మీ సాహచర్యం ఎందుకురాదు కవిత్వం అద్దం ముందునుంచి లేచి సోఫాలో అతని ప్రక్కగావచ్చి కూర్చుంది

ఏమయ్యావు వారం రోజులు

ఊటీ అవుట్‌డోరు వెళ్లేముందు నీ కెన్నిసార్లు ఫోన్ చేసినా దొరకలేదు నిష్ఠూరంగా అంది

ఆదిత్య వాళ్ళ సినిమా ఒప్పుకోకపోయావా

డేట్సు క్లాష్ అవుతున్నాయి

అడ్జెస్టు చెయ్యకూడదూ

అబ్బ ఎప్పుడూ సినిమా గొడవలేనా ఇంకేమైనా మాట్లాడు విసుగు నటిస్తూ అంది మానస

జరిగిన కథ –17 నీలిమ ఎడబాటుతో తిరుపతి వదిలి మద్రాసు వెళ్ళిన చక్రవర్తి రవి సాయంతో పార్థసారది ఇచ్చిన అవకాశంతో సినిమా రచయిత అవుతాడు చక్రవర్తికి మానసతో సాన్నిహిత్యం కుదురుతుంది సినిమాకు కీర్తన స్థానంలో మానస హీరోయిన్‌గా ఎంపికవుతుంది చక్రవర్తి సినిమాకు వ్రాస్తున్నాడని నీలిమకు తెలుస్తుంది ఇంటివాళ్ళ నిజస్వరూపాలు అర్థమైన రేఖ ఆత్మహత్య చేసుకుంటుంది చక్రవర్తి వ్రాసిన తొలిసినిమా సూపర్ హిట్ కావడంతో అవకాశాలు పెరుగుతాయి

ఏం మాట్లాడ మంటావు నవ్వుతూ అడిగాడు

మాట్లాడటానికి ఇంకేమీ లేవా మనిద్దరి మధ్యా సీరియస్‌గా అంది

ఏమున్నాయబ్బా అన్నాడు చక్రవర్తి ఆమెను మరింత ఉడికిస్తూ

నిన్ను కసిగా అంటూ బుగ్గమీద ముద్దుపెట్టుకోవటానికి వంగింది మానస

ఆగాగు లిప్‌స్టిక్ ముద్రలు పడతాయి కంగారుగా అన్నాడు

పడనీ

ఇప్పటికే ఇండస్ట్రీ అంతా మనిద్దరి పేరు మ్రోగిపోతోంది

అందులో నిజం లేకపోతేగదా అంది పెయింట్ చేసిన గోళ్ళు చూసుకుంటూ

నిజం లేదనికాదు అనవసరంగా అందరికీ తెలియటం ఎందుకు

పోనీ నన్ను పెళ్లి చేసుకోరాదూ సీరియస్‌గా అడిగింది

ఒక్క క్షణం ఆమె కళ్ళల్లోకి చూశాడు చక్రవర్తి

ఇప్పటికి ఎన్నిసార్లో చెప్పాను ఆ పని మాత్రం చెయ్యనని

ఎందుకని గాద్గదికమైంది ఆమె కంఠం

పెళ్లి నాకిష్టంలేదు మానసా

కొద్దిసేపు ఏమీ మాట్లాడలేదు మానస

చెడిపోయాననేగా వద్దంటున్నావ్ బాధగా అంది తలదించి

చెడిపోవటం శరీరానికి సంబందించిందికాదు మానసా అలా అయితే నేనూ చెడిపోయినట్లేగా నొచ్చుకుంటూ అన్నాడు

మగవాడికి చెడిపోవటం ఏమిటి? అందులోనూ ఈ సమాజంలో నిష్ఠూరంగా అంది ఎదురుగా అద్దంలో ప్రక్క ప్రక్కన కనిపిస్తున్న తమ ఆకారాల్ని తృప్తిగా చూసుకుంటూ

చెడిపోవటానికి మగ ఆడ బేదం ఏముంది

తన్మయంగా అద్దంలోని ఆకారాలను చూస్తుండి పోయింది మానస కొద్దిసేపు

నీలిమను చేసుకుంటావా

ఎదురు చూడటమే తప్ప ఆమె నాకోసంరాదు గతాన్ని గుర్తు తెచ్చుకుంటూ అన్నాడు చక్రవర్తి

నువ్వు నాకోసం రావు ఆమె నీ కోసంరాదు బావుంది ఓ కథరాసి ఏ నిర్మాతకైనా అమ్ముకో కోపంగా అని వెళ్ళటానికి లేచింది

నవ్వుకుంటూ ఆమె చేయి పట్టి లాగి కూర్చోపెట్టాడు

ఎందు కంత కోపం

నీ మీద కోప్పడే అదికారం నా కెక్కడిది

మానసా మనిద్దరి మద్య పెళ్ళి అనే తంతు జరగలేదు కాని అలాంటి అనుబందమే వుంది కదా నచ్చ చెబుతున్నట్లు అన్నాడు చక్రవర్తి

ఎల్లకాలం ఇలాగే సాగాలంటావు

పెళ్ళి అనేది కేవలం శారీరక అవసరం కాదు మానసా ఒక బలమైన మానసిక స్నేహం అది తలచుకుంటే నీలిమ నన్ను వెంటాడుతుంది ఊహాల్లో తేలుతూ అన్నాడు

కవీ నిన్ను అందుకోవాలనే ఆశలో అర్హతలు మరచి పోతున్నాను అంది

కోపం తగ్గి అతని వైపు అరాధనగా చూస్తూ

అర్హత నీకు లేదని కాదు మానసా! చాచిన నీ స్నేహ హస్తాన్ని అందుకోలేని అశక్తత నాలో

అతని పెదవులు చేతో మూసింది తలుపు చప్పుడైంది షాట్ రడీ మేడమ్ పిలిచాడు అసిస్టెంటు డెరక్టరు

లేచి ఫ్లోరులోకి నడిచింది మానస అందరినీ పలకరించి కారెక్కాడు చక్రవర్తి

అతి తక్కువ కాలంలోనే ఎవ్వరూ సంపాదించనంత కీర్తి ప్రతిష్టలు సంపాదించాడు చక్రవర్తి రచయితగా చాలా ఉన్నత స్థితికి ఎదిగాడు ఎందరో ఈర్ష్య పడుతున్నారు అతన్ని చూసి

కాలం దొర్లుతూ వుంది

★ ★ ★ ★ ★ ★ ★ ★

తెల తెల వారబోతోంది గాలి మరింత చల్లబడింది అంతటా నిశ్శబ్దం కనురెప్పల చప్పుడు వినిపిస్తుందేమో అనేంత నీరవం ఉండి ఉండీ వీస్తున్న గాలికి మెల్లగా అటూ ఇటూ కదులుతున్న పూలమొక్కలు

మరింత చల్లబడింది వాతావరణం దూరంగా ఎక్కడో కోళ్ళు కూస్తున్న ధ్వని ఒకరి ఊపిరి శబ్దం ఒకరు వింటూ ఒకరినొకరు తన్మయంగా తనివి తీరా చూసుకుంటూ నీలిమ చక్రవర్తి

చక్రవర్తీ పిలిచింది నీలిమ

ఊఁ అన్నాడు గతం నుంచి తేరుకుని చక్రవర్తి

ఏమిటంత మౌనంగా కూర్చున్నావు

గడచిపోయిన కాలాన్ని జీవితాన్ని గుర్తుకు తెచ్చుకుంటున్నాను

అంత మధురమైనదా అది మెత్తగా అడిగింది నీలిమ

భవిష్యత్తు తెలీదు కాబట్టి గతం ఎప్పుడూ మధురంగానే వుంటుంది నీలూ పరవశంగా అన్నాడు

అదృష్టవంతుడివి చక్రవర్తీ నువ్వు వెళ్ళిపోయిన సంవత్సరానికే ఆయనా పోయారు ఇన్ని సంవత్సరాలూ ఈ ఇంట్లో ఒంటరిగా బాధకు ఆనందానికి అతీతంగా ఎదురు చూస్తూ గడిపాను నిర్లిప్తంగా అంది నీలిమ

నేనున్నానని గుర్తు రాలేదా నీలూ

ఆ ప్రశ్న నీకు నువ్వే వేసుకో చక్రవర్తీ

సూటిగా నీలిమ మొహం కేసి చూశాడు చక్రవర్తి మసక మసక చీకటి వెలుగులు ఆమె ముఖం మీద ఏ భావమూ స్పష్టంగా కనిపించలేదు అతనికి

ఎన్నిసార్లు నీ దగ్గరికి పరుగెత్తుకు రావాలనుకున్నానో ఎన్నిసార్లు నీ ఒడిలో తలపెట్టి బాధలన్నీ మరచి పోవాలనుకున్నానో ఎన్ని నిదుర లేని దీర్ఘ రాత్రులలో కళ్ళ ముందు కదులుతున్న నీ రూపాన్ని కన్నీళ్ళతో చూసుకుంటూ మౌనంగా గడిపానో నాకే తెలుసు నీలూ బాధ ఆవేశం కలిసిన స్వరంతో చెప్పాడు చక్రవర్తి

నాకు తెలుసు చక్రవర్తీ హృదయానికి సాక్ష్యం హృదయమే

చాలు నీలూ ఇన్నాళ్ళ ఏకాంతమూ ఈ నాటితో వదిలేద్దాం ఇక దూరంగా వుండలేను నీకు ఎంత డబ్బు ఎంత కీర్తి సంపాదించినా నాలో ఇంకా ఏదో అసంతృప్తి దాన్ని పోగొట్టగలిగేది నువ్వే ఆమెకు దగ్గరగా వచ్చాడు చక్రవర్తి

నువ్వు సాధించింది చాలా తక్కువ చక్రవర్తీ

ఆశ్చర్యపోయాడు ఆమె మాటకు అందరూ అతన్ని ఆకాశానికి ఎత్తేస్తూ వుంటే ఆమె ఆ మాట అంటోంది

ఔను చక్రవర్తీ సినిమా రంగం వల్ల వచ్చిన కీర్తి చాలా తాత్కాలికమైంది సాహిత్య రంగంలో వచ్చేదే శాశ్వతమైంది సాహిత్యరంగంలో పేరులేని సినిమా కవులు ఎందరో ఇప్పటికే కాలగర్భంలో కలిసిపోయారు అదే సాహిత్య రంగానికి అనల్పమైన సేవ చేసిన వాళ్ళు సినిమా రంగానికి వెళ్ళినా శాశ్వతంగా నిలిచి పోతారు అంది నీలిమ చక్రవర్తి కళ్ళల్లోకి అనురాగంగా చూస్తూ

విద్యార్థిలా విన్నాడు చక్రవర్తి నీలిమలోని ఆ గుణమే అతనికి నచ్చినటువంటిది అన్ని సంవత్సరాలు అతన్ని ఆరోగ్యంగా వుంచగలిగిందీ ఆ మాటలే అందుకే అంత తపించాడు నీలిమ కోసం

స్ఫూర్తినిచ్చే అలాంటి స్త్రీ వెన్నంటి వుంటే పురుషుడు సాధించ లేనిది ఏమిటి?



ధర్మపథం

భిన్నత్వంలో ఏకత్వం





మనలో అనేక మతాలు పెక్కు జాతులు ఉన్నవి అవి అనుసరించే పద్ధతులు వేరు వేరుగా ఉండవచ్చును కాని మతాలన్నిటి లక్ష్యమూ ఒక్కటే! ఆ విధంగానే మనదేశంలోని రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ తమిళనాడు కర్నాటక కేరళ మొదలైన పేర్లతో ఉన్నా బాషలను బట్టి వ్యక్తులు వేరువేరైనా దేశం మొత్తం మీద బారత దేశమనీ అందరూ బారతీయులే అని బావించవలసి ఉన్నది ఇదే బిన్నత్వంలో ఏకత్వం! ఈ విషయాన్నే నాయకులు వేదికలపై ఎక్కి చాటుతూ ఉంటారు

బగవంతుని విషయంలో కూడా ఇదే పద్ధతి

నిర్గుణ పరబ్రహ్మ స్వరూపుడైన బగవంతుడు ఒక్కడే అయినా నామ రూప గుణాలను ఆపాదించి అతడు మూర్తిత్రయంగా బిన్నత్వం చెందాడు అందులోనూ శైవులు శివుణ్ణీ వైష్ణవులు విష్ణువునూ ఆరాదిస్తారు వారికి మతాలను బట్టి కలహాలు ఏర్పడకుండా

శివాయ విష్ణు రూపాయ శివరూపాయ విష్ణవే

యదాంతరంగ పశ్యామి తథామే స్వస్తి రాయుషీ అని ఇద్దరికీ బేదం లేదనీ బేద బుద్ధి కలక్కుండా ఉండాలనీ పెద్దలు వివరంగా చెప్పారు మనం దేవతలను వేర్వేరుగా అనుకుంటున్నా మన ప్రార్థనలలోనే అబేదం కానవస్తూ ఉన్నది

శ్రీ వేంకటేశ్వర సుప్రబాతాన్ని గమనించండి

మనం శ్రీ వేంకటేశ్వరస్వామికే సుప్రబాతం చెప్పుతూ ఉన్నా ప్రారంబంలో

కౌసల్యా సుప్రజారామ!
పూర్వా సంధ్యా ప్రవర్తతే
ఉత్తిష్ఠ నరశార్దూల
కర్తవ్యో దర్మసంగ్రహ

అని కౌసల్యా పుత్రుడూ పురుషుల్లో ఉత్తముడూ అయిన శ్రీ రామ చంద్ర మూర్తినే సంబోదిస్తున్నాము ఆవిదంగానే

అసహాయ రమూ ద్విహ మన్యమహం
న కదం చన కంచన జాతు బజే

రఘూద్వహుడైన శ్రీరాముణ్ణి విడిచి నేను ఎప్పుడూ మరొక దేవుణ్ణి సేవించను – అని చెప్తున్నాడు ఇవి శ్రీ వేంకటేశ్వరునికీ శ్రీరామునికీ బేదం లేదనే గదా చెప్తున్నాయి!

శ్రీరంగనాథస్వామి తన్ను స్వీకరించాలని ధనుర్మాసంలో కఠిన వ్రతం చేస్తున్న గోదాదేవి తన తిరుప్పావైలో శ్రీకృష్ణుణ్ణే ప్రార్థిస్తూ ఉన్న సంగతి దానిని విన్న వారికి తెలియక పోదు ఇది విజ్ఞులకు క్రొత్త కాదు అయినా జనసామాన్యానికి స్పష్టంగా తెలియాలనే సంకల్పమే యీ శీర్షిక యొక్క ప్రదానోద్దేశం

–బులుసు వేంకటరమణయ్య

ఆరోహణ

అప్పటి దాకా అందరూ చక్రవర్తి చేసిన దాన్ని ఎంతో పొగిడారు కాని చేయవలసింది చెబుతోంది నీలిమ అదీ ఆమెలోని ప్రత్యేకత

సాహిత్యరంగం మరచిపోలేని రచన ఇంకా నీ నుంచి రావలసి వుంది చక్రవర్తీ

ఆమెను దగ్గరికి తీసుకున్నాడు

వ్రాస్తాను నీలూ నీ సాహచర్యంలో నిజంగా రాస్తాను నీవు నాతో వుంటే నాలో సృజనాత్మకత చచ్చిపోలేదని నిరూపిస్తాను ఆవేశంగా అన్నాడు

నవ్వింది నీలిమ నమ్మకం వున్నట్లు

చీకటిని చీల్చుకుంటూ తొలి వెలుగు రేకలు ఆకాశాన్ని ఆక్రమించుకుంటున్నాయి క్రమంగా వెలుగు వస్తోంది

పద నీలూ కొత్త జీవితంలోకి ఆమె బుజం చుట్టూ చేయి వేసి నడిపిస్తూ అన్నాడు చక్రవర్తి

ఎంత నమ్మకం నీకు నేనొస్తానని నవ్వుతూ అంది చాలా కాలం తరువాత ఆమె కంఠంలో తొణికిసలాడిన చిలిపితనం

బావం వెంట తప్పకుండా బాష వస్తుంది నీలూ రాకూడదనే ఉద్దేశం నీలో వుంటే అసలు ఆడిటోరియానికే వచ్చే దానివి కాదు ఆమెను ముందుకు నడిపిస్తూ అన్నాడు వాళ్ళ పాదాల దగ్గర కిరణాలు పడుతున్నాయి ఆమెను అతడు నడిపిస్తున్నాడో అతడిని ఆమె నడిపిస్తోందో కాని నడుస్తున్నారు ఇద్దరూ

ఆ కొత్త ఉషస్సులో కొత్త జీవితం కోసం మద్రాసు వైపు దూసుకు పోతోంది నీలి రంగు అంబాసిడర్ కారు కారు నడిపిస్తున్న చక్రవర్తి అతని ఒడిలో తలపెట్టి విశ్రాంతి తీసుకుంటున్న నీలిమ

యౌవనానికి వృద్ధాప్యానికి మధ్య వున్న సరిహద్దు రేఖ మీద నిలబడి వున్న ఆ ఇద్దరు శారీరకమైన కోరికలు ఎండిపోయే తరుణంలో మానసిక సాన్నిహిత్యం కోసం మనసులతో మనువాడుకున్న చక్రవర్తి నీలిమ

జీవితాల కలయికకు కొత్త బాష్యం చెబుతూ ప్రేమంటే ప్రపంచానికి తెలియ చెప్పటానికి అనురాగానికి అర్థం అందరికీ విడమరచటానికి ఆత్మీయతను అనుబంధాన్ని బోధించటానికి సాగి పోతున్నారు

కారులోని టేప్ రికార్డరు నుంచి సన్నగా వినిపిస్తున్న మహాకవి శ్రీశ్రీ పాట

నన్ను నిన్నుగా ప్రేమించుటకు
నీ కోసమె కన్నీరు నించుటకు
నేనున్నానని నిండుగ పలికే
తోడొకరుండిన
అదే భాగ్యమూ
అదే స్వర్గమూ

(అయిపోయింది)

పాఠకుల శీర్షిక

చిన్నారి బాలల దీనగాథలు

తప్పెవరిది?

నాకు ఏడుపొస్తోంది గుండెల్లో సెగల్తరగులుతున్న బాదాగ్ని జ్వాలలు నా చిన్నారి జీవితాన్ని కరిగించి కళ్లలోంచి దారగా ప్రవిస్తున్నాయి నాకు నాపైనే రోతపుడుతోంది నా జీవితంలో ఎదురైన ప్రతి చేదు



సంఘటన నా ఊహల్ని కూల్చేసి అసహ్యంగా మారుతోంది

ఎందుకు బ్రతకాలి? ఎవరికోసం బ్రతకాలి? బ్రతికి ఏం సాదించాలి? కన్న పాపానికి అమ్మ నన్ను కన్నుల్లో పెట్టుకుపెంచినా కొన్నాళ్లకే తాగివచ్చిన నాన్నచేతిలో చావుదెబ్బలు తిని కన్నుమూసింది ఆనాటినుండే నా జీవితం - నికృష్టంగా నీచంగా తయారయింది నాన్నకి నామీదసలు ప్రేమేలేదు రాత్రి పగలు తేడా తెలియకుండా ఇరవైనాలుగ్గంటలూ తప్ప తాగడమే నాన్నపని అమ్మ వున్నప్పుడైతే డబ్బుల కోసం ఆమెను పీడించుకు తినేవాడు ఇప్పుడు అమ్మలేదుగా! నాన్న దౌర్భాగ్యపు చూపు నామీద పడింది అలా కేవలం రెండున్నరేళ్ల వయసులోనే నాన్నకు సంపాదన పరుడిగా మారాను

రైల్వే స్టేషన్లలో బస్టాండుల్లో ఇంకా చాలాచోట్ల తల్లీతండ్రీలేని అనాథ నని కల్లబొల్లి కబుర్లు చెప్పి వినే వారి మనసు కరిగేటట్లు దయనీయంగా నటించి పైసలు అడుక్కోవడానికి నాకెంత అసహ్యమేసేదో! పైసలు తక్కువైన రోజు నాన్నచేత బడితె దెబ్బలు తిన్నప్పుడు నాలేత శరీరమ్మీద ఎర్రని వాతలు బుస బుస పొంగుతున్నప్పుడు నిస్సహాయంగా ఉబుకుతున్న కన్నీటిని గొంతులోనే అదిమిపెట్టేవాడ్ని

నా ఈడు పిల్లలంతా రంగు రంగుల బట్టలేసుకుని స్కూళ్లకు వెళ్లడం అమ్మానాన్నల చేతులు పట్టుకుని హుషారుగా షికార్లు కొట్టడం చేస్తున్నప్పుడు నేను మాత్రం ఒంటిపై కనీసం చిరుగుగుడ్డైనా లేకుండా యాచించుకోవడం ఎంత దుర్భరం? ఏమిటి నేను చేసిన తప్పు! ఏ జన్మలో చేసుకున్న పాపమిది?

నాకు అయిదేళ్లు వచ్చేసరికి బిక్షగాడి నుండి కూలివాడిగా మారాను మల మలమాడే ఎర్రని ఎండలో, కింద పాదాలు నిప్పుల్లో పెట్టినట్టు కాలి పోతుంటే బొగ్గుగనిలో తట్టలు నెత్తి నేసుకుని మోసేటప్పుడు నేననుభవించిన చిత్రవధ ఎవరు అర్థంచేసుకోగలరు? బాలకూలీ అన్న చులకన భావంతో నాయజమాని గద్దించి మరీ ఎక్కువ పని చేయించుకుని అర్థరూపాయలు చేతపెట్టినప్పుడు పరుగునపోయి ఆ డబ్బులు నాన్న చేతిలోపెట్టి కనీసం టీ తాగడానికైనా నాన్న ఓ పావలా డబ్బులు చేతిలో పెడతాడేమోనని ఆశగా ఎదురు చూసినా నిరాశే మిగిలినప్పుడు నాదెంత నికృష్ట బ్రతుకో ఎవరికి చెప్పుకోవాలి?



కూలి చాలలేదని నాన్న రెండేళ్లలోనే ఓ టీ కొట్లో కప్పులు కడిగే పనికి కుదిర్చాడు నిరంతరం నీళ్లలో నానడం వల్ల వేళ్ల సందుల్లు పుళ్ళుపడితే బక్కచిక్కిన నా ఆకారాన్ని ఎండిపోయిన డొక్కని అసహ్యకరంగా వున్న శరీరాన్ని చూసి కష్టమర్లు చీదరించుకున్నప్పుడు ఆపనికి కూడా అనర్హుడినంటూ యజమాని నన్ను వీధుల్లోకి తరిమేశాడు

ఓవైపు ఆకలి మరోవైపు నాన్న సతాయింపు నన్ను కాల్చుకు తినేసేవి ఇష్టంలేకపోయినా దొంగతనాలు చేసాను ఎందరి చేతుల్లోనో దెబ్బలు తిన్నాను కొందరు నావైపు చూసే చూపు చూస్తుంటే ఆ క్షణంలో అక్కడే బస్మమైపోతే బాగుండుననిపించేది

ఆఖరికి పదేళ్ల వయసులో పాతికేళ్ల అనుభవాన్ని పండేళ్ల బాదల్ని నెత్తినేసుకుని కొందరు పెద్దమనుషులకి అమ్మాయిలను తార్చే బ్రోకర్నయ్యాను ఓరోజు రైల్వేస్టేషన్లో ఎదురైన ఓ ఎల్లని మాయమాటలు చెప్పి నమ్మించి మా ఇంటికి తెచ్చాను అప్పుడే నాన్న ఫుల్‌గా తాగేసొచ్చాడు ఆ అమ్మాయిని చూడగానే నాన్నకేం బుద్ధి పుట్టిందో పశువులా ఆమెమీద పడ్డాడు పాపం ఆ పిల్ల ఏడుపు చూస్తుంటే నాకు అమ్మే గుర్తొచ్చింది ఏదో తెలీని ఆవేశంతో నాన్నతో కలియబడాను నాన్న నన్ను విదిలించి కొట్టాడు ఆఖరికి గతిలేక మూలనున్న గునపంతీసి నాన్న నెత్తిపై ఒక్కటిచ్చాను అంతగట్టిగా తగులుతుందనుకోలేదు తల పగిలిపోయింది రక్తం మడుగులో కొట్టుకున్నాడు కాసేపు అంతే! ఆపై చలనం ఆగిపోయింది

చెప్పండి నేను చేసిన పని తప్పా? తప్పే అయితే అలా అనిపిస్తే నా దీనగాథ మరోసారి చదవండి నా కన్నీళ్ల నర్థం చేసుకోండి మీ నిర్ణయం ఏదైనా నా నిర్ణయం మాత్రం ఒక్కటే ఒక ప్రాణికి జన్మనిచ్చాక ఆ బిడ్డ బాగోగుల్ని చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే తామే బిడ్డలను నాశనం చేస్తే ఏ ఒక్కరూ వారిని క్షమించలేరు

-సి వి నరసింహదాసు
రివారాణిపేట, విజయనగరం

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

చిన్నారి బాలల దీన గాథలు

రచన పంపిన వారి పేరు :

పూర్తి చిరునామా

ఎస్ కోడ్ :

పసిబాలలపై మృత్యుచ్ఛాయ భయాందోళనల్లో డూన్ లోయ

ఉత్తరప్రదేశ్‌లోని డెహ్రాడూన్‌లో ఆ పరిసర ప్రాంతాలలో చిన్నారి బాలల మాన ప్రాణాలను హరించే ఒక హంతకుడు తిరుగుతున్నాడన్న వార్తలతో భయోత్పాతం వ్యాపిస్తున్నది బాలల దినోత్సవానికి రెండు నెలల ముందు బాలికల అపహరణ ప్రారంభం కాగా సరిగ్గా బాలల దినోత్సవానికి ముందు రోజున ఆరు సంవత్సరాల పాప మానభంగానికి గురయి హత్య చేయబడి శవంగా మారి దొరికింది ఇప్పటికి ఇంకా అపహరణలూ మానభంగాలూ హత్యలూ కొనసాగుతూనే ఉన్నాయి మొత్తం మీద పోలీసు వారి లెక్కలలో నమోదయిన ప్రకారం గత ఆగస్టు 17 నుంచి ఈ జనవరి 7 వరకు ఇద్దరు మానభంగానికి గురయి హత్య చేయబడ్డారు ఆరుగురు అపహరించబడ్డారు ఒక్కరి విషయంలో అపహరణ ప్రయత్నం విఫలమయింది ఇక నమోదు కాని దృష్టికి రాని సంఘటనలు అనేకం ఉండవచ్చునని ప్రజలు అభిప్రాయపడుతున్నారు

బాలికలను ఆ హంతకుడు అపహరిస్తుండగానో అపహరించడానికి ప్రయత్నిస్తుండగానో చూశామని చెప్పిన ప్రత్యక్ష సాక్షులు ఇచ్చిన వివరాల ప్రకారం పోలీసులు ఆ దుండగుడి ఊహా చిత్రాన్ని గీయించారు డూన్ లోయలోని 246 పాఠశాలల నోటీస్ బోర్డుల మీద ఈ ఊహా చిత్రాన్ని ప్రముఖంగా ప్రదర్శిస్తున్నారు తమ పిల్లలను పాఠశాలకు ఒంటరిగా పంపవద్దనీ ఎవరినైనా తోడిచ్చి పంపవలసిందనీ తల్లిదండ్రులందరికీ సూచించారు మొత్తం మీద ఈ ప్రాంతమంతటా పెద్దలలోనూ పిల్లలలోనూ భయాందోళనలు నెలకొని ఉన్నాయి

గత ఆరు నెలలుగా ఈ భయోద్వేగ స్థితి కొనసాగుతున్నప్పటికీ పోలీసు వర్గాలు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుండడం చివరికి ఈ సంఘటనల విచారణను కేంద్ర నేర పరిశోధనా విభాగానికి అప్పగించడం ఈ పరిణామాల తీవ్రతను సూచిస్తున్నది 1986 ఆగస్టు 17న ఆటల కోసం బైటికి వెళ్ళి ఇంటికి తిరిగిరాని ఐదేళ్ళ పాప గురించి మర్నాడే పోలీసులకు సమాచారం అందజేసినా ఇంతవరకు ఆ పాప జాడ దొరకలేదు అక్టోబర్ 25 న పంచదార కొనుక్కురావడానికి బైటికి వెళ్ళిన ఆరేళ్ళ పాప ఇంటికి తిరిగి రాలేదు ఆ రాత్రే పోలీసులకు ఫిర్యాదు చేసినా పదిహేను రోజుల దాకా పోలీసులు ఏమైందని అడగడానికి కూడా రాలేదు నవంబర్ 11 న ప్రసాదం తీసుకు వచ్చేందుకు దేవాలయానికి వెళ్ళిన నాలుగేళ్ళ పాప తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు వెళ్ళి ఎక్కడ పొదల్లో పడుందో వెతుక్కోండి ఇంట్లోంచి పారిపోయే పిల్లలను వెతకడమేనా మా పని అని పోలీసులు విసుక్కున్నారు నవంబర్ 13 న ఆ పాప మృతదేహం కనిపించింది మర్నాడు బాలల దినోత్సవాన్ని డెహ్రాడూన్ ప్రజలు నిరసన దినంగా పాటించారు తర్వాత డిసెంబర్ 9 న అపహరించబడిన పాప శవం డిసెంబర్ 19 న దొరికింది ఆ తర్వాత జనవరి 4న జనవరి 7 న కూడా అపహరణలు అపహరణ ప్రయత్నాలు జరిగాయి

ఈ అన్ని సంఘటనలను కూలంకషంగా పరిశోధించి నేరస్తులను కనిపెట్టడంలో రాష్ట్ర పోలీసు శాఖ విఫలం కావడంతో కేంద్ర నేరపరిశోధక విభాగం ఈ పనిని చేపట్టింది వారు ఈ అపహరణలకు హత్యలకు ఉండగల నాలుగు కారణాలను ఊహిస్తున్నారు



చిత్రకారుడు రూపొందించిన హంతకుని చిత్రం

అవి ఒకటి ఈ పనులకు పాల్పడుతున్నది ఒక మానసిక రోగి అయి ఉండాలి రెండు శిశువులను అపహరించి దొంగలుగా నేరస్తులుగా వేశ్యలుగా తయారు చేసే ముఠా ఈ పనులు చేస్తూ ఉండి ఉండాలి మూడు శిశువులను బలి ఇవ్వడం కోసం అపహరిస్తూ ఉండి ఉండాలి నాలుగు రాజకీయ కుట్రలో భాగంగా ఈ సంఘటనలు జరుగుతూండి ఉండాలి

ఏది ఏమైనా ఈ భయంకరమైన పరిణామాలకు కారణం ఎవరో కనిపెట్టి నిర్బంధించే వరకూ అందమైన ప్రకృతికి నిలయమని పేరు పొందిన డూన్ లోయ భయ సందేహాల నిలయంగా ఉండిపోతుంది □

చట్టాల్ని కఠినతరం చేయాలి

మాతృత్వపు ప్రేమలేక బంధువుల ఆదరణ లేక స్నేహితుల అభిమానం లేక మన దేశంలో ఎంతోమంది చిన్నారి బాలలున్నారు అనాథ పిల్లలు వికలాంగులు వెట్టిచాకిరీ క్రింద నలిగే చిన్నారి పిల్లలు ఎక్కువగా ఇటువంటి ప్రేమ ఆదరణలేక తయారైనవారే ప్రభుత్వం ఎన్నో కుటుంబ నియంత్రణ సిద్ధాంతాలను వల్లించినా వాటికి వ్యతిరేకంగా పోషించే శక్తి ఉందా లేదా అని కూడా ఆలోచించకుండా పుట్టిన బిడ్డ తన బ్రతుకు తానే బ్రతుకుతాడని బిడ్డల్ని కంటున్న తల్లిదండ్రులు ఈ విషయంలో ఎక్కువ బాధ్యత వహించవలసి వస్తుంది కొందరు వ్యక్తులు చేసే నీతిమాలిన పనులవల్ల పుట్టే




సంతతిని ఆకాశంలోకి గాలిపటం వదిలినట్లుగా దేశంపైకి వదులుతున్నారు

తమ పొట్ట నింపుకోవటంకోసం కొందరు వ్యక్తులు ఇటువంటి పిల్లలను వికలాంగులుగాను వెట్టిచాకిరి చేసే పిల్లలుగాను మారుస్తున్నారు ఆకలవుతున్న సమయంలో అమ్మా! ఆకలి అని ఎవరినీ అడగలేక, తన జానెడు పొట్టకోసం తమ చేయలేని బరువైన పనులుచేసి అవసరమైతే దొంగతనం కూడా చేస్తున్నారు

ఇటువంటి పిల్లలు విచ్చలవిడిగా తిరుగుతున్నా సంఘం పట్టించుకోదు ప్రభుత్వం వీరికోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటుచేసి విద్య మరియు చేతి వృత్తులలో ప్రావీణ్యం సంపాదించి పెట్టాలి పిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు నిర్మూలించేందుకు ప్రభుత్వం కఠినమైన చట్టాలను తీసుకురావాలి

ప్రజాస్వామ్య దేశమైన మనదేశంలో చట్టాలపై ప్రభుత్వం ప్రజలు బాధ్యతాయుతంగా ప్రవర్తించాల కట్టి విరగకూడదు పాము చావకూడదు అన్న సామెతలాంటి చట్టాలతో కూడిన



ప్రజలున్నంతవరకు మనదేశం మాత్రం సమస్యల రాజ్యం

జి బి నాగరాజు, గోరంట్ల
(అనంతపురం) □

బైద్యనాధ్ ఆరోగ్య దీపిక

పాఠకుల ప్రశ్నలకి బైద్యనాధ్ ఆయుర్వేద భవన్ వైద్య ప్రముఖుని సమాధానాలు

ఎం వెంకటేశ్వర్లు, మహబూబాబాద్, వరంగల్ జిల్లా

ప్ర : నాలుగు అయిదు సంవత్సరముల నుండి ఎడమ ప్రక్క ప్రేగులో వాపు, దిన దినము ముఖము అస్థిపంజరములా బక్కగా మారుతోంది కాళ్ళపైగల బొల్లి మచ్చలకు నివారణ తెలుపగలరు

జ మీరు బైద్యనాధ్ అమిబికా రోజుకు అరు మాత్రలు (ఉదయం మధ్యాహ్నం సాయంకాలం) ఆరు మాసములు వాడవలెను బైద్యనాధ్ మహరాస్నాధికాధ రెండు చెంచాలు చొప్పున బోజనానంతరము (ఉదయం మధ్యాహ్నం సాయంకాలం) వాడవలెను బైద్యనాధ్ కాంచనాధి గుగ్గులు రోజుకు మూడు మాత్రలు చొప్పున 40 రోజులు వాడవలెను బైద్యనాధ్ జాతిఫలాధిబటి స్థంభక్ స్వప్నదోషారిబటి రోజుకు ఒక మాత్ర చొప్పున 15 రోజులు వాడవలెను బైద్యనాధ్ చ్యవన్‌ప్రాష్ స్పెషల్ రోజ ఉదయం పాలతో రెండు చెంచాలు తీసుకోవలెను

బొల్లికి బైద్యనాధ్ క్రిమియుద్గరస్ రోజుకి రెండు మాత్రల చొప్పున 15 రోజులు వాడవలెను బైద్యనాధ్ సోమరాజి తైలం నాలుగైదుసార్లు మచ్చలు ఉన్నచోట రాయవలెను

పథ్యము కారం పులుపు మసాలా తీపి తినకూడదు

అర్ వేణుగోపాల్, పూంపుహర్ న గర్, మద్రాసు

ప్ర రెండు సంవత్సరములుగా చెవిలో చీము కారుచున్నది అపరేషన్ చేసినా అప్పుడప్పుడు చెవిలో చీము రక్తము కారుచున్నది

జ బైద్యనాధ్ సర్వవ్యాధి హరణ రసం 3 గ్రాములు బైద్యనాధ్ లక్ష్మి విలాస రసం 6 గ్రాములు బైద్యనాద్ చంద్రకాంత రసం 3 గ్రాములు బైద్యనాద్ అభ్రక భస్మం శతపుటి 6 గ్రాములు బైద్యనాధ్ సమీరపుటి రసం 6 గ్రాములు ఇవి అన్నియు కలిపి నూరి 40 సమ పొట్లాలు చేసి తేనెతో 40 రోజులు సేవించవలెను బైద్యనాధ్ వారి బిల్వతైలం రోజుకు 3 చుక్కలు చొప్పున వాడవలెను బైద్యనాధ్ వారి కాంచనార గుగ్గులు రోజుకు 3 మాత్రలు చొప్పున 40 రోజులు వాడవలెను

జి వి అప్పారావు, పరుసువాకం, మద్రాసు

ప్ర నా భార్యకు మోకాళ్ళు నొప్పులు నడుము పీకుట ఎముకలు కొరికినట్లు ఉండును

జ మీ భార్యగారికి మలబద్ధకం వెంటనే నివారించవలెను దానికి బైద్యనాద్ విరేచని మాత్రలు రాత్రిపూట రెండు వాడవలెను తరువాత బైద్యనాధ్ మహరాస్నాధికాధ బైద్యనాధ్ వాతరికా రోజుకు మూడుసార్లు రెండు చొప్పున 40 రోజులు బైద్యనాధ్ స్వర్ణయోగరాజ్ గుగ్గులు ఒక మాత్ర చొప్పున 40 రోజులు బైద్యనాద్ కాంచనార గుగ్గులు రోజుకు 3 మాత్రలు చొప్పున 40 రోజులు బైద్యనాధ్ రుమా అయిల్ నొప్పి ఉన్న చోట మాలిష్ చేయవలెను

పథ్యము : దుంపకూరలు గోంగూర పెసర వంకాయలు గుమ్మడికాయలు తినకూడదు

ఎస్ అశోక్, అదిలాబాద్

ప్ర నేను వ్యాయామం చేయునపుడు వృషణంకు దెబ్బ తగిలినది బాగా నొప్పిగా ఉండును దయచేసి మందు తెలుపగలరు

జ : బైద్యనాధ్ కాంచనార గుగ్గులు బైద్యనాధ్ వాతరిణి మాత్రలు రోజుకు 3 చొప్పున 40 రోజులు తీసుకోవలెను నొప్పి ఉన్న చోట బైద్యనాధ్ రుమా అయిల్ మర్దన చేయవలెను

రాయప్రోలు విజయలక్ష్మి, బ్రాడీపేట, గుంటూరు

ప్ర : నా వయస్సు 30 సం నా అరికాళ్ళ చుట్టు పగుళ్ళు ఉండి చాలా బాధగా ఉన్నది ఏదైనా మందు చెప్పవలెను

జ : మీరు బైద్యనాధ్ వారి బావశీర్ మలాం మర్ధన చేయవలెను బైద్యనాధ్ లఘుసూతశేఖర రసం రోజుకు 3 మాత్రలు చొప్పున 40 రోజులు బైద్యనాధ్‌వారి శారివాద్య సవం బైద్యనాధ్ ఉశీరాసవం బైద్యనాద్ సురక్తా ప్రాంగ్ రోజుకు ఉదయం మధ్యాహ్నం సాయంత్రం రెండు చెంచాలు చొప్పున 40 రోజులు వాడవలెను

ఎ విజయలక్ష్మి, సంజీవరెడ్డినగర్, హైద్రాబాద్

ప్ర : నా గర్భసంచిలో పుండు ఉన్నది నాలుగు సం ల నుండి ఇంగ్లీషు మందులు వాడుతున్నాను తగ్గలేదు మందు చెప్పండి

జ బైద్యనాధ్ చంద్రకళారసం 6 గ్రా బైద్యనాధ్ అభ్రక భస్మం సహస్రపుటి 6 గ్రా బైద్యనాధ్ సోమనాధ రసబృహత్ 6 గ్రా బైద్యనాధ్ శృగిబస్మ 6 గ్రా బైద్యనాధ్ వారి మోతిభస్మ 3 గ్రా బైద్యనాధ్ లాక్షాది చూర్ణము 6 గ్రా బైద్యనాధ్ వ్యాధిహరణ రసము 3 గ్రా బైద్యనాధ్ బోలభద్దక రసము 3 గ్రా ఇవి నూరి 20 పొట్లాలు చేసి రోజ ఉదయం పరగడుపున తేనెతో సేవించవలెను బైద్యనాధ్ కాంచనార గుగ్గులు, బైద్యనాద్ చందనాధిబటి రోజుకు 3 మాత్రలు చొప్పున 40 రోజులు వాడవలెను బైద్యనాధ్ కుమారి అసవము, బైద్యనాధ్ సుందరీ కల్పము బైద్యనాధ్ సురక్తా ప్రాంగ్ బైద్యనాధ్ అశోకా అరిష్ట రోజుకు 3 సార్లు చొప్పున ఉదయం మధ్యాహ్నం సాయంత్రం రెండు చెంచాల మందు రెండు చెంచాల నీళ్ళు వాడవలెను

కె శ్రీదేవి, రాజమండ్రి

ప్ర శీతాకాలంలో జలుబు దగ్గు పిల్లికూతలు ఆయాసం

జ బైద్యనాధ్ శ్వాసచింతామణి బృహత్ 1 మాత్ర ప్రతిరోజ మరియు బైద్యనాధ్ శ్వాసకుతారరస ఉదయం సాయంత్రం 1 మాత్ర చొప్పున వాడాలి బైద్యనాధ్ చ్యవనప్రాశ్ స్పెషల్ రాత్రి పాలతో సేవించండి తేలిక ఆహారము మంచిది బాబుకేమి అవదు

ఎ ప్రసాద్, చీరాల, పి అరుణ, ఎదర్లపాడు, బి బాబు, విశాఖపట్నం

ప్ర వెంట్రుకలు వత్తుగా పెరుగుటకు తలపై పొట్టు రేగుట

జ : బైద్యనాధ్ మహాభృంగరాజ తైలము తల నూనెగా వాడాలి తలపై పొట్టు రేగుట మరవలు ఉంటే బైద్యనాధ్ సురక్తా ప్రాంగ్ 1 చెంచా మందుతో బైద్యనాద్ రక్తశోధక టాబిలెట్ 1 మాత్ర చొప్పున రోజుకు రెండు సార్లు వాడండి □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

బైద్యనాధ్ ఆరోగ్య దీపిక

ప్రశ్న

పంపినవారి పేరు

పూర్తి చిరునామా

తొలిచూపు

"ఏమిటమ్మా అలా కూర్చున్నావు' చేటలోని బియ్యాన్ని చేతితో గిస్తూ ఎటో శూన్యంలోకి చూస్తున్న సుభద్రమ్మగారిని కుతురు శాంత

గోగినేని మణి



అడిగింది శాంత కాన్వెంటులో టచరుగా పనిచేస్తోంది ఈ మధ్యనే యాక్సిడెంట్‌లో భర్త చనిపోత ఎల్లలిద్దరితో పుట్టింట్లోనే వుంటోంది

గట్టిగా నిట్టూర్చింది సుభద్రమ్మ

ఎం చేయమంటావు నీ తమ్ముడు చేసుకొచ్చిన [illegible] మతిపోతోంది! నిష్ఠూరంగా అంది సువద్రమ్మ

ఎమిటి రఘు పూరి[illegible]

ఎవరినైనా తీసుకొచ్చి వీళ్లే నా భార్యాపిల్లలు నేనెప్పుడో పెళ్ళిచేసుకున్నాను అన్నాడా ఎమిటి' హాస్యంగా అంది శాంత

ఆఁ అంత దాకాపోయినా యించుమించు అలాగే చేసుకొచ్చాడులే!

ఎమిటమ్మా ఎం జరిగిందసలు? ఈసారి ఆదుర్దాగా అడిగింది శాంత

ఎముంది నారాయణరావుగారి అమ్మాయి నీరజను చూసి వస్తానని వెళ్లాడుగా! హోటల్లో దిగి వాళ్ళింటికి వెళ్లాడు సాయంకాలం వరకూ వాళ్ళతో నే గడిపాడట సాయంకాలం వీళ్ళిద్దరూ ఆ అమ్మాయి అన్న తమ్ముడూ కలిసి సినిమాకు వెళ్లారట అదే తెచ్చింది ముప్పు! అక్కడ హాల్లో వీడితో పాటు ఎపుడో కాలేజీలో చదువుకున్న ఫ్రెండొకడు తటస్థపడ్డాడుట చెల్లెలుతో వచ్చాడట! ఆ పిల్లని చూడగానే మన వాడికి మతిపోయింది కాబోలు వాళ్ల అడ్రసు అడిగి తీసుకొని ఆ మర్నాడు వాళ్ళింటికి వెళ్లి తన వివరాలన్నీ చెప్పి వాళ్ళమ్మాయిని చేసుకునేందుకు వాళ్ళని ఒప్పించి మరీ వచ్చాడు! రేపు వాళ్ళిక్కడకు వస్తారట, మనం తాంబూలాలు పుచ్చుకోవాలట విన్నావా ఎంత గొప్పగా వుందో! చివరి మాటలను వత్తి వత్తి పలుకుతూ తన ఉక్రోషాన్నంతా వెళ్లగక్కింది సుభద్రమ్మ

ఆ అమ్మాయి అంత అందంగా ఉంది కాబోలు!

ఖర్మ ఖర్మ! అరచేత్తో నుదురు కొట్టుకుంటూ ఎద ఫోటో కూడా తెచ్చాడు నీరజ ముందు ఎందుకూ పనికిరాదు అందమూ గొప్పది కాదు అన్తపాస్తులకీ ఆ నారాయణరావుగారితో సరితూగలేరు! పోనీ ప్రేమించాడా అనుకొంటే ఆ అమ్మాయిని యిదే చూడడం అంటున్నాడు!

చిత్రంగా వుందే! అన్నివిధాలా అన్నీ బాగున్న సంబంధం కాదని ఎవరో అమ్మాయిని చూసీ చూడగానే చేసుకుంటాననటం ఎమిటో!

తొలి చూపు

వాడెందుకో ఆ అమ్మాయిని చేసుకోవటానికి అసలు కారణం చెప్పటం లేదేమోనని పిస్తోంది! కన్నతల్లి దగ్గర కూడా దాపరికమొచ్చింది పెళ్లి విషయం వచ్చేసరికి! దుఃఖంతో ఆవిడ కంఠం పూడుకుపోయింది!

ఆవిడ బంధువుల పెళ్లిలో నీరజను చూసింది మంచి రంగుతో సన్నగా పొడుగ్గా వున్న నీరజను చూడగానే బాగా నచ్చిందావిడకు నీరజ తండ్రి వ్యాపారంలో బాగా సంపాదించినవాడు

ఒక్కతే కూతురు ఇద్దరు కొడుకులు ఆ అమ్మాయి పేర భూములు బ్యాంకులో డబ్బు వున్నాయని తెలిసింది వాళ్ళుకూడా రఘు గురించి ఆసక్తి చూపించి ఒకసారి వాళ్ల వూరుకు పంపిస్తే సంబంధం ఖాయపరుచుకోవచ్చుని అన్నారు అందుకే పనిమీద వెళ్తున్న రఘుని నారాయణ రావు గారమ్మాయిని చూసి రమ్మని చెప్పింది

ఆవిడ ఉద్దేశ్యంలో ఈ సంబంధం నిశ్చయమై పోయినట్లే లెక్క కానీ కొడుకు వెళ్ళి యిలా చేసుకొచ్చేసరికి ఆవిడకి నిజంగానే మతి పోయినట్లుగా వుంది

నువ్వు వూరికే యిదవకు నేను కనుక్కుంటాగా అసలు సంగతి శాంత లేచి మేడమీదనున్న తమ్ముడి గదికి వెళ్ళింది

మంచం మీద పడుకుని ఎదో పుస్తకం చదువుతున్నాడు రఘు శాంత ప్రక్కనే కూర్చుని ఎమిట్రా రఘూ యిదంతా అమ్మ చెప్పింది నిజమేనా అనడిగింది

అక్షరాలా నిజమే! సందేహమేం అక్కరలేదు! అక్కయ్య వైపు చిరునవ్వుతో చూస్తూ అన్నాడు రఘు పుస్తకం ప్రక్కన పడేసి

నీరజ నీకెందుకు నచ్చలేదురా?

నీరజ నచ్చలేదని కాదు నే చెప్పింది ఇంకో అమ్మాయి నచ్చిందని చెప్పాను పేరు శారద టేబుల్ పైన ఫోటో వుంది చూడు

శాంత టేబుల్పై నున్న కవరులో నుండి ఫోటో తీసింది

రఘూ పెద్దమ్మ ఓ షాకింగ్ న్యూస్ చెప్పింది నిజమేనా? సుడిగాలిలా గదిలోకి దూసుకు వచ్చాడు స్నేహితుడు భాస్కర్

ముమ్మాటికీ నిజమేరా బాబూ! అమ్మ చెప్పిం దంటున్నావుగా మళ్ళీ సందేహమెందుకు?

ఎందు కేమిటి? కేసు చాలా విచిత్రంగా వుందిమరి!

ఆ అమ్మాయి నిన్ను తొలి చూపులోనే అయస్కాంతంలా ఆకర్షించేసిందన్నమాట! రఘు ప్రక్కనే కూర్చుని చిలిపిగా చూస్తూ అన్నాడు లవ్ ఎట్ ఫస్టు సైటా?

చెకప్ యువర్ సైట్ ఫస్ట్! లేకపోతే రఘూ ఏమిట్రా యిది! నీరజ కంటే నీకీ అమ్మాయి నచ్చిందంటే నీకు దృష్టి దోషం ఎదో వచ్చింది ఖచ్చితంగా? కళ్ళ డాక్టరును చూడు తమ్ముడి వైపు ఆశ్చర్యంగా చూస్తూ అంది శాంత

అక్క చేతిలోని ఫోటో తీసుకుని భాస్కర్ కిచ్చి అయస్కాంతం ఎలా వుందో నువ్వు చెప్పరా అన్నాడు రఘు

బాగానే వుంది! అన్నాడు భాస్కర్ ఫోటో చూసి

విన్నావా అన్నట్లుగా అక్కయ్య వైపు చూశాడు రఘు

"భాస్కర్ అన్నది బాగానే అని? నీరజ బాగా వుంటుంది బాగానేకి బాగాకి చాలా దూరం వుంది తెలుసా?

రఘు తమాషాగా నవ్వేస్తూ అన్నాడు తా వలసింది రంభ అని ఊరికే అన్నారా మరి!

అదేరా, మా కెవ్వరికీ అర్థం కాని విషయం! మొదటి క్షణంలో నీ కంత వలపెలా కలిగిందని?


అక్కయ్యా ఎందుకూ ఎందుకూ అని నిలదీస్తే నేనేం చెప్పలేను! ఆ అమ్మాయితో నా జీవితం శాంతిగా సుఖంగా సాగిపోతుందనే నమ్మకం కలిగింది నాకు చూడగానే కొందరిపై కొన్ని అభిప్రాయా లేర్పడిపోతాయి! ఆ అమ్మాయంటే నా కెందుకు యిష్టం ఏర్పడిందో చెప్పలేక పోతున్నాను! నాకు నచ్చిన అమ్మాయిని చేసుకుంటానంటే మీరంతా ఎందుకింత వర్రీ అవుతున్నారో నా కర్థం కావటంలేదు

ఆ నారాయణరావుగారికి మనమేం మాట యివ్వలేదే! ఆ వూళ్ళో రెండు రోజులుండాల్సిన పనివుంది కాబట్టి ఆయన ఆహ్వానిస్తే వెళ్లాను! అఫ్‌కోర్స్ పెళ్ళిచూపుల ఉద్దేశ్యంతోనే ఆయన రమ్మన్నారనుకో! ఆ అమ్మాయికేం లోటు లేదు నిక్షేపంలా రేపీపాటికి మంచి సంబంధమే తీసుకొచ్చి చేస్తాడు

రఘు తన అభిప్రాయాన్ని నిక్కచ్చిగా చెప్పేసరికి శాంత యిక మాట్లాడకుండా వెళ్ళిపోయింది

నేనూ వెళ్ళొస్తారా! విష్ యూ బెస్టాఫ్ లక్ చేయి కలుపుతూ వీడ్కోలు తీసుకున్నాడు భాస్కర్!

అక్కయ్యన్నా ఆమె పిల్లలన్నా రఘుకి ఎంతో అభిమానం వాళ్ళతో ఎంతో చనువుగా ప్రేమగా



కోయిల గీతం

రయము రయమున వచ్చి
హరిత వర్ణము దాల్చిన
చిఱుత కొమ్మలపైవాలి
బెదురు చూపులు చూసి
అరుణ కాంతులీను
చివురు రెమ్మలు మెసవి
మధుర రసమును
గళమున నింపి
కుసుమ గుత్తుల వోలె
సుతి మెత్తగా
తేనెలూరు తెనుగులా తీయగా
చిఱు కెరటాలలా హాయిగా
మావి కొమ్మలపైవాలి
కూయవే ఓ కోయిలా
మదిని ద్వేషాలు
కరిగించవే ఓ కోయిలా!

—ఇసుకపల్లి సుజాత

వుంటాడు అందుకే శాంతకన్నా ఫ్రెండు భాస్కర్ కయినా అసలు సంగతి చెబుతాడేమోనని హాల్లోనే కూర్చుని ఎదురు చూస్తోంది సుభద్రమ్మ

ఏం చెప్పలేదని తెలిసి నిరాశపడి పోయింది!

అమ్మమ్మా ఈ రెండు బేగ్స్‌లో ఏది ఎక్కువ బాగుందో చెప్పవూ అది నే తీసుకుంటాను రెండు బేగ్స్ పుచ్చుకుని శాంత కొడుకు రవి సుభద్రమ్మ దగ్గరికి వచ్చాడు అవి ఎల్లలిద్దరి కోసం రఘు వూరు నుండి కొనుక్కొచ్చాడు

'ఏది ఎక్కువ బాగుందో అది వదిలేసుకుని బాగా లేనిది తీసుకోవటమే ఈ యింట్లో పద్ధతిరా మీ మామయ్య వూరుకెళ్ళి అలాగే చేసుకొచ్చాడు!

ఛా! అమ్మమ్మా అలా ఎందుకు చేస్తారు ఎవరైనా? మావయ్యనే అడుగుతానుండు బాణంలా రవి రఘు దగ్గరకు పరుగెత్తాడు!

పెద్దలకు చెప్పకపోతే పోనీ పసిపిల్లవాడికి అబద్ధం చెప్పకూడదని అయినా నిజం చెబుతాడేమో! అనుకుంది సుభద్రమ్మ

మామయ్యా యిది నిజమేనా అని అరుస్తూ వస్తోన్న రవిని చూసి రఘు తృళ్ళి పడ్డాడు! ఏమిటిది! చివరకు అమ్మ పిల్లలకు కూడా తన గొడవ చెబుతోందా?

ఏమిటిరా నిజం చిరాగ్గా అన్నాడు

ఎవరైనా ఎక్కువ బాగున్నది వదిలేసి బాగాలేనిది తీసుకుంటారా? వూరికెళ్ళి నువ్వలాగే చేసావని అమ్మమ్మ అంది

ఏం చెప్పాలో తోచలేదు రఘుకి ఒక్క క్షణం ఆలోచించి అలమారాలో నుండి సెంటు సీసా తీసి కళ్ళు మూసుకోరా అని వాడి ముక్కు దగ్గర మూత తీసి పెట్టాడు

ఎలావుందో చెప్పు?

అబ్బ! చాలా బాగుంది మామయ్యా! యిదేనా నువ్వు వూరు నుండి కొనుక్కొచ్చింది? అమ్మమ్మ బాగా లేదంటోంది? కళ్ళు తెరుస్తూ అన్నాడు!

రఘు పకపకా నవ్వేశాడు! కాదులేరా! ఆ పరిమళం కంటికి కనుపించకపోయినా మనసుకు అహ్లాదాన్నిస్తుంది అలాగే కొందరిలో అందాలు కళ్ళకు కనుపించవు మనసుకు కనుపిస్తాయి! మైమరిపిస్తాయి!!

ఏమిటి మామయ్యా అలా చెబుతున్నావు? నాకు అర్థం అయ్యేట్లు చెప్పు అన్నాడు రవి అయోమయంగా చూస్తూ!

నీకు అర్థం కావాలంటే నీకింకో పదేళ్ళ వయసు పెరగాలి! అయినా నీకీ పెద్ద మాటలెందుకు పోయి నీ పని నువ్వు చూసుకో

రవి క్రిందకు రాగానే టిఫిను ప్లేటు చేతికిచ్చి ప్రక్కనే కూర్చుని మెల్లగా అడిగింది సుభద్రమ్మ

మామయ్య నీకు చెప్పాడా?

ఆc! చెప్పాడు

ఏమన్నాడూ ? ఆదుర్దాగా ముందుకు వంగింది

ఇపుడు కాదు పదేళ్ళు ఆగు అప్పుడు చెబుతాను సీరియస్‌గా అన్నాడు రవి

ఏమిట్రా! నీకూ వేళాకోళంగా వుందా? అందావిడ కొంచెం కోపంగా!

అవును అమ్మమ్మా మామయ్య చెప్పింది నాకేం అర్థం కాలేదంటే ఇంకో పదేళ్ల వయసు వస్తేగానీ అర్థం కాదన్నాడు మరి!

అసలేం చెప్పాడురా?

అబ్బబ్బ! నీకీ పెద్ద మాటలన్నీ ఎందుకు నీ పని నువ్వు చూసుకో!

క్రిందికి దిగి రాబోతున్న రఘు రవి తను చెప్పినట్లుగానే అనుకరిస్తూ అమ్మమ్మతో అంటూన్న ఆ మాటలకి నవ్వుకుని ఎక్కడ అమ్మ గమనిస్తోందోనని మళ్ళీ వెనక్కి వెళ్ళిపోయాడు

సుభద్రమ్మ సందేహం తీరలేదు ఏవిధంగానూ

ఆ రాత్రి రఘు తండ్రి సుభద్రమ్మకు నచ్చ చెప్పాడు

వాడు అమాయకుడేం కాదు అన్నీ ఆలోచించే వాడి మనసుకు నచ్చిన నిర్ణయం చేసుకుని వుంటాడు మనకి నచ్చిన అమ్మాయిని చేసుకోమని బలవంత పెట్టటం కంటె వాడు కోరుకున్న అమ్మాయినే చేసుకోనివ్వటమే మంచిది ఏ కష్ట నిష్ఠూరాలు ఎదురైనా బాధ్యత వాడిదే అవుతుంది రేపు వాళ్ళు రాగానే తాంబూలాలు పుచ్చుకోవటమే నువ్వేం అభ్యంతరం చెప్పకు

సుభద్రమ్మ కూడా మనసు సరిపెట్టుకునీ రాజీపడింది

నిర్ణయింపబడిన ముహూర్తానికి రఘు శారదల ఎళ్ళి నిర్విఘ్నంగా జరిగిపోయింది!

శారద యింట్లోనూ ఎవరికీ రఘు ఎందుకు కోరి వచ్చి చేసుకుంటానన్నాడో అర్థం కాలేదు కానీ అన్ని అర్హతలూ వున్న అబ్బాయి కానీ కట్నమొద్దు అంటూ కోరి వస్తే కాదనటానికి కారణం కనుపించక అంగీకరించారు ఆనందంగా


శారద రఘుతో మాట్లాడినపుడు ఈ సందేహాన్ని బయట పెట్టింది నీరజ శారదకూ తెలుసు నీరజను చూడటానికి వచ్చిన విషయం కూడా దాపరికం లేకుండా అన్నీ చెప్పాడు కానీ తనంటే ఎందుకు యిష్టం ఏర్పడిందో కారణమేమీ చెప్పలేదు కొన్ని యిష్టాలకి కారణాలుండవు అని దాట వేశాడు అందం అన్నీ వున్న నీరజ కంటె తనే నచ్చిందంటే తనలో వున్న ఆకర్షణ ఏమిటి?

శారద మనసులో మాటి మాటికీ యిదే ప్రశ్న తలెత్తుతూనే వుంది!

మొదటి రాత్రి ప్రేమగా దగ్గరగా తీసుకున్న రఘుతో శారద వేసిన మొదటి ప్రశ్న అదే! ఏమీ కారణం లేదని రఘు తప్పించుకో చూశాడు చెప్పి తీరాలని శారద పట్టుబట్టింది!

చెబుతా గానీ యింత ఎత్తీ కారణమా అని నవ్వకూడదు మరి!

అలాగే చెప్పండి ముందు



నీకు గుర్తుందా ఆ రోజు నీరజతో సినిమాకి వచ్చినపుడు నువ్వూ మీ అన్నయ్యతో వచ్చావు నేనూ నీరజ హాలులోకి వచ్చాం నీరజ అన్నయ్యా తమ్ముడు కూల్‌డ్రింక్సు తాగుతూ బయటనే వున్నారు నెంబర్లు చూసుకుని కూర్చున్నాం గోడవారంగా రెండు సీట్లు మిగలగా మావి వరసగా నాలుగు సీట్లు నలుగురు ఎల్లలు అంతా పది పన్నెండేళ్ళ కుర్రాళ్ళు కలిసి వచ్చారు వాళ్ళవి మాకు అటు ప్రక్క రెండు యిటు ప్రక్క రెండు కాబోలు సీట్లు చూపించే బోయ్ మమ్మల్ని ఆ చివర రెండు సీట్లలో వరసగా కూర్చోమని వాళ్ళని నలుగురినీ వరసగా కూర్చోపెట్టి వెళ్ళిపోయాడు

నీరజకు చాలా కోపం వచ్చేసింది ఇంతలో నీరజ అన్నయ్య తమ్ముడు వచ్చారు నీరజ అన్నయ్యతో ఫిర్యాదు చేసింది

మనల్ని ఆ చివర సీట్లు తీసుకోమంటున్నాడు ఆ కుర్రాడు మన నెంబర్ల ప్రకారం మనం కూర్చుంటాం గానీ మన మెందుకు మారాలి? నా మాట వినిపించుకోకుండా వాళ్ళని కూర్చోబెట్టి వెళ్ళిపోయాడు ఆ ఎల్లలే యిద్దరు చివర కూర్చోవచ్చుగా! అక్కడికి పానుగాలి కూడా సరిగా రాదు వాడినిలా ఎలువు ముందు యిదేమిటో తేల్చు' కోపంతో బుసలు కొట్టినట్టు మాట్లాడింది సీట్లు చూపించే బోయ్ వచ్చాడు ఆ ఎల్లలు లేచి నిలబడ్డారు

మాకేం అవసరం అటు జరగటానికి! ఏమిటి

తొలిచూపు

నువ్వు చెప్పేది? మా నెంబర్లు చూడు విసురుగా అంది నీరజ

అతనేదో అనబోతోంటే ఆ ఎల్లలకి అటు ప్రక్కన కూర్చున్న నువ్వు చటుక్కున లేచి లేచి నిలబడ్డ ఎల్లలతో మీరిలా వరసగా కూర్చోండి ఆ చివర సీట్లకు మేం వెడతాంలే అని వచ్చావు నీ వెనుకే మీ అన్నయ్యా వచ్చాడ

ఆ ఎల్లల్లో ఒకబ్బాయి నీతో థాంక్యూ ఆంటీ అంటే నో మెన్షన్ చెప్పి అతని బుగ్గమీద చేత్తో తాకి చిరునవ్వుతో అటు ప్రక్కకి వెళ్ళిన నీలో నాకా క్షణంలో ఏదో మెరుపు మెరిసినట్టుగా అపూర్వమైన అందం కనుపించింది!

ఆ తర్వాత హాలులోనే నా మనసులో ఎన్నో ఆలోచనలు! మా బావ యాక్సిడెంటులో పోయాడు అక్క వాళ్ళ ఎల్లల బరువు బాధ్యత అంతా నాదే! బావలేని లోటు ఎవరూ తీర్చలేనిదే అయినా ఈ బాధ్యతలను సక్రమంగా ఆనందంగా నిర్వహించాలనేదే నా అబిమతం నేను డాక్టరుగా రెండేళ్ళు ఉద్యోగం చేయటం పూర్తయ్యాక ఈ వూళ్ళోనే ప్రాక్టీసు పెట్టాలని ఆలోచన వుంది అంటే అమ్మా నాన్నలతో ఎప్పటికీ కలిసే వుంటాను


మా ఉమ్మడి కుటుంబంలో నీరజ యిమడగలదా? నా సంపాదనతో మా అక్క వాళ్ళ ఎల్లలు పాలు పంచుకోవటాన్ని అంగీకరించ గలదా? నీరజలాంటి అమ్మాయి మంచి బార్య కాగలదేమో కానీ ఉమ్మడి కుటుంబంలో మంచి కోడలు అనిపించుకోలేదని పించింది ఆ చిన్న సంఘటనే నాకేదో నిజాన్ని బయట పెట్టినట్లనిపించింది ఇతరుల కోసం ఏదైనా ఆనందంగా చేయగలిగే స్వబావం నీలో కనుపించింది! అదే నా బార్యగా నాక్కావలసిన అందం! మా ఉమ్మడి కుటుంబంలో కలతలు రేగకుండా శాంతిగా సుఖంగా జరగటానికి నీ లాంటి అమ్మాయే నాకు కావాలనిపించింది!

ఇంటర్వ్యూలో నిన్ను పరిశీలనగా చూశాను ఆ యిష్టం యింకా బలపడింది మీ అన్నయ్య నడిగి అడ్రసు తీసుకుని మీ యింటికి రావటం నా విషయాలన్నీ నీతో మీ వాళ్ళతో మాట్లాడటం నీకు తెలిసినవేగా!

వింటూన్న శారద బొమ్మలా వుండిపోయింది ఒక క్షణం! ఆ తర్వాత ఆనందంతో రఘు పట్ల ఆరాదనతో కళ్ళు చెమ్మగిల్లాయి! గుండె అంచుల వరకూ తీయని మదువేదో పొంగి వచ్చినట్లయింది!

ఏదో మదుర బావన స్పందన నిలువెల్లా ప్రవహించి వివశురాల్ని చేసేస్తుంటే రఘు పాదాల్ని తాకింది ప్రేమతో! అతని ఒడిలో తలదాచుకుని ఆర్ద్రత నిండిన గొంతులో మెల్లగా చెప్పింది శారద!

మీరు ఆ మొదటి క్షణంలో నాలో చూసిన మానసిక సౌందర్యాన్ని చెదరి పోకుండా జీవితాంతం కాపాడు కుంటాను □


ఆ బెణుకుకు
స్ట్రాంగ్ చికిత్స
అత్యంతావశ్యం
AMRUTANJAN
STRONG
Pain Balm
Amrutanjan Ltd.
AMRUTANJAN
STRONG
Pain Balm
కొత్త! అమృతాంజన
స్ట్రాంగ్
మిక్కిలి బాధాకరమైన నొప్పులకు
OBM 113 TG

పాఠకుల శీర్షిక

గర్భస్థ శిశువు చెప్పిన కథలు

కవలల అభ్యర్థన

ఏదో ఆలోచిస్తూ పుట్టబోయే బిడ్డ కోసం స్వెట్టరు అల్లుతున్న కమల మాటి మాటికీ వీధి తలుపు వంక చూస్తూ.... "ఎమ్ ఏ." చదివినా వుద్యోగం దొరకక ప్రైవేట్ బడిలో చాలీ చాలని జీతంతో పని చేస్తూ సాయంకాలం నుంచి రాత్రి పదిదాకా ఓ పెద్ద డిపార్ట్‌మెంటల్ స్టోర్సులో పద్దులు రాస్తూ ఎంతో రాత్రికిగాని తిరిగిరాని భర్త కోసం ఎదురు చూస్తూన్నది.... పెండ్లి అయ్యి కూడా రెండేండ్లు దాటుతూ వుంది.... ఆ రోజే మామగారి నుంచి వుత్తరం వచ్చింది తన భర్తకు...." వున్న చెక్కో ముక్కో అమ్మి నిన్ను చదివించాను.... మమ్మల్ని ఆదుకుంటావని... అదేమి పాపమో నీకో వుద్యోగం చదువుకు తగ్గట్టు దొరక లేదు... యింకానీ చెల్లెళ్ళు పెండ్లి కెదిగి ఉన్నారు.... మరి నీవే అంతా చూచుకోవాలి...." అని యింకా ఏవేవో ఆ వుత్తరంలో వున్నాయి...


"అమ్మా" అన్న పిలుపు విన్నగా వినిపించింది... చుట్టూ చూచి ఏమీ లేదన్నట్లు వూరుకుంది... "ఇక్కడమ్మ. నేను నీ కొడుకుని." అని తన వునికిని తెలియ జేస్తూ ఓ చిన్న కదలిక గర్భంలో తిరిగాడు.... ఏమిటా అన్నట్లు చూచింది కమల.... చిన్న చిన్నారి నవ్వు... విచారానికి ప్రతి రూపమైన నవ్వు... నిరాశ నిస్పృహలతో నిండిన నవ్వు... "ఏమిటమ్మా.... ఆ అల్లుతున్న స్వెట్టరు నా కోసమే.... పిచ్చి అమ్మ... అంతా అంతలోనే ఎలా మరిచావమ్మా... నీ పెండ్లి చేయడానికే సతమతమైనాడు నీ తండ్రి.... నీ పెండ్లితో పాటే నీ చెల్లికి... అంటే నా చిన్నమ్మకు కూడా పెండ్లి చేసి పెట్టుపోతలు లాంఛనాలు ఆడపడుచు కట్నాలు తగ్గట్టుగా పెట్టలేదని... పండగలకు అల్లుడు అడిగినవి యివ్వలేదని నీ చెల్లిని బాధలు పెట్టారు... ఆమె ఏమి చేసింది?... చచ్చిపోయింది.... చచ్చి పోయిందో లేక ఆ అత్తమామలు చంపేశారో... అది తెలుసుకొనే నోమత కూడా లేకపోయింది తాతగారికి... కుమిలి కుమిలి అమ్మమ్మ పోయింది.... మీ ఆడపిల్లలకు, పెళ్ళిళ్ళు చేయాలన్న తపనతో మీ అన్న చదువు మధ్యలో ఆపి పనిలో పెట్టాడు తాత.... మామయ్య ఎటూ ఏమి చేయలేక 'గొఱ్ఱె తోక బెత్తెడు' అన్నట్లు బ్రతుకు భారాన్ని మోస్తున్నాడు.... పెద్దకొడుకైనందుకు బాధ... అతనికి.... జీవితంలో పోరాడి... అలిసి... సొలసి.... ఓడిపోయి ఈనాడు తాత పిచ్చాసుపత్రిలో వున్నాడు. మొన్ననేగా చూచి వచ్చావు.... నిన్ను కూడా గుర్తుపట్టకుండా... ఏదో గొణుగుతూ నిజ జీవితానికి దూరంగా తన పిచ్చి ప్రపంచంలో బ్రతుకుతున్నాడు.. ఎందుకని?

సంఘంలో పాతుకు పోయిన దురాచారాలను ఎదుర్కోలేని పిచ్చివాడు కాబట్టి... తాను కనిన కలలు, పెంచుకున్న ఆశలు చెదిరి పోయాయి.... అందుకే ఈ వ్యవస్థ... అది వదిలేద్దాము ఇకనన్నా... యింత చదివి ఎందుకు కొరగాని వానిలా వున్నాడా? కడుపునిండా తిని ఎరుగునా? చల్లగా ఆనందంగా ఎప్పుడైనా నవ్వి ఎరుగునా? పాపం ఇంటికి పెద్ద కొడుకు... మీ నాన్నలాగా అతనిని ఆహుతి చేయకుండా ఎంతో ఆశలు పెంచుకొని పెద్ద కొడుకుగా తండ్రి తరవాత తండ్రిగా ఎంచి పెంచి చదివించి తమని ఆదుకొని యిద్దరు చెల్లెళ్ళకు పెండ్లిచేసి అన్నగా తన కర్తవ్యాన్ని నెరవేరుస్తాడని తలపోస్తూ పదే పదే అదే అతనికి తెలియజేస్తూ వారు బాధ పడుతూ నాన్నను బాధ పరుస్తూ దిక్కుతోచనివ్వకుండా చేస్తున్నారా... అయినా వారి తప్పేముంది..... ఇది తరతరాలుగా వస్తున్న వారసత్వం ఇంటిలోని మగ నలుసు.... అందులో పెద్ద వాడైతే మరీను ... అన్నీ చూచుకొనే ధైర్యం... బాధ్యత వుండాలి... లేకపోతే "కడుపున చెడ పుట్టాడు" అంటూంది ప్రపంచం.... ఇక సంఘం గురించి ఆలోచించినా... మత విభేదాలు.... వుద్యోగాలలేమి.. రిజర్వేషనులు... లంచాలు - అవినీతి యింకా యింకా... ఏమి చెప్ప మంటావు. ఏమి చూచి ఈ మిథ్య ప్రపంచంలో పుట్టమంటావు?.... అ ... యింకో సంగతి నీకు తెలియదేమో నాతో పాటు నీ కడుపులో చెల్లి కూడా వుంది..." అన్ని సంగతులూ అమ్మకు తెలియ జెప్పరా అన్నాయి..." అని నిర్లిప్తంగా ఓ మూల జేరి పుట్టుక అనే భయానికి పుట్టిన తరువాత గిట్టేవరకు ఎంగబీ యే ము ఒంటకొండకు ఎగురుతూ వుండమ్మ ని పుట్టి టప్పుడు చెల్లాయిని కూడా నాతో తీసుకు రావాలిగా... ఆ తరువాత దాన్ని చూచుకోవాలిగా.. అసలే అర్భకంగా వుంది పాపం... నైతిక విలువలు దిగజారిన ఈ ప్రపంచంలో పుట్టి.. చావు బ్రతుకుల మధ్య ఓ దౌర్భాగ్యపు జీవితం గడుపుతూ దొంగలుగా హంతకులు గానో వ్యభిచారులుగానో మోసగాళ్ళ గానో మారి బ్రతకుండగానే చావు కోసం ఎదురు చూస్తూ వుండే బదులు పుట్టక పోవడమే మంచిది... అలా జేలగా ఏడుస్తూ చెందుకమ్మా... ఇది నిజం కాదా?? మమ్ములను చూచుకోలేక.... చదివించలేక అలా ముఖాలు వేలాడేసు కొని తిరిగే మమ్ములను చూచి భరించ లేక బాధపడే మిమ్ములను చూచి మమ్మ



మేమే చీదరించుకుంటూ "ఎందుకీ ప్రపంచంలో చీకటి బ్రతుకులు బ్రతక డానికి పుట్టామా..." అని అప్పుడు ఏడ్చేకన్నా యిప్పుడు పుట్టక పోవడమే మంచిదమ్మా... బాగా ఆలోచించు... అంతా చక్కబడితే మరల నీ కడుపునే పుడతాము.. అ... వీధి తలుపు చప్పుడయ్యింది... నాన్న వచ్చినట్లు న్నారు. అన్ని సంగతులు నెమ్మదిగా నచ్చ చెప్పి మా యిద్దరినీ ఈ నరక కూపంలోనికి రానివ్వకమ్మా నీకివే పదివేల నమస్కారాలు.. మాకు మేలు చేసినదానివి .. ఇలా... విరుద్ధంగా... పెడసరగా మీమీద నమ్మకం లేక అంటున్నానని అనుకోకు... మీ మీద ప్రేమ లేకకాదు.... గాని మా మీద... ముఖ్యంగా నా మీద నాకే నమ్మకం లేక యిలా అంటున్నాను.... తెలిసిందా... యిది నీ కవలల అభీష్టం.. అభ్యర్థన.... వింటావుకదూ...??....

డాక్టర్ (శ్రీమతి) జయా నాగరాజ,
మానసికవేత్త, విశాఖపట్నం



అమానుషం దానవత్వం


నేడు ప్రపంచం అనేక రంగాలలో కొత్త పుంతలు త్రొక్కుతోంది ఆదునిక విజ్ఞానం అబివృద్ధి చెందుతున్న కొద్దీ మనిషికి అనేక రంగాలలో ఉపయుక్తముఫుతున్నా మరొక ప్రక్క మానవత్వాన్ని కాలరాస్తోంది ఇటువంటి వాటిలో గర్బశిశు హత్యలు ముఖ్యమయినవి గర్బ శిశువు స్త్రీ లేక పురుషుడు ఎవరైనదీ తెలుసుకోవడం మంచి పరిణామాల నిస్తుందని ఆశించారు కాని నేడు అది ఒక దారుణంగా తయారయ్యింది మొన్నటి దాకా మనదేశంలో గర్బస్రావం నేరంగా



పరిగణింపబడేది కాని జనాబా సమస్య దృష్ట్యా దానిని చట్ట సమ్మతం చేశారు అదే ఒక బాదాకరమయితే ఇది మరొక దురదృష్టకర విషయం గర్బస్రావాన్ని తిరిగి నేరంగా పరిగణించి ఈ దారుణాన్ని అరికట్టాలని అమెరికాలో మరలా చాలా మంది ఉద్యమం ప్రారంబించారు

గర్బ శిశువు ఆడ అని తెలియగానే చంపడం నిజంగా అమానుషం దానవత్వం స్త్రీ నేడు అనేక రంగాలలో అబివృద్ధి చెందింది పురుషులతో సమానంగా స్త్రీ నేడు ప్రపంచ వ్యాప్తంగా విజయాలను సాదిస్తోంది

ఒక స్త్రీ మరొక స్త్రీని చంపడం నిజంగా బాదాకరం ఇది చూస్తే స్త్రీ జాతికి తమ జాతి మీదున్న ద్వేషం అర్థమవుతోంది ఇలా ప్రతివాళ్ళు గర్బ శిశువులను చంపుతూ పోతే మరలా దేశంలో వరకట్న దురాచారం పోయి కన్యా శుల్కం మొదలవుతుంది అపుడు పురుషులను చంపాల్సి వస్తుంది



ఈ సృష్టికి మూలం ఆది శక్తి అనీ మనం అందరం గర్వంగా చెప్పుకుంటాం ప్రతి వ్యక్తికీ ఏ చిన్న బాద కలిగినా మొదట నోటి నుండి వచ్చే మొదటి శబ్దం అమ్మ అని అలాంటి తల్లి పాత్రను నిర్వహిస్తున్న స్త్రీ ఈ దారుణానికి ఒడిగట్టడం మహాఘోరం ఒక స్త్రీ తనకు పుట్టే ఆడ శిశువును చంపాలనుకుంటే అలాగే తన తల్లి తనను చేస్తే తను ఎమయి ఉండేదని ఒకసారి ఆలోచిస్తే ఏ స్త్రీ ఆ పని చేయదు అందరు మగఎల్లల్ని పెంచితే రేపు వారికి బార్యలు ఎక్కడి నుండి వస్తారు సామాజిక వ్యవస్థలో స్త్రీ పురుషులు ఇద్దరి ప్రాధాన్యత ఉన్నది ఒకరు లేకపోతే మరొకరు జీవించలేరు అమిత సంతానం నేడు బారం ఒకరో ఇద్దరో (ఆడ లేక మగ) సంతానంతో జీవనం సాగిస్తే దేశ సౌబాగ్యానికి పాటుబడిన వారవుతారు గర్బ శిశు హత్యలను మహిళా సంస్థలు సేవా సంస్థలు ఖండించాలి అరికట్టడానికి కృషి చెయ్యాలి దీనిని గూర్చి ప్రభుత్వం చర్య తీసుకోకుంటే విపరీత పరిణామాలకు దారి తీస్తుంది

జాగృతీ కిరణ్, దరమ్‌పేట,
నాగపూర్

కలిసొచ్చిన అదృష్టం

రమ్య రాజాలకు పెళ్ళి అయి ఇది అయిదో సంవత్సరం ఇద్దరికీ కూడా




పిల్లలంటే చాలా ఇష్టం ఇప్పటివరకూ పిల్లలు పుట్టక పోవడం వారి దురదృష్టం ఏమో?

ముద్దులొలికే బాబును చూస్తే రమ్య అందమైన పాపను చూస్తే రాజా ముద్దు పెట్టుకోకుండా ఉండలేరు ఒకరికి బాబు మరొకరికి పాప ఇష్టం

ఈ మద్యనే రమ్యకు పిల్లలు పుట్టటానికి ఆపరేషన్ చేశారు కాలం కలిసొచ్చి రమ్య తల్లి కాబోతుంది అన్న వార్త తెలిసిన దగ్గర్నుంది ఆ దంపతుల ఆనందానికి అవదులులేవు పుట్టబోయే బిడ్డ ఆడా మగా అనే విషయం కూడా కొంత సేపట్లో తెలియబోతుంది ఇంతలో రమ్య ఆలోచన

ఏమండి! నాకు మొదటి కాన్పులో ఆడఎల్ల పుట్టడం ఇష్టం లేదండి అయినా ఆడపిల్ల అయితే మనం పెంచడానికి పెళ్ళి చేయటానికి ఎన్ని బాధలు పడాలో ఆడపిల్లల తండ్రిగా మా నాన్న పడిన బాధలు మీకు తెలుసు కదా! అందుకే ఆడఎల్ల అయితే అబార్షన్ చేయించేద్దామండి అన్న రమ్య మాటలు చూచి రాజాకు అంతులేని కోపం వచ్చింది

తమకు ఇన్నాళ్ళ నుండి పిల్లలు లేరు అని ఎంతో మానసికమైన నరకాన్ని



అనుబవించాం ఎల్లలు పుట్టాలని ఎన్నో పూజలు వ్రతాలు చేసిన రమ్య తన మనస్సు గురించి తెలిసి కూడా పుట్టబోయే బిడ్డ ఆడపిల్ల అయితే అబార్షన్ చేయించుకుంటాను అన్న రమ్య అజ్ఞానాన్ని చూచి మనస్సు వికలమైన రమ్య దగ్గర నుండి ప్రక్కకు వెళ్ళిపోయాడు రాజా

కొద్ది సేపట్లో రమ్య రాజా దగ్గరకు పరుగునవచ్చి ప్రేమమూర్తి అయిన రాజాకు ముద్దులతో పాటు సంతోష కరమైన వార్త చెప్పింది రమ్య కడుపులో పాప బాబు ఇద్దరు ఉన్నారు అందుకే వాళ్ళ సంతోషాలకు అవధులులేవు అదృష్టం కలిసి రావటం అంటే ఇదేనేమో?

షేక్‌వలి, మాచవరం
విజయవాడ □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

గర్భస్థ శిశువు చెప్పిన కథలు

కథ వ్యాసం రాసిన వారి పేరు ______________________

____

పూర్తి చిరునామా ______________________

పిన్ కోడ్ ______________________



జి ఎస్ బెంగుళూరు

★ ఉమన్ లిబ్బర్స్ అని పేరుగాంచిన స్త్రీలు కూడా నీ బర్త ఎలాటి వాడైనా సరే నువ్వు అతనితోనే బ్రతకాలి నీకు ఆర్థిక స్వాతంత్ర్యం వున్నంత మాత్రాన విడిపోతే పిల్లల బవిష్యత్తు పాడైపోతుంది అని సలహాలిస్తుంటే ఏమనాలి?

● సారీ పిల్లలు ఎల్లలు పిల్లలు వీరు బ్రతుక్కి ఆనందాన్ని పంచడానికి బదులు- కొందరికి- మెడకి ఉచ్చులుగా తయారవుతారు కొత్త దంపతులు నేర్చుకోవలసినది- అతి ముఖ్యం అయినది- ఒకటి- అది పెళ్ళయిన మరుక్షణం సంతానం కోసం తహ తహలాడక పోవడం తమ వైవాహిక జీవితం ఎలా స్థిరపడుతుందో చూసుకోకుండా- ముందీ పిల్లలెందుకు? వీరిని- పావులుగా వాడి ఆడదాని జీవితం నరకప్రాయం చేయగల ప్రబుద్ధులున్నారు అందుకే పెళ్ళి అయిన ఓ మూడు నాల్గు సంవత్సరాలేనా సంతానాన్ని కనకూడదు ఆడది పాశం చంపుకోలేని హృదయ వాది అదే ఆమె బలహీనత అదే ఆదారంగా జీవితాన్ని రసహీనం చేసుకుంటుంది ఆర్థిక స్వతంత్రం వుండీ- అది నిరుపయోగం కావడానికి కూడా కారణం ఈ బందాలే ఈ తరం స్త్రీ హృదయంతో కంటె మెదడుతో ఆలోచించడం మంచిది ఎల్లలు- గాలికోళ్ళు- ఎటు వాల్తైతే అటు ఒగ్గేలా తయారవుతారు- నాకు తెలుసు తల్లిమీద లేనిపోనివి చెప్పే పసివాళ్ళు అవి నమ్మి బార్యని హింసించే మగవాళ్ళు లిబ్బర్స్ అన్నమాటకి పరిస్థితిని పట్టి అర్థం మారుతుంది సోదరీ అది మరిచిపోకు నేను ఇప్పుడు- పిల్లల కోసమేనా పడివుండు అని చెప్పలేను ఇటువంటి సమస్య మీదే- నే రాసిన నువ్వే కావాలి వ్యక్తిగా బ్రతకాలని కోరుకునే స్త్రీ పెళ్ళి మాననక్కరలేదు పిల్లల్ని కనకుండానూ వుండనక్కరలేదు తన జీవితంలో అవి కూడా బాగాలేగాని అవే సర్వం అనుకునే- అమాయకత్వానికే- స్వస్తి చెప్పాలని నేను అబిప్రాయపడతాను

ఎన్ ఆర్ బి హైదరాబాదు

★ ఈ మధ్య మీరు సుశీలా నారాయణరెడ్డి అవార్డు అందుకున్నారు కదా అప్పుడు ఎటువంటి అనుభూతి కల్గింది

● సి నారె నా కిష్టమైన కవి కవిగా కాలగర్భంలో కలిసి పోయిన తన అర్థాంగి కింతకంటే శాశ్వత జ్ఞాపక చిహ్నం యింకోటి యివ్వకూడదు టాజ్‌మహల్ ప్రేమకు గోరీ మాత్రమే కాని యీ అవార్డు సజీవ జ్ఞాపక చిహ్నం నాకు చాలా సంతోషం కల్గించింది

★ ఆంధ్ర సచిత్ర వారపత్రికకు మీ ప్రశ్నావళి ఒక మణిహారం వంటిది అంటే మీరు ఒప్పుకుంటారా?

● ఎలా? మణిహారాలు ఖజానాలలో వుండాలే ఇది పలువురి కంటా పడే- శీర్షిక అంతేకాదు ఇష్టమైనవాళ్ళు చదవొచ్చు ఇష్టంలేనివాళ్ళు కాగితం తిప్పేయవచ్చు

డి జె ఆర్ సామర్లకోట

★ బహుమతి ప్రశ్న పెట్టరేం? అంతా పెడు తున్నారు కద

● అందుకే- నా కిష్టంలేదుసార్ అయినా- చేయవలసిన పని సవ్యంగా చేయడమే బహుమతిగా బావించాలనుకొంటా నేను

★ ఎవరినేనా చూడడానికి ఉట్టి చేతులతో వెళ్ళకూడదంటా రెందుకు?

● చిరు బహుమానం- పత్రం పుష్పం ఫలం తోయం అన్నారు- ఏదైనా సరే- గంపెడు ఊక ధంపుడు పొగడ్త కంటె గొప్ప

★ అందమైన ఆడదంటే?

● తెలివిగా మాట్లాడ కల్గిన స్త్రీ తెలివిలేని అందమైన స్త్రీ కాగితం పువ్వు లాంటిది

★ సహచరిణి లేని జీవితం చుక్కానిలేని పడవా?

● కాదు- నరకం సహచర్యం వున్న జీవితమే స్వర్గం ఆ మాత్రం తెలియదా? తెలియ లేదంటే మీరింకా బ్రహ్మచారులన్న మాట తెలిసీ అడుగుతున్నారంటే మీరు మీ బార్యని అర్థం చేసుకోలేదన్నమాట'

పి ఎస్ ఆర్ హైదరాబాదు

★ నాకు మంచి స్నేహితుడు వున్నాడు వీధిలో వాళ్ళు - అతను మంచివాడు కాదని అతనితో స్నేహం చేయవద్దని అంటారు కాని నాదృష్టిలో అతను మంచి స్నేహితుడు స్నేహం మానాలా? చెయ్యాలా?

● స్నేహం మంచీ చెడూ కాలం చెప్పాలి లేదా మన మనస్సులు చెప్పాలి ఇతరులా విషయం ఎలా నిర్ణయించగలరు?

★ నేటి సమాజంలో పరస్త్రీతో మాట్లాడి నప్పుడు లేని పోని అబాండాలు వేస్తారు ఇటువంటి అపోహ తొలగించడం ఎలా?

● తొలగించలేం ఎదిగిన కొడుకుతో నడిచి వెడుతున్నా - అనుమానిస్తారు తెలియని వాళ్ళు వాళ్ళకి తెలియ చెప్పడాని కని కొడుకు మెళ్ళో బోర్డు కడతామా? మన మెళ్ళో బోర్డు వేలాడేసుకుంటామా? లోకాన్ని నమ్మించడానికి మనం ఏం చెయ్యక్కర లేదు మన మనసులు స్వచ్ఛంగా వుండాలి

జి జె ఆర్, కరీంనగరు

★ సృష్టి రహస్యం ఛేదించడం ఎలా?

● సృష్టి మిస్టరీ పరిష్కరించ వలసిన ఓ సమస్య కానే కాదు అది అనుభవించి తెలుసుకో ఎలసిన వాస్తవం

★ ఈ లోకంలో దుఃఖానికి బాధ్యులు?

● మనుషులు కాదు వారి దుష్ప్రవర్తన


★ ఈ సమాజంలో జయాప జయాలకి కారణం ఏమిటి?

● రెండింటికీ శ్రమించడం ఒక్కటే చాలదు జగన్నాధ రావుగారూ ఈ లోకం తగిన సమయంలో తగినట్టు నడుచుకో గల నేర్పరులది సమాజపునాది మీద వేలుంచి - నిర్ణయాలు చెయ్య కలవారిది అంచేత జయించగనే ఓహో అనీ ఓడి పోగానే అయ్యో అనీ అనేసుకో కూడదు- రాంగ్‌స్టెప్ వేశామని అనుకోవాలి

ఎన్ ఆర్ ఎమ్ సికింద్రాబాదు

★ నైతిక విలువలు వదిలేస్తేనే సుఖం సంతోషం కామెంట్ కె రా?

● నో మిస్టర్ మూర్తి నైతిక విలువ లేనిదే - సంతోషం నిలువదు సుఖ జీవనం నైతిక విలువ బొమ్మ బొరుసులు ఒకటి లేక మరొకటి దక్కదు □





మానవి

"హలో శ్యామ్!' అన్న పిలుపు వినిపించగానే వెనుదిరిగి చూశాడు శ్యామ్

సిమెంటు బెంచీ పైన రుమాలు పరుచుకుని కూర్చుని వున్నాడు సుదర్శనం చేతిలో యింగ్లీషు డిటెక్టివ్ నవల కాళ్ళదగ్గర సూట్‌కేసు పక్కనే తగిలించుకునే సంచీ అందులో నుంచీ వాటర్ బాటలూ బిస్కట్ల పాకెట్లూ యిలస్ట్రేటెడ్ వీక్లీ కనిపిస్తూ వున్నాయి ప్రయాణానికి సర్వ సన్నద్ధుడై వచ్చిన సుదర్శనం మూర్తీభవించిన జాగరూకతలా కనిపిస్తున్నాడు

ప్లాట్‌ఫాం పైన సందడిగావుంది సామాన్లని పక్కనే వుంచుకుని యెక్కడి ప్రయాణీకు లక్కడ చతికిల బడిపోయి వున్నారు ప్లాట్‌ఫాం కటు చివర్లోని అల్పాహారశాల చుట్టూ జనం గుంపులు గుంపులుగా గుమికూడిపోయి వున్నారు నీలిరంగు దుస్తుల్ని ధరించిన పోర్టర్లు అటూ యిటూ బలాదూర్లు తిరుగుతున్నారు వాల్ బోర్డుల పైని సినిమా అడ్వర్టైజు మెంట్ల నుంచీ తారలు వలల్ని పేనుతున్నారు

యిక్కడ స్థలముంది అంటూ సుదర్శనం మళ్ళీ వోసారి పలకరించాడు

సూట్‌కేసును బెంచీపక్కనే వుంచిన తరువాత వెనుదిరిగి నువ్విలా కూచో చిన్నీ! నేను వెళ్ళి మెయిలు వెళ్ళిపోయిందో యేమో కనుక్కొస్తాను అన్నాడు శ్యామ్

శ్యామ్‌తో బాటూ మరో ప్రయాణీకురాలు కూడా వుందన్న సంగతి సుదర్శనాని కప్పటికిగానీ తెలియలేదు ఆమె వైపుకు చూశాడతను

అయిదున్నర అడుగుల పొడ వుంటుంది ఆమె అలంకరణ విషయమై పెద్దగా జాగ్రత్త తీసుకున్నట్టు లేదు కోల ముఖం వాలుజడ

మధురాంతకం నరేంద్ర


చెవులకు చిన్న రింగులు మెడలో వొకేదండ నీలిరంగు అర్గండి పీర ఆకు చెప్పులు

మా కజిన్ అంటూ పరిచయం చేశాక నేను వెళ్లి మెయిలు వెళ్లిందో లేదో తెలుసుకుని వస్తాను అన్నాడు శ్యామ్

నేనూ మెయిలుకే బయలుదేరా నా శ్యామ్ యివ్వాళ రైలు రెండు గంటల లేటు అది సరేగానీ నన్ను పరిచయం చేయడం మరచి పోయావు నువ్వు నిన్నింకా మతిమరుపు వదిలి పెట్టలేదన్న మాట' అంటూ నవ్వ సాగాడు సుదర్శనం

తానూ వో చిరునవ్వు నవ్వి యితను సుదర్శనం వొకటో తరగతి నుంచీ డిగ్రీ వరకూ నాకు క్లాస్మేటు డిగ్రీ తరువాత నేను కాలేజీలకు గుడ్‌బై కొట్టేసినా వీడు మాత్రం బియ్యీ వరకూ వెలగబెట్టాడు ప్రస్తుతం యిక్కడే కంట్రాక్టులు చేసుకుంటున్నాడు అన్నాడు శ్యామ్

నమస్కార ప్రతి నమస్కారాలు ముగిశాయి



పోనీ టికెట్లయినా కొనుక్కొస్తాను అంటూ బయలుదేర బోయాడు శ్యామ్

"వాటికేం తొందర లేదు గానీ కాస్సేపు కూచో వోయ్ నువ్వు అంటూ వారించాడు సుదర్శనం మెయిలు వెళ్ళి పోతుందేమో ననుకుని పరుగులు తీస్తూ వచ్చినట్టున్నావు యింకా గసబోస్తూ ఆపసోపాలు పడుతున్నావు చూడు అవునూ మెయిలు పదిగంటలకని తెలుసుగదా? పదింపావు కొచ్చి మెయిలు కోసం చూస్తే యెలా దొరుకుతుందను కుంటున్నావు? యివ్వాళిలాగో లేటయింది కాబట్టి సరిపోయింది – లేకపోతే?

బయలుదేరడమేమో యెనిమిదిన్నరకే బయ ల్దేరాం రా కరెక్టుగా బస్సుదొరికితే మా వూరునుంచీ టౌనుకు అరగంట ప్రయాణం కానీ సమయానికి బస్సులు దొరకలేదు తొమ్మిదిన్నరప్పుడెప్పుడో బస్సొచ్చింది బస్టాండు నుంచీ రిక్షాలో రావడానికి పదిహేను నిముషాలు పట్టింది అంటూ సంజాయిషీ చెప్పుకున్నాడు శ్యామ్

మానవి

చూశారా మీ కజిన్ యెక్స్క్యూజ్‌ల కోసం వెదుకు తున్నాడు నేరుగా ఆ అమ్మాయికే చెప్పసాగాడు సుదర్శనం

చిన్నప్పటి నుంచీ వీడెప్పుడూ యింతే! మీ కజినే గదా? నేను కొత్తగా చెప్పాల్సిన అవసరం వుండదు లెండి! స్కూల్లో మేమంతా వీడికి ప్రాప్త కాలజ్ఞుడని పేరు పెట్టాం అన్నట్టు మీకా మాట యేమిటో తెలుసా?

తెలుసు ననట్టుగా ఆమె తల వూపింది

తాను గూడా స్పోర్టివ్‌గా నవ్వేస్తూ ఆరోజుల్లో వీడికి గూడా దీర్ఘదర్శి అనే నిక్ నేముండేది అన్నాడు శ్యామ్

ముందు చూపుండడంలో తప్పేముంది చెప్పండి! మాట వరసకు యివ్వాల్టి సంగతే తీసుకోండి మెయిలుకు వెళ్లాలి- అదీ ప్రోగ్రాం రైలు పదింటికి మాయిల్లు టౌన్లోనే వుందనుకోండి కానీ యీ టౌను యిరవై ముప్పయి మైళ్ల పొడవునా పెరిగి పోయి కూచుంది గదా! అందుక ని తొమ్మిది కంతా బస్టాండు కొచ్చేశాను మామూలుగా ఆ సమయంలో ప్లెన్టీగా టౌను బస్సులుండాలి కానీ యివ్వాళనగా వొక్కటీ రాలేదు పదిగంటలకు పదిహేను నిముషాలుండనగా మా నాన్న స్కూటర్ తీసుకొచ్చాడు అలా ముందుగానే యేర్పాటు చేసుకున్నా మన్న మాట' యిక్కడ స్కూటర్ దిగినప్పుడు గంట కచ్చితంగా తొమ్మిదీ యాభై అయిదు టికెట్టు కోసమని బుకింగ్ ఆఫీసుకెళ్తే క్లర్కు రెండు గంటల లేటంటూ వావు కబురు చల్లగా చెప్పాడు అయినా యీ రైళ్లు సక్రమంగా నడుస్తాయని అనుకోవడం బుద్ధి తక్కువ యీ రైలూ, యీ వూరూ, యీ వూరి టౌనూ బస్సులూ, యిదిగో, యీ మా శ్యామసుందరుడూ- అందరూ మేడ్ ఫర్ యీచ్ అదర్ యేమంటారు?

ఆమె తల పైకెత్తి వోసారి అతడి వైపు వింతగా చూసింది

సుదర్శనం నవ్వడం లేదు ముఖం చిట్లించుకుని కళ్లజోడు లోంచి తీక్షణ మైన చూపుల్ని సారిస్తున్నాడు

ఆమె సమాధానం చెప్పలేదు ముఖాన్ని మరో వైపుకు తిప్పుకొంది

శ్యామ్ కూడా సుదర్శనం వైపోసారి విస్మయంగా తేరిపార జూశాడు అంతలోనే నవ్వేసి నువ్వు గూడా యేమీ మారలేదు అంటూ మొదలు పెట్టాడు వీడి దోరణి వింతగా కనిపిస్తోందేమో కదూ చిన్నీ నీకు! వీడెప్పుడూ యింతే! చాలా ఫ్రాంక్ కుండ బద్దలు కొట్టినట్టుగా మాట్లాడుతాడు మొహమాటాలు, గిహమాటాలు లేనే లేవు మొదలు పెట్టాడంటే యిక అంతూ ఆపే వుండవు వొట్టి వాగుడు కాయ పొరబాటున కంట్రాక్టరయ్యాడు గానీ లెక్చరరయివుంటే చాలా మంది పిల్లల వుసురుపోసుకుని వుండే వాడు

లెక్చరరయ్యే ప్రమాదం వెంట్రుక వాసిలో తప్పి పోయింది నాకు అంటూ అడ్డు తగిలాడు సుదర్శనం, చిన్నప్పుడు నాకు పద్యాలంటే వచ్చేంత యిష్టం వీధినాటకాల్లో గంటల తరబడీ రాగాలు తీసే కంగుందివాళ్లంటే పెద్ద క్రేజ్ నాకు పెద్దయ్యాక లెక్చరరయి క్లాసులో రాగాలు తీస్తూ పద్యాలు పాడాలన్నది నా యాంబిషను కానీ మానాన్న ససేమిరా వీలుగాదన్నాడు ఆయన నాకంటే బాగా ముందు చూపున్న వ్యక్తి యెమ్మేలు చదివిన వాళ్లు కండక్టరుద్యోగాలు గూడా రాకుండా మల్లగుల్లాలు పడుతున్నారు కాబట్టి వొద్దే వొద్దన్నాడు ఆయన పోనీ డాక్టరు నవుతానన్నాను అప్పుడు అంటే సెవెనియర్స్ బాక్- డాక్టరు కోర్సంటే బలే క్రేజుండేది కానీ మరో అయిదారేళ్లలో వీధి వీధికీ డాక్టర్లు తయారవుతారనీ యీగలు తోలుకుంటూ కూచోవలసిందేననీ ఆయన తెలుసు కున్నాడు అప్పుడు యింజనీర్లకు డిమాండే లేదు కానీ కొద్ది రోజుల్లో వాళ్లకుచెప్పలేనంత డిమాండొచ్చి పడుతుందని ఆయన కనిపెట్టేశాడు ఆరా కోర్సు పూర్తయిన తరువాత, వుద్యోగం వొద్దని, కంట్రాక్టులు మొదలు పెట్ట మన్నాడు ఆయన చూపు పది పదిహేనేళ్ల ముందుంటుంది ఆయన భవిష్యద్దర్శనంలో తప్పేమయినా వుంటే చెప్పు చూద్దాం యీసారి సుదర్శనం పెదవుల పైకి చిత్రమైన నవ్వొచ్చి కూర్చుంది

అతడికి సమాధానం చెప్పలేక శ్యామ్ వుక్కిరి బిక్కిరయిపోయాడు చివరికెలాగో గొంతు పెగిలించుకుని ప్రయాణం యెంత వరకూ? అని అడిగాడు

నెల్లూరు

పెద్ద ప్రోగ్రామే వున్నట్టుంది

యెందు కలా గనుకుంటున్నావు? అంటూ రెట్టించాడు సుదర్శనం

యీలాగేజీ అదీ చూసి శ్యామ్ సాగదీశాడు

నెల్లూరులో పెద్ద ప్రోగ్రామేమీలేదు వీలయితే యివ్వాల్టిరాత్రికే తిరుగుప్రయాణం అన్నాడు అతను

మరయితే యింత సరంజామా యెందుకో!

శుభోదయము

నిన్న మొన్నటి దాక చన్నీటి నదుల
స్నానమాడిన ప్రకృతి యుత్సాహమొంది
ముగ్ధమోహన సుకుమార మూర్తి యయ్యె
ప్రభవ! నీ ప్రాభవంబు శుభ ప్రదంబు

ఆ కోకిలమ్మ తీయని గాన మాలింప
          చిరుగాలి కెరటాలు పరువు లిత్తె,
చిరుగాలితో నును జెక్కిళుల్ జత చేయ
          పూల బాలికలు నేత్రాలు విచ్చె,
పూదేనియల నాని పొంగి పోవగ నెంచి
          భ్రమరంబు ఝుమ్మని పరవశించె,
భ్రమరఝుంకార నాదము కర్ణపేయమై
          వలరాజు చిగురాకు బాకుదాల్చె,
పంచమంబున కోకిల పాట పాడ
గంధవహనంబు మెలమెల్లగా స్పృశింప
ప్రకృతి నవవసంతముతోడ పరిమళించె
పుడమి చేడియకిదియె శుభోదయంబు!

—ఎం పి జానుకవి

తనకు సైతం మిత్రుడ్ని యెగతాళి పట్టించగలిగే అవకాశం దొరికినందుకు శ్యామ్ సంతోష పడ్డాడు

జరుగుతున్నది వర్షాకాలం అన్ని బావుల్లోనూ కొత్త నీళ్లే! తాగిన మరుక్షణం జలుబు పట్టి తీరుతుంది పొరబాటున దారిలో దాహం వేసిందే అనుకో– యేస్టేషను పంపునో ఆశ్రయించాలి అంటే యేమిటి? జలుబు కొని తెచ్చుకుంటున్నా మన్న మాట! అందుకని వేడి నీళ్ళు కాచి చల్లార్చి బాటిల్లో పట్టుకొచ్చాను మా అమ్మ చేసిన యేర్పాటిది యిక ఆకలేస్తే తినడం కోసం బిస్కట్లూ వగైరా యీ పాకెట్లోవున్నాయి యీ రైళ్లని మనం నమ్మగలమా చెప్పు? మధ్యలో యే క్రాసింగో తగలడితే ప్రయాణం మరో రెండు మూడు గంటలు వ్యాకోచిస్తుంది వేళ్లే సరికి రాత్రయి పోతే లాడ్జి తప్పని సరి పడుకునేటప్పుడు లుంగీ ముఖం కడుక్కోడానికి సోపూ టవలూ, మళ్లీ వుదయం పళ్లు తోముకోడానికి బ్రష్షూ పేస్టూ గడ్డం చేసుకోడానికి షేవింగు సెట్టూ, తీరికదొరికితే చదువు కోడానికి మాగజయిన్లూ– అన్నీ యీ సూట్‌కేసులో వున్నాయి యెందుకయినా మంచిదని వో బెడ్‌షీటూ, యెయిర్ పిల్లో గూడా సర్ది పెట్టింది మా అమ్మ యిందులో యేది మిస్సయినా బండి కదలదు అదీ సంగతి యేమయినా నీకు ప్రాప్త కాలజ్ఞుడని పేరు పెట్టడం పొరబాటని తోస్తోంది నాకప్పుడు దీర్ఘ సూత్రుడిలా చేతులూపుకుంటూ వచ్చిందే చాలక నాదే పొరబాటంటున్నావన్న మాట! వో నిముషం సేపు విశ్రాంతి తీసుకున్న తరువాత, తన వుపన్యాసానికి ముక్తాయింపులా యింకా యేమయినా మరచిపోయానా నేను? అంటూ ప్రశ్నించాడు సుదర్శనం

టాపిక్ మార్చడానికి ప్రయత్నిస్తూ యింతకూ యే పని మీద బయల్దేరావో చెప్పలేదు అన్నాడు శ్యామ్

సుదర్శనం వో నిముషం సేపు శ్రోతలిద్దరి వైపుకూ సీరియస్‌గా చూపుల్ని సారించాడు తరువాతో చిరునవ్వు నవ్వి పెళ్ళి చూపులు చూడ్డంకోసం అన్నాడు

అలాగా, కంగ్రాచ్యులేషన్స్ అన్నాడు సుదర్శనం

పెళ్ళి చూపుల కెళ్లేటప్పుడు చెప్పాల్సింది కంగ్రాచ్యులేషన్స్‌కాదు బెస్టాఫ్‌లక్ అంటూ సరిదిద్దాడు సుదర్శనం

రెండు వొకటేగదా! సర్దుకోబోయాడు శ్యామ్

ఆ రెండింటికీ మధ్య గంపెడు తతంగముంది చూడబోయే అమ్మాయి అన్ని విధాలా నచ్చాలని కోరుకుంటాం అందుకని బెస్టాఫ్‌లక్ చెప్పాలి కాని యిప్పుడిప్పుడే నిర్ణయించుకోవడం కుదరదుగదా! అందుకని యిప్పుడే కంగ్రాట్స్ చెప్పకూడదు యేమండీ మీరేమంటారు? మాట్లాడడమేలేదు అంటూ ఆమె వైపుకు చూశాడు సుదర్శనం

ఆమె సమాధానం చెప్పకుండా ముఖం తిప్పుకుంది

మీకజిన్‌కు టౌను కొత్తగా వున్నట్టుంది యింకా మీ వూరి బెరుకుతనం వదిలినట్టులేదు షై ఫీలవుతోంది నువ్వయినా ఆమెనప్పుడప్పుడూ సిటీకి తీసుకురావాలి

నువ్వు చూడబోతున్న అమ్మాయెవరు?

శ్యామ్ తనను దారి మళ్లించడం కోసం టాపిక్ మార్చుతున్నాడన్న విషయాన్ని సైతం సుదర్శనం గమనించలేదు నెల్లూరులో మా నాన్నకు ఫ్రెండొకాయనున్నాడ్లే! ఆయన తెచ్చిన ప్రపోజల్ యిది బాగా డబ్బున్న వాళ్లని చెప్పాడు అమ్మాయి పీజీ చేసిందట అంటూ వివరాలు తెలియ జేశాడు

అయితే యికనేం? పెళ్లి కుదుర్చుకోవచ్చు అందుకే అడ్వాన్స్ కంగ్రాచ్యులేషన్స్ చెప్పాన్నేను

హోల్డ్ హోల్డ్, యిప్పుడిప్పుడే నిర్ణయాలు వద్దన్నానా? పెళ్లంటే మాటలా యేమిటి? యీ రోజుల్లో యెలిజబుల్ బాచలర్ వున్నాడంటే యెంద రెన్నెన్ని వలలు విసుర్తారు? అన్నీ తప్పించుకోవాలి యిప్పుడు మనం వెళ్లి అమ్మాయిని చూడాలి అదీ మనపని ఆ తరువాత నిర్ణయించుకోబోయే ముందు మా అమ్మా, నాన్నా నేనూ అందరూ కూర్చుని, అన్ని విషయాలూ చర్చించి వొక నిర్ణయానికి రావాలి యింతకూ నేనిదివరకూ యెన్ని సంబందాలు చూశానో తెలుసానీకు?

చెప్పమన్నట్టుగా తలవూపాడు శ్యామ్

యిరవైమూడు అన్నాడు సుదర్శనం కళ్లెగరేస్తూ నేను లెక్క పెట్టుకోలేదనుకున్నావుగదా నువ్వు? నీ క్కావలిస్తే లిస్టుకూడా చెప్పగలను

అయితే యీ యిరవై మూడు సంబంధాల్లోనూ నీకే అమ్మాయీ నచ్చలేదా?

యెందుకు నచ్చలేదు? దాదాపు సగం మందికి ఫైనే నచ్చారు

అయితే యెందుకు పెళ్లి చేసుకోలేదు?

పెళ్లి చేసుకోడానికి నచ్చడ మొకటేనా ముఖ్యం? బిగ్గరగా నవ్వేశాడు అతను పెళ్లంటే అంత తేలికనుకున్నావా నువ్వు? జీవితంలో అదొక పెద్దమార్పు జాగ్రత్తగా ఆలోచించాలి అన్ని విషయాలూ తెలుసుకోవాలి తొందర పడగూడదు మంచీ చెడ్డా విచారించి చూసుకోవాలి తన మాటల్ని శ్యామ్‌కజిన్ వింటోందో లేదో తెలుసుకోవడం కోసం వో క్షణం ఆగి ఆమె వైపుకు చూశాడు సుదర్శనం ఆమె యింకా అటువైపుకే చూస్తోంది గొంతు సవరించుకుని మళ్లీ మొదలుపెట్టాడు అతను మా నాన్నకూడా నాలాగే చాలా జాగ్రత్తపరుడని చెప్పానుగదా నేను? అటు మా అమ్మా వాళ్లవైపునా యిటు మా నాన్నవాళ్లవైపునా రెండో బిడ్డ ఆడబిడ్డేనని, రెండో బిడ్డ కలగకుండా జాగ్రత్తపడ్డాడాయన అంత ముందు చూపు ఆయనది అసలు టాపిక్‌కు వస్తాను మొదటి పెళ్లి చూపులు యీ వూళ్లోనే జరిగాయి అమ్మాయి యెవరోగాదు సుందరమూర్తిగారి కూతురు ఆయనకు వూళ్లో యిండ్లున్నాయి పొలాలున్నాయి అమ్మాయి కూడా బియ్యే చదివింది కానీ యేం లాభం? అమ్మాయికో కన్ను మెల్ల యెగుడూ దిగుడూ కళ్లంటే అరిష్టమని మా అమ్మకు తెలుసు దాంతో అది కాన్సిలయింది రెండో సంబంధం అనంతపురం నుంచీ వచ్చింది అమ్మాయి తండ్రికి బండ్లపాలిష్ ఫ్యాక్టరీ వుంది కానీ అమ్మాయికి తల్లిలేదు చిన్నప్పుడే చనిపోయిందట అల్లుడంటే అపేక్ష అత్తకేగదా! అత్తగారు లేనియింట్లో సంబంధం వద్దని చెప్పేసింది మా అమ్మ మూడో సంబంధం కందుకూరు నుంచీ వచ్చింది కానీ అమ్మాయికి నాన్నలేడు అన్నలిద్దరున్నారనుకో పెళ్లయ్యాక అన్నయ్యలు తమ బాధ్యత


మానవి

తీరిపోయిందనుకుంటారు పెట్టుపోతల ఆశ వదులుకోవల్సిందే నాలుగో సంబంధం ఆత్మకూరు నుంచీ వచ్చింది అమ్మాయి బాగా చదువుకొంది అన్నకూడా మంచి పొజిషన్లోనే వున్నాడు కానీ వాళ్ల వేలు విడిచిన మేనత్త కూతురు యింటర్‌కాస్ట్ మారేజీ చేసుకొంది యీ సంగతి నలుగురికీ తెలిస్తే మన పరువేంగాను? యిక తరువాతి సంబంధం టంగుటూరు నుంచీ వచ్చింది అమ్మాయి యెమ్మే పీహెచ్‌డి చేసి పోస్ట్ డాక్టరల్ రీసెర్చి చేస్తోంది అంత చదువుకున్న అమ్మాయి మన మాట వింటుందా? నెక్స్ట ప్రపోజల్ కర్నూలు అమ్మాయి తండ్రి నోట్లో నాలుకలేని మనిషి వాళ్లావిడ గీటుగీస్తే దాటడు అంతా ఆడ పెత్తనం అలాంటి యింట్లోంచీ వచ్చిన అమ్మాయి యింకెలా వుంటుందోనని మా నాన్న అనుమానం యిక చిత్తూరు సంబంధం సంగతేమిట్రా అంటే అమ్మాయి చాయ తక్కువ సంతానం నలుపైతే యేం చేయాలి? విజయవాడ సంబంధం దాదాపు పిక్సయి పోయిందనే అనుకున్నాము

వారం రోజుల్లో బెట్రోతలుందనగా మా అమ్మా వాళ్ల అవ్వ పోయింది అశుభ సూచకం గదా! అదీ కాన్సిలయిపోయింది మదనపల్లె అమ్మాయి చాలా బాగుంది అయితే అమ్మాయి నాన్నకు చిన్నిల్లుందట! పైపెచ్చు వాళ్లన్నలిద్దరూ శరీరాల్ని పెంచుకుని రవుడీల్లాకనిపించారు మేనమామ పోలికలొచ్చే పిల్లలు పుడితే యిక మన సంగతి అయినట్టే గుంటూరు అమ్మాయికి అక్క చెల్లెళ్లుగానీ అన్నదమ్ములుగానీ లేరు లక్షల ఆస్తి అయితే అమ్మాయి తండ్రి కాలాంతకుడు యీ వయసులో సైతం ఆయనగారికి లేని పోకళ్లు లేవు తీరా కూతురి పెళ్లయిపోయాక ఆయనగారు యెంచక్కా మళ్లీ పెళ్లి చేసుకుని ఆస్తికి వారసుణ్ణి తయారు చేయడని నమ్మక మేముంది 'అందులోనూ బామ్మరుదులు లేని సంబంధానికి మాబామ్మ ససేమిరా వొప్పుకోలేదు యీ సంగతులన్నీ మా కెలా తెలుసునని అనుమానం కలుగుతోంది గదా నీకు? అన్నీ కూపీలాగి తెలుసుకున్నాము తెలుసుకోకుండా బురదలో కాలేస్తే కడుక్కోవలసింది మనమేగదా! అమ్మాయి తల్లిదండ్రు లెలాంటివాళ్లు? వాళ్ల వంశం యెలాంటిది? వాళ్ల బంధువు లెలాంటి వాళ్లు? వాళ్ల స్థితిగతు లెలాంటివి? సంస్కార మెటువంటిది? చెడు సహవాసాలూ దుర్గుణాలూ వున్నాయా? అన్నీ ఆలోచించాలి యేమంటావు? మేము మరచిపోయిన ముఖ్యమైన విషయాలేమైనా వుంటే చెప్పు? యిక్పైన ఆ విషయం గూడా శ్రద్ధగా గమనించడం మొదలు పెడతాము చెప్పడం ముగిసిన తరువాత సుదర్శనం మార్కు నవ్వు అతడి పెదవులపైన కొలువు తీరింది

మిత్రుడి వాగ్ధాటి నుంచీ కోలుకోడానికి శ్యామ్‌కు అయిదారు నిముషాలు పట్టింది తరువాత యింతకూ నువ్విప్పుడు నెల్లూరులో చూడబోతున్న అమ్మాయి గురించి చెప్పడం మరచిపోయావు' అన్నాడు

నేనేదీ మరచిపోను నువ్వు జ్ఞాపకం వుంచుకున్నావో లేదో చూద్దామనుకున్నాను అంటూ కళ్లెగరేశాడు సుదర్శనం అమ్మాయి యెస్వీ యూనివర్సిటీలో యెమ్మే చేసింది వాళ్ల సొంతవూరు నెల్లూరు ప్రస్తుతం అమ్మాయి యింట్లోనే వుందని వర్తమానం, వచ్చింది యూనివర్సిటీలో వుంటున్న వో లెక్చరరు మా ఫ్రెండుకు ఫ్రెండు అతడి ద్వారా కొంచెం యిన్ఫర్మేషను లాగాను అమ్మాయి కుదురుగానే వుంటుందని తెలిసింది నెల్లూరులో సుబ్బరామిరెడ్డని వో కంట్రాక్టరున్నాడు అతనో యేడాదిపాటు వీళ్ల యింటి పక్కనే కాపురమున్నాడు ఆయన కూడా కొన్ని సంగతులు చెప్పాడు యింకా కొన్ని సోర్సుల నుంచీ వాకబు చేస్తూనే వున్నాము యింతలో అమ్మాయిని వచ్చి



చూసి వెళ్లమని వుత్తరం వచ్చింది

అతడు మాట్లాడడం ఆపిన తరువాత తాను మొదలుపెట్టాడు శ్యామ్– మా చిన్నీ కూడా తిరుపతిలో నే యెమ్మే చేసింది ఆ అమ్మాయి బహుశా చిన్నికి తెలిసే వుంటుంది అంటూ ఆ అమ్మాయికేసి చూశాడు

యేమిటీ మీ కజిన్ యెమ్మే చేసిందా' రెండుమూడు నిముషాలసేపు షాక్ నుంచీ కోలుకోలేకపోయాడు సుదర్శనం చూడ్డానికి పల్లెటూరి ఎల్లలా వుంటే నేనింకాయే యెస్సెస్సేనో యింటరో చదివారని అనుకున్నాను రియల్లీ యిటీజ్యే సర్‌ప్రయిజింగ్ న్యూస్ చూశారాండీ మీ కజిన్ మిమ్మల్ని పరిచయం చేశాడుగానీ మీ పేరు చెప్పడం మరచిపోయాడు

మా కజిన్ పేరు

మానవి అంటూ అడ్డు తగిలింది ఆమె

మానవి చిత్రంగా వుందండీ మీ పేరు మీదే డిపార్టుమెంటు

తెలుగు

యే యియర్లో యెమ్మే చేశారు'

యెనభైమూడులో

నిజంగా' అతడు యెగిరి గంతేశాడు అయితే మీకు నీలిమ బాగా తెలిసే వుంటుంది నెల్లూరులో వాళ్ల నాన్న కామర్స్ లెక్చరరు

తెలుసునండీ అంది ఆమె

చిన్నీ శ్యామ్ తటపటాయించసాగాడు

నువ్వాగరా బాబూ' లక్కీగా మీ కజిన్‌ను కలిశాను యిదేదో శుభ సూచకంగా వుంది నేను కొన్ని వివరాలు సేకరించుకోవచ్చు యీలోగా నువ్వెళ్లి టికెట్లు కొనుక్కొచ్చేయి మీ ఫ్రెండు– ఆదేనోయ్ మెయిలు– వచ్చేటయిమైపోతోంది వెళ్లు

శ్యామ్ ఆమె వైపుకోసారి చూశాడు

వెళ్లిరమ్మన్నట్టుగా ఆమె తల వూపింది

శ్యామ్ పైకి లేచి బుకింగ్ ఆఫీసువైపుకు వెళ్లిపోయాడు

మీకు నీలిమ బాగా తెలుసా? అంటూ తన యింటర్వ్యూని మొదలుపెట్టాడు సుదర్శనం

మా యిద్దరిదీ వొకేడిపార్టుమెంటు కదండీ

మీరిద్దరూ క్లోజ్‌గా మూవవుతూ వుండేవారా?

హాస్టల్లో మా యిద్దరిదీ వొకేగది

రూమ్మేట్సన్నమాట' అయితే ఆమె గురించి మీకు బాగా తెలిసే వుంటుంది

'వాళ్లింటి కెప్పుడయినా వెళ్లారా?

మా నేటివ్ ప్లేసు కూడా నెల్లూరో' చాలాసార్లు వెళ్లాను

'వాళ్లెలాంటి వాళ్లు?

'అంటే?

అదేనండీ మంచివాళ్లేనా అని? అంటే మర్యాదస్తులేనా అని

మంచి వాళ్లేనని నేననుకుంటున్నాను

'వాళ్ల నాన్నగారు బాగా డబ్బు వెనకేశారని

యేమో' నాకా సంగతి తెలియదు

మీరలా చెబితే యెలా చెప్పండి? నీలిమతో బాటూ వొకే గదిలో వున్నారుగదా? వాళ్లు దనవంతులవునో కాదో చెప్పలేరా?

వో మాదిరి దనవంతులుగానే కనిపించారు

నీలిమ అన్నయ్య ఫారిన్‌లో వున్నాడని

నిజమే'

అతనేమయినా డబ్బులు పంపుతూ వుంటాడా?

అతను స్కాలర్‌షిప్ పైన ఫారిన్ వెళ్లాడు నాకంతే తెలుసు

నీలిమకు వో అక్కయ్య వుందన్నారు

వుంది ఆమెకు పెళ్లయిపోయింది ప్రస్తుతం గూడూర్లో వుంటోంది

వాళ్లు మొత్తం ముగ్గురేగదూ ఎల్లలు

అవునండీ

వెరీ గుడ్ అయితే నీలిమే చిన్నమ్మాయి అన్నమాట'

నీలిమ నాన్నగారి నెప్పుడైనా చూశారామీరు?

చూశాను

ఆయనెలాంటి వాడు?

మంచివాడే'

అదిగాదు ఆయన స్వబావం యెలాంటిదో

మీరు డొంక తిరుగుడుగా అడుగుతున్నారు ఆయన లెక్చరరు గదా' మంచి లెక్చరరుగా పేరుంది యెప్పుడూ పుస్తకాలూ, క్లాసులూ, అదే ఆయన ధ్యాస

ట్యూషన్లు చెప్పి బాగా సంపాదించాడని

వొకప్పుడు ట్యూషన్లు చెప్పేవారు కానీ సంపాదించారో లేదో నాకు తెలియదు

ఆస్తిపాస్తులేమైనా వున్నాయా?

నాకు తెలియదు

వాళ్లమ్మగారు

'వాళ్లన్నయ్యకు పెళ్లయిందా?

అయింది వాళ్లిద్దరూ ఫారిన్‌లో నే వున్నారు

నీలిమ యెలా వుంటుంది?

బాగానే వుంటుంది

బాగానే అంటే యెంత పొడవుంటుంది?

అయిదున్నర అడుగులుండవచ్చు

ఎర్రగా వుంటుందా?

చామన ఛాయ

నాట్‌బాడ్' వుద్యోగం చేసే యాంబిషన్ వుందా ఆమెకు

వుద్యోగం దొరికితే చేయాలనే అనుకుంటూ వుండేది

వాళ్ల బంధువు లెలాంటివాళ్లు? అంటే వాళ్ల వంశం

ఆ వివరాలు నాకు తెలియదు

యింకో మదగాలి? కాలేజీలో ఆమె ప్రవర్తన యెలా వుండేది?

చాలా యెంబ్రాసింగ్ ప్రశ్న అడిగినట్టున్నాను పోనీ ఆ సంగతి వదిలేయండి నేను వాకబు చేయడం మరచిపోయిన ప్రశ్నలేమైనా వున్నాయా?

నీలిమకిదివరకెప్పుడయినా మీకు తెలిసి పెళ్లి చూపులు జరిగాయా?'

జరిగాయి

క్లూ దొరికిన డిటెక్టివ్‌లా సుదర్శనం యెగిరి గంతేశాడు జరిగాయి అంటున్నారు యెన్నిసార్లు జరిగాయేమిటి?

చాలాసార్లు వో పదిసార్లు జరిగుంటాయి

వొక్కటీ కుదర్లేదా?

కుదిరి వుంటే పెళ్లయి పోయి వుండేది గదండీ.

యెందుకు కుదర్లేదో మీకు తెలుసా?

వొక సంబంధం బెజవాడ నుంచీ వచ్చింది అబ్బాయి లెక్చరరు కట్నం రెండు లక్షలు డిమాండు చేశాడు

యెంత అన్యాయం' లెక్చరరుకేమిటి? రెండు లక్షల కట్నమేమిటి? తానేమయినా సేల్స్‌టాక్సు ఆఫీసర్ననుకున్నాడా అతను అలాంటి సంబంధం తప్పిపోవడమే మేలు

వో సంబందం నెల్లూరు నుంచే వచ్చింది

అబ్బాయి బిజినెస్‌మాన్ కనీసం రెండు ఫ్లాట్లయినా కట్నంగా కావాలన్నాడు

ఫ్లాట్సుగానే యివ్వాలని యేముంది? క్యాష్ అయితే చేదా యేమిటి? వొట్టి ఫూల్‌లాగున్నాడు

మరో సంబంధం తిరుపతి నుంచీ వచ్చింది అబ్బాయి ఫిజిక్స్‌లో పీహెచ్చీ నీలిమ అన్నయ్య ద్వారా ఫారిన్ చాన్సు సంపాదించిపెడితే పెళ్లి కొప్పుకుంటానన్నాడు

వీసాలూ ఫారిన్ కరెన్సీ అన్నీ కూడా సంపాదించి పెట్టమనలేక పోయాడా? వున్నదేశంలో పూరేగితే చాలదనుకున్నాడేమో!

యింకో సంబంధం కడపనుంచీ వాళ్ళు జాతకాలు కుదర్లేదని అన్నారు

మంచి జ్యోతిష్యుడి దగ్గరికే వెళ్లారా వాళ్ళు?

కర్నూలు సంబంధం ఫిక్సయిపోయిందనే అనుకున్నారు యింతలో వాళ్లెవరో మరో పదివేలు యెక్కువగా యిచ్చి ఆ అబ్బాయిని తన్నుకు పోయారు

ఆ పదివేలూ వీళ్లేమొహాన పారేస్తామనలేక పోయారా?

చిత్తూరు వాళ్లు అబ్బాయికి వుద్యోగం తీసివ్వగలిగితేనే పెళ్లి కుదురుతుందని గిరిగీసి చెప్పేశారు

వుద్యోగాలేమయినా బజార్లో దొరుకుతున్నాయా? కట్నం డబ్బులో వ్యాపారం చేసుకుంటే మర్యాదకేమీ తక్కువైపోదుగదా! తరువాత?

'అన్నీ యిలాంటి సంబందాలే లెండి అందుకే తప్పిపోయాయి

అన్నీ నచ్చాకే పెళ్లి అనుకున్నప్పుడు నచ్చక పోయిన సంబందాన్ని కాన్సిల్ చేసుకోవాల్సిందేగదా! యిలాంటి సంబంధాలు తప్పిపోవడమే మేలు యేమంటారు?

మీ కజినింకా బుకింగ్ కౌంటరు నుంచి బయట పడినట్టులేదు వీడెప్పుడూ యింతేనండీ దీర్ఘ సూత్రుడని పేరు పెట్టామని చెప్పానుగదా!

సుదర్శనం నవ్వబోయాడు

మానవి

ఆమె సీరియస్‌గా వుండడం చూసి బలవంతంగా ఆపుకున్నాడు

ప్లాట్‌ఫారం పైన యింకా అలజడి తగ్గలేదు క్యాంటీనువాలా శతావధాన్నాన్ని కొనసాగిస్తున్నాడు రైల్వే వుద్యోగులు తాపీగా తమ పనిని తాము చేసుకుపోతున్నారు

మీ ఫ్రెండుకే పెళ్లి సంబంధం కుదిరిపోతే యెలా వుంటుందంటారు? అంటూ మళ్లీ మొదలు పెట్టాడు సుదర్శనం

ఫ్రెండుగా మీరు సంతోషిస్తారా, లేదా?

తన స్నేహితురాలి కింత మంచి సంబంధం కుదురుతున్నందుకు ఆమె అసూయపడుతోందని భావించిన సుదర్శనం మరికాస్త వుడికించడానికి ప్రయత్నించాడు

కుదిరితే బాగానే వుంటుంది కానీ కుదిరే అవకాశాలు కనిపించడం లేదు అంది ఆమె నింపాదిగా

సుదర్శనం వులిక్కిపడ్డాడు యేమిటీ యేమిటంటున్నారు అంటూ తడబడిపోయాడు

నీలిమ వాళ్లకు నెల్లూర్లో మంచి యిల్లుంది అమ్మితే రెండు మూడు లక్షలు వస్తుంది ఆ డబ్బులు పెట్టి ఆమె పెళ్లి చేయాలని వాళ్ల అమ్మా నాన్నల వుద్దేశం అందుకు నీలిమ ససేమిరా వొప్పుకోలేదు

నీలిమకో అత్త కొడుకున్నాడు ఆమె వాళ్ల బావనే పెళ్లాడాలని నిర్ణయించుకొంది అతను డిగ్రీ మాత్రమే చేశాడు పల్లెటూళ్లో వ్యవసాయం చేసుకుంటున్నాడు, తనకంటే తక్కువ చదువుకున్నవాణ్ని పెళ్లి చేసుకుంటా నన్నందుకు వాళ్ల అమ్మా నాన్నా నానా హడావుడి చేసి పారేశారు కాని నీలిమ తన నిర్ణయాన్ని మార్చుకోలేదు

సుదర్శనం మ్రాన్పైపోయాడు

రైల్వేస్టేషను స్పీకర్లు మెయిలు రాబోతోందని ప్రకటించడం కోసం మిమిక్రీ మొదలు పెట్టాయి

పోర్టర్లు యినుపచక్రాల బండ్లను డబడబమని లాక్కుపోతున్నారు

నాకో అనుమానం యీ విషయాలన్నీ మీకెలా తెలిసాయి? సుదర్శనంలోని డిటెక్టివ్ మళ్లీ మేలుకున్నాడు

ఆమె సమాధానంగా వో చిరునవ్వు నవ్వింది

మీరు చెబుతున్న మాటల్ని అలాగే నమ్మేస్తాననుకోకండి నేనంత తెలివి తక్కువవాణ్నికాదు యీ విషయాలన్నీ నెల్లూరులో దిగాక మళ్లీ వోసారి వాకబు చేసి తెలుసుకుంటాను

మీకా శ్రమ అక్కర్లేదండీ మీరు పెళ్లి చూపులకెళ్లాల్సిన అవసరంలేదు యెందుకంటే – నాపేరు మానవిగాదు నీలిమ నేనే నీలిమను

సుదర్శనం హతాశుడైపోయాడు

అంతలో 'శ్యామ్ మిమ్మల్ని కజినని అన్నాడు అంటూ మరో సందేహాన్ని వెలిబుచ్చాడు

మామ కూతుర్ని కూడా కజినని అనొచ్చు అన్నట్టు మీరు మరచిపోయిన సంగతేమిటో చెప్పమంటారా?

ఆడపిల్ల శరీరంలో గూడా రక్త మాంసాలుంటాయి ఆవేశావేషాలుంటాయి స్పందించే హృదయ ముంటుంది ఆలోచించే బుర్ర వుంటుంది పెళ్లి చూపుల సమయంలో తలవంచుకుని పరీక్షకు కూర్చున్న ఆడపిల్ల జడపదార్థంగాదు ఆమెగూడా మనిషే! మీరు మరచిపోయిన విషయం అదేనండీ.

మరేమీ బాధపడకండి సుదర్శనంగారూ! మీ మీద నాకేమీ కోపంలేదు డిగ్రీలూ యిండ్లూ, ఆస్తులూ నగలూ దుస్తులూ యివన్నీ పై పై ఆడంబరాలు పెళ్లి సంబందాల్లో చూడవలసింది వీటనిగాదు నాకావిషయం వారం క్రితమే తెల్సింది

* * * * * *

రైలు కదల బోతుండగా పరిగెత్తుకుంటూవచ్చి కంపార్టుమెంటులోకి గంతేసిన శ్యామ్ 'బుకింగాఫీసుదగ్గర రష్ యెక్కువై పోయింది అన్నట్టు సుదర్శనం యేడీ? అని అడిగాడు

ఆయన ప్రయాణం ఆగిపోయింది అంది నీలిమ

నువ్వే నీలిమనని చెప్పేశావా యేమిటి?'

ఆమె మౌనంగా వుండిపోయింది


కాస్సేపు గడిచాక నీ పేరు మానవి అని చెప్పావు అలాంటిపేరు యెక్కడయినా వుంటుందా చిన్నీ? అని ప్రశ్నించాడు శ్యామ్

మానవుడు– పులింగం మానవి స్త్రీలింగం అంది ఆమె

మానవుడు అన్న పదానికి స్త్రీలింగం వుందా?

స్త్రీ కూడా మానవ మాత్రురాలే అయినప్పుడు మానవుడు అన్నదానికి స్త్రీలింగ మెందుకు వుండకూడదు? సమాధానం బులెట్‌లా దూసుకొచ్చింది

'అవును యెందుకుండకూడదు!' అనుకున్నాడు శ్యామ్ □



మాపురంగులనిచ్చే పసుపు ఒంగరు
యాత్రలకు కారణం ఆయుర్వేద మూలికలే

హిమానీ గోల్డ్

టర్మరిక్ క్రీమ్ మరియు సబ్బు

ఎవరికి తెలియదు చర్మ సౌందర్యాలకు పసుపు ఎంత సహాయ కారిణి అని కానీ యీ తొందర రోజులలో శనగపిండితో కలిపి ప్రతి దినం ఎవరు వాడతారు శనగపిండి లేకుండా కేవలం పసుపు మాత్రం కలసి ఉన్న చర్మ సౌందర్య సాధనాలు ఎలా చర్మాన్ని కాపాడగలవు ?

సంవత్సరాల తరువాత యీ సమస్యకు సమాధానంగా కనిపెట్టారు భారత విఖ్యాత రవీంద్ర పురస్కార విజేత శ్రీ శివకాళీ భట్టాచార్యగారు సౌందర్య సాధనాలలో కలిపెందుకు గాను పసుపుతో సహా తులసీ, గోరింట వట్టి వేళ్ళు, చందనం మరియు పద్మకముతో వనమూలికల గుణములు కలిసినట్లయితే చర్మ సౌందర్యాలకు పసుపు ఇస్తుంది ఒక ప్రత్యేకతను శనగపిండి లేదే అన్న సమస్య మరి లేదు సంపూర్ణ బంగరు ఛాయలు అలా నిలుస్తాయి.

ఔను ఆయుర్వేదపు యీ అమూల్య అన్వేషణా ఫలితం లభిస్తోంది పూర్తిగా హిమానీ గోల్డ్ టర్మరిక్ క్రీమ్ లేక హిమానీ గోల్డ్ టర్మరిక్ సబ్బులో సదా ఇదే భారత దేశంలో ప్రప్రథమం

ఇప్పుడు మీ చర్మంలో క్రీమ్ మరియు సబ్బుల యొక్క ఆయుర్వేద గుణం అతి సహజ సౌందర్యాలతో మిళితమై శరీరం బంగరు ఛాయలతో మిరిమిట్లు గొలుస్తోంది

ఔను అందరు అందాలను రెప్ప వేయకుండా చూస్తారు

శాస్త్రాలలో వర్ణించబడిన వన ఔషదాల శ్రేష్టగుణములు





పసుపు ముఖావికిస్తుంది అందాల ఆహ్లాదాలను



గోరింట రంపెరూపాలమ అధిక కాంతివంతంచేస్తుంది



తులసి చర్మంపైన మరకలమ నిర్మూలిస్తుంది.



చందనం : ఆరిన చర్మాలకు అందాల నిస్తుంది.



పద్మకము చర్మ రోగాలను నిర్మూలించి జీవాణువులను నాశనం చేస్తుంది



★కొబ్బరినూనె చర్మ కోమలత్వాన్నిచ్చి సహజ సౌందర్యాన్నందిస్తుంది



★వేపనూనె జీవాణువులను నష్టపరచి చర్మ రోగాలను నిర్మూలించేందుకు దోహదాన్నిస్తుంది
★సబ్బులో మాత్రమే



హిమానీ గోల్డ్ టర్మరిక్ క్రీమ్ మరియు సబ్బు

ప్రతీ స్త్రీ సౌందర్య అందాలు స్వప్న సౌందర్య భ్రాంతులు



దూరదర్శనం

లత

సోమవారం (9 3 87) చక్రవర్తి – తెలుగు ధారావాహిక కార్యక్రమం ధారావాహికం ఎనౌన్సరు అలా కాదు అనాల్సింది ధారావాహిక నాటక కార్యక్రమం మూడవ భాగం అనాలి మద్రాసులో ఎనౌన్సర్లు ఎంత బాగా చెపుతారో నాటకాలు అంత బాగుంటున్నాయి ఉదయమే మద్రాసులో మూడు రోజాలుఉన్న తరువాత వచ్చాను మద్రాసు టి వి ని మెచ్చుకుంటూ

ఈ చక్రవర్తిలో గడియారం చప్పుడు విని టైము బాంబు అని పోలీసులూ – కుక్కలూ– ఎక్స్‌ప్లోజివ్ నిపుణులూ హడావిడి పేడటం కథ. ఎక్స్‌ప్లోజివ్ నిపుణుల యంత్రం కూడా గడియారాన్ని టైము బాంబనే భ్రమఫడింది ఏం నాటకాలో ఏమిటో?

నౌకర్ ఛేయియే

ఉర్దూ నాటిక

నౌకర్ల కోసం వెతికి వెతికి వచ్చిన నౌకర్లు నవాబులా ప్రవర్తించటం వల్ల బార్యాభర్తలు తమ పని తామే చేసుకోవాలని నిర్ణయించుకుంటారు ఇందులో సంభాషణలు హృద్యమైన హాస్యంతో ఉన్నాయి

ప్రశ్నోత్తరాల కార్యక్రమం – ఆ తరువాత ఒక చక్కని పాట విన్నాం మొత్తంమీద ఉర్దూ కార్యక్రమం బాగుంది – పాడిన ఆవిడ చారుశ్రీ పాటే కాక రూపం కూడా బాగుంది – ఒక్క తెలుగుకే ఎక్కడ లేని దౌర్భాగ్యం వచ్చి పడ్డది

కశ్మకశ్

స్త్రీల కష్టసుఖాల ఆలోచనా విదానాల మీద వివిధ బాషల రచయితల కథలే కశ్మకశ్ – సమర్పణ అచలా సచ్‌దేవ్ – ఇదేదో తెలుగు కథ కనకే టకటకా టైటిల్స్ తీశారు

కట్నం గొడవ తండ్రికీ భర్తకీ అత్తకీ అమ్మకీ మధ్య నలిగిన ఒక పిరికి అమ్మాయి బావిలో పడి చచ్చిపోతుంది అది చూసిన ఆమె చెల్లెలు రెబెల్ అయి తండ్రిని కోప్పడి – అప్ప మొగుడు బస్సులో కనపడితే కడిగేస్తుంది తాళ్ళూరి రామేశ్వరి నటించింది తెలుగు రచయిత ఎవరో – సరిగా చదవలేకపోయాను ఆర్డినరీ కథ అయినా తీయటం బాగుంది

సుభహ్

శివశంకరి తమిళ నవల ఆధారంగా నాటక శుబాహ్ అంటే ఉదయం ఇన్నాళ్ళ నుంచి శుభ ఏమిటా? పేరుకీ నాటకానికీ సంబంధం లేదను కుంటున్నాను ఈ రోజు ఎనౌన్స్‌మెంట్ శుభ అనే ఉంది వ్రాయటం సుభాహ్ అని వ్రాశారు హ్ సైలెంట్ లెటర్ కాబోలు పలకడంలో ఫ్రైడే స్టాండర్డ్ ప్రొడక్షన్ జితేంద్రశోదీ నాయకుడైనా సలీమ్‌గోస్ మీదె కథ నడుస్తున్నది – సంగీతం ఆర్ డి బర్మన్ – మత్తు మందులు ఎలా దొరుకుతాయి?వాటి గుర్తులెలా ఉంటాయి? కాలేజీ క్లాసుల్లో కత్తిపోట్లలా ఉంటాయి? అనేది ఈ వారం చూపించారు ఇదివరకు పిల్లలు, ఆడవాళ్ళ విషయంలో మత్తు మందుల ఎఫెక్ట్ గురించి అప్పుడు అది తప్పన్నది నేనొకదాన్నే ఇప్పుడు ఈ సుభాహ్ సీరియల్‌లో కాలేజీల్లో యూనివర్సిటీల్లో ఫ్రస్ట్రేషను పెరిగిపోతున్నది అకారణంగా. తల్లితండ్రుల ప్రేమ పొందీ అన్నీ ఉన్న వ్యక్తికీ జివితం ఇది కాదు అన్న సందేహం వస్తున్నది జీవితంలో ఏమీ లేనివాడికీ జీవితం నాకు దక్కలేదు అన్న నిరాశ వస్తున్నది యువకులు తప్పు మార్గాన పడుతున్నారు ప్రభుత్వం పార్లమెంటులో ప్రశ్నలతో బాధ్యత తీరిపోతుందనుకోరాదు పడమటి గాలి వీస్తున్నది పాడయిపోతున్నది యువత మత్తు మందుల వ్యాపారులకు ఉరిశిక్ష వెయ్యాలి దేశం ప్రదాని కళ్ళు తెరవాలి

స్వయంసిద్ధ

రచన విజయతెండూల్కర్ ఈ వారం డైవోర్సు ఇచ్చిన భర్తకి ఫోను చేసి సామాను తెచ్చుకుంటుంది స్త్రీకి ఇంటి మీదా, సామాన్ల మీదా మమత ఉండవచ్చును ఆ మమత భర్తనిబట్టి – కథలో పసలేకపోయినా నటన బాగుంది

నూకల చిన సత్యనారాయణగారు జాతీయ సంగీత కార్యక్రమంలో పాల్గొని వినుల విందుగా



"స్వయంసిద్ధ"లో ఒక దృశ్యం

ఆంధ్రులు గర్వించేట్లుగా పాడారు

మృదంగం ఎల్లా వెంకటేశ్వరరావు – రామ కథా సుధ మద్యమావతి రాగంలో మనసు దోచుకుంది

ట్రాన్స్‌ఫర్లొస్తున్నాయ్ జాగ్రత్త

నాటిక రచన వేమకోటి సీతారామశాస్త్రి ఈ నాటికలో ఆఫీసులో లంచాలు తీసుకోటం సబ్బక్కు వచ్చే వారం పూర్తవుతుంది నాటకం బాగానే ఉంది ఇంతవరకూ

చిత్రలహరి: ప్రజలకి ఇష్టమైన కార్యక్రమం దీన్ని వారానికి రెండుసార్లు ప్రసారం చేయమని ప్రజల కోరిక


ఇంద్ర దనుస్సు

ప్రమోషన్ కథ మాటలు యర్రంశెట్టి శాయి శాయి టి వి లో స్క్రిప్టు రైటరుగా చేరలేదు గదా? గుమాస్తాని అందరూ ఇన్సల్ట్ చేస్తారు అతనికి ప్రమోషను వస్తుంది భార్య దగ్గరనుంచి ప్యూన్ వరకూ గొప్పగా చూస్తారు మరునాడు ప్యూన్ యధాప్రకారంగానే ఉంటాడు స శ్రీనివాసరావు బదులు జి శ్రీనివాసరావు అని అక్షరం తప్పువల్ల అతనికి ప్రమోషన్ రాలేదు మనుషులూ మనస్తత్వాలూ గురించి చక్కని నాటిక ఇది □

'ఉత్తరాలు' శీర్షికకి రాసేవారు

తమపేరు, పూర్తి చిరునామా తెలుగు లిపిలో రాయాలని మనవి చేస్తున్నాము.

–సంపాదకుడు.


EAGLE
RESTAURANT & BAR
PRAKASAM ROAD, VIJAYAWADA-2 PH 63903
HOUSE OF BAMBOO
FOR YOUR CHOICEST COCKTAILS ICE CREAMS
CANTON
AIR CONDITIONED RESTAURANT
CATERING VARIETY OF CHINESE FOOD
Exclusive family Section in
Anupam GARDEN ENJOY IN SPACIOUS GARDEN
A TOUCH OF CLASS TO A NEW EXPERIENCE
VAANI KRISHNA


For Taste and Strength
INDIA'S CUP
Round the Year
GENERAL FOODS, DURGA AGRAHARAM VIJAYAWADA • 520 002
MEHER PUBS/BACHI

హైదరాబాద్ నోట్‌బుక్

హమ్ ఏక్ హైఁ! హమ్ ఏక్ హైఁ!!

జ నత వర్షే బరత ఖండే అని మహా సంకల్పాన్ని ఎ మహామహుడు ప్రవర్తింపజేశాడో గాని బారతీయులమైన మనం ఏ పనినైనా బారత దేశ స్వరూప సంస్మరణతో వివిద ప్రాంతాల వ్యక్తిత్వంతో రంగు రంగుల నవరత్నమాలలా వివిద పుష్పాల ధామంలా వెలుగొందే బారత దేశ సంపూర్ణాకృతి చింతనతో ప్రారంబిస్తున్నాము అంగవంగ కళింగాంధ్రాది ఎవిద స్వతంత్ర రాజ్యాల వ్యక్తిత్వం చెక్కు చెదరని శక్తిమంతమైన కేంద్రం బారత సమైక్యానికి అవసరమని గుర్తించిన కృష్ణుడు జీవితమంతా వెచ్చించి సర్వ నాశన మైనప్పటికీ కేంద్ర ప్రబుత్వాన్ని నెలకొల్పి తర్వాతి రాజనీతిజ్ఞులకు దారి చూపాడు ఇక బక్తులు తత్త్వవేత్తలు ఆచార్యులు ఎ ప్రాంతం వారయినా ఎ బాషవారైనా ఎ మతం వారయినా బాంత సమైక్యాన్ని ఆశించారు ఆలపించారు కాలక్రమాన దీనికి విచ్ఛేదం ఎర్పడినా ఎప్పటి కప్పుడు ఉత్తర దక్షిణా పదాలలో నెళకొన్న ఎవిద రాజ్యాలు తమ తమ అదీనంలోని ప్రాంతాలు కేంద్రానికి కట్టుబడేటట్టుగానే పాలించాయి ఎజయనగర సామ్రాజ్యం కేంద్రీకృత శక్తి వల్లనే కొన్ని శతాబ్దాలు దక్షిణా పదాన్నంతా ఎకచ్ఛత్రంగా పాలించి వివిద రంగాలలో ప్రగతి సాదించగలిగింది ఈ ప్రగతికి పర ప్రబుత్వంతో బంగం వాటిల్లినప్పుడు దేశమంతా వామగిరి మొదలుకొకుమారి వరకు ఇటు క్వెట్టా నుంచి కామరూప వరకు అటు ఒక్క వ్యక్తిగా లేచి నిలబడి పోరాడింది కాని అదేమి దైవ దుర్విలసితమో కష్టార్జితమైన స్వాతంత్ర్యా నంతరం కూడ విచ్ఛిన్నశక్తులు తల యెత్తి దేశ సమైక్యాన్ని వెక్కిరిస్తున్నాయి ఈ దుర్దశలో ప్రతి బారతీయుని పని ఎకత్వాన్ని జపించడం ప్రచారించడం సాదించడం ఇది వివిద రంగాలలో వివిద సాధనాలతో జరగాలి ముఖ్యంగా యువకుల బాల బాలికల హృదయాలలో సమైక్య అంకురాలు నాటాలి ఇదొక మహా యజ్ఞంగా జరగాలి ఆ మహా యజ్ఞానికి పూనుకున్నారు నబార్డ్ (నేషనల్ బ్యాంక్ ఆఫ్ అగ్రికల్చరల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్) రిక్రియేషన్ క్లబ్బు వ రు ఈ క్లబ్బు వారు మార్చి 7వ తేదీన రవీంద్రబారతలో జరిపిన వార్షికోత్సవం హమ్ ఎక్ హైఁ నృత్య నాటికతో శ్రోతృ ప్రేక్షకులను సమైక్య యజ్ఞ దీక్షితులను చేశారు దాదాపు గంటసేపు జరిగిన ఈ నృత్య నాటిక శ్రోతృ ప్రేక్షకులను సమైక్యావేశంతో పొంగిపోయెట్టు చేసింది మా తల్లి బారతి నవ్వులు అనే మంగళాచరణ గీతంతో ప్రారంబమైన ఈ నృత్య నాటికలో యహ్ అపనా బారత దేశ్ హై న్యారీ న్యారి కన్యాకుమారీ హమ్ ఎక్ హైఁ! రంగ్ ఆ ఈ ఉమంగ్ ఆ ఈ రంగీత్ రంగ్‌కీ సంగ్ జమా ఈ అనే నాలుగు గీతాలు ఉన్నాయి ప్రారంబంలో బారత మాతను వివిద రాష్ట్రాల బాలకలు సేవిస్తున్నప్పుడు ఒక వ్యక్తి (శ్రీ శంకర్) వచ్చి జననీ జన్మ బూమిశ్చ స్వర్గా దపి గరీయసీ అనే సూక్తితో సమైక్య బావనను వివరిస్తాడు హమ్ ఎక్ హై నృత్యం పరాకాష్ఠను అందుకుంది రంగ్ ఆ ఈ గీతం త్రివర్ణ పతాక వందనం ఎల్లలు వందనం చేస్తున్నప్పుడు ఆరు దశాబ్దాల క్రితం జాతీయోద్యమంలో డాక్టర్ హర్డికర్ మాకు నేర్పిన ఝండా ఊంచా రహే హమారా గీతంలోని

ఆవో ప్యారే వీరో ఆవో
దేశ దర్మ పర్ బలి బలి జావో
ఎక్ సాట్ సబ్ మిలకర్ గావో
ప్యారా బారతదేశ హమారా!

అనే చరణం జ్ఞాపకం వచ్చి ఒడలు పులకించింది ఈ నృత్య నాటికలో పాల్గొన్న ప్రతి చిన్నారీ తన పాత్రను గొప్పగా పోషించింది ఈ నాటిక రచయిత శ్రీ ఎ వి బావనాచార్యులు సుప్రసిద్ధ గేయకర్త ప్రతి మాటనూ సార్ధకంగా ఆచి తూచి వేశారు సంగీత కల్పన చేసిన శ్రీ ఎ స వి శాస్త్రి జన హృదయమెరిగిన సంగీత దర్శకులు కనుక కర్ణ పేయతతో పాటు ఉత్సాహం పొంగే వీర రస రాగాలు కూర్చారు ఇక నృత్య కల్పన చేసిన నాట్యమయూరి కుమారి జొన్నలగడ్డ అనూరాద గేయ బావాలకు రాగాలకూ అనుగుణంగా నృత్యం కూర్చారు కేవలం నాలుగు నెలలు అడపాదడపా శిక్షణ ఇచ్చానని మరి కొంత వ్యవది వుంటే ఎల్లలు ఇంకా బగా చేసేవారని తర్వాత నాతో అన్నారు శిష్యుల విషయంలో గురువుకు అలాటి బావం ఉండడం సహజమే ఈ ఉత్సవానికి అద్యక్షత వహించిన సార్వత్రిక విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ స నారాయణరెడ్డి తమ ప్రసంగంలో నృత్య నాటికను ప్రశంసిస్తూ బారత దేశం ఒక మహా వృక్షమని రాష్ట్రాలు శాఖలని వృక్షం సమగ్రంగా అబివృద్ధి కావాలని కాండమనదగిన కేంద్రం లేకపోతే శాఖలు వృద్ధి చెందవని శాఖలు లేకపోతే కాండం పొయ్యిలో పెట్టదగిన వంట చెరుకు వంటిదని కనుక సమగ్రాబివృద్ధికి సమైక్యత అత్యవసరమని నొక్కి చెప్పారు ముఖ్య అతిది శ్రీ కుమారస్వామిరెడ్డి ఐ ఎ ఎస ప్రస్తుత క్లిష్ట దశలో దేశ సమైక్యం అవసరాన్ని దృడంగా చెప్పారు ప్రారంబంలో క్లబ్ అద్యక్షులు శ్రీ కె చెరియన్ స్వాగతం చెప్పారు పిమ్మట కుమారి నళినీ ఎస్ రాజశేఖరన్ వందన సమర్పణ చేశారు శ్రీ కె వి బలరామమూర్తి రచించి శ్రీ ఎ ఎ బావనాచార్యులు దర్శకత్వం నిర్వహించిన ఇల్లలికిన ఈగ నాటిక ప్రదర్శనంతో ఉత్సవం సమాప్తమైంది దేశ సమైక్య దృష్ట్యా ఉత్తర బారతంలో ఉన్న పరిస్థితిని పురస్కరించు కొని ఈ హమ్ ఎక్ హైఁ నృత్య నాటికను బారత రాజదానిలోను దేశమంతటాను ప్రదర్శించాలని శ్రీ బావనాచార్యులుగారిని శ్రీ శాస్త్రిగారిని కుమారి అనూరాదను నేను అభ్యర్థిస్తున్నాను

ఉపశ్రుతి

రవీంద్ర బారతిలో హమ్ ఎక్ హైఁ నృత్య నాటిక ప్రదర్శనం జరుగుతూంది హైదరాబాద్ సార్వత్రిక విశ్వ విద్యాలయం వైస్‌చాన్సలర్ డాక్టర్ స నారయణరెడ్డి నావైపు తిరిగి ఈ అప్నా ఉత్సవ్ ఎలా ఉంది? అనడిగారు విదేశాలలో జరిగిన అప్నా ఉత్సవ్ కన్నా బాగుందండీ అన్నారు నా పక్కన కూర్చున్న ఒక పెద్ద మనిషి అక్కడ జరిగిన అప్నా ఉత్సవ్ పరాయా హై ఉస్ మే అప్నా పన్ నహీ హై అని చలోక్తి విసిరారు డాక్టర్ నారాయణరెడ్డి


-తిరుమల రామచంద్ర

హమ్ ఏక్ హై నృత్య నాటికకు సంగీతం కూర్చిన శ్రీ ఎ స వి శాస్త్రి రచయిత దర్శకులు శ్రీ పి వి బావనాచార్యులు నృత్య కల్పన చేసిన ప్రముఖ నర్తకి కుమారి జొన్నలగడ్డ అనూరాధ



హమ్ ఎక్ హై నృత్య నాటికలో వివిద రాష్ట్ర వాసుల నేపథ్యంతో పాల్గొన్న బాలికాబాలురు




జీవం ఉట్టిపడేలా
చేసే లిరిల్
తాజాదనం.
లిరిల్. ఇప్పుడు హాయిని గొల్పే,
నిలిచి విరిసే కొత్త పరిమళంతో, చురుకుదనంతో,
పులకరింపచేస్తూ, మరింత ఉత్సాహాన్నిస్తూ....
రండి, లిరిల్ తాజాదనపు ప్రత్యేక అనుభూతిని అందుకోండి.
లిరిల్. నిమ్మకాయల తాజాదనపు ఉత్సాహంతో.
కొత్త
లిరిల్
తాజాదనపు సబ్బు
NEW
Liril
LINTAS LR 45 2721 TL

మన క్రికెట్ వీరుల జాతకాలు

మనలో చాలా మందికి జాతకాలు, జ్యోతిష్యముపై నమ్మకం ఉంటుంది సినిమా తారలు, ధనవంతుల నుండి సామాన్యుడు, పేదవాడి వరకు వీటిపై ఆధారపడుతారు క్రికెట్ క్రీడాకారులలో అటువంటిది కొంత ఉన్నది వారికి నమ్మకం ఉన్నా లేకపోయినా, ప్రముఖుల గురించి, దేశ, రాష్ట్ర అదినేతల గురించి అడగకుండానే శాస్త్రజ్ఞులు వారి బవిష్యత్తు లెక్కించి చెప్పుట కలదు

మన అగ్రగామి క్రికెట్ యోదుల గురించి, వారి బవిష్యత్తు ఎలా ఉంటుంది అనేది ప్రముఖ ముఖసాముద్రిక వేత్త పండిట్ విద్యాపతి శర్మ యిటీవల ఈ కింది విధంగా తెలియ చేసారు

కపిల్‌దేవ్ :

1978 నుండి అనుకూల కాలము ప్రారంబమైనది 1988 వరకు కొనసాగుతుంది రాబోవు రెండు సంవత్సరాలు కపిల్‌కు కలసి వస్తాయి ఎంతో పేరు పొంద కలడు కాని 1989 నుండి 1992 మధ్య కాలము అంత అనుకూలముగా యుండదు



అంగారకుడుబృహస్పతి, శుక్రుడు యిప్పుడు ... ప్రబావాన్ని చూపుతున్నారు 1992 నాటి

అంగారకుడు బలహీన పడి కపిల్ స్థానములో మరియొక యువకుడు రాగలడు అంత వరకు కపిల్‌కు పర్వాలేదు అతని తోటి క్రీడాకారుల నుండి ఆశించిన సహకారము యుండదు రాబోవు ప్రపంచ కప్ పోటీలలో మన దేశ జట్టు కపిల్ సారద్యమున విజయం పొందు అవకాశములు యీ గ్రహముల కలయిక కొనసాగుటపై ఆధారపడియున్నవి అంగారకునకు యితర గ్రహముల సహాయము పెంపొందినచో కపిల్ ప్రపంచ అగ్రగామి క్రికెట్ ఆటగాళ్ళలో ఒకడుగా పేరు పొందకలడు 1982 జూన్ నుండి శని గ్రహము రెండున్నర సంవత్సరములు తొలగిపోయినది వ్యక్తిగతముగా కపిల్ నెమ్మదిగా, సరదా, నిజాయితీ కలిగి కపటమును సహించలేడు

రవిశాస్త్రి :


ఇతనికి శని ఎంతో శక్తివంతమైనది అందుకు పలితముగా అతని శక్తికి, ప్రతిబకు మించి



గుర్తింపు పొందాడు 1982 జూన్‌లో ప్రారంబమైన అనుకూల కాలము 1987 సెప్టెంబరు వరకు కొనసాగగలదు ఇంకొక 16 ఏళ్ళ వరకు ఆటలో కొనసాగకలడు మన జట్టు బవిష్యత్తు 'కెప్టెన్' అతని బలహీనత మద్యము, ఆడది వీటి వలన రాబోవు కాలములో కొంత నష్టము జరగకలదు

సునీల్ గవాస్కర్ :

1987 తర్వాత అంతర్జాతీయ పోటీలలో పాల్గొను అవకాశములు కనిపించుటలేదు 1967 నుండి యిరవై ఏళ్ళు ఏకదాటిగా అంతర్జాతీయ క్రికెట్ రంగములో ప్రకాశించిన గవాస్కర్ జీవితములో వివాహములో క్రికెట్ ప్రబావము లేదు వివాహము తర్వాత ఆరోగ్యము, ఆర్థికముగా ఎంతో లాబము పొందారు బార్య మాటకు ఎక్కువ విలువ యిస్తాడు వ్యాపార ప్రకటనలలో సునీల్ పాల్గొనుటకు బార్య ప్రోత్సాహము కలదు ...ంపొ...నపై బార... పెత నము కలదు ఖర్చు



చేయుటలో సునీల్ ఎంతో జాగ్రత్త వహిస్తాడు అవసరమును మించి వ్యయము చేయడు సునీల్ 35 సెంచరీలు చేయలేడు అదృష్టము, కీర్తి వరించాయి సునీల్ ముఖ కవళికలబట్టి చూస్తే అతను త్వరలో క్రికెట్ శిక్షణ పాఠశాల స్థాపించ కలడు దాని వలన మరి కొంత ఆదాయము పెరగగలదు

దిలీప్ వెంగ్ సర్కార్ :

1968 తర్వాత దశాబ్ద కాలము అనుకూలముగా యున్నది 1978 నుండి కొంత తగ్గినది 1982 నుండి ఆటలో మంచి పేరు పొందాడు కాని 1984 అంత అనుకూలముగా లేదు 1985 జూన్ నుండి వెంగ్ సర్కార్ అంతర్జాతీయ రంగములో ప్రఖ్యాతి పొందాడు అతని ముఖము చూస్తే పెంపకములో సరియైన జాగ్రత్త వహించలేదనిపిస్తుంది 32 ఏళ్ళ వయసు వరకు బాగా ఆడగలుగుతాడు మన దేశ జట్టునకు సారద్యము వహించు అవకాశములు అంతగా లేవు క్రికెట్ రంగములో యున్న



రాజకీయాలు కారణము కావచ్చును పీల్డింగులో విపలము పొందకలడు కోపము ఎక్కువ కాని తొందరలో నేశాంతించకలడు

మొహిందర్ అమర్‌నాధ్ :


బారత క్రికెట్ జట్టు 'కెప్టెన్'గా వ్యవహరించు అవకాశములు ఏ మాత్రము కనిపించుటలేదు అందుకు కారణము ఆర్థిక స్తోమత తక్కువ 1995లో 'రిటైర్' అవకలడు దాని తర్వాత



వ్యాపారము చేయవచ్చును. సరదా మనిషి. కల్మషము లేదు. అందరితో కలిసి మెలసి యుంటాడు. 1979 నుంచి మంచి కాలము.

మదన్‌లాల్ :


ఇతనిలోగల మంచి లక్షణము ఎప్పుడు జట్టు కెప్టెన్'ను లోబడి యుంటాడు. నమ్మకమైనవాడు. ఇతని గ్రహముల కదలిక విచిత్రము కలిగించును.



ప్రతి రెండు సవంత్సరములకు ఒక సంవత్సరము అనుకూలముగా యుండదు. ప్రతిభ కలిగియు రాణించకపోవుటకు యిది కారణము. అన్ని పోటీలలో ఒకే విధముగా ఆడలేకపోవుట కొందరికి ఆశ్చర్యము కలిగించును. 1990 వరకు మన దేశ జట్టులో స్థానముయుండును. నెమ్మదస్తుడు, ఎక్కువ మాట్లాడడు, వజ్రము ధరించుట మేలు కలిగించును.

రోగర్ బిన్నీ :

శని, అంగారకుడు శక్తివంతమైనవి. 1987లో మంచి రోజులు వస్తాయి. 1998 వరకు కొనసాగును. మధ్య కాలములో మంచి పేరు పొందకలడు. రవిశాస్త్రిలాంటి స్వభావము కలదు.



ఆడవారితో సరదాగా గడపకలడు. మన దేశ జట్టు సారధి అవగల అవకాశము తక్కువ కలదు.

శ్రీకాంత్ :

పరిస్థితులు యితనికి అనుకూలముగా కలవు. జట్టుకు ఉపయోగపడగలడు. ఆట యందు రాణించాలి అని ఆసక్తి కలదు. ఇతర ఆలోచనల్లేవు. సరదాగా అందరితో కలిసి



యుండుటకు యిష్టపడతాడు. ఆరు సంవత్సరముల వరకు ఎట్టి ఢోకా లేదు.

చేతన్‌శర్మ :

1983 జూలై నుండి అనుకూల పరిస్థితి ఏర్పడినది. 1986 డిసెంబరు వరకు బాగానే యున్నది. త్వరలో మన దేశ జట్టు వైస్ కెప్టెన్ అయే అవకాశములు కలవు. అతని సాముద్రికము



పరిశీలిస్తే కపిల్‌దేవ్ నుండి మంచి ప్రోత్సాహము. ప్రేరితములు కలవు. ఇతని అభివృద్ధి వెనుక ఒక ఆడదాని చేయూత కలదు. త్వరలో అనగా 1987 డిసెంబరులోగా వివాహము జరుగును. ఈ ఏడు యితనికి మంచి రోజులు. రాబోవు ప్రపంచ కప్‌లో బాగా ఆడ్తాడు.

మణీందర్‌సింగ్ :

క్రికెట్ చరిత్ర పుస్తకాలలో యితని పేరు వ్రాయబడును. ఇంకా యిరవై ఏళ్ళ వరకు



అంతర్జాతీయ పోటీలలో పాల్గొనును. మూర్ఖపు పట్టు గలదు. జట్టు సారధి సహకారము ఎక్కువ పొంద కలడు. వ్యాపారస్థుల కుటుంబములో జన్మించియుంటాడు. జట్టు 'కెప్టెన్'గా పనికిరాడు

అజారుద్దీన్ :

మన దేశ జట్టు భవిష్యత్తులో సారధి. ఇంకా అయిదు ఏళ్ళను కాని నిలదొక్కుకొనలేడు. రాబోవు



పది సంవత్సరములలో మన దేశ మేటి ఆటగాళ్ళలో ఒకడుగా పేరు పొందగలడు. గవాస్కర్ వలె అజార్ కూడా తల్లి నీడన పెరిగాడు. మంచి అలవాటులు అలవడ్డాయి. సోదరుల ప్రోత్సాహము కొదు ముఖము చూస్తే ధైర్యము కొంత తక్కువ అనిపిస్తుంది. ఇంకా పరుగులు సాధిస్తాడు తన జట్టులో విజృంభించి అందరికన్నా ఎక్కువ పరుగులు చేస్తాడు. నిరాడంబరుడు. చెడు అలవాటులు లేవు. ఇరవై సంవత్సరములు వరకు ఆడ్తాడు.

రామన్‌లాంబా :

ఇప్పుడు పరిస్థితి అనుకూలముగా లేదు. 1982 జూన్‌లో చెడు రోజులు ప్రారంభమయాయి ఈ



ఏడు సెప్టెంబరు వరకు కొనసాగును. ఇండియా జట్టులో ఎక్కువ అవకాశములు లభించక పోవచ్చును. మంచి ఉద్యోగము లేక వ్యాపారములో స్థిరపడును క్రికెట్‌గాక 'ఎథెలెట్'గా రాణించి యుండేవాడు.

—ముకరమ్

తెల్లవారు ఎక్కువగా అభిమానించే నల్ల అమెరికన్



బిల్ కాస్బీ టి.వి. కుటుంబం. ఆయన అసలు కుటుంబం కూడా దాదాపు ఇలాగే ఉంటుంది- భార్య, నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు



నల్ల జాతి అమ్మాయి ఉన్న ఒక పత్రికా ప్రకటన

అమెరికా సంయుక్త రాష్ట్రాలలో తెల్ల జాతివారే అధిక సంఖ్యలో ఉంటారన్నది అందరికీ తెలిసిన విషయమే.

ఈ దేశంలో ఒకప్పుడు నల్ల జాతి వారిని బానిసలుగా ఉంచే వారు. 1864లో జరిగిన అంతర్యుద్ధం ప్రధానంగా నల్లవారి బానిసత్వాన్ని నిర్మూలించాలన్న వాదం ఫలితంగా జరిగిందనవచ్చు. అప్పుడు బానిస పద్ధతి పోయింది కాని జాతి విచక్షణ మాత్రం కొనసాగుతూ వచ్చింది. ఎవరు ఏమి అన్నా అ.సం.రా.లో నీగ్రో లేదా నల్ల జాతికి చెందిన వారిది పై చెయ్యి కానే కాదు.

కాని- అక్కడా మార్పులు వస్తున్నాయి. రావలసి నంతగా రావటం లేదేమో కాని వస్తున్నాయనే అనిపిస్తుంది. కొన్ని సంవత్సరాల కింద జాన్సన్ అనే నల్ల జాతి వ్యక్తి అధ్యక్ష పదవికే పోటీ చెయ్యగలిగారు.

పత్రికలలో, టెలివిజన్ మీద కనపడే ప్రకటనలలో అత్యధికంగా తెల్ల జాతి వారినే వాడటం సహజం అనుకుంటే నల్ల వారి దర్శనం కూడా ఎక్కువ అవుతోంది.

అమెరికా సంయుక్త రాష్ట్రాలలో టెలివిజన్ (టి.వి) కంపెనీలు ఎన్నో ఉంటాయి. అక్కడ దూర దర్శనం మీద వైవిధ్యం చాలా ఎక్కువ. భారత దేశంలోలాగ ప్రభుత్వం అజమాయిషీ కింద నడవదు కాబట్టి జనాదరణ లేని కార్యక్రమాలు నడిచే అవకాశాలు చాలా తక్కువ.

ఇటు వంటి పరిస్థితులలో బిల్ కాస్బీ అనే నల్ల జాతి వ్యక్తి నటించే కార్యక్రమాలు అత్యంత ప్రజాదరణని పొందటం ఒక గొప్ప విశేషం.

బిల్‌కాస్బీ ఒక హాస్యకారుడు. ఆయన కార్యక్రమాలు ప్రేక్షకులని కడుపుబ్బేట్లు నవ్విస్తాయి. వచ్చే వారిలో తెల్ల జాతి వారే ఎక్కువ అని పరిశోధనలు తెలుపుతున్నాయి.

ఈ మధ్యనే బిల్‌కాస్బీకి "అమెరికాలో అత్యధికంగా అభిమానించబడే వ్యక్తి" అనే బిరుదు లభించింది.

ఆయన వయసు 49. బీద కుటుంబంలో జన్మించిన బిల్‌కాస్బీ ఇప్పుడు చాలా ధనవంతుడు.

ఆయన భార్య పేరు కామిల్. వీరికి నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు.

తెల్ల రంగు తక్కువ కల భారత దేశంలోని సినిమాలలో కాని దూరదర్శన్ మీద కాని నల్లగా కనపడే వారికి అవకాశం ఇవ్వటం ఎవరయినా చూశారా? ☐

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada - 520 003. Acting Editor : M. Madhava Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : Business : 61247, 61248, 75569 Editorial : 75667